1656

శ్రీరస్తు.

శ్రీమదాపస్తంబసూత్రకుల సుధార్ణవ పూర్ణసుధాకర
శ్రీవత్సగోత్రతిలక ఇత్యాది బిరుదాంకితులును
శ్రీమద్గౌరీరమణకటాక్ష వీక్షాసమాసాదితానవద్య
వైద్యవిద్యాపారంగతులునగు శ్రీమదింద్రకంఠ
వల్లభాచార్యులచే రచియింపఁబడిన

# వైద్యచింతామణి

1656

## మొదటి సంపుటము.

Saraswata Niketanam. Vetapalem. Acc. No.

చెన్నపురి:
పిడుగు - వెంకటకృష్ణారావు పంతులవారి
హిందూరత్నాకర ముద్రాక్షరశాలయందు
ముద్రింపించి ప్రచురింపఁబడియె.

All Rights Reserved. 1925. Price Rs. 8.

# పీఠిక

శ్రీ మందిందిరారమణ శతానంద పురందరాది బృందారక సందోహ మకుటస్థగిత నూత్నరత్న ప్రభాపుంజ కింజల్క రంజితచరణాంబుజ ద్వంద్వవిరాజితుండును ప్రపంచసృష్టి సంహార కారణ భూతుండును సచ్చిదానంద స్వరూపుండును శ్రీ సర్వమంగళా కాన్తుండును నగు పరమేశ్వరునిచే కల్పితంబగు నీ ప్రపంచంబునందు జనించెడి పురుషులకు ధర్మార్థ కామమోక్షములనెడు పురుషార్థ చతుష్టయం బావికారణంబు. అందు శ్రుతి స్మృతి పురాణాగమోక్త నిత్యనైమిత్తికాది సకల ధర్మంబులు పరమపురుషార్థ మోక్షమునకు సాక్షాత్తుగగాని పరంపరగగాని సాధనంబులు అర్థకామంబులు ధర్మమూల సాధనంబులు. అట్టి పరమపురుషార్థ మోక్షసిద్ధికి తత్వజ్ఞానము ముఖ్యకారణము. మరియు నిత్యానిత్య వస్తు వివేకాదులు శమదమాది గుణంబులు బుద్ధి మనశ్శుద్ధి నిత్యనైమిత్తికాది కర్మానుష్ఠానంబులు గురుదేవ భూదేవార్చనము దీర్ఘకాలజీవనము శరీరారోగ్యము మొదలగునవి పరంపరాసాధనంబులు గాన నీ భూమింజనించెడు శరీరధారులకు, శ్లో॥ ధర్మార్థ కామమోక్షాణాం శరీరం సాధనం యతః॥ అను వాక్యానుసారముగ పురుషార్థ చతుష్టయము సాధించుటకు శరీరమే ముఖ్యకారణంబు. అది రక్తమాంసమేదో మజ్జాస్థి చర్మ సిరాది యుక్తంబై, శ్లో॥ పూర్వజన్మకృతంపాపంవ్యాధిరూపేణబాధతే॥ అను వాక్యాను సరణి అపథ్యాది దోషవ్యాజంబులు పూర్వజన్మకృత పాపవిశేషంబులు వీటివలన నానావిధంబులగు వ్యాధులుత్పన్నంబులగు. తద్రోగంబులం బాపికొని శరీరమును రక్షించుకొనుట ముఖ్యావశ్యకము గాన శరీరారోగ్యము లేకున్న ధనకనక సౌందర్య విద్యాదియోగంబులు నిరర్థకంబులు గాన పురుషార్థ చతుష్టయ సాధనానుష్ఠానమునకై శరీరా-

రోగ్య దీర్ఘాయుష్యంబుల నార్జించుట సకల ధర్మంబులలో ప్రథమ ధర్మంబు. అట్టి శరీరారోగ్య దీర్ఘాయువులు పృథ్వింగల సకల వైద్య శాస్త్రంబులకు నాదరమైన యాయుర్వేదా ధీనంబులై యుండు శరీరేంద్రియ జీవులకు దీర్ఘకాల పరస్పర సంబంధము గలిగియుంటయే దీర్ఘాయువనంబడు. అట్టి సంబంధమును దెలుపునదియే ఆయుర్వేదము. దానిని జగత్సృష్టి పరిపాలనాది కర్తయగు హిరణ్యగర్భుండు లోకహితార్థమై నిర్మించి ఆయురారోగ్యముల దాని యధీనములుగ జేసె. అది సర్వలోకములయందు వ్యాపించుటకై తొలుత హిరణ్యగర్భుండు స్వాయంభువు మనువు కుపదేశించె. పిదప నతనివలన అశ్వినీదేవత లెరింగిరి. వారివలన నింద్రుండు వడిసె. నతనివలన స్వర్గనివాసులగు దేవతల జరాజాడ్య మృత్యువులను వారించుటకై ఆదిదేవుండగు శ్రీమద్ధన్వంతరి బడసె, నాయనవలనసుశ్రుతాదు లెరింగిరి,పిదప శ్రీమదింద్రకంఠపల్లభాచార్యుండు నా సుశ్రుతాదుల యనుగ్రహంబు వడసి, శ్లో॥ యతోమందాగ్నియోహ్రిస్వ హీనసత్వానరాఃకలౌ ॥ అను న్యాయమునకు సమంబుగ నీ మర్త్యలోకమునందు సర్వరోగములచే పీడింపబడు ప్రజలంజూచి కరుణారసపూరితాంతరంగుండై ప్రజలననుగ్రహించు తెమిమనంబునం బొడమి సర్వరోగ నిదానంబులును సర్వచికిత్సలుంగల, శ్లో॥ కృతేతు చరకః ప్రోక్త స్త్రేతాయాంతు రసార్ణవః। ద్వాపరే సిద్ధవిద్యాభూః కలౌ చిన్తామణిస్స్మృతః॥ అను ప్రమాణమునుంబట్టి వైద్యచింతామణియను నీవైద్యశాస్త్రమును నిర్మించె. నది కాలవైపరీత్యముచే జీర్ణించి అచ్చుటచ్చుట ఖండఖండములుగ, శ్లో॥ క్వచిచ్ఛాస్తే క్రియానాస్తి క్రియసంఖ్యా నచక్వచిత్। మాత్రాయుక్తిః క్వచిన్నాస్తి సంప్రదాయోనచక్వచిత్। క్వచిద్రోగ నిదానాని పథ్యాపథ్యంచనక్వచిత్। తేనసిద్ధిర్న తత్రాస్తి రసేవాథ రసాయనే॥ అను న్యాయాను సారంబుగ కొన్ని స్థలంబుల క్రియలు లేకయును కొన్నిచోటుల సంప్రదాయము లేకయును కొంత ప్రదేశంబున



మాత్రాయుక్తి లేకయును క్వచిత్స్థలంబున నిదానంబులుండి చికిత్సలు లేకయును నొకచోట చికిత్సలుండి నిదానంబులు లేకయును మరికొన్ని స్థలముల పథ్యాపథ్యంబు లేకయుండు గాన రసమునందుగాని రసాయనమునందుగాని సిద్ధిలేకయుండు. అట్టి వాటిని చక్కంజేయవలయునను తలంపున ననేక ప్రతుల సంగ్రహించి వానికి సాధనభూతంబులుగ శుశ్రుతము వీరభద్రీయము భేషజకల్పము బిందునాథీయము చరకసంహిత చికిత్సాసారసంగ్రహము నిఘంటురత్నాకరము బాహటము మాధవనిదానము మొదలగు నీ గ్రంథములంబెట్టుకొని పట్టాభిరామ పుర నివాసియు భారద్వాజస గోత్రోద్భవుండగు, కోట - వేంకటరామశాస్త్రులచే ఆయారోగ నిదానంబుల కుచితంబులగు చికిత్సాదు లచ్చటచ్చట క్రమయుక్తిగ జేర్పించి కౌండిన్యస గోత్రోద్భవుండును శ్రీ యాజ్ఞవల్క్యనుగ్రహ పాత్రుండును నగు లేట్, పిడుగు - సుబ్బరామయ్యగారిచే నవీనముగ వ్రాయబడిన తెనుగు టీకాసహితముగ కర్మవిపాక జ్యోతిశ్శాస్త్రాభిప్రాయ నిదానాది పంచోపాయ తద్భేద తత్సాధ్యాసాధ్యత చ్చికిత్సాదుల వెవ్వేరుగ విభజించి ప్రకరణ ప్రకరణములుగ నొనర్పంజేసి ముద్రింపించియుండు నీవైద్యచింతామణియను గ్రంథమును వైద్యోత్తములగు వారలు చక్కగ పరిశీలించు నెడ నెచ్చటనైనం బొరబాటులుండిన క్షమించి తాళపత్రంబులయందుండు సంగతులగ్రహించి యెంత ప్రతిజ్ఞనువహించునో నింతగ్రంథం బేర్పరచు వారికెంత శ్రమయయ్యుండవలయునో యని మనంబునం దలపోసి నిందించక నంతంబులేని దయచే సంతతంబంతే వాసునిగ నెన్నందగుదునని విన్నవించెద.

ఇట్లు,

పిడుగు - వేంకటకృష్ణారావు పంతులు.

సోల్ ప్రొప్రైటర్,
హిందూరత్నాకర ముద్రాక్షరశాల,
2/40, పెద్దినాయనివీధి, చెన్నపురి.

# ప్రకటన.

అస్మత్స్నేహితులారా! నే నీక్రింద బొందుపరచిన యంశంబులను సావధానంబుగ జదువంగోరెద.

ఇచ్చెన్నపురంబున మత్పితామహుండగు, పిడుగు - సుబ్బరామయ్యాగారు "హిందూరత్నాకరం" బను ముద్రాక్షరశాలనుస్థాపించి పెక్కువైద్య యితర గ్రంథములను ముద్రింపించి సుమారు 20 సంవత్సరములవరకు తచ్ఛాలాకార్యంబులను నిరభ్యంతరముగానున్ను జాగరూకతతోడనున్ను జరిపించుతూవచ్చి కీర్తిశేషులైరి. పదంపడి సుబ్బరామయ్యాగారికి పుత్రుండును మజ్జనకుండునైన పిడుగు - వెంకట్రావు పంతులుగారున్ను నేనున్నుకలసి సదరు ముద్రాక్షర శాలాకార్యంబులను జరిపించుతూ వచ్చితిమి. అయితే యిప్పుడు మాతండ్రిగారు పుత్రుడనైన నన్నువిడనాడి మాకుగల పిత్రార్జితపుస్తాస్తులను విభజించు కొనిరి. ఈ విభజనలో సదరు ముద్రాక్షరశాల నాయధీనంబయ్యె.

చదువరులారా! ఇక మీదట నేనే సదరు ముద్రాక్షరశాలను జరిపించుదును. ఇదివరలో అచ్చుపడిన గ్రంథములుగాక యితరసంస్కృత ఆంధ్రగ్రంథములనుకూడా బాగుగా ముద్రింపించి మంచిబైండ్లుతోటి సులభమైన ధరలకే స్వల్పలాభముతోటి విక్రయించ నిశ్చయించి యున్నాడను. కనుక నాయందు కరుణనహించి వారివారికి వలయుగ్రంథములకును అచ్చుపనులు మొదలైనవాట్లకును ఆర్డర్లను పంపుదురని తమ ఘనతను మిగుల ప్రార్థించుచున్నాడను.

తమ విధేయుడు,

పిడుగు - వేంకటకృష్ణారావు పంతులు,

సోల్ ప్రొప్రైటర్, హిందూరత్నాకర ముద్రాక్షరశాల,

2/40, పెద్దనాయిని వీధి, చెన్నపురి.

శ్రీరస్తు.

# విషయసూచిక


| విషయము. | సంఖ్య. |
|---|---|
| మంగళాచరణము | 1 |
| అష్టస్థానపరీక్ష | 2 |
| వాతనాడీలక్షణము | ,, |
| పైత్యనాడీలక్షణము | 3 |
| శ్లేష్మనాడీలక్షణము | ,, |
| ద్వంద్వనాడీలక్షణము | ,, |
| వాతపిత్తనాడీలక్షణము | ,, |
| వాతశ్లేష్మనాడీలక్షణము | ,, |
| అజీర్ణాదిరోగములయందునాడీ లక్షణము | 4 |
| సన్నిపాతనాడీలక్షణము | ,, |
| సంశయనాడీలక్షణము | ,, |
| స్పర్శలక్షణము | 5 |
| రూపలక్షణము | ,, |
| శబ్దలక్షణము | ,, |
| నేత్రపరీక్షాలక్షణము | 6 |
| పురీషలక్షణము | ,, |
| మూత్రపరీక్షాలక్షణము | ,, |
| జిహ్వాపరీక్షాలక్షణము | 7 |
| **జ్వరప్రకరణము.** | |
| సర్వజ్వరకర్మవిపాకము | 8 |
| సర్వజ్వరశాంతి | ,, |

| విషయము. | సంఖ్య. |
|---|---|
| శీతజ్వరకర్మవిపాకము | 8 |
| శీతజ్వరశాంతి | 9 |
| అష్టవిధజ్వరమునకుశాంతి | ,, |
| జ్యోతిషశాస్త్రాభిప్రాయము | 10 |
| నిదానపర్యాయశబ్దములు | ,, |
| పూర్వరూపము | ,, |
| రోగజ్ఞానమునకు పంచోపాయములు | 11 |
| రూపము | ,, |
| ఉపశయ అనుపశయ వీటిలక్షణము | ,, |
| సంప్రాప్తి | 12 |
| సంప్రాప్తిభేదము | 13 |
| వికల్ప ముప్రాధాన్యము వీటిభేదములు | ,, |
| రోగముయొక్క బలాబలవిచారము | ,, |
| నిదానపంచకోప సంహారము | ,, |
| నిదానపరిభాష | 14 |
| జ్వరసంప్రాప్తి | ,, |
| జ్వరమునకుపూర్వరూపము | ,, |
| జ్వరవిభాగములు | ,, |
| వాతజ్వరలక్షణము | ,, |
| పిత్తజ్వరలక్షణము | 16 |
| శ్లేష్మజ్వరలక్షణము | ,, |
| వాతపిత్తజ్వరలక్షణము | 17 |
| వాతశ్లేష్మజ్వరలక్షణము | ,, |

| విషయము. | సంఖ్య. | విషయము. | సంఖ్య. |
|---|---|---|---|
| పిత్తశ్లేష్మజ్వరలక్షణము | 18 | విషమదోషలక్షణము | 27 |
| శ్లేష్మవాతజ్వరలక్షణము | ,, | విషమశీతదోషలక్షణము | ,, |
| శ్లేష్మపిత్తజ్వరలక్షణము | ,, | రక్తజిహ్వాకదోషలక్షణము | 28 |
| అజీర్ణజ్వరలక్షణము | 19 | పీతజిహ్వాకదోషలక్షణము | ,, |
| అభిఘాతజ్వరలక్షణము | ,, | కృష్ణజిహ్వాకదోషలక్షణము | ,, |
| భూతజ్వరలక్షణము | ,, | శ్వేతజిహ్వాకదోషలక్షణము | ,, |
| ఆహికజ్వరలక్షణము | ,, | సప్తవిధదోషములకు కాలప్రమాణము | ,, |
| ఆహికజ్వరనామములు | 20 | జ్వరదినచర్య | 29 |
| సంతతజ్వరములు | ,, | గంజిపోయవలసినకాలము | 30 |
| ధాతుగతజ్వరనామములు | 21 | లంఘనముచేయరానివారు | ,, |
| రసగతజ్వరలక్షణము | ,, | **మహాజ్వరములు.** | |
| రక్తగతజ్వరలక్షణము | ,, | వాతజ్వరలక్షణము | 31 |
| మాంసగతజ్వరలక్షణము | ,, | పైత్యజ్వరలక్షణము | ,, |
| మేదోగతజ్వరలక్షణము | 22 | శ్లేష్మజ్వరలక్షణము | 32 |
| మజ్జాగతజ్వరలక్షణము | ,, | వాతపైత్యజ్వరలక్షణము | ,, |
| అస్థిగతజ్వరలక్షణము | ,, | వాతశ్లేష్మజ్వరలక్షణము | 33 |
| శుక్లగతజ్వరలక్షణము | ,, | పైత్యశ్లేష్మజ్వరలక్షణము | ,, |
| విషమజ్వరలక్షణము | 23 | వాతపైత్యశ్లేష్మజ్వరలక్షణము | 34 |
| మూర్ఛాజ్వరలక్షణము | ,, | భూతావేశజ్వరలక్షణము | 35 |
| శీతజ్వరలక్షణము | ,, | అపచారజ్వరలక్షణము | ,, |
| దోషహేతుకజ్వరలక్షణము | 24 | దైవప్రకోపజ్వరలక్షణము | 36 |
| అంతర్దాహజ్వరలక్షణము | ,, | భీతిజ్వరలక్షణము | ,, |
| విషమశీతజ్వరలక్షణము | ,, | పిశాచజ్వరలక్షణము | 37 |
| ఆమజ్వరలక్షణము | ,, | గంధర్వజ్వరలక్షణము | 38 |
| ఆగంతుకాఖ్యజ్వరనామములు | 25 | తాంత్రికజ్వరలక్షణము | 39 |
| ఔషధజజ్వరలక్షణము | ,, | మూర్ఛాజ్వరలక్షణము | ,, |
| విషజజ్వరలక్షణము | ,, | ప్రలాపజ్వరలక్షణము | 40 |
| క్రోధజజ్వరలక్షణము | ,, | శీతలజ్వరలక్షణము | 41 |
| కామజ్వరలక్షణము | ,, | స్వేదజ్వరలక్షణము | ,, |
| అభిచారజ్వరలక్షణము | 26 | క్రిమిజ్వరలక్షణము | 42 |
| జ్వరదోషోత్పత్తి | ,, | హారిద్రాజ్వరలక్షణము | 43 |
| జ్వరవివర్జితములు | ,, | కామజ్వరలక్షణము | ,, |
| అపథ్యదోషసామాన్యలక్షణము | 27 | ప్రాతఃకాలజ్వరలక్షణము | 44 |
| స్త్రీసంగమదోషలక్షణము | ,, | మధ్యాహ్నజ్వరలక్షణము | ,, |





| విషయము. | సంఖ్య. | విషయము. | సంఖ్య. |
|---|---|---|---|
| సాయంకాలజ్వరలక్షణము | 45 | పంచాహికజ్వరలక్షణము | 65 |
| నిశాజ్వరలక్షణము | ,, | పక్షాంతరజ్వరలక్షణము | 66 |
| శోషజ్వరలక్షణము | 46 | మాసాంతజ్వరలక్షణము | ,, |
| వ్రణజ్వరలక్షణము | ,, | వర్షాంతికజ్వరలక్షణము | 67 |
| ఆతపజ్వరలక్షణము | 47 | వాతజ్వరకషాయము | 68 |
| సర్వహీనజ్వరలక్షణము | 48 | వాతజ్వరమునకుగుడూచ్యాదికషాయము | ,, |
| నిరామజ్వరలక్షణము | ,, | పైత్యజ్వరకషాయము | 70 |
| అనుజ్వరలక్షణము | 49 | శ్లేష్మజ్వరకషాయము | 73 |
| అగ్నిమాంద్యజ్వరలక్షణము | 50 | వాతపైత్యజ్వరకషాయము | 74 |
| వమనజ్వరలక్షణము | ,, | వాతశ్లేష్మజ్వరకషాయము | 75 |
| హిధ్మాజ్వరలక్షణము | 51 | పిత్తశ్లేష్మజ్వరకషాయము | 76 |
| హిక్కాజ్వరలక్షణము | ,, | ద్వంద్వజ్వరకషాయము | ,, |
| అనిద్రాలక్షణము | 52 | అజీర్ణజ్వరకషాయము | ,, |
| కాసజ్వరలక్షణము | 53 | ఏకాహికజ్వరకషాయము | 77 |
| రసగతజ్వరలక్షణము | ,, | ద్వ్యాహికజ్వరకషాయము | ,, |
| రక్తగతజ్వరలక్షణము | 54 | త్ర్యాహికజ్వరకషాయము | ,, |
| మాంసగతజ్వరలక్షణము | ,, | చాతుర్థికజ్వరకషాయము | ,, |
| మేదోగతజ్వరలక్షణము | 55 | పంచాహికజ్వరకషాయము | ,, |
| అస్థిగతజ్వరలక్షణము | ,, | సర్వాహికజ్వరకషాయము | 78 |
| మజ్జాగతజ్వరలక్షణము | 56 | సంతతాదిజ్వరకషాయము | ,, |
| శుక్లగతజ్వరలక్షణము | 57 | అన్తర్గతజ్వరకషాయము | ,, |
| పిటకజ్వరలక్షణము | 57 | పురాణజ్వరకషాయము | ,, |
| స్ఫోటకజ్వరలక్షణము | 58 | రక్తగతజ్వరకషాయము | 79 |
| కంపజ్వరలక్షణము | ,, | విషమజ్వరకషాయము | ,, |
| శోఫజ్వరలక్షణము | 59 | శీతజ్వరకషాయము | 80 |
| ఆనాహజ్వరలక్షణము | 60 | దోషహేతుజ్వరకషాయము | ,, |
| త్రికాలజ్వరలక్షణము | ,, | అంతర్దాహజ్వరకషాయము | 81 |
| సన్నిపాతజ్వరలక్షణము | 61 | విషమశీతజ్వరకషాయము | 81 |
| పురాణజ్వరలక్షణము | 62 | దోషజ్వరకషాయము | 82 |
| శుష్కజ్వరలక్షణము | ,, | అష్టమూలకషాయము | ,, |
| ఏకాహికజ్వరలక్షణము | 63 | అష్టాదశమూలకషాయము | ,, |
| ద్వ్యాహికజ్వరలక్షణము | ,, | సంధ్యాజ్వరకషాయము | 83 |
| త్ర్యాహికజ్వరలక్షణము | 64 | రాత్రిజ్వరకషాయము | ,, |
| చాతుర్థికజ్వరలక్షణము | 65 | వాతపిత్తకఫజ్వరములకుహిరణ్యగర్భ[illegible] | [illegible] |

| విషయము. | సంఖ్య. |
|---|---|
| వాతపిత్తకఫజ్వరములకు శంఖేశ్వర రసము | 84 |
| జ్వరములకు నారసింహరసము | 85 |
| జ్వరములకు గరుడధ్వజరసము | ,, |
| సర్వజ్వరములకు నారాయణరసము | ,, |
| సర్వజ్వరములకు వైష్ణవీరసము | 86 |
| సర్వజ్వరములకు లక్ష్మీనారాయణ రసము | ,, |
| సర్వజ్వరములకు భూతేశ్వరరసము | 87 |
| సర్వజ్వరములకు త్రిపురాంతకరసము | ,, |
| సర్వజ్వరములకు కాలకందరరసము | 88 |
| సర్వజ్వరములకు శాంభవీరసము | ,, |
| సర్వజ్వరములకు భద్రకాళీరసము | 89 |
| సర్వజ్వరములకు భువనేశ్వరరసము | ,, |
| సర్వజ్వరములకు ఉమామహేశ్వర రసము | 90 |
| ఉగ్రజ్వరములకు పితామహరసము | ,, |
| సర్వజ్వరములకు భారతీరసము | 91 |
| సర్వజ్వరములకు కళ్యాణరసము | ,, |
| విషమజ్వరములకు భార్గీరసము | ,, |
| దోషజ్వరములకు రసేంద్రరసము | 92 |
| దోషజ్వరములకు విశ్వంభరరసము | ,, |
| అర్ధనారీశ్వరరసము | 93 |
| అజీర్ణజ్వరములకు హుతాశనరసము | ,, |
| శీతజ్వరములకు రామబాణరసము | ,, |
| శీతజ్వరములకు ఏకమూర్తిరసము | 94 |
| ద్విమూర్తిరసము | ,, |
| త్రిమూర్తిరసము | ,, |
| శీతజ్వరములకు చండభానురసము | 95 |
| సూర్యపావకరసము | ,, |
| శీతగజాంకుశము | ,, |
| శీతభంజనరసము | 96 |
| ఆహిక అస్థిగత శీతజ్వరములకు పంచ మూతిక్షారసము | 96 |
| ఆహికజ్వరములకు మహాజ్వరాంకుశ రసము | ,, |
| ఆహిక అస్థిగత జ్వరములకు నవనాథ రసము | 97 |
| అష్టజ్వరములకు అమోఘాస్త్రి రసము | ,, |
| అష్టజ్వరములకు చంద్రహాసరసము | 98 |
| దోషజ్వరములకు విషామృతరసము | ,, |
| సర్వజ్వరాంకుశము | 99 |
| సర్వజ్వరములకు భేదీజ్వరాంకుశము | ,, |
| నవజ్వరములకు జ్వరధూమకేతు రసము | 100 |
| నవజ్వరేభాంకుశరసము | ,, |
| వాతజ్వరమునకు పిప్పల్యాదిచూర్ణము | ,, |
| ద్రాక్షాదిచూర్ణము | ,, |
| కఫజ్వరచూర్ణము | 101 |
| కఫజ్వరములకు పిప్పల్యాదిచూర్ణము | ,, |
| కఫపిత్తజ్వరమునకు కటుకీచూర్ణము | ,, |
| విషమజ్వరమునకు నింబాదిచూర్ణము | 102 |
| నింబాదిచూర్ణము | ,, |
| భృంగరాజచూర్ణము | 103 |
| దీప్యాదిచూర్ణము | ,, |
| శీతజ్వరమునకు గోజిహ్వాకాదిచూర్ణము | ,, |
| జీరకాదిచూర్ణము | ,, |
| భూతభైరవచూర్ణము | 104 |
| పథ్యాదిచూర్ణము | ,, |
| తాళీసాదిచూర్ణము | ,, |
| త్రిఫలాదిచూర్ణము | 105 |
| లవంగాదిచూర్ణము | ,, |
| దారుణజ్వరములకు ధాన్యాదిచూర్ణము | ,, |
| గోరోచనాది చూర్ణము | 106 |
| సర్వజ్వరములకు సితోపలాదిచూర్ణము | ,, |
| అష్టవిధజ్వరములకు భార్గ్యాదిచూర్ణము | ,, |
| పిత్తజ్వరమునకు శతధౌతఘృతము | 107 |
| విషమజ్వరములకు పంచతిక్తఘృతము | ,, |





| విషయము. | సంఖ్య. |
|---|---|
| షట్పలఘృతము | 107 |
| అమృతాద్యఘృతము | 108 |
| శుంఠ్యాదిఘృతము | ,, |
| ఆహికజ్వరములకు అమృతషట్పల ఘృతము | ,, |
| జీర్ణజ్వరమునకు వాసాదిఘృతము | 109 |
| పిప్పల్యాదిఘృతము | ,, |
| భూతజ్వరమునకు మధూకనస్యము | ,, |
| దోషజ్వరమునకునస్యము | 110 |
| శీతజ్వరనస్యము | ,, |
| ఆహికజ్వరనస్యము | ,, |
| చాతుర్థికజ్వరములకు హింగూనస్యము | ,, |
| జీర్ణజ్వరములకు నస్యము | 111 |
| మూర్ఛాజ్వరమునకు ఆప్రికాదినస్యము | ,, |
| జ్వరహరధూపములు | ,, |
| శీతజ్వరధూమము | ,, |
| దోషజ్వరధూపము | ,, |
| జ్వరములకు అజాదిధూపము | 112 |
| విషమజ్వరమునకువచాదిధూపము | ,, |
| సర్వజ్వరములకు మనూరాధూపము | ,, |
| గుగ్గులాదిధూపము | ,, |
| చాతుర్థికజ్వరమునకు ఉలూకపక్ష ధూపము | ,, |
| విషమజ్వరములకు సైంధవాద్యంజనము | ,, |
| ద్వ్యాహికజ్వరాంజనము | 113 |
| జ్వరానుపానములు | ,, |
| జ్వరకృత్యములు | ,, |
| మధ్యమజ్వరపథ్యములు | 114 |
| జ్వరపథ్యములు | ,, |
| జీర్ణజ్వరపథ్యములు | 115 |
| ఆగంతుకజ్వరపథ్యములు | 116 |
| విషమజ్వరపథ్యములు | 117 |
| తరుణజ్వరములకు అపథ్యములు | ,, |
| సర్వజ్వరములకు అపథ్యములు | 118 |


## సన్నిపాత ప్రకరణము.


| విషయము. | సంఖ్య. |
|---|---|
| ఆస్యత్సన్నిపాతనిదానము | 119 |
| వాతోల్బణసన్నిపాతనిదానము | 120 |
| పిత్తోల్బణసన్నిపాతనిదానము | ,, |
| కఫోల్బణసన్నిపాతనిదానము | ,, |
| వాతపిత్తోల్బణసన్నిపాతనిదానము | ,, |
| వాతశ్లేష్మోల్బణసన్నిపాతనిదానము | ,, |
| పిత్తకఫోల్బణసన్నిపాతనిదానము | 121 |
| హీనవాత మధ్యపిత్తశ్లేష్మాధిక సన్నిపాతనిదానము | ,, |
| హీనవాత మధ్యకఫపిత్తాధిక సన్నిపాతనిదానము | ,, |
| హీనపిత్త మధ్యకఫవాతాధిక సన్నిపాతనిదానము | ,, |
| హీనపిత్తమధ్యవాతశ్లేష్మాధిక సన్నిపాతనిదానము | ,, |
| హీనకఫ మధ్యవాతపిత్తాధిక సన్నిపాతనిదానము | 122 |
| హీనకఫ మధ్యపిత్తవాతాధిక సన్నిపాతనిదానము | ,, |
| సన్నిపాతనామములు | ,, |
| సంధికసన్నిపాతలక్షణము | ,, |
| అంతకసన్నిపాతలక్షణము | 123 |
| రుగ్దాహసన్నిపాతలక్షణము | ,, |
| చిత్తవిభ్రమసన్నిపాతలక్షణము | 124 |
| శీతాంగసన్నిపాతలక్షణము | ,, |
| తాంద్రికసన్నిపాతలక్షణము | 125 |
| కంఠకుబ్జసన్నిపాతలక్షణము | ,, |
| కర్ణికసన్నిపాతలక్షణము | 126 |
| కర్ణికలక్షణము | ,, |
| భుగ్ననేత్రసన్నిపాతలక్షణము | ,, |
| రక్తోష్ఠసన్నిపాతలక్షణము | 127 |
| ప్రలాపసన్నిపాతలక్షణము | ,, |
| జిహ్వకసన్నిపాతలక్షణము | 128 |

| విషయము. | సంఖ్య. |
|---|---|
| అభిన్యాససన్నిపాతలక్షణము | 128 |
| సాధ్యసన్నిపాతములు | 129 |
| అసాధ్యసన్నిపాతములు | ,, |
| సన్నిపాతదివసప్రమాణము | ,, |
| ధాతుపాకలక్షణము | 130 |
| మలపాకలక్షణము | ,, |
| సంధికసన్నిపాతకషాయము | ,, |
| అంతకసన్నిపాతకషాయము | 131 |
| రుగ్దాహసన్నిపాతకషాయము | ,, |
| చిత్తవిభ్రమసన్నికికషాయము | ,, |
| శీతాంగసన్నికికషాయము | ,, |
| తాంద్రికసన్నికికషాయము | 132 |
| కంఠకుబ్జసన్నికికషాయము | ,, |
| కర్ణికసన్నికికషాయము | ,, |
| భుగ్ననేత్రసన్నికికషాయము | ,, |
| రక్తోష్ఠసన్నికికషాయము | 133 |
| ప్రలాపసన్నికికషాయము | ,, |
| జిహ్వకసన్నికికషాయము | ,, |
| అభిన్యాససన్నికికషాయము | ,, |
| త్రయోదశసన్నులకుకషాయము | ,, |
| దశమూలకషాయము | 134 |
| సంధికసన్నికిభూతభైరవరసము | ,, |
| అంతకసన్నికివిజయభైరవరసము | ,, |
| హృద్దాహసన్నికిసంగరభైరవరసము | 135 |
| చిత్తవిభ్రమసన్నికిమదనభైరవరసము | ,, |
| శీతాంగసన్నికిఆనందభైరవరసము | 136 |
| తాంద్రికసన్నికి మనోభైరవరసము | ,, |
| కంఠకుబ్జసన్నికి స్వచ్ఛందభైరవరసము | ,, |
| కర్ణికసన్నికి కల్యాణభైరవరసము | 137 |
| భుగ్ననేత్రసన్నికి విదారణభైరవరసము | ,, |
| రక్తోష్ఠసన్నికి సన్నిపాతభైరవరసము | 138 |
| ప్రలాపసన్నికి కారుణ్యభైరవరసము | ,, |
| జిహ్వకసన్నికిసిద్ధభైరవరసము | ,, |
| అభిన్యాససన్నికికరవాలభైరవరసము | 139 |

| విషయము. | సంఖ్య. |
|---|---|
| త్రయోదశసన్నులకు త్రయోదశభైరవ విశేషనామములు | 133 |
| సన్నిపాతములకు వీరవిక్రమరసము | 140 |
| సన్నిపాతములకు త్రివిక్రమరసము | ,, |
| సన్నిపాతములకు జయవిక్రమరసము | ,, |
| సన్నిపాతములకు మహేంద్రరసము | 141 |
| సన్నిపాతములకు లోకేశ్వరరసము | ,, |
| సర్వసన్నిపాతములకు మహాభైరవరసము | ,, |
| సన్నిపాతములకు మృత్యుంజయరసము | 142 |
| సన్నులకు ప్రళయానలరసము | ,, |
| సన్నులకు పాశుపతాస్త్రరసము | 143 |
| త్రయోదశసన్నులకురోగవిదారణరసము | ,, |
| త్రయోదశసన్నులకు రాజరాజేశ్వర రసము | 144 |
| సన్నులకు కాలాగ్నిరుద్రరసము | ,, |
| సన్నులకు మృతసంజీవనీరసము | 145 |
| సన్నిపాతములకు ధన్వంతరిరసము | ,, |
| త్రయోదశసన్నులకు ఫణిభూషణరసము | ,, |
| సన్నిపాతములకు సన్నిపాతదావానల రసము | 146 |
| సన్నిపాతములకు రోగభంజనరసము | ,, |
| సన్నిపాతములకు దోషజ్వరములకు కాలభైరవరసము | 147 |
| సకలసన్నిపాతములకు ప్రాణాగ్ని కుమారరసము | ,, |
| సర్వసన్నిపాతములకు సుదివ్యాగ్ని కుమారరసము | 148 |
| సర్వసన్నిపాతములకు ఉత్తమాగ్ని కుమారరసము | ,, |
| సన్నిపాతజ్వరదోషములకు విశ్వంభర రసము | 149 |
| అసాధ్యసన్నిపాతములకు మహా కాలాగ్నిరుద్రరసము | ,, |
| సన్నిపాతములకు యోగనాథరసము | 150 |





| విషయము. | సంఖ్య. |
|---|---|
| సన్నిపాతములకు విషమసూచికా రసము | 150 |
| సన్నిపాతములకు సన్నిపాతకులాంతక రసము | ,, |
| సన్నిపాతములకు పంచవక్త్రరసము | 151 |
| త్రయోదశసన్నిపాతములకు పరశు రామకుఠారము | ,, |
| చిత్తవిభ్రమసన్నికి కణాద్యంజనము | 152 |
| తాంద్రికసన్నికిరాస్నాద్యంజనము | ,, |
| తురంగలాలాద్యంజనము | ,, |
| అభిన్యాసమునకు శిరీషబీజాద్యంజనము | ,, |
| సన్నిపాతదోషములకుహరిద్రాద్యంజనం | 153 |
| జ్యోతిర్మయాంజనము | ,, |
| ప్రబోధాంజనము | ,, |
| బాలసూర్యోదయాంజనము | ,, |
| భైరవాంజనము | 154 |
| విజ్ఞానాంజనము | ,, |
| వీరభద్రాంజనము | ,, |
| ప్రకాశాంజనము | ,, |
| దివ్యాంజనము | 155 |
| సన్ధికసన్నికినిర్గుండ్యాదిధూపము | ,, |
| రుగ్దాహసన్నిపాతమునకుఅగరుధూపము | ,, |
| సర్వసన్నిపాతములకు నాగార్జున ధూపము | ,, |
| సన్నిపాతములకు క్షేత్రపాలకధూపం | 156 |
| చిత్తవిభ్రమసన్నికి కుంభోద్భవనస్యము | ,, |
| తాంద్రికసన్నికికృష్ణాదినస్యము | ,, |
| కంఠకుబ్జసన్నికి కృష్ణాదినస్యము | ,, |
| కర్ణికసన్నికి మరీచ్యాదినస్యము | 157 |
| భుగ్ననేత్రసన్నికి మరీచ్యాదినస్యము | ,, |
| రక్తష్ఠీవిసన్నికి దూర్వాదినస్యము | ,, |
| భస్మేశ్వరనస్యము | ,, |
| అర్కేశ్వరనస్యము | ,, |
| సన్నిపాతములకు సువర్ణాదిలేపము | 158 |

| విషయము. | సంఖ్య. |
|---|---|
| కర్ణమూలచికిత్స | 138 |
| సన్నిపాతానుపానములు | 159 |


## క్షయప్రకరణము.


| విషయము. | సంఖ్య. |
|---|---|
| క్షయరోగకర్మవిపాకము | 160 |
| కదళీదానం బోధాయనః | ,, |
| క్షయరోగహరప్రతిమాదానము | 161 |
| జ్యోతిశ్శాస్త్రాభిప్రాయము | ,, |
| క్షయరోగశాంతి | 162 |
| రాజయక్ష్మనిదానము | ,, |
| అనులోమప్రతిలోమవిలోమక్షయ సంప్రాప్తి | ,, |
| పూర్వరూపము | 163 |
| వాతక్షయరోగనిదానము | ,, |
| పిత్తక్షయరోగనిదానము | ,, |
| శ్లేష్మక్షయరోగనిదానము | 164 |
| వాతపిత్తక్షయరోగనిదానము | ,, |
| వాతశ్లేష్మక్షయరోగనిదానము | ,, |
| పిత్తశ్లేష్మక్షయరోగనిదానము | ,, |
| సన్నిపాతక్షయరోగనిదానము | ,, |
| రక్తక్షయరోగనిదానము | 165 |
| త్రిరూపక్షయలక్షణము | ,, |
| ఏకాదశరూపషడ్రూపత్రిరూపక్షయ లక్షణము | ,, |
| పునరసాధ్యలక్షణము | 166 |
| సాధ్యలక్షణము | ,, |
| పునరసాధ్యలక్షణము | ,, |
| వ్యవాయాదిశోషలక్షణము | ,, |
| వ్యవాయశోషలక్షణము | 167 |
| శోకశోషలక్షణము | ,, |
| జరాశోషలక్షణము | ,, |
| అధ్వశోషలక్షణము | ,, |
| వ్యాయామశోషలక్షణము | 168 |
| వ్రణశోషలక్షణము | ,, |

| | సంఖ్య. |
|---|---|
| ఉరఃక్షతక్షయలక్షణము | 168 |
| క్షతక్షయమునకు అసాధ్యలక్షణము | 169 |
| సాధ్యలక్షణము | ,, |
| మహాక్షయలు | 170 |
| క్షయరోగశాంతిక్రమము | 171 |
| జన్మదేశభేదేనక్షయరోగవివరణము | 173 |
| క్షయరోగగుణములు | 174 |
| **వింశతిక్షయములు.** | |
| రక్తక్షయనిదానము | 175 |
| రాజయక్ష్మనిదానము | ,, |
| సన్తాపక్షయలక్షణము | 176 |
| మూర్ఛాక్షయనిదానము | ,, |
| శోషక్షయలక్షణము | ,, |
| వమనక్షయనిదానము | 177 |
| గ్రహణీశూలక్షయనిదానము | ,, |
| శోఫక్షయనిదానము | 178 |
| తృష్ణాక్షయనిదానము | ,, |
| అతిసారక్షయనిదానము | 179 |
| మందాగ్నిక్షయనిదానము | ,, |
| పాండుక్షయనిదానము | 180 |
| అజీర్ణక్షయనిదానము—ఇదేశూలక్షయ | ,, |
| తిక్తక్షయనిదానము ఇదేకఫక్షయము | 181 |
| ఉద్గారక్షయనిదానము ఇదే కాసక్షయ | ,, |
| దాహక్షయనిదానము ఇదేశ్వాసక్షయ | 182 |
| తంద్రాక్షయనిదానము ఇదేమందాగ్ని క్షయ | ,, |
| హిధ్మాక్షయనిదానము | 183 |
| హరిద్రాక్షయనిదానము ఇదేహిక్కాక్షయ | ,, |
| క్షయరోగములకు మహాకనకసుందర రసము | 184 |
| నీలకంఠరసము | 185 |
| చింతామణిరసము | ,, |

| విషయము. | సంఖ్య. |
|---|---|
| త్రైలోక్యచింతామణిరసము | 185 |
| క్షయామృగాంకరసము | 187 |
| సువర్ణభూపతిరసము | ,, |
| హేమాభ్రికరససిందూరము. | 188 |
| రాజమృగాంకరసము | 189 |
| పంచామృతరసము | ,, |
| వసంతకుసుమాకరం | 190 |
| శంఖేశ్వరరసము | 191 |
| హరరుద్రరసము | ,, |
| శంఖగర్భపోటలీరసము | 192 |
| హేమగర్భరసము | ,, |
| నాగేశ్వరరసము | 193 |
| కుముదేశ్వరరసము | ,, |
| స్వయమగ్నికుమారరసము | 194 |
| నవరత్నరాజమృగాంకరసము | 195 |
| హేమగర్భపోటలీరసము | 196 |
| సర్వక్షయలకుకాంతవల్లభరసము | 197 |
| లోకనాథరసము | 198 |
| సర్వరోగములకుపూర్ణచంద్రోదయ రసము | 201 |
| పిప్పల్యాదిరసాయనము | 202 |
| హస్తికర్ణీరసాయనము | ,, |
| అశ్వగంధరసాయనము | 203 |
| క్షయలకుతాళకసిందూరము | 204 |
| క్షయలకువరాశాదిలేహ్యము | 205 |
| క్షయలకుక్షుద్రాహరీతకీలేహ్యము | 206 |
| క్షయలకుఖర్జూరాదిలేహ్యము | 208 |
| క్షయలకువాసాదిలేహ్యము | 209 |
| క్షయలకుకూష్మాండఘృతము | 210 |
| క్షయలకువాసాఘృతము | 212 |
| అశ్వగంధాదిఘృతము | ,, |
| క్షయలకుఅర్ద్రికఘృతము | 212 |
| పరాశరఘృతము | 213 |
| జలాద్యఘృతము | ,, |





| పుట. | సంఖ్య |
|---|---|
| క్షయలకు పిప్పల్యాసవము | 214 |
| ద్రాక్షాసవము | ,, |
| ఖర్జూరాసవము | 215 |
| క్షయలకు సూర్యప్రభావఘుటికలు | 216 |
| లఘుశివఘుటికలు | 217 |
| ద్రాక్షాదిచూర్ణము | 218 |
| క్షయలకు ఏలాదిచూర్ణము | ,, |
| అశ్వగంధా చూర్ణము | ,, |
| కర్పూరాదిచూర్ణము | 219 |
| త్రికట్వాదిచూర్ణము | 220 |
| రాస్నాదిచూర్ణము | ,, |
| మార్కవాదిచూర్ణము | ,, |
| జాతీఫలాదిచూర్ణము | 221 |
| క్షయలకు అశ్వగంధబలాలాక్షాదితైలం | 222 |
| లాక్షాదితైలము | ,, |
| తిలతైలము | 223 |
| చందనాది తైలము | ,, |
| రసధాతువృద్ధి చికిత్స | 224 |
| క్షయలకు పథ్యములు | ,, |
| క్షయలకు అపథ్యములు | 225 |
| **పాండు ప్రకరణము.** | |
| పాండురోగకర్మ విపాకము | 227 |
| శిరోరోగసహిత పాండురోగ కర్మ విపాకము | ,, |
| పాండురోగ నిదానము | 228 |
| నిదానపూర్వక సంప్రాప్తి | ,, |
| పాండురోగపూర్వ రూపము | ,, |
| వాతపాండు నిదానము | ,, |
| పిత్తపాండు నిదానము | 229 |
| కఫపాండు నిదానము | ,, |
| సన్నిపాతపాండు నిదానము | ,, |
| అసాధ్యపాండు లక్షణము | ,, |

| పుట. | సంఖ్య. |
|---|---|
| మృద్భక్షణజనిత పాండురోగ నిదానము | 230 |
| పాండువులకు పునర్నవాదికషాయము | 232 |
| కఫపాండువుకుదశమూలాదికషాయము | ,, |
| ఫలత్రికాది కషాయము | 233 |
| వాసాది కాషాయము | ,, |
| కేసరాది కషాయము | ,, |
| పాండుమదేభ సింహసూతము | ,, |
| త్రైలోక్య సుందరరసము | 234 |
| త్రిమూర్తి సిద్ధరసము | ,, |
| వాతపాండువుకు రససిందూర భూషణము | 235 |
| త్రైలోక్య రసము | ,, |
| ఉదయభాస్కరరసము | 236 |
| కామేశ్వర రసము | 237 |
| పాండ్వరి రసము | ,, |
| పాండుసూదన రసము | ,, |
| వంగేశ్వర రసము | 238 |
| పాండునిగ్రహ రసము | ,, |
| అనిల రసము | 239 |
| లోహసుందర రసము | ,, |
| మృత్పాండువుకు పంచకోలమండూరము | ,, |
| మహామండూరము | 240 |
| నారాయణ మండూరము | 241 |
| మఘమండూరము | 242 |
| మండూర లవణము | ,, |
| కిరాతాది మండూరము | 243 |
| గోమూత్ర సిద్ధమండూరము | ,, |
| హంస మండూరము | 244 |
| సిద్ధ మండూరము | ,, |
| మండూర వటుకములు | 245 |
| దార్వ్యాది వటుకములు | ,, |
| పునర్నవాది వటుకములు | 246 |
| చందనాది వటుకములు | ,, |

| పుట. | సంఖ్య. |
|---|---|
| మండూర వజ్రవటుకములు | 247 |
| పాండురోగమునకు నవాయసాది చూర్ణము | 248 |
| నవాయస చూర్ణము | ,, |
| లోహచూర్ణము | 249 |
| ఏలాదిచూర్ణము | ,, |
| పాండువులకు త్రిఫలాదిలేహ్యము | 250 |
| పాండువులకు చించ్యాదిలేహ్యము | ,, |
| లఘుచించ్యాది లేహము | 251 |
| పాండువులకు పంచకోలఘృతము | 252 |
| సమస్తపాండువులకు వ్యోషాదిఘృతము | ,, |
| చందనాది తైలము | 253 |
| పునర్నవాది తైలము | ,, |
| పాండువులకు అమృతహరీతకీ | 254 |
| సౌభాగ్యశుంఠి | 255 |
| మహాసౌభాగ్యశుంఠీ | 256 |
| పాండువులకులోహాసవము | 257 |

కామిలా ప్రకరణము.

| | |
|---|---|
| కామిలారోగకర్మవిపాకము | 259 |
| ప్రతిమాధానమునకుదేవత | ,, |
| కామిలానిదానము | 260 |
| కామిలాలక్షణము | ,, |
| కుంభకామిలానిదానము | ,, |
| కామిలాసాధ్యలక్షణము | ,, |
| హలీమకకామిలాలక్షణము | 261 |
| పానకిలక్షణము | ,, |
| హలీమకపరిభాష | 262 |
| కామిలాకషాయములు | ,, |
| గుడూచీకల్కము | 263 |
| గుడూచీస్వరసము | ,, |
| ధాత్ర్యాదిచూర్ణము | 264 |
| అయోరజాదిచూర్ణము | ,, |
| లోహాదిచూర్ణము | ,, |

| పుట. | సంఖ్య. |
|---|---|
| దార్వ్యాదిచూర్ణము | 264 |
| ఏలాదిచూర్ణము | ,, |
| హరిద్రాచూర్ణము | 265 |
| అయోరజాదిచూర్ణము | ,, |
| కామిలకు పునర్నవాదిలేహ్యము | ,, |
| హలీమకమునకుఆమలక్యాదిలేహ్యము | 266 |
| హలీమకమునకుసీతాదిలేహ్యము | 267 |
| కుంభకామిలకుపంచాస్యరసము | ,, |
| మండూరము | ,, |
| ఘృతములు | 268 |
| అమృతాదిఘృతము | ,, |
| శిలాజితుయోగము | ,, |
| కటుకయోగము | ,, |
| నస్యాదియోగములు | ,, |
| హలీమకమునకుఅయోభస్మము | 269 |
| గోదుగ్ధపానము | ,, |
| కామిలాంజనము | ,, |
| హరీతక్యాద్యంజనము | ,, |
| నస్యములు | 270 |
| జాలినీఫలాదినస్యము | ,, |
| వేణీఫలాదినస్యము | ,, |
| పాండువుకామిల కుంభకామిల హలీమకము వీటికిపథ్యములు | ,, |
| అపథ్యములు | 271 |

శోఫ ప్రకరణము.

| | |
|---|---|
| శోఫనిదానసంప్రాప్తి | 272 |
| శోఫస్యపూర్వరూపము | ,, |
| శోఫకారణము | ,, |
| సామాన్యలక్షణము | 273 |
| వాతజశోఫలక్షణము | ,, |
| పిత్తజశోఫలక్షణము | 274 |
| కఫజశోఫలక్షణము | ,, |
| ద్వంద్వజసన్నిపాతజశోఫలక్షణము | ,, |





| పుట. | సంఖ్య. |
|---|---|
| అభిఘాతజశోఫలక్షణము | 274 |
| విషజశోఫలక్షణము | 275 |
| శోఫోత్పత్తిక్రమము | ,, |
| శోఫసాధ్యాసాధ్యలక్షణము | 276 |
| అసాధ్యలక్షణము | ,, |
| అష్టవిధశోఫలు | ,, |
| కృత్రిమశోఫనిదానము | ,, |
| పాషాణఘాతశోఫలక్షణము | 277 |
| వ్రణశోఫనిదానము | 278 |
| జ్వరశోఫలక్షణము | 279 |
| ఖడ్గఘాతశోఫనిదానము | ,, |
| కామిలాశోఫనిదానము | 280 |
| సర్పదష్టశోఫనిదానము | 281 |
| గంధకశోఫనిదానము | ,, |
| శోఫలకుకిట్టాదికషాయము | 282 |
| శోఫాంకుశరసము | ,, |
| శోఫముద్గరరసము | 283 |
| శోఫారిరసము | ,, |
| శోఫలకురసభూపతిరసము | 284 |
| శోఫలకువజ్రమండూరము | ,, |
| శోఫలకు తింత్రిణీమండూరము | 285 |
| శోఫలకు పథ్యములు | ,, |
| శోఫలయందపథ్యములు | ,, |

అతిసార ప్రకరణము.

| | |
|---|---|
| అతిసారకర్మవిపాకము | 286 |
| దానమంత్రము | 287 |
| మూడవకర్మవిపాకము | ,, |
| అతిసారనిదానము | ,, |
| అతిసారసంప్రాప్తి | 288 |
| అతిసారపూర్వరూపము | ,, |
| వాతాతిసారలక్షణము | ,, |
| పిత్తాతిసారలక్షణము | 289 |
| కఫాతిసారలక్షణము | ,, |

| పుట. | సంఖ్య. |
|---|---|
| జ్వరాతిసారలక్షణము | 289 |
| సన్నిపాతాతిసారలక్షణము | 290 |
| దోషాతిసారలక్షణము | ,, |
| శోకాతిసారలక్షణము | ,, |
| ఆమాతిసారలక్షణము | 291 |
| ఆమపక్వాతిసారలక్షణము | ,, |
| అసాధ్యలక్షణము | ,, |
| అసృచ్ఛ | 292 |
| అతిసారోపద్రవములు | ,, |
| రక్తాతిసారనిదానము | ,, |
| ద్వంద్వాతిసారనిదానము | 293 |
| వాతకఫాతిసారనిదానము | ,, |
| భస్త్రాతిసారనిదానము | ,, |
| ప్రవాహికాసంప్రాప్తి | 294 |
| ప్రవాహికాయాంవాతాదిభేదములు | ,, |
| ప్రవాహికలక్షణము | ,, |
| అతిసారనివృత్తిలక్షణము | ,, |
| అతిసారమునకుకుటజాష్టకకషాయము | 295 |
| వాతాతిసారమునకుపూతికాదికషాయం | ,, |
| పథ్యాదికషాయము | ,, |
| సువర్చలాదికషాయము | ,, |
| పిత్తాతిసారమునకు శుంఠ్యాదికషాయ | 296 |
| మధుయష్ట్యాదికషాయము | ,, |
| కట్ఫలాదికషాయము | ,, |
| బిల్వాదికషాయము | ,, |
| శ్లేష్మాతిసారమునకు పథ్యాదికషాయము | ,, |
| కృమిశత్వాదికషాయము | 297 |
| గోకంటకాదికషాయము | ,, |
| చవ్యాది కషాయము | ,, |
| సమంగాది కషాయము | ,, |
| పంచమూలాది కషాయము | ,, |
| ఆమాద్యతిసారములకు చిత్రకాది [illegible] | 298 |
| శ్లేష్మాతిసారమునకు పూతికాదికల్కము | ,, |

| పుట. | సంఖ్య. |
|---|---|
| అంకోల కల్కము | 298 |
| శతావరీ కల్కము | ,, |
| రక్తాతిసారమునకు తిలాదికల్కము | 299 |
| ఆమాతిసారమునకు పాఠాదికషాయము | ,, |
| కళింగాది కషాయము | ,, |
| గుడూచ్యాది కషాయము | ,, |
| ఉశీరాది కషాయము | 300 |
| పిత్తశ్లేష్మాతిసారమునకు ముస్తాది కషాయము | ,, |
| శ్లేష్మపిత్తరక్తాతిసారమునకు సమంగాది కషాయము | ,, |
| వాతశ్లేష్మాతిసారమునకు చిత్రకాది కషాయము | ,, |
| ముద్గకషాయము | 301 |
| శోఫాతిసారమునకు దేవదారు కషాయము | ,, |
| బాలబిల్వాది కల్కము | ,, |
| నాశాతిసారమునకు కారుణ్యసాగర రసము | ,, |
| లోకనాథర రసము | 302 |
| కుబేరరసము | ,, |
| పిత్తాతిసారమునకు లోకేశ్వరరసము | 303 |
| సన్నిపాతాతిసారమునకు తృప్తిసాగరరసము | 304 |
| ఆనందభైరవ రసము | ,, |
| సన్నిపాతాతిసారమునకు సన్నిపాతభైరవరసము | 305 |
| జ్వరాతిసారమునకు పంచామృతపర్పటీరసము | ,, |
| త్రిదోషాతిసారమునకు ఆనందభైరవరసము | 306 |
| ఆమాతిసారమునకు ఆనందరసము | ,, |
| కపిత్థాష్టక చూర్ణము | ,, |
| బృహల్లవంగాదిచూర్ణము | 307 |

| పుట. | సంఖ్య. |
|---|---|
| జంబ్వాది చూర్ణము | 308 |
| కణాదిచూర్ణము | ,, |
| ఆమాతిసారమునకు హారీతక్యాది చూర్ణము | ,, |
| శ్రోంత్యాదిచూర్ణము | 309 |
| పక్వాతిసారమునకు లోధ్రాదిచూర్ణము | ,, |
| కుటజాదిచూర్ణము | ,, |
| రక్తాతిసారమునకు రసాంజనాది చూర్ణము | ,, |
| జ్వరాతిసారమునకు వ్యోషాది చూర్ణము | 310 |
| వాతపిత్తాతిసారమునకు కట్ఫలాది చూర్ణము | ,, |
| భస్త్రాతిసారమునకు శాల్మలీచూర్ణము | ,, |
| ప్రవాహికకు లఘుగంగాధర చూర్ణము | 311 |
| వృద్ధగంగాధర చూర్ణము | ,, |
| బృహద్దాడి మాష్టకచూర్ణము | ,, |
| సర్వాతీసారమునకు భల్లాతాది చూర్ణము | 312 |
| లఘులాయిచూర్ణము | ,, |
| అతిసారమునకు కుంకుమవటికెలు | 313 |
| సూతాది వటుకములు | ,, |
| అభయాది వటుకములు | ,, |
| విశ్వాదివటుకములు | 314 |
| పక్వాతిసారమునకు దాడిమీవటుకములు | ,, |
| జాతీఫలాది వటుకములు | |
| మరీచాది గుటికెలు | 315 |
| ముస్తాది మాత్రలు | ,, |
| కుటజలేహ్యము | ,, |
| అన్యచ్చ | 316 |
| జ్వరాతిసారమునకుదాడిమాది లేహ్యము | ,, |
| నవనీతాది లేహ్యము | 317 |





| పుట. | సంఖ్య. |
|---|---|
| మసూరాద్య ఘృతము | 317 |
| వత్సకాద్య ఘృతము | ,, |
| త్ర్యూషణ ఘృతము | 318 |
| బిల్వతైలము | ,, |
| శుంఠీపుటపాకము | 319 |
| దరదాదిపుటపాకము | ,, |
| జాతీఫలాది పుటపాకము | ,, |
| అతిసార పథ్యములు | 320 |
| అతిసారమునకు అపథ్యములు | ,, |


### సంగ్రహణీ ప్రకరణము.


| పుట. | సంఖ్య. |
|---|---|
| సంగ్రహణీ కర్మవిపాకము | 322 |
| కర్మవిపాకశాన్తి | ,, |
| గుదరోగకర్మ విపాకము | ,, |
| సంగ్రహణీ నిదానము | 323 |
| గ్రహణీ స్థానము | ,, |
| గ్రహణీసంప్రాప్తి మరియులక్షణము | ,, |
| గ్రహణికి పూర్వరూపము | 324 |
| వాతికగ్రహణీ కారణము | ,, |
| వాతికగ్రహణీ లక్షణము | ,, |
| పిత్తసంగ్రహణీ నిదానము | 325 |
| కఫసంగ్రహణీ నిదానము | ,, |
| సన్నిపాతసంగ్రహణీ నిదానము | 326 |
| అసాధ్య లక్షణము | ,, |
| ఘటీయంత్ర గ్రహణీలక్షణము | ,, |
| వాతజగ్రహణికి శాలిపర్ణ్యాదికషాయ | 327 |
| పిత్తజగ్రహణికి తిక్తాదికషాయము | ,, |
| చాతుర్భద్రాది కషాయము | ,, |
| శుంఠ్యాది. కషాయము | 328 |
| పునర్నవాది కషాయము | ,, |
| నాగరాది కషాయము | ,, |
| అతివిషాది కషాయము | ,, |
| దశమూలాది కషాయము | 329 |
| శ్రీఫలాది కల్కము | ,, |

| పుట. | సంఖ్య. |
|---|---|
| సంగ్రహణీ కవాటరసము | 329 |
| గ్రహణీ కవాటరసము | 330 |
| అన్యచ్చ | ,, |
| అన్యచ్చ | ,, |
| వజ్రకవాటరసము | 331 |
| గ్రహణీకామదవారణ సింహరసము | ,, |
| గ్రహణీగజకేసరీ రసము | 332 |
| అన్యచ్చ | ,, |
| సువర్ణరసపర్పటీరసము | 333 |
| అగ్నిసూనురసము | 334 |
| సూతరాజరసము | ,, |
| పూర్ణచంద్రానేంద్రరసము | 335 |
| చిత్రాంబరరసము | 336 |
| అగస్తిసూతరాజరసము | ,, |
| కనకసుందరరసము | 337 |
| క్షారతామ్రరసము | ,, |
| సంగ్రహణులకు నాగరాదిచూర్ణము | 338 |
| పిత్తసంగ్రహణికి యువాన్యాదిచూర్ణం | ,, |
| రసాంజనాదిచూర్ణము | ,, |
| శ్లేష్మగ్రహణికిసత్యాదిచూర్ణము | 339 |
| రాస్నాదిచూర్ణము | ,, |
| శ్లేష్మవాతగ్రహణికికచోరాదిచూర్ణం | ,, |
| భూనింబాదిచూర్ణము | 340 |
| వ్యోషాదిచూర్ణము | ,, |
| తాళీసాదిచూర్ణము | ,, |
| లాహీచూర్ణము | 341 |
| సన్నిపాతగ్రహణికిముస్తాదిచూర్ణము | 342 |
| లవంగాదిచూర్ణము | ,, |
| పాఠాదిచూర్ణము | ,, |
| శుంఠీఘృతము | 343 |
| పంచమూలఘృతము | ,, |
| పిత్తగ్రహణికి చందనాదిఘృతము | ,, |
| బిల్వాగ్నిఘృతము | 344 |
| చాంగేరీఘృతము | |

| పుట. | సంఖ్య. |
|---|---|
| మరీచ్యాదిఘృతము | 345 |
| శొంఠీఘృతము | ,, |
| గ్రహణులకు తాళీసాదిగుటుకములు | 346 |
| గ్రహణులకు నాగరాదిగుటుకములు | ,, |
| గ్రహణులకు శంఖవటుకములు | ,, |
| గ్రహణులకు నూతాదిఘుటికలు | 347 |
| గ్రహణులకు చిత్రకాదిఘుటికలు | ,, |
| గ్రహణులకు కాంకాయనఘుటికలు | 348 |
| వార్తాకఘుటిక | ,, |
| గ్రహణులకుమధుపక్వహరీతకీ | 349 |
| మహాకల్యాణగుణము | 350 |
| ద్రాక్షాసవము | 351 |
| సంగ్రహణీపథ్యములు | ,, |
| అపథ్యములు | 352 |


## వాత ప్రకరణము.


| పుట. | సంఖ్య. |
|---|---|
| వాతవ్యాధికర్మవిపాకము | 354 |
| వాతరోగశాంతి | ,, |
| ధనుర్వాతశాంతి | ,, |
| పక్షవాతశాంతి | 355 |
| రక్తవాతశాంతి | ,, |
| వాతరక్తవాతపిత్తహరశాంతి | ,, |
| వాతపిత్తహరశాంతి | 356 |
| జ్యోతిశ్శాస్త్రాభిప్రాయముచే వాత వ్యాధినిదానము | ,, |
| వాతవ్యాధినిదానము | ,, |
| వాతవ్యాధికి పూర్వరూపము | 357 |
| వాతవ్యాధిస్వరూపము | ,, |
| కోష్ఠగతవాతలక్షణము | 358 |
| కోష్ఠలక్షణము | ,, |
| ఆమాశయగతవాతలక్షణము | ,, |
| ఆమాశయలక్షణము | 359 |
| పక్వాశయస్థవాతలక్షణము | ,, |
| సర్వాంగవాతలక్షణము | ,, |

| పుట. | సంఖ్య. |
|---|---|
| గుదస్థితవాత లక్షణము | 359 |
| శ్రోత్రాదిగతవాతలక్షణము | ,, |
| జృంభవాతలక్షము | 360 |
| ప్రలాపకవాతము | ,, |
| రసాజ్ఞాననిదానము | ,, |
| త్వక్శూన్యతావాతనిదానము | ,, |
| త్వగ్గతవాతలక్షణము | ,, |
| రక్తగతవాతలక్షణము | 361 |
| మాంసగతవాతలక్షణము | ,, |
| మేదోగతవాతలక్షనము | ,, |
| అస్థిగతవాతలక్షధము | ,, |
| మజ్జాగతవాతలక్షణ | ,, |
| శుక్రగతవాతలక్షణము | 362 |
| స్నాయుగతవాతలక్షణము | ,, |
| సంధిగతవాతనిదానము | ,, |
| పిత్తకఫాశ్రితప్రాణవాయు నిదానము | ,, |
| పిత్తకఫాశ్రితఉదానవాయునిధానము | ,, |
| పిత్తకఫాశ్రితసమానవాయునిదానము | 363 |
| పిత్తకఫాశ్రితఅపానవాయునిదానము | ,, |
| పిత్తకఫాశ్రితవ్యానవాయునిదానము | ,, |
| ఆక్షేపకవాయుసామాన్యలక్షణము | ,, |
| ఆక్షేపవాయుచారభేదము | 364 |
| అపతంత్రవాతలక్షణము | ,, |
| దండాపతానకవాతలక్షణము | ,, |
| అపతానకలక్షణము | ,, |
| అసాధ్యలక్షణము | 365 |
| ధనుస్తమ్భవాతలక్షణము | ,, |
| కుబ్జవాతలక్షణము | ,, |
| అంతరాయామవాత లక్షణము | 366 |
| బాహ్యాయామవాతలక్షణము | ,, |
| పక్షవధవాతలక్షణము | ,, |
| సర్వాంగరోగలక్షణము | 367 |
| అర్దితవాతనిధానము | ,, |
| వాతార్దితవాయులక్షణము | 368 |





| పుట. | సంఖ్య. |
|---|---|
| పిత్తాశ్రిత-కఫాశ్రితార్దితవాయు లక్షణము | 368 |
| అర్దితసాధ్యాసాధ్యములు | ,, |
| హనుగ్రహ నిదానము | ,, |
| మన్యాస్తంభవాయు లక్షణము | 369 |
| జిహ్వాస్తంభవాయునిదానము | ,, |
| శిరోగ్రహవాయు నిదానము | ,, |
| గృధ్రసీ లక్షణము | 370 |
| వాతజగృధ్రసీవాత లక్షణము | ,, |
| వాతశ్లేష్మజగధ్రసీవాత నిదానము | ,, |
| విశ్వాచీవాత లక్షణము | ,, |
| క్రోష్టుశీర్ష లక్షణము | ,, |
| ఖంజ పంగు వీటిలక్షణము | 371 |
| కలాయఖంజలక్షణము | ,, |
| వాతకంటకనిదానము | ,, |
| పాదదాహ లక్షణము | ,, |
| పాదహర్ష లక్షణము | ,, |
| బాహుశోష నిదానము | 372 |
| అవబాహుక లక్షణము | ,, |
| మూకమిమ్మిణగద్గదవీటి లక్షణములు | ,, |
| ఆధ్మానవాయు లక్షణము | ,, |
| ప్రత్యాధ్మాన నిదానము | ,, |
| వాతష్ఠీలా నిదానము | 373 |
| ప్రత్యష్ఠీలా నిదానము | ,, |
| ఖల్లీవాత లక్షణము | ,, |


## అశీతవాత నిదానము.


| పుట. | సంఖ్య. |
|---|---|
| ధూమవాత లక్షణము | 373 |
| విధూమవాతలక్షణము | 374 |
| ఏకాంగవాత లక్షణము | ,, |
| కఫవాత లక్షణము | ,, |
| జిహ్వాంగవాతలక్షణము | ,, |
| స్కంధవాత లక్షణము | 375 |
| కంధరవాత లక్షణము | ,, |

| పుట, | సంఖ్య. |
|---|---|
| పాదవాతలక్షణము | 375 |
| మధువాత లక్షణము | ,, |
| వస్తివాత లక్షణము | ,, |
| క్షుతవాత లక్షణము | 376 |
| శృంఖలవాత లక్షణము | ,, |
| విస్ఫోటవాత లక్షణము | ,, |
| స్నాయువాత లక్షణము | ,, |
| గృధ్రివాత లక్షణము | 377 |
| పాంశువాత లక్షణము | ,, |
| స్ఖలనవాత లక్షణము | ,, |
| శుక్లవాత లక్షణము | ,, |
| నూతికావాత లక్షణము | 378 |
| త్వగ్వాత లక్షణము | ,, |
| భోగవాత లక్షణము | ,, |
| కికృసవాత లక్షణము | ,, |
| కటివాత లక్షణము | 378 |
| మలబద్ధవాత లక్షణము | ,, |
| మూత్రబద్ధవాత లక్షణము | ,, |
| ఊరుస్తమ్భవాత లక్షణము | ,, |
| ఊరువాత లక్షణము | 379 |
| తిమిరవాత లక్షణము | 380 |
| కంపవాత లక్షణము | ,, |
| బాహుకంప వాతలక్షణము | ,, |
| శీతవాత లక్షణము | ,, |
| సిరావాత లక్షణము | 381 |
| నయనవాత లక్షణము | ,, |
| నాసావాత లక్షణము | ,, |
| ముఖవాత లక్షణము | ,, |
| ఉదరవాత లక్షణము | 382 |
| కుక్షివాత లక్షణము | ,, |
| అజీర్ణవాత లక్షణము | ,, |
| అమ్లవాత లక్షణము | ,, |
| అనులోమవాత లక్షణము | 383 |
| విలోమవాత లక్షణము | ,, |

| పుట. | సంఖ్య. |
|---|---|
| ధమన్యాత లక్షణము | 383 |
| పక్షఘాతవాయు లక్షణము | ,, |
| అర్ధాంగవాత లక్షణము | 384 |
| పార్శ్వవాత లక్షణము | ,, |
| ఆతపవాత లక్షణము | ,, |
| అగ్నివాత లక్షణము | ,, |
| ఆఢ్యవాత లక్షణము | 385 |
| శుష్కవాత లక్షణము | ,, |
| సుప్తవాత లక్షణము | ,, |
| సంధివాత లక్షణము | ,, |
| సాధ్యవాత లక్షణము | 386 |
| శిరోవాత లక్షణము | ,, |
| స్వరహీన వాతలక్షణము | ,, |
| రక్తవాత లక్షణము | ,, |
| క్షీణవాత లక్షణము | 387 |
| ఖంజావాత లక్షణము | ,, |
| కళావాత లక్షణము | ,, |
| అవయవాంగవాత లక్షణము | ,, |
| స్త్యానవాత లక్షణము | ,, |
| గుల్ఫవాత లక్షణము | 388 |
| అంగుళీవాత లక్షణము | ,, |
| జానువాత లక్షణము | ,, |
| జంఘావాత లక్షణము | ,, |
| అస్థివాత లక్షణము | 389 |
| కాకవాత లక్షణము | ,, |
| భ్రమణవాత లక్షణము | ,, |
| పంగువాత లక్షణము | ,, |
| దండవాత లక్షణము | ,, |
| మందవాత లక్షణము | 390 |
| కోష్ఠవాత లక్షణము | ,, |
| గుల్మవాత లక్షణము | ,, |
| మజ్జావాత లక్షణము | 391 |
| క్షతవాత లక్షణము | ,, |
| వసావాత లక్షణము | ,, |

| పుట. | సంఖ్య. |
|---|---|
| అణువాత లక్షణము | 391 |
| దధివాత లక్షణము | 392 |
| కర్ణవాత లక్షణము | ,, |
| బధిరవాత లక్షణము | ,, |
| ఉన్మాదవాత లక్షణము | ,, |
| ఊర్ధ్వవాత లక్షణము | 393 |
| ఆమవాత లక్షణము | ,, |
| కోష్ఠగతవాత చికిత్స | ,, |
| ఆమాశయగతవాత చికిత్స | 394 |
| పక్వాశయవాత చికిత్స | ,, |
| సర్వాంగవాత చికిత్స | ,, |
| గుదస్థితవాత చికిత్స | 395 |
| శ్రోత్రాదిగతవాత చికిత్స | ,, |
| జృంభవాత చికిత్స | ,, |
| ప్రలాపకవాత చికిత్స | ,, |
| రసాజ్ఞాన చికిత్స | 396 |
| త్వక్శూన్యత చికిత్స | ,, |
| సప్తధాతుగతవాయు చికిత్స | ,, |
| స్నాయుగత చికిత్స | 397 |
| సంధిగతవాత చికిత్స | ,, |
| పిత్తకఫాశ్రిత ప్రాణాదివాత చికిత్స | ,, |
| ఆక్షేపకవాయు చికిత్స | ,, |
| మహారాస్నాది కషాయము | 398 |
| మహాబిల్వాది కషాయము | 399 |
| సర్వాంగవాతమునకు మాషాదికషాయము | ,, |
| కపికచ్ఛ్వాదికషాయము | 400 |
| గృధ్రసీవాతమునకు రాస్నాదికషాయం | ,, |
| స్వచ్ఛందభైరవ రసము | ,, |
| సమీరపన్నగ రసము | 401 |
| వాతరాక్షస రసము | ,, |
| వాతారిరసము | 402 |
| సమీరగజకేసరీ రసము | ,, |
| మృతసంజీవనీ రసము | 403 |

| పుట. | సంఖ్య. |
|---|---|
| వాతగజాంకుశ రసము | 403 |
| వ్యాధిగజకేసరీ రసము | 404 |
| సూర్యప్రభావ ఘుటిక | ,, |
| లఘువాత విధ్వంసమాత్ర రసము | 406 |
| వహ్నికుమార రసము | ,, |
| వాతవిధ్వంస రసము | 407 |
| సమీరపన్నగ రసము | ,, |
| రసేంద్ర చిన్తామణి | 408 |
| కాలకంటక రసము | ,, |
| త్రిగుణాఖ్య రసము | 409 |
| విధూమవాతమునకు వాతాది రసము | 410 |
| ఏకాంగవాతమునకు స్వర్ణారి రసము | ,, |
| కఫవాతారి రసము | 411 |
| జిహ్వాంగ వాతాంకుశ రసము | ,, |
| స్కంధవాతమునకు వాతముద్గరరసము | 412 |
| పాదవాతమునకు స్వచ్ఛందనాయక రసము | ,, |
| వస్తివాతమునకు స్వచ్ఛందభైరవరసము | ,, |
| శృంఖలవాతమునకు త్రిగుణాఖ్య రసము | 413 |
| శుక్లవాతమునకు ఫణిపతిరసము | ,, |
| నష్టేంద్రియమునకు వాతాంతక రసము | 414 |
| సూతికావాతమునకు బడబానల రసము | 415 |
| సూతికావాతమునకు వాతవిధ్వంసి రసము | ,, |
| కటివాతమునకు వాతకేసరీ రసము | 416 |
| ఊరుస్తంభవాతమునకు వాతగజాంకుశ రసము | ,, |
| కంపవాతమునకు విజయభైరవ రసము | 417 |
| శీతవాతమునకు అగ్నికుమార రసము | ,, |
| మూకవాతమునకు చతుర్ముఖ రసము | 418 |
| అశీతివాతమునకు కాలాగ్నిరుద్రరసము | ,, |

| పుట. | సంఖ్య. |
|---|---|
| విలోమవాతమునకు వాతసంమోహన రసము | 418 |
| విలోమవాతమునకు సింహనాద రసము | 419 |
| పక్షఘాతవాతమునకు కాలకంఠ రసము | ,, |
| ఆతపవాతమునకు వాతశార్దూలరసము | 420 |
| అగ్నివాతమునకు వీరభద్రరసము | ,, |
| సుప్తవాతమునకు కనకసుందర రసము | 421 |
| రక్తవాతమునకు రక్తవాతాంతక రసము | ,, |
| ఖంజావాతమునకు వాతగజ రసము | ,, |
| స్త్యానవాతమునకు వాతోన్మూల రసము | 422 |
| గుల్ఫవాతమునకు ప్రాణవల్లభ రసము | ,, |
| జంఘావాతమునకు లక్ష్మీవిలాస రసము | 423 |
| భ్రమణవాతమునకు విష్ణుపరాక్రమ రసము | ,, |
| దండవాతమునకు విజయభైరవ రసము | 424 |
| మందవాతమునకు కాలకంటక రసము | ,, |
| కోష్ఠవాతమునకు స్వచ్ఛందభైరవ రసము | 425 |
| గుల్మవాతమునకు త్రివిక్రమ రసము | ,, |
| దధివాతారి రసము | ,, |
| ఊర్ధ్వవాతమునకు వాతారి రసము | 426 |
| శుంఠీచూర్ణము | ,, |
| నారాచ చూర్ణము | 427 |
| హింగ్వాది చూర్ణము | ,, |
| రాస్నాది చూర్ణము | ,, |
| శిగ్రుమూలాది చూర్ణము | 428 |
| అజామోదాది చూర్ణము | ,, |

| పుట. | సంఖ్య. |
| --- | --- |
| కుష్ఠాది చూర్ణము | 428 |
| ఘామవాతమునకు త్రిఫలాదిచూర్ణము | ,, |
| స్నాయువాతమునకు భృంగరాజ చూర్ణము | 429 |
| భోగవాతమునకు ఏరండమూలచూర్ణము | ,, |
| మలబద్ధవాతమునకు వాకుచ్యాది చూర్ణము | ,, |
| ముఖవాతమునకు విళంగాది చూర్ణము | ,, |
| పథ్యాది గుగ్గులు | 430 |
| ద్వాత్రింశక గుగ్గులు | 431 |
| షడశీత గుగ్గులు | ,, |
| భ్రమవాతమునకు విశ్వాద్య గుగ్గులు | 433 |
| అస్థిమజ్జాగతజ్వరమునకు శేతకాది తైలము | 434 |
| ఖాఖ్యోయామవాతమునకు సర్జతైలము | ,, |
| వక్షాఘాతమునకు గ్రంధికాది తైలము | ,, |
| వక్షాఘాతమునకు మాషాదితైలము | 435 |
| సర్జతైలము | ,, |
| సమస్తవాతములకు లఘువిషగర్భతైలము | ,, |
| మహావిషగర్భ తైలము | 436 |
| ప్రసారిణీ తైలము | 437 |
| శతావరీ తైలము | 438 |
| మాష తైలము | 439 |
| శతావరీనారాయణ తైలము | 440 |
| ప్రసారిణీతైలము రెండవప్రకారము | 441 |
| విషగర్భ తైలము | 443 |
| వ్యాఘ్రీ తైలము | 444 |
| మహాబలాది తైలము | 445 |
| శతావరీతైలము రెండవప్రకారము | 446 |
| చందనాది తైలము | 447 |
| కాసాన్నభూతిక తైలము | 449 |
| బలా తైలము | 450 |
| గ్రీవస్తంభాదివాతమునకు మాషాది తైలము | 451 |

| పుట. | సంఖ్య. |
| --- | --- |
| బాహుకంపవాతమునకుమాషతైలము | 452 |
| ఆమ్లాదివాతములకు విషతిందుక తైలము | ,, |
| సర్వహీనవాతమునకు వాతకులాంతక తైలము | 453 |
| కర్ణవాతమునకు దశమూలాది తైలము | ,, |
| సర్వవాతములకు అర్కాదితైలము | ,, |
| ఏరండపుట పాకము | 454 |
| రసోన పాకము | 455 |
| కుబేర పాకము | ,, |
| లశున పాకము | 456 |
| స్కంధవాతమునకు ఇంద్రవారుణి ఘుటికలు | 457 |
| మధువాత॥నకు పిప్పల్యాది ఘుటికలు | ,, |
| గృధ్రవాతమునకు ద్రాక్షాది ఘుటికలు | 458 |
| ఆఢ్యవాతమునకు ప్రభావతి వటుకము | ,, |
| పంగువాతమునకు ప్రభావతివటుకము | 459 |
| స్నాయువాతమునకుపంచాననకల్పం | 460 |
| పక్ష ఆర్దితవాతములకుభృంగాదినస్యము | ,, |
| మూర్ఛావాతమునకు మధూకాదినస్యం | ,, |
| ఆర్దితవాతములకు కాశ్మర్యాదినస్యము | 461 |
| మూర్ఛాదులకు కుంకుమాదినస్యము | ,, |
| సర్వవాతములకు త్రికటుకాదినస్యము | ,, |
| వాతసాధ్యాసాధ్యములు | 462 |
| వాతరోగ పథ్యములు | ,, |
| అపథ్యములు | 464 |


## పిత్త ప్రకరణము.


| | |
| --- | --- |
| రక్తపిత్త కర్మవిపాకము | 466 |
| రక్తపిత్తమునకు జ్యోతిశ్శాస్త్రాభి ప్రాయము | ,, |
| రక్తపిత్త నిదానము | 467 |
| రక్తపిత్తమునకు పూర్వరూపము | ,, |
| రక్తపిత్తాసాధ్య లక్షణము | ,, |





| పుట. | సంఖ్య. |
| --- | --- |
| వాతరక్తపిత్త నిదానము | 468 |
| పైత్తికరక్తపిత్త నిదానము | ,, |
| కఫజరక్తపిత్త నిదానము | ,, |
| కఫవాయుసంబంధమువలన రక్తపిత్త ప్రవర్తన | ,, |
| ద్వంద్వజసన్నిపాత రక్తపిత్త నిదానము | ,, |
| అసాధ్యరక్తపిత్త లక్షణము | 469 |
| రక్తపిత్తోపద్రవ లక్షణము | ,, |
| అసాధ్య లక్షణము | 470 |
| రక్తపిత్తాపచారములు | ,, |


## రక్తపిత్త కషాయములు.


| | |
| --- | --- |
| రక్తపిత్తమునకు త్రిఫలాదికషాయము | 471 |
| హ్రీబేరాది కషాయము | ,, |
| ఇక్ష్వాది కషాయము | ,, |
| చందనాది కషాయము | 472 |
| ఉశీరాది కషాయము | ,, |
| అమృతాది కషాయము | ,, |
| ముద్గాది కషాయము | ,, |
| యష్ట్యాది కషాయము | 473 |
| అటరూషాది కషాయము | ,, |
| వాసాది కషాయము | ,, |
| రక్తపిత్తకుఠార రసము | ,, |
| సుధానిధి రసము | 474 |
| రక్తపిత్తమునకు ఖర్జూరాది రసాయనం | ,, |
| రక్తపిత్తమునకు ఉశీరాది చూర్ణము | 475 |
| మృద్వీకాది చూర్ణము | ,, |
| చందనాది చూర్ణము | 476 |
| పత్రకాది చూర్ణము | ,, |
| కర్పూరాది చూర్ణము | 477 |
| కూష్మాండాది లేహ్యము | 478 |
| ఖండకూష్మాండ లేహ్యము | 479 |
| వాసాఖండాది లేహ్యము | ,, |
| ఖండికావ లేహ్యము | 480 |

| పుట. | సంఖ్య. |
| --- | --- |
| కామదేవ ఘృతము | 481 |
| దూర్వా ఘృతము | 482 |
| దూర్వా తైలము | 483 |
| వృషాది స్వరసము | ,, |
| వాసాది స్వరసము | ,, |
| మధ్వాది పేయము | 484 |
| శతావర్యాది పేయము | ,, |
| హరీతక్యాది నస్యము | ,, |
| దాడిమీపుష్పాది నస్యము | ,, |
| ఆర్ద్రికాది నస్యము | 485 |
| రక్తపిత్తహర వమనములు | ,, |
| ఆరగ్వధాది రేచనము | ,, |
| రక్తపిత్తమునకు పథ్యములు | ,, |
| అపథ్యములు | 487 |
| చతుర్వింశతి పైత్య నిదానము | ,, |
| అవర్ణపైత్య లక్షణము | 488 |
| వివర్ణపైత్య లక్షణము | ,, |
| మూర్చావర్తపైత్య లక్షణము | ,, |
| కామిలాపైత్య లక్షణము | ,, |
| ఆమ్లపైత్య లక్షణము | 489 |
| రక్తపైత్య లక్షణము | 490 |
| స్వేదపైత్య లక్షణము | ,, |
| ఉన్మాదపైత్య లక్షణము | ,, |
| పుండరీకపైత్య లక్షణము | ,, |
| భుజంగపైత్య లక్షణము | ,, |
| కరపాదపైత్య లక్షణము | 491 |
| శీతపైత్య లక్షణము | ,, |
| మూర్ఛాపైత్య లక్షణము | ,, |
| మధురపైత్య లక్షణము | ,, |
| కుసుమపైత్య లక్షణము | ,, |
| క్రోధపైత్య లక్షణము | 492 |
| భ్రంశపైత్య లక్షణము | ,, |
| శిరఃపైత్య లక్షణము | ,, |
| క్షుధాపైత్య లక్షణము | ,, |
| తృష్ణాపైత్య లక్షణము | ,, |

| పుట. | సంఖ్య. |
|---|---|
| దుర్భాషా పైత్య లక్షణము | 493 |
| చర్మపైత్య లక్షణము | ,, |
| దుర్గంధపైత్య లక్షణము | ,, |
| మదనపైత్య లక్షణము | ,, |
| చతుర్వింశతిపిత్తములకు ఏలాదిచూర్ణం | ,, |
| భ్రంశపిత్తమునకు భృంగరాజ చూర్ణము | 494 |
| అవర్ణపైత్యమునకు పైత్యాంతకరసము | ,, |
| వివర్ణపైత్యమునకు బడబాగ్ని రసము | 495 |
| మూర్ధ్వావర్తపైత్యమునకు మృగజరసము | ,, |
| కామిలాపైత్యమునకు కపర్దకరసము | 496 |
| ఆమ్లపైత్యమునకు సుధానిధిరసము | ,, |
| ఆమ్లపిత్తమునకు సంజీవరసము | 497 |
| ఆమ్లపిత్తమునకు పిత్తభంజనరసము | ,, |
| లీలావిలాస రసము | 498 |
| స్వేదపైత్యమునకు అమృతేశ్వరరసము | 499 |
| ఉన్మాదపైత్యమునకు చండభైరవరసము | ,, |
| పుండరీకపైత్యమునకువిశ్వమూర్తిరసం | 500 |
| సర్వపైత్యములకు పాణిబద్ధరసము | ,, |
| శీతపైత్యమునకు పూర్ణాభ్రకరసము | ,, |
| మూర్ఛాపైత్యమునకు పైత్యాంకుశ రసము | 501 |
| మధురపైత్యమునకు పైత్యగజాంకుశ రసము | ,, |
| కుసుమపైత్యములకు గజకేసరీ రసము | 502 |
| క్రోధపైత్యమునకు నారాచరసము | ,, |
| శిరఃపైత్యమునకు పైత్యకాలాంతకరసం | ,, |
| క్షుధాపైత్యమునకు పిత్తభంజన రసము | ,, |
| తృష్ణాపైత్యమునకు పైత్యహింసక రసం | ,, |
| చర్మపైత్యమునకు పిత్తవిధ్వంస రసము | ,, |
| మదనపైత్యమునకు రామబాణరసము | 504 |
| సర్వపైత్యములకు మహాకుమారీ తైలము | ,, |
| మహాశతావరీ తైలము | 505 |
| ఆమలక తైలము | 507 |
| కేతకీ తైలము | ,, |

| పుట. | సంఖ్య. |
|---|---|
| భృంగామలక తైలము | 508 |
| మహాచించాది లేహ్యము | 509 |
| మహాబిల్వాది లేహ్యము | 511 |
| శతావరీ రసాయనము | 513 |
| పైత్యరోగములయందు పథ్యములు | 514 |
| పైత్యరోగములయందపథ్యములు | 515 |


## అరుచి ప్రకరణము.


| | |
|---|---|
| అరుచిరోగ కర్మవిపాకము | 516 |
| జ్యోతిశ్శాస్త్రాభిప్రాయము | ,, |
| అరోచక నిదానము | 517 |
| అరోచక కారణము | ,, |
| పిత్తజన్యఅరోచక నిదానము | ,, |
| కఫజన్యఅరోచక నిదానము | 518 |
| తాళీసాది చూర్ణము | ,, |
| ఖాండవ చూర్ణము | 519 |
| యవానీఖాండవ చూర్ణము | ,, |
| ఆమలకాది చూర్ణము | 520 |
| కర్పూరాది చూర్ణము | ,, |
| చవ్యాది చూర్ణము | ,, |
| దాడిమ చూర్ణము | 521 |
| పిప్పల్యాది చూర్ణము | ,, |
| శుంఠ్యాది చూర్ణము | ,, |
| ఖండార్ద్రిక యోగము | 522 |
| ఆర్ద్రికమాతులుంగావ లేహ్యము | ,, |
| శృంగబేరాది లేహ్యము | 523 |
| కారవ్యాదిఘుటిక | ,, |
| రాజికాది శిఖరిణీ | ,, |
| తామ్ర శిఖరిణీ | 524 |
| అమృత ప్రభావవటుకములు | ,, |
| లవణార్ద్రిక యోగము | ,, |
| జీరకాది ఘృతము | 525 |
| అరుచికి పథ్యములు | ,, |
| అరుచి కపథ్యములు | 526 |




## ఛర్ది ప్రకరణము.


| పుట. | సంఖ్య. |
|---|---|
| ఛర్దిరోగ కర్మవిపాకము | 527 |
| జ్యోతిశ్శాస్త్రాభిప్రాయము | ,, |
| ఛర్దినిదానము సంప్రాప్తి వీటి లక్షణము | 528 |
| పూర్వరూపము | ,, |
| వాతఛర్ది లక్షణము | 529 |
| పిత్తచ్ఛర్ది లక్షణము | ,, |
| కఫఛర్ది లక్షణము | ,, |
| సన్నిపాతఛర్ది లక్షణము | ,, |
| అసాధ్యఛర్ది లక్షణము | 530 |
| ఆగంతుకఛర్ది లక్షణము | ,, |
| ఛర్ద్యుపద్రవములు | 531 |
| పిత్తఛర్దికి పర్పటాది కషాయము | ,, |
| గుడూచ్యాది కషాయము | ,, |
| బిల్వాది కషాయము | ,, |
| ముద్గకషాయము | ,, |
| ఆమ్రాస్థి కషాయము | 532 |
| జంబూపల్లవాది కషాయము | ,, |
| లాజాది యూషము | ,, |
| విడంగాది చూర్ణము | ,, |
| ఏలాది చూర్ణము | 533 |
| హరీతకీ చూర్ణము | ,, |
| జాతీపత్ర చూర్ణము | ,, |
| పారదాది చూర్ణము | ,, |
| మాక్షికాశకృదవలేహ్యము | 534 |
| కోలాద్యవ లేహ్యము | ,, |
| మయూరపక్షభస్మావలేహ్యము | ,, |
| తధిత్థరసాది లేహ్యము | ,, |
| బిల్వాది లేహ్యము | ,, |
| పద్మకాది ఘృతము | 535 |
| పటోలాద్య ఘృతము | ,, |
| పంచఛర్దులకు పూర్ణచంద్రోదయ సిందూరము | , |

| పుట. | సంఖ్య. |
|---|---|
| లాజాది కల్పము | 536 |
| కృష్ణాది కల్పము | ,, |
| కాంప్రాస్థి కల్పము | 537 |
| ఛర్దులయందనుపానము | ,, |
| పిత్తఛర్దులకు వుపచారములు | ,, |
| వాతఛర్దులకు వుపచారములు | ,, |
| వమనామృత యోగము | 538 |
| ఛర్దిరోగములకు పథ్యములు | ,, |
| ఛర్దిరోగములకు అపథ్యములు | 539 |


## కాస ప్రకరణము.


| | |
|---|---|
| కాసరోగ కర్మవిపాకము | 540 |
| రెండవ ప్రకారము | ,, |
| మూడవ ప్రకారము | ,, |
| జ్యోతిశ్శాస్త్రాభిపాయము | 541 |
| కారణము సంప్రాప్తిని రుక్తి | ,, |
| సంఖ్య రూపము సంప్రాప్తి | ,, |
| పూర్వ రూపము | ,, |
| వాతజకాస నిదానము | 542 |
| పిత్తజకాస నిదానము | ,, |
| కఫజకాస నిదానము | ,, |
| క్షతకాస నిదానము | ,, |
| క్షతకాస లక్షణము | 543 |
| క్షయకాస నిదానము | ,, |
| క్షయకాస లక్షణము | ,, |
| సాధ్యాసాధ్య విచారము | 544 |
| సన్నిపాత లక్షణము | ,, |
| వింశతిశ్లేష్మ రోగములు | ,, |
| పూర్వకాస లక్షణము | 545 |
| క్షయకాస లక్షణము | ,, |
| రక్తకాస లక్షణము | ,, |
| చిప్పికాకాస లక్షణము | 546 |
| వాతకాస లక్షణము | ,, |
| పిత్తకాస లక్షణము | ,, |
| క్షతకాస లక్షణము | ,, |

| పుట. | సంఖ్య. |
|---|---|
| శుక్తికాకాస లక్షణము | 547 |
| ఆమకాస లక్షణము | ,, |
| పాండుకాస లక్షణము | ,, |
| కృష్ణకాస లక్షణము | ,, |
| శ్లేష్మకాస లక్షణము | 548 |
| దధికాస లక్షణము | ,, |
| శ్లేష్మజిహ్వాకకాస లక్షణము | ,, |
| కంఠజిహ్వాకకాస లక్షణము | ,, |
| ఉపజిహ్వాకకాస లక్షణము | 549 |
| జిహ్వాకకాస లక్షణము | ,, |
| ఊర్ధ్వకాస లక్షణము | ,, |
| శ్లేష్మభంగకాస లక్షణము | ,, |
| కుష్ఠకాస లక్షణము | 550 |
| వాతకాసలకు దశమూల కషాయము | ,, |
| పంచమూల కషాయము | ,, |
| పిత్తకాసలకు సింహాస్యాది కషాయము | ,, |
| బలాది కషాయము | ,, |
| శత్యాది కషాయము | 551 |
| సత్యాదికషాయము మతాంతరము | ,, |
| కంటకార్యాది కషాయము | ,, |
| పిప్పల్యాది కషాయము | ,, |
| భార్గ్యాది కషాయము | 552 |
| కులిత్థాది కషాయము | ,, |
| పుష్కరాది కషాయము | ,, |
| గురుపంచమూలీ కషాయము | ,, |
| వాసాది కషాయము | ,, |
| కాసలకు రుద్రపర్పటీ రసము | 553 |
| భూతాంకుశ రసము | ,, |
| పిత్తకాస రసము | 554 |
| తారేశ్వర రసము | ,, |
| సూర్య రసము | 555 |
| కాసవిధూవన రసము | ,, |
| హేమగర్భపోటలీ రసము | ,, |
| పర్పటీ రసము | 556 |

| పుట. | సంఖ్య. |
|---|---|
| తామ్రపర్పటీ రసము | 557 |
| హేమగర్భపోటలీరసము 2 వ ప్రకారము | 558 |
| కాసకేసరీ రసము | ,, |
| నీలకంఠ రసము | 559 |
| లోకనాథపోటలీ రసము | ,, |
| అమృతార్ణవ రసము | 560 |
| అగ్ని రసము | ,, |
| రసయోగాగ్నికుమార రసము | ,, |
| స్వయమగ్ని రసము | 561 |
| సర్వాంగసుందర రసము | 562 |
| విజయభైరవ రసము | ,, |
| త్రినేత్రక రసము | 563 |
| ఆమ్లకాసమునకు చంద్రామృత రసము | ,, |
| పాండుకాసకుకాససంహారభైరవరసం | 564 |
| శ్లేష్మజిహ్వాకకాసమునకు శిలాతాళరసం | ,, |
| చిత్రకాది లేహ్యము | ,, |
| క్షుద్రావ లేహ్యము | 565 |
| మహాక్షుద్రాది లేహ్యము | 566 |
| లఘుక్షుద్రాది లేహ్యము | ,, |
| క్షతకాసలకు ఇక్ష్వాది లేహ్యము | 567 |
| వాసాకూష్మాండ లేహ్యము | ,, |
| పిప్పల్యాద లేహ్యము | ,, |
| కంటకార్యాది లేహ్యము | 568 |
| అగస్త్యహరీతక్యాది లేహ్యము | ,, |
| ఆర్ద్రికాది లేహ్యము | 569 |
| వ్యాఘ్రీహరీతక్యాది లేహ్యము | 570 |
| కాసఖండనావ లేహ్యము | ,, |
| ఖండామలక లేహ్యము | 571 |
| కాసలకు శుంఠ్యాది చూర్ణము | ,, |
| భద్రముస్తాది చూర్ణము | 572 |
| కటుత్రయాది చూర్ణము | ,, |
| భార్గ్యాది చూర్ణము | ,, |
| లవంగాది చూర్ణము | ,, |
| పిప్పల్యాది చూర్ణము | 573 |





| పుట. | సంఖ్య. |
|---|---|
| కర్పూరాది చూర్ణము | 573 |
| త్రికటుకాది చూర్ణము | ,, |
| జ్వక్షారాది చూర్ణము | ,, |
| ఘనాది ఘుటికలు | 574 |
| హరీతక్యాది ఘుటికలు | ,, |
| త్రిజాతాది ఘుటికలు | ,, |
| మరీచ్యాది ఘుటికలు | 575 |
| లవంగాది ఘుటికలు | ,, |
| ధనంజయ ఘుటికలు | ,, |
| ఖదిరాది ఘుటికలు | ,, |
| వ్యోషాది ఘుటికలు | 576 |
| పిప్పల్యాది ఘుటికలు | ,, |
| కఫాగ్ని వటుకములు | 577 |
| దగ్గులకు దశమూలాది ఘృతము | ,, |
| వ్యోషాది ఘృతము | ,, |
| పిప్పల్యాది ఘృతము | ,, |
| నిర్గుండీ ఘృతము | 578 |
| వ్యాఘ్రాది ఘృతము | ,, |
| గుడూచ్యాది ఘృతము | ,, |
| త్ర్యూషణాది ఘృతము | ,, |
| కంటకారీ ఘృతము | 579 |
| కాసధూమములు | ,, |
| అర్కమూలాది ధూమము | 580 |
| మనశ్శిలాది ధూమము | ,, |
| జాతీపత్రాది ధూమము | ,, |
| హరిద్రా ధూమము | 581 |
| కాసలకు పథ్యములు | ,, |
| కాసలకు అపథ్యములు | ,, |


## శ్వాస ప్రకరణము.


| పుట. | సంఖ్య. |
|---|---|
| శ్వాసరోగ కర్మవిపాకము | 582 |
| కర్మవిపాక శాంతి | ,, |
| అన్యచ్చ | 583 |
| శ్వాస భేదములు | ,, |

| పుట. | సంఖ్య. |
|---|---|
| సంప్రాప్తి | 583 |
| మహాశ్వాస లక్షణము | ,, |
| ఊర్ధ్వశ్వాస నిదానము | 584 |
| ఊర్ధ్వశ్వాసాసాధ్య లక్షణము | ,, |
| ఛిన్నశ్వాస నిదానము | ,, |
| తమకశ్వాస లక్షణము | 585 |
| ప్రతమక నిదానము | 586 |
| క్షుద్రశ్వాస నిదానము | ,, |
| అసాధ్య లక్షణము | 587 |
| దశమూలాది కషాయము | ,, |
| శుంఠ్యాది కషాయము | ,, |
| ద్రాక్షాది కషాయము | ,, |
| కులుత్థాది కషాయము | 588 |
| దేవదార్వ్యాది కషాయము | ,, |
| సింహ్యాది కషాయము | ,, |
| వాసాద కషాయము | ,, |
| మరీచ్యాది కషాయము | ,, |
| సూర్యావర్త రసము | 589 |
| అమృతార్ణవ రసము | ,, |
| శ్వాసహేమాద్రి రసము | ,, |
| ఉదయభాస్కర రసము | 590 |
| శ్వాసకాలేశ్వర రసము | ,, |
| శ్వాసకుఠార రసము | 591 |
| అన్యచ్చ | ,, |
| శ్వాసకుఠార లేహ్యము | ,, |
| పంచపత్రసార లేహ్యము | 592 |
| కళింగాది లేహ్యము | ,, |
| లఘువ్యాఘ్రాది లేహ్యము | 593 |
| క్షుద్రాది లేహ్యము | ,, |
| కంటకార్యాది లేహ్యము | 594 |
| వాసావ లేహ్యము | ,, |
| ద్రాక్షాది లేహ్యము | 595 |
| హరిద్రాద్యవ లేహ్యము | ,, |
| భార్గ్యాది లేహ్యము | ,, |

| పుట. | సంఖ్య |
|---|---|
| గుడాద్యవ లేహ్యము | 595 |
| శిలాద్య లేహ్యము | 596 |
| విభీతక లేహ్యము | ,, |
| శృంగ్యాది చూర్ణము | ,, |
| శుంఠ్యాది చూర్ణము | ,, |
| మర్కటీ చూర్ణము | 597 |
| శఠ్యాది చూర్ణము | ,, |
| భార్గ్యాది చూర్ణము | ,, |
| విడంగాది చూర్ణము | ,, |
| దాడిమాది చూర్ణము | 598 |
| కూష్మాండశిఖా చూర్ణము | ,, |
| పారదాది గుటికలు | ,, |
| లవంగాది గుటికలు | ,, |
| అన్యచ్ఛ | ,, |
| త్రికటువటుకములు | 599 |
| ఫలత్రయగుటికలు | ,, |
| తాళీస ఘృతము | ,, |
| పంచసార ఘృతము | ,, |
| భార్గీగుడరసాయనము | 600 |
| శ్వాసకు పథ్యములు | 601 |
| అపథ్యములు | ,, |

## హిక్కారోగ ప్రకరణము.

| | |
|---|---|
| హిక్కారోగకర్మ విపాకము | 602 |
| హిక్కా నిదానము | ,, |
| సంప్రాప్తి | ,, |
| హిక్కా భేదములు | 603 |
| పూర్వ రూపము | ,, |
| అన్నజహిక్కా నిదానము | ,, |
| యమళాహిక్కా నిదానము | ,, |
| క్షుద్రజహిక్కా నిదానము | ,, |
| గంభీరహిక్కా నిదానము | 604 |
| మహాహిక్కా నిదానము | ,, |
| అసాధ్యహిక్కా నిదానము | ,, |

| పుట. | సంఖ్య. |
|---|---|
| కులిత్థాది కషాయము | 605 |
| అభయాది కల్కము | ,, |
| చంద్రసూర కషాయము | ,, |
| దశమూలీ కషాయము | ,, |
| కులిత్థాది కషాయము | ,, |
| ధాత్ర్యాది కషాయము | 606 |
| దశమూలీ కషాయము | ,, |
| శంఖచూళ రసము | ,, |
| మేఘడంబ రసము | ,, |
| హరిద్రాది లేహ్యము | 607 |
| శిఖి లేహ్యము | ,, |
| పిప్పల్యాది లేహ్యము | ,, |
| కోనమజ్జాది లేహ్యము | ,, |
| యష్ట్యాది చూర్ణము | 608 |
| విశ్వా చూర్ణము | ,, |
| కృష్ణాచూర్ణము | ,, |
| శృంగ్యాది చూర్ణము | ,, |
| భార్గ్యాది చూర్ణము | ,, |
| దశమూలాది యవాగు | 609 |
| పాటలీ యోగము | ,, |
| ఛాగదుగ్ధ యోగము | ,, |
| రక్తచందన యోగము | 610 |
| మధుక నస్యము | ,, |
| మాక్షికా నస్యము | ,, |
| మాషాది ధూమము | ,, |
| హింగ్వాది ధూమము | 611 |
| హేమ మాత్రలు | ,, |
| పిప్పల్యాది లోహము | ,, |
| హిక్కలయందు పథ్యములు | ,, |
| అపథ్యములు | 612 |

## స్వరభేద ప్రకరణము.

| | |
|---|---|
| వాతికస్వరభేద నిదానము | 613 |
| పైత్తికస్వరభేద నిదానము | ,, |





| పుట. | సంఖ్య. |
|---|---|
| కఫజస్వరభేద నిదానము | 614 |
| సన్నిపాతస్వరభేద నిదానము | ,, |
| క్షయకృతస్వరభేదము మేదజస్వర భేద నిదానము | ,, |
| అసాధ్య లక్షణము | .. |
| యష్టిమధుక కషాయము | 615 |
| కటుకాది కషాయము | ,, |
| బదరీ కల్కము | ,, |
| మరీచఘృత పానము | ,, |
| పయః పానము | 616 |
| పిప్పలీ యోగము | ,, |
| కాకజంఘాది ధార్యము | ,, |
| ఖదిర ధార్యము | ,, |
| శతావరీ చూర్ణము | ,, |
| ఆమ్లవేతస చూర్ణము | 617 |
| అజామోదాది చూర్ణము | ,, |
| ఫలత్రిక చూర్ణము | ,, |
| బ్రాహ్మ్యాది చూర్ణము | ,, |
| వచాది చూర్ణము | 618 |
| నిదిగ్ధికాది లేహ్యము | ,, |
| జాతీఫలాది లేహ్యము | ,, |
| జాతీదళాది లేహ్యము | 619 |
| గుడూచ్యాది లేహ్యము | ,, |
| కాసమర్గ ఘృతము | ,, |
| వ్యాఘ్రీ ఘృతము | ,, |
| శుంఠీ ఘృతము | ,, |
| గోక్షుర వటుకములు | 620 |
| గండూషము | ,, |
| స్వరభేదమునకు పథ్యములు | ,, |
| అపథ్యములు | 621 |

## ప్రమేహ ప్రకరణము.

| | |
|---|---|
| ప్రమేహకర్మ విపాకము | 622 |
| శూలమేహకర్మ విపాకము | ,, |

| పుట. | సంఖ్య. |
|---|---|
| వాతమేహకర్మ విపాకము | 622 |
| మధుమేహకర్మ విపాకము | 623 |
| ప్రమేహ నిదానము | ,, |
| కఫాదిమేహ సంప్రాప్తి | 624 |
| పూర్వరూపము | ,, |
| వింశతిమేహములయొక్క భేదములు | 625 |

## కఫజనితదశ మేహములవివరము.

| | |
|---|---|
| ఉదకమేహ లక్షణము | 625 |
| ఇక్షుమేహ లక్షణము | ,, |
| సాంద్రమేహ లక్షణము | ,, |
| సురామేహ లక్షణము | ,, |
| సికతామేహ లక్షణము | 626 |
| శుక్లమేహ లక్షణము | ,, |
| శీతమేహ లక్షణము | ,, |
| పిష్టమేహ లక్షణము | ,, |
| శనైర్మేహ లక్షణము | ,, |
| లాలామేహ లక్షణము | ,, |

## పిత్తజన్య షణ్మేహములు.

| | |
|---|---|
| క్షారమేహ లక్షణము | 627 |
| హారిద్రమేహ లక్షణము | ,, |
| రక్తమేహ లక్షణము | ,, |
| మంజిష్ఠామేహ లక్షణము | ,, |
| నీలమేహ కాలమేహ లక్షణములు | ,, |
| వాతజనితమేహ చతుష్టయము | ,, |
| మజ్జామేహ లక్షణము | ,, |
| వసామేహ లక్షణము | 628 |
| హస్తిమేహ లక్షణము | ,, |
| మధుమేహ లక్షణము | ,, |
| శ్లేష్మమేహోపద్రవములు | ,, |
| పైత్యజమేహోపద్రవములు | ,, |
| వాతజమేహోపద్రవములు | ,, |
| అసాధ్యమేహ లక్షణము | 629 |

| పుట. | సంఖ్య. |
|---|---|
| స్త్రీలకు ప్రమేహోత్పత్తికలగక యుండుటకు కారణము | 629 |
| అసాధ్య లక్షణము | ,, |
| మధుమేహోత్పత్తి కారణము | ,, |
| రెండవ ప్రకారము | 630 |
| బహుమూత్ర లక్షణము | ,, |
| బహుమూత్ర మేహ నిదానము | ,, |
| పిటికా భేదములు | ,, |
| పిటికా లక్షణము | 631 |
| అసాధ్యపిటికా లక్షణము | ,, |
| పిటికోప ద్రవములు | 632 |
| మర్మస్థాన వివరము | ,, |
| మేహరోగమునందు మూత్రపరీక్ష | ,, |
| మూత్ర పరీక్ష | ,, |
| కఫజన్య మేహములకులోధ్రాదికషాయ: | 633 |
| కఫజనితదశ మేహములకుకషాయములు | ,, |
| పిత్తజమేహసామాన్య కషాయము | 634 |
| పిత్తజప్రమేహములకువిశేష కషాయము | ,, |
| కఫవాతజమేహమునకు కషాయము | 635 |
| పిత్తవాతజమేహమునకు కషాయము | ,, |
| త్రిఫలాది కషాయములు | ,, |
| పలాశపుష్ప కషాయము | 636 |
| విడంగాది కషాయము | ,, |
| కపిత్థనిర్యాస కషాయము | ,, |
| ఏలాది చూర్ణము | ,, |
| కర్కటాృది చూర్ణము | ,, |
| త్రిఫలాది చూర్ణము | 637 |
| తలపోటక చూర్ణము | ,, |
| శిలాజతు చూర్ణము | ,, |
| బహుమూత్రములకుతాళేశ్వరరసము | ,, |
| సర్వమేహములకు వంగేశ్వర రసము | 638 |
| ప్రమేహబద్ధ రసము | ,, |
| హరిశంకర రసము | ,, |
| మేఘనాద రసము | 639 |

| పుట. | సంఖ్య. |
|---|---|
| మేహారి రసము | 639 |
| లఘుచంద్రోదయ రసము | ,, |
| వంగేశ్వర రసము | ,, |
| మేహకుంజరకేసరీ రసము | 640 |
| పంచలోహ రసాయనము | 641 |
| మహావంగేశ్వర రసము | ,, |
| వసంతకుసుమాకర రసము | 642 |
| జలజామృత రసము | 643 |
| మేహాంతక రసము | ,, |
| మేహమృగాంక రసము | 644 |
| మేహగజకేసర రసము | ,, |
| నారికేళ రసాయనము | 645 |
| శైలూషాది రసాయనము | ,, |
| మధుస్నుహీ రసాయనము | 647 |
| మహోపరంగ్యాదిరసాయనము | ,, |
| మేహమునకుశిగ్రుపుష్ప రసాయనము | 649 |
| మేహములకుచణక యోగము | 650 |
| అంకోల్యాది యోగము | ,, |
| గంధక యోగము | ,, |
| శిలాజతు యోగము | ,, |
| స్వర్ణమాక్షికభస్మ యోగము | ,, |
| త్రిఫలాది యోగము | 651 |
| చంద్రకలావటుకములు | ,, |
| బహుమూత్రమునకు జాత్యాది వటుకములు | ,, |
| గుగ్గులు | 652 |
| గోక్షురాది గుగ్గులు | ,, |
| చందనాది తైలము | ,, |
| అశ్వగంధాది పాకము | 653 |
| శాల్మ పాకము | 654 |
| ద్రాక్షా పాకము | 655 |
| మేహరోగమునకు పథ్యములు | ,, |
| మేహరోగమునకు అపథ్యములు | 656 |





| పుట. | సంఖ్య. |
|---|---|
| **మూత్రకృఛ్ర ప్రకరణము.** | |
| మూత్రకృఛ్రకర్మ విపాకము | 657 |
| జ్యోతిశ్శాస్త్రాభి ప్రాయము | ,, |
| మూత్రకృఛ్ర నిదానము | ,, |
| సంప్రాప్తి | 658 |
| వాతజమూత్రకృఛ్ర లక్షణము | ,, |
| పిత్తజమూత్రకృఛ్ర లక్షణము | ,, |
| కఫజమూత్రకృఛ్ర లక్షణము | ,, |
| సన్నిపాతజమూత్రకృఛ్ర లక్షణము | ,, |
| శల్యజమూత్రకృఛ్ర లక్షణము | 659 |
| వాతకుండలిమూత్రకృఛ్ర లక్షణము | ,, |
| పురీషమూత్రకృఛ్ర లక్షణము | ,, |
| వాతమూత్రకృఛ్రోపచారములు | 660 |
| కషాయము | ,, |
| కుశకాశాది కషాయము | ,, |
| త్రికంటకాది కషాయము | ,, |
| శతావరి కషాయము | ,, |
| పాషాణభేది కషాయము | 661 |
| గోక్షురాది కషాయము | ,, |
| హరీతక్యాది కషాయము | ,, |
| యవాది కషాయము | ,, |
| ఏలాది చూర్ణము | 662 |
| వాతమూత్రకృఛ్రమునకు ఏలాది చూర్ణము | ,, |
| వస్త్యామయాన్తక చూర్ణము | ,, |
| త్రిఫలాది చూర్ణం | 663 |
| పురీషమూత్రకృఛ్రమునకు ఖర్జూరాది చూర్ణము | ,, |
| చంద్రకళా రసము | ,, |
| కృఛ్రకాంత రసము | 664 |
| లఘులోకేశ్వర రసము | 665 |
| వైక్రాంతగర్భ రసము | ,, |
| బృహద్గోక్షురాది లేహ్యము | ,, |

| పుట. | సంఖ్య. |
|---|---|
| నారికేళ ఘృతము | 667 |
| శతావర్యాది ఘృతము | ,, |
| త్రికంటకాఖ్య గుగ్గులు | 668 |
| దాడిమాదరస పానము | ,, |
| యవక్షార పానము | ,, |
| మూత్రకృఛ్రమునకు పథ్యములు | 669 |
| అపథ్యములు | 670 |
| **మూత్రాఘాత ప్రకరణము.** | |
| మూత్రాఘాత నిదానము | 671 |
| వాతకుండలికా లక్షణము | ,, |
| అష్ఠీలా లక్షణము | ,, |
| వాతవస్తిక లక్షణము | 672 |
| మూత్రాతీత లక్షణము | ,, |
| మూత్రజఠర లక్షణము | ,, |
| మూత్రోత్సంగ లక్షణము | ,, |
| మూత్రక్షయ లక్షణము | 673 |
| మూత్రగంధి లక్షణము | ,, |
| మూత్రశుక్ర లక్షణము | ,, |
| ఉష్ణవాత లక్షణము | ,, |
| మూత్రసాద లక్షణము | 674 |
| విడ్విఘాత లక్షణము | ,, |
| అసాధ్య లక్షణము | ,, |
| వస్తికుండలికా లక్షణము | 675 |
| సాధ్యాసాధ్య విచారములు | ,, |
| త్రిఫలాది కషాయము | 676 |
| గోధావన్యాది కషాయము | ,, |
| దశమూలాది కషాయము | ,, |
| గోక్షురాది కషాయము | ,, |
| వరుణాది కషాయము | ,, |
| కర్కటీబీజాది చూర్ణము | 677 |
| స్వగుప్తాది చూర్ణము | ,, |
| ఉశీరాది చూర్ణము | ,, |
| గోక్షురాది వటుకములు | 678 |

| పుట. | సంఖ్య. |
|---|---|
| ఉష్ణవాతమునకుయవాది యోగము | 678 |
| క్షౌద్రాద్య ఘృతము | ,, |
| చిత్రకాద్య ఘృతము | 679 |
| మూత్రాఘాతమునకు పథ్యములు | 680 |
| అపథ్యములు | ,, |
| **అశ్మరీ ప్రకరణము.** | |
| అశ్మరీరోగ కర్మవిపాకము | 681 |
| జ్యోతిశ్శాస్త్రాభిప్రాయము | ,, |
| అశ్మరీ నిదానము | ,, |
| సంప్రాప్తి | ,, |
| అశ్మరీపూర్వరూపము | 682 |
| సామాన్య లక్షణము | ,, |
| వాతాశ్మరీ లక్షణము | ,, |
| పిత్తాశ్మరీ లక్షణము | 683 |
| కఫాశ్మరీ లక్షణము | ,, |
| బాలాశ్మరీ నిదానము | ,, |
| శుక్రాశ్మరీ నిదానము | ,, |
| శుక్రాశ్మరీ లక్షణము | 684 |

| పుట. | సంఖ్య. |
|---|---|
| శర్కరాశ్మరీ నిదానము | 684 |
| శర్కరాశ్మరీ అసాధ్యలక్షణము | ,, |
| వరుణమూల కషాయము | 685 |
| పిత్తాశ్మరికి పాషాణభేది కషాయము | ,, |
| కఫాశ్మరికిశిగ్రు కషాయము | ,, |
| శర్కరాశ్మరికివరుణాది కషాయము | ,, |
| ఏలాది కషాయము | ,, |
| శుంఠ్యాది కషాయము | 686 |
| పాషాణభేది కషాయము | ,, |
| కులిత్థ కషాయము | ,, |
| మంజిష్ఠాది చూర్ణము | 687 |
| త్రికంటకాది చూర్ణము | ,, |
| వరుణాది ఘృతము | ,, |
| పాషాణభేది రసము | 688 |
| శర్కరాశ్మరికిత్రివిక్రమ రసము | ,, |
| పాషాణవజ్రక రసము | 689 |
| పథ్యములు | ,, |
| అపథ్యములు | 690 |


మొదటిసంపుటముయొక్క విషయసూచిక

సమాప్తము.

---

శ్రీరస్తు.

# వైద్యచింతామణి

## రెండు సంపుటములుగలది.

శ్రీరస్తు.

# వైద్యచింతామణి

## ఆంధ్రతాత్పర్యము.

### మంగళాచరణము.

శ్లో॥ శ్రీనాథంపార్వతీనాథం వాణీనాథంసరస్వతీమ్ ।
దుర్గావటుకహేరంబాన్ సతతంచనమామ్యహమ్ ॥

శ్లో॥ శ్రీవత్సగోత్రతిలకఃజగద్వైద్యపితామహః ।
అమరేశ్వరభట్టస్యప్రియసూనుర్గుణోన్నతః ॥
తాదృశావల్లభేంద్రేణక్రియతేహితకారకః ।
వైద్యచిన్తామణిర్నామభైషజ్యగ్రంథఉత్తమః ॥
నిదానంద్రవ్యశుద్ధిశ్చరసయోగకషాయకాః ।
నస్యంచాంజనకంచైవధూపోలేహ్యంచచూర్ణకమ్ ।
ఘృతంతైలంచవటికాః స్తతోబాలచికిత్సితమ్ ।
గండౌషధంవిరేకశ్చవమనంచరసాయనమ్ ॥
అనుపానవిభాగశ్చపథ్యాపథ్యంచలేపనం ।
ఇత్యాదికంక్రమాగత్రస్పష్టంలోకహితాయచ ।
వక్ష్యతేవైద్యశాస్త్రీయమేతత్సర్వంచవిస్తరమ్ ॥

## అష్టస్థానపరీక్ష.

శ్లో॥ ఆదౌసమస్తరోగేషుహ్యష్టస్థానంపరీక్షయేత్ ।
నాడీంస్పర్శంచరూపంచశబ్దంనేత్రేపురీషకమ్ ।
మూత్రంవర్ణంచజిహ్వాంచహేతాన్పశ్యేద్భిషగ్వరః ॥

తా॥ నాడి స్పర్శ (దేహమును తాకిచూచుట) రూపము శబ్దము నేత్రములు త్రము పురీషము నాలుక సమస్తరోగనిదానభూతములైన ఈ 8 స్థానములను వైద్యుడు ముందుగాపరీక్షింపవలయు.

శ్లో॥ అంగుష్ఠమూలమాశ్రిత్యహ్యంగుళిత్రయమాత్రకా ।
యవబీజప్రమాణేననాడీసర్వాంగసంగతిః ॥

తా॥ నాడి బొటనవ్రేలిమొదలును ఆశ్రయించి మూడువ్రేళ్లవరకు యవప్రమాణముగలిగి శరీరమంతయు వ్యాపించియుండు.

శ్లో॥ కరమూలేపాదమూలేనాడీవహతిదృశ్యతామ్ ।
నారీణాంవామభాగేచపుంసాందక్షేతుశోధయేత్ ॥

తా॥ మణికట్టునయందును చీలమండయందును నాడికదలుచుండు గాన స్త్రీలకు ఎడమప్రక్కను పురుషులకు కుడిప్రక్కను నాడిని పరీక్షింపవలయు.

శ్లో॥ వాతపిత్తద్వయస్యాగ్రేమధ్యేకఫగతిస్తథా ।
యథానాడీతథాశ్చర్యావిజ్ఞేయావైద్యపారగైః ॥

తా॥ వాతపిత్తనాడులు మొదటివ్రేలిక్రిందను శ్లేష్మనాడి నడిమివ్రేలిక్రిందను నడుచు. ఇటులనుండక నతిక్రమించినడిచిన ఆశ్చర్యనాడియని వైద్యులువచించెదరు.

### వాతనాడీ లక్షణము.

శ్లో॥ వాతనాడీవక్రగతిర్భేకలావుకసర్పవత్ ।
బాలస్యడోలాభావేనజలూకాయాగతిర్భవేత్ ॥

తా॥ వాతనాడి వక్రముగను కప్పవలెను లావుకపిట్టవలెను పామువలెను ఊగుచుండెడి పిల్లకాయలతొట్లవలెను జలగవలెను నడుచును.



### పైత్యనాడీ లక్షణము.

శ్లో॥ చపలాపిత్తనాడీచగచ్ఛేన్మాయూరబర్హవత్ ।
మరాళస్యేవగచ్ఛంతీతథాకాపోతకీగతిః ॥

తా॥ పైత్యనాడి చంచలముగను నెమలిపింఛమువలెను హంసవలెను పావురపిట్టవలెనునడుచును.

### శ్లేష్మనాడీ లక్షణము.

శ్లో॥ కఫస్థిరగతిఃప్రోక్తాకుక్కుటస్యగతిర్యథా ।
పారావతస్యచటకానాడీటిట్టిభగామినీ ॥

తా॥ శ్లేష్మనాడి స్థిరముగను కోడివలెను పావురపిట్టవలెను ఊరపిచ్చికవలెను లకుముకిపిట్టవలెను నడుచును.

### ద్వంద్వనాడీ లక్షణము.

శ్లో॥ ముహుర్విషధరస్యేవముహుర్మాయూరబర్హవత్
శ్లేష్మపిత్తగతింప్రాహుర్విజ్ఞేయంచభిషగ్వరైః ॥

తా॥ శ్లేష్మపిత్తనాడి ముందుగ పామువలెను పిమ్మట నెమలివలెను నడుచును.

### వాతపిత్తనాడీ లక్షణము.

శ్లో॥ ముహుర్లావకవద్గచ్ఛేన్ముహుర్మాయూరబర్హవత్
వాతపిత్తగతింప్రాహుర్విజ్ఞేయంచభిషగ్వరైః ॥

తా॥ వాతపిత్తనాడి మందముగను లావుకపిట్టవలెను పిదప నెమలివలెను నడుచును.

### వాతశ్లేష్మనాడీ లక్షణము.

శ్లో॥ ముహుఃకుక్కుటగంత్రీచ ముహుర్నాడీజలూకవత్ ।
వాతశ్లేష్మగతిర్జ్ఞేయావైద్యవిద్యావిశారదైః ॥

తా॥ నాడిముందుగ కోడివలెను పిదప జలగవలెను నడిచిన వాతశ్లేష్మనాడి యని తెలిసికొనవలయు.

## అజీర్ణాదిరోగములయందు నాడిలక్షణము.

శ్లో॥ అజీర్ణేగజగానాడీజీర్ణేచస్వాపకాకవత్ ।
సుప్తకాకోయథాగచ్ఛేత్తీవ్రంస్త్రీసంగమేగతిః ।
హంసవద్భ్రమతేనాడీవిజ్ఞేయామలబంధకే ॥

తా॥ అజీర్ణమునందు నాడిమదించిన ఏనుగవలెను అగ్నిదీపనమునందు నిదురబోవు కాకివలెను నడుచును. స్త్రీసంగమనాడి నిదురబోవు కాకివలెనడిచి పిమ్మట తీవ్రముగనడుచును. మలబద్ధమునందు నాడిహంసవలె నడుచును.

## సన్నిపాతనాడీ లక్షణము.

శ్లో॥ కాష్టభారస్యమధ్యేతుచంచూగమనవద్భవేత్ ।
కుటిలంశిథిలంమందంసూక్ష్మంచచపలంతథా ।
సన్నిపాతోద్భవాంనాడీంవిజానీయాద్భిషగ్వరః ॥

తా॥ సన్నిపాతనాడి కట్టెలమోపునడుమ చుంచుపాకినట్లును వంకరగను శిథిలముగను మెల్లగను సూక్ష్మముగను చంచలముగను నడుచును.

## సంశయనాడీ లక్షణము.

శ్లో॥ భుక్తశ్చస్నానమధ్యశ్చనిద్రితశ్చోపవాసకః ।
వ్యాయామక్లాంతదేహీచభూతావేశశ్చరోదనమ్ ।
సుందరీణాంచసంయోగోమద్యపానంమతిభ్రమః ।
గాంధారీభక్షకశ్చైవపవనాభ్యాససాధకః ।
కుక్కుటశ్చశమండూకసర్పమాంసాదిభక్షకః ।
అపస్మారక్లాంతదేహీనాడీసమంజ్నబుధ్యతే ।
నాడీగతిమవిజ్ఞాయచికిత్సాంయఃకరోతిచేత్ ।
సరోగినరకంయాతివిజానీయాద్భిషగ్వరః ॥

తా॥ భోజనముజేసినవానికిని స్నానముచేసినవానికిని నిదురబోయిలేచినవానికిని ఉపవాసముజేసినవానికిని త్రోవనడిచి అలసినవానికిని బడలినవానికిని భూతముపట్టిన వానికిని యేడ్చినవానికిని స్త్రీసంభోగముచేసినవానికిని మద్యపానముచేసినవానికిని



వెఱ్ఱిపట్టినవానికిని బంగితాగినవానికిని యోగాభ్యాసముచేయువానికిని కోడి కుందేలు కప్ప పాము వీటిమాంసమును భక్షించినవానికిని అపస్మారరోగముచే బడలినవానికిని నాడి సహజముగ నడవదు గనుక తెలియంబడదు. కావున వైద్యుడు నాడీగతిని తెలిసికొనక చికిత్సనుచేసిన రోగికి జన్మాంతరమునందు పాపశేషముచే సంభవించిన యీరోగమునకు కారణభూతమైన నరకమును ఆవైద్యుడుజెందు.

## స్పర్శ లక్షణము.

శ్లో॥ అథస్పర్శమిమంవక్ష్యేకించిదుష్ణంప్రభంజనే ।
అత్యుష్ణంపిత్తరోగేతుహ్యథవాచాపిశీతలమ్ ।
కించిచ్ఛీతంశ్లేష్మరోగేద్వంద్వజేచపృథక్పృథక్ ॥

తా॥ వాతరోగికి శరీరము కొంచము ఉష్ణముగనుండు. పైత్యరోగికి మిక్కిలి ఉష్ణముగాగాని మిక్కిలి చల్లగాగాని వుండును. శ్లేష్మరోగికి కొంచము చల్లగానుండును. ద్వంద్వరోగికి అనేకరీతులుగనుండు.

## రూప లక్షణము.

శ్లో॥ తతస్స్వరూపంపశ్యేద్వైశ్యామాభంచప్రభంజనే
హారిద్రారక్తవర్ణంవాగాత్రంపైత్యేవినిర్దిశేత్ ।
పాండురస్యచవర్ణస్యస్వరూపంకఫరోగతః ।
మిశ్రితంద్వంద్వరోగేతువివర్ణంసాన్నిపాతకే ॥

తా॥ వాతరోగమునందు శరీరము నల్లగానుండును. పైత్యరోగమునందు శరీరము పచ్చగాగాని యెఱ్ఱగాగాని వుండును. శ్లేష్మరోగమునందు శరీరము తెల్లగానుండును. ద్వంద్వరోగమునందు శరీరము మిశ్రవర్ణమైవుండును. సన్నిపాతమునందు శరీరము వివర్ణముగనుండును.

## శబ్ద లక్షణము.

శ్లో॥ తతశ్శబ్దంగుణంవక్ష్యేసమశబ్దస్సమీరణే ।
హర్షీచోల్బణవాక్పైత్యేశ్లేష్మరోగేచహీనతః ।
ద్వంద్వజేమిశ్రితోజ్ఞేయఃభిషక్ఛాస్త్రవిశారదైః ।

తా॥ వాతధాతువుగలవాడు సమమైన మాటలుగలవాడుగనుండును. పైత్య ధాతువుగలవాడు నవ్వు పదురుట ఇవిగలవాడుగనుండు. శ్లేష్మధాతువుగలవాడు హీనస్వరముగలవాడుగనుండు. ద్వంద్వధాతువుగలవాడు మిశ్రభాషలాడుచుండు.

## నేత్రపరీక్షా లక్షణము.

శ్లో॥ తతోనేత్రపరీక్షాంచవక్ష్యతేశాస్త్రనిశ్చితా ।
కించిచ్ఛ్యామంశ్యామవర్ణంతోయంస్రవతిమారుతే ।
పీతంలోహితవర్ణంచలోచనంపిత్తరోగతః ।
మలపూర్ణంక్వచిన్నేత్రంపాండురంశ్లేష్మకేపరమ్ ।
హరిద్రారక్తభేనేత్రేహ్యథవాసాన్నిపాతికే ।
అథవాపీతవర్ణేచకామిలాయాంవిశేషతః ॥

తా॥ వాతరోగికి కన్నులు నల్లగాగాని కొంచము పుబ్బుగాగాని నీరుకారుచు గానివుండును. పైత్యరోగికి కన్నులు పచ్చగాగాని యెఱ్ఱగాగాని వుండును. శ్లేష్మరోగికి కన్నులు పుసికట్టిగాని తెల్లగాగాని వుండును. సన్నిపాతరోగికి కన్నులు పచ్చగాగాని యెఱ్ఱగాగాని వుండును. కామిలారోగికి కన్నులు పచ్చగానుండును.

## పురీష లక్షణము.

శ్లో॥ పురీషలక్షణంవక్ష్యేపవమానేచబద్ధవిట్ ।
అథవాశ్యామలావిట్స్యాత్పిత్తేహారిద్రరక్తకమ్ ।
రక్తవర్ణంక్వచిత్పోప్రోక్తంమలంస్వేదకఫోద్భవమ్ ।
ఆమంవాశ్లేష్మజేశ్వేతంమిశ్రితంద్వంద్వజేభవేత్ ॥

తా॥ వాతరోగికి మలము బద్ధగించిగాని నల్లగగాని వుండును. పైత్యరోగికి మలము పచ్చగగాని యెఱ్ఱగగాని వుండును. శ్లేష్మరోగికి మలము తెల్లగగాని లేక బంకగాని నురుగుకట్టిగాని యుండును. ద్వంద్వరోగికి మలము మిశ్రవర్ణము కలిగి యుండును.

## మూత్రపరీక్షా లక్షణము.

శ్లో॥ తతోమూత్రపరీక్షాంచవక్ష్యతేశాస్త్రనిశ్చితా ।
వాయౌచపాండురంమూత్రంరక్తవర్ణంచపైత్తికే ।



అథవాపీతవర్ణంచకామిలాయాంతథైవచ ।
శ్వేతవర్ణంకఫేచైవద్వంద్వజేమిశ్రితంభవేత్ ॥

తా॥ వాతరోగికిమూత్రము తెల్లగనుండును. పైత్యరోగికిమూత్రము యెఱ్ఱగా నుండును, కామిలారోగికి పచ్చగానుండును. శ్లేష్మరోగికి తెల్లగాగాని నురుగుకట్టి గాని వుండును. ద్వంద్వరోగికి మిశ్రవర్ణయుక్తముగనుండును.

## జిహ్వాపరీక్షా లక్షణము.

శ్లో॥ జిహ్వాపీతాస్ఫోటఖురాస్పష్టంమారుతలక్షణమ్ ।
శ్యావాశోణాభవేత్పిత్తే శ్వేతజిహ్వాద్రవాకఫే ।
సకంటకాచశుష్కాచసన్నిపాతస్యలక్షణమ్ ।
మిశ్రవర్ణాభవేజ్జిహ్వాద్వంద్వజేపరికీర్తితా ।
ఏతంపరీక్ష్యవైద్యస్తుపశ్చాత్కుర్యాచ్చికిత్సకమ్ ॥

తా॥ నాలుకపగిలి ముల్లుబారి పచ్చగానుండిన వాతరోగమనియు ద్రవము కలిగి నల్లగాగాని ఎఱ్ఱగాగానివుండిన పైత్యరోగమనియు ద్రవముకలిగి తెల్లగావుండిన శ్లేష్మరోగమనియు ముల్లుబారి ద్రవములేక నల్లగావుండిన సన్నిపాతమనియు మిశ్రవర్ణమైయుండిన ద్వంద్వరోగమనియును తెలిసికొనవలయు. వైద్యులగువారు యీ 8 స్థానములను చక్కగాపరీక్షించి చికిత్సచేయవలయును.

గద్య॥ ఇతి శ్రీమదాపస్తంబసూత్రకుల సుధార్ణవ పూర్ణసుధాకర శ్రీవత్స
గోత్రతిలక సకలవిద్యాప్రవీణ శ్రీమదమరేశ్వర భట్టారకప్రియతనూజ
భైషజ్య విద్యాపారీణ సకలపాండిత్యప్రవీణ శ్రీమదింద్ర
కంఠవల్లభాచార్యవిరచిత వైద్యచింతామణౌ
అష్టస్థానపరీక్షానామ
ప్రథమోవిలాసః.

---

*

*

శ్రీరస్తు.

# వైద్యచింతామణి.

## ఆంధ్రతాత్పర్యము.

## జ్వరప్రకరణము.

శ్లో॥ ప్రమణ్యాజగదుత్పత్తిస్థితిసంహారకారణమ్ ।
స్వర్గాపవర్గయోర్ద్వారంత్రైలోక్యశరణంశివం ।
ఆదౌజ్వరప్రకరణంవక్ష్యతేసచికిత్సికమ్ ।
భిషజాంసుఖబోధాయయాయుర్వేదానుసారతః ॥

### సర్వజ్వర కర్మవిపాకము.

శ్లో॥ దేవస్వాహరణాశ్చైవజాయతేవివిధోజ్వరః ।
జ్వరోమహాజ్వరశ్చైవరౌద్రోవైష్ణవఏవచ ॥

తా॥ దేవద్రవ్యములు హరించుటవలన సామాన్యజ్వరము మహాజ్వరము రౌద్రజ్వరము వైష్ణవజ్వరము ఇటుల 4 విధములుగ జనించు.

### సర్వజ్వర శాంతి.

శ్లో॥ జ్వరేరుద్రజపంకుర్యాన్మహారుద్రంమహాజ్వరే ।
మహారుద్రంజపేద్రౌద్రేవైష్ణవేతద్వయంజపేత్ ॥

తా॥ సామాన్యజ్వరమునందు రుద్రజపముజేయవలయు. మహాజ్వరమునందు మహారుద్రజపముజేయవలయు. రౌద్రజ్వరమునందు మహారుద్రమునే జేయవలయు. వైష్ణవజ్వరమునందు 2 మహారుద్రములం జేయవలయు.

### శీతజ్వర కర్మవిపాకము.

శ్లో॥ యేఃపునఃక్రూరకర్మాణఃపాపాఃపిశునచేతసః ।
తేభవేయుస్సదాశీతజ్వరవన్తస్తదేనసా ॥



తా॥ క్రూరకర్మచేయువారలు పాపముచేయువారలు కొండెముచెప్పెడివారలు సదా శీతజ్వరపీడితులగుదురని యెరుంగవలయు.

### శీతజ్వర శాంతి.

శ్లో॥ శాంతయేఽయుతసంఖ్యాకంప్రకుర్యాత్ప్రయతోజపం
జాతవేదసమంత్రేణబ్రాహ్మణాన్భోజయేత్తతః ।
సురామాంసోపహారాద్యైర్బలిస్సర్వత్రశస్యతే ।
సహస్రకలశస్నానంశతభోజనమేవచ ।
శీతజ్వరేపునఃకుర్యాదభిషేకంహరేస్సుధీః ॥

తా॥ శీతజ్వరపీడితుడు జాతవేదసమంత్రమును పదివేలుజపించి పిదప బ్రాహ్మణభోజనముజేయించి మద్యము మాంసము వీటిచే బలినొసంగి పిదప ఈశ్వరునికి సహస్రఘటాభిషేకమునుజేసి శతబ్రాహ్మణభోజనమును విష్ణువుకు అభిషేకమునుజేసిన జ్వరము నివర్తించు.

శ్లో॥ సహస్రకలశస్నానంరుద్రేణేశస్యకారయేత్ ।
బ్రాహ్మణాన్భోజయేచ్ఛక్త్యాజపేద్వైజాతవేదసం

తా॥ రుద్రముచే ఈశ్వరునికి సహస్రఘటాభిషేకముజేయించి శక్త్యనుసారముగ బ్రాహ్మణులకన్నమిడి జాతవేదసమంత్రమునుజపించిన శీతజ్వరము నివర్తించు.

### అష్టవిధజ్వరమునకు శాంతి.

శ్లో॥ వేదానాంశ్రవణంహితస్యచరణంవిప్రస్యసంతర్పణం ।
కృష్ణస్యస్మరణంశుభస్యకరణంద్రవ్యస్యవిశ్రాణనం ।
అశ్వత్థభ్రమణంసురత్నధరణందీనస్యసంరక్షణం ।
హన్యాదష్టవిధంజ్వరంకుముదినీనాథోయథోగ్రంతమః ॥

తా॥ వేదశ్రవణము హితాచరణము బ్రాహ్మణసంతర్పణము కృష్ణస్మరణము శుభాచరణము ద్రవ్యదానము అశ్వత్థప్రదక్షిణము యోగ్యములగు రత్నములను ధరించడము దీనరక్షణము యీక్రియలంజేసిన అష్టవిధజ్వరములు నివర్తించు.

శ్లో॥ సహస్రనేత్రస్యసహస్రబాహోస్సహస్రవక్త్రస్యసహస్రమూర్ధ్నః॥
సహస్రపాదస్యసహస్రనామ్నః సహస్రనామ్నాంపఠనంజ్వరఘ్నం ॥

తా॥ సహస్రనేత్రములు సహస్రబాహువులు సహస్రముఖములు సహస్రశిరస్సులు సహస్రపాదములు సహస్రనామముగల విరాట్పురుషుడగు శ్రీవిష్ణుమూర్తియొక్క నామసహస్రపఠనముంజేసిన జ్వరము నివర్తించు.

శ్లో॥ గణేశ్వరోవాగరుడేశ్వరోవాగౌరీశ్వరోవాదివసేశ్వరోవా।
మహేశ్వరీవాకులదైవతంవాతత్పూజనంతజ్జ్వరిణాంప్రశస్తం॥

తా॥ గణపతినిగాని విష్ణుమూర్తినిగాని ఈశ్వరునిగాని సూర్యునిగాని పార్వతీదేవినిగాని కులదైవమునుగాని జ్వరితులు పూజించుట ప్రశస్తంబులని యెరుంగవలయును.

జ్యోతిశ్శాస్త్రాభిప్రాయము.

శ్లో॥ నీచస్థితస్యభానోర్దశాయామక్షినాశోజ్వరశ్శిరోరోగః।
బంధనముగ్రపీడాకుష్ఠస్యచదర్శనంచిహ్నం।
క్షీణేందుదశాయామప్యేవం॥

తా॥ నీచక్షేత్రమందుండు సూర్యునిదశామధ్యమందు అక్షినాశము జ్వరము శిరోరోగము బంధనము ఉగ్రపీడ కుష్ఠువు ఇవిగలుగునని యెరుంగవలయును. క్షీణచంద్రదశయందును నిటులగలుగునని తెలిసికొనవలయును.

శ్లో॥ సుహృద్బంధుసమాయోగోభూనిమిత్తంకలిర్భవేత్।
దేహపీడాజ్వరోవ్యాధిశ్శిఖిమధ్యగతేబుధే।
శనేరంతర్గతేప్యేవంజ్యోతిశ్శాస్త్రవినిశ్చయః।
శ్రద్ధైవకృతినిరాకృతయేజపహోమాదికంకుర్యాత్॥

తా॥ కేతుదశామధ్యమునందు బుధాంతర్దశలో స్నేహితులు బంధువులు వీరితోటి సమాగమను భూనిమిత్తకలహము దేహపీడ జ్వరము ఇవిగలుగు. మరియు శనిదశామధ్యమున సగా ఇటులనేగలుగునని యెరుంగవలయును. దానిని నివారించుటకై జపహోమాదులం జేయవలయును.

నిదాన పర్యాయ శబ్దములు.

శ్లో॥ నిమిత్తహేత్వాయతనప్రత్యయోత్థానకారణైః।
నిదానమాహుఃపర్యాయైః॥

తా॥ నిమిత్తము హేతువు ఆయతనము ప్రత్యయము ఉత్థానము కారణము నిదానము ఇవి నిదానపర్యాయశబ్దములని యెరుంగవలయును.

పూర్వరూపము.

శ్లో॥ ప్రాగ్రూపంయేనలక్ష్యతే॥
ఉత్పిత్సురామయోదోషవిశేషేణానధిష్ఠితః।
లింగమవ్యక్తమల్పత్వాద్వ్యాధీనాంతద్యథాయథమ్॥



తా॥ ఏలక్షణముచేవ్యాధి తెలియబడుచున్నదో అది పూర్వరూపమనబడు. మరియునది సామాన్యమనియును విశేషమనియును రెండువిధములుగనుండు. అందు వాతాది ప్రకోపరహితముగనుండునది సామాన్యప్రాగ్రూపమనియు అల్పమగుటవలన స్పష్టముగ తెలియబడకయుండు రూపము విశేషప్రాగ్రూపమనియును యథాయోగ్యముగ తెలిసికొనవలయును.

రోగజ్ఞానమునకు పంచోపాయములు.

శ్లో॥ నిదానంపూర్వరూపాణిరూపాణ్యుపశయస్తథా।
సంప్రాప్తిశ్చేతివిజ్ఞానంరోగాణాంపంచధాస్మృతం।

తా॥ రోగములను తెలిసికొనుటకు నుపాయములు నిదానమని పూర్వరూపమని రూపమని యుపశయమని సంప్రాప్తియని ఇటుల 5 విధంబులుగనుండు. అందునిదానమనగా ఆదికారణము. అది సమీపకారణమని దూరకారణమని 2 విధములుగనుండు. అందు వాతాదికుపితదోషములు సమీపకారణమనియు కఫాదికములనుపుట్టించే వసంతాదిఋతువులు దూరకారణమనియు అంలింత ఆలస్యము మొదలగునవి పూర్వరూపమనియు శరీరసంతాపము మొదలగునవి రూపమనియు రోగము తెలియుటకు ఔషధప్రయోగము ఉపశయమనియు రోగము స్పష్టముగ తెలియబడుట సంప్రాప్తియనియును తెలిసికొనవలయును.

రూపము.

శ్లో॥ తదేవవ్యక్తతాంయాతంరూపమిత్యభిధీయతే।
సంస్థానంవ్యంజనంలింగంలక్షణంచిహ్నమాకృతిః

తా॥ పూర్వరూపమే స్పష్టమైనను రూపమనంబడు. నారూపము సంస్థానమనియు వ్యంజనమనియు లింగమనియు లక్షణమనియు చిహ్నమనియు ఆకృతియనియు ఇటుల పర్యాయశబ్దములని యెరుంగందగు.

ఉపశయ అనుపశయ వీటిలక్షణము

శ్లో॥ హేతువ్యాధివిపర్యస్తవిపర్యస్తార్థకారిణాం।
ఔషధాన్నవిహారాణాముపయోగంసుఖావహం।
విద్యాదుపశయంవ్యాధేస్సహిసాత్మ్యమితిస్మృతః।
విపరీతోనుపశయోవ్యాధ్యసాత్మ్యమితిస్మృతః॥

తా॥ హేతువిపరీతము వ్యాధివిపరీతము హేతువ్యాధివిపరీతము హేతువిపర్యస్తార్థకారి వ్యాధివిపర్యస్తార్థకారి హేతువ్యాధివిపర్యస్తార్థకారులగు ఔషధము

అన్నము విహారము వీటియొక్క హితకారకప్రయోగమును ఉపశయమని యెఱుంగవలయు. ఇదియ వ్యాధిసాత్మ్యకమనంబడు. వీటికి విపరీతములగు ఔషధము అన్నము విహారము మొదలగువాటియొక్క సేవయే అనుపశయమనంబడును. ఇదియ వ్యాధికి అసాత్మ్యమనంబడు. అందు (హేతువిపరీతమనగా) రోగోత్పత్తికారణమునకు విరుద్ధ ఔషధాన్నవిహారములు శీతజ్వరమునకు శొంఠ్యాది ఔషధములు వాయువువలన జనించినరోగమునకు మాంసరసము ఉత్తమభోజనము. దివానిద్రవలన గలిగిన పడిశెమునకు రాత్రియందు జాగరణవిహారము మొదలగునవియని తెలియవలయు. (వ్యాధివిపరీతమనగా) కేవలరోగమునకు విరుద్ధములగు ఔషధాన్నవిహారములు అతిసారస్తంభనకు అగరు శొంఠి అభిని మొదలగునవి. విషమునకు దిరిశెనపుపట్టు కుష్టువుకు చండ్ర మొదలగునవి మేహమునకు పసపు గురుసేవ మంత్రజపము దేవతోపాసన మొదలగునవియని తెలియవలయు. (హేతువ్యాధివిపరీతమనగా) నిదానము వ్యాధి వీటికి విపరీతములగు ఔషధాన్నవిహారములు వాయువువలనజనించిన వాపుకు దశమూలాదివాతనాశక ఔషధము శోధనాశక ఔషధము వాతకఫగ్రహణికి మజ్జిగ ఔషధము సంగ్రహణీనాశకమగు ఔషధము శీతజ్వరమునకు గంజిమొదలగు అన్నము జ్వరహర ఔషధము. దివానిద్రవలన జనించిన తంద్రకు రూక్షపదార్థములు రాత్రి జాగరణ మొదలగు విహారములని తెలియవలయు. (హేతువిపర్యస్తార్థకారియనగా) కారణమువలన జనించిన వ్యాధికి కారణసదృశగుణమునుజేయు ఔషధాన్నవిహారములు పిత్తప్రధానవ్రణశోథకు పిత్తకారక ఔషధాదులు పక్వవ్రణవాపులకు విదాహకరమగు అన్నము వాతోన్మాదమునకు భీతిపుట్టించుట మొదలగునవియని తెలియవలయు. (వ్యాధివిపర్యస్తార్థకారియనగా) వ్యాధ్యతిశయమును గలుగంజేయు ఔషధాన్నవిహారములు వాంతులకు వాంతికరమగు అన్నము ఫలము మొదలగు ఔషధము అతిసారమునకు రేచనకారకమగు ఔషధము పాలు మొదలగు అన్నము మరియు వాంతులగుచుండిన మరల బలాత్కారముగ వాంతిచేయించుట ఇవి మొదలగునవియని తెలియవలయు. (హేతువ్యాధివిపర్యస్తార్థకారియనగా) హేతువ్యాధి వీటికి అనుగుణమగు కార్యమునుజేయు ఔషధాన్నవిహారములు అగ్నివలన కాలినదానికి అగరులేపనము విషముపై విషనాశకవిషము మొదలగు ఔషధములు మద్యముయొక్క యున్మాదమునకు మద్యపానము మాంద్యమునుజేయు అన్నము ఆమమువలన గలిగిన మూఢవాతమునకు నీటియందు యీదులాడుటయని తెలిసికొనవలయు.

## సంప్రాప్తి.

శ్లో॥ యథాదుష్టేనదోషేణయథాచానువిసర్పతా ।
నివృత్తిరామయస్యాసౌసంప్రాప్తిర్జాతిరాగతిః ॥



తా॥ వాతాదిదోషములకుపితములై తమతమ నాడీమార్గములవలన శరీరమందు వ్యాపించుటచే రోగముపుట్టుచున్నదో దానిని సంప్రాప్తియనియెదరు. దానినే సంప్రాప్తియని ఆగతియని వచించెదరు.

## సంప్రాప్తిభేదము.

శ్లో॥ సంఖ్యావికల్పప్రాధాన్యబలకాలవిశేషతః ।
సాభిద్యతేయథాత్రైవవక్ష్యంతేష్టౌజ్వరాఇతి ॥

తా॥ సంఖ్య వికల్పము ప్రాధాన్యము బలము కాలము ఇట్టిభేదములచే సంప్రాప్తి 5 విధములుగనుండును. అందు సంఖ్యయనగా జ్వరములు 8 యనుట.

## వికల్పము ప్రాధాన్యము వీటిభేదములు.

శ్లో॥ దోషాణాంసమవేతానాంవికల్పోంశాంశకల్పనా ।
స్వాతంత్ర్యపారతంత్ర్యాభ్యాంవ్యాధేఃప్రాధాన్యమాదిశేత్ ॥

తా॥ ఏవ్యాధికి వాతపిత్తకఫములో వొకదానికిగాని లేక రెంటికిగాని ప్రాధాన్యముగలిగి వొకటికి గౌణముగనుండినను లేక 2 గౌణములుగనుండి 1 ప్రధానముగనుండినను అది వికల్పమనబడు. 1 దానికి ప్రాధాన్యముగలిగి యితరములకు ప్రధాన్యము లేకయుండునో అది ప్రాధాన్యమనంబడు.

## రోగముయొక్క బలాబల విచారము.

శ్లో॥ హేత్వాదికార్త్స్న్యావయవైర్బలాబలవిశేషణం ।
నక్తందినర్తుభుక్తాంశైర్వ్యాధికాలోయథామలం ॥

తా॥ నిదానాదికములు సంపూర్ణావయవములచే వ్యాప్తములగుచుండగా ఆవ్యాధి బలముగలదియని తెలియవలయు. మరియు న్యూనావయవములవలన వ్యాప్తమైయుండగా దుర్బలమని తెలియవలయు. మరియు రాత్రి పగలు ఋతువు వీటియందును భోజనసమయమందును కఫ పిత్త వాత ప్రారంభమందును మధ్యమందును అంత్యమందును వ్యాధి సంప్రాప్తించిన అట్టిసమయమే కాలమనంబడు.

## నిదానపంచకోప సంహారము.

శ్లో॥ ఇతిప్రోక్తోనిదానార్థస్సవ్యాసేనోపదిశ్యతే ।
సర్వేషామేవరోగాణాంనిదానంకుపితామలాః ॥

తా॥ ఈరీతిగ నిదానాదులకు లక్షణములు సాంగముగ జెప్పంబడియె. వాతపిత్తకఫములు ప్రకోపించుటయే సమస్తరోగములకు నిదానమని యెఱుంగందగు.

## నిదాన పరిభాష.

శ్లో॥ తద్యథాజ్వరసంతాపాద్రక్తపిత్తముదీర్యతే ।
రక్తపిత్తాజ్జ్వరస్తాభ్యాంశ్వాసశ్చాప్యుపజాయతే ।
ప్లీహాభివృద్ధ్యాజఠరంజఠరాచ్ఛోఫపవచ ।
అర్శోభ్యోజాఠరందుఃఖంగుల్మశ్చాప్యుపజాయతే ।
దివాస్వాపాదిదోషైశ్చప్రతిశ్యాయశ్చజాయతే ।
ప్రతిశ్యాయాదథోకాసఃకాసాత్సంజాయతేక్షయః ।
క్షయరోగస్యహేతుత్వేశోషశ్చాప్యుపజాయతే ॥

తా॥ జ్వరసంతాపమువలన రక్తపిత్తము రక్తపిత్తమువలన జ్వరము యీరెంటి వలన వుబ్బసము ప్లీహాభివృద్ధివలన జఠరరోగము వుదరమువలన వాపు మూలవ్యాధి వలన వుదరరోగము గుల్మరోగము ఇవి జనించు. పగటియందు నిద్రించుట మొదలగు వాటివలన పడిశము పడిశమువలన దగ్గు దగ్గువలన ధాతుక్షయము ఇవి జనించు. ఆధాతు క్షయ క్షయరోగమునకు సమస్తరోగములకును కారణమగుచున్నవి.

## జ్వరసంప్రాప్తి.

శ్లో॥ మిథ్యాహారవిహారాభ్యాందోషాహ్యామాశయాశ్రయాః ।
బహిర్నిరస్యకోష్ఠాగ్నింజ్వరదాస్స్యూరసానుగాః ॥

తా॥ దేశకాలప్రకృతులకు విరుద్ధములయిన ఆహారవిహారమువలన వాతపిత్త శ్లేష్మములు జాఠరాగ్నికి మాంద్యమునుగలుగజేసి రసధాతువును అనుసరించి జ్వరమును జనింపంజేయు.

## జ్వరమునకు పూర్వరూపము.

శ్లో॥ శ్రమోఽరతిర్వివర్ణత్వంవైరస్యంనయనప్లవః ।
ఇచ్ఛాద్వేషౌముహుశ్చాపిశీతవాతాతపాదిషు ।
జృంభాంగమర్దోగురుతారోమహర్షోరుచిస్తమః ।
అప్రహర్షశ్చశీతంచభవంత్యుత్పత్స్యతిజ్వరే ॥

తా॥ శ్రమ దేనియందును యిష్టములేకయుండుట వైవర్ణ్యము విరసత్వము కన్నులనీరుకారుట చలిగాలి యెండ వీటియందు మాటిమాటికి యిష్టలేకయుండుట ఆవలింతలు వొడలువిరుచుట శరీరము బరువుగనుండుట గగుర్పాటు అరుచి యేమియు తోచకయుండుట సంతోషములేకయుండుట జలుబు ఇవియన్నియు జ్వరమునకు పూర్వరూపములని యెఱుంగవలయు.



శ్లో॥ తతోరోగపరివ్యాప్తీప్రతాపీమృత్యుసన్నిభః ।
జ్వరోదక్షాధ్వరధ్వంసీరుద్రోర్ధ్వనయనోద్భవః ॥

తా॥ దక్షునియజ్ఞమును సంహరించు కోపపూర్ణుండగు శివుని నుదుటికన్నున బుట్టినదియు రోగములనన్నిటిని వ్యాపించు స్వభావముగలదియు పరితాపములో మృత్యుసమానమగు జ్వరముగలుగు.

## జ్వర విభాగములు.

శ్లో॥ జ్వరస్సప్తవిధఃప్రోక్తోవాతఃపిత్తఃకఫస్తథా ।
భూతోజీర్ణోభిఘాతశ్చద్వంద్వజఃపరికీర్తితః ॥

తా॥ జ్వరము వాత పిత్త కఫ భూత అజీర్ణ అభిఘాత ద్వంద్వజములన 7 విధములుగనుండు.

## వాతజ్వర లక్షణము.

శ్లో॥ కృష్ణవర్ణంముఖంతృష్ణాహ్యంగవైకల్యకంపుతా ।
తిమిరోష్ణప్రలపనమలబంధవిదాహకమ్ ।
శైత్యంసపులకంగాత్రంలక్షణంవాతికజ్వరే ॥

తా॥ ముఖమునల్లబారుట పెదవులెండుట శరీరమునొచ్చుట దురద తిమురు గలుగుట శరీరము వెచ్చగనుండుట తరుచుమాటలాడుట మలబద్ధకము దాహము జలుబు గగుర్పాటు ఇట్టిలక్షణములు గలిగియుండిన వాతజ్వరమని యెరుంగవలయు.

శ్లో॥ సర్వాంగేవివిధవ్యథాశ్రుతిహరస్సంగోమలానాంక్లమః ।
శ్యావత్వఙ్నఖవక్త్రనేత్రమలతాతృష్ణారుచిర్జృంభణమ్ ।
సంధావిశ్లథతాముఖేవిరసతాతోదఃకపాలేభృశం ।
స్వేదస్వాపవిపాకహానిరనిశంవాతజ్వరేలక్షణమ్ ॥

తా॥ సర్వావయవములయందు నానావిధమగువేదన చెవుడు శరీరము జిగటగ నుండుట మలబద్ధము చర్మము గోళ్ళు ముఖము కన్నులు మలము ఇవి నల్లగనుండుట పెదవులెండుట అరుచి ఆవలించుట శరీరసంధులు వదలినటులనుండుట ముఖము విరసముగనుండుట కపాలమునందునొప్పి మిక్కిలిచమట చక్కగ నిద్రబట్టకపోవుట ఇట్టిలక్షణములుగలది వాతజ్వరమని యెఱుంగవలయు.

## పిత్తజ్వర లక్షణము.

శ్లో॥ అతినిద్రాతిసారశ్చ రక్తమూత్రపురీషతా ।
ప్రలాపస్తిక్తవక్త్రత్వంఛర్దిర్హిక్కాస్యశోషణమ్ ।
దాహోమూర్ఛాచసంతాపోలక్షణంపైత్తికజ్వరే ॥

తా॥ అతినిద్రగలుగుట అతిసారము మూత్రము పురీషము యివి యెఱ్ఱగ నుండుట కల్లలాడుట నోరుచేదుగనుండుట దాహము మూర్ఛ నోరుయెండుట వాంతి ఎక్కిళ్లు తాపము యిట్టిలక్షణములుగలది పైత్త్యజ్వరమని తెలిసికొనవలయు.

శ్లో॥ పిత్తాత్తద్వమనంతృషాభ్రమమదానాసాస్యపాకోరతిః ।
శీతేచ్ఛాకటుకాస్యతాప్రలపనంమూర్ఛామలస్రంసనమ్ ।
స్వేదశ్శ్వాసనదాహతాపయుగపద్వ్యాప్తిస్తనోఃపీతతా ।
మూత్రాదౌబహురక్తరూపజననంపిత్తజ్వరేజాయతే ॥

తా॥ పసరు వమనమవుట దప్పి భ్రమ మదము ముక్కులు నోరు యివి పుండుగనుండుట అరతి శీతపదార్థములయందు వాంఛ నోరుచేదుగనుండుట కలవరించుట మూర్ఛ భేదులు చమట శ్వాస దాహము తాపము యివియన్నియు ఏకకాలమందు జనించుట శరీరముపచ్చగనుండుట మలమూత్రములు యెఱ్ఱగనుండుట యిట్టిలక్షణములుగలది పిత్తజ్వరమని యెఱుంగవలయు.

## శ్లేష్మజ్వర లక్షణము.

శ్లో॥ ఆస్యంశ్వేతంపక్షురుజాకాసశ్శ్వాసశ్చజాయతే
అరుచిర్జృంభణంహిక్కాదాహోవికలకంఠతా ।
ఊర్ధ్వశ్వాసశ్చకండూశ్చలక్షణంశ్లేష్మజజ్వరే ॥

తా॥ ముఖము తెల్లబారుట రొమ్మునొచ్చుట దగ్గు శ్వాస అరుచి ఆవులింతలు విరుచుట ఎక్కిళ్ళు దాహము కుత్తికనొచ్చుట ఎగవూపిరివిడుచుట దురదగలుగుట ఇట్టిలక్షణములచే శ్లేష్మజ్వరమని యెరుంగవలయు.

శ్లో॥ హృల్లాసారుచిపీనసామధురతావక్త్రేప్రలాపోవమి ।
స్రోత్రోరోధజడత్వశీతపిటకాగాత్రేషువేగాల్పతా ।
స్తంభశ్వాసగురుస్త్వతిప్రసరణంహృల్లేపతంద్రాలసాః ।
పాండుఃపంచవిధఃత్వగాదిషుభృశంశ్లేష్మజ్వరేలక్షణమ్ ॥



తా॥ శరీరము నిగనిగలాడుట అరుచి పీనస నోరుతియ్యగనుండుట వదరుట వాంతి శరీరనాడులయందు రక్తము అడ్డపడుట జడత్వము శీతలము కురుపులు మూత్రము అల్పముగవెడలుట శరీరము స్తంభించుట శ్వాస శరీరము బరువుగనుండుట అతిసారము హృదయమునందు జిగటగనుండుట తంద్రి అలసట త్వగాదులయందు పంచవిధములగు పాండువులు. ఇట్టిలక్షణములుగలది శ్లేష్మజ్వరమని తెలిసికొనవలయు.

## వాతపిత్తజ్వర లక్షణము.

శ్లో॥ అంగవైకల్యకృష్ణాంస్యంప్రలాపోహ్యతినిద్రతా ।
స్వేదఃపురీషబంధశ్చవాతపిత్తజ్వరాకృతిః ॥

తా॥ శరీరము వికారముగనుండుట ముఖము నల్లబారియుండుట కల్లలాడుట నిద్ర అధికముగ గలుగుట చమట మలబద్ధము ఇట్టిలక్షణములచే వాతపిత్త జ్వరమని యెఱుంగవలయు.

శ్లో॥ శిరోర్తిమూర్ఛావమిదాహమోహకంఠాస్యశోషారతిపర్వభేదాః।
ఉన్నిద్రతాతృడ్భ్రమరోమహర్షజృంభాతివాక్త్వంచచలాత్స
పిత్తాత్ ॥

తా॥ తలనొప్పి మూర్ఛ వమనము దాహము మోహము కంఠము ముఖము ఇవి యెండుట అరతి సందులయందునొచ్చుట నిద్ర లేకపోవుట దప్పి భ్రమ గగుర్పాటు ఒడలు విరుచుట పిచ్చిమాటలాడుట ఇట్టి లక్షణములచే వాతపిత్తజ్వరమని తెలిసికొనవలయు.

## వాతశ్లేష్మజ్వర లక్షణము.

శ్లో॥ అంగవ్యథాశ్వాసకాసంశ్వేతాస్యంకంధరావ్యథా ।
రోమహర్షణమాలస్యంవాతశ్లేష్మంజ్వరాకృతిః ॥

తా॥ శరీరము నొచ్చుట ఉబ్బసము దగ్గు ముఖము తెల్లగ నుండుట కుత్తిక నొచ్చుట గగుర్పాటు పాలుమాలిక ఇవి గలిగిన వాతశ్లేష్మజ్వరమని యెరుంగవలయు.

శ్లో॥ స్నిగ్ధంతారముఖంశిరోవ్యథయతేసర్వాంగపీడాభవే ।
స్నేత్రేవారియుతేకరోతివమనంశ్లేష్మాచరోమాంచకః ।
దీర్ఘంనిశ్వసితిస్తథాతిదహనంచాసుప్తిదోషాకులో ।
మూత్రంచాపిసుఫేనిలంనిగదితంశ్లేష్మజ్వరేవాతికే ॥

తా॥ శరీరము బంకగనుండుట నోరు వుప్పగనుండుట శిరోవేదన సర్వావయవములయందు వేదన కన్నుల నీరుకారుట వమనము కఫము శరీరమునందు రోమాంఛము దీర్ఘముగనిట్టూర్పువిడచుట అతితాపము నిద్ర లేకయుండుట మూత్రము సురుగు గట్టుట ఇట్టి లక్షణములచే వాతశ్లేష్మజ్వరమని యెఱుంగవలయు.

## పిత్తశ్లేష్మజ్వర లక్షణము.

శ్లో॥ స్వేదఃప్రలాపోఽనిద్రాచరోమహర్షణకాసకమ్ ।
వక్షోవ్యథాచసన్తాపఃపిత్తశ్లేష్మజ్వరాకృతిః ॥

తా॥ చమట కల్లలాడుట నిద్ర గగుర్పాటు కాస రొమ్ము నొచ్చుట శరీర తాపము యివికలిగియుండిన పిత్తశ్లేష్మజ్వరమని యెఱుంగవలయు.

శ్లో॥ నేత్రైఃపశ్యతినీలపీతతిమిరంరోమ్ణాంతథోద్ధర్షణం ।
కంపోరోచకవిస్మయానచరతిర్వక్త్రేకటుక్షారతా ।
పాదౌదాహయుతౌతథాగళగ్రహశ్శ్లేష్మనిద్రవాన్తిసదా ।
మూత్రంకుంకుమపాండరంభిషగిదంపిత్తేకఫాఖ్యేజ్వరే ॥

తా॥ నేత్రములకు నలుపు పసపు చీకటి ఇటుల గనపడుట రోమాంచము శరీరము వణుకు అరుచి ఆశ్చర్యపడుట దేనియందిచ్ఛ లేకపోవుట నోరుచేదుగను ఉప్పగనుండుట పాదములయందుమంట కఫము కంఠమునందు నిండియుండుట నిద్ర లేకయుండుట వాంతి సదామూత్రము కుంకుమవలె యెఱ్ఱగను తెలుపుగను స్రవించుట యిట్టిలక్షణములుగలిగిన పిత్తశ్లేష్మజ్వరమని యెఱుంగందగు.

## శ్లేష్మవాతజ్వర లక్షణము.

శ్లో॥ వాతహాస్యారుచిపర్వశిరోరుక్పీనసశ్వసనకాసవిబంధాః ।
శీతజాడ్యమిరభ్రమతంద్రాశ్లేష్మవాతజనితజ్వరలింగమ్॥

తా॥ వాతము నవ్వుట అరుచి శరీరసంధులు శిరస్సు వీటియందు వేదన పీనస ఉబ్బసము దగ్గు మలబంధము శీతలము జడత్వము తిమురు భ్రమ తంద్ర యిట్టి లక్షణములుగలిగిన శ్లేష్మవాతజ్వరమని తెలిసికొనవలయు.

## శ్లేష్మపిత్తజ్వర లక్షణము.

శ్లో॥ శీతంస్తంభస్స్వేదదాహాద్యవస్థాత్తృష్ణాకాసశ్లేష్మపిత్తప్రవృద్ధిః ।
మోహస్తంద్రాలిప్తతిక్తాస్యతాచజ్ఞేయంరూపంశ్లేష్మపిత్తజ్వరస్య॥



తా॥ శీతము జడముగనుండుట చమట శరీరతాపము మొదలగునవి దప్పి శ్లేష్మము పిత్తము ఇవివృద్ధిపొందుట మోహము తంద్ర నోరుబంకగనుండి చేదుగనుండుట యిట్టిలక్షణములచే శ్లేష్మపిత్తజ్వరమని యెఱుంగవలయు.

## అజీర్ణజ్వర లక్షణము.

శ్లో॥ జ్వరశ్చగుంభనంహిక్కామందాగ్నిర్జానుసివ్యథా ।
అమ్లస్వభావగంధశ్చహ్యజీర్ణజ్వరలక్షణమ్ ॥

తా॥ జ్వరము డస్సత్తిక ఎక్కిళ్ళు అగ్నిమాంద్యము మోకాళ్ళునొచ్చుట స్వభావముగగాని పుల్లగగాని తేపులు వచ్చుట యిట్టి లక్షణములచే అజీర్ణజ్వరమని యెఱుంగవలయు.

## అభిఘాతజ్వర లక్షణము.

శ్లో॥ దూరవ్యాయామతశ్చైవజాయతేజ్వరఉత్కటః ।
దాహస్సర్వాంగవైకల్యంస్వేదస్సంతాపవిభ్రమమ్ ।
శీతలంభోజనేవాంఛాహ్యభిఘాతజ్వరాకృతిః ॥

తా॥ దూరమునడచి అలసినను పనిచేసి అలసినను అభిఘాత జ్వరము పుట్టును. దానిలక్షణంబులెవ్వియనిన దప్పి శరీరము నొచ్చుట చెమట విదాహము కల్లలాడుట శరీరము చల్లగనుండుట భోజనమునందిచ్ఛ ఇవియని యెఱుంగవలయు.

## భూతజ్వర లక్షణము.

శ్లో॥ అపస్మారోవిరూపాక్షోజ్వరఉగ్రఃప్రలాపనమ్ ।
అతీవభోజనేవాంఛారోమహర్షశ్చగాయనమ్ ।
హాస్యంచనర్తనంతంద్రాస్యాద్భూతజ్వరలక్షణమ్ ॥

తా॥ వెఱ్ఱిపుట్టినవానివలెనుండుట వికృతమగు చూపులు చూచుట ఉగ్రమైన జ్వరముగలుగుట కల్లలాడుట మిక్కిలి భోజనముమీద యిచ్ఛగలుగుట శరీరము గగుర్పొడుచుట పాడుట నవ్వుట ఆడుట తంద్ర యిట్టిలక్షణములు గలిగియుండిన భూతజ్వరమని యెఱుంగవలయు.

## ఆహ్నికజ్వర లక్షణము.

శ్లో॥ అతఃపరంప్రవక్ష్యామిహ్యాహ్నికజ్వరలక్షణమ్ ।
శీతంసపులకంకాసదాహసన్తాపదృగ్రుజః ।
శిరోరుగంగవైకల్యంకుక్షిపార్శ్వంసశూలకమ్ ।

అపథ్యవాంఛాతంద్రాచపాదహృన్ముఖశోషకః ।
గాత్రంపాండురవర్ణంచపీతవర్ణేచలోచనే ।
నఖపక్ష్మచనీరక్తంహ్యతిసారశ్చజాడ్యకమ్ ।
కరపాదవిదాహశ్చహ్యాహ్నికజ్వరలక్షణమ్ ॥

తా॥ శీతలము గగుర్పాటు దగ్గు దాహము తాపము కన్నులు తల శరీరము కడుపు పక్కలు వీటియందునొప్పి అపథ్యపదార్థములయందాశ ఆలస్యము కాళ్ళు కడుపు ముఖము వీటియందు వాపు దేహము తెల్లబారియుండుట కన్నులు పచ్చగ నుండుట గోళ్ళు కనురెప్పలు ఇవి రక్తహీనములగుట అతిసారము జడత్వము అరికాళ్ళు అరిచేతులు ఇవి మండుట ఇట్టిలక్షణములుగలిగిన ఆహ్నికజ్వరమని యెఱుంగవలయు.

## ఆహ్నిక జ్వరనామములు.

శ్లో॥ ఏకాహికంద్వ్యహికంచత్ర్యాహికంచచతుర్థకమ్ ।
పంచాహికంచార్ధపక్షంపాక్షికంమాసికంతథా ।
వాతంపిత్తంశ్లేష్మకంచవిజ్ఞేయంచభిషగ్వరైః ॥

తా॥ వాతపిత్తశ్లేష్మజ్వరములే కాలభేదముచేత ఏకాహికము ద్వ్యాహికము త్ర్యాహికము చాతుర్థికము పంచాహికము అర్ధపక్షము పాక్షికము మాసికములని చెప్పంబడుచున్నవి.

## సంతత జ్వరములు.

శ్లో॥ యస్సంతతమహోరాత్రంసతతేసతుసంతతః ।
అహోరాత్రంతుయోద్విస్స్యాత్సభవేత్సతతజ్వరః ।
ఏకస్మిన్సర్వదాయాతోదినమన్యేద్యుకస్మృతః ।
దినమేకమతిక్రమ్యసమాయాతస్తృతీయకః ।
దినద్వయంవిముచ్యాథదినమధ్యేచతుర్థకః ।
ముక్త్వైకాహంధాతుగతాస్సంతతాదిజ్వరాస్మృతాః ॥

తా॥ ఏజ్వరము అహోరాత్రములు అవిచ్ఛిన్నముగనుండునో అది సంతతజ్వరమనియు అహోరాత్రములలో రెండుమార్లువచ్చునది సతతజ్వరమనియు ప్రతి దినమునందు రాత్రిగాని పగలుగాని నియతముగవచ్చునది అన్యేద్యుకమనియును వొక దినమును అతిక్రమించి వచ్చునది త్ర్యాహికమనియును మధ్యకాలమున రెండుదినములు విడిచి వచ్చునది చాతుర్థికమనియును వొకదినమును వుపేక్షించినజ్వరము ధాతుగతమనియు యిటుల సంతతాదిజ్వరలక్షణంబులం దెలిసికొనవలయు.



## ధాతుగతజ్వర నామములు.

శ్లో॥ రసాసృఙ్మాంసగాశ్చైవమేదోమజ్జాస్థిశుక్లగాః ।
ధాతుస్థానప్రధానైస్తుదోషైస్సప్తవిధాఃపృథక్ ।
త్రిభిస్త్రిభిస్తుదివసైర్ధాతుంసంక్రమతేజ్వరః ॥

తా॥ రసగతము రక్తగతము మాంసగతము మేదోగతము మజ్జాగతము అస్థిగతము శుక్లగతము యీ 7 ధాతుస్థానములయందు దోషప్రకోపముచే జ్వరము సప్తవిధంబు అగుచునుండు. ఈజ్వరము 3 దినంబు లతిక్రమించిన క్రమముగ మఱియొక ధాతుగతంబగునని యెఱుంగవలయు.

## రసగతజ్వర లక్షణము.

శ్లో॥ ముఖస్యవిరసత్వంచస్వేదసంరోమహర్షణమ్ ।
రసస్థానగతస్యైతత్ప్రోక్తంలింగంజ్వరస్యతు ॥

తా॥ ముఖమునకు విరసత్వముగలుగుట చమట గగుర్పొడుచుట యిట్టిలక్షణములుగలది రసగతజ్వరమని యెఱుంగవలయు.

## రక్తగతజ్వర లక్షణము.

శ్లో॥ తీవ్రజ్వరోతిదాహశ్చస్వేదాలస్యమతిభ్రమాః ।
అంగవైకల్యమూర్ఛాచజ్వరేరక్తగతేస్మృతాః ॥

తా॥ అతితీవ్రజ్వరముఅతిదాహము చమట అలసట మతిభ్రమ శరీరమునొప్పి మూర్ఛ యిట్టిలక్షణములుగలది రక్తగతజ్వరమని యెఱుంగవలయు.

## మాంసగతజ్వర లక్షణము.

శ్లో॥ దీపనంగాత్రపారుష్యమాధ్మానంశూలముల్బణమ్
జ్వరేమాంసగతేచైవభవంతీతివినిశ్చయః ॥

తా॥ కడుపులో మంట శరీరము బిరుసుగనుండుట కడుపుబ్బుట విశేషశూల యిట్టిలక్షణములుగలది మాంసగతజ్వరమని యెఱుంగవలయు.

శ్లో॥ అతితీవ్రజ్వరశ్శ్వాసస్స్వేదస్తృష్ణాంగకవ్యథా ।
తంద్రావిదాహఃపులకఃమూర్ఛామాంసగతజ్వరే ॥

తా॥ అతితీవ్రజ్వరము దగ్గు చమట దప్పి శరీరమునొప్పి తంద్ర తాపము గగుర్పాటు మూర్ఛ యిట్టిలక్షణములచే మాంసగతజ్వరమని యెఱుంగవలయు.

## మేదోగతజ్వర లక్షణము.

శ్లో॥ భృశంస్వేదస్తృషామూర్ఛాప్రలాపశ్ఛర్దిరేవచ ।
దౌర్గంధ్యారోచకౌగ్లానిర్మేదస్థేచాసహిష్ణుతా ॥

తా॥ మిక్కిలిచమట దప్పి మూర్ఛ వదురుట వాంతి దేహదౌర్గంధ్యము అరుచి గ్లాని వేదనను సహించకపోవుట యిట్టిలక్షణములుగలది మేదోగత జ్వరమని తెలియవలయు.

## మజ్జాగతజ్వర లక్షణము.

శ్లో॥ హిక్కాశ్వాసోభ్రమఃకాసోగాత్రాణామపిపీడనమ్ ।
జ్వరేమజ్జాగతేన్నౄణాంప్రాణానామవరోధనం ॥

తా॥ ఎక్కిళ్ళు శ్వాస భ్రమ దగ్గు అవయవములు నొచ్చుట ప్రాణవాయువు నిరోధించుట యిట్టిలక్షణములుగలది మజ్జాగతజ్వరమని తెలిసికొనవలయు.

## అస్థిగతజ్వర లక్షణము.

శ్లో॥ అంతర్దాహోబహిశ్శీతంసతతంకుటిలజ్వరః ।
క్షీణపాండురదేహశ్చజ్వరేచాస్థిగతేభవేత్ ॥

తా॥ శరీరములోపలతాపము శరీరమువెలుపల శీతలము సదా కుటిలజ్వరము శరీరము చిక్కి తెల్లబారియుండుట యివిగలది అస్థిగతజ్వరమని యెఱుంగవలయు.

శ్లో॥ శిరస్నాయ్వస్థిసంధీనాంరుజాధ్మాస్థిగతేజ్వరే ॥

తా॥ శిరస్సు నరములు యెముకలు సంధులు వీటియందువేదన కడుపుబ్బుట యిట్టిలక్షణములుగలది అస్థిగతజ్వరమని యెఱుంగవలయు.

## శుక్లగతజ్వర లక్షణము.

శ్లో॥ బహునిద్రాప్రలాపశ్చసంజ్ఞానాశశ్చజాయతే ।
శుక్లప్రాప్తేజ్వరేసోయమసాధ్యఃపరికీర్తితః ।
ఏతానివిపరీతానిలక్షణానిచయస్యవై ।
సంత్యసౌకష్టసాధ్యస్స్యాద్విజ్ఞేయశ్చభిషగ్వరైః ॥

తా॥ విశేషనిద్ర వదరుట సంజ్ఞలేకపోవుట యిట్టిలక్షణములు కలిగియుండిన శుక్లగతజ్వరమనియు అసాధ్యమనియును ఈలక్షణములు స్వల్పముగనుండిన కష్టసాధ్యమనియును తెలిసికొనవలయు.



## విషమజ్వర లక్షణము.

శ్లో॥ క్షణేశీతంక్షణేచోష్ణంక్షణేపిజ్వరఉత్కటః ।
క్వచిన్నిద్రాదివాస్వాపోద్వితీయోహ్యహికః క్వచిత్ ।
జ్వరశ్చాతుర్థికోవాపివిషమజ్వరలక్షణమ్ ॥

తా॥ ఒకక్షణమునందు శీతము మరియొకక్షణమునందు ఉష్ణము పిదప విశేష జ్వరము ఒకానొకసమయమునందు నిద్ర పగలునిద్ర జ్వరము 2 దినములకు వొక పర్యాయముగాని మరియొకసమయములో 4 దినములకుగాని వచ్చుట యిట్టిలక్షణములుగలది విషమజ్వరమని తెలిసికొనవలయు.

## మూర్ఛాజ్వర లక్షణము.

శ్లో॥ జ్వరాణాందారుణానాంచభీష్మోమూర్ఛాజ్వరోభవేత్ ।
ప్రవర్తతేయదాశీతంతదాతంద్రాజ్వరోగతః ।
యదాజ్వరవిముక్తశ్చతదాముక్తోవిమూర్ఛనాత్ ।
దోషజ్వరసమంవిద్యాత్తజ్జ్వరంమృత్యురూపకమ్ ।
జ్వరేష్వసాధ్యకాలాంతేజాయతేత్రశరీరిణామ్ ॥

తా॥ మూర్ఛాజ్వరము భయంకరమగు జ్వరములలో మహాభయంకరమైనది గాన ఎప్పుడు శీతలము గలుగునో అప్పుడు తంద్రకలుగును. అప్పుడు జ్వరము విడుచును. ఎప్పుడు జ్వరము విడుచునో అప్పుడేమూర్ఛ సగా నివర్తించుగాన నీజ్వరము దోషజ్వర సమమనియు జ్వరములలోపల మృత్యురూపమనియును ప్రాణాంతకాలము నందు జనించుననియును తెలిసికొనవలయు.

## శీతజ్వర లక్షణము.

శ్లో॥ శీతంకంపోభ్రమోల్లాసఃరోమహర్షవిజృంభణమ్ ।
శిరఃకట్యూరుపార్శ్వేచపిండికోద్వేష్టనంక్లమః ।
నేత్రత్వఙ్నఖహారిద్రంతృష్ణాతిక్తాస్యతాతథా ।
శుష్కకాసోపసన్నశ్చలింగంశీతజ్వరస్యతు ॥

తా॥ శీతము వణుకు మిగులభ్రమ గగుర్పాటు ఆవలించుట శిరస్సు నడుములు తొడలు పక్కలు యివి నలియగొట్టినటుల నుండుట పొర్లాడుట శ్రమ కన్నులు శరీరముగోళ్ళు యివి పచ్చగనుండుట దప్పి నోరు చేదుగనుండుట పొడిదగు గలుగుట యిట్టిలక్షణములుగలవి శీతజ్వరమని వచించెను.

## దోష హేతుకజ్వర లక్షణము.

శ్లో॥ శరీరంశీతలంయస్యదాహతాపాకరంయది ।
స్వరస్తుదుర్బలఃపిత్తప్రకోపోజాయతేజ్వరే ।
జ్ఞానాజ్ఞానక్రియాజన్యదోషహేతుకఉచ్యతే ॥

తా॥ శరీరము శీతలముగనుండుట దాహము తాపము హీనస్వరము పిత్తప్రకోపము యిట్టిలక్షణములుగల జ్వరము జ్ఞానాజ్ఞానక్రియారూపదోష జన్యమని యెఱుంగవలయు.

## అంతర్దాహజ్వర లక్షణము.

శ్లో॥ అంతర్దాహాధికంతృష్ణాప్రలాపశ్శ్వసనోభ్రమః ।
సంధ్యస్థిశూలమస్వేదోదోషవర్చోవిహీనతా ।
అంతర్దాహస్యలింగానిజ్వరస్యేతానిలక్షయేత్ ॥

తా॥ అంతర్దాహము అధికముకలుగుట దప్పి వదరుట శ్వాస భ్రమ అస్థిసంధులయందు శూల చెమటలేకయుండుట కాంతి హీనముగనుండుట ఇట్టిలక్షణములచే అంతర్దాహజ్వరమని యెఱుంగవలయు.

## విషమ శీతజ్వర లక్షణము.

శ్లో॥ ఆదౌమధ్యేతథాచాన్తేమధ్యాన్తేవాప్రకుప్యతే ।
శీతజ్వరోభ్రమోమూర్ఛాదాహఃకంపస్తమోగుణః ।
దీర్ఘసాధ్యేతివిజ్ఞేయాజ్వార్తిర్విషమశీతలా ॥

తా॥ శీతము జ్వరము భ్రమ మూర్ఛ దాహము వణుకు అజ్ఞానము ఇట్టిలక్షణములుగలిగి ఆదియందుగాని మధ్యమందుగాని లేక అంతమందుగాని మధ్యాంతమునందుగాని ప్రకోపించిన విషమశీతజ్వరమనంబడు. ఇది దీర్ఘకాలసాధ్యమని యెఱుంగవలయు.

## ఆమజ్వర లక్షణము.

శ్లో॥ లాలాప్రసేకోహృల్లాసస్తమ్భస్త్వగ్గురురరోచకమ్ ।
తంద్రాలస్యవికారాశ్చవైరస్యంగురుగాత్రతా ।
క్షుతంచబహుమూత్రంచస్తబ్ధతాబలవాన్నరః ।
ఆమజ్వరస్యలింగానినదద్యాత్తత్రభేషజమ్ ॥



తా॥ చొంగకారుట శరీరము నిగనిగలాడుట స్తంభించియుండుట చర్మము లావుగనుండుట అరుచి అలసట పాలుమాలిక వికారము విరసత్వము శరీరము బరువుగనుండుట తుమ్ములు బహుమూత్రము జడత్వము అతిబలము యిట్టిలక్షణములుగలది ఆమజ్వరమని యెఱుంగవలయు. (ఇట్టిజ్వరమునకు ఔషధమివ్వంజనదు.)

## ఆగంతుకాష్టజ్వర నామములు.

శ్లో॥ గ్రహావేశౌషధివిషక్రోధభీశోకకామజః ।
అభిచారోద్భవశ్చైవహ్యష్టరూపోజ్వరస్స్మృతః ॥

తా॥ ఆగంతుకజ్వరము గ్రహావేశజము ఔషధజము విషజము క్రోధజము భయజము శోకజము కామజమని యిటుల 8 విధంబులుగనుండు.

## ఔషధజజ్వర లక్షణము.

శ్లో॥ ఔషధిగంధజేమూర్ఛాశిరోరుగ్వమథుఃక్షవః ॥

తా॥ మూర్ఛ శిరోవ్యథ వాంతి తుమ్ములు ఇవిగలజ్వరము ఓషధులయొక్క వాసనవలన గలిగినదని యెఱుంగవలయు.

## విషజజ్వర లక్షణము.

శ్లో॥ శ్యావాస్యతావిషకృతేదాహోతీసారఏవచ ।
భక్తారుచిఃపిపాసాచతోదశ్చసహమూర్ఛయా ॥

తా॥ ముఖము నల్లగనుండుట దాహము అతిసారము అన్నమునందు యిష్టములేకయుండుట దప్పి మూర్ఛతోటి నొప్పిగలుగుట యిట్టిలక్షణములుగలది విషజజ్వరమని తెలియవలయు.

## క్రోధజజ్వర లక్షణము.

శ్లో॥ భయాత్ప్రలాపశ్శోకాచ్చభవేత్కోపాచ్చవేపథుః ॥

తా॥ భయజ్వరము శోకజ్వరము వీటివలన వదురుట (క్రోధజ్వరమువలన) కంపము కలిగియుండు.

## కామజ్వర లక్షణము.

శ్లో॥ కామజేచిత్తవిభ్రంశస్తంద్రాలస్యమభోజనమ్ ।
హృదయేవేదనాచాస్యంగాత్రంచపరిశుష్యతి ॥

తా॥ కామజ్వరమునందు చిత్తభ్రంశము తంద్ర ఆలస్యము భోజనమునందిచ్ఛ లేకయుండుట హృదయమందు వేదనగలుగుట శరీరము శుష్కించుట ఇట్టిలక్షణములుగలిగియుండు.

## అభిచారజ్వర లక్షణము.

శ్లో॥ తంత్రాభిచారకైర్మంత్రైర్జాయతేయస్యవైజ్వరః ।
మోహోమూర్ఛాచతృష్ణాస్యాత్ స్ఫోటకంజాయతేతథా ॥

తా॥ మోహము మూర్ఛ దప్పి బొబ్బలు ఇట్టిలక్షణములుగల అభిచారజ్వరము తంత్రములు అభిచారమంత్రప్రయోగములు వీటిచేజనించునని తెలిసికొనవలయు.

## జ్వరదోషోత్పత్తి.

శ్లో॥ అథసప్తవిధాదోషావక్ష్యంతేశాస్త్రనిశ్చితమ్ ।
తరుణజ్వరమధ్యేతుహ్యపథ్యజనితాస్తథా ॥

తా॥ తరుణజ్వరమునందు అపథ్యములుచేసిన సప్తవిధదోషములు పుట్టును. అవి యెవ్వియనిన.

శ్లో॥ మద్యామ్లతిక్తకటుకకషాయస్వాదుభోజనాత్ ।
జలపానేనశైత్యేనవనితాసంగమాగ్రహాత్ ।
వ్యాయామచింతాశోకాచ్చమహాదోషసముద్భవః ॥

తా॥ తరుణజ్వరములో మద్యము పులుసు కారము చేదు తీపు వగరు వీటిని సేవించినను ఉదకపానము శైత్యోపచారము స్త్రీసంగమము కోపము దూరము నడుచుట శోకము చింత వీటివలనను మహాదోషములు పుట్టును.

## జ్వర వివర్జితములు.

శ్లో॥ కుసుమంచందనంచంద్రంతాంబూలంరక్తమంశుకం ।
అభ్యంగుడంచతిలజంసురభిద్రవ్యభోజనం ।
తూలశయ్యానవ్యవస్త్రంవాయుభూయిష్ఠమందిరమ్ ।
నారీస్పర్శావలోకంచజ్వరితఃపరివర్జయేత్ ॥

తా॥ పుష్పములు శ్రీగంధము చంద్రునవలోకించుట విడియము ఎఱ్ఱనివస్త్రము నెయ్యి బెల్లము నూనె పరిమళద్రవ్యభోజనము దూదిపరుపు నూతనవస్త్రము గాలివచ్చేయిల్లు స్త్రీలనుస్పర్శించుట చూచుట వీటిని జ్వరితుడు వర్జించవలయు.



## అపథ్యదోష సామాన్య లక్షణము.

శ్లో॥ తంద్రామూర్ఛాభ్రమోదాహఃప్రలాపోహృదివేదనా ।
అపథ్యదోషావిజ్ఞేయావైద్యవిద్యావిశారదైః ॥

తా॥ అపథ్యములవలన తంద్ర మూర్ఛ భ్రమ కల్లలాడుట రొమ్మునొచ్చుట ఇట్టిదోషములు జనించు.

## స్త్రీసంగమదోష లక్షణము.

శ్లో॥ తరుణజ్వరమధ్యేచయువతీసంగమోయది ।
జాయతేదారుణోదోషోహ్యంగవైకల్యకంపనమ్ ।
నష్టోంగేచసంతాపఃప్రలాపోదాహవిభ్రమం ।
పాదపాణితలేశైత్యందోషఃస్త్రీసంగజస్మృతః ॥

తా॥ జ్వరప్రకోపకాలమునందు స్త్రీసంగమమువలన శరీరమునొచ్చుట వణుకు రొమ్ములోమంట కల్లలాడుట తాపము భ్రమించుట కాళ్లుచేతులు చల్లనైయుండుట ఇట్టిదారుణమగు దోషములు జనించునని యెఱుంగవలయు.

## విషమదోష లక్షణము.

శ్లో॥ దాహోజ్వరశ్చసంతాపఃనాడీకుటిలవేగినీ ।
అంతర్దాహోమదోమూర్ఛాలింగంవిషమదోషకే ॥

తా॥ దాహము జ్వరము తాపముగలుగుట నాడి కుటిలమై వేగముగనడుచుట కడుపులోమండుట మదము మూర్ఛగలుగుట యిట్టిలక్షణములుగలది విషమదోషమని యెఱుంగవలయు.

## విషమశీతదోష లక్షణము.

శ్లో॥ దినేద్విత్రిచతుర్వారంముహుశ్శీతంముహుర్జ్వరః ।
దాహోమోహశ్శిరోరుక్చజిహ్వాకఠినకంఠకా ।
దోషంవిషమశీతంచజానీయుర్వైద్యపారగాః ॥

తా॥ ప్రతిదినము యిరుమారు ముమ్మారు నలుమారు చలిజ్వరమువచ్చి విడుచుట దప్పి చిత్తవిభ్రమ తలనొప్పి నాలికయందు కఠినమగు ముల్లుగలిగియుండుట ఇట్టిలక్షణములుగలది విషమశీతదోషమని యెఱుంగవలయు.

### రక్తజిహ్వాకదోష లక్షణము.

శ్లో॥ జిహ్వాసరక్తవర్ణాసకంటకార్ద్రవసంయుతా ।
జ్వరస్తృష్ణావిదాహశ్చరక్తజిహ్వాకలక్షణమ్ ॥

తా॥ నాలికెయెఱ్ఱనైయుండుట ముల్లుబారియుండుట తడియుండుట జ్వరము వచ్చుట దప్పి శరీరతాపము ఇవిగలిగిన రక్తజిహ్వాకదోషమని తెలిసికొనవలయు.

### పీతజిహ్వాకదోష లక్షణము.

శ్లో॥ జిహ్వాపీతాస్ఫోటశుష్కాకంటకాజ్వరవిభ్రమా ।
మదోమూర్ఛాగుంభనంచపీతజిహ్వాకలక్షణమ్ ॥

తా॥ నాలికె పచ్చనైయుండుట పగిలి తడిలేక ముల్లుబారియుండుట జ్వరము చమట భ్రమ మూర్ఛ దగ్గుత్తికె ఇవిగలిగిన పీతజిహ్వాకదోషమని తెలిసికొనవలయు.

### కృష్ణజిహ్వాక దోషలక్షణము.

శ్లో॥ కృష్ణజిహ్వాచకఠినాకంఠకాతాపవిభ్రమా ।
శ్వాసఃకండూఃమదస్తృష్ణాస్యాద్దోషఃకృష్ణజిహ్వాకః ॥

తా॥ నాలికె నల్లనైయుండుట పిడకవలెనుండుట ముల్లుబారియుండుట తాపము భ్రమమాటలాడుట ఉబ్బసము నవ చమట దప్పి ఇవిగలిగిన కృష్ణజిహ్వాక దోషమని తెలిసికొనవలయు.

### శ్వేతజిహ్వాక దోషలక్షణము.

శ్లో॥ జిహ్వాశ్వేతాస్ఫోటగళాచాంగనైకల్యకంపనమ్ ।
భ్రమస్స్వేదోతిసారశ్చహృద్గ్దారశ్చిత్తవిభ్రమః ।
క్షణేక్షణేతిమూర్ఛాచశ్వేతజిహ్వాకలక్షణమ్ ॥

తా॥ నాలుక తెల్లగానుండుట గొంతుపగిలియుండుట శరీరమునొచ్చుట వణుకుట భ్రమ చమట అతిసారము వోకిరింత చిత్తభ్రమ పలుమారు మూర్ఛ ఇవికలిగిన శ్వేతజిహ్వాకదోషమని యెఱుంగవలయు.

### సప్తవిధదోషములకు కాలప్రమాణము.

శ్లో॥ ఏతేషాంసప్తదోషాణాంప్రమాణంచార్ధమాసకః ।
అథవాసప్తదివసంవిజ్ఞేయంశాస్త్రిసారగైః ॥



తా॥ ఇందులోచెప్పబడిన 7 విధదోషములకు కాలప్రమాణము 15 దినములు లేక 7 దినములని తెలిసికొనవలయు.

### జ్వర దినచర్య.

శ్లో॥ అథజ్వరదినేచర్యావక్ష్యతేశాస్త్రిసమ్మతమ్ । జ్వరస్యాదిదినే కుర్యాల్లంఘనంచతతఃపరమ్। ద్వితీయేహానిచోత్తిష్ఠకుర్యాద్వైదంతధావనమ్। జిహ్వానిర్లేఖనంకృత్వాప్రక్షాళయేదుష్ణవారిణా । మూర్ధ్నివస్త్రింతతోబధ్వాశయనంవామభాగతః । పూర్వవల్లంఘనంకుర్యాత్తృతీయదివసేతతః । చతుర్భాగావశేషంతుహ్యుష్ణతోయంక్వచిత్పిబేత్ ।తత్తోయదోషనాశార్థమద్యాత్కటకబీజకమ్। చతుర్థేదివసేప్రాప్తేపూర్వవల్లంఘనంచరేత్ ।పంచమేహానిసంప్రాప్తేయవాగూప్రాశనంతతః । షష్ఠేహానితథాకుర్యాత్ ప్రాతరైవసప్తమేహాని । గండూషంపూర్వవత్కృత్వాహ్యౌషధంసంపిబేత్తతః।యవాగూంపూర్వవత్త్వాశ్యహ్యౌషధంత్రిదినంపిబేత్ । అథవానవమేదద్యాజ్జ్వరముక్తోభవేత్తతః।పథ్యంలఘుతరందేయంవిరేకస్తదనంతరమ్ ॥

తా॥ జ్వరమువచ్చినదినమునందు లంఘనము చేయవలయు. రెండవదినము వుదయమునలేచి దంతధావనముచేసికొని నాలికెగీచుకొని ఉష్ణోదకముతో పుక్కిలించి ముఖముకడుగుకొనవలయు. పిదప తలకుబట్టకట్టుకొని యెడమచెయ్యి కిందుగా పెట్టుకొని పరుండి ఆదినమంతయు లంఘనముచేయవలయును. 3 వ దినము చాతుర్భాగావశేషముగా నీళ్ళుకాచి తాగవలయు. ఆనీళ్ళలోనిదోషము హరించుటకై 1 చిల్లగింజను గంధముతీసి దానిని లోపలికి తీసికొనవలయు. 4 వ దినమునందు పూర్వమువలెనే లంఘనముచేయవలయు. 5 వ దినమునందు గంజితాగవలయు. 6 వ దినమునందును అలాగే చాయవలయు. 7 వ దినమునందు గండూషమునుచేసి ఔషధము పుచ్చుకొని యవాగుతాగవలయు. ఇటుల 3 దినము లాచరించవలయు. లేక ఔషధముమాత్రము 9 వ దినముగాని పుచ్చుకొనిన జ్వరమువిడుచును. లఘుతరమైన పథ్యమిడవలయు. ఆవెనుక విరేచనమునకు పుచ్చుకొనవలయు.

శ్లో॥ అతఃపరంప్రవక్ష్యామిజ్వరవారప్రమాణకమ్ ।
సప్తంరాత్రంవాతికేచషడ్రాత్రంపైత్తికేజ్వరే ।

నవరాత్రంకఫేచైవద్వంద్వంజేదశరాత్రకమ్ ।
జ్వరపాకోభవేద్యత్రహ్యాతఊర్ధ్వంజ్వరంహరేత్ ॥

తా॥ వాతజ్వరమునకు 7 దినములు పైత్యజ్వరమునకు 6 దినములు శ్లేష్మజ్వరమునకు 9 దినములు ద్వంద్వజ్వరమునకు 10 దినములు ఈప్రమాణముచొప్పున జ్వరము పక్వమైవిడుచును. ఈకాలమును అతిక్రమించి జ్వరము విడువకుండిన పురాణజ్వరచికిత్స చేయవలయు.

గంజి పోయవలసిన కాలము.

శ్లో॥ వాతికేచాపరాహ్ణేస్యాత్పూర్వాహ్ణేశ్చాథపైత్తికే ।
శ్లేష్మకేచాథమధ్యాహ్నేయవాగూకాలఇష్యతే ॥

తా॥ వాతజ్వరముగలవానికి అపరాహ్ణమందును పైత్యజ్వరముగలవానికి పూర్వాహ్ణమందును శ్లేష్మజ్వరముగలవానికి మధ్యాహ్నమందును గంజిపోయవలయు.

శ్లో॥ లంఘనంత్రివిధంప్రోక్తంవాతపిత్తకఫేతథా ।
లంఘనంచోపవాసస్స్యాల్లంఘనంభోజనంలఘు ।
లంఘనంచోష్ణపానీయంలంఘనంపరమౌషధమ్ ॥

తా॥ లంఘనము 3 విధములు. వాతజ్వరముగలవానికి ఉపవాసమే లంఘనము పిత్తజ్వరముగలవానికి లఘుభోజనమే లంఘనము శ్లేష్మజ్వరముగలవానికి ఉష్ణోదకపానమే లంఘనమని యెఱుంగవలయు.

లంఘనము చేయరానివారు.

శ్లో॥ అతిసారేతగర్భిణ్యావృద్ధానాంచశిశోస్తథా ।
క్షీణవీర్యాధ్వగశ్రాంతానాంనేత్రరోగేచయక్ష్మణి ।
గ్రహణీరోగిణాంచైవలంఘనంపరివర్జయేత్ ॥

తా॥ అతిసారవ్యాధులుగలవారు గర్భిణీస్త్రీలు వృద్ధులు శిశువులు దూరము నడచి అలసినవారు కుష్ఠించినవారు నేత్రరోగములుగలవారు క్షయరోగులు గ్రహణీరోగముగలవారు వీరలు లంఘనమును వర్జింపవలయు.



## మహాజ్వరములు.

వాతజ్వర లక్షణము.

శ్లో॥ రోమహర్షశ్చసర్వాంగేలలాటేభ్రువినేత్రయోః । కపాలేకర్ణయోశ్శూలంజడత్వంవేదనాసదా। మందాగ్నిర్మలబద్ధంచశీతంశీతలతారుచిః । సన్తాపఃకరపాదేచవాతజ్వరసముద్భవే । ప్రజాపీడనపాపాచ్చనిత్యంద్వాదశరాత్రకమ్। తరుణంపంచరాత్రంచగతిమాప్నోతిదియ్యతామ్ । వీరవిక్రమనామాయంరసోవాతగజాంకుశః।మాగధేమాక్షికయుతేవాతజ్వరనివారణః ॥

తా॥ సర్వాంగమునందు గగుర్పాటు ముఖము కనుబొమలు కన్నులు కపాలము చెవులు వీట్లయందు శూల జడత్వము సదావేదన అగ్నిమాంద్యము మలబద్ధము చలి జలుబు అరుచి చేతులు కాళ్లు వీట్లయందు సంతాపము ఇట్టిలక్షణములుగల వాతజ్వరము ప్రజాపీడనపాపమువలన సంభవించునని యెఱుంగవలయు. అది నిత్యముగ 12 దినములుండు. అందు 5 రాత్రములు ప్రకోపముగనుండుగాన 5 రాత్రములుగడచినపిదప పిప్పలిచూర్ణము తేనె ఈ అనుపానమునందు వీరవిక్రము రసముగాని వాతగజాంకుశముగాని సేవింపజేసిన వాతజ్వరము నివర్తించు.

పైత్యజ్వర లక్షణము.

శ్లో॥ జ్వరోదారుణదాహశ్చప్రలాపోబహువేదనా । శిరోక్షివేదనాకంపోహ్యనిద్రాసత్వహీనతా । ఉద్గారోవమనంహిక్కాశిరోభ్రమణసారకమ్ । దశరాత్రంతుమర్త్యస్యైవపీడయేచ్చనిరంతరమ్ । ప్రజాపీడనపాపాచ్చపైత్యజ్వరసముద్భవః । వరాంకేజీరకేతప్తేసిందూరం వీరవిక్రమమ్ । సేవయేత్పంచరాత్రంతుబుద్ధిమాంశ్చభిషగ్వరః ॥

తా॥ జ్వరము విశేషదాహము వదరుట బహువేదన శిరస్సు నేత్రములు వీటియందు నొప్పి వణుకు నిద్రలేకయుండుట బలహీనము వోకరింత వమనము ఎక్కిళ్ళు తలవణుకు మత్తత ఇట్టిలక్షణములుగల పైత్యజ్వరము ప్రజాపీడనపాపమువలన సంభవించునని యెఱుంగవలయు. ఇది 10 దినంబులు నిరంతరముబాధించుగాన లవంగములు జీలకఱ్ఱ వీటినివెచ్చజేసి చూర్ణించి యీ అనుపానమందు సిందూరము వీరవిక్రమరసము 5 దినములుసేవించిన నీపైత్యజ్వరము నివర్తించు.

## శ్లేష్మజ్వర లక్షణము.

శ్లో॥ జ్వరశ్శీతంశిరోభారఃకాసశ్శ్వాసకఫా స్తథా। సర్వసంధిషుశూలం
చశీతలంమూర్ధ్ని వేదనా । జడత్వంసర్వగాత్రాణాముద్గారోవ
మనంసదా।అనాహాసు ప్తిహానిశ్చమందాగ్నిర్మలబద్ధకం। ప్రజా
క్షోభమహాపాపచ్ఛ్లేష్మజ్వర సముద్భవః । పీడయేద్ద్వాదశ
దినంతరుణస్సప్తరాత్రకమ్ । మాగధంమరిచంవిశ్వంవరాళం
చూర్ణితంమధు।వీరవిక్రమసింధూర రసంవాతగజాంకుశమ్ ।
సేవేతబుద్ధిమాన్మర్త్యశ్లేష్మజ్వరనివృత్తయే ॥

తా॥ జ్వరము చలి శిరోభారము దగ్గు ఉబ్బసము కఫము సర్వసంధులయందు శూల జలుబు తలనొప్పి సర్వావయవములు జడముగనుండుట వోకరింత వమనము నిద్ర లేకయుండుట కడుపు ఉబ్బరము అగ్ని మాంద్యము మలబద్ధము ఇట్టిలక్షణములుగల శ్లేష్మజ్వరము ప్రజాక్షోభమహాపాపమువలన సంభవించునని యెరుంగవలయు. ఈజ్వరము 12 దినములు భాధించు. అందు 7 రాత్రులు ప్రకోపముగనుండు. పిదప పిప్పళ్లు మిరియాలు శొంఠి లవంగమువీటిని చూర్ణించి తేనెచేర్చి యీఅనుపానము నందు వీర విక్రమ రసము గాని లేక సిందూరము గాని వాత గజాంకుశముగాని సేవించిన యీజ్వరము మానును.

## వాతపైత్యజ్వర లక్షణము.

శ్లో॥ సర్వాంగేవేదనాకంపశ్శిరశ్శూలంచదారుణమ్ । ఉద్గారోవమ
నంశీతంప్రలాపోబహుభాషణమ్ । స్వేదోదాహ స్తథానిద్రాచ
జిహ్వావదనకంటకాఃశోషోమూర్ఛాశ్రమశ్చైవ మందాగ్ని
ర్మలబద్ధకః । స్రావశ్చనేత్రతోయస్యజానుజంఘాతివేదనా ।
ప్రజాక్షోభమహాపాపాద్వాతపైత్యజరోద్భవః । పీడయేత్షో
డశదినంతరుణంచదినాష్టకమ్। గ్రంధికందేవకుసుమంమాగధం
మాక్షికంతథా।మహాలంకేశ్వరోసత్యంజోగినామమహారసః।
త్రిదినంచతురోవారాన్వాతపైత్యజ్వరంహరేత్ ॥

తా॥ సర్వావయవమునందు నొప్పి వణుకు దారుణమగు తలపోటు ఓకరింత వాంతి చలి కలవరించుట మిక్కిలి మాటలాడుట చమట దాహము నిద్రలేకయుండుట నాలుక నోరు ముల్లుబారియుండుట శోష మూర్ఛ శ్రమ అగ్నిమాంద్యము మలబద్ధము



కన్నులనీరుకారుట మోకాళ్ళు పిక్కలు ఇవినొచ్చుట ఇట్టిలక్షణములుగల వాత పైత్యజ్వరము ప్రజాక్షోభ మహాపాపమువలన సంభవించునని యెరుంగ వలయు. ఇది 16 దినములు భాధించు నందు 8 దినములు ప్రకోపముగనుండు. మోడి పిప్పలి మూలము లవంగములు పిప్పళ్ళు వీటినిచూర్ణించి తేనెచేర్చి యీ అనుపానమునందు మహాలంకేశ్వరము గాని జోగీరసముగాని 3 దినములు 4 వేసి ఆవర్తనలు సేవించిన యీ వాతపైత్యజ్వరము నివర్తించు.

## వాతశ్లేష్మజ్వర లక్షణము.

శ్లో॥ సర్వాంగంశిథిలకంపశ్శిరోక్ష్ణుత్కటశూలకమ్। మందాగ్నిర్మ
లశోషశ్చశ్వాసశ్శ్లేష్మాజ్వర స్తథా । వదనంమధురంస్వేద
అనాహాస్సుప్తిశూన్యతా। లలాటేభ్రువినేత్రేచకపాలేకర్ణయో
రుజా । ప్రలాపోబహుభాషిత్వంప్రజాక్షోభసముద్భవమ్ ।
వాతశ్లేష్మజ్వరం ప్రాహు స్తరుణంత్రిదినంభవేత్ । వ్యోషం
వరాళచూర్ణంచమాక్షికంవీరవిక్రమః। మహాజోగిరసశ్చైవ
వాతశ్లేష్మజ్వరంహరేత్ ॥

తా॥ సర్వావయవములు శిధిలముగనుండుట వణుకు శిరస్సు కన్నులు వీటి యందు విశేషశూల అగ్నిమాంద్యము మలము శుష్కించుట శ్వాస శ్లేష్మము జ్వరము నోరు తియ్యగనుండుట చమట కడుపుబ్బరము నిద్రలేకయుండుట లలాటము కనుబొమ్మలు కన్నులు కపాలము చెవులు వీటియందుపోట్లు కలవరింట విశేషమాటలాడుట ఇట్టిలక్షణములుగల వాతశ్లేష్మజ్వరము ప్రజాక్షోభ మహాపాపము వలన జనించునని యెరుంగవలయు. ఇది 3 దినములు ప్రకోపముగ నుండు. శొంఠి పిప్పలి మిరియాలు లవంగములు వీటిని చూర్ణించి తేనె చేర్చి యీఅనుపానము నందు వీర విక్రమరసము లేక మహాజోగీరసము వీటిలో దేనినైన సేవించిన .నీవాతశ్లేష్మజ్వరము నివర్తించును.

## పైత్యశ్లేష్మజ్వర లక్షణము.

శ్లో॥ జ్వరోదారుణఉద్గారోవమనంశోషమూర్ఛితమ్। దాహఃకంట
కజిహ్వాత్వమనిద్రాశ్వాసకాసకాః । కఫోద్ధృతి స్తథాధ్మానం
శిరస్తోద స్తథాక్షిచ । తోయంస్రవతిశీతంచశీతలంస్వేదఉత్క
టః । ప్రజాక్షోభమహాపాపాత్ పైత్యశ్లేష్మజ్వరోద్భవః । త్రి
రాత్రంసరుణంచైవత్రికాలంవ్యోషజీరకం । వరాళంమాక్షిక

యుతంరసోవాతగజాంకుశః। సుదర్శనరసశ్చైవపైత్యశ్లేష్మ జ్వరంహరేత్ ॥

తా॥ భయంకరమగు జ్వరము ఓకిరింత వాంతి శోష మూర్ఛ దాహము నాలుక ముల్లుశారియుండుట నిద్రలేకయుండుట ఉబ్బసము దగ్గు మిక్కిలికఫము కడుపుబ్బరము శిరోవేదన కన్నులనీరుకారుట శీతము జలుబు మిక్కిలి చమట ఇట్టిలక్షణములుగల పైత్య శ్లేష్మజ్వరము ప్రజాక్షోభ మహాపాపమువలన జనించునని దెలిసికొనవలయు ఇది 3 దినములు ప్రకోపముగనుండు. శొంఠి పిప్పలి మిరియాలు జీలకఱ్ఱ లంగములు వీటిని చూర్ణించి తేనెచేర్చి యీ అనుపానమునందు వాతగజాంకుశము సుదర్శనరసము వీటిలో దేనినైన నిచ్చిన పైత్య శ్లేష్మజ్వరము హరించు.

## వాతపైత్య శ్లేష్మజ్వర లక్షణము.

శ్లో॥ సర్వాంగంశిథిలంకంపశ్శిరోరుగ్వేదనాక్షిణి। హిధ్మాహిక్కాశిరఃకంపస్తంద్రాశోషఃప్రలాపకః । హీనస్వరశ్చాతిసారఉద్గారోవమనంసదా । శ్వాసోమూర్ఛా కపాలేచ కర్ణేనాదశ్శ్రమస్సదా । కరపాదద్వయేనిత్యంస్వేదఃకంఠేపిపాసుతా। జిహ్వాకంటకశోషంచపూర్వజన్మ కృతాత్తథా । ప్రజాక్షోభమహాపాపాద్వాతపైత్యకఫాస్తథా। జ్వరముత్పాద్యనిత్యంచపీడయన్తిభృంశంనరమ్ । తరుణంతుద్విరాత్రంస్యాత్రికాలందీయతేయది।వరుణావల్కలంవ్యోషంవరాళంమాక్షికంసదా । సుదర్శనరసోనిత్యంజోగీరసమన్వితః । వాతపిత్తకఫంహన్తిహ్యాయురారోగ్యవర్ధనః ॥

తా॥ సర్వాంగశైథిల్యము కంపము తలనొప్పి కన్నులనొప్పి హిధ్మ ఎక్కిళ్ళు తలవణుకు తంద్ర శోష పదురుట హీనస్వరము అతిసారము ఓకరింత వాంతి శ్వాస మూర్ఛ కపాలము చెవులు వీటియందు నాదము శ్రమ కరములు పాదములు కంఠము వీటియందు సర్వదా చమట దప్పి నాలుక ముల్లుశారియుండుట ఇట్టిలక్షణములుగల వాతపైత్య కఫజ్వరము పూర్వజన్మకృత ప్రజాక్షోభ మహాపాపమువలన జనించునని యెరుంగవలయు. ఇది 2 దినములు ప్రకోపముగ నుండుగాన పిదప పులిమిడి పట్ట శొంఠి పిప్పలి మిరియాలు లవంగములు వీటిని చూర్ణించి తేనెచేర్చి యీఅనుపానమునందు సుదర్శనరసము జోగీరససహితముగనిచ్చిన వాత పిత్తకఫజ్వరము నివర్తియగు.



## భూతావేశజ్వర లక్షణము.

శ్లో॥ ప్రలాపోదారుణస్తాపోజ్వరశ్శీతంశిరోవ్యథా। రక్తాక్షివదనంహిక్కావదనేద్రవహీనతా। శ్వాసశ్లేష్మాసత్వహానిర్హిధ్మావైవమిర్మోహమహాక్ । వేదనాజానుజంఘేచస్వేదస్సర్వాంగశీతలమ్। హీనస్వరశ్చాతిసారఃపూర్వజన్మకృతాత్తథా । ప్రజాక్షోభమహాపాపాద్భూతావేశజ్వరోద్భవః । తరుణంసర్వదైవస్యాద్ద్వికాలంవ్యోషజీరకం। వరాళంమాగధంచాత్రసేవయేద్ధూర్జటీరసమ్।జోగీరససమాయుక్తంభూతావేశజ్వరాపహమ్ ॥

తా॥ కలవరించుట దారుణమగుతాపము జ్వరము శీతలము తలనొప్పి కన్నులు ముఖము యెఱ్ఱగ నుండుట ఎక్కిళ్ళు నోట తడి లేకయుండుట శ్వాస కఫము బలహీనము హిధ్మ విశేషశ్రమ మోకాళ్ళు పిక్కలు వీటియందు వేదన చమట సర్వాంగశీతలము స్వరహీనము అతిసారము ఇట్టిలక్షణములుగల భూతావేశజ్వరము పూర్వజన్మమందుచేయబడు ప్రజాక్షోభ మహాపాపమువలన సంభవించునని యెరుంగవలయు. ఇది యెల్లప్పుడు ప్రకోపముగనుండునుగాన శొంఠి పిప్పలి మిరియాలు జీలకఱ్ఱ లవంగములు పిప్పళ్ళు వీటినిచూర్ణించి ఈ అనుపానమునందు ధూర్జటీరసము జోగీరసము వీటిని ప్రాతస్సాయంకాలములయందు సేవించిన నివర్తించు.

## అపచారజ్వర లక్షణము.

శ్లో॥ హిక్కాజ్వరోదారుణశ్చహ్యుద్గారోవమనంతథా। హిధ్మాశ్వాసఃకఫశ్శూలంజడత్వంసత్వహీనతా । ప్రలాపోభుక్తివాంఛాచజిహ్వాకంటకనిర్ద్రవా । శిరోభారశ్శిరఃకంపస్సుప్తిహానిః పిపాసుతా । రక్తాక్షితోయంస్రవతిపూర్వజన్మకృతాత్తథా । ప్రజాపీడనపాపాచ్చహ్యపచారజ్వరోద్భవః । తరుణంద్విదినంనిత్యంజ్వరాదౌదియ్యతేరసః । శారిబాదివ్యపుష్పంచమాగధంమాక్షికానిచ।గంధర్వరసనామాచజోగీరససమాహ్వయః। అపచారజ్వరంహంతిహ్యాయురారోగ్యవర్ధనః ॥

తా॥ దారుణమగుజ్వరము ఎక్కిళ్ళు ఓకిరింతలు వమనము హిధ్మ శ్వాస కఫము శూల జడత్వము బలహీనత కలవరింత భోజనవాంఛ నాలుకముల్లుశారిద్రవములేకయుండుట శిరోభారము తలవణుకు నిద్రహీనత దప్పి కన్నులు యెఱ్ఱగనుండి నీరు

కారుట ఇట్టిలక్షణములుగల అపచారజ్వరము పూర్వకృతప్రజాపీడన మహాపాపము వలన సంభవించునని యెరుంగవలయు. ఈజ్వరము రెండుదినములు ప్రకోపముగనుండు. జ్వరాదియందే సుగంధిపాలవలుపు లవంగములు పిప్పళ్ళు వీటిని చూర్ణించి తేనె నైచి యీఅనుపానముతో గంధర్వరసము జోగీరసము యీరెంటినిచేర్చి యిచ్చిన అపచార జ్వరము నివర్తించి ఆయురారోగ్యవృద్ధియునుగలుగు.

దైవప్రకోపజ్వర లక్షణము.

శ్లో॥ జ్వరశ్శీతంశిరోభారస్స్వేదస్సర్వాంగశీతలమ్।హిధ్మాహిక్కా
శిరఃకంపోజడత్వంశూలముత్కటమ్। మూర్ఛాశోషశ్శ్రమ
శ్చైవతంద్రాశ్వాసఃకఫస్తథా। హీనస్వరస్సుప్తినాశోమందా
గ్నిర్మలబద్ధకమ్। ఉద్గారోవమనంరక్తనేత్రాద్వైవతోయుని
స్సృతిః।పూర్వపాపవశాచ్చైవజాయతేదారుణజ్వరః। దైవప్రకో
పనామాఖ్యస్తరుణంతుత్వజన్నరః। ద్వికాలంజీరకంవ్యోషం
వరాళంమాక్షికంతథా।వైష్ణవీరసవిఖ్యాతోజోగినామమహా
రసః। దైవప్రకోపనామాఖ్యంజ్వరంహరతిదారుణమ్॥

తా॥ జ్వరము శీతలము శిరోభారము చమట సర్వాంగశీతలముహిధ్మ ఎక్కిళ్ళు తలవణుకు జడత్వము మిక్కిలి శూల మూర్ఛ శోష శ్రమ తంద్ర శ్వాస కఫము హీన స్వరము నిద్రలేకపోవుట అగ్నిమాంద్యము మలబద్ధము వోకిరింతలు వమనము కన్నులు యెఱ్ఱగనుండి నీరుకారుట యిట్టిలక్షణములు గలిగిన దైవ ప్రకోప మనెడు దారుణ జ్వరము పూర్వ పాపవశము వలన జనించునని యెరుంగవలయు. ఈజ్వరమునకు తరుణముగనుండు కాలమును వదలి పిదప జీలకఱ్ఱ శొంఠి పిప్పలి మిరియాలు లవంగములు వీటిని చూర్ణించి తేనె చేర్చి యీ అనుపానములో వైష్ణవీరసము జోగిరసమువీటిని రెండు కాలములయందు సేవించిన దైవ ప్రకోపజ్వరము మానును.

భీతిజ్వర లక్షణము.

శ్లో॥ దారుణోజ్వరఉత్పన్నఃప్రలాపోబహుభాషితా। తంద్రాస్వేదో
మహాంస్తాపోరక్తాక్షస్సత్వహీనతా। శిరోక్షివేదనాకంపఃదు
ర్భాషాభుక్తివాంఛితమ్।సుప్తిహానిశ్శిరోభ్రమిశ్శ్వాసశ్లేష్మా
సుశూలకమ్। సర్వాగంశిథిలంశీతంరోమజృంభణశీతలమ్।
అనలోహృదిమధ్యేతుపిటకందంతమూలయోః। ప్రజాపీడన



పాపాచ్చభీతిజ్వరసముద్భవః। తరుణంత్రిదినంచాద్యాప్రయుం
జ్యాద్రసమౌషధమ్। గ్రంధికందీప్యకంపుష్పముమామహేశ్వరో
రసః।జోగీరససమాయుక్తఃమాక్షికంమాగధంవిషా।భీతిజ్వరం
చాశుహంతిజీవేద్వర్షశతంనరః॥

తా॥ దారుణమగుజ్వరము కలవరించుట విశేషముగ సంభాషించుట తంద్ర చమట మిక్కిలి తాపము కన్నులయందు యెరుపు బలహీనత శిరస్సు కన్నులు వీటి యందు నొప్పి వణుకు దుర్భాషలాడుట భోజనవాంఛ నిద్రలేక పోవుట తల్రవేల వేయుట శ్వాస కఫము శూల సర్వాంగశిథిలత్వము జలుబు గగుర్పాటు శీతలముహృద దయమధ్యమునందు మంట దంతములసంధులయందు కురుపులు యిట్టిలక్షణములుగల భీతి జ్వరము మహాపాపమువలన జనించునని యెరుంగవలయు. ఇదిమొదట 3 దినములు ప్రకోపముగనుండు గాన ఆదియందే మోడి వోమము అతివస లవంగములు పిప్పలి వీటిని చూర్ణించి తేనెచేర్చి యీఅనుపానముతోటి ఉమామహేశ్వరరసము జోగి రసము చేర్చియిచ్చిన భీతజ్వరము నశించు.

పిశాచజ్వర లక్షణము.

శ్లో॥ రక్తాక్షీదంతవదనందుర్భాషాబహుభాషణమ్। దాహమోహ
పిపాసార్తిహుత్కారతరుణజ్వరమ్॥ సర్వాంగేమూర్ధ్నికం
పశ్చభుక్త్వావిచ్ఛాహ్యహర్నిశం। రోదనంవమనంహిక్కాకాస
శ్శ్వాసశ్చశీతలమ్।నాడ్యస్సూక్ష్మగతిర్వేగఃహాస్యంగీతమన
ల్పతః। ప్రజాపీడనపాపేనపిశాచజ్వరసంభవః। వరుణావల్క
లంధాన్యంమాగధంమాక్షికంతథా। భూపతీరసఃసిందూరంజో
గీరససమావృతమ్। త్రికాలందాపయేత్తస్యపిశాచజ్వరనాశన
మ్।జ్వరాదౌతరుణంత్యక్త్వాబుద్ధిమాంశ్చభిషగ్వరః। అరణ్య
తులసీపత్రంసర్పకంచుకవేశకమ్। భూతాంకుశంనిశారాజిఃలశు
నంరామఠంతథా।కౌశికంనింబపత్రంచజటిలాశృంగిదారుణమ్
లవణంగార్ధభీవిష్ఠాకాకమార్జారరోమకమ్।త్రికాలంధూపయే
న్నిత్యంనేత్రయోర్గరుడాంజనమ్।నిక్షిపేద్బహువారంచపైశా
చజ్వరనాశనమ్। ఆరోగ్యమాయుర్వృద్ధిశ్చహ్యభిషేకఃస్తతః
పరమ్॥

తా॥ కన్నులు దంతములు ముఖము ఇవి యెఱ్ఱగనుండుట దుర్భాషలాడుట విశేషముగ సంభాషించుట దాహము మోహము దప్పి హూంకారము ప్రతాపముగు జ్వరము సర్వావయవముల యందును శిరస్సునందును వణకు యెల్లప్పుడు భోజన వాంఛ రోదనము వాంతి హిక్కా కాస శ్వాస శీతలము నాడీ గమనము వొకప్పుడు సూక్ష్మముగను మరియొకప్పుడు వేగముగనుండుట హాస్యము విశేషగానము ఇట్టిలక్షణములుగలపిశాచజ్వరము ప్రజాక్షోభ మహాపాపమువలన జనించునని యెఱుంగవలయు. ఇట్టి పిశాచజ్వరమునకు వులిమిడిపట్ట ధనియాలు పిప్పలి వీటినిచూర్ణించి తేనెచేర్చి యీ అనుపానమునందు భూపతిరసము సిందూరము జోగీరసము వీటిని 3 కాలములయందును జ్వరపాకకాలముల నెరింగి ఇవ్వవలయు. మరియు అడవితులసి పాముకూసము సంభారము భూతాంకుశము పసపు ఆవాలు తెల్లపాయలు యింగువ గుగ్గిలము వేపఆకు నల్లవస దుప్పి కొమ్ము వృద్ధదారు ఉప్పు గాడిదెలద్ది కాకి పిల్లి వీటిరోమములు ఇవియన్నియు చేర్చి 3 కాలములయందు ధూపమిడి నేత్రములకు గరుడాంజనము వేసిన పిశాచజ్వరము నివర్తించు. పిదప స్నానము చేయించవలయు.

## గంధర్వజ్వర లక్షణము.

శ్లో॥ సర్వాంగశుష్కంనిస్సత్వంజ్వరశ్శూలంచశీతలమ్ । పీతవర్ణోనే
త్రతోయంహాస్యంగీతంశిరోవ్యథా। జడత్వంసర్వసంధీనాంతం
ద్రాలస్యమతిభ్రమాః। క్రోధశ్చాత్యంతమందాగ్నిశ్శ్వాసశ్లే
ష్మసముద్భవః। మూర్ఛామహాశ్రమశ్శోషస్స్వప్నేశుక్లస్య
నిస్సృతిః । హిధ్మాహిక్కామూత్రసారఃప్రజాపీడనపాపజః ।
గంధర్వజ్వరఉత్పన్నస్తరుణంచపరిత్యజేత్ । ద్వికాలంశారిబా
ధాన్యంవరాళంగ్రధికంవిషా । భూపతీరససిందూరం జోగీరస
సమాయుతమ్।గాంధర్వంతుజ్వరంహన్యాజ్జీవేద్వర్షశతంనరః ॥

తా॥ సర్వావయవములు శుష్కించుట బలహీనతజ్వరము శూల శీతలముశరీరము పీతవర్ణముగ నుండుట కన్నుల నీరుకారుట హాస్య గానము తలనొప్పి సర్వ సంధులయందు జడత్వము తంద్ర ఆలస్యము చిత్తభ్రమ క్రోధము అత్యంత అగ్నిమాంద్యము శ్వాస శ్లేష్మము మూర్ఛ మిగుల శ్రమ శోష స్వప్నమందు యింద్రియ స్ఖలనమగుట హిధ్మ ఎక్కిళ్ళు మూత్రసారము ఇట్టిలక్షణములుగల గంధర్వజ్వరము ప్రజాపీడన పాపమువలన జనించునని యెఱుంగవలయు. యీజ్వరమునకు ప్రకోపముగ నుండుకాలమునువదలి పిదప గూడపాలవేళ్ళ వలుపు ధనియాలు లవంగములు మోడి వస యీ అనుపానములతోటి భూపతిరససిందూరము జోగీరసము వీటిని సేవించిన గంధర్వజ్వరము నివర్తియగుటయేగాక రోగి నూరుసంవత్సరములు జీవించు.



## తాంద్రికజ్వర లక్షణము.

శ్లో॥ దారుణజ్వరశీతంచమందాగ్నిర్మలబద్ధకమ్ । హీనస్వరశ్శూల
తం[illegible]హీనతా । స్వేదోలలాటకంఠేచదేహభార
శ్శిరో[illegible]ప్మాముఖందీనంజిహ్వావదన కంటకమ్।
హృత్తాపోబలహీనత్వంహిధ్మాహిక్కాక్షణేక్షణే। తేజోహాని
ర్వికారశ్చనాడీసూక్ష్మాచవేగగా । ప్రజాపీడనపాపాచ్చతాం
ద్రికజ్వరసంభవః । పురుషంపీడయేన్నిత్యమష్టాదశదినానిచ।
త్యక్త్వాతుతరుణంనిత్యంత్రికాలంవ్యోషజీరకమ్।వరుణావల్క
లంచైవరసోవాతగజాంకుశః । సుదర్శనంభూపతిశ్చతాంద్రికం
తుజ్వరంహరేత్ ॥

తా॥ దారుణమగు జ్వరము చలి అగ్నిమాంద్యము మలబద్ధము సర్వహీనత శూల తంద్ర కలవరింత బుద్ధిమాంద్యము ముఖము కంఠము వీటియందుచమట దేహముబరువుగ నుండుట తలపోటు శ్వాస కఫము ముఖదైన్యము నాలుక నోరు వీటియందు ముల్లుబారియుండుట హృదయతాపము హిధ్మ పలుమారు ఎక్కిళ్ళు తేజోహీనత వికారము వొకసమయము నాడి సూక్ష్మముగ మరియొకసమయము వేగముగ నడుచుట ఇట్టి లక్షణములుగల తాంద్రికజ్వరము ప్రజాపీడన మహాపాతకమువలన జనించునని యెఱుంగవలయు. నీజ్వరము 18 దినములు బాధించు. అందు ప్రకోపముగ నుండు దినములు వదలి పిదప శొంఠి పిప్పలి మిరియాలు జీలకఱ్ఱ వులిమిడిపట్ట వీటి అనుపానమునందు వాతగజాంకుశము సుదర్శన రసము భూపతిరసము వీటిని ప్రాత స్సాయములయందు సేవించిన తాంద్రికజ్వరము మానును.

## మూర్ఛాజ్వర లక్షణము.

శ్లో॥ జ్వరోత్పత్తిస్తథామూర్ఛాసత్వహానిశ్శిరోభ్రమః। హీనస్స్వ
రశ్చాతిసారఃప్రలాపోబహుభాషణమ్ ॥ ముఖేచశోషస్సర్వాం
గేశూలంమూత్రస్యనిస్సృతిః । జిహ్వావదనతిక్తత్వం శ్వాసో
త్పత్తిశ్చశీతలమ్॥ నేత్రంస్రవతితోయంచకరపాదంచశీతలమ్ ।
రక్తాక్షిరక్తమూత్రత్వం పూర్వపాపసముద్భవః ॥త్యక్త్వాతు
తరుణంనిత్యం త్రికాలం ధాన్యగ్రంధికమ్ ॥ వరాళంమాక్షిక
యుతంభూపతిర్వీరవిక్రమః। జోగీరసఃప్రయోక్తవ్యోమూర్ఛా
జ్వరహారఃపరః ॥

తా॥ జ్వరము మూర్ఛ బలహీనత తలతిరుగుట హీనస్వరము అతిసారము వదురుట బహుభాషణము నోరుయెండుట సర్వావయవములయందు శూల మూత్రస్రావము నాలుక నోరు ఇవి చేదుగనుండుట శ్వాస చలి కన్నుల నీరుకారుట కరపాద శీతలము కన్నులు యెఱ్ఱగనుండుట మూత్రము యెఱ్ఱగనుండుట ఇట్టిలక్షణములు గల మూర్ఛాజ్వరము పూర్వజన్మకృత పాపమువలన జనించునని యెఱుంగవలయు. ఈజ్వరమునకు ప్రకోపకాలమునువదలి పిదపధనియాలు పిప్పలిమూలము లవంగములు వీటిని చూర్ణించి తేనెచేర్చి యీఅనుపానమునందు భూపతిరసము వీరవిక్రమరసము జోగీరసము వీటిని త్రికాలములయందు సేవింపజేసిన మూర్ఛాజ్వరము మానును.

## ప్రలాపజ్వర లక్షణము.

శ్లో॥ జ్వరాదౌభ్రమమూర్ఛాషేసర్వాంగంపాండురంతథా। సక్షేరక్తవిహీనత్వంశీతలం కదళీసమమ్ ॥ నాడ్యాసూక్ష్మ గతిర్వేగః హృత్తాపఃకంఠశోషణం । కంటకఃపీతవర్ణశ్చనిస్సత్వంస్వరహీనతా॥ అనిద్రాశ్రమదోషాచస్వేగఃకంఠలలాటకే ॥ లాలోత్పత్తిశ్చవదనేపూర్వపాపవశాత్తథా । ప్రలాపజ్వరఉత్పన్నఃపీడయేదతిదుఃఖకృత్ । తరుణంతుజ్వరం త్యక్త్వాత్రికాలంచ చతుర్దినం॥మాగధంగ్రంధికంవహ్నిర్వరుణావల్కలానిచ । వరాళం మాక్షికయుతంరసోవాతగజాంకుశః । జోగీరస సమాయుక్తః ప్రలాపజ్వరనాశకః॥

తా॥ జ్వరారంభమునందు భ్రమ దుర్భాష సర్వావయవమును తెల్లగనుండుట గోళ్ళయందురక్తములేకయుండుట అరటిచెట్టువలె దేహముశీతలముగనుండుట నాడికి నొకప్పుడు సూక్ష్మముగను మరియొక క్షణమునందు వేగముగను గమనముగలుగుట హృదయతాపము గొంతుయెండుట దేహము ముల్లుబారియుండుట పచ్చగనుండుట బలహీనముగనుండుట హీనస్వరము నిద్రలేకపోవుట శ్రమ దోషముకలుగుట కంఠము ముఖము వీటియందుచమట నోటియందుచొంగ యిట్టిలక్షణములుగల ప్రలాపజ్వరము పూర్వకృత పాపజన్యమని యెఱుంగవలయు. నాజ్వరమునకు ప్రకోపముగనుండు కాలమునువదలి పిదప పిప్పలి వోడి చిత్రమూలము పులిమిడిపట్ట లవంగములు వీటిని చూర్ణముచేసి తేనెచేర్చి యీ అనుపానమునందు వాతగజాంకుశము జోగీరసము వీటిని నాలుగుదినములు త్రికాలములయందు సేవింపంజేసిన ప్రలాపజ్వరము మానును.



## శీతలజ్వర లక్షణము.

శ్లో॥ అంతర్జ్వరోమహాతాపస్సర్వాంగశీతలంతథా। స్వేదోద్భవశ్చనిస్సత్వంవాన్తిర్హిక్కాచదారుణా॥శోషోమూర్ఛాభ్రమశ్చైవకాసశ్శ్వాసఃకఫోద్భవః । శిరోభ్రమణహృచ్ఛూలం నాడీహ్యంతర్భవేత్సదా । రక్తాక్షికంటకాజిహ్వారక్తవర్ణ స్సుశోషణం॥తంద్రానిద్రావిహీనత్వంపూర్వపాపవశాత్తథా । శీతలజ్వరఉత్పన్నఃప్రజా పీడనపాపజః । త్రివారంవా చతుర్వారం వరాళంగ్రంధికంధనీ॥మాగధంమాక్షికయుతంరసోవాతగజాంకుశః।జోగీరససమాయుక్తశ్శీతలజ్వరనాశకః ॥

తా॥ అంతర్జ్వరము మిగులతాపము సర్వాంగశీతలము చెమట నిస్సత్తువ వాంతి దారుణమగు ఎక్కిళ్ళు శోష మూర్ఛ భ్రమ కాస శ్వాస కఫము తలదిరుగుట హృదయశూల నాడికి అంతస్థితి గలుగుట కన్నులు యెఱ్ఱగనుండుట నాలుక ముల్లుబారి రక్తవర్ణముగనుండి ద్రవములేకయుండుట తంద్ర నిద్రలేకపోవుట ఇట్టిలక్షణములు గల శీతజ్వరము ప్రజాపీడన పాపమువలన సంభవించునని యెఱుంగవలయు. లవంగములు వోడి ధనియాలు పిప్పళ్ళు వీటిని చూర్ణముచేసి తేనె చేర్చి ఈఅనుపానమునందు వాతగజాంకుశము జోగీరసము వీటిని 3 దినములుగాని లేక 4 దినములుగాని సేవించిన శీతజ్వరము మానును.

## స్వేదజ్వర లక్షణము.

శ్లో॥ జ్వరస్స్వేదోమహాశీతంశీతలంబహుభాషణమ్ । దుర్భాషాహ్యతితంద్రాచహీనస్వరశిరోభ్రమమ్। శ్వాసోమూర్ఛాభ్రమశ్చైవజిహ్వాకంటకితామృదుః। వైరూప్యంవేదనాశుష్కం నాడిసూక్ష్మాతివేగతః। హిధ్మాహిక్కాతథోద్గారశ్శోషఃకర్ణకపాలకే । అనసుకరపాదంచపీతవర్ణంశిరోవ్యథా । పూర్వపాపాత్ప్రిజాక్షోభాత్స్వేదజ్వరసముద్భవః । త్రిదినంవాథచత్వారిపంచషడ్వాదినానిచ । వ్యోషంగ్రంధికధాన్యంచవరాళమథశారిబా । వరుణావల్కలంచూర్ణంమాక్షికంచార్ద్రికద్రవః । సువర్ణభూపతిశ్చైవరసోవాతగజాంకుశః । వీరవిక్రమనామాచస్వేదజ్వరనివారకః॥

తా॥ జ్వరము చెమట మిగులచలి జలుబు బహుభాషణము దుర్భాష ఆలస్యము హీనస్వరము తలదిరుగుట శ్వాస మూర్ఛ శ్రమ నాలుకముల్లుబారి మృదువుగనుండుట వికారరూపములుగలుగుట వేదన శుష్కించుట నాడికి సూక్ష్మగతి లేక వేగగతి గలిగియుండుట హిద్మ ఎక్కిళ్ళు వోకిరింత చెవులు కపాలము వీటియందుశోష ముఖము చేతులు పాదములు వీటియందు పీతవర్ణము తలనొప్పి ఇట్టిలక్షణములుగల స్వేదజ్వరము పూర్వకృత ప్రజాక్షోభపాపమువలన సంభవించు. శొంఠి పిప్పలి మిరియాలు పిప్పలిమూలము ధనియాలు లవంగములు గూడపాలవేళ్ళవొలుపు పులిమిడిపట్ట వీటిని చూర్ణముచేసి తేనె అల్లపురసముతో చేర్చి యీయనుపానమునందు సువర్ణభూపతి వాతగజాంకుశము వీరవిక్రమరసము వీటిని 3 లేక 4 లేక 5 అథవా 6 దినములు సేవించిన నీస్వేదజ్వరము నివర్తించు.

## క్రిమిజ్వర లక్షణము.

శ్లో॥ జ్వరశ్చదారుణశ్శూలమున్నతోదరగౌరవమ్। ఉద్గారశ్చతథా
శ్వాసస్స్వేదస్సర్వాంగశీతలమ్।హిధ్మాహిక్కాశిరోభ్రాంశో
మూర్ఛాశోషశ్రమోమహాన్। నిస్సత్వంవమనంనిత్యంపతతి
క్రిమివింశతిః । త్రింశచ్చైవశతంచాపిహ్యనాహాశ్చాగ్నిమాం
ద్యకం।అనిద్రాశోకసంతాపాఃప్రజాపీడాసముద్భవః।తరుణంతు
విసృజ్యాదౌద్వికాలందినపంచకమ్ । ఝురసీకదళీసారంక్రిమి
ఘ్నంవ్యోషరాస్నకమ్ । గండీరంశారిబాక్షౌద్రంతాళకేశ్వర
నామకమ్ । సూతసిందూరసంమిశ్రంసేవయేద్బుద్ధిమాన్నరః।
క్రిమిజ్వరహరంచైవజీవేద్వర్షశతంనరః ॥

తా॥ దారుణమగు జ్వరము శూల కడుపుపెరుగుట గౌరవము ఓకరింత శ్వాస చమట సర్వాంగశీతము హిద్మ ఎక్కిళ్ళు తలదిరుగుట మూర్ఛ శోష మిగులశ్రమ బలహీనత వమనము నిత్యము క్రిములు 20, 30, 100, ఈరీతిగపడుట అగ్నిమాంద్యము కడుపుబ్బుట నిద్రలేకబోవుట శోకము సంతాపము ఇట్టిలక్షణములుగల క్రిమిజ్వరము ప్రజాక్షోభపాపమువలన జనించునని యెరుంగందగు. మొదట తరుణజ్వరమునువదలి వాయువిళంగములు శొంఠి పిప్పలి మిరియాలు సన్నరాస్నము వీటిని చూర్ణముజేసి చేతరాసి అరటిగడ్డ సన్నజెముడు గూడపాల యీరసమునపై చూర్ణమును చేర్చి తేనె వైచి ఈఅనుపానమునందు తాళకేశ్వరరసము సూతసిందూరరసము వీటిని 5 దినములు త్రికాలములయందు సేవించిన క్రిమిజ్వరము మానును.



## హారిద్రాజ్వర లక్షణము.

శ్లో॥ జ్వరశ్శీతంజడత్వంచసర్వాంగంపీతవర్ణకమ్ । రక్తహీనం నఖం
నేత్రంశూలంసంధిషుశోభకః । హిధ్మాహిక్కాతథోద్గారఃకర
పాదంచశీతలమ్।శిరోవాతశ్శిరోభ్రాంశోజిహ్వావదనతిక్తతా ।
పిపాసాకంఠశోషశ్చహృత్తాపశ్చాగ్నిమాంద్యకం । మలబద్ధం
మలంహీనమరుచిశ్లేష్మసమ్భవః । నిష్ఠ్యూతిరవ్వదనేఫేనంప్రత
ప్తంబహుభాషణమ్ । ప్రజాపీడనపాపేనహారిద్రాజ్వరసంభవః।
తరుణశ్శాన్యతాంయాయాత్ చత్వాంచదినానివై । వరాళం
శారిబాధాన్యంమాక్షికంధూర్జటీరసః। జోగీరసోవైష్ణవీచసుద
ర్శనరసోమతః।హారిద్రాజ్వరనాశాయనాత్రకార్యావిచారణా॥

తా॥ జ్వరము చలి జడత్వము సర్వావయవములు పచ్చగనుండుట గోళ్ళు నేత్రములు ఇవిరక్తహీనముగనుండుట శూల సర్వసంధులయందు వాపు హిద్మ ఎక్కిళ్ళు ఒకరింత కరములయందును పాదములయందును శీతలము శిరోవాతము శిరోభ్రాంశము నాలుక నోరు ఇవిచేదుగనుండుట దప్పి గొంతుయెండుట హృదయ తాపము అగ్నిమాంద్యము మలబద్ధము మలశోషణము అరుచి కఫము వుమియుట నోటియందు నురుగు గట్టుట తాపము మిగుల సంభాషించుట యిట్టిలక్షణములుగల హారిద్రాజ్వరము ప్రజాపీడన పాపము వలన సంభవించునని యెరుంగవలయు. ఈజ్వరమునకు ప్రకోపకాలము గంధే లవంగములు గూడపాల ధనియాలు వీటిని చూర్ణముచేసి తేనెచేర్చి యీఅనుపానమునందు ధూర్జటీరసము జోగీరసము వైష్ణవీరసము సుదర్శనరసము వీటిని దినములు సేవించిన హారిద్రాజ్వరము నివర్తించు.

## కామజ్వర లక్షణము.

శ్లో॥ జ్వరోగంభీరసంతాపఃకంఠేలింగేభ్రూవోర్ద్వయే । నాభిమూలే
హృదస్థానే స్తనమూలేలలాటకే । విదాహోరతిచింతాచనాడీ
వేగోబలాధికః।పిపాసాచశిరోభ్రాంశ స్తనవ్వన్నకాంతౌముహు
ర్ముహుః।మానసీరతికాంతౌచమందహాసోహ్యనిద్రతా।ప్రజా
పీడనపాపేనకామజ్వరసముద్భవః । ద్వికాలంచందనంలేప్యం
మహారాజామృగాంగకం । చింతామణిరసంఖాత్వాద్రాక్షా

ఖర్జూరసేవనాత్। తరుణంశూన్యతాంయాయాత్ కామజ్వర సమాహ్వయః॥

తా॥ జ్వరము మిక్కిలిసంతాపము కంఠము లింగము కనుబొమలు నాభిమూలము హృదయము స్తనమూలము లలాటము వీటియందు గంభీరతాపము విదాహము రతియందు చింత నాడి వేగముగనుండుట బలముగలిగియుండుట దప్పి తలతిరుగుట అన్నమునందు పలుమారుయిచ్ఛ మనస్సుయందు మైథునేచ్ఛ మందహాసము నిద్రలేకయుండుట ఇట్టిలక్షణములుగల కామజ్వరము ప్రజాపీడనపాపమువలన జనించునని యెరుంగవలయు. నీజ్వరము మంచిగంధము లేపనముచేసి మహారాజమృగాంకరసము చింతామణిరసము యీ 2 డును సేవింపజేసిన పిదప ద్రాక్ష ఖర్జూరము వీటిని సేవింపజేసిన ప్రకోపముగనుండుకాలమునందే నివర్తియగు.

## ప్రాతఃకాలజ్వర లక్షణము.

శ్లో॥ అర్కోదయస్యకాలేచజ్వరోదాహశ్శిరోవ్యథా । శైథిల్యం
సర్వగాత్రాణాముద్గారశ్చాగ్నిమాంద్యకం । జిహ్వావదనతిక్త
త్వంప్రలాపోబహుభాషణం । కరపాదతలంశీతం పూర్వపాప
వశాత్తథా।ప్రాతఃకాలజ్వరోత్పత్తిస్తరుణంవిసృజేన్నరః।ద్వికా
లంవరుణామూలంవరాళం మాక్షికైర్యుతం । జోగీరసశ్చ
సిందూరంప్రాతఃకాలజ్వరంహరేత్ ॥

తా॥ సూర్యోదయకాలమునందు జ్వరము దాహము తలనొప్పి సర్వావయవములయందు శైథిల్యము ఓకరింత అగ్నిమాంద్యము నాలుక నోరు ఇది చేదుగనుండుట కలవరించుట వదరుట కరపాదశీతలము ఇట్టిలక్షణములుగల ప్రాతఃకాలజ్వరము పూర్వకృతపాపమువలన జనించునని తెలిసికొనవలయు. యీజ్వరమునకు ప్రకోపకాలమును వదలి వులిమిడివేరు లవంగములులు వీటినిచూర్ణముచేసి తేనెచేర్చి యీయనుపానమునందు జోగీరసము సిందూరము వీటిని రెండుకాలముల సేవించిన నివర్తియగు.

## మధ్యాహ్నజ్వర లక్షణము.

శ్లో॥ దాహోమోహో జ్వరశ్శూలం కంఠేనిర్ద్రవతాతథా।
స్వేదఃకంఠేలలాటేచ రక్తపూయాతిసారకం । శోషోహిక్కా
శ్రమశ్శైత్యవకండూతిర్బహుభాషణం । బహుమూత్రంబలం
హీనంహిధ్మాహిక్కాశిరోవ్యథా। కఫఃకంఠేమహాశీతంప్రజా
పీడనపాపజః । ఉపవాసఃపరిత్యాజ్యస్తరుణశ్శూన్యతామియా



త।ద్వికాలంసూతసింధూరంజోగీరససమన్వితం । మాగధం
శర్కరాయుక్తంమధ్యాహ్నజ్వరనాశకం॥

తా॥ దాహము మోహము జ్వరము శూల కంఠమునందు ద్రవములేకపోవుట కంఠము ముఖము వీటియందుచమట పలుమారు నెత్తురుబంకపడుట శుష్కత్వము శ్రమ దురద బహుభాషణము అతిమూత్రము బలహీనత హిధ్మా ఎక్కిళ్ళు తలనొప్పి కంఠమునందు కఫము నిండియుండుట మిగుల చలి ఇట్టిలక్షణములుగల మధ్యాహ్నజ్వరము ప్రజాపీడనపాపముచే జనించునని యెరుంగవలయు. పిప్పలి చూర్ణమునందు సూతసిందూరము జోగీరసము శర్కర చేర్చి సేవించిన యీజ్వరము ప్రకోపకాలను నందే నివర్తించు. యీజ్వరమునకు లంఖనము చేయంజనదు.

## సాయంకాలజ్వర లక్షణము.

శ్లో॥ సాయంకాలేమహాశీతంజ్వరోదాహఃప్రలాపకః ।
ఆనాహోమలశోషశ్చహిక్కాహిధ్మాశిరోవ్యథా ।
జిహ్వావదనతిక్తత్వముద్గారోవమనంతథా ।
ప్రజాపీడనపాపేనసాయంకాలజ్వరోద్భవః ॥

తా॥ సాయంకాలమునందు మిగుల శీతలము జ్వరము దాహము కలవరింత కడుపుబ్బరము మలశోషము ఎక్కిళ్ళు హిధ్మ తలనొప్పి నాలుక ముఖము ఇవి చేదు వోకిరింత వమనము ఇట్టిలక్షణములుగల సాయంకాలజ్వరము ప్రజాపీడన మహాపాపము వలన జనించునని యెరుంగవలయు. యీజ్వరమునకు సగా మధ్యాహ్నజ్వరమునకు జెప్పియుండు చికిత్సనే జేయవలయు.

## నిశాజ్వర లక్షణము.

శ్లో॥ నిశాయాందారుణశ్శీతజ్వరశ్శీతంపిపాసుతా। తంద్రాప్రలాపోని
స్సత్వంశోషఃకర్ణకపాలకే। సుప్తిహానిర్విదాహశ్చకరపాదంచ
శీతలం।అతిసారోమూత్రసారఃపూర్వజన్మకృతాత్తథా । నిశా
జ్వరఃప్రజాక్షోభాత్త్యక్త్వాతు తరుణంనరః । ద్వికాలంవరుణా
మూలంవరాళంమాక్షికంతథా। శీతభూపతిసిందూరంజోగీరస
సమాయుతం।నిశాజ్వరంహరేచ్ఛీఘ్రంనాత్రాకార్యవిచారణా॥

తా॥ రాత్రియందు దారుణమగు శీతజ్వరము జలుబు దప్పి తంద్ర కలవరింత బలహీనత కర్ణములు కపాలము వీటియందు శోష నిద్రలేకయుండుట విదాహము

కరపాదశీతలము అతిసారము మూత్రస్రావము యిట్టిలక్షణములుగల నిశాజ్వరము ప్రజాక్షోభమహాపాతకమువలన సంభవించునని యెరుంగవలయు. నీజ్వరముయొక్క ప్రకోపకాలమునువదలి పులిమిడిపట్టె లవంగములు వీటినిచూర్ణించి యీచూర్ణమున తేనె శీతభూపతిసిందూరము జోగీరసముచేర్చి ప్రాత స్సాయంకాలములయందు యిచ్చిన నిశిజ్వరము మానును.

## శోషజ్వర లక్షణము.

శ్లో॥ శోషసన్తాపమూర్ఛాశ్చప్రలాపోబహువేదనా । నేత్రంస్రవతి
తోయంచవైరూప్యంచాంగశీతలం।ఆనాహశ్శూలంశుష్కాం
గంమూత్రవేగోముహుర్ముహుః । రోమహర్షణ మందాగ్ని
శ్వాసనిష్ఠీవనంసదా ॥ వక్త్రశోషశ్చజిహ్వాయాంకంటకంరక్త
జిహ్వతా।ప్రజాపీడనపాపాచ్చశోషజ్వరసముద్భవః॥త్యక్త్వాతు
తరుణందేయో ద్వికాలందేవపుష్పికా । ధాన్యకంమాక్షిక
యుతంవైష్ణవీరసఉత్తమః । జోగీరససమాయుక్తశ్శోషజ్వర
నివారణః ॥

తా॥ శోషసంతాపము మూర్ఛ కలవరించుట మిగులవేదన కన్నులనీరుకారుట వైరూప్యము శరీరమునందు శీతలము కడుపుబ్బరము శూల శరీరము శుష్కించుట మూత్రము అతివేగముగ పలుమారు స్రవించుట గగుర్పొడుచుట అగ్నిమాంద్యము శ్వాస వుమ్మివేయుట నోరుయెండుట నాలుకముల్లుబారి యెఱ్ఱగనుండుట యిట్టిలక్షణములు గలశోషజ్వరము ప్రజాపీడనపాపమువలన సంభవించునని యెరుంగవలయు. ఈజ్వరము నకు ప్రకోపముగనుండుకాలమునువదలి లవంగములు ధనియాలు వీటిని చూర్ణముచేసి తేనెచేర్చి యీఅనుపానమునందు వైష్ణవీరసము జోగీరసముయిచ్చిన నివర్తించు.

## వ్రణజ్వర లక్షణము.

శ్లో॥ వ్రణశ్శూలంచశైథిల్యంజ్వరశ్శీతంశిరోవ్యథా। శ్వాసశ్శ్లేష్మా
బలంహీనంనిద్రాలస్యమతిభ్రమః।నిస్సత్వంచైవశుష్కాంగ
మరుచిస్తిక్తజిహ్వతా।కపాలేకర్ణయోశ్శోషఃనేత్రేశూలంచకం
పనం।కరపాదతలంశీతంపూర్వజన్మకృతేనచ।ప్రజాపీడనపాపేన
వ్రణజ్వరసముద్భవః । తరుణంశూన్యతాంయాతి ద్వికాలం
ధూర్జటీరసం । వ్యోషంవరాళచూర్ణంచ లక్ష్మీనారాయణం



రజః।వ్రణాన్తకరసంనిత్యంవీరవిక్రమనామకం । సేవయేద్బుద్ధి
మాన్మర్త్యః।వ్రణజ్వరనివృత్తయే ॥

తా॥ వ్రణము శూల శిథిలత్వము చలిజ్వరము శిరోభారము శ్వాస కఫము బలహీనత నిద్ర అలస్యము చిత్తభ్రంశము నిస్సత్తువ శరీరశుష్కత్వము అరుచి నాలుక చేదు కపాలము కర్ణములు వీటియందు శోష నేత్రములయందుశూల వణకు కరపాద శీతలము ఇట్టిలక్షణములుగల వ్రణజ్వరము పూర్వజన్మకృత ప్రజాపీడనపాపముచే సంభవించునని యెరుంగవలయు. నీజ్వరము శొంఠి పిప్పలి మిరియాలు లవంగములు వీటినిచూర్ణించి ఈ అనుపానమునందు ధూర్జటీరసము లక్ష్మీనారాయణచూర్ణము వ్రణాంతకరసము వీరవిక్రమరసము వీటిని 2 కాలములయందు సేవించిన ప్రకోప కాలమునందే నివర్తించు.

## ఆతపజ్వర లక్షణము.

శ్లో॥ ఆతపేచండసూర్యస్యచరతస్తుద్వియామకే । జ్వరోదారుణసం
తాపఃప్రలాపోబహువేదనా। పిటకందంతమూలేచదాహో
మోహశ్శిరోవ్యథా । ముఖంకుంకుమసంకాశంజిహ్వావదనమ
ద్రవం।అతిసారశ్శిరోభ్రంశస్తంద్రానిద్రాసదాభవేత్ । నేత్రం
స్రవతితోయంచభ్రమశ్చైవక్షణేక్షణే।వేదనాహృదిమధ్యేచ
కంపశ్చహృదిపాదయోః। ప్రజాక్షోభమహాపాపాదాతపజ్వర
సమ్భవః।ఉపవాసంపరిత్యజ్యహ్యాజ్యేనాభ్యజ్యమానవః।బదరీ
పత్రిసంయుక్తేహ్యుష్ణతోయేఘటాష్టకే। స్నాయాచ్చవరుణా
మూలంవరాళంధూర్జటీరసం । జోగీరసంసితాయుక్తంసేవయే
త్కాలయుగ్మతః। రాజాన్నంగవ్యతక్రంచభుంజాద్వైబుద్ధిమా
న్నరః।ఆతపజ్వరనాశస్స్యాజ్జీవేద్వర్షశతంనరః ॥

తా॥ చండసూర్యునిసంబంధమగు రెండవయామపు యెండయందు సంచరించు మనుజునికి దారుణమగుజ్వరము మిగులసంతాపము కలవరింత విశేషవేదన దంతమూలములయందు కురుపులు దాహము మోహము తలనొప్పి ముఖము కుంకుమువలె యెఱ్ఱగ నుండుట నాలుక నోరు వీటియందు ద్రవములేకయుండుట అతిసారము తలద్రేల బడుట తంద్ర ఎల్లప్పుడునిద్రవచ్చుట కన్నులనీరుకారుట ప్రతిక్షణమునందు భ్రమ కలుగుట హృదయము నడుము వీటియందునొప్పి హృదయము పాదములు వీటియందు వణకు ఇట్టిలక్షణములుగల ఆతపజ్వరము ప్రజాక్షోభపాపముచే సంభవించునని

యెరుంగవలయు. నేతితో అభ్యంగనముజేసి రేగిఆకులువేసి కాచబడిన 8 కడవల ఉష్ణోదకముచే స్నానముచేసి పులిమిడివేరు లవంగములు వీటిని చూర్ణించి ఆచూర్ణముతోటి చక్కెరచేర్చి యీఅనుపానమునందు ధూర్జటీరసము లేకజోగీరసము వీటిని 2 కాలములయందు సేవించిన రాజాన్నము ఆవుమజ్జిగ వీటిని భుజించిన ఆతప జ్వరము నవర్తించు. నీజ్వరమునకు నుపవాసము చేయంజనదు.

## సర్వహీనజ్వర లక్షణము.

శ్లో॥ మహాహీనస్వరోమందజ్వరోమోహఃప్రలాపవాక్ । నాడ్యా
సూక్ష్మగతిర్వేగస్స్వేద స్సర్వాంగశీతలం । సర్వాంగకంప
శ్శూలంచబాహుపాదజడత్వకం । జిహ్వావదనశుష్కత్వంహి
క్కాఫూత్కారఏవచ । సఫేనంవదనంతిక్తంకృష్ణవర్ణంసకంట
కం।తంద్రాచాజ్ఞానముత్పన్నంసర్వాంగంశిథిలంతథా । పూర్వ
పాపవశాచ్చైవస్వరహీనజ్వరోద్భవః। తరుణంచైకరాత్రంచ
వరుణావల్కలానిచ। వ్యోషంవరాళచూర్ణంచమిశ్రితంమాక్షి
కేనచ । మహారాజమృగాంకశ్చచిన్తామణిరసస్తథా । జోగీరస
సమాయుక్తస్స్వరహీనజ్వరాపహః ॥

తా॥ మిక్కిలి హీనస్వరము మందజ్వరము మోహము ప్రలాపము నాడికి సూక్ష్మగతి వేగగతిగలుగుట చమట సర్వాంగశీతలము సర్వాంగకంపము శూల బాహువులు పాదములు ఇవి జడముగనుండుట నాలుక నోరు యెండుట ఎక్కిళ్ళు బుసగలుగుట నోటియందు నురుగు చేదు నలుపు ముల్లు ఇవిగలిగియుండుట తంద్ర అజ్ఞానము జెందియుండుట సర్వాంగశిథిలత్వము ఇట్టిలక్షణములుగల స్వరహీనజ్వరము పూర్వపాపవశమువలన సంభవించునని యెరుంగవలయు. పులిమిడిపట్ట శొంఠి పిప్పలి మిరియాలు లవంగములు వీటినిచూర్ణించి తేనెచేర్చి యీఅనుపానమునందు మహారాజమృగాంకరసము చింతామణిరసము జోగీరసము చేర్చియిచ్చిన స్వరహీనజ్వరము మానును. యీజ్వరము వొకదినము ప్రకోపముగనుండు.

## నిరామజ్వర లక్షణము.

శ్లో॥ వాతశ్లేష్మసమాశ్రిత్యసూక్ష్మజ్వరసముద్భవః।నిస్సత్వంకాంతి
హీనత్వంశిరోభారశ్చశుష్కతా । స్వేదఃకంఠేలలాటేచరక్తా
క్ష్యుద్రవజిహ్వతా । అభ్యంగేభుక్తిసంయోగేస్నానేసుప్తౌతథై
వచ । చందనాలేపనేపుష్పధారణేగమనేతథా । పాషాణపాద



ఘాతేచసంయోగేచతథాపునః । భుక్తాంతేసుప్తికాలేచస్నాన
కాలేతథైవచ ॥ ఉద్భవాన్మరణప్రాప్తఃనిరామజ్వరసమ్భవః।
పూర్వజన్మకృతాత్పాపాత్ ప్రజాక్షోభాన్నసంశయః ॥ ద్వికా
లంసేవయేన్నిత్యంధూర్జటిం వైష్ణవీరసం । జోగీరసంవాసే
వేతనిరామజ్వరనాశకం॥

తా॥ అభ్యంగనము భోజనము సంయోగము స్నానము నిద్ర చందన లేపము పుష్పధారణము గమనము పాదములు పాషాణముతాకిపడుట యిట్టికాలములయందు వాతశ్లేష్మములను ఆశ్రయించి సూక్ష్మమగు జ్వరము పుట్టును. నిస్సత్తువ కాంతిహీనత తలనొప్పి శరీరము శుష్కించుటకంఠము ముఖము వీటియందు చమట కన్నులు యెర్రగ నుండుట నాలుకతడిలేకయుండుట ఇట్టిలక్షణములుగల నిరామజ్వరము సంయోగ కాలము భోజనాంతము నిద్రబోవుకాలము స్నానకాలము యీ కాలములయందు ప్రకోపించినయెడల మరణముకలుగునని యెరుంగవలయు. ఇది పూర్వజన్మకృత ప్రజాక్షోభపాపమువలన సంభవించు. ధూర్జటీరసము వైష్ణవీరసము జోగీరసము వీటిలో దేనినైన 2 కాలములయందు సేవింపజేసిన నిరామజ్వరము మానును.

## ఆమజ్వర లక్షణము.

శ్లో॥ ఆమంపతతినిస్సత్వంజ్వరశ్శీతంశిరోవ్యథా । కుక్షిశూలంచకం
పశ్చదాహశ్రమశిరోభ్రమాః । కరపాదతలంశీతముద్గారోవ
మనంతథా।రక్తాక్షిజిహ్వావదనంకాసశ్వాసకఫస్తథా । సుప్తి
హానిశ్చాక్షితోయస్రావస్స్యాచ్ఛూలముత్కటమ్। పూర్వ
జన్మకృతాత్పాపాదామజ్వరసముద్భవః। జాతీఫలంజాతిపత్రం
నిర్యాసోవృద్ధదారుకమ్ । శారిబావ్యోషదీప్యంచమోచకం
చాహిఫేనకమ్।వరాళమేతత్కల్కంచమిశ్రితంమాక్షికేనచ।
సిందూరంమాలినీసూతంగ్రహణీవజ్రకవాటకమ్। సేవయేద్బు
ద్ధిమాంశ్చైవహ్యామజ్వరనివారకమ్ ॥

తా॥ ఆమముపడుట నిస్సత్తువ జ్వరము చలి శిరోవ్యథ కడుపునొప్పి వణుకు దాహము శ్రమ తలతిరుగుట కరపాదశీతలము వోకరింతలు వాంతి కన్నులు ముఖము నాలుక ఇవి యెఱ్ఱగనుండుట కాస శ్వాస కఫము నిద్రలేకపోవుట కన్నులనీరుకారుట కన్నులయందు మిక్కిలిపోటు ఇట్టిలక్షణములుగల ఆమజ్వరము పూర్వపాపవశమువలన సంభవించు. జాజికాయజాపత్రి బూరగబంక నిషబొద్ది గూడపాలవలుపు శొంఠి పిప్పలి

మిరియాలు ఓమము మునగచెక్క అహిఫేనకం లవంగములు వీటినన్నిటినికల్కము చేసి యీఅనుపానమునందు సింధూరము మాలినీరసము గ్రహణీ వజ్రకవాటమువీటిని సేవింప పజేసిన నివర్తియగు.

## అగ్నిమాంద్యజ్వర లక్షణము.

శ్లో॥ అగ్నిమాంద్యంబలహీనంనిస్సత్వం కాన్తిహీనతా । మందా
గ్నిర్మలబద్ధంచజ్వరోదాహశ్శిరోవ్యథా । కాసశ్శ్వాసశ్చశు
ష్కాంగమన్నద్వేషోహ్యరోచకమ్ । ఉద్గారోవమనంహిధ్మా
జిహ్వావదనతిక్తతా । నిర్వీర్యంముఖశోషశ్చపాణిపాదంసశూ
లకమ్ । పూర్వజన్మకృతాత్పాపా దగ్నిమాంద్యజ్వరోద్భవః।
చతుర్దినంద్వికాలంచవోషచూర్ణంతథార్ద్రికమ్ । భూప
తీరససింధూరంరసంవాతగజాంకుశమ్ । సేవయేద్బుద్ధిమాం
శ్చైవహ్యగ్నిమాంద్యజ్వరాపహమ్ ॥

తా॥ అగ్నిమాంద్యము బలహీనత నిస్సత్తువ కాంతిహీనత మందాగ్ని మలబద్ధకము జ్వరము దాహము తలనొప్పి కాస శ్వాస శరీరము శుష్కించుట అన్నద్వేషము అరుచి వోకిరింత వాంతి హిద్మా నాలుక నోరు ఇవి చేదుగటనుండుట నిర్వీర్యత ముఖము యెండుట పాదములు హస్తములు వీటియందుపోట్లు ఇట్టిలక్షణములుగలఅగ్నిమాంద్యజ్వరము పూర్వజన్మకృత మహాపాపముచే జనించునని యెరుంగవలయు. నీజ్వరమునకు శొంఠి పిప్పలి మిరియాలు వీటినిచూర్ణించి అల్లపురసముచేర్చి యీయనుపానమునందు భూపతీరసము వాతగజాంకుశము వీటిని 4 దినములు రెండుకాలములయందు సేవించిన నివర్తియగు.

## వమనజ్వర లక్షణము.

శ్లో॥ వమనంజ్వరసంతాపఆమ్లతిక్తంపతేత్తథా । అనవలోహృదిసం
తాపస్స్వేదఃకంఠలలాటకే । శ్రమోభ్రమోతిసారశ్చదా
హోనిస్సత్వతాతథా।కరపాదద్వయంశీతంసర్వాంగంశిథిలం
తథా । వైవర్ణ్యంనష్టధాతుత్వంపూర్వజన్మకృతాత్తథా ।
ప్రజాపీడనపాపాచ్చవమనజ్వరసంభ్రమః ॥ ద్వికాలంచతురో
మాసాన్వరాళంధాన్యమాక్షికం । పంచామృతంపర్పటంచ
మహాలంకేశ్వరంరసమ్।సేవయేద్బుద్ధిమాంశ్చైవవమనజ్వర
నాశకమ్ ॥



తా॥ వమనము తాపజ్వరము పుల్లగను చేదుగను పసురువెళ్లుట దారుణము హృదయమందుమంట కంఠము ముఖము వీటియందు చమట శ్రమ భ్రమ అతిసారము దప్పి నిస్సత్తువ కరపాదశీతలము సర్వాంగశైథిల్యము వైవర్ణ్యము ధాతుక్షయము ఇట్టిలక్షణములుగల వమనజ్వరము పూర్వకృత ప్రజాక్షోభమహాపాపమువలన సంభవించునని యెరుంగవలయు. లవంగములు ధనియాలు వీటినిచూర్ణము చేసి యీచూర్ణమునందు తేనెచేర్చి పంచామృతరసము పర్పటీరసము మహాలంకేశ్వరరసము వీటిని 4 మాసములు 2 కాలములందు సేవించిన వమనజ్వరము నివర్తించు.

## హిధ్మాజ్వర లక్షణము.

శ్లో॥ హిధ్మాజృంభణశీతంచహ్యానాహశ్చాగ్నిమాంద్యకమ్। స్వేద
శ్శీతలసర్వాంగంవమనంతిక్తమామ్లకమ్ । కపాలేకర్ణనాసేచ
శోషశ్శూలంచకంపనమ్। విదాహస్సుప్తిశ్శూన్యత్వంపిటకందం
తబంధకమ్ । స్వరస్సన్నశ్శిరోభ్రంశఃకఫఃకంఠేశ్రమస్తథా ।
పూర్వపాపానుసారేణహిధ్మాజ్వరసముద్భవః । కాలద్వయే
దుర్గ్రహస్యబీజచూర్ణంనిశామిశి । పిపీలికామాక్షికంచత్రుటి
చూర్ణంతథైవచ । వైష్ణవీరసనంయుక్తంజోగిరససమన్వితం।
హిధ్మాజ్వరంహరేత్తీవ్రంజీవేద్వర్షశతంనరః ॥

తా॥ హిధ్మా ఆవలింతలు శీతము ఆనాహము అగ్నిమాంద్యము చమట సర్వావయవములు చల్లగనుండుట చేదుగను పుల్లగను వమనమగుట కపాలము చెవులు ముక్కు వీటియందు వేడిమి పోట్లుఇవిగలుగుట వణుకు దాహము నిద్రలేకయుండుట కురుపులుగలుగుట పండ్లకు జిగటగలుగుట హీనస్వరము తల వ్రేలవేయుట కంఠమునందు కఫము శ్రమ ఇట్టిలక్షణములుగల హిధ్మాజ్వరము పూర్వపాపానుసారముగ సంభవించునని యెరుంగవలయు. దుర్గహాబీజ చూర్ణము మానిపసపు ఓమము సన్నఏలుకల చూర్ణము వీటినన్నిటిని చేర్చి పుట్టతేనెనువైచి ఈఅనుపానమునందు వైష్ణవీరసము జోగిరసము వీటిని 2 కాలములయందు సేవించిన హిధ్మాజ్వరము మానును. మఱియు 100 సంవత్సరములు జీవించు.

## హిక్కాజ్వరలక్షణము.

శ్లో॥ జ్వరోమారుతశీతంచహిక్కాశీతలమేవచ । స్వేదోమందాగ్ని
రానాహస్తృష్ణాకంటకజిహ్వతా । నిస్సత్వతావమిశ్శ్వాసః
ప్రలాపశ్చాతిసారకః । సుప్తహానిశ్శిరోభారోహృత్తాపస్సంధి

శూలకమ్ । ప్రజాపీడనపాపాచ్చహిక్కాజ్వరసముద్భవః । జ్వ
రాదౌతరణంనైవద్మికాలంవ్యోషధాన్యకమ్ । గ్రంథికంశిఖరీ
బీజచూర్ణంకార్పాసచూర్ణకమ్। సిందూరంవైష్ణవీసూతం
జోగీరససమాహ్వయాః । హిక్కాజ్వరంహరేత్తీవ్రంజీవేద్వర్ష
శతంనరః ॥

తా॥ జ్వరము వాతముచలి ఎక్కిళ్ళుశీతము చమట అగ్నిమాంద్యము కడుపుబ్బరము దప్పి నాలుకముల్లుబారియుండుట నిస్సత్తువ వమనము శ్వాస వదరుట అతిసారము నిద్రలేకయుండుట తలనొప్పి హృదయతాపము సంధులయందు శూల ఇట్టిలక్షణములుగల హిక్కాజ్వరము ప్రజాపీడన మహాపాపమువలన జనించునని యెరుంగవలయు. జ్వరారంభమునందె శొంఠి పిప్పలి మిరియాలు ధనియాలుం పిప్పలిమూలము శిఖరీబీజచూర్ణము పత్తిగింజలచూర్ణము యీ అనుపానమునందు, సింధూరము వైష్ణవీరసము జోగీరసము వీటిలో దేనినైన 2 కాలములయందు సేవించిన హిక్కాజ్వరము నివర్తించి 100 సంవత్సరములు జీవించు.

## అనిద్రాజ్వర లక్షణము.

శ్లో॥ అనిద్రాజ్వరసంతాపదాహమోహశ్రమభ్రమాః । జిహ్వావద
నశోషశ్చశ్వాసశ్శీతలసమ్భవః । ప్రలాపోబహుపిత్తంచజాను
జంఘాతివేదనా । హీనస్వరస్సదాకాసామూర్ఛాశోషశిరోభ్ర
మాః । పూర్వపాపానుసారాచ్చహ్యనిద్రాజ్వరసంభవః । ద్వి
కాలంగ్రంథికంధాన్యంవరాళవ్యోషశారిబా । సుదర్శనంధూ
ర్జటీచస్వర్ణభూపతిరేవచ । అనిద్రాజ్వరనాశాయహ్యాయు
ర్వృద్ధికరస్సదా॥

తా॥ నిద్రలేకపోవుట జ్వరము సంతాపము దాహము మోహము శ్రమ భ్రమ ఇవిగలుగుట నాలుక నోరు ఇవియెండుట శీతలమువలన శ్వాసగలుగుట కలవరించుట మిగులపిత్తముగనుండుట మోకాళ్ళు పిక్కలు వీటియందు వేదన హీనస్వరము యెల్లప్పుడుదగ్గు మూర్ఛ శరీరము శుష్కించుట తలతిరుగుట ఇట్టిలక్షణములుగల అనిద్రాజ్వరము పూర్వపాపవశమువలన సంభవించునని యెరుంగవలయు. మోడి ధనియాలు లవంగములు శొంఠి పిప్పలి మిరియాలు గూడసాలవేళ్ళ వలుపు వీటిచూర్ణము నందు సుదర్శనరసము ధూర్జటీరసము సువర్ణభూపతిరసము వీటిని 2 కాలములయందు సేవింపజేసిన అనిద్రాజ్వరము మానును.



## కాసజ్వర లక్షణము.

శ్లో॥ జ్వరోదాహఃపిపాసాచష్ఠీవనేరక్తఫేనకమ్। అతిరక్తమతిశ్వేతం
మూర్ఛాశ్వాసశ్రమభ్రమాః।ఉద్గారోవమనంతంద్రాశిరోభ్ర
మణకంపనం। నిస్సత్వంస్వరహానిశ్చనాదఃకర్ణకపాలకే।కుక్షి
శూలంచాతిసారోహిధ్మాహిక్కాహ్యనిద్రతా। ప్రజాపీడనపా
పాచ్చకాసజ్వరసముద్భవః।ద్వికాలంతరుణంచైవవరాళంశారి
బామిశీ । వరుణావల్కలందద్యాదుమామాహేశ్వరంరసమ్ ।
జోగీరసంభూపతించకాసజ్వరనివృత్తయే ॥

తా॥ జ్వరము దాహము దప్పి నెత్తురుతోమిళితమగునురుగుగాని లేక కేవల రక్తముగాని మిక్కిలి తెల్లగాగాని వుమియుట మూర్ఛ శ్వాస శ్రమ ఓకరింత వాంతి తంద్ర తలదిరుగుట వణుకు నిస్సత్తువ హీనస్వరము చెవులు కపాలము వీటియందు నాదము కడుపునొప్పి అతిసారము హిధ్మ ఎక్కిళ్ళు నిద్రలేకపోవుట యిట్టిలక్షణములుగల కాసజ్వరము ప్రజాపీడనపాపమువలన సంభవించునని యెరుంగవలయు. ఈజ్వరము ప్రకోపముగనుండుటలేదుగాన లవంగములు సుగంధపాలవలుపు ఓమము వులిమిడిపట్ట యీచూర్ణమునందు ఉమామహేశ్వరరసము జోగీరసము భూపతీరసము వీటిని 2 కాలములయందు సేవించిన కాసజ్వరము మానును.

## రసగతజ్వర లక్షణము.

శ్లో॥ జరాదౌజ్వరఉత్పన్నఃఆదౌధాతుగతస్తథా।జ్వరోఽనిద్రావిదా
హశ్చదాహోజిహ్వాసకంటకా।భ్రమశ్శ్రమశ్శిరోభారశ్శ్వా
సఃశ్లేష్మాతథైవచ। శీతలంస్వేదకంఠశ్చనాడ్యావేగగతిస్తథా।
హీనస్వరస్సత్వహానిఃజిహ్వానిర్ద్రవకంటకా । పూర్వజన్మకృతా
త్పాపాజ్జ్వరోరసగతస్తథా।ద్వికాలంవ్యోషచూర్ణంచమాక్షి
కంగ్రంథికంవిషా।ఉమామాహేశ్వరంచైవస్వర్ణభూపతిమేవచ।
జోగీరసంచసేవేతజ్వరంరసగతంహరేత్ ॥

తా॥ బాహ్యజ్వరాదియందే రసధాతువుయందు జ్వరముపుట్టినపిదప బాహ్యజ్వరమువచ్చుట నిద్రలేకపోవుట నాలుకముల్లుబారియుండుట మిక్కిలిదప్పి తాపము భ్రమ శ్రమ తలనొప్పి శ్వాస శ్లేష్మము జలుబు కంఠమునందుచమట నాడీప్రచారము వేగముగనుండుట హీనస్వరము బలహీనత నాలుకముల్లుబారి ద్రవములేక యుండుట ఇట్టిలక్షణములుగల రసగతజ్వరము పూర్వజన్మకృత పాపముచే జనించునని యెరుంగ

వలయు. శొంఠి పిప్పలి మిరియాలు పిప్పలిమూలము వస వీటిని చూర్ణించి తేనె చేర్చి యీ అనుపానమునందు ఉమామహేశ్వర రసము సువర్ణభూపతి రసము జోగీరసము వీటిని 2 తులములు సేవించిన రసగతజ్వరము నివర్తించు

## రక్తగతజ్వర లక్షణము.

శ్లో॥ జ్వరేరక్తగతేచైవస్వేదశ్శీతంశిరోవ్యథా। దాహామోహశ్చి
రోభ్రమంశోహ్యతీసారస్సశీతలం। నిస్సత్వంశుష్కగాత్రాంగానాం
తోయంప్రవతినేత్రతః । హృత్తాపశ్శిథిలంచాంగంకరపాదవిదా
హకః। ఆమంరక్తస్రవేచ్చైవతంద్రాలస్యంశిరోవ్యథా । ప్రజా
క్షోభమహాపాపాత్ జ్వరోరక్తగతోభవేత్ । వరాళంశారిబా
చోష్యమంవిషాధాన్యంసుదర్శనం । మాక్షికంధూర్జటీశ్చైవ
గంధర్వరసఏవచ। జోగీరససమాఖ్యశ్చజ్వరంరక్తగతంహరేత్ ॥

తా॥ జ్వరము రక్తగతమైయుండిన చమట శీతము తలనొప్పి దాహము మోహము తలతిరుగుట అతిసారము మిక్కిలిజలుబు నిస్సత్తువ అవయవములు శుష్కించుట కన్నులనీరుకారుట హృదయతాపము శరీరశైథిల్యము కరములు పాదములు మండుట నెత్తురుబంకపడుట తంద్ర అలసట తలనొప్పి ఇట్టిలక్షణములుగల రక్తగత జ్వరము ప్రజాక్షోభ పాపమువలన జనించునని యెరుంగవలయు. లవంగములు సుగంధ పాలవలుపు శొంఠి పిప్పలి మిరియాలు వస ధనియాలు ఈచూర్ణమునందు తేనెచేర్చి సుదర్శనరసము ధూర్జటిరసము గంధర్వరసము జోగీరసము వీటిని సేవించిన రక్తగత జ్వరము మానును.

## మాంసగతజ్వర లక్షణము.

శ్లో॥ జ్వరాదౌరసఉత్పన్నస్సప్తరాత్రవ్యతిక్రమే । తతశ్చరక్తమాశ్రి
త్యసవింశతిదినాత్పరమ్।జ్వరోమాంసగతస్స్యాచ్చసార్ధమా
సావధిస్సదాః।శీతముత్పాదయేచ్ఛోషోజ్వరోదాహోబలంహ
రేత్ । శుష్కాంగంస్వరహానిశ్చహ్యుద్గారోవమనంసదా ।
హిధ్మాహిక్కాతథాధ్మానంజిహ్వావదనతిక్తతా । పూర్వజన్మ
కృతాత్పాపాజ్జ్వరోమాంసగతస్తథా।ద్వికాలంమాసమేకంచ
లక్ష్మీనారాయణంరజః । పంచామృతరసంనిత్యంసిందూరంసే
వయేత్సదా ॥



తా॥ బాహ్యజ్వరాదియందు రసమునందుపుట్టిన జ్వరము 7 రాత్రుల అతిక్రమించిన రక్తగతమగు. ఆరక్తగతమగుజ్వరము 20 దినములతిక్రమించిన మాంసగతమగు. అది $1\frac{1}{2}$ మాసపర్యంతము శోష శీతము జ్వరము దాహము బలహీనత శరీర కృశత్వము హీనస్వరము ఓకరింత వమనము హిధ్మా ఎక్కిళు కడుపుపుబ్బుట నాలుక నోరు ఇవి చేదుగనుండుట ఇట్టిలక్షణములుగలదిగనుండు. నీజ్వరము పూర్వపాప వశమువలన సంభవించునని యెరుంగవలయు. లక్ష్మీనారాయణ చూర్ణము పంచామృతరసము సింధూరము వీటిన 1 మాసము 2 కాలములయందు సేవింపజేసిన నివర్తించు.

## మేదోగతజ్వర లక్షణము.

శ్లో॥ మాసద్వయగతశ్చైవజ్వరోమేదోగతోభవేత్ । శీతంమా
రుతముద్రిక్తంశిరశ్శూలంచదారుణమ్ । శిరోభ్రమణకంపంచ
పిపాసాజీర్ణహిధ్మకమ్ । అన్నద్వేషశ్శుష్కతాచపూర్వపాప
వశాత్తథా।ద్వికాలంచతురోమాసాన్ గజగంధరసాయనమ్ ।
పంచామృతంచమండూరంపర్పటీనామకోరసం । క్రవ్యాదినా
మకరసఃమేదోగతజ్వరాపహః॥

తా॥ జ్వరము 2 మాసములుండిన మేదోగతమగును. అందు శీతము దారుణమగు తలపోటు తలదిరుగుట వణుకు దప్పి అజీర్ణము హిధ్మ అన్నద్వేషము మిక్కిలిశుష్కించుట ఇట్టిలక్షణములుగల మేదోగతజ్వరము పూర్వపాపమువలన జనించునని యెరుంగ వలయు. గజగంధరసాయనము పంచామృతరసము మండూరము పర్పటీరసము క్రవ్యాది రసము వీటిని 4 మాసములు 2 కాలములయందు సేవించిన మేదోగత జ్వరము మానును.

## అస్థిగతజ్వర లక్షణముః

శ్లో॥ పంచమాసాత్పరంచైవజ్వరోహ్యస్థిగతోభవేత్ । శుష్కాంగం
బలహీనత్వంపాండువర్ణశ్చశోభకః । తేజోహానిశ్చనిస్సత్వం
శిరోభ్రమణశూలకం । పీతవర్ణంనేత్రయుగ్మంకరపాదతలం
నఖం । రక్తహీనంచాక్షిణీచహ్యనాహాశ్చాగ్నిమాంద్యకం ।
అన్నద్వేషస్త్వజీర్ణత్వమరోచకవిరోచనే । ఉద్గారోవమనం
శ్వాసఃశ్లేష్మదారుణఏవచ। పూర్వజన్మకృతాత్పాపాజ్జ్వరో
హ్యస్థిగతోభవేత్ । ద్వికాలంచతురోమాసాన్ లక్ష్మీనారా
యణంరజః । మాక్షికేమిశ్రితంనిత్యంమండూరరసఉత్తమః ।

మండూరంభూర్జటీశ్చైవహ్యుమామాహేశ్వరోరసః । రసః
క్రవ్యాదినామాచజ్వరంచాస్థిగతంహరేత్ ॥

తా॥ మేదోగతజ్వరము 5 మాసములుండిన అస్థిగతమగు. పిదప శరీరము శుష్కించుట బలహీనత శరీరము తెల్లబారుట వాపు నిస్సత్తువ తేజోహీనత తలదిరుగుట తలనొప్పి కన్నులు పచ్చగనుండుట హస్తములు పాదములు నఖములు నేత్రములు ఇవి రక్తహీనములుగనుండుట కడుపుబ్బుట అగ్నిమాంద్యము అన్నద్వేషము అజీర్ణము అరుచి భేదులు ఓకరింత వమనము శ్వాస విశేషముగ కఫముగలుగుట ఇట్టిలక్షణములు గల అస్థిగతజ్వరము పూర్వజన్మకృతపాపమువలన సంభవించునని యెరుంగవలయు. నీజ్వరము లక్ష్మీనారాయణమార్ణాము తేనెచేర్చి మండూరరసము మండూరము భూర్జటీరసము ఉమామహేశ్వరరసము క్రవ్యాదిరసమువీటిలో దేనినైన 4 మాసములు రెండుకాలములయందు సేవించిన ఈజ్వరము నివర్తిల్లయగు.

మజ్జాగతజ్వర లక్షణము.

శ్లో॥ వత్సరద్వితయాంతేచజ్వరో మజ్జాగతోభవేత్ । సర్వాంగ
శుష్కంనిస్సత్వంజానుజంఘాతివేదనా । శిరోక్షివేదనాకంపః
తంద్రావైరూప్యమేవచ ।ఉద్గారోవమనంతిక్తంగ్రహణీహ్యతి
సారకః । హీనస్వరశ్శోషమూర్ఛేహ్యానాహశ్చాగ్నిమాం
ద్యకం । అన్నద్వేషస్త్వజీర్ణత్వంహిక్కాహిధ్మామతిభ్రమః।
ప్రజాపీడనపాపాశ్చజ్వరోమజ్జాగతోభవేత్ । ద్వికాలంపంచ
మాసాంతంసుదర్శనరసాయనం । రససిందూరకంచైవపంచా
మృతరసస్తథా । క్రవ్యాదిరసనామాచజ్వరం మజ్జాగతంహ
రేత్ ।లేపఃకౌశికతైలస్యచాయురారోగ్యవర్ధనః ॥

తా॥ ఆ అస్థిగతజ్వరము 2 సంవత్సరములుండిన మజ్జాగతమగు. పిదప సర్వాంగములు శుష్కించుట నిస్సత్తువ మోకాళ్ళు పిక్కలు వీటియందు విశేషనొప్పి శిరస్సు కన్నులు వీటియందువేదన వణుకు తంద్ర విరూపము ఓకరింత చేదుగ పసరు వమనమగుట గ్రహణి అతిసారము హీనస్వరము శోష మూర్ఛ కడుపుబ్బుట అగ్నిమాంద్యము అన్నద్వేషము అజీర్ణము ఎక్కిళ్ళు హిధ్మ బుద్ధిభ్రమము ఇట్టిలక్షణములు గల మజ్జాగతజ్వరము పూర్వకృత ప్రజాపీడనపాపమువలన జనించునని తెలిసికొనవలయు. సుదర్శన రసాయనము రససిందూరము పంచామృతరసము క్రవ్యాదిరసము వీటిని 5 నెలలు 2 కాలములయందు సేవింపజేసిన మజ్జాగతజ్వరము మానును. మఱియు కౌశికతైలము లేపనముజేసిన ఆయుస్సు ఆరోగ్యము వీటిని గలుంగంజేయు.



శుక్లగతజ్వర లక్షణము.

శ్లో॥ వత్సరత్రితయాంతేతుజ్వరశ్శుక్లగతోభవేత్। జ్వరస్తుదారుణ
శ్శుష్కంహీనస్వరశిరోభ్రమా।పాండువర్ణశ్చసర్వాంగేశోభ
శూలాతిసారకం । కంపశ్శ్వాసోమహాశోభోహ్యన్నద్వేషస్త
రోచకం।మందాగ్నిర్వమనంస్వేదశ్శీతలంకరపాదకమ్ । పూర్వ
పాపానుసారోయంజ్వరశ్శుక్లగతస్తథా । ద్వికాలం చతుర్మాసాత్ షాణ్మాసంవాతద్ధ్వవచ। లక్ష్మీనారాయణంచూర్ణం
మాక్షికేమేళితంసదా। మండూరంపర్పటీంచైవపంచామృత
రసంతథా । సేవేతబుద్ధిమాన్నిత్యంజ్వరంశుక్లగతంహరేత్ ॥

తా॥ మజ్జాగతజ్వరము 3 సంవత్సరములుండిన శుక్లగతమగును. దారుణమగు జ్వరము శరీరము శుష్కించుట హీనస్వరము తలదిరుగుట సర్వావయవములు తెల్లగనుండుట వాపు శూల అతిసారము వణుకు శ్వాస మిగులశోభ అన్నద్వేషము అరుచి అగ్నిమాంద్యము వాంతి చమట కరపాదశీతము ఇట్టిలక్షణములుగల శుక్లగతజ్వరము పూర్వపాపమువలన సంభవించునని యెరుంగవలయు. లక్ష్మీనారాయణమార్ణాము తేనెచేర్చి అందుమండూరము పర్పటీరసము పంచామృతరసము వీనిని 4నెలలు లేక 6 నెలలుగాని 2 కాలములయందు సేవించిన శుక్లగతజ్వరము నివర్తించు.

పిటకజ్వర లక్షణము.

శ్లో॥ జ్వరోదారుణసంతాపోదాహమోహాశ్శిరోభ్రమా। శ్వేతసర్ష
పతుల్యంచసర్వాంగేపిటకోద్భవః । జిహ్వావదనశుష్కత్వంకం
టకంసుప్తిసూన్యతా। ప్రలాపోబహుభాషిత్వంనేత్రయోశ్వేద
నోద్భవః । పూత్కారఃఫేనముద్ధృత్య స్వరహీనత్వశీతలే ।
సర్వాంగకంపనంచైవజానుజంఘాతివేదనా । ఉద్గారోవమనం
హిక్కా ప్రజాక్షోభసముద్భవః । త్యక్త్వాతుతరుణంమర్త్యో
లంఘనంవర్జయేద్బుధః । ద్వికాలంచతురోవారాన్ ద్రాక్షా
ఖర్జూరధాన్యకం। హ్రీబేరంవరాళంకల్కంచభూర్జటీరసమిశ్రి
తమ్।జోగీరసవిమిశ్రంచపిటకజ్వరనాశకమ్ ॥

తా॥ జ్వరము దారుణమగు పాపము దాహము మోహము శిరోభ్రమము సర్వావయవములయందు తెల్లఆవాలతోసమమగు కురుపులులేచుట నాలుక నోరు ఇవి

రొండి ముఖ్యచారియుండుట నిద్రలేకయుండుట కలవరించుట విశేషముగ మాటలాడుట [illegible] వేదన నుసగుతోగూడికొనిన ఫూత్కారము హీనస్వరము శీత [illegible] వణుకుట మోకాళ్ళు పిక్కలు వీటియందు మిక్కిలివేదనగలుగుట ఓకరింత వాంతిఎక్కిళ్ళు ఇట్టిలక్షణములుగల పిటకజ్వరము ప్రజాపీడనపాపము వలన సంభవించునని యెరుంగవలయు. ఈజ్వరమునందు లంఘనముజేయక ప్రకోపకాలమునందలి ద్రాక్షఖర్జూరము ధనియాలు శొంఠి పిప్పలి మిరియాలు లవంగములు వీటినికల్కముచేసి యీకల్కమునందు ధూర్జటీరసము జోగీరసము వీటిని 4 దినములు 3 కాలములయందు సేవింపజేసిన పిటకజ్వరము మానును.

## స్ఫోటకజ్వర లక్షణము.

శ్లో॥ దారుణంజ్వరశోషంచప్రలాపోబహువేదనా । ముద్గబీజసమా
శ్చైవసోఫ్టకాదాహఉత్కటః। తథైవహృదిసన్తాపస్తంద్రా
శోషప్రలాపకః।నిస్సత్వంబలహీనత్వంశ్వాసశ్చైవసవేదనః।
కుక్షిశూలంచాతిసారసూక్ష్మనాడీవివర్ణతా । హాస్యంగీతం
సుప్తినాసీరక్తాక్షిస్రావయేజలమ్ । పూర్వపాపవశాచ్చైవస్ఫో
టకజ్వరసంభవః । దినమేకంచతుర్వారంవరాళంధాన్యజీరకం ।
ద్రాక్షాకల్కంచోష్ణతోయం స్ఫోటకజ్వరనాశకం । తరుణం
త్రిదినంచైవపశ్చాదారోగ్యసంభవః ॥

తా॥ దారుణమగు జ్వరతాపము వదరుట మిగులవేదన పెసలతో సమానమగు కురుపులు మిగుల దాహము హృదయమందుమంట కలవరించుట ప్రలాపము శోష ఆలస్యము నిస్సత్వము బలహీనత వేదనతోగూడిన శ్వాస కుక్షిశూల అతిసారము నాడి సూక్ష్మముగనుండుట వివర్ణము హాస్యము గానము నిద్రలేకయుండుట కన్నులు ఎఱ్ఱగనుండి నీరుకారుట ఇట్టిలక్షణములుగల స్ఫోటకజ్వరము పూర్వపాపవశమువలన నుత్పన్నమగు. లవంగములు ధనియాలు జీలకఱ్ఱ ద్రాక్ష వీటికల్కము ఉష్ణోదకము వీటిని నొకదినమునకు 4 పర్యాయములు సేవించిన స్ఫోటకజ్వరము మానును. ఇది 3 దినములు ప్రకోపముగనుండు పిదప ఆరోగ్యమగు.

## కంపజ్వర లక్షణము.

శ్లో॥ జ్వరోభీమణకంపశ్చసర్వాంగంహ్యతిశీతలమ్ । తథాహిధ్మా
శిరోభారస్స్వల్పస్వేదసముద్భవః । నాడ్యాసూక్ష్మగతిశ్చైవ
గోనేత్రంస్రవతిజీవనమ్। దాహామోహశ్చిరోభ్రమింశ్శ్వాస



శ్చైవసవేదనః । నిస్సత్వంకర్ణఘోషోజిహ్వావదనకంటకః।
అనిద్రాచాతిసారశ్చహ్యుద్గారోవమనాన్వితా । జడత్వంసర్వ
సంధీనాం నిష్ఠూరాతిఃపిష్టవద్భయేత్ । ప్రజాఘ్నోభమహాపాపా
త్కంపజ్వరసముద్భవః। త్రిదినంతరుణంచైవద్విఖాలంచరసౌ
షధం।వరాళంధాన్యకంవహ్నిర్వరుణావల్కలంమిశి। సుదర్శన
రసంచైవహ్యుమామాహేశ్వరోరసః । మహాజోగీరసశ్చైవ
కంపజ్వరనివారకః ॥

తా॥ జ్వరము భయంకరముగువణుకు సర్వాంగములయందలి శీతలము హిధ్మ తలనొప్పి స్వల్పముగ చమటగలుగుట నాడి వొకప్పుడు సూక్ష్మగతి మరియొకప్పుడు వేగగతిగలుగుట కన్నుల నీరుకారుట దాహము మోహము తలదిరుగుట శ్వాస వేదన నిస్సత్తువ చెవులయందు ధ్వనిగలుగుట నాలుక నోరు వీటియందు కురుపులు లేచుట నిద్ర లేకయుండుట అతిసారము ఓకరింతలు సర్వసంధులయందు జడత్వము పిండితోసనముగవుమియుట ఇట్టిలక్షణములుగల కంపజ్వరము ప్రజాఘ్నోభ మహాపాపమువలన జనించునని యెరుంగవలయు. ఇది 3 దినములు ప్రకోపముగనుండు. పిదప లవంగములు ధనియాలు చిత్రమూలము పులిమిడిపట్ట ఓమము వీటియొక్క అనుపానమునందు సుదర్శనరసము ఉమామహేశ్వరరసము మహాజోగీరసము వీటిని 2 కాలములయందు సేవించిన కంపజ్వరము మానును.

## శోభజ్వర లక్షణము.

శ్లో॥ జ్వరశ్చదారుణశ్శీతంశోభస్సర్వాంగసంధిషు । మూర్ధ్నిశ్చచా
త్యంతశూలంచశోషఃకర్ణేకపాలకే । నిస్సత్వంవమనంహిధ్మా
రోమజృంభణశోభకం । ప్రజాపీడనపాపాచ్చ శోభజ్వరసము
ద్భవః।తరుణంపంచరాత్రంచత్రికాలంగ్రంధికంవచా। వ్యోషం
వహ్నిర్మిశీరాస్నాగంధర్వరసముత్తమం। మహాజోగీరసంచైవ
రసంవాతగజాంకుశం । సేవయేద్బుద్ధిమాన్మర్త్యశోభజ్వర
నిబర్హణామ్॥

తా॥ దారుణజ్వరము శీతము సర్వాంగసంధులయందు వాపు తలపోటు చెవులు కపాలము వీటియందు శోష నిస్సత్తువ వమనము నిద్ర గగుర్పాటు శోభ ఇట్టిలక్షణములుగల శోభజ్వరము ప్రజాపీడనపాపమువలన జనించునని యెరుంగవలయు. ఈజ్వరము 5 రాత్రులు ప్రకోపముగనుండు. పిదప పిప్పలిమూలము వస శొంఠి పిప్పలి

రొండి ముల్లుబారియుండుట నిద్రలేకయుండుట కలవరించుట విశేషముగ మాటలాగుట కన్నులు [illegible] వేదన నగుసుతోగూడికొనిన ఘూత్కారము హీనస్వరము శీత[illegible] వణకుట మోకాళ్ళు పిక్కలు వీటియందు మిక్కిలివేదనగలుగుట ఓకరింత వాంతి ఎక్కిళ్ళు ఇట్టిలక్షణములుగల పిటకజ్వరము ప్రజాపీడనపాపము వలన సంభవించునని యెరుంగవలయు. ఈజ్వరమునందు లంఘనముజేయక ప్రకోపకాలమునవదలి ద్రాక్ష ఖర్జూరము ధనియాలు శొంఠి పిప్పలి మిరియాలు లవంగములు వీటినికల్కముచేసి యాకల్కమునందు ధూర్జటీరసము జోగీరసము వీటిని 4 దినములు 2 కాలములయందు సేవింపజేసిన పిటకజ్వరము మానును.

## స్ఫోటకజ్వర లక్షణము.

శ్లో॥ దారుణంజ్వరశోషంచప్రలాపోబహువేదనా । ముద్గబీజసమాశ్చైవస్ఫోటకాదాహఉత్కటః। తథైవహృదిసన్తాపస్తంద్రా శో[illegible]ప్రలాపకః।నిస్సత్వంబలహీనత్వంశ్వాసశ్చైవసవేదనః। కుక్షిశూలంచాతిసారసూక్ష్మనాడీవివర్ణతా । హాస్యంగీతంసుప్తిహానీరక్తాక్షిస్రావయేజలమ్ । పూర్వపాపవశాచ్చైవస్ఫోటకజ్వరసంభవః । దినమేకంచతుర్వారంవరాళంధాన్యజీరకం । ద్రాక్షాకల్కంచోష్ణతోయం స్ఫోటకజ్వరనాశకం । తరుణం త్రిదినంచైవపశ్చాదారోగ్యసంభవః ॥

తా॥ దారుణమగు జ్వరతాపము వదరుట మిగులవేదన పెసలతో సమానమగు కురుపులు మిగుల దాహము హృదయమందుమంట కలవరించుట ప్రలాపము శోష ఆలస్యము నిస్సత్వము బలహీనత వేదనతోగూడిన శ్వాస కుక్షిశూల అతిసారము నాడి సూక్ష్మముగనుండుట వివర్ణము హాస్యము గానము నిద్రలేకయుండుట కన్నులు ఎఱ్ఱగ [illegible]డి నీరుకారుట ఇట్టిలక్షణములుగల స్ఫోటకజ్వరము పూర్వపాపవశమువలన నుత్పన్నమగు. లవంగములు ధనియాలు జీలకర్ర ద్రాక్ష వీటికల్కము ఉష్ణోదకము వీటిని నొకదినమునకు 4 పర్యాయములు సేవించిన స్ఫోటకజ్వరము మానును. ఇది 3 దినములు ప్రకోపముగనుండు పిదప ఆరోగ్యమగు.

## కంపజ్వర లక్షణము.

శ్లో॥ జ్వరోభీషణకంపశ్చసర్వాంగంహ్యతిశీతలమ్ । తథాహిధ్వాశిరోభారస్స్వల్పస్స్వేదసముద్భవః । నాడ్యాసూక్ష్మగతిర్వేగోనేత్రంస్రవతిజీవనమ్। దాహోమోహశ్చశోభ్రమిశ్శ్వాసశ్చైవసవేదనః । నిస్సత్వంకర్ణయోర్ఘోషోజిహ్వావదనకంటకః। అనిద్రాచాతిసారశ్చహ్యుద్గారోవమనాప్లుతా । జడత్వంసర్వసంధీనాం నిష్ఠూతిఃపిష్టవద్భయేత్ । ప్రజాక్షోభమహాపాపాత్కంపజ్వరసముద్భవః। త్రిదినంతరుణంచైవద్వికాలంచరసౌషధం।వరాళంధాన్యకంవహ్నిర్వరుణావల్కలంమిశి। సుదర్శనరసంచైవహ్యుమామాహేశ్వరోరసః । మహాజోగిరసశ్చైవకంపజ్వరనివారకః ॥

తా॥ జ్వరము భయంకరమగువణుకు సర్వాంగములయందలి శీతలము హిధ్మ తలనొప్పి స్వల్పముగ చెమటగలుగుట నాడి యొకప్పుడు సూక్ష్మగతి మరియొకప్పుడు వేగగతిగలుగుట కన్నుల నీరుకారుట దాహము మోహము తలదిరుగుట శ్వాస వేదన నిస్సత్తువ చెవులయందు ధ్వనిగలుగుట నాలుక నోరు వీటియందు కురుపులు లేచుట నిద్రలేకయుండుట అతిసారము ఓకరింతలు సర్వసంధులయందు జడత్వము పిండితోసమముగవుమియుట ఇట్టిలక్షణములుగల కంపజ్వరము ప్రజాక్షోభ మహాపాపమువలన జనించునని యెరుంగవలయు. ఇది 3 దినములు ప్రకోపముగనుండు. పిదప లవంగములు ధనియాలు చిత్రమూలము వులిమిడిపట్ట ఓమము వీటియొక్క అనుపానమునందు సుదర్శనరసము ఉమామహేశ్వరరసము మహాజోగీరసము వీటిని 2 కాలములయందు సేవించిన కంపజ్వరము మానును.

## శోభజ్వర లక్షణము.

శ్లో॥ జ్వరశ్చదారుణశ్శీతంశోభస్సర్వాంగసంధిషు । మూర్ధ్నిచాత్యంతశూలంచశోషఃకర్ణేకపాలకే । నిస్సత్వంవమసంహిధ్మారోమజృంభణశోభకం । ప్రజాపీడనపాపాశ్చ శోభజ్వరసముద్భవః।తరుణంపంచరాత్రంచత్రికాలంగ్రంధికంవచా।వ్యోషంవహ్నిర్మిసీరాస్నాగంధర్వరసముత్తమం। మహాజోగిరసంచైవరసంవాతగజాంకుశం । సేవయేద్బుద్ధిమాన్మర్త్యశ్శోభజ్వరనిబర్హణమ్॥

తా॥ దారుణజ్వరము శీతము సర్వాంగసంధులయందు వాపు తలపోటు చెవులు కపాలము వీటియందు శోష నిస్సత్తువ వమనము నిద్ర గగుర్పాటు శోభ ఇట్టిలక్షణములుగల శోభజ్వరము ప్రజాపీడనపాపమువలన జనించునని యెరుంగవలయు. ఈజ్వరము 5 రాత్రులు ప్రకోపముగనుండు. పిదప పిప్పలిమూలము వస శొంఠి పిప్పలి

మిరియాలు చిత్రమూలము ఓమము సన్నరాష్ట్ర వీటిని చూర్ణముచేసి యీయనుపానమునందు గంధర్వరసము మహాజోగిరసము వాతగజాంకుశము వీటిని 3 కాలములయందు సేవించిన నివర్తించు.

## ఆనాహజ్వర లక్షణము.

శ్లో॥ ఆనాహామలబద్ధంచమందాగ్నిర్మలశూలకమ్ । జ్వరశ్శీతం
శిరోభారఃకపాలేఘోషవృత్కటః। చాపల్యంచంచలానాడీహ్యా
తిసూక్ష్మాచవేగతః।పిపాసాకంఠశోషశ్చబలహాన్యతిభారకమ్।
పాండువర్ణశ్చరక్తాక్షిసర్వదారోమజృంభణం । మూత్రంము
హుర్ముహుర్వేగాత్పూర్వపాపాచ్చసంభవః । లంఘనంపంచ
రాత్రంచతతఃకుర్యాచ్చికిత్సితమ్ । త్రికాలంసేవయేత్ స్తన్య
మాక్షికేవ్యోషగంధికమ్ । సుదర్శనరసంవైశ్వానరంచరసభూ
పతిః।ఉమామాహేశ్వరంచైవధూర్జటీరసమేవచ।ఆనాహజ్వర
నాశస్స్యాజ్జీవేద్వర్షశతంనరః ॥

తా॥ కడుపుబ్బుట మలబద్ధము అగ్నిమాంద్యము మలశూల జ్వరము శీతము తలనొప్పి కపాలమందు విశేషధ్వని చాపల్యము నాడి మిక్కిలి చంచలముగను అతిసూక్ష్మముగను అతివేగముగను నడుచుట దప్పి కంఠము యెండుట బలహీనత శరీరము అతిబరువుగనుండుట శరీరము తెల్లగనుండుట కన్నులు యెఱ్ఱగనుండుట ఎల్లప్పుడు గగుర్పొడుచుట మూత్రము మాటిమాటికి నతివేగముగ వెడలుట ఇట్టిలక్షణములుగల ఆనాహజ్వరము ప్రజాపీడనమహాపాపమువలన సంభవించునని యెఱుంగవలయు. నీజ్వరమునకు 5 దినములులంఘనముజేయవలయు. పిదప శొంఠి పిప్పలి మరియాలు వీటిని చూర్ణముజేసి అందు తేనెగాని చనుబాలుగాని చేర్చి యీయనుపానమునందు సుదర్శనరసము వైశ్వానరరసము భూపతిరసము ఉమామహేశ్వరరసము ధూర్జటీరసము వీటిని 3 కాలములయందు సేవించిన ఆనాహజ్వరము మానును. ఆరోగి 100 సంవత్సరములు జీవించు.

## త్రికాలజ్వర లక్షణము.

శ్లో॥ ప్రాతఃకాలేచమధ్యాహ్నేసాయాహ్నేశీతలజ్వరః । ప్రలాపో
దంతవికటంహాస్యంగీతవిరూపతా । ముఖంకుంకుమసంకాశం
నిస్సత్త్వంస్వరహీనతా । తంద్రానిద్రాతథాదాహాజిహ్వా



వదనకంటకం । మూర్ఛాచాతిశ్రమశ్చైవశోషశ్శ్వాసోద్ధృతి
స్తథా।హిక్కాకఫఃకర్ణమూలంగ్రహణీహ్యాతిసారకః । ప్రజా
పీడనపాపాచ్చత్రికాలజ్వరసంభవః । తరుణంచతుర్వారాణ్
త్రికాలందేయమౌషధం । వరాళంవరుణోవృద్ధదారువృషసుజీ
కరమ్।జాతీఫలంజాతిపత్రంత్రిఫలామోచమోదకమ్ । కల్కం
పిబేద్విశేషేణధూర్జటింపర్పటీరసం । ఉమామాహేశ్వరంసూ
తంత్రికాలజ్వరనాశకమ్॥

తా॥ ప్రాతఃకాలము మధ్యాహ్నము సాయంకాలము వీట్లయందు చలిజ్వరము కలవరించుట పండ్లుకొఱుకుట హాస్యము గానము వైరూప్యము ముఖము కుంకమువలె నెఱ్ఱగనుండుట నిస్సత్త్వ హీనస్వరము తంద్ర నిద్రలేకపోవుట దాహము నాలుక నోరు ఇవి ముల్లుబారియుండుట మూర్ఛ శోష అతిశ్రమ శ్వాస ఎక్కిళ్ళు కఫము కర్ణమూలము గ్రహణి అతిసారము ఇట్టిలక్షణములుగల త్రికాలజ్వరము ప్రజాపీడనపాపమువలన జనించునని యెఱుంగవలయు. ఇది 4 దినములు ప్రకోపముగనుండు. లవంగములు ఉలిమిడిపట్ట వృద్ధదారు వృషభకము జీలకఱ్ఱ జాతీఫలము జాపత్రి కరక తాడి యుసిరికలు లంవగపట్ట మునగపట్ట వీటిని కల్కముచేసి యీయనుపానమునందు ధూర్జటీరసము పర్పటీరసము ఉమామహేశ్వరరసము వీటిని 3 కాలములయందు 4 దినములు ప్రకోపకాలమునందే సేవించిన నివర్తియగు.

## సన్నిపాతజ్వర లక్షణము.

శ్లో॥ జ్వరోభీషణదాహశ్చనాడీసూక్ష్మగతిస్తథా । స్వేదశ్శీతంచ
సర్వాంగంపిపాసాకంఠకంటకమ్ । హీనస్వరోబుద్ధిహానిర్హాస్యం
దుర్భాషణంతథా । స్వల్పశ్రుతిఃకర్ణపాదః స్తంభాఘోషఃకపా
లకే।నిస్సత్త్వమంగజడతాసర్వసంధిషుమారతః । రక్తాక్షీకంట
కాజిహ్వామూర్ఛాశోషశ్రమస్తథా । పూర్వపాపానుసారాశ్చ
సన్నిపాతజ్వరోద్భవః । శిరోభ్రమణశూలంచప్రలాపశ్శ్వాస
కాసకౌ।తరుణంచైకరాత్రంచచతుర్వారందినేదినే। ఆర్ద్రక
ద్రవసంయుక్తఉమామాహేశ్వరోరసః । ధూర్జటీరససంయుక్తో
సో వాతగజాంకుశః।గంధర్వరసయుక్తశ్చసన్నిపాతజ్వరాపహః॥

తా॥ జ్వరము భయంకరమగుదాహము నాడికి సూక్ష్మగమనము చమట సర్వాంగ శీతము దప్పి కంఠమునందు ముల్లుబారియుండుట హీనస్వరము బుద్ధిశూన్యత హాస్యము దుర్భాష లాడుట చెవులు మందముగవినుట చెవులయందు ధ్వనిగలుగుట తంద్ర కపాలమునందు నాదముగలుగుట నిస్సత్తువ సర్వావయవములు జడముగనుండుట సర్వసంధులయందు వాతము కన్నులుఎఱ్ఱగనుండుట నాలుక ముల్లుబారియుండుట మూర్ఛ శోష శ్రమ తలదిరుగుట శూలవదరుట పుబ్బసము దగ్గు ఇట్టిలక్షణములుగల సన్నిపాతజ్వరము పూర్వపాపవశమువలన సంభవించునని యెఱుంగవలయు. ఈజ్వరము 1 దినము ప్రకోపముగనుండు. పిదప అల్లపురసమునందు ఉమామహేశ్వర రసము ధూర్జటీరసము వాతగజాంకుశము గంధర్వరసము వీటిని దినము 1 కి 4 వర్తులు సేవించిన సన్నిపాతజ్వరము మానును.

## పురాణజ్వర లక్షణము.

శ్లో॥ జ్వరశ్శుష్కంసత్వహానిఃకాసశ్శ్వాసఃకఫోద్భవః।శిరోభ్రమణ
శూలంచమందాగ్నిర్మలశోషణం । అన్నద్వేషోహ్యజీర్ణత్వ
మరుచిర్వీర్యనాశనం । శోభస్సర్వాంగభారశ్చశైథిల్యంకఫ
మ్మారుతం।పూర్వపాపానుసారేణపురాణజ్వరసంభవః । వరా
ళాదిమహాచూర్ణంపంచామృతసుపర్పటీ।మండూరంరససిందూ
రంపురాణజ్వరనాశకమ్ ॥

తా॥ జ్వరము చిక్కిపోవుట బలహీనము కాస శ్వాస కఫము తలదిరుగుట శూల అగ్నిమాంద్యము మలము శోషించుట అన్నద్వేషము అజీర్ణము అరుచి వీర్యనాశనము సర్వాంగములయందు శోఫ శరీరము బరువుగనుండుట సర్వాంగశైథిల్యము కఫము వాతము ఇట్టిలక్షణములుగల పురాణజ్వరము పూర్వపాపవశముచే సంభవించునని యెఱుంగవలయు. మహాలవంగాదిచూర్ణమునందు పంచామృతరసము పర్పటీరసము మండూరము రససిందూరము వీటినిజేర్చి సేవించిన పురాణజ్వరము మానును.

## శుష్కజ్వర లక్షణము.

శ్లో॥ భీమజ్వరోమహాతాపశ్శిరోక్షివేదనాభ్రమః। శుష్కాంగంశీత
లంస్వేదఃప్రలాపోదన్తఖాటకమ్ । జడత్వంసర్వగాత్రాణామా
నాహశ్చాగ్నిమాంద్యకమ్ । పులకశ్చర్మధాతోశ్చప్రవేపస్సు
ప్తశూన్యతా।తంద్రాదిగుణసంప్రాప్తిర్దుర్భాషాక్రోధసంభవః।
పూర్వపాపానుసారేణశుష్కజ్వరసముద్భవః । తరుణంశూన్య



తాంయాయాత్ధూర్జటీరసమిశ్రితమ్ । పంచామృతంపర్ప
టీంచహ్యశ్వగంధాదిచూర్ణకమ్।మాక్షికైర్మిశ్రితంనిత్యంసేవ
యేద్బుద్ధిమాన్నరః।శుష్కజ్వరహారంచైవజీవేద్వర్షశతంనరః ॥

తా॥ భయంకరమగుజ్వరము మిగులతాపము శిరస్సు కన్నులు వీటియందు వేదన భ్రమ శరీరము శుష్కించుట శీతలము చెమట వదరుట పండ్లుకొరుకుట సర్వావయవములయందు జడత్వము కడుపుబ్బుట అగ్నిమాంద్యము గగుర్పొడుచుట శరీరమునందు చర్మమంటుకొనుట నిద్రలేకపోవుట తంద్ర మొదలగు గుణములుగలుగుట దుర్భాషలాడుట క్రోధము ఇట్టిలక్షణములుగల శుష్కజ్వరము పూర్వపాపమువలన సంభవించునని తెలిసికొనవలయు. అశ్వగంధాదిచూర్ణమునందు ధూర్జటీరసము పంచామృతరసము పర్పటీరసము వీటిని తేనెతోగలిపి పుచ్చుకొనిన శుష్కజ్వరము ప్రకోపకాలమునందే నివర్తించుటయేగాక రోగి 100 సంవత్సరములు జీవించు.

## ఏకాహికజ్వర లక్షణము.

శ్లో॥ జ్వరోతిదారుణశ్చైవ దాహోమోహశ్శిరోవ్యథా । ప్రలా
పోబహుదుర్భాషాహ్యుద్గారోవమనంసదా ॥ హిధ్మాశ్శ్వాస
శిరోభ్రంశస్సత్వహానిఃపిపాసుతా। ఏకరాత్రమతిక్రమ్యాజ్వర
శ్శితోమహాద్భుతః। పూర్వజన్మకృతాత్పాపాదేకాహికజ్వరో
ద్భవః । ఉపవాసద్వయంకార్యమౌషధంహ్యుపచారతః ॥
వరాళంగ్రంధికంపత్రంజోగీరససుభూపతీ ॥ వైష్ణవీరసనామాచ
హ్యేకాహజ్వరనాశకః ॥

తా॥ దారుణమగుజ్వరము దాహముమోహము తలనొప్పి వదరుట విశేషదుర్భాషలాడుట ఓకరింత వమనము హిధ్మ శ్వాస తలదిరుగుట బలహీనత దప్పి 1 రాత్రి అతిక్రమించిన అద్భుతమగుజ్వరము యిట్టిలక్షణములుగల ఏకాహికజ్వరము పూర్వపాపమువలన జనించునని యెఱుంగవలయు. ఈజ్వరమునకు 2 దినములు ఉపచారపూర్వకముగ లంఘనముచేయించి పిదప ఔషధములనివ్వవలయు. లవంగములు మోడి లవంగపత్రి యీఅనుపానమునందు జోగీరసము భూపతిరసము వైష్ణవీరసము వీటిని సేవింపజేసిన ఏకాహికజ్వరము మానును.

## ద్వ్యాహికజ్వర లక్షణము.

శ్లో॥ జ్వరోరాత్రోమహాశీత మతిక్రమ్యద్విరాత్రకం। దాహోమో
హశ్శిరోభారఃపిపాసాస్వేదఉత్కటః। ఉద్గారోవమనంహిధ్మా

హ్యక్ష్ణోశ్చభ్రమవేదనమ్ । సన్తాపఃకరపాదేచసుప్తిహానిర్బల
క్షయః । నిష్ఠ్యూతిః ఫేనయుక్తాచకరపాదంచశీతలమ్ । పూర్వ
పాపానుసారాచ్చ ద్వ్యాహికజ్వరసంభవః । తరుణంశూన్య
తాంయాయాత్ భూపతీరసఉత్తమః।జోగీరసపాత్రకంచద్వ్యా
హికంతుజ్వరంహరేత్ ॥

తా॥ 2 రాత్రులను అతిక్రమించి రౌద్రమగుజ్వరమువచ్చుట మిగుల శీతము దాహము మోహము తలబరువు దప్పి మిగులచమట ఒకరింత వాంతి హిద్మ కన్నులు తిరుగుట నొప్పియు కరములు పాదములు వీటియందు సంతాపము నిద్రలేక యుండుట బలహీనత నురుగుతోటివుమియుట కరపాదశీతము ఇట్టిలక్షణములుగల ద్వ్యాహిక జ్వరము పూర్వపాపవశము వలన జనించునని తెలిసికొనవలయు. భూపతీరసము జోగీరసము వీటిని అనుపానముతో ప్రకోపకాలమునందే సేవించిన ఈ జ్వరము నివర్తించును

త్ర్యాహికజ్వర లక్షణము.

శ్లో॥ జ్వరోఘోరోమహాశీతిమతిక్రమ్యత్రిరాత్రకమ్ । రోదనంకంపి
తంచాంగందాహోమోహశ్శ్రమస్తథా । నిస్సత్వశుష్క
తాంగానాం నేత్రతోయంస్రవస్సదా । అరుచిశ్చాగ్నిమా
న్ద్యంచజడత్వంసర్వసంధిషు । అజీర్ణారుచివిష్టంభ మన్నద్వేష
సథైవచ । శ్వాసఃకఫోమహాశోషః పూర్వపాపానుసారతః ।
త్రాహికజ్వరఉత్పన్నః పీడయేన్నిత్యదుఃఖితమ్। ద్విజద్రవ్యాప
హరణా చ్చిరకాలంచపీడయేత్ ॥ తరుణంచైకరాత్రంచశీత
భూపతిమిశ్రితం । గంధర్వరసవిఖ్యాతంమహాజోగీరసంతథా।
మాక్షికేసేవయేన్నిత్యంత్రిరాత్రజ్వరనాశకమ్ ॥

తా॥ 3 రాత్రులుగడచినపిదప భయంకరమగు గొప్ప శీతజ్వరము రోదనము శరీరమునకు వణుకు దాహము మోహము శ్రమ నిస్సత్తువ అవయవములు శుష్కించుట కన్నులయందెల్లప్పుడు నీరుకారుట అరుచి అగ్నిమాంద్యము సర్వసంధులయందు జడత్వము అజీర్ణము ఇష్టములేకయుండుట విష్టంభము అన్నద్వేషము శ్వాస కఫము మిక్కిలి శుష్కించుట ఇట్టిలక్షణములుగల త్ర్యాహికజ్వరము బ్రాహ్మణద్రవ్యాపహారరూపమగు పూర్వపాపవశముచే జనించునని తెలియవలయు. జ్వరారంభమునందొకదినము ప్రకోపించుటయేగాక బహుకాలము నిత్యముపీడించు. శీతభూపతిరసము గంధర్వరసము మహాజోగీరసము తేనెతోజేర్చి సేవించిన త్ర్యాహికజ్వరము నశించు.



చాతుర్థికజ్వర లక్షణము.

శ్లో॥ దివసాంశ్చతురోరాత్రీరతిక్రమ్యజ్వరోద్భవః । శైథిల్యందారు
ణంశీతందాహోమూర్ఛాతిశోషణమ్ । శుష్కాంగంమూ
ర్ధ్నిశూలంచహృద్గ్రాహోహిధ్మికాద్రవమ్ । శీతలంకరపాదంచ
హ్యగ్నిమాంద్యమరోచకమ్ । అన్నద్వేషోహ్యజీర్ణత్వంశ్వాస
శ్లేష్మాశిరోభ్రమః । పూర్వపాపానుసారాచ్చచాతుర్థజ్వర
సమ్భవః । ద్వికాలంమాక్షికంచైవవరాళంశర్కరాయుతం।
జోగీరసోవైష్ణవీచరసభూపతినామకః । చాతుర్థికజ్వరంహన్తి
నాత్రకార్యావిచారణా ॥

తా॥ 4 అహోరాత్రములతిక్రమించి జ్వరమువచ్చుట అంగశైథిల్యము మిగుల చలి దాహము మూర్ఛ మిక్కిలి యింద్రియశోష శరీరము శుష్కించుట కపాలము పోటు ఒకరింత హిధ్మ నాలుక ద్రవములేకయుండుట కరపాదశీతలము అగ్నిమాంద్యము అరోచకము అన్నద్వేషము అజీర్ణము శ్వాస శ్లేష్మము తలదిరుగుట ఇట్టిలక్షణములుగల చాతుర్థికజ్వరము పూర్వపాపవశమువలన జనించునని యెరుంగవలయు. లవంగములు చూర్ణమునందు శర్కరకలిపి తేనెచేర్చి యీయనుపానమునందు జోగీరసము వైష్ణవీరసము రసభూపతి వీటిని సేవింపజేసిన చాతుర్థికజ్వరము మానును. సందేహమువలదు.

పంచాహికజ్వర లక్షణము.

శ్లో॥ జ్వరాదాదారుణంశీతంవిహాయదినపంచకమ్ । దాహోమూ
ర్ఛాశ్రమశ్చైవశ్వాసశ్లేష్మాహ్యనిద్రతా । శుష్కాంగం
సత్వహీనత్వం శీతలంకంపమారుతః । శిరోక్షివేదనాత్యంత
మస్తద్దాహశ్శిరోభ్రమః ॥ ఆధ్మానంచాగ్నిమాద్యంచహ్యన్న
ద్వేషోహ్యజీర్ణకమ్ । శోభశూలాతిసారంచ పూర్వపాపాను
సారతఃపంచాహికజ్వరోత్పత్తిర్మాసంమాస ద్వయంసదా ।
లక్ష్మీనారాయణంలేహ్యంపంచామృతరసస్తథా ॥ పర్పటీరస

నామాచరసోభూపతిరేవచ। మహాజోగీరసశ్చైవపంచాహిక
జ్వరంహరేత్ ॥

తా॥ 5 రాత్రులు గడచినపిదప మిగుల చలితోగూడ జ్వరము దాహము మూర్ఛ శ్రమ శ్వాస కఫము నిద్రలేకపోవుట శరీరము శుష్కించుట బలహీనత శీతలము కం: వాతము శిరస్సు నేత్రములు వీటియందునొప్పి అంతర్దాహము తలదిరెగుట కడుపుబ్బు అగ్నిమాంద్యము అన్నద్వేషము అజీర్ణము శోభ శూల అతిసారము ఇట్టిలక్షణములగల పంచాహికజ్వరము పూర్వపాపవశమువలన జనించునని యెఱుంగవలయు. లక్ష్మీనారాయణలేహ్యము పంచామృతరసము పర్పటీరసము భూపతీరసము జోగీరసము 1 మాసము లేక 2 మాసములుగాని సేవించిన పంచాహికజ్వరము మానును.

## పక్షాంతజ్వర లక్షణము.

శ్లో॥ పక్షాంతేచజ్వరశ్శీతం దాహోమోహశ్శిరోవ్యథా । మందా
గ్నిర్మలబద్ధంచహ్యజీర్ణారుచికామిలాః ॥ పాండుశోభశ్చశు
ష్కాంగంనిస్సత్వంకాంతిహీనతా । సర్వాంగంపీతవర్ణంచనఖే
నేత్రేచపీతిమా ॥ ప్రజాపీడనపాపాచ్చ పక్షాంతకజ్వరోద్భవః ।
ద్వికాలంచతురోమాసాన్ సుదర్శనరసాయనమ్ ॥ పర్పటీధూ
ర్జటిశ్చైవజోగీరససమాహ్వయః । మాక్షికేనచసంయుక్తః
పక్షాంతకజ్వరంహరేత్ ॥

తా॥ 15 దినములుగడచినపిదప జ్వరము శీతము దాహము మోహము తలనొప్పి అగ్నిమాంద్యము మలబద్ధము అజీర్ణము అరుచి కామిల పాండువు వాపు శరీరము శుష్కించుట నిస్సత్త్వ కాంతిహీనత సర్వావయవములయందు పసిమి గోళ్ళు కన్నులు యివి పచ్చగనుండుట యిట్టిలక్షణములుగల పక్షాంతకజ్వరము ప్రజాపీడనపాపమువలన సంభవించునని యెఱుంగవలయు. సుదర్శనరసాయనము పర్పటీరసము ధూర్జటీరసము జోగీరసము వీటిని తేనెతోటి 4 మాసములు 2 కాలములయందు సేవించిన పక్షాంతికజ్వరము మానును.

## మాసాంతజ్వర లక్షణము.

శ్లో॥ మాసాంతేచజ్వరశ్శీతం దాహసన్తాపమూర్ఛనాః । శిరోభార
శ్శిరోభ్రాంతిశ్శ్వాసశ్శ్లేష్మాబలాత్సతా। అజీర్ణారుచివిష్టంభా
అన్నద్వేషశ్శిరోభ్రమః । అక్షికర్ణేచశూలంచ పీనసోనేత్రవా



హికా । పూర్వపాపానుసారాచ్చమాసాంతకజ్వరోద్భవః ।
ద్వికాలంచతురోమాసాన్ కాకజంఘారసాయనమ్ । ధూర్జటీ
రసనామాచపంచామృతరసాయనమ్ । మహాజోగీరసశ్చైవ
మాసాంతకజ్వరంహరేత్ ॥

తా॥ మాసము గడచినపిదప జ్వరము చలి దాహము సంతాపము మూర్ఛ తలనొప్పి తలద్రేలబడుట శ్వాస కఫము బలహీనత అజీర్ణము అరుచి మలబద్ధము అన్నద్వేషము తలదిరుగుట కన్నులు చెవులు వీటియందు శూల పీనస నేత్రములు నీరుకారి పుశికట్టుట ఇట్టిలక్షణములుగల మాసాంతజ్వరము పూర్వపాపవశమువలన జనించునని యెఱుంగవలయు. కాకజంఘారసాయనము ధూర్జటీగసము పంచామృతరసాయనము జోగీరసము వీటిని 4 మాసములు అనుపానసహితముగ 2 కాలములయందు సేవించిన మాసాంతకజ్వరము మానును.

## వర్షాంతికజ్వర లక్షణము.

శ్లో॥ వర్షాంతేచభవేచ్ఛీతం జ్వరోదాహశ్శిరోవ్యథా । కర్ణేకపాలే
నాసాయాం భృశంసాగరఘోషకః । శుష్కాంగంసత్వహీన
త్వంసంధిశూలాతిశోభకమ్।అగ్నిమాన్ద్యమజీర్ణత్వమన్నద్వే
షోహ్యరోచకమ్ । నేత్రంస్రవతితోయంచసప్తధాతుసుశోష
ణం।హిధ్మాశోషశ్రమశ్చైవజిహ్వావదనతిక్తతా । ప్రజాపీడన
పాపాచ్చసంవత్సరజ్వరోద్భవః । ద్వికాలంపంచమాసాంశ్చ
సుదర్శనరసాయనం। ఉమామాహేశ్వరంసూతంపంచామృత
సుపర్పటి । మహారాజమృగాంకంచ జోగీరససమాయుతం ।
సేవయేద్బుద్ధిమాంశ్చైవవర్షాంతికజ్వరంహరేత్ ॥

తా॥ సంవత్సరముగడచినపిదప చలిజ్వరము దాహము తలనొప్పి చెవులు కపాలము ముక్కు వీటియందు సాగరపు ధ్వనివంటి ధ్వనిగలుగుట శరీరముశుష్కించుట నిస్సత్తువ కీళ్ళయందు శూల వాపు ఇవిగలుగుట అగ్నిమాంద్యము అజీర్ణము అన్నద్వేషము అరుచి కన్నులయందు నీరుకారుట సప్తధాతువులు శోషించుట హిధ్మ శోష శరీరము శుష్కించుట శ్రమ నోరు నాలుక ఇవిచేదుగనుండుట ఇట్టిలక్షణములుగల సంవత్సరజ్వరము ప్రజాపీడనపాపమువలన జనించునని తెలిసికొనవలయు. సుదర్శనరసాయనము ఉమామహేశ్వరరసము పంచామృతరసము పర్పటీరసము మహారాజ

మృగాంకము జోగీరసము వీటిని 5 మాసములు 2 కాలములయందు అనుపానయుక్తముగ సేవింపజేసిన వర్షాంతకజ్వరము మానును.

శ్లో॥ యదిదంవైద్యశాస్త్రోక్తంజ్ఞాత్వాతుప్రథమంభిషక్ ।
తతోరోగనిదానంచకుర్యాత్సమ్యక్చికిత్సితమ్ ॥

తా॥ ఈవైద్యశాస్త్రసిద్ధాంతమును రోగనిదానమునుయెరిగి వైద్యులైనవారు చికిత్సజేయవలయు.

## వాతజ్వరకషాయము.

శ్లో॥ అతఃపరంప్రవక్ష్యామికషాయంభిషజోత్తమాః ।
శ్రీఖండమమృతాముస్తానాగరంచదురాలభా ।
క్వాథోవాతజ్వరంహన్తిరామేషురివరావణం ॥

తా॥ మంచిగంధము తిప్పతీగ తుంగముస్తలు శొంఠి తెగడ దూలగొండివేళ్లు వీటిని సమభాగములుగవైచి కషాయముకాచియిచ్చిన వాతజ్వరముమానును.

శ్లో॥ ఉరుబూకఃస్థిరాశొంఠీతక్కోలీహంసపాదికా ।
క్వాథోవాతజ్వరంహన్తిరామేషురివరావణం ।

తా॥ ఆముదపువేళ్లు కోలపొన్నవేళ్ళు శొంఠి తక్కోలవేళ్ళు హంసపాదివేళ్ళు వీటిని సమాంశములుగవైచి కషాయముబెట్టి అష్టభాగావశేషముగ దించి ఇచ్చిన వాతజ్వరము నివర్తించును.

## వాతజ్వరమునకు గుడూచ్యాది కషాయము.

శ్లో॥ గుడూచీపిప్పలీమూలనాగరైఃపాచితంశృతం ।
దద్యాద్వాతజ్వరేపూర్ణలింగేసప్తచవాసరాన్ ॥

తా॥ తిప్పతీగె మోడి శొంఠి వీటినికషాయముబెట్టి వాతజ్వరముప్రకోపముగ నున్నపుడు 7 దివసంబులుయిచ్చిన వాతజ్వరము నివారించును.

శ్లో॥ గుడూచీశారిబాద్రాక్షాశతపుష్పాపునర్నవా ।
సగుడోయఃకషాయశ్చవాతజ్వరనివారణః ॥

తా॥ తిప్పతీగె గూడపాలవలుపు ద్రాక్ష సదాప తెల్లగలిజేరు వీటిని కషాయము పెట్టి ఆకషాయమునందు బెల్లముచేర్చియిచ్చిన వాతజ్వరము మానును.



శ్లో॥ ద్రాక్షాగుడూచికాశ్మర్యస్త్రాయమాణాసశారిబా ।
నిష్కాథశ్చాపిచవ్యస్యవాతజ్వరంహరఃపరం ॥

తా॥ ద్రాక్ష తిప్పతీగె గుమ్మడి కలుగ్రానుగ గూడపాలవలుపు చవ్యము వీటిని కషాయముపెట్టియిచ్చిన వాతజ్వరము మానును.

శ్లో॥ అమృతానాగరంచైవధాన్యకంబిల్వమూలకం ।
ఏతేషాంగుడసంయుక్తఃక్వాథోవాతజ్వరంహరేత్ ॥

తా॥ తిప్పతీగె శొంఠి ధనియాలు మారేడువేళ్ళు వీటిని కషాయముపెట్టి ఈకషాయమునందు బెల్లముచేర్చి పుచ్చుకొనిన వాతజ్వరము మానును.

శ్లో॥ పిప్పలీశారిబాద్రాక్షాశతపుష్పానురేణుకైః ।
కృతఃకషాయస్సగుడశ్శీఘ్రంవాతజ్వరాపహః ॥

తా॥ పిప్పలి సుగంధపాలవలుపు ద్రాక్ష సదాప రేణుకలు వీటినికషాయము కాచి ఆకషాయమును గుడసహితముగ పుచ్చుకొనిన వాతజ్వరము మానును.

శ్లో॥ శాలిపర్ణీబలాద్రాక్షాగుడూచీశారిబాతథా ।
ఆసాంక్వాథంపిబేత్కోష్ణంతీవ్రవాతజ్వరచ్ఛిదం ॥

తా॥ అడవిగంజాయిఆకు చిట్టాముట్టి ద్రాక్ష తిప్పతీగ సుగంధపాలవలుపు వీటిని కషాయముపెట్టి పుచ్చుకొనిన తీవ్రమగు వాతజ్వరమునశించు.

శ్లో॥ కాశ్మరీశారిబాద్రాక్షాత్రాయమాణామృతాభవః ।
కషాయస్సగుడఃపీతోవాతజ్వరవినాశనః ॥

తా॥ నేలగుమ్మడుగడ్డ సుగంధపాలవలుపు ద్రాక్ష కలుక్రానుగ తిప్పతీగ వీటిని కషాయముపెట్టి అందుబెల్లమువైచియిచ్చిన వాతజ్వరములు తొలంగు.

శ్లో॥ ధాతకీబదరీక్షుద్రాబలాశుంఠీహారీతకీ।
గజేంద్రసింహావచ్చీఘ్రంక్వాథోవాతజ్వరంహరేత్ ॥

తా॥ ఆరెవేళ్ళు వాకుడువేళ్ళు ముత్తవపులగవేళ్ళు శొంఠి కరక్కాయవలుపు వీటిని సమభాగములుగ కషాయముపెట్టి యిచ్చిన వాతజ్వరము మానును.

శ్లో॥ జయంతీత్రిఫలాకన్యావిష్ణుక్రాంతాచనాగరం ।
వాతజ్వరంనిహంత్యేవక్వాథపిప్పలిమిశ్రితః ॥

తా॥ తక్కలివేళ్ళు త్రిఫలములు దుష్టుపువేళ్ళు విష్ణుక్రాంత శొంఠి వీటిని సమభాగములుగ కషాయము పెట్టి అందు పిప్పలి చూర్ణము చేర్చి యిచ్చిన వాతజ్వరములు నశించు.

శ్లో॥ వటప్రరోహాఃకేశాంబుమహానీలీజయానిశా ।
శుంఠీబిభీతకఫలంక్వాథోవాతజ్వరాపహః ॥

తా॥ మఱ్ఱివూడలు కురువేరు నీలివేరు తక్కలివేరు పసపు శొంఠి తాడికాయలు వీటిని సమముగవైచి కషాయము పెట్టి పుచ్చుకొనిన వాతజ్వరములు నశించు.

శ్లో॥ రాస్నారగ్వధదేవదారుమధుకంద్రాక్షాకణారేణుకాః ।
త్రాయంతీకలశీపునర్నవచవామాంసీతాహ్వాఘనాః ।
కాశ్మర్యామయశారిబామధురసాధాన్యాకవట్యాలకైః ।
శొంఠీచక్వథితంసితామధుయుతంవాతజ్వరఘ్నంపయః ॥

తా॥ దుంపరాస్న రేలచెక్క దేవదారు అతిమధురము ద్రాక్ష పిప్పలి రేణుకలు కాలుగ్రచ్చ సుగంధపాల తెల్లగలిజేరు వస జటామాంసి సదాప తుంగముస్తెలు నేలగుమ్మడు కోష్టు గూడపాల ఇప్పబంక ధనియాలు మఱ్ఱిపూడలు నీలివేళ్ళు శొంఠి వీటిని కషాయము పెట్టి అందు తేనె చక్కెరచేర్చి పుచ్చుకొనిన వాతజ్వరము మానును.

## పైత్యజ్వరకషాయము.

శ్లో॥ ఆరణ్యముద్గజలదకేశాహ్వామృతనాగరం ।
ద్విబలాజీరకంక్వాథంపిబేత్పైత్యజ్వరాపహం ॥

తా॥ అడవిపెసర తుంగముస్తెలు కురువేరు తిప్పతీగ శొంఠి చిన్నముత్తవపులగ పెద్దముత్తవపులగ జీలకఱ్ఱ వీటిని సమాంశములుగవైచి కషాయముగాచి ఇచ్చిన పైత్యజ్వరము నశించు.

శ్లో॥ పర్పటోవాసకస్తిక్తఃకైరాతోధన్వయాసకః ।
ప్రియంగుశ్చకృతఃక్వాథఏషాంశర్కరయాయుతః ।
పిపాసాదాహపిత్తాస్రయుతంపిత్తజ్వరంజయేత్ ॥

తా॥ పర్పాటకము అడ్డసరము కటుకరోహిణి సీమనేలవేము దురదగొండివేరు ప్రేంకణపువేరు వీటినికషాయము పెట్టి అందు శర్కరవైచిపుచ్చుకొనిన దప్పి తాపము పిత్తరక్తము వీటితోయుక్తమగు పిత్తజ్వరము నివారించు.



శ్లో॥ ఏకేపర్పటకంశ్రేష్ఠంసపటోలంచచందనం ।
పిత్తజ్వరహరంశ్రేష్ఠంనింబంసోదీచ్యనాగరమ్ ॥

తా॥ పర్పాటకముమాత్రమైనను లేకచేదుపొట్ల చందనముచేర్చిగాని లేకవేపయీనలు కురువేరు శొంఠి వీటినన్నియుచేర్చిగాని కషాయము పెట్టి పుచ్చుకొనిన పిత్తజ్వరము హరించునని మతభేదములుగ వచించెదరు.

శ్లో॥ సపర్పటామృతాధాత్రీక్వాథఃపిత్తజ్వరంహరేత్ ।
శర్కరామధుసంయుక్తఃపీతశ్శీఘ్రంనసంశయః ॥

తా॥ పర్పాటకము తిప్పతీగె వుసిరికెవలుపు వీటిని కషాయముకాచి అందు శర్కర తేనెచేర్చి పుచ్చుకొనిన పిత్తజ్వరము మానును.

శ్లో॥ ఖర్జూరశ్చందనద్రాక్షామలకామృతసంయుతః ।
తృష్ణాదాహజ్వరంహంతిఏతత్ఖర్జూరపంచకం ॥

తా॥ ఖర్జూరము చందనము ద్రాక్ష ఉసిరికెవలుపు తిప్పతీగె వీటిని కషాయముకాచి పుచ్చుకొనిన దప్పి దాహము వీటితో యుక్తమగు పిత్తజ్వరము మానును.

శ్లో॥ గుడూచీకాండమాహృత్యనిష్కాథంకారయేద్భిషక్ ।
యష్టీమధుసితాయుక్తంపిత్తజ్వరనివారణం ॥

తా॥ తిప్పతీగ కషాయముకాచి అందుయష్టిమధుకచూర్ణము చక్కెర వీటిని చేర్చి పుచ్చుకొనిన పిత్తజ్వరము మానును.

శ్లో॥ గుడూచ్యుశీరకంముస్తాకుష్ఠచందననాగరం ।
క్వాథఃపిత్తజ్వరంహంతిగరుత్మానివపన్నగాన్ ॥

తా॥ తిప్పతీగ వట్టివేరు తుంగముస్తెలు చంగల్వకోష్టము చందనము శొంఠి వీటిని సమాంశములుగకషాయము పెట్టి పుచ్చుకొనిన పిత్తజ్వరము మానును

శ్లో॥ కాకజంఘాచాతిబలాహ్యుశీరాంబుదనాగరం ।
ధాత్రీకుస్తుంబరుక్వాథఃపైత్యజ్వరనివారకః ॥

తా॥ వెలుమసంధి గొబ్బి పెద్దముత్తవపులగ వట్టివేరు తుంగముస్తలు శొంఠి ఉసిరికెవలుపు కొత్తిమెర్లు వీటిని కషాయము పెట్టి యిచ్చిన పైత్యజ్వరము మానును.

శ్లో॥ శతాహ్వాధాన్యకంయష్టిరాస్నాముస్తాచకారవీ ।
ఐలేయంనాగరంకేశ్యంక్వాథఃపైత్యజ్వరాపహః ॥

తా॥ పిల్లపీచరవేరు ధనియాలు యష్టిమధుకము దుంపరాస్న తుంగముస్తలు సాదపవిత్తులు కూతురుబుడమ శొంఠి కురివేరు వీటిని సమాంశములుగ కషాయముకాచి యిచ్చిన పైత్యజ్వరము మానును.

శ్లో॥ ఏలేయవమనముద్గాశ్చహ్యామృతానలదంజలమ్ ।
బలానాగరయష్టీచక్వాథః పైత్యజ్వరంహరేత్ ॥

తా॥ కూతురుబుడమ కారుపెసలు తిప్పతీగె జటామాంసి తుంగముస్తెలు ముత్తవపులగము శొంఠి యష్టిమధుకము వీటిని సమాంశములుగ కషాయముకాచి యిచ్చిన పైత్యజ్వరము మానును.

శ్లో॥ దురాలభాపర్పటకప్రియంగుభూనింబవాసాకటురోహిణీనామ్ ।
క్వాథంపిబేచ్ఛర్కరయావగాఢంతృష్ణాస్రపైత్యజ్వరదాహయుక్తః

తా॥ దూలగొండి పర్పాటకము ప్రేంఖణము నేలవేము అడ్డసరము కటుకరోహిణి వీటిని సమాంశములుగవైచి కషాయముపెట్టి శర్కరవైచి యిచ్చిన పైత్యజ్వరము నివర్తించు.

శ్లో॥ అంబుదచందనవారిగుడూచీశౌరిబనాగరకుష్ఠకునింబైః ।
పక్వమిదంవినిహన్తిచపైత్యస్థానగతజ్వరమాశుచసత్యం ॥

తా॥ తుంగముస్తెలు చందనము కురువేరు తిప్పతీగ సుగంధపాల శొంఠి కోష్ఠు నేలవేము వీటిని సమాంశములుగ వైచికషాయముపెట్టియిచ్చిన పైత్యజ్వరము నివారణమగు.

శ్లో॥ చందనశారిబోశీరమిక్షుఖండంశతావరీ ।
ముద్గాహ్యేలాజితంపేయంపైత్యజ్వరవినాశనమ్ ॥

తా॥ చందనము సుగంధపాల వట్టివేరు చెరుకు పిల్లిగడ్డలు పచ్చపెసలు ఏలకులు వీటిని సమాంశములుగవైచి కషాయము పెట్టియిచ్చిన పైత్యజ్వరము నివర్తియగు.

శ్లో॥ ద్రాక్షాపర్పటరాజవృక్షకటుకాముస్తాభయానాంజలమ్ ।
మూర్ఛాశోషనిదాఘతృట్ప్రలపనభ్రాంత్యాఢ్యపిత్తజ్వరే ।
దుస్స్పర్శప్రమదాకిరాతకటుకాసింహాస్యరేణూద్భవః।
క్వాథశ్శర్కరయాన్వితోహరతితృడ్దాహాస్రపిత్తజ్వరమ్ ॥

తా॥ ద్రాక్ష పర్పాటకము రేలచెక్క కటుకరోహిణి తుంగముస్తలు కరకపిందెలు వీటిని సమభాగములుగవైచి కషాయముపెట్టియిచ్చిన మూర్ఛ శోష శరీర



సంతాపము దప్పి వదరుట మనశ్చాంచల్యము ఇట్టిగుణములుగల పిత్తజ్వరము మానును. మఱియు దురదగొండి అతివస సీమనేలవేము కటుకరోహిణి అడ్డసరము పర్పాటకము వీటిని సమభాగములుగవైచి కషాయముపెట్టి అందు శర్కరకలిపి పుచ్చుకొనిన రక్తపిత్త జ్వరము సగా మానును.

## శ్లేష్మజ్వర కషాయము.

శ్లో॥ వాసావచావ్రజవల్లీవ్యాఘ్రీనాగరరోహిణీ ।
పిప్పలీమధుసంయుక్తఃక్వాథశ్శ్లేష్మజ్వరాపహః ॥

తా॥ అడ్డసరపుయాకులు వస నల్లేరు వాకుడువేరు శొంఠి కటుకరోహిణివీటిని కషాయముపెట్టి పిప్పలిచూర్ణమువైచి తేనెచేర్చి పుచ్చుకొనిన కఫజ్వరము మానును.

శ్లో॥ క్షుద్రారూషణరాస్నాభిఃపంచకోలైశ్శృతంజలం
మధున్యాపాయయేచ్చ్వాలశ్లేష్మజ్వరవినాశనం ॥

తా॥ వాకుడువేరు అడ్డసరపుయాకులు సన్నరాస్న పంచకోలములు వీటిని షాయముపెట్టి తేనెచేర్చి యిచ్చిన శూలయుక్తమగు శ్లేష్మజ్వరము నివర్తించు.

శ్లో॥ నిదిగ్ధికానాగరకామృతానాంక్వాథంపిబేన్మిశ్రితపిప్పలీకం ।
జీర్ణజ్వరారోచకకాసశూలశ్వాసాగ్నిమాంద్యేషుచపీనసేషు ॥

తా॥ వాకుడువేళ్లు శొంఠి తిప్పతీగె వీటిని కషాయముపెట్టి పిప్పలిచూర్ణము చేర్చి పుచ్చుకొనిన జీర్ణజ్వరము అరుచి కాస శూల శ్వాస అగ్నిమాంద్యము పీనస వీటిని హరించు.

శ్లో॥ కుష్ఠమింద్రయవామూర్వాపటోలంవాపిసాధితం ।
పిబేన్మరిచసంయుక్తంపక్వార్థంశ్లేష్మకజ్వరే ॥

తా॥ కోష్ఠు కొడిశపాల చాగ చేదుపొట్ల వీటిని కషాయముకాచి మిరియాల చూర్ణముచేర్చి పుచ్చుకొనిన శ్లేష్మజ్వరము హరించు.

శ్లో॥ ధాత్రామృతారగ్వధనింబపటోలమూర్వాతిక్తాభయాక్షు
ద్రరజనీద్వయమాటరూషః । క్వాథంకణామధుయుతం సహా
శర్కరాఢ్యంశ్లేష్మజ్వరంశ్వసనకాసయుతంనిహంతి ॥

తా॥ ఊసిరికెవలుపు తిప్పతీగె రేలచెక్క వేపయాకులు చేదుపొట్ల చాగ కటుకరోహిణి కరక్కాయ వాకుడువేళ్ళు మానిపసపు మంచిపసపు అడ్డసరము వీటి కషాయమునందు పిప్పలిచూర్ణము తేనెచేర్చిపుచ్చుకొనిన కాస శ్వాస యుక్తమగు శ్లేష్మజ్వరము హరించు.

శ్లో॥ నిదిగ్ధికాభృంగరాజఃకుండలీకట్ఫలంవచా ।
నాగరందీప్యకంక్వాథశ్లేష్మజ్వరనివారకం ॥

తా॥ వాకుడు గుంటగలగర తెల్లవుప్పి పెద్దగుమ్ముడు వస శొంఠి ఓమము వీటిని సమాంశములుగ కషాయముకాచియిచ్చిన శ్లేష్మజ్వరములు మానును.

శ్లో॥ భూనింబనింబపిప్పల్యస్సటీశుంఠీశతావరీ ।
గుడూచీబృహతీచేతిక్వాథోహన్యాత్కఫజ్వరం ॥

తా॥ సీమనేలవేము వేపబెరడు పిప్పళ్ళు కచ్చూరములు శొంఠి చల్లపిల్లిగడ్డ తిప్పతీగె చిన్నములక వీటినికషాయము పెట్టిపుచ్చుకొనిన శ్లేష్మజ్వరము నివర్తించు.

శ్లో॥ బీజపూరశివాపథ్యానాగరగ్రంధికైశ్శృతం ।
సక్షారంచపిబేచ్ఛ్లేష్మజ్వరేద్వాదశవాసరే ॥

తా॥ మాదీఫలపువేరు కరకపిందెలు శొంఠి మోడి వీటిని కషాయముపెట్టి అందు యవక్షారమువైచి జ్వరముజనించిన ద్వాదశదినములకుపైన యిచ్చిన జ్వరము నివర్తించు.

శ్లో॥ పటోలత్రిఫలాతిక్తాసఠీవాసామృతాభవః ।
క్వాథోమధుయుతఃపీతోహన్యాత్కఫకృతంజ్వరం ॥

తా॥ చేదుపొట్ల కరకతాండ్రయుసిరికలు కటుకరోహిణి కచ్చూరములు అడ్డసరము తిప్పతీగె వీటిని కషాయముకాచి అందు తేనెవైచి పుచ్చుకొనిన శ్లేష్మజ్వరము నివర్తించు.

శ్లో॥ కంటకారీబాణపుంఖీవాసార్ఘుంటీచనాగరం ।
క్వాథఃశ్లేష్మజ్వరంహంతిపిప్పలీచూర్ణమిశ్రితః ॥

తా॥ వాకుడువేళ్ళు వెంపలివేళ్ళు అడ్డసరపుయాకులు ములుగోరింటవేరు శొంఠి వీటిని సమాంశములుగ కషాయముకాచి యీకషాయమునందు పిప్పలిచూర్ణము చేర్చియిచ్చిన శ్లేష్మజ్వరము మానును.

## వాతపైత్యజ్వర కషాయము.

శ్లో॥ త్రిఫలాశాల్మలీరాస్నారాజవృక్షాటరూషకైః ।
శ్రితమంబుహరేచ్ఛీఘ్రంవాతపిత్తోద్భవంజ్వరం



తా॥ కరక తాడి వుసిరికలు బూరగబంక సన్నరాష్ట్రము రేలగిజరు అడ్డసరము వీటినికషాయము బెట్టియిచ్చిన వాతపిత్తజ్వరము శీఘ్రముగ నివర్తియగు.

శ్లో॥ విశ్వామృతాబ్దభూనింబపంచమూలసమన్వితః ।
శృతఃకషాయోహంత్యాశువాతపిత్తోద్భవంజ్వరమ్ ॥

తా॥ అతివస కరకపిందెలు తిప్పతీగ తుంగముస్తెలు నేలవేము వీటిని సమభాగములుగ కషాయముబెట్టి పుచ్చుకొనిన వాతపిత్తజ్వరము హరించు.

శ్లో॥ పర్పటాబ్దామృతావిశ్వాకైరాతైస్సాధితంజలమ్ ।
పంచభద్రమిదంజ్ఞేయంవాతపిత్తజ్వరాపహమ్ ॥

తా॥ పర్పాటకము తుంగముస్తెలు తిప్పతీగ అతివస నేలవేము వీటిని కషాయముబెట్టియిచ్చిన వాతపిత్తజ్వరము నివర్తియగు. ఇదియ పంచభద్ర కషాయమని బరంగు.

## వాతశ్లేష్మజ్వర కషాయము.

శ్లో॥ ఆరగ్వధకణామూలముస్తాతిక్తాభయాకృతః ।
క్వాథశ్శమయతిక్షిప్రంజ్వరంవాతకఫోద్భవం ।
ఆమశూలప్రశమనోభేదిదీపనపాచకః ॥

తా॥ రేలగిజరు మోడి తుంగముస్తెలు కటుకరోహిణి కరకపిందెలు వీటిని కషాయముబెట్టియిచ్చిన వాతశ్లేష్మజ్వరము నివర్తించుటయేగాక ఆమశూలను నివర్తింపజేసి భేది దీపనము జీర్ణము వీటినిసగా గలుగంజేయు.

శ్లో॥ శాలిపర్ణీపృశ్నిపర్ణీబృహతీద్వయగోక్షురైః ।
బిల్వాగ్నిమంథశ్యోనాకకాశ్మరీపాటలాయుతైః ।
దశమూలమితిఖ్యాతంక్వథితంతజ్జలంపిబేత్ ।
పిప్పలీచూర్ణసంయుక్తంవాతశ్లేష్మజ్వరాపహమ్ ॥

తా॥ ముయ్యాకుపొన్నవేళ్ళు కోలపొన్నవేళ్ళు చిన్నములకవేళ్ళు పెద్దములకవేళ్ళు పల్లేరువేళ్ళు మారేడువేళ్ళు తక్కలివేళ్ళు దుందిలపువేళ్ళు నేలగుమ్మడివేళ్ళు కలిగొట్టువేళ్ళు యీదశమూలములను సమాంశములుగజేర్చి కషాయముబెట్టి అందు పిప్పలిచూర్ణముకలిపి పుచ్చుకొనిన వాతశ్లేష్మజ్వరము నివర్తించు.

## పిత్తశ్లేష్మజ్వర కషాయము.

శ్లో॥ ఉశీరంధాన్యకంధాత్రీకాకజంఘాదురాలభా ।
త్రిఫలానాగరంక్వాథఃపిత్తశ్లేష్మజ్వరాపహః ॥

తా॥ వట్టివేళ్ళు ధనియాలు ఉసిరికపోలువు నేలవెలగ దూలగొండి కరకతాడి వుసిరికెలు శొంఠి వీటినికషాయము పెట్టియిచ్చిన పిత్తశ్లేష్మజ్వరము నివర్తించు.

శ్లో॥ లోహితచందనపద్మకధాన్యచ్ఛిన్నరుహాపిచుమందకషాయః ।
పిత్తకఫజ్వరదాహపిపాసావాంతివినాశహుతాశకరస్స్యాత్ ॥

తా॥ రక్తచందనము తామరకాడలు ధనియాలు తిప్పతీగె వేపయీనెలు వీటిని కషాయము పెట్టిపుచ్చుకొనిన పిత్తశ్లేష్మజ్వరము తాపము దప్పి వాంతి వీటిని పోగొట్టుటయేగాక దీపనమును సగాగలుగంజేయు.

శ్లో॥ పటోలంచందనంమూర్వాతిక్తాపాఠామృతాగణః ।
పిత్తశ్లేష్మజ్వరచ్ఛర్దిదాహకండూవిషాపహః ॥

తా॥ చేదుపొట్ల రక్తచందనము చాగ కటుకరోహిణి అగలుశొంఠి తిప్పతీగె వీటిని కషాయము పెట్టి పుచ్చుకొనిన పిత్తశ్లేష్మజ్వరము వమనము తాపము దురద విషము వీటిని నివర్తింపజేయు.

## ద్వంద్వజ్వర కషాయము.

శ్లో॥ గుళూచీనాగరంముస్తాభూనింబఃకాకజంఘికా ।
బలాస్థిరాఽభయాక్వాథోద్వంద్వజ్వరహరోభవేత్ ॥

తా॥ తిప్పతీగె శొంఠి తుంగముస్తలు నేలవేము వెలమసంథి పెద్దముత్తవపులగము కోలపొన్న కరక్కాయ తాటికాయ వీటిని కషాయము పెట్టి యిచ్చిన ద్వంద్వజ్వరము మానును.

## అజీర్ణజ్వర కషాయము.

శ్లో॥ త్రిఫలాచత్రికటుకంగ్రంధికందీప్యకంవచా ।
చిత్రకంకుండలీక్వాథోఽజీర్ణజ్వరవినాశకః ॥

తా॥ కరక తాడి వుసిరికలు శొంఠి పిప్పలి మిరియాలు మోడి ఓమము వస చిత్రమూలము తెల్లఉప్పి వీటిని సమభాగములుగ కషాయము పెట్టి పుచ్చుకొనిన అజీర్ణజ్వరము మానును.



## ఏకాహికజ్వర కషాయము.

శ్లో॥ మహాబలాచభూనింబస్త్రిఫలాశారిబావరా ।
క్వాథోనాగరసంయుక్తఐకాహికజ్వరంహరేత్ ॥

తా॥ పెద్దముత్తవపులగము నేలవేము కరకతాడివుసిరికలు గూడపాలవేరు మనుశాలవేరు శొంఠి వీటిని సమాంశములుగ కషాయము పెట్టి పుచ్చుకొనిన ఏకాహికజ్వరము తొలగు.

## ద్వ్యాహికజ్వర కషాయము.

శ్లో॥ పటోలోజలజంశుంఠీవిశాలామృతపర్పటం ।
క్వాథఃపిప్పలిసంయుక్తహరేత్క్షిప్రంద్వ్యాహికం ॥

తా॥ చేదుపొట్ల తుంగముస్తలు శొంఠి పాపర తిప్పతీగ పర్పాటకము వీటిని సమాంశములుగవైచి కషాయము బెట్టి పిప్పలిచూర్ణము వైచి పుచ్చుకొనిన ద్వ్యాహికజ్వరము మానును.

## త్ర్యాహికజ్వర కషాయము.

శ్లో॥ అరణ్యతులసీద్రాక్షాశుంఠీభార్గీవిశాలికా ।
సహదేవీబలాక్వాథోహరేచ్ఛీఘ్రంత్రియాహికం ।

తా॥ అడవితులసి ద్రాక్ష శొంఠి గంటుభారంగి పాపరవేరు సహదేవి ముత్తవపులగము వీటిని సమాంశములుగవైచి కషాయము బెట్టి పుచ్చుకొనిన త్ర్యాహికజ్వరము శీఘ్రముగ మానును.

## చాతుర్థికజ్వర కషాయము.

శ్లో॥ పటోలశ్చవికాశుంఠీపద్మకీతులసీబలా ।
విష్ణుక్రాంతావరాక్వాథోహరేచ్చాతుర్థికంజ్వరం ।

తా॥ చేదుపొట్ల చవ్యము శొంఠి వెలమసంథి తులసి పెద్దముత్తవపులగము విష్ణుక్రాంత మనుబాల వీటినిసమాంశములుగ కషాయము బెట్టి పుచ్చుకొనిన చాతుర్థికజ్వరము మానును.

## పంచాహికజ్వర కషాయము.

శ్లో॥ త్రిబలాపద్మకీశుంఠీవారాహీశారిబాఽమృతా ।
కటుంభరాహరిద్రాచక్వాథఃపంచాహికంహరేత్ ॥

తా॥ పెద్దముత్తవపులగము చిన్నముత్తవపులగము నాగముత్తవపులగము వెలమసంధి శొంఠి నేలతాడిగడ్డలు గూడపాల తిప్పతీగ కటుకరోహిణి మానిపసపు వీటిని సమాంశములుగ కషాయము బెట్టియిచ్చిన పంచాహికజ్వరము మానును.

సర్వాహికజ్వర కషాయము.

శ్లో॥ బలాత్రయంకాకజంఘాభూనింబోనింబచిత్రకం
వారాహీనాగరంక్వాథస్సర్వాహికవినాశకః ॥

తా॥ 3 ముత్తవపులగములు వెలుమసంధి నేలవేము వేపయీనెలు చిత్రమూలము నేలతాడిగడ్డలు శొంఠి వీటినిసమభాగములుగనైచి కషాయముబెట్టిపుచ్చుకొనిన సర్వాహికజ్వరములు నశించు.

సన్తతాదిజ్వర కషాయము.

శ్లో॥ పటోలేంద్రయవందారుత్రిఫలాముస్తగోస్తని ।
మధుకామృతవాసానాంక్వాథంక్షౌద్రయుతంపిబేత్ ।
సన్తతేసతతేచైవద్వితీయకతృతీయకే ।
ఐకాహికేవావిషమేదాహపూర్వేనవజ్వరే ॥

తా॥ చేదుపొట్ల కొడిశపట్ట దేవదారు త్రిఫలములు తుంగగడ్డలు ద్రాక్ష అతిమధురము తిప్పతీగె అడ్డసరము వీటిని కషాయముబెట్టి తేనెచేర్చియిచ్చిన సన్తతజ్వరము సతతజ్వరము ద్వ్యాహికజ్వరము త్రాహికజ్వరము ఐకాహికజ్వరము విషమజ్వరము దాహజ్వరము ఇవియన్నియు నశించు.

అన్తర్గతజ్వర కషాయము.

శ్లో॥ పటోలంరోహిణీముస్తాకాకజంఘామహౌషధమ్ ।
విశాలాపర్పటఃక్వాథోజ్వరమన్తర్గతంహరేత్ ॥

తా॥ చేదుపొట్ల కటుకరోహిణి తుంగముస్తలు వెలమసంధి శొంఠి పావరవేళ్లు పర్పాటకము వీటిని కషాయముబెట్టియిచ్చిన అంతర్గతజ్వరము మానును.

పురాణజ్వర కషాయము.

శ్లో॥ ద్రాక్షామృతాకాకజంఘాసహాదేవీబలాకణా ।
క్వాథోనాగరసంయుక్తఃపురాణజ్వరనాశకః॥

తా॥ ద్రాక్ష తిప్పతీగ వెలమసంధి సహాదేవి పెద్దముత్తవపులగ పిప్పలి వీటిని కషాయముకాచి పుచ్చుకొనిన పురాణజ్వరము నివర్తించు.



శ్లో॥ కాకజంఘాజలావ్యాఘ్రీహ్యారణ్యతులసీవచా ।
శుంఠీనిశాద్వయంక్వాథఃపురాణజ్వరనాశకః ॥

తా॥ వెలమసంధి చిట్టాముట్టి వాకుడుసమూలము కుక్కగగ్గెర వస శొంఠి మానిపసపు మంచిపసపు వీటిని సమాంశములుగజేర్చి కషాయముకాచి యిచ్చిన పురాణజ్వరము మానును.

రక్తగతజ్వర కషాయము.

శ్లో॥ పద్మపత్రంచభూపీలుర్వాజిగంధాచచిత్రకమ్ ।
బలాశుంఠీవచాక్వాథఃహరేద్రక్తగతజ్వరమ్ ॥

తా॥ తామరఆకు నేలగోలిమిడి పెన్నేరుగడ్డ చిత్రమూలము పెద్దముత్తవపులగ శొంఠి వస వీటినిసమభాగములుగ కషాయముకాచి పుచ్చుకొనిన రక్తగతజ్వరము మానును.

విషమజ్వర కషాయము.

శ్లో॥ ముస్తాక్షుద్రామృతాశుంఠీధాత్రీక్వాథస్సమాక్షికః ।
పిప్పలీచూర్ణసంయుక్తోవిషమజ్వరనాశకః ॥

తా॥ తుంగముస్తలు చిన్నములకవేరు తిప్పతీగె శొంఠి పులిరికవోలుపు వీటిని కషాయముకాచి పిప్పలిచూర్ణముచేర్చియిచ్చిన విషమజ్వరము నివర్తించు.

శ్లో॥ చిత్రకంలశునంపాఠాపటోలంపించుమందకః ।
చవికానాగరంక్వాథోవిషమజ్వరనాశకః ॥

తా॥ చిత్రమూలము వెల్లుల్లి విషబొద్ది చేదుపొట్ల వేపయీనెలు పర్పాటకము చవ్యము శొంఠి వీటినిసమాంశములుగ కషాయముకాచి పుచ్చుకొనిన విషమజ్వరము మానును.

శ్లో॥ అర్కచిత్రకవాసాశ్చనిర్గుండీబృహతీదురా ।
చవ్యంచనాగరక్వాథోవిషమజ్వరనాశకః ॥

తా॥ జిల్లేడువేళ్ళు చిత్రమూలము అడ్డసరపుయీనెలు వావిలివేళ్ళు ములకవేళ్ళు దూలగొండివేళ్ళు చవ్యము శొంఠి వీటిని సమాంశములుగ కషాయముబెట్టి పుచ్చుకొనిన విషమజ్వరము మానును.

శ్లో॥ భూనింబశ్చందనంశొంఠీయష్టీమధుకమేవచ ।
కషాయంపిబతిశ్చైవవిషమజ్వరనాశనమ్ ॥

తా॥ నేలవేము మంచిగంధము శొంఠి యష్టిమధుకము వీటినిసమముగవైచి కషాయముకాచి పుచ్చుకొనిన విషమజ్వరము నివర్తించు.

## శీతజ్వర కషాయము.

శ్లో॥ అశ్వత్థత్వఙ్నాగరంచవచానింబశలాకయా।
కాకజంఘాబలాక్వాథశ్శీతజ్వరనివారకః॥

తా॥ రావిచెక్క శొంఠి వస వేపయీనెలు వెలమసంధి పెద్దముత్తవపులగ వీటిని సమాంశములుగ కషాయముబెట్టియిచ్చిన శీతజ్వరము నివారించు.

శ్లో॥ విష్ణుకాంత్రాసహాదేవీశుంఠీభూనింబశారిబా।
మధుపిప్పలిసంయుక్తఃక్వాథశ్శీతజ్వరాపహః॥

తా॥ విష్ణుక్రాంత సహదేవి శొంఠినేలవేము గూడపాలవలుపు వీటినికషాయము బెట్టి తేనె పిప్పలిచూర్ణముచేర్చి పుచ్చుకొనిన శీతజ్వరము మానును.

శ్లో॥ బదరీత్రిబలాశుంఠీశారిబాముస్తపర్పటం।
కాకజంఘాసహాదేవీక్వాథశ్శీతజ్వరంహరేత్॥

తా॥ రేగాకు పెద్దముత్తవపులగ చిన్నముత్తవపులగ నాగముత్తవపులగ శొంఠి గూడపాలవలుపు తుంగముస్తలు పర్పాటకము వెలమసంధి సహదేవి వీటిని సమాంశములుగ కషాయముబెట్టియిచ్చిన శీతజ్వరము నివర్తించు.

శ్లో॥ అరణ్యతులసీశుంఠీవిష్ణుక్రాంతాచపద్మకీ।
బలాక్వాథఃకణాయుక్తయుక్తశ్శీతజ్వరనివారకః॥

తా॥ అడవితులసి శొంఠి విష్ణుక్రాంత తామరతూండ్లు పెద్దముత్తవపులగ వీటిని సమముగజేర్చి కషాయముకాచి పిప్పలిచూర్ణముచేర్చి యిచ్చిన శీతజ్వరము మానును.

## దోషహేతుజ్వర కషాయము.

శ్లో॥ వరుణావహ్నిశాండిల్యంకుండలీసింధువారకః।
ద్విస్థిరానాగరయుతఃక్వాథోదోషజ్వరాపహః॥

తా॥ ఉలిమిడివేరు చిత్రమూలము మారేడువేళ్ళు తెల్లయుప్పివేళ్లు వావిలాకు కోలపొన్న నేలపొన్న శొంఠివీటినిసమముగ కషాయముబెట్టియిచ్చిన దోషహేతు జ్వరము నివర్తించు



## అంతర్దాహజ్వర కషాయము.

శ్లో॥ మధుకంజీరకంకేశ్యముశీరంకోష్ఠధాన్యకం।
శతాహ్వానాగరంక్వాథోహ్యన్తర్దాహనివారకః॥

తా॥ యష్టిమధుకము జీలకఱ్ఱ కురువేరు వట్టివేరు చంగల్వకోష్టు ధనియాలు సదాప శొంఠి వీటిని సమముగ కషాయముబెట్టియిచ్చిన అంతర్దాహజ్వరమునివర్తియగు.

శ్లో॥ పాటలీకుసుమంయష్టిఃపద్మకోశీరచందనం।
ధాత్రీకుష్ఠయుతఃక్వాథోహ్యంతర్దాహనివారకః॥

తా॥ కలిగొట్టుపువ్వు యష్టిమధుకము తామరకాడలు వట్టివేరు చందనము ఉసిరికెపప్పు చంగల్వకోష్టు వీటినిసమముగ కషాయముబెట్టి పుచ్చుకొనిన అంతర్దాహ జ్వరము మానును.

శ్లో॥ చూతాశ్వత్థవటప్లక్షజంబూత్వక్పల్లవాదికమ్।
మధుజీరయుతఃక్వాథోహ్యంతర్దాహనివారకః॥

తా॥ మామిడి రావి మఱ్ఱి జువ్వి నేరేడు వీటిచెక్క చిగుళ్ళు మొదలగునవి యష్టిమధుకము జీలకఱ్ఱ వీటినిసమముగ కషాయముబెట్టి పుచ్చుకొనిన అంతర్దాహ జ్వరము నివర్తించు.

## విషమశీతజ్వర కషాయము.

శ్లో॥ చిత్రకంద్విబలాపాఠాఈశ్వరీనాగరంవరా।
తులసీపద్మకీక్వాథోహరేద్విషమశీతలమ్॥

తా॥ చిత్రమూలము పెద్దముత్తవపులగ చిన్నముత్తవపులగ విషబొద్ది ఈశ్వరి తీగె శొంఠి మనుబాలవేరు తులసివేరు వెలమసంధి వీటిని సమముగ కషాయముబెట్టి పుచ్చుకొనిన విషమశీతజ్వరము నివర్తించు.

శ్లో॥ సువహానీలినిర్గుండీత్రిబలాద్విస్థిరావచా।
నాగరంపద్మకీక్వాథోహరేద్విషమశీతలం॥

తా॥ దుంపరాష్న నీలివేరు వావిలియాకు మూడు ముత్తవపులగములు కోల పొన్న నేలపొన్న వస శొంఠి వెలమసంధి వీటినిసమభాగములుగజేర్చి కషాయముబెట్టి పుచ్చుకొనిన విషమశీతజ్వరము నివర్తించు.

### దోషజ్వర కషాయము.

శ్లో॥ మాగధీగ్రంధికంచవ్యంచిత్రకంనాగరంసమమ్
పంచకోలమయంక్వాథస్సర్వదోషనివారకః ॥

తా॥ పిప్పళ్లు మోడి చవ్యము మిర్యాలతీగ చిత్రమూలము శొంఠివీటినిసమాంశములుగ కషాయముపెట్టి పుచ్చుకొనిన దోషజ్వరము మానును. ఇదియపంచకోల కషాయ మనంబడును.

### అష్టమూల కషాయము.

శ్లో॥ త్రిబలాద్విస్థిరాబిల్వోబృహతీద్వయనాగరం ।
అష్టమూలకషాయేణసర్వదోషనివారణం ॥

తా॥ 3 ముత్తవపులగములు కోలపొన్న నేలపొన్న బిల్వము పెద్దవాకుడువేరు ములకవేరు శొంఠివీటిని సమముగకషాయముకాచి పుచ్చుకొనిన దోషజ్వరము మానును. ఇదియ అష్టమూలకషాయమనంబడు.

### అష్టాదశమూల కషాయము.

శ్లో॥ బృహతిద్వయతర్కారీబలాపాటలబిల్వకా ।
శ్రీపర్ణీడుండుకశ్చైవద్విస్థిరాచిత్రకంవరా ।
అర్కోనిర్గుండికాసిగ్రుర్వరుణాకుండలీద్వయం ।
మూలాష్టాదశకోయంస్యాత్క్వాథోదోషవినాశనః॥

తా॥ చిన్నములక పెద్దములక తక్కాలి ముత్తవపులగ కలిగొట్టు మారేడు పెద్దగుమ్మడి దుండిలము కోలపొన్న నేలపొన్న చిత్రమూలము మనుబాల జిల్లేడు వావిలి మునగ ఉలిమిడి నల్లయుప్పి తెల్లయుప్పి యీ 18 మూలికలను సమముగ జేర్చి కషాయముపెట్టి పుచ్చుకొనిన దోషజ్వరము మానును.

శ్లో॥ భూనింబఃపర్పటశ్చవ్యంప్రియంగుశ్చిత్రకంజయా ।
దురాలభాశృంగిబేరంక్వాథోదోషజ్వరాపహః ॥

తా॥ నేలవేము పర్పాటకము చవ్యము ప్రేంఖణపుపువ్వు చిత్రమూలము కరకపిందెలు తక్కాలివేరు అల్లము శొంఠి వీటిని సమముగవైచి కషాయముపెట్టి పుచ్చుకొనిన దోషజ్వరము నివర్తించు.



శ్లో॥ పటోలఃకుండలీవ్యాఘ్రీశ్రీపర్ణీహంసపాదికా ।
రవిమూలంవరాశుంఠీక్వాథోదోషజ్వరాపహః ॥

తా॥ చేదుపొట్ల తెల్లయుప్పి వాకుడు గుమ్మడు గ్రీష్మసుందరీ జిల్లేడువేరు మనుబాల శొంఠి వీటినిసమముగ కషాయముపెట్టియిచ్చిన దోధజ్వరములు నివర్తించు.

శ్లో॥ ముస్తాపర్పటపరండఃప్రియంగుస్తండులీవచా ।
చిత్రకంనాగరంక్వాథస్సర్వజ్వరనివారకః ॥

తా॥ తుంగముస్తలు పర్పాటకము ఆముదపువేరు ప్రేంఖణపుపువ్వు చిర్రివేరు వస చిత్రమూలము శొంఠి వీటినిసమభాగములుగ కషాయముపెట్టి యిచ్చిన సర్వజ్వరములు నివర్తించు.

శ్లో॥ రాజవృక్షఫలంశుంఠీకాసమర్దకవాసకం ।
పటోలోధాన్యకంముస్తాక్వాథస్సర్వజ్వరాపహః ॥

తా॥ రేలపండు అగులుశొంఠి కసివిందవేరు అడ్డసరపుయీనెలు చేదుపొట్ల ధనియాలు తుంగముస్తలు వీటిని సమభాగములుగ కషాయముపెట్టి యిచ్చిన సర్వజ్వరములు నివర్తించు.

శ్లో॥ భూనింబశ్చిత్రకంచవ్యంశరపుంఖీగుడూచికా ।
విష్ణుకాంత్రాశృంగిబేరంక్వాథస్సర్వజ్వరాపహః ॥

తా॥ నేలవేము చిత్రమూలము చవ్యము ములువెంపలి తిప్పతీగె విష్ణుక్రాంతము శొంఠి వీటిని సమముగవైచి కషాయముబెట్టి పుచ్చుకొనిన సర్వజ్వరములు నివర్తించు.

### సంధ్యాజ్వర కషాయము.

శ్లో॥ భూనింబఃకణచక్రాంగీమూర్వాధాత్రీపటోలకః ।
విశాలానాగరంక్వాథస్సంధ్యాజ్వరనివారకః ॥

తా॥ నేలవేము పిప్పళ్లు కటుకరోహిణి చాగవేరు వుసిరికపప్పు చేదుపొట్ల పాపరవేరు శొంఠి వీటిని సమాంశములుగ కషాయముకాచి పుచ్చుకొనిన సంధ్యాజ్వరము మానును.

### రాత్రిజ్వర కషాయము.

శ్లో॥ విష్ణుక్రాంతావరాశుంఠీకాకజంఘాబలాత్రయం ।
రోహిణీసంయుతఃక్వాథోరాత్రిజ్వరవినాశకః ॥

తా॥ విష్ణుక్రాంతను మనుబాలవేరు శొంఠి వెలమసంధి పెద్దముత్తవపులగ చిన్నముత్తవపులగ నాగముత్తవపులగ కటుకరోహిణి వీటినిసమాంశములుగ కషాయముకాచి పుచ్చుకొనిన రాత్రిజ్వరము నివర్తించు.

శ్లో॥ విశాలాశారిబాశుంఠీసహదేవీవరాబలా ।
మరిచైస్సంయుతఃక్వాథోహరేచ్ఛీఘ్రంనిశాజ్వరమ్ ॥

తా॥ పాపరవేరు గూడపాలవేరు శొంఠి సహదేవివేరు మనుబాలవేరు పెద్దముత్తవపులగ ము మిరియాలు వీటినిసమముగ కషాయముకాచి పుచ్చుకొనిన రాత్రిజ్వరము నివర్తించు.

వాతపిత్తకఫజ్వరములకు హిరణ్యగర్భరసము.

శ్లో॥ సువర్ణంరజితంతామ్రంప్రవాళంపారదంసమం। గంధకంచమనోగుప్తాతాళకంకటురోహిణీ। ఏతానిసమభాగానిహ్యజాదుగ్ధేన మర్దయేత్ । దినేగజపుటేపాచ్యంమూషాన్తఃప్రక్షిపేద్భిషక్। సాంగశీతలముద్ధృత్య మర్దితంమృదుచూర్ణితమ్ । అనుపాన విశేషేణ దేయంవల్లద్వయంహితం । వాతపిత్తకఫద్వంద్వ త్రిదోషోత్థంజ్వరంహరేత్ । హిరణ్యగర్భనామాయం రస శ్రేష్ఠఃప్రకీర్తితః ॥

తా॥ సువర్ణభస్మము వెండిభస్మము తామరభస్మము పగడభస్మము శుద్ధిచేసిన రసము గంధకము మణిశిల తాళకము కటుకరోహిణి వీటిని సమాంశములుగ ఖల్వమునందునిచి మేకపాలతో మర్దించి మూసయందునిచి చీలమన్నుయిచ్చి 1 దినము గజపుటమిడి సాంగశీతలమునదీసి మరల మృదువుగ చూర్ణముచేసి 2 వల్లములయెత్తు అనుపానయుక్తముగ సేవించిన వాతపిత్తకఫజ్వరములు త్రిదోషజ్వరములు వీటిని నివర్తింపజేయు.

వాతపిత్తకఫజ్వరములకు శరభేశ్వర రసము.

శ్లో॥ సంశుద్ధపారదం గంధంవత్సనాభంచహింగుళమ్ । టంకణంచ సమంమర్ద్యం చిత్రమూలకషాయకే । సంశోష్యవాలుకాయంత్రేద్వియామంవజ్రమూషకే । సముద్ధృత్యవిచూర్ణ్యాథ దేయఃత్రికటుకద్రవైః । వాతపైత్యకఫైశ్చోగ్రంజ్వరంహారతి తత్క్షణాత్ ।సన్నిపాతంనిహన్త్యాశురసోయంశరభేశ్వరః ॥



తా॥ రసము గంధకము నాభి ఇంగలీకము వెలిగారము వీటినిసమభాగములుగ ఖల్వమునందునిచి చిత్రమూలకషాయముచే మర్దించి వజ్రమూషయందునిచి వాలుకాయంత్రమునందు 2 యామములువండి సాంగశీతలమునదీసి మరలచూర్ణించి గురిగింజ ప్రమాణము శొంఠి పిప్పలి మిరియాలకల్కమునందు సేవించిన వాతపిత్తకఫజ్వరములు మానుటయేగాక సన్నిపాతములునగా మానును.

జ్వరములకు నారసింహ రసము.

శ్లో॥ అమృతంపారదంగంధంనేపాళంచసమాంశకం ।
అర్కమూలకషాయేణమర్దయేత్ప్రహరత్రయం ।
డోలాయన్త్రేయామమాత్రంపాచితంచసముద్ధరేత్ ।
గుంజామాత్రంజ్వరంహన్తినారసింహరసోత్తమః॥

తా॥ శుద్ధిచేసిన పాదరసము నాభి గంధకము నేపాళము వీటిని సమాంశములుగచేర్చి ఖల్వమునందునిచి జిల్లేడువేళ్ళకషాయముచే 3 ఝామములు మర్దించి డోలాయంత్రమున 1 ఝామువండి సాంగశీతలమునదించి మరల మర్దించి గుంజామాత్రము అనుపానయుక్తముగనిచ్చిన జ్వరము నివర్తించు.

జ్వరములకు గరుడధ్వజ రసము.

శ్లో॥ విషసూతాభ్రగంధంచవ్యోషంహింగుళసైంధవం ।
లవంగంపిప్పలీమూలంతుల్యంతుల్యంవిమర్దయేత్ ।
దినంహంసపదీద్రావేకుక్కుటేపుటపాచితం ।
చూర్ణీకృతంతతోదేయంఅనుపానవిశేషతః ।
మాషమాత్రంజ్వరంహన్తిరసోయంగరుడధ్వజః ॥

తా॥ శుద్ధిచేసిననాభి శుద్ధిచేసినరసము శుద్ధిచేసినఅభ్రకము శుద్ధిచేసినగంధకము శొంఠి పిప్పలి మిరియాలు ఇంగిలీకము సైంధవలవణము లవంగములు పిప్పలిమూలము వీటిని సమముగ ఖల్వమునందునిచి హంసపాదియాకురసముచే 1 దినము మర్దించి కుక్కుటపుటమునవండి సాంగశీతలమునదీసి మరలచూర్ణించి మాషప్రమాణము అనుపానయుక్తముగనిచ్చిన జ్వరమునివర్తించు.

సర్వజ్వరములకు నారాయణ రసము.

శ్లో॥ గంధకంత్రికటుంచాభ్రంరోహిణీతాళకంసమం । పంచకోలకషాయేణమర్దితందివసద్వయమ్ । మూషాయాంభూధరే

పాచ్యంసాంగశీతలముద్ధరేత్ । జమ్బుకాండజపిత్తైశ్చభావితం
దివసద్వయమ్।నాగవల్లీరసేదేయంసర్వజ్వరహరంపరం। దోష
జ్వరంసన్నిపాతం హన్తిసత్యంనసంశయః । నారాయణరసో
నామహీన్ద్రిరాకథితఃపురా॥

తా॥ శుద్ధిచేసినగంధకము శొంఠి పిప్పలి మిరియాలు శుద్ధిచేసినఅభ్రకము కటుకరోహిణి తాళకము వీటిని సమాంశములుగ ఖల్వమునందునచి పంచకోలకషాయమున 2 దినములుమర్దించి వజ్రమూషయందునిచి చీలమన్నుయిచ్చి భూపుటమిడి సాంగశీతలమునదీసి మరల నక్కమీను వీటిపిత్తములచే 2 దినములుభావనచేసి గుంజామాత్రము తమలపాకురసముతో నిచ్చిన సకలజ్వరములు దోషజ్వరములు సన్నిపాతములు వీటి నన్నియు నివర్తించు.

## సర్వజ్వరములకు వైష్ణవీరసము.

శ్లో॥ హింగుళంవత్సనాభంచవక్రాంగీత్రికటుకంతథా। చిత్రమూల
కషాయేణ సమభాగంవిమర్దయేత్ । డోలాయంత్రేయామ
మాత్రంపచేన్నిత్వాతథాపిబేత్। ఆర్ద్రికస్యానుపానేనమాష
మాత్రంజ్వరాపహం । ద్వంద్వజ్వరంసన్నిపాతంపురాణవిషమ
జ్వరం।నాశయత్యఖిలంఘోరంనామాయంవైష్ణవీరసః ॥

తా॥ శుద్ధిచేసిన యింగిలీకము శుద్ధిచేసిననాభి కటుకరోహిణి శొంఠి పిప్పలి మిరియాలు వీటిని సమభాగములుగ ఖల్వమునందునిచి చిత్రమూలకషాయముచే నొక యామము మర్దించి మరల నాకషాయమునందే డోలాయంత్రమున నొకయామము వండి సాంగశీతలమునదీసి మాషమాత్రము అల్లపురసముతో సేవించిన ద్వంద్వజ్వరములు సన్నిపాతములు పురాణజ్వరములు విషమజ్వరములు వీటినన్నియు నివర్తించు.

## సర్వజ్వరములకు లక్ష్మీనారాయణ రసము.

శ్లో॥ శ్రీఖండంశిఖితుర్థంచటంకణంతారకంసమం ।
పునర్నవామూలరసేమర్దితంప్రహరత్రయమ్ ।
పాచయేద్యామమాత్రంచడోలాయన్త్రేణబుద్ధిమాన్ ।
గుంజాద్వయంపిబేచ్చానుపానేసర్వజ్వరాపహం ।
దోషజ్వరంహరేత్తీవ్రంలక్ష్మీనారాయణోరసః ॥



తా॥ గంధకము మయిలుతుత్తము వెలిగారము తాళకము వీటిని సమభాగములుగచేర్చి ఖల్వమునందునిచి తెల్లగలిజేరు వేళ్ళరసముచే 3 యామములుమర్దించి యీ రసమునందే డోలాయంత్రమున 1 యామమువండి సాంగశీతలమునదీసి 2 గురిగింజలయెత్తు అనుపానయుక్తముగ సేవించిన సర్వజ్వరములు దోషజ్వరములు ఇవి నివర్తించు.

## సర్వజ్వరములకు భూతేశ్వర రసము.

శ్లో॥ శుద్ధసూతంవిషంగంధంనేపాళందరదంసమం । మర్ద్యంవహ్ని
కషాయేణడోలాయన్త్రేదినంపచేత్ ।సముద్ధృత్యాథమత్స్యస్య
స్యపిత్తేయామంవిమర్దయేత్।స్నుహీక్షీరేవిమర్ద్యాథద్వియా
మంఖల్వమధ్యకే।మాషైకమార్ద్రికేదేయంజ్వరంహన్తినసం
శయః । అర్కమూలకషాయేణసన్నిపాతంనిహన్తిచ । దధ్య
న్నందాపయేత్పథ్యంతృషితక్రంపిబేదను । భూతేశ్వరరసోనా
మ భూతేశ్వరవినిర్మితః॥

తా॥ శుద్ధిచేసినరసము శుద్ధిచేసిననాభి గంధకము నేపాళము యింగిలీకము వీటిని సమాంశములుగగూర్చి ఖల్వమునందునిచి చిత్రమూలకషాయముచే మర్దించి ఆకషాయమునందే డోలాయంత్రమునవండి సాంగశీతలమునదీసి పిదప చేపచేదుచే 1 యామముమర్దించి మరల జెముడుపాలచే 2 యామములు మర్దించి మాషమాత్రము అల్లపురసముతో సేవించిన సర్వజ్వరములు జిల్లేడువేళ్ళకషాయముతో సేవించిన సన్నిపాతములు మానును. పథ్యము పెరుగన్నమిడి దాహమునకు మజ్జిగనియ్యవలయు. ఈరసము సాంబమూర్తిచే జెప్పంబడిన భూతేశ్వరరసమనంబడు.

## సర్వజ్వరములకు త్రిపురాంతక రసము.

శ్లో॥ రసగంధాభ్రకంతుల్యందినమేకంవిమర్దయేత్ । భృంగరాజ
రసేఖల్వేవజ్రమూషాన్తరేక్షిపేత్ । కుక్కుటస్యపుటేపాచ్యం
సాంగశీతలముద్ధరేత్ ॥ మత్స్యాజకోలజైఃపిత్తైస్త్రియామం
మర్దయేత్పునః।ఆర్ద్రికస్యానుపానేనగుంజామాత్రంపిబేత్తథా।
వాతికంపైత్తికంచైవశ్లేష్మికంచాహికజ్వరమ్ । త్రిదోష
ద్వంద్వజంహన్తియ్యానుపానవిశేషతః।తక్రభక్తంభవేత్పథ్యం
తృషాతేశర్కరాజలమ్ । శంభునాకథితఃపూర్వంరసోయం
త్రిపురాన్తకః॥

తా॥ రసము గంధకము అభ్రకము యీ 3 సమముగజేర్చి ఖల్వమునందు గుంటగలగరాకురసముచే 1 దినము మర్దించి గుళికెలుజేసి ఆరనిచ్చి వజ్రమూషయందు నిచి కుక్కుటపుటమిడి సాంగశీతలమునదీసి చేప మేక అడవిపంది వీటిపిత్తములచే 3 యామములుమర్దించి గుంజామాత్రము అల్లపురసముతోనిచ్చిన వాతజ్వరము పిత్తజ్వరము కఫజ్వరము ఇవిమానుటయేగాక త్రిదోషజ్వరము ద్వంద్వజ్వరము ఇవియన్నియు అనుపానభేదముచేసేవించిన నివారించు. మరియు మజ్జిగన్నము పథ్యమిడి దాహమునకు శర్కరోదకమునివ్వవలయు.

## సర్వజ్వరములకు కాలకంధర రసము.

శ్లో॥ విషంమనశ్శిలాసూతంగంధకంటంకణంకణా। ధూర్తబీజంసమం
ఖల్వేదినేహంసపదీరసే । మర్దితంఖజ్జలీంకృత్వాశరావేణపుటే
పచేత్ । ఆరణ్యకోత్పలశతైస్స్వాంగశీతలముద్ధరేత్ । స్నుహీ
క్షీరేణమర్ద్యా ఽథమత్స్యపిత్తేనభావయేత్ । గుంజామాత్రం
ప్రదాతవ్యంసర్వజ్వరహరంపరం । అనుపానవిశేషేణదేయం
దోషజ్వరంహరేత్ । పథ్యందేయంసుశాల్యన్నంముద్గసూపే
నసంయుతం । దాహేశీతజలందేయమిక్షుఖండానిభక్షయేత్ ।
హారిణాకథితఃపూర్వంరసోయంకాలకంధరః ॥

తా॥ నాభి మణిశిల రసము గంధకము వెలిగారము పిప్పళ్లు పుమ్మెత్తవిత్తులు వీటిని సమభాగములుగచేర్చి ఖల్వమునందునిచి హంసపాదియాకురసముచే మర్దించి ఖజ్జలిచేసి మూకుడుయందునిచి పైనమూకుడునుంచి చీలమన్నుయిచ్చి 100 అడవిపిడకలచే పుటమిడి సాంగశీతలమునదీసి జెముడుపాలతో 1 యామముమర్దనజేసి పిదప చేపచేదుచే భావనజేసి గుంజామాత్రము అనుపానభేదముచేనిచ్చిన సర్వజ్వరములు దోషజ్వరములు శమించు. ఇందుకుపథ్యము; పెసరపప్పు శాల్యన్నము దాహమునకు శీతోదకము చెరుకుతుంటలు వీటిని నివ్వవలయు.

## సర్వజ్వరములకు శాంభవీ రసము.

శ్లో॥ శుద్ధపారదగంధౌద్వౌటంకణంనాగరాభయం। ఏరండదన్తిబీజాని
గౌరీపాషాణకంసమం । మర్ద్యంజంబీరనీరేణఖల్వమధ్యేదిన
త్రయం।శరావేదినమేకంచపుటేకుక్కుటకేపచేత్। సాంగశీతల
ముద్ధృత్యమర్ద్యమేరండతైలకే। దశాంశంమరిచందత్వామరి
చార్ధంవిషంక్షిపేత్ । గుంజామాత్రంప్రదాతవ్యంసర్వజ్వర
హరంపరం । దధ్యన్నందాపయేత్పథ్యంతృషార్తేనారికేళజం ।
పార్వతీనిర్మితఃపూర్వంనామ్నాయంశాంభవీరసః ॥



తా॥ శుద్ధిజేసినపాదరసము గంధకము వెలిగారము శొంఠి కరక్కాయలు ఆముదపువిత్తులు నేపాళములు గౌరీపాషాణము వీటిని సమాంశములుగ ఖల్వమునందుచేర్చి నిమ్మపండ్లరసముచే 3 దినములుమర్దించి మూకుళ్ళయందునిచి చీలమన్నుయిచ్చి వొక దినము కుక్కుటపుటమిడి సాంగశీతలమునదీసి ఆముదముచేమర్దనజేసి అవుషధమునకు పదియవపాలు మిరియాలు మిరియాలలోసగము నాభిచేర్చి మరలమర్దించి గుంజామాత్రము అనుపానసహితముగనిచ్చిన సర్వజ్వరములు నివర్తించు. పెరుగన్నము పథ్యమిడి దాహమునకు నారికేళోదకము నివ్వవలయు. నీరసము పార్వతీదేవిచే నిర్మింపబడిన శాంభవీరసమనంబడు.

## సర్వజ్వరములకు భద్రకాళీ రసము.

శ్లో॥ శుద్ధసూతంవిషంచాభ్రంత్రికటుంగంధటంకణమ్। ధూర్తభీజం
సైంధవంచతుల్యంతుల్యంవిచూర్ణయేత్। వజ్రమూషాగతం
పాచ్యంవాలుకాయంత్రసంజ్ఞకే । ద్వియామాన్తేసముద్ధృత్య
మత్స్యపిత్తేనభావితం । మాషమాత్రంచానుపానేభక్షయే
ద్దోషనాశకం । సర్వజ్వరహరశ్శ్రేష్ఠఃభద్రకాళీరసోత్తమః ॥

తా॥ రసము నాభి అభ్రకము శొంఠి పిప్పలి మిరియాలు గంధకము వెలిగారము నల్లవుమ్మెత్తవిత్తులు సైంధవలవణము వీటినిసమముగజేర్చి చూర్ణించి వజ్రమూషయందునిచి వాలుకాయంత్రమున 2 ఝామములువండి సాంగశీతలమునదీసి చేపపిత్తమునభావముజేసి మాషమాత్రము అనుపానవిశేషముగనిచ్చిన దోషజ్వరములు సర్వజ్వరములు మానును.

## సర్వజ్వరములకు భువనేశ్వర రసము,

శ్లో॥ గౌరీపాషాణమభ్రంచవిషంమణిశిలారసం । దన్తిబీజసమం
ఖల్వేమర్దయేద్దివసత్రయం । కారవేల్లపత్రరసేపుటేకుక్కుట
కేపచేత్ । ఉద్ధృత్యచూర్ణయేత్ఖల్వేద్వియామంచభిషగ్వరః।
గుంజామాత్రార్ద్రకద్రావేఅథవాకటుకద్రవే। పిబేత్సర్వజ్వరం
హన్తిరసోయంభువనేశ్వరః ॥

తా॥ గౌరీపాషాణము అభ్రకము వసనాభి మణిశిల రసము నేపాళములు వీటినిసమముగ ఖల్వమునందునిచి కాకరాకుపసరుచే 3 దినములు ఖజ్జలిగామర్దించి కుక్కుటపుటమిడి సాంగశీతలమునదీసి పిదప ఖల్వమునందువైచి 2 యామములు మర్దించి గుంజామాత్రము అల్లపురసమునందుగాని లేక శొంఠి పిప్పలి మిరియాల కషాయమునందుగాని యిచ్చిన సర్వజ్వరములు మానును.

## సర్వజ్వరములకు ఉమామాహేశ్వర రసము.

శ్లో॥ సంశుద్ధపారదంచాభ్రంసమంఖల్వేవిమర్దయేత్ । కాకజంఘా
కషాయేణదినమేకంతుఖజ్జలిం।డోలాయన్త్రేయామయుగ్మం
పాచ్యంతీవ్రాగ్నినాతతః। శిఖికుక్కుటపిత్తాభ్యాంమర్దయేద్యా
మయుగ్మకం । ఆర్ద్రకస్యద్రవేదేయంమాషమాత్రంజ్వరా
పహం।తక్రభక్తంభవేత్పథ్యంవృంతాకఫలసంయుతం। ఉమా
మాహేశ్వరోనామరసోయంశ్రేష్ఠవుచ్యతే ॥

తా॥ శుద్ధిచేసినపాదరసము అభ్రకము యీ 2 సమముగ ఖల్వమునందునిచి 1 దినము వెలుమసంధికషాయముచే మర్దించి డోలాయంత్రమున 2 యామములు తీవ్రాగ్నినివండి సాంగశీతలమునదీసి నెమలి కోడి వీటి పిత్తములచే 2 యామములు భావనజేసి మాషమాత్రము అల్లపురసమునందుయిచ్చిన సర్వజ్వరములు మానును. ఇందుకుపథ్యము వంకాయ మజ్జిగసహితము అన్నంబిడవలయు.

## ఉగ్రజ్వరమునకు పితామహ రసము.

శ్లో॥ పారదంవత్సనాభంచ హింగుళంకటురోహిణీ । లోహతామ్ర
మయోభస్మతాళకంచసమంసమం । అర్కమూలకషాయేణ
మర్దితంవటకీకృతం । కుప్పికాయాంవినిక్షిప్య విలింపేద్వస్త్ర
మృత్తికాం । త్రియామంవాలుకాయంత్రేపచేన్మృద్వగ్నినా
భిషక్ । గుంజామాత్రంప్రదాతవ్యమత్యుగ్రంనాశయేజ్జ్వరం।
పితామహరసోనామసర్వదోషనికృంతనః ॥

తా॥ రసము నాభి ఇంగలీకము కటుకరోహిణి లోహభస్మము తామ్రభస్మము వుక్కుభస్మము తాళకము వీటినిసమాంశములుగ ఖల్వమునందునిచి జిల్లేడువేళ్ళకషాయమున మెత్తగనూరి గుళికలుచేసి గాజుకుప్పెయందునిచి చీలమన్నుయిచ్చి వాలూకాయంత్రమున మృద్వగ్నిచే 3 యామములువండి సాంగశీతలమునదీసి గుంజామాత్రము నుపానవిశేషముగనిచ్చిన సర్వజ్వరములు నివర్తించు.



## సర్వజ్వరములకు భారతీ రసము.

శ్లో॥ వచాపారదగంధాభ్రవత్సనాభంసమంసమం ।
ముండీద్రవేదినంమర్ద్యంమూషాయాంభూదరేపుటే ।
పాచ్యంచటకపిత్తేనభావితందివసద్వయం ।
అనుపానవిశేషేణదేయంగుంజాప్రమాణకమ్ ।
సర్వజ్వరాన్నిహంత్యేవానామ్నాయంభారతీరసః ॥

తా॥ వస రసము గంధకము అభ్రకము నాభి వీటిని సమాంశములుగకూర్చి బోడతరపుఆకురసమున యొకదినము మర్దించి వజ్రమూషయందునిచి భూపుటంబిడి పూరపిచ్చుకచేధున 2 దినములుభావనజేసి గుంజాప్రమాణము అనుపానయుక్తముగ సేవించిన సర్వజ్వరములు నివర్తించు.

## సర్వజ్వరములకు కల్యాణ రసము.

శ్లో॥ తాళకంగంధకంతుల్యంశంఖచూరంసమంసమం ।
మర్ద్యంజంబీరనీరేణడోలాయన్త్రేదినంపచేత్ ।
తన్నిత్వాచూర్ణితంకృత్వాదేయంవల్లద్వయంహితం ।
అనుపానంవిశేషేణసర్వజ్వరహరంపరం ।
కల్యాణరసనామాయంబ్రహ్మణానిర్మితఃపురా ॥

తా॥ తాళకము గంధకము శంఖుసున్నము వీటిని సమాంశములుగచేర్చి నిమ్మపండ్లరసమునమర్దించి డోలాయంత్రమున 1 దినమువండి సాంగశీతలమునదీసి చూర్ణము చేసి 2 గురిగింజలంత అనుపానవిశేషమునయిచ్చిన సర్వజ్వరములు నివర్తించు.

## విషమజ్వరములకు భార్గవీ రసము.

శ్లో॥ రసగంధకనేపాళంసమంఖల్వేవిమర్దయేత్ ।
అశ్వత్థవల్కలద్రావేడోలాయంత్రేణపాచయేత్ ।
యామమాత్రంతతోనీత్వాగుంజామాత్రంప్రమాణకం ।
సితాకణాయుతంఖాదేద్విషమజ్వరనాశకమ్ ।
సర్వజ్వరంక్షణాద్ధన్తినామ్నాయంభార్గవీరసః ॥

తా॥ రసము గంధకము నేపాళములు వీటిని సమాంశములుగ ఖల్వమునందునిచి రావిచెక్కకషాయముచేమర్దించి ఆకషాయమునందే డోలాయంత్రమున 1 యామము

వండి సాంగశీతలమువదిసి గుంజామాత్రము శర్కర పిప్పలిచూర్ణము యీయను పానమునందు సేవించిన విషమజ్వరములు సర్వజ్వరములు క్షణమాత్రములో నివర్తించు.

### దోషజ్వరములకు రసేంద్ర రసము.

శ్లో॥ శుద్ధసూతంసమంచాభ్రింమృతతామ్రంవిషంసమం । గంధకం
చసమంపిష్ట్వాహ్యర్కమూలకషాయకే। మూషాన్తేవాలుకా
యన్త్రేదినైకంమందవహ్నినా । పాచ్యంచూర్ణీకృతంసూ
క్ష్మంమాషంచైవానుపానతః । ఖాదేద్దోషజ్వరంహన్తిసన్ని
పాతనికృన్తనః। రసేంద్రరసనామాయంశంభునాపరికీర్తితః ॥

తా॥ రసము అభ్రకము తామ్రభస్మము నాభి గంధకము వీటినిశుద్ధిచేసి సమాంశములుగచేర్చి జిల్లేడువేళ్ళకషాయముచే మర్దించి మూషయందునిచి వాలుకా యంత్రమున 1 దినము మందాగ్నిచేవండి సాంగశీతలమునదీసి మెత్తగచూర్ణించి మాషమాత్రము అనుపానయుక్తముగ సేవించిన దోషజ్వరములు సన్నిపాతజ్వరములు మానును. ఈరసము (ఈశ్వరునిచే నిర్మింపబడిన రసేంద్రరసమనిబరంగు.)

### దోషజ్వరములకు విశ్వంభర రసము.

శ్లో॥ శుద్ధసూతంసమంచాభ్రిం హింగుళంవిషతాళకం । తుల్యం
తుల్యంఖల్వమధ్యేక్షిప్త్వామర్ద్యందినద్వయం । హంసపాదీకషా
యేణకుక్కుటీపుటపాచితం। చూర్ణీకృత్యతతోదేయంపునః
కుక్కుటసంజ్ఞకం । కూర్మవారాహతిమిజైఃపిత్తైర్భావ్యందిన
త్రయం।మాషమాత్రప్రయోగేణహ్యనుపానవిశేషతః।దోషం
చసన్నిపాతంచహ్యత్యుగ్రంనాశయేజ్జ్వరం । ఇచ్ఛాపథ్యం
తతోభుక్త్వాత్విక్షుఖండానిభక్షయేత్. । నారికేళోదకందాహే
పిబేచ్ఛర్కరవారిచ । విష్ణునాకథితఃపూర్వంవిశ్వంభరరసో
త్తమః ॥

తా॥ శుద్ధిచేసినరసము అభ్రకము ఇంగిలీకము నాభి తాళకము వీటినిసమాంశములుగచేర్చి ఖల్వమునందునిచి హంసపాదిఆకుకషాయమున 2 దినములుమర్దించి 1 కుక్కుటపుటంబిడి సాంగశీతలమునదీసి నూరి మరలకుక్కుటపుటంబిడి సాంగశీతలమునదీసి తాబేలు పంది మీనము వీటిచేదున 3 దినములుభావనజేసి మాషమాత్రము అనుపానవిశేషముగ నిచ్చిన దోషజ్వరములు సన్నిపాతములు తీవ్రజ్వరములు నివ



ర్తించు. ఇచ్ఛాపథ్యంబిడి చెరుకుఖండములు దాహమునకు నారికేళోదకము శర్కరోదకము వీటినినివ్వవలయు. ఇదియు (శ్రీవిష్ణుమూర్తిచే వచింపబడిన విశ్వంభరరసమని తెలియవలయు.)

### అర్ధనారీశ్వర రసము.

శ్లో॥ శుద్ధసూతంవిషంవంగహింగుళంచసమాంశకం । శ్వేతదూర్వా
రసేఖల్వేమర్దయేద్ఘటికాత్రయం । శ్వేతదూర్వారసేప్రస్థేదో
లాయంత్రేదినంపచేత్ । దోలాయంత్రరసేశేషేహ్యౌషధం
మర్దయేత్పునః । కర్ణరంధ్రప్రయోగేణపార్శ్వజ్వరవినాశనం।
అర్ధనారీశ్వరోనామశంభునాపరికీర్తితః ॥

తా॥ శుద్ధిచేసినరసము నాభి వంగభస్మము ఇంగిలీకము వీటిని సమాంశములుగ ఖల్వమునందువైచి తెల్లగరికెరసముచే 3 ఘడియలుమర్దించి ఆరసమునందే డోలాయంత్రమున 1 దినమువండి డోలాయంత్రమున మిగిలినరసముచే మరల ఔషధమును మర్దించి చెవులయందువైచిన పార్శ్వజ్వరము విడుచును.

### అజీర్ణజ్వరములకు హుతాశన రసము.

శ్లో॥ కుష్ఠంగంధంవిషంవ్యోషంత్రిఫలాపారదంసమం ।
భృంగాంబునామర్దయేచ్చముద్గమానవటీకృతా ।
అజీర్ణశ్వాసకాసఘ్నాదీపనీరుచివర్ధనీ ।
హుతాశనరసోనామజ్వరాణాంచవినాశకః ॥

తా॥ చంగల్వకోష్టు గంధకము నాభి శొంఠి పిప్పళ్ళు మిరియాలు కరకతాడి వుశిరికెలు రసము వీటినన్నియు సమములుగ గుంటగలగరాకురసముచే మర్దించి పెసరగింజప్రమాణము మాత్రలుచేసి సేవించిన అజీర్ణజ్వరము శ్వాస కాస వీటిని శమింపంజేయుటయేగాక అగ్నిదీపనము రుచి వీటినిసగా గలుగంజేయు.

### శీతజ్వరములకు రామబాణ రసము.

శ్లో॥ పారదంచపలంతుత్థంరసంచసమభాగకం ।
ఉన్మత్తదళసారేణమర్దయేత్ప్రహరద్వయం ।
ముద్గమాత్రంతువటుకంగోక్షీరేణపిబేత్త్ర్యహం
రామబాణరసోనామాశీతజ్వరనివారణః ॥

తా॥ రసము తుత్థము ఇంగిలీకము వీటిని పలమువంతున సమభాగములుగ ఖల్వమునచేర్చి ఉమ్మెత్తఆకురసముచే 2 యామములుమర్దించి పెసరగింజలుచేసి ఆవుపాలతో 3 దినములుపుచ్చుకొనిన శీతజ్వరము నివర్తించు.

## శీతజ్వరములకు ఏకమూర్తి రసము.

శ్లో॥ శుద్ధంమూషకపాషాణంమాక్షికాన్తేవిపాచితం ।
యామమాత్రంసముద్ధృత్యసూక్ష్మచూర్ణానికారయేత్ ।
సితాయాంచణమాత్రంచ దేయంవాన్తిర్భవేద్ధ్రువం ।
ఏకమూర్తిరసోన్నామ్నా శీతజ్వరనివారకః ॥

తా॥ శుద్ధిచేసినవుల్లిపాషాణమును తేనెయందు 1 యామమువండి స్వాంగశీతలమునదీసి సూక్ష్మముగచూర్ణించి శనగలంతమాత్రలుచేసి పంచదారతో సేవించిన వాంతియగు. పిదప శీతజ్వరము నివర్తించు.

## ద్విమూర్తి రసము.

శ్లో॥ నేపాళంమూషపాషాణంమాక్షికాన్తేవిపాచితం ।
చూర్ణంగుంజాద్వయంశీతజ్వరవినాశకః ।
మూర్తిద్వయరసోనామవిష్ణునాపరికీర్తితః ॥

తా॥ నేపాళములు ఉల్లిపాషాణము వీటినిసమాంశములుగజేర్చి తేనెయందుడికించి మరలచూర్ణించి 2 గురిగింజలంత ఆవుపాలతోసేవించినను లేక వెల్లుల్లి లేక త్రికటుకషాయము వీటితోనైనసేవించినను శీతజ్వరము మానును.

## త్రిమూర్తి రసము.

శ్లో॥ ద్వితుత్థంమూషపాషాణంమాక్షికాన్తేవిపాచయేత్ । కారవేల్లీ
పత్రరసేతుల్యంతుల్యంవిమర్దయేత్ ।డోలాయన్త్రేవిపాచ్యా
థయామాన్తేచసముద్ధరేత్ । తతోదుత్తూరజైర్మర్ద్యంగుంజా
మాత్రంప్రదాపయేత్ । గవ్యక్షీరానుపానేనశీతజ్వరనివారణః ।
శంభునాకథితఃపూర్వంనామ్నాత్రిమూర్తికోరసః ॥

తా॥ మైలుతుత్థము పాలతుత్థము ఉల్లిపాషాణము వీటినిసమభాగములుగ తేనెయందువైచి 1 యామమువండి మరల కాకరాకురసముచేమర్దించి డోలాయంత్రమున 1 యామమువండి స్వాంగశీతలమునదీసి మరల ఉమ్మెత్తఆకురసమున మర్దించి గురిగింజప్రమాణము ఆవుపాలతో నిచ్చిన శీతజ్వరము నివర్తించు.



## శీతజ్వరములకు చండభాను రసము.

శ్లో॥ ఏకభాగంక్షీరతుత్థంద్విభాగంశుద్ధతాళకం ।
చతుర్భాగంశిలాక్షారంకుమారీద్రవమర్దితం ।
వజ్రమూషాగతంపాచ్యమేకకుక్కుటకేపుటే ।
గుంజాద్వయంప్రదాతవ్యంజీరకస్యానుపానతః ।
చండభానురసోనామశీతజ్వరనివారణః ॥

తా॥ పాలతుత్థము 1 భాగము శుద్ధిచేసినతాళకము 2 భాగములు శిలాక్షారము 4 భాగములు వీటినిఖల్వమునందునిచి కలుబందరసముచే మర్దించి వజ్రమూషయందునిచి 1 కుక్కుటపుటమిడి స్వాంగశీతలమునదీసి 2 గురిగింజలంత జీలకఱ్ఱ యనుపానమునందుకలిపి సేవించిన శీతజ్వరమునివారించు. పథ్యము పెసరగంజి యివ్వవలయు.

## సూర్యపావక రసము.

శ్లో॥ త్రిపాషాణంద్వితుత్థంచనేపాళంతాళకంసమం ।
మర్ద్యంధుత్తూరకద్రావైఃకుక్కుటీపుటపాచితం ।
స్వాంగశీతలముద్ధృత్యకోలపిత్తేనభావయేత్ ।
గుంజామాత్రంప్రదాతవ్యంశీతజ్వరనివారకం ।
సూర్యపావకనామాయమీశ్వరేణప్రకల్పితః ॥

తా॥ ఉల్లిపాషాణము గౌరిపాషాణము దొడ్డిపాషాణము మైలతుత్థము పాలతుత్థము నేపాళములు తాళకము వీటినిసమభాగములుగ ఖల్వమునందునిచి ఉమ్మెత్తఆకురసముచేమర్దించి కుక్కుటపుటమిడి స్వాంగశీతలమునదీసి మరల అడవిపందిపిత్తముచే భావనజేసి గుంజామాత్రము అనుపానయుక్తముగసేవించిన శీతజ్వరము మానును.

## శీత గజాంకుశము.

శ్లో॥ ఏకభాగంశుద్ధరసంద్విభాగంవత్సనాభకం ।
శిఖితుత్థంత్రిభాగంచచతుర్భాగాచకర్పరీ ।
ఉన్మత్తజద్రవైర్మర్ద్యండోలాయన్త్రేణపాచయేత్ ।
తన్నీత్వాచూర్ణితంకృత్వాగుంజామాత్రంప్రదాపయేత్
శీతజ్వరంనిహంత్యాశురసశ్శీతగజాంకుశః ॥

తా॥ శుద్ధిచేసినపాదరసము 1 భాగముశుద్ధిచేసిననాభి 2 భాగములు శుద్ధిచేసిన మైలతుత్థము 3 భాగములు పాలతుత్థము 4 భాగములు వీటినిఖల్వమునందునిచి వుమ్మెత్త ఆకురసమునమర్దించి. డోలాయంత్రమునందు వండి సాంగశీతలమునదించి మరల చూర్ణించి గుంజామాత్రము అనుపానసహితముగ సేవించిన శీతజ్వరము నివర్తించు.

## శీతభంజన రసము.

శ్లో॥ ద్వితుత్థంమరిచంసూతంఉల్లిపాషాణనాగరం।
కారవల్లీరసేమర్ద్యంకుక్కుటీపుటపాచితం।
మత్స్యపిత్తైతతోభావ్యంగుంజామాత్రంప్రయత్నతః।
శర్కరస్యానుపానేనదేయంశీతజ్వరహరేత్।
హరఃప్రకటితఃపూర్వంనామాయంశీతభంజనః॥

తా॥ మయిలతుత్థము పాలతుత్థము మిరియాలు రసము ఉల్లిపాషాణము శొంఠి వీటినిసమాంశములుగ ఖల్వమున కాకరాకుపసరుచేమర్దించి కుక్కుటపుటమిడి సాంగశీతలమునదీసి మరల చేపచేదుచేభావనజేసి గుంజామాత్రము శర్కరానుపానము నందుసేవించిన శీతజ్వరముహరించు.

## ఆహిక అస్థిగత శీతజ్వరములకు పంచమూర్తి రసము.

శ్లో॥ నేపాళంమూషపాషాణంద్వితుత్థంతాళకంసమం। గృహకన్యారసేమర్ద్యం ద్వియామంచప్రయత్నతః। డోలాయంత్రేపచేద్యామంతస్మిత్త్వామత్స్యపిత్తకే। భావితంక్షణమాత్రంచదేయందుగ్ధానుపానతః। ఆహికాస్థిగతంశీతం హన్తిసత్యంనసంశయః। పంచమూర్తిరసోనామప్రాణినాంహితకారకః॥

తా॥ నేపాళములు ఉల్లిపాషాణము మయిలతుత్థము పాలతుత్థము తాళకము వీటినిసమాంశములుగజేర్చి ఖల్వమునందునిచి కలుబందరసముచే 2 యామములు మర్దించి డోలాయంత్రమున 1 జామువండి సాంగశీతలమునదీసి చేపచేదుచే భావన జేసి శనగగింజలంత ఆవుపాలతోనిచ్చిన ఆహికజ్వరములు అస్థిగతజ్వరములు శీతజ్వరములు ఇవినివర్తించు.

## ఆహికజ్వరములకు మహాజ్వరాంకుశ రసము.

శ్లో॥ శుద్ధసూతంవిషంగంధంధూర్తబీజంత్రిభిస్సమం। చతుర్భ్యశ్ద్విగుణంవ్యోషంచూర్ణందేయంద్విగుంజకం। జమ్బీరకస్య



ద్రావేణహార్ద్రికస్యరసైర్యుతం। మహాజ్వరాంకుశోనామజ్వరాణాంనాశకంపరం। ఏకాహికంద్వ్యాహికంచత్ర్యాహికంచచతుర్థకం। విషమంచత్రిదోషోత్థంహన్తిసద్యోనసంశయః॥ మహాజ్వరాంకుశోనామవిష్ణునాకథితఃపురా॥

తా॥ పాదరసము 1 భాగము విషము 1 భాగము గంధకము వొక భాగము ఉమ్మెత్తవిత్తులు 3 భాగములు శొంఠి పిప్పలి మిరియాలు 12 భాగములు వీటినన్నియు శుద్ధిచేసి ఖల్వమునందునిచి నిమ్మపండ్లరసము అల్లపురసము వీటిచే మర్దించి 2 గురిగింజలంత సేవించిన ఏకాహికము ద్వ్యాహికము త్ర్యాహికము చాతుర్థికము విషము త్రిదోషమువలనబుట్టినజ్వరము ఇవియన్నియు నివర్తించు.

## ఆహికాస్థిగతజ్వరములకు నవనాథరసము.

శ్లో॥ విషంవిషంద్వితుత్థంచరసందొడ్డిశిలావచా। తాళకంగంధకంతుల్యంమర్దితంలశునద్రవే। డోలాయంత్రేదినంపాచ్యంభావ్యంజమ్బూకపిత్తకే। గుంజామాత్రంప్రదాతవ్య మజాక్షీరామపానతః। ఆహికాస్థిగతందోషంశీతజూర్తింహరేత్వరమ్। క్షీరాన్నంశర్కరాయుక్తంభోజయేద్ఘృతసంయుతం। దాహేశీతజలంపీత్వానారికేళోదకంతువా। ప్రాణినాంహితకారోయం నవనాథరసోత్తమః॥

తా॥ నాభి ఉల్లిపాషాణము మయూరతుత్థము పాలతుత్థము శుద్ధరసము దొడ్డిపాషాణము వస తాళకము గంధకము వీటినిసమాంశములుగ వెల్లుల్లిరసముచే మర్దించి డోలాయంత్రమున 1 దినమువండి సాంగశీతలమునదీసి నక్కపిత్తముచే భావనజేసి గుంజామాత్రము మేకపాలతో సేవించిన ఆహిక అస్థిగత దోష శీతజ్వరములు మానును. శర్కర క్షీరఘృతయుక్తమగు అన్నముభుజించి దాహమునకు శీతోదకము నారికేళోదకముపుచ్చుకొనవలయు.

## అష్టజ్వరములకు అమోఘాస్త్ర రసము.

శ్లో॥ విషతాళఫలంచైవగౌరీపాషాణకస్సమః।
నాభిస్సూతంత్రయోభాగానిర్గుండీతులసీద్రవైః।
తిలప్రమాణవటుకాంఛాయాశుష్కాంచకారయేత్।
త్రయోదశసన్నిపాతాఞ్జ్వరానష్టానివారయేత్।

విషమంశీతదోషంచక్షణమాత్రేణనాశయేత్ ।
అనుపానవిశేషేణహ్యమోఘాస్త్రించనామతః॥

తా॥ విషతాళకము 1 భాగము గౌరీపాషాణము 1 భాగము నాభి 3 భాగములు రసము 3 భాగములు వీటినిఖల్వమునందువైచి వావిలి తులసి వీనియాకులరసముచే మర్దించి తిలప్రమాణము వటుకములుజేసి నీడనుయెండించి అనుపానయుక్తముగ నిచ్చిన త్రయోదశసన్నులు అష్టవిధజ్వరములు విషమశీతదోషములు యివియన్నియు నివర్తించు.

అష్టజ్వరములకు చంద్రహాస రసము.

శ్లో॥ ద్విభాగంపారదందద్యాత్షడ్భాగంశుద్ధగంధకం । దరదంతుద్వి
భాగంచచతుర్భాగంతుటంకణం । అమృతంతుద్విభాగంచ
శిలాయాశ్చద్విభాగకం । సురాకారంచతుర్భాగంవ్యోషం
షోడశకంతథా । లవంగైలాద్వయంత్రీణి జాతీఫలద్విభాగకం
దన్తిబీజంసమంచైవజమ్బీరరసమర్దితం। భృంగరాజేసనిర్గుం
డీనాగవల్ల్యార్ద్రివేణచ। త్రిఫలస్యరసేనైవమర్ద్యంఘటిచతు
ష్టయం।ప్రత్యేకంమార్దవంకృత్వాహ్యనుపానవిశేషతః। జ్వర
మష్టవిధంహన్తిసన్నిపాతాంస్త్రయోదశ ॥

తా॥ శుద్ధిజేసినపాదరసము 2 భాగములు శుద్ధిజేసిన అమృతసారగంధకము 6 భాగములు ఇంగలీకము 2 భాగములు వెలిగారము 4 భాగములు నాభి 2 భాగములు మణిశిల 2 భాగములు పొట్లుప్పు 4భాగములు శొంఠి పిప్పలి మిరియాలు 16 భాగములు లవంగాలు 2 భాగములు ఏలకులు 3 భాగములు జాజికాయ 2 భాగములు నేపాళపువిత్తులు 2 భాగములు వీటినన్నియు శుద్ధిజేసి ఖల్వమునందునిచి నిమ్మపండ్ల రసము గుంటగలగరాకు వావిలాకు తమలపాకులు అల్లము కరకతాడి యుసిరికలు వీటి రసములచే ప్రత్యేకప్రత్యేకము 4 ఘడియలుమర్దించి మాషమాత్రము వటుకములు జేసి నీడనువెండించి అనుపానవిశేషసహితముగనిచ్చిన అష్టవిధజ్వరములు త్రయోదశ సన్నిపాతములు ఇవి మానును.

దోషజ్వరములకు విషామృత రసము.

శ్లో॥ నిర్విషంసూతగంధంచప్రత్యేకంచపలంపలం ।
దన్తిబీజానిద్విపలంద్విపలంతాళకంతథా ।



నారికేళాంబునాఖల్వేమర్దయేత్త్రిదినంభిషక్ ।
గుంజామాత్రంప్రదాతవ్యందోషజ్వరవినాశనం ।
నేత్రాంజనేప్యుపయోగంవిషామృతమిదంస్మృతం ॥

తా॥ నిర్విషము రసము గంధగము ఇవి ప్రత్యేకము 1 పలము నేపాళములు 2 పలములు తాళకము 2 పలములు వీటినన్నియు ఖల్వమునందునిచి టెంకాయనీళ్ళచే 3 దినములుమర్దించి గుంజామాత్రము అనుపానయుక్తముగ పుచ్చుకొనిన దోషజ్వరములు నివర్తించుటయేగాక నేత్రములయందు అంజనమునకుసగా యుపయోగించునని తెలియవలయు.

సద్యజ్వరాంకుశము.

శ్లో॥ రసంచనాగవంగంచసమాంశంమేళయేత్తథా ।
అమృతంచాపిసదృశంమర్దయేదుష్ణవారిణా ।
కటుత్రయేణదాతవ్యఃగుంజామాత్రంభిషగ్వరైః।
సద్యజ్వరాంకుశోనామసర్వజ్వరవినాశకః ॥

తా॥ రసము నాగభస్మము వంగభస్మము నాభి వీటినిసమముగజేర్చి ఖల్వమునందునిచి వేడినీళ్ళచేమర్దించి కటుత్రయానుపానముచే గుంజామాత్రము సేవించిన సర్వజ్వరములు నశించు.

సర్వజ్వరములకు భేదిజ్వరాంకుశము.

శ్లో॥ పారదంహింగుళంనాభంప్రత్యేకంనిష్కసమ్మితం ।
ద్వినిష్కంగంధకంచైవటంకణంచద్వినిష్కకం ।
మరీచంపంచనిష్కంస్యాత్ షణ్నిష్కందన్తిబీజకమ్ ।
సింహీఫలరసైర్మర్ద్యంద్వియామంశ్లక్ష్ణతాంనయేత్ ।
మాషమాత్రాంవటీంకృత్వాఛాయాశుష్కాంచకారయేత్
ఆర్ద్రకద్రవయుక్తాంవాజ్వరేజీర్ణేప్రయోజయేత్ ।
సర్వజ్వరహరశ్చైవనామ్నాభేదీజ్వరాంకుశః ॥

తా॥ పాదరసము ఇంగిలీకము నాభి ఇవిప్రత్యేకము * 1 నిష్కముగంధకము నిష్కములు వెలిగారము 2 నిష్కములు మిరియాలు 5 నిష్కములు నేపాళములు నిష్కములు వీటినిఖల్వమునందునిచి ములకపండ్లరసముచే 2 యామములు మెత్తగ

* నిష్కమనగా 1 వరాయెత్తు

మర్దించి మాషమాత్రము వటికలుజేసి నీడనుయెండించి అల్లపురసముచేనిచ్చిన అజీర్ణజ్వరము సర్వజ్వరములు మానును.

### నవజ్వరములకు జ్వరధూమకేతు రసము.

శ్లో॥ అద్యాత్సమంసూతసముద్రఫేనం హింగూలగంధంపరిమర్ద్య శ్రీయామం । నవజ్వరేవల్లయుగం త్రిఘస్రమార్ద్రాంభసాయం జ్వరధూమకేతుః ॥

తా॥ పాదరసము గంధకము ఇంగిలీకము సముద్రఫేనము వీటినన్నియు సమభాగములుగ ఖల్వమునందునిచి అల్లపురసముచే నొకయామమువుర్దించి 2 వల్లముల ప్రమాణము అల్లపురసమునందు 3 దినములు సేవించిన నవజ్వరములు మానును.

### నవజ్వరేభాంకుశ రసము.

శ్లో॥ సగంధటంకంరసమూషణంచవిమర్దితంభావయమీనపిత్తైః ।
దినత్రయంవల్లయుగంప్రదద్యాద్వ్రంతాకతక్రోదనపథ్యమత్ర ।
నవజ్వరేభాంకుశనామధేయఃక్షణేనఘర్మోద్గమమాతనోతి ॥

తా॥ గంధకము వెలిగారము రసము మిరియాలు వీటినిసమముగ చేపచేదుచే భావనజేసి 3 దినములు 2 వల్లములప్రమాణము అవుషధమునిచ్చిన జ్వరమును నశింపంజేసి చమటనుగలుగంజేయు. పథ్యము వంకాయ మజ్జిగతో యుక్తమగు అన్నమిడవలయు.

### వాతజ్వరమునకు పిప్పల్యాది చూర్ణము.

శ్లో॥ తుల్యాంశంమర్దయేత్ఖల్వేపిప్పలీహింగుళంవిషం ।
ద్విగుంజంమధునాదేయంవాతజ్వరవినాశనమ్ ॥

తా॥ పిప్పలి ఇంగలీకము నాభి వీటినిసమాంశములుగ ఖల్వమునమర్దించి 2 గురిగింజలంత తేనెతోనిచ్చిన వాతజ్వరము నివర్తించు.

### ద్రాక్షాది చూర్ణము.

శ్లో॥ ద్రాక్షాదురాలభాపథ్యాచిక్కణంసమభాగతః ।
ఏతాగుడాన్వితానూనంనాశయంత్యనిలజ్వరమ్ ॥

తా॥ ద్రాక్ష దూలగొండి కరకపిందెలు పోకలు వీటినిసమభాగములుగ చూర్ణముజేసి బెల్లముజేర్చి పుచ్చుకొనిన వాతజ్వరము నివర్తించు.



### కఫజ్వర చూర్ణము.

శ్లో॥ కళింగరోహిణీనిశాకటుత్రికేంభకేసరమ్ ।
విచూర్ణితంకఫజ్వరేనిహంతికోష్ణవారిణా ॥

తా॥ కొడిశపాల కటుకరోహిణి మానిపసపు చిత్రమూలము త్రికటుకములు నాగకేసరములు వీటినిసమముగచూర్ణముజేసి కొంచముష్ణముగనుండు ఉదకముతో సేవించిన కఫజ్వరము మానును.

శ్లో॥ లిహేజ్జ్వరార్తస్త్రిఫలాంపిప్పలీంచసమాక్షికామ్ ।
కాసేశ్వాసేచమధునాసర్పిషాచసుఖీభవేత్ ॥

తా॥ కరక తాండ్ర ఉసిరికలు పిప్పళ్ళు వీటినిసమముగచూర్ణముజేసి తేనెతోసేవించిన కఫజ్వరము మానుటయేగాక తేనె నెయ్యి వీటితోసేవించిన కాస శ్వాస ఇవి నివర్తించు.

### కఫజ్వరములకు పిప్పల్యాది చూర్ణము.

శ్లో॥ పిప్పలీంత్రిఫలాంచాపిసమభాగాంజ్వరీలిహేత్ ।
మధునాసర్పిషావాపికాసీశ్వాసీసుఖీభవేత్ ॥

తా॥ పిప్పళ్ళు కరక తాండ్ర ఉసిరికలు వీటినిసమముగచూర్ణముజేసి ఆచూర్ణమున తేనెకలిపి పుచ్చుకొనిన కఫజ్వరముమానుటయేగాక నెయ్యితో పుచ్చుకొనిన కాస శ్వాస ఇవి మానును.

Acc. No. 1656 Vetapalem

శ్లో॥ కట్ఫలంపౌష్కరంశృంగీయవానీకారవీతథా ।
కటుత్రయంచసర్వాణిసమభాగానిచూర్ణయేత్ ।
ఆర్ద్రకస్వరసైర్లిహ్యాన్మధునావాకఫజ్వరీ ।
కాసశ్వాసారుచిఛర్దిశ్లేష్మానిలనివృత్తయే ॥

తా॥ పెద్దకారపండ్లు కోష్ఠ కర్కాటకశృంగి ఓమము అజామోదము శొంఠి పిప్పలి మిరియాలు వీటినిసమభాగములుగ చూర్ణముజేసి అల్లపురసము లేక తేనె వీటితోసేవించిన కఫజ్వరము కాస శ్వాస అరుచి వాంతి శ్లేష్మవాతము వీటిని నివర్తింపంజేయు.

### కఫపిత్తజ్వరమునకు కటుకీచూర్ణము.

శ్లో॥ సశర్కరామక్షమాత్రాంకటుకీంచోష్ణవారిణా ।
పీత్వాజ్వరంజయేజ్జన్మపిత్తశ్లేష్మసముద్భవం ॥

తా॥ అక్షమాత్రము కటుకరోహిణిచూర్ణమున శర్కరజేర్చి యుష్ణోదకముతో సేవించిన కఫపిత్తజన్యమగుజ్వరము నివర్తించు.

## విషజ్వరమునకు నింబాది చూర్ణము.

శ్లో॥ భూనింబపథ్యాఘనకంటకారీత్రాయన్తికానాగరయాసతిక్తః ।
వాట్యాలకచూర్చరకణాపటోలక్షుద్రాజలగ్రంధికపర్పటాశ్చ ।
ఏషాంతత్షోడశకాంగచూర్ణంజ్వరాన్ సమస్తాన్విషమా
న్నిహన్తి ॥

తా॥ నేలవేము కరకపిందెలు ముండ్లకాయ వాకుడు కలుగ్రానుగ శొంఠి దూలగొండి కటుకరోహిణి చిట్టాముదపువేరు కచ్చూరములు పిప్పళ్ళు చేదుపొట్ల ములకవేళ్ళు కురువేరు పిప్పలిమూలము పర్పాటకము వీటినిసమభాగములుగ చూర్ణముజేసి పుచ్చుకొనిన సమస్తవిషమజ్వరములు నివర్తించు.

శ్లో॥ పీత్వోమరీచచూర్ణేనతులసీపత్రజోరసః।
ద్రోణపుష్పభవోవాపినిహన్తివిషమజ్వరాన్ ॥

తా॥ తులసిఆకురసమునందు మిరియాలచూర్ణముజేర్చిగాని లేక తుమ్మిపూలరసమునందు మిరియాలచూర్ణముజేర్చిగాని సేవించిన విషమజ్వరములు మానును.

శ్లో॥ జీరకంగుడసంయుక్తంవిషమజ్వరనాశనం ।
అగ్నిమాంద్యంజయేచ్ఛీతంవాతరోగహరంపరం ॥

తా॥ జీలకఱ్ఱ బెల్లముతోజేర్చి సేవించిన విషమజ్వరము అగ్నిమాంద్యము వాతరోగము శీతము ఇవి నశించు.

## నింబాది చూర్ణము.

శ్లో॥ నిమ్బచ్ఛదోదశపలం త్ర్యూషణంచపలత్రయం । త్రిఫలంత్రి
ఫలాచైవత్రిఫలంలవణత్రయం । ద్వౌక్షారౌద్విపలంచైవయ
వానీపలపంచకమ్।సర్వమేకీకృతంచూర్ణంప్రత్యూషంభక్షయే
న్నరః।ఏకాహికంద్వాహికంచతథాత్రిదివసజ్వరం।చాతుర్థికం
మహాఘోరంశమయేత్సంతతజ్వరం ॥

తా॥ వేపపట్ట 10 పలములు శొంఠి పిప్పలి మిరియాలు 3 పలములు కరకతాడి యుసిరికలు 3 పలములు 3 లవణములు 3 పలములు; ద్విక్షారములు 2 పలములు ఓమము 5 పలములు వీటినన్నియుజేర్చి చూర్ణముజేసి ప్రాతఃకాలమునందు భక్షిం



చిన ఏకాహికజ్వరము ద్వ్యాహికజ్వరము త్ర్యాహికజ్వరము చాతుర్థికజ్వరము సంతతజ్వరము ఇవియన్నియు నశించు.

## భృంగరాజ చూర్ణము.

శ్లో॥ సమూలభృంగరాజంచఛాయాశుష్కంవిచూర్ణయేత్ ।
తత్సమంత్రిఫలాచూర్ణంసర్వతుల్యాసితాభవేత్ ।
ఏకీకృత్యపలైకంభక్షయేచ్చానుపానతః ।
అగ్నిమాంద్యంచవిడ్బంధంపాండుతాంహరతేధ్రువం ॥

తా॥ గుంటగలగరను సమూలముగ నీడనుయెండించి చూర్ణముజేసి ఆచూర్ణమునకుసమముగ కరక తాడి ఉసిరికలచూర్ణముజేర్చి యీచూర్ణమునకు సమముశర్కరజేర్చికలిసి అనుపానయుక్తముగ 1 పలముభక్షించిన అగ్నిమాంద్యము మలబద్ధము పాండువు ఇవిమానును.

## దీప్యాది చూర్ణము.

శ్లో॥ దీప్యాజయారామఠవహ్నివిశ్వక్షారద్వయంజీరకయుగ్మకృష్ణా ।
ఫలత్రయంసంచలసైంధవంచకృతంహిచూర్ణంవిషమజ్వరఘ్నం ॥

తా॥ ఓమము కరకకాయలు ఇంగువ చిత్రమూలము శొంఠి యవక్షారము సజ్జక్షారము నల్లజీలకఱ్ఱ మంచిజీలకఱ్ఱ పిప్పలి కరక తాడి వుసిరికలు పాదిరిలవణము సైంధవలవణము వీటినన్నియు చూర్ణముజేసి సేవించిన విషమజ్వరము నివర్తించు.

## శీతజ్వరమునకు గోజిహ్వాకాది చూర్ణము.

శ్లో॥ గోజిహ్వాచజయామూలంపిష్ట్వాతండులవారిణా ।
పీతంశీతజ్వరంహన్తిపాఠాద్భిర్మరిచానిచ ॥

తా॥ కోడెవేరు కరకవేరు బియ్యముకడిగిననీళ్ళతోనూరి సేవించినను లేక అగలుశొంఠికషాయమున మిరియాలచూర్ణముజేర్చి సేవించినను శీతజ్వరము నివర్తించు.

## జీరకాది చూర్ణము.

శ్లో॥ జీరకంలశునంవ్యోషంపాఠాంపిష్ట్వోష్ణవారిణా ।
శీతజ్వరస్యాగమనేపిబేద్గుడయుతేనచ ॥

తా॥ జీలకఱ్ఱ వెల్లుల్లి శొంఠి పిప్పలి మిరియాలు అగలుశొంఠి వీటినన్నియు ఉష్ణోదకముచేనూరి జ్వరాదియందే గుడయుక్తముగ పుచ్చుకొనిన శీతజ్వరము నివర్తించు.

## భూతభైరవ చూర్ణము.

శ్లో॥ తాళకంశుక్తికాచూర్ణంతుల్యంతత్రోభయోరపి। నవమాంశం తుతుత్థంస్యాన్మర్దయేత్కన్యకాద్రవైః। తత్తుసంశుష్కము పత్రైర్వానైర్గపుటేపచేత్। శీతంతత్పేషయేచూర్ణం గుంజామాత్రంసితాయుతం। ప్రభాతేభక్షయేత్తేన యాతిశీతజ్వరః క్షయం।వాన్తిర్భవతిస్యాపికస్యాపినభవత్యపి। ఏకేనదివసేనైవ శీతజ్వరహారంపరమ్। మధ్యాహ్నసమయేపథ్యంభక్తంశిఖరిణీతథా॥

తా॥ తాళకము ముత్యపుచిప్పచూర్ణము ఈ రెంటినిసమముగజేర్చి వీటికి 9 దోభాగము మయిలతుత్థము వీటిని ఖల్వమునందునిచి కలబందరసాన మర్దించి యెండించి మూషయందునిచి యేరుపిడకలచే గజపుటమిడి సాంగశీతలమునదీసి చూర్ణముజేసి గుంజామాత్రము శర్కరజేర్చి ప్రాతఃకాలమున సేవించిన శీతజ్వరమునశించు. మఱియు దీనినిపుచ్చుకొనిన వాంతియగు. ఒకానొకనికి కాకపోవును. ఒకదినమునకు శీతజ్వరము నివారించు. మధ్యాహ్నమున అన్నముబెట్టి ఉదకదోషము నివర్తించుటకై చిల్లగింజపొడి నివ్వవలయు.

## పథ్యాది చూర్ణము.

శ్లో॥ పథ్యాశక్రశతాచూర్ణంకర్షమాత్రంగుడేనచ।
భక్షితంనాశయత్యాశుశీతకంవిషమజ్వరం॥

తా॥ కరక్కాయలు కొడిశపాల వీటినిసమముగచూర్ణముచేసి కర్షమాత్రము గుడసహితముగసేవించిన విషమశీతజ్వరము నివర్తించు.

## తాళిసాది చూర్ణము.

శ్లో॥ తాళీసంమరిచంశుంఠీ పిప్పలీవంశరోచనమ్। ఏకద్విత్రిచతుఃపంచకర్షైర్భాగాన్ప్రకల్పయేత్। ఏలాత్వచోస్తుకర్షార్థం ప్రత్యేకంభారమావహేత్। ద్వాత్రింశత్కర్షతులితాప్రదేయాశర్కరాబుధైః। తాళీసాద్యమిదంచూర్ణంరోచనంపాచ సంస్కృతమ్। కాసశ్వాసజ్వరహారం ఛర్ద్యతీసారనాశనమ్। శోఫాధ్మానహరంప్లీహగ్రహణీపాండురోగజిత్। పక్త్వావాశర్కరాచూర్ణంక్షిపేత్సాగుటీకామతా॥



తా॥ తాళిసపత్రి 1 భాగము మిరియాలు 2 భాగములు శొంఠి 3 భాగములు పిప్పలి 4 భాగములు తవక్షీరి 5 భాగములు ఏలకలు $\frac{1}{2}$ భాగము లవంగపట్ట $\frac{3}{4}$ భాగము ఇటులజేర్చి చూర్ణముజేసి 32 భాగములు శర్కరచేర్చి సేవించిన రుచి అగ్నిదీప్తి వీటినిగలుగంజేయుటయేగాక కాస శ్వాస జ్వరము వాంతి అతిసారము శోఫ కడుపుబ్బుట ప్లీహ గ్రహణి పాండురోగము వీటినినశింపజేయు.

## త్రిఫలాది చూర్ణము.

శ్లో॥ కాసశ్వాసజ్వరహరాపిప్పలీత్రిఫలాయుతా।
చూర్ణితామధునాలీఢాభేదినీచాగ్నిబోధినీ॥

తా॥ పిప్పళ్ళు త్రిఫలములు వీటినిసమముగచూర్ణముజేసి తేనెతోసేవించిన భేది అగ్నిదీప్తి వీటినిగలుగంజేయుటయేగాక కాస శ్వాస జ్వరమువీటినినశింపంజేయు.

## లవంగాది చూర్ణము.

శ్లో॥ లవంగజాతీఫలపిప్పలీనాంభాగంప్రతల్ప్యాక్షసమానమేషాం। పలద్వయంవైమరిచస్యదేయంపలానిచత్వారిమహౌషధస్య। సితాసమంచూర్ణమిదంప్రగృహ్యరోగాంశ్చచాశుప్రబలాన్నిహన్తి। కాసజ్వరారోచకమేహగుల్మశ్వాసాగ్నిమాంద్యగ్రహణీప్రదోషం॥

తా॥ లవంగములు జాతీఫలము పిప్పలి వీటినిసమాంశములుగ ప్రత్యేకము కర్షమెత్తు చూర్ణించి మిరియాలచూర్ణము 2 పలములు శొంఠిచూర్ణము 4 పలములు యీచూర్ణమునకు సమముగ శర్కరజేర్చి సేవించిన ప్రబలమగురోగములు కాస జ్వరము అరుచి మేహములు గుల్మములు శ్వాస అగ్నిమాంద్యము గ్రహణిదోషము వీటిని నివర్తింపంజేయు.

## దారుణజ్వరములకు ధాన్యాదిచూర్ణము.

శ్లో॥ ధాన్యంలవంగంత్రితయంచశుంఠీ కోష్టాంబుపీతంతరుణజ్వరాపహమ్। తేభ్యశ్శృతంవారితథాగ్నిమాంద్యంశ్వాసాద్యజీర్ణం విషమంచవాతమ్॥

తా॥ ధనియాలు లవంగములు శొంఠి వీటినిసమభాగములుగచూర్ణించి ఆ చూర్ణమును కొంచముష్ణముగనుండు వుదకముచే సేవించిన తరుణజ్వరము నివర్తించు. లేక వీటినికషాయముకాచి పుచ్చుకొనిన అగ్నిమాంద్యము శ్వాస అజీర్ణము విషమవాతము ఇవి నశించు.

## గోరోచనాది చూర్ణము.

శ్లో॥ గోరోచనంచమరిచంరాస్నాకుష్ఠంచపిప్పలీ ।
ఉష్ణోదకేనపీతంచసర్వజ్వరవినాశనమ్ ॥

తా॥ గోరోచనము మిరియాలు సన్నరాస్న కోష్ఠము పిప్పలి వీటినిసమముగ చూర్ణించి ఉష్ణోదకముతోటి సేవించిన సర్వజ్వరములు మానును.

## సర్వజ్వరములకు సితోపలాది చూర్ణము.

శ్లో॥ సితోపలాషోడశస్యాదష్టౌస్యాద్వంశరోచనా । పిప్పలీస్యాచ్చ
తుఃకర్షాహ్యేలాస్యాచ్చద్వికర్షికా । ఏకకర్షస్త్వచఃకార్యం
చూర్ణయేత్సర్వమేకతః । సితోపలాదికంచూర్ణంమధు
సర్పిర్యుతంలిహేత్ । కాసశ్వాసక్షయహరంహస్తపాదాంగదా
హాజిత్ । మందాగ్నింసుప్తజిహ్వాత్వంపార్శ్వశూలమరోచకం ।
జ్వరమూర్ధ్వగతంరక్తంపిత్తమాశువ్యపోహతి ॥

తా॥ శర్కర 16 కర్షములు వెదురుప్పు 8 కర్షములు పిప్పళ్ళు 4 కర్షములు ఏలకలు 2 కర్షములు లవంగపట్ట 1 కర్షము వీటినన్నియుజేర్చి చూర్ణించి తేనె నెయ్యి వీటితో సేవించిన కాస శ్వాస క్షయ హస్తములు పాదములు శరీరము ఇవిమండుట అగ్నిమాంద్యము సుప్తజిహ్వాత్తము పార్శ్వశూల అరుచి జ్వరము ఊర్ధ్వగతరక్తవికారము పిత్తము వీటినిశీఘ్రముగ నశింపజేయు.

## అష్టవిధజ్వరములకు భార్గ్యాది చూర్ణము.

శ్లో॥ భార్గీకర్కటశృంగీచచవ్యంతాళీసపత్రకం । మరిచంమాగధీ
మూలంప్రత్యేకంద్విపలంభవేత్ । షట్పలంశృంగబేరంచద్వి
పలంపిప్పలీద్వయమ్। చాతుర్జాతముశీరంచపలమేకంపృథక్పృ
థక్ । చాతుర్జాతసమాశుభ్రాశర్కరాసమయోజితా । జ్వర
మష్టవిధంహంతికాసంశ్వాసంచదారుణమ్ । శోఫశూలోదరా
ధ్మానదోషత్రయహరంపరం ॥

తా॥ భారంగి కర్కాటకశృంగి చవ్యము తాళిసపత్రి మిరియాలు మోడి వీటి నన్నియు ప్రత్యేకముగ రెండేసిపలములుజేర్చి శొంఠి 6 పలములు మంచిపిప్పళ్ళు గిజపిప్పళ్ళు 2 పలములు చాతుర్జాతములు వట్టివేళ్లు వీటినిప్రత్యేకముగ నొక్కొక్క పలము చూర్ణించి చాతుర్జాతమునకు సమముగచక్కెర చేర్చి సేవించిన అష్టవిధ



జ్వరములు కాస శ్వాస వాపు శూల ఉదరము ఆధ్మానము దోషత్రయములు ఇవి యన్నియు నశించు.

## పిత్తజ్వరమునకు శతధౌత ఘృతము.

శ్లో॥ శతధౌతఘృతస్యాలేపతోదవథుర్నాశముపైతితత్క్షణాత్
అథవాపిచుమందపత్రజస్వరసప్రోత్థితఫేనలేపతః ॥

తా॥ 100 మార్లు కడగబడిన ఘృతమును లేపనముజేసిన పిత్తజ్వరము మానును. లేక వేపాకురసమునుచిలికి ఆరసమునందుపుట్టిన నురుగును లేపనముజేసినను పిత్తజ్వర మంటలు మానును.

## విషమజ్వరములకు పంచతిక్త ఘృతము.

శ్లో॥ వృషనింబామృతావ్యాఘ్రీపటోలానాంశ్రితేనచ ।
కల్కేనపక్వంసర్పిస్తునిహన్యాద్విషమజ్వరాన్ ।
పాండుంకుష్ఠంవిసర్పంచక్రిమీనర్శాంసినాశయేత్ ॥

తా॥ అడ్డసరము వేప తిప్పతీగె వాకుడు చేదుపొట్ల వీటియొక్క కల్కముల నెయ్యిజేర్చి కాచి లేపనముజేసిన విషమజ్వరములు పాండువు కుష్టువు విసర్పిక్రిములు అర్శ వీటిని నశింపంజేయు.

## షట్పల ఘృతము.

శ్లో॥ శుంఠీకణాచిత్రకంచచవ్యంగ్రంథికమేవచ । కుర్యాత్పంచపలా
న్భాగానేకైకస్యచకుట్టితాన్ । జలద్రోణేవిపక్తవ్యం యావ
త్పాదావశేషితం । ఘృతైస్తుపలికైఃకల్కైఃసైంధవేనసమ
న్వితైః । షట్పలంనామవిఖ్యాతంవిషమజ్వరనాశనం । కాస
శ్వాసాతిదౌర్బల్యప్రతిశ్యాయిత్వమేవచ । ప్లీహోర్ధ్వవాత
శ్వయథుపాండురోగాంశ్చనాశయేత్ ॥

తా॥ శొంఠి పిప్పలి చిత్రమూలము చవ్యము మోడి వీటినన్నియు ప్రత్యేకము 10 పలములుచేర్చి నలియగొట్టి ద్రోణప్రమాణజలమునందువైచి నాలవభాగము మిగులునటులకాచి సైంధవలవణముజేర్చి కాచిన షట్పలఘృతమనంబడు. దీనిలేపనముచే విషమజ్వరములు కాస శ్వాస మిక్కిలిదౌర్బల్యము పీనస ప్లీహ ఊర్ధ్వవాతము పాండురోగము ఇవియన్నియు నివర్తించు.

## అమృతాద్య ఘృతము.

శ్లో॥ అమృతాత్రిఫలాపటోలయాసైస్సంపక్వంవిధివత్ఘృతేవిపక్వమ్।
విషమజ్వరనాశనంప్రధానంక్షయగుల్మారుచికామలాపహారి॥

తా॥ తిప్పతీగె కరక తాడి ఉసిరికలు చేదుపొట్ల దూలగొండి వీనికషాయము నందు నెయ్యిజేర్చి కాచిన అమృతాద్యఘృతమనంబడు. దీనిని సేవించిన విషమజ్వరము క్షయ గుల్మము అరుచి కామిల వీటినినశింపజేయు.

## శుంఠ్యాది ఘృతము.

శ్లో॥ శుంఠీకణాగ్రంధికచవ్యవహ్నిక్షారాఃపృథక్త్వేకపలప్రమాణాః।
ప్రస్థంఘృతంనాగరవారిమస్తూప్రస్థద్వయంతద్విపచేత్కషాయే।
సంసిద్ధమాజ్యంవిషమజ్వరేషుజీర్ణజ్వరేవత్సరభవేపిశస్తం॥

తా॥ శొంఠి పిప్పళ్ళు మోడి చవ్యము చిత్రమూలము యవక్షారము వీటిని ప్రత్యేకముగ నొక్కొక్కపలముజేర్చి కషాయముపెట్టి 1 ప్రస్థము నెయ్యి 1 ప్రస్థము అల్లపు రసము పెరుగుమీది తేట 1 ప్రస్థమువైచి ఘృతపక్వముగకాచి సేవించిన విషమజ్వరములు జీర్ణజ్వరములు సంవత్సరజ్వరము ఇవియన్నియు నశించు.

## ఆహికజ్వరములకు అమృతషట్పల ఘృతము.

శ్లో॥ నాగరంచవిశాక్షారఃపిప్పలీమూలచిత్రకం। కృష్ణాచసలికా
న్యాగార్ఘృతప్రస్థేవిపాచయేత్।శృంగబేరరసఃప్రస్థంతథై
వచ। ఏకాహికంద్వ్యాహికంచ త్ర్యాహికంచచతుర్థకం।
ఏతాన్సర్వాజ్వరాన్హన్తినిర్మూలంచకురుతేభృశమ్। దుర్నా
మశ్వాసకాసఘ్నంబలవర్ణాగ్నివర్ధనమ్॥

తా॥ శొంఠి చవ్యము యవక్షారము పిప్పలిమూలము చిత్రమూలము పిప్పళ్ళు వీటినన్నియు ప్రత్యేక మొక్కొక్కపలముజేర్చి కల్కముజేసి అందునెయ్యి ప్రస్థము అల్లపురసముప్రస్థము తేనెప్రస్థముజేర్చి కాచిన అది అమృతషట్పలఘృత మనంబడు. నది పుచ్చుకొనిన ఏకాహికము ద్వ్యాహికము త్ర్యాహికము చాతుర్థికము మొదలగుజ్వరములు దుర్నామ శ్వాస దగ్గు వీటినినశింపజేయుటయేగాక శరీరపుష్టి బలము కాంతి అగ్నిదీప్తి వీటిని గలుగంజేయు.



## జీర్ణజ్వరములకు వాసాది ఘృతము.

శ్లో॥ వాసాంగుడూచీంత్రిఫలాంత్రాయమాణాందురాలభాం।
పక్త్వాతేనకషాయేణపయసోద్విగుణేనచ।
పిప్పలీముస్తమృద్వీకాచందనోత్పలనాగరైః।
కల్కీకృతైశ్చవిపచేద్ఘృతంజీర్ణజ్వరాపహమ్॥

తా॥ అడ్డసరము తిప్పతీగె కరక తాడి ఉసిరికలు కలుగ్రానుగ దూలగొండి వీటినిసమాంశములుగ కషాయముపెట్టి ఆకషాయమునకు రెండింతలు పాలుచేర్చి పిప్పలి తుంగముస్తలు ద్రాక్ష రక్తచందనము తామరకాడలు శొంఠి వీటినికల్కముచేసి ఆకషాయమునందుజేర్చి కాచిన వాసాదిఘృతమనంబడు. దీనినిసేవించిన జీర్ణజ్వరములు నివర్తించు.

## పిప్పల్యాది ఘృతము.

శ్లో॥ పిప్పల్యశ్చందనంముస్తముశీరంకటురోహిణీ। కళింగకాత్వామ
లకీశారిబాతివిశాషాస్థిరా।ద్రాక్షామలకబీజానిత్రాయమాణా
నిదిగ్ధికా।సిద్ధమేతద్ఘృతంసద్యోజీర్ణజ్వరమపోహతి। క్షయం
కాసంశిరశ్శూలంపార్శ్వశూలమరోచకం। అంగాభితాపమ
గ్నించవిషమంసన్నియచ్ఛతి। పిప్పల్యాదిత్విదంక్వాపి తంవై
క్షీరేణపచ్యతే॥

తా॥ పిప్పళ్ళు రక్తచెందనము తుంగముస్తలు కురువేరు కటుకరోహిణి కొడిశపాల ఉసిరికవొలుపు సుగంధపాల అతివస కోలపొన్న ద్రాక్ష ఉసిరికవిత్తులు కలుగ్రానుగ వాకుడు వీటినిసమాంశములుగవైచి కల్కముచేసి అందుపాలుచేర్చి కాచిన నది పిప్పల్యాదిఘృతమనంబడు. దీనినిపుచ్చుకొనిన జీర్ణజ్వరము సద్యస్కాలమునందే నివర్తియగుటయేగాక క్షయ దగ్గు తలపోటు పార్శ్వశూల అరుచి దేహమందలిమంట విషమాగ్ని వీటినినశింపజేయు.

## భూతజ్వరమునకు మధూకనస్యము.

శ్లో॥ మధూకసారంమరిచంసైంధవంపిప్పలీవచా।
సంజ్ఞాప్రబోధనంనస్యందేయంభూతజ్వరేసదా॥

తా॥ ఇప్పబంక మిరియాలు సైంధవలవణము పిప్పళ్ళు వస వీటినిసమముగజేరి చూర్ణించి నస్యముచేసిన సంజ్ఞనుగలుగజేసి భూతజ్వరమును నివర్తింపజేయు.

శ్లో॥ కుర్యాద్భూతజ్వరేనస్యంవ్యోషాష్టతులసీదళైః॥

తా॥ శొంఠి పిప్పలి మిరియాలు వీటినిచూర్ణముజేసి 8 తులసీదళములతోఁ జేర్చి నస్యముచేసిన భూతజ్వరము మానును.

## దోషజ్వరమునకు నస్యము.

శ్లో॥ ఏరండతైలబీజాని మరిచంయోజయేద్భిషక్ ।
నస్యందోషజ్వరంహన్తిమరిచంమాక్షికేనవా ॥

తా॥ ఆముదము ఆముదపువిత్తులు మిరియాలు వీనినిగూర్చి నస్యముజేసినను లేక తేనె మిరియాలపొడి వీటినిజేర్చి నస్యముజేసినను దోషజ్వరములు నివర్తించు.

శ్లో॥ అగస్త్యపత్రస్వరసేసైంధవంత్ర్యూషణంయుతం ।
నస్యందోషజ్వరంహన్తికన్యాక్షీరేకణాయుతం ॥

తా॥ సైంధవలవణము శొంఠి పిప్పలి మిరియాలు వీటిని చూర్ణముజేసి అగిశాకురసముచేగాని చనుబాలనుగాని నస్యముజేసిన దోషజ్వరములుమానును.

## శీతజ్వర నస్యము.

శ్లో॥ గిరికర్ణ్యాశ్చమూలంచమరిచంలశునాయుతం ।
నస్యంశీతజ్వరంహన్తిఏకద్విత్రిచతుర్థకం ॥

తా॥ కొండగోగువేరుచెక్క మిరియాలు వెల్లుల్లి వీటినిజేర్చినూరి నస్యముజేసిన ఆహికజ్వరములుమానును.

## ఆహికజ్వర నస్యము.

శ్లో॥ అజామోదాసైంధవంచమరిచంలశునంసమం ।
అర్కపత్రరసేనస్యంఆహికజ్వరనాశకమ్॥

తా॥ జిల్లేడాకురసములో ఓమము సైంధవలవణము మిరియాలు వెల్లుల్లినూరి కలిపి నస్యముచేసిన ఆహికజ్వరములు మానును.

## చాతుర్థికజ్వరములకు హింగూనస్యము.

శ్లో॥ చాతుర్థికోగచ్ఛతిరామఠస్యఘృతేనజీర్ణేనయుతస్యనస్యాత్ ।
లీలావతీనాంనవయౌవనానాంముఖావలోకాదివసాధుభావః॥

తా॥ పాతనెయ్యితోటి ఇంగువచాది కలిపి నస్యముచేసిన విలాసముగలిగిన యౌవనముగల స్త్రీముఖదర్శనమువలన సాధుభావమెటులనశించునో అటులనే చాతుర్థికజ్వరమునగా నశించు.



శ్లో॥ అఖండితశరత్కాలకళానిధిసమాననే ।
చాతుర్థికహరంనస్యంమునిద్రుమదళాంబునా ॥

తా॥ సంపూర్ణమగు శరత్కాలచంద్రునితోసమమగు ముఖముగల ప్రియురాలా! అవిశాకురసమును నస్యముజేసిన చాతుర్థికజ్వరము మానును.

## జీర్ణజ్వరములకు నస్యము.

శ్లో॥ శిరోగౌరవశూలఘ్నమింద్రియప్రతిబోధనమ్ ।
జీర్ణజ్వరేరుచికరందద్యాచ్ఛీర్షవిరేచనమ్ ।
మధునావాథతైలేనజ్వరఘ్నైనప్రయోజయేత్ ॥

తా॥ జీర్ణజ్వరమునందు తేనెచేగాని లేక తైలముచేగాని నస్యముజేసిన తలబరువు శూల ఇంద్రియములకు జాగ్రత ఇవిగలుగునని యెరుంగవలయు.

## మూర్ఛాజ్వరమునకు ఆర్ద్రికాది నస్యము.

శ్లో॥ ఆర్ద్రికస్వరసైర్నస్యంమూర్ఛాయామాచరేన్నరః॥

తా॥ మూర్ఛాజ్వరమునందు అల్లపురసమును నస్యముజేసిన నది నివర్తించు.

## జ్వరహరధూపములు.

శ్లో॥ ఆరణ్యతులసీబిల్వంకాకజంఘాకుశోనిశా ।
ఖరవిష్ఠాకాకపక్షఃధూపోయంజ్వరనాశకః ॥

తా॥ అడవితులసి మారేడుబంక వెర్రిఅత్తి దర్భ పసపు గాడిదలద్ది కాకియాకెలు వీటినిజేర్చి దూపమువేసిన జ్వరము మానును.

## శీతజ్వర ధూపము.

శ్లో॥ లశునత్వక్సాజమోదంశుష్కగౌళికరామఠం ।
ఆరణ్యతులసీయుక్తంధూపశ్శీతజ్వరంహరేత్ ॥

తా॥ ఉల్లిపొట్టు ఓమము ఎండినబల్లి ఇంగువ కుక్కగగ్గెర (అడవితొలసి) వీటి నన్నియుజేర్చి పొగవేసిన శీతజ్వరము నివర్తించు.

## దోషజ్వర ధూపము.

శ్లో॥ మహిసాక్షీసర్పపశ్చకృష్ణాజీరకబంధకీ ।
అర్కపుష్పంకుశోహింగుసాజమోదంహరీతకీ ।
ఏరండతైలసంయుక్తంధూపోయందోషనాశనః ॥

తా॥ మహిసాక్షి తెల్లావాలు పిప్పళ్ళు జీలకఱ్ఱ వెలమసంధి జిల్లేముపువ్వు దర్భ దక్షయింగువ ఓమము కరక్కాయ వీటినన్నియుచూర్ణించి ఆముదముతోజేర్చి పొగవేసిన దోషములుమానును.

### జ్వరములకు అజాదిధూపము.

శ్లో॥ అజాయాశ్చర్మరోమాణివచాకుష్ఠంపలంకషా ।
నింబపత్రాణిమధుచధూపనంజ్వరనాశనమ్ ॥

తా॥ మేకచర్మమునందలి రోమములు వస కోష్టు పల్లేరు వేపాకు తేనె వీటి నన్నియుచేర్చి ధూపమిడిన జ్వరములు నివర్తించు.

### విషమజ్వరమునకు వచాదిధూపము.

శ్లో॥ వచాహరీతకీసర్పిర్ధూపస్స్యాద్వైషమజ్వరే ॥

తా॥ వస కరక్కాయ వీటినిచూర్ణముజేసి నెయ్యిచేర్చి ధూపమిడిన విషమ జ్వరము మానును.

### సర్వజ్వరములకు మసూరా ధూపము.

శ్లో॥ మసురాతుషకై ర్ధూపస్సర్వజ్వరగనాపహః ॥

తా॥ చిరశనగపొట్టు ధూపమిడిన సర్వజ్వరములు నివర్తించు.

### గుగ్గులాది ధూపము.

శ్లో॥ పురధ్యామవచాసర్జనింబార్కాగరుదారుభిః।
సర్వజ్వరహరోధూపఃశ్రేష్ఠోయమపరాజితః ॥

తా॥ గుగ్గిలము కామంచిగడ్డి వస సర్జరసము వేపాకు జిల్లేడాకు రక్తచందనము దేవదారు వీటినన్నియు చూర్ణముచేసి ధూపమిడిన సర్వజ్వరములు హరించు.

### చాతుర్థికజ్వరమునకు ఉలూకపక్ష ధూపము.

శ్లో॥ కృష్ణాంబరేదృఢంబద్ధోగుగ్గులూలూకపక్షకః ।
ధూపశ్చాతుర్థికంహన్యాత్తమసూర్యఇవోదితః ॥

తా॥ నల్లగుడ్డయందు గుగ్గిలము గుడ్లగూబరెక్కలుకట్టి ధూపమిడిన చాతుర్థిక జ్వరము నివర్తించు.

### విషమజ్వరములకు సైంధవాద్యంజనము,

శ్లో॥ సైంధవంపిప్పలీచైవతండులాస్సమనశ్శిలాః ।
నేత్రాంజనంతైలపిష్టంశస్యతేవిషమజ్వరే ॥



తా॥ సైంధవలవణము పిప్పళ్ళు తండులములు మణిశిల వీటినితైలముచేనూరి నేత్రములకు అంజనంబిడిన విషమజ్వరములు మానును.

### ద్వ్యాహిక జ్వరాంజనము.

శ్లో॥ ఊర్ణనాభిస్థజాలేనవర్తింకృత్వాప్రయత్నతః ।
జ్వాలయేత్తిలతైలేనకజ్జలంగ్రాహయేచ్ఛనైః ।
అంజయేన్నేత్రయుగళంద్వ్యాహికంతుజ్వరంజయేత్ ॥

తా॥ సాలెపురుగు అల్లినజాలమును తెచ్చి వత్తిజేసి నూనెచేవెలిగించి కాటుక బట్టి ఆకాటుకను కన్నులకంజనంబిడిన ద్వ్యాహికజ్వరము నివర్తించు.

### ⟶ జ్వరానుపానములు. ⟶

శ్లో॥ జీరకంచత్రికటుకంనిర్గుండీవహ్నిభృంగరాట్ ।
వాశాగుడూచీశిగ్రుత్వక్నాగవల్లీదళానిచ ।
శర్కరాతులసీచాథలవంగంలశునంఘనా ।
ఇమానిచానుపానానిజ్వరాణాంభిషగుత్తమాః ॥

తా॥ జీలకఱ్ఱ శొంఠి పిప్పలి మిరియాలు వావిలి చిత్రమూలము గుంటగలగర అడ్డసరము తిప్పతీగ మునగచెక్క తమలపాకురసము చక్కెర తులసి లవంగములు వెల్లుల్లి తుంగముస్తలు యివి జ్వరానుపానములని తెలియవలయు.

### జ్వర కృత్యములు.

శ్లో॥ వమనంలంఘనంకాలేయవాగూస్స్వేదనానిచ । కటుస్తిక్తోరస
శ్చేతిపాతనంతరుణజ్వరే॥సన్నిపాతేత్విదంసర్వంకుర్యాదామేక
ఫాపహమ్।అవలేహాంజనంనస్యంగండూషశ్చరసక్రియాః ।
పాదయోర్హస్తయోర్మ్లేకంతకూపేచగండయోః । స్వేదే
భ్రిష్టకుళుత్థానాంచూర్ణఘర్షణమేవచ ॥

తా॥ తరుణజ్వరమునందు వమనము లంఘనము ప్రాతఃకాలమున యవాగు ప్రాశనము చెమటతీయుట కారము చేదు యీరసములనిచ్చుట వీటినింజేయవలయు. సన్నిపాతజ్వరమునందు యీ పైజెప్పబడిన యుపచారములన్నియుంజేయవలయు. ఆమజ్వరమునందు కఫనాశకక్రియలు అవలేహము అంజనము నస్యము గండూషము చెమటరాబట్టుట కషాయము వీటినింజేయవలయు. మరియు అరిచేతులు అరికాళ్ళు

కుతికపల్లము దవడలు వీటియందు చమటగలిగినయడల ఉలవలువేయించి చూర్ణము చేసి ఆచమటగల ప్రదేశముల రాచవలయు.

## మధ్యమజ్వర పథ్యములు.

శ్లో॥ పురాతనాఃషష్టికశాలయశ్చ వార్తాకసౌభాంజనకారవేల్లం। వేత్రాగ్రమాషాఢఫలంతథైవ కర్కోటికంమూలకపోతికాంచ ॥ ముద్గైర్మసూరైశ్చణకైఃకుళుత్థైర్మకుష్ఠకైర్వావిహితశ్చయూషః। పాతామృతావాస్తుకతండులీయజీవన్తిశాకానిచకాకమాచీ ॥ ద్రాక్షాకపిత్థానిచదాడిమానివైకంకతాన్యేవపచేలిమాని। అఘూనిసాత్మ్యానిచభేషజానిపథ్యానిమధ్యజ్వరిణామమూని ॥

తా॥ 60 దినములుపంటగల పాతబియ్యపుఅన్నము వంకాయలు మునగకాయలు కాకరకాయలు వెదురుమొలకలు మినపకాయలు కందికాయలు దోసకాయలు కపోతక ముల్లంగి వీటికూరలు పెసలు చిరిశనగలు శనగలు ఉలవలు అడవిపెసలు వీటియూషము అగలుశొంఠి తిప్పతీగె చకోతపుకూర చిర్రికూర పాలకూర కాచి యీయాకు కూరలు ద్రాక్ష వెలగ దాడిమ పక్వములుగల నీఫలములులఘువు హితముగనుండు ఔషధములు వీటినన్నిటిని మధ్యజ్వరితునికివ్వందగు.

## జ్వర పథ్యములు.

శ్లో॥ తండులీయకవాస్తూకబాలమూలకపర్పటాః । పటోలంతిక్తశాకంచగుడూచీపల్లవాన్యపి । కాలశాకంనింబపుష్పంమారిమందార్వికాదళం । జీవన్తీచాపిచాంగేరీసునిషణ్ణకమావికైః। పత్రశాకప్రియాణాంతు జ్వరితానాంప్రదాపయేత్ । ముద్గాన్మసూరాన్చణకాన్కుళుత్థాంశ్చమకుష్ఠకాః । యూషార్థం యూషసాత్మ్యానాంజ్వరితానాంప్రదాపయేత్ । లావాన్కపింజలానేణాన్పృషతాన్శరభాన్ఛశాః । కాలపుచ్ఛాఃకురంగాశ్చతథైవమృగమాత్రకాః । మాంసార్థంమాంససాత్మ్యానాంజ్వరితానాంప్రధాపయేత్ । సారసక్రౌంచశిఖినస్తథాతిత్తిరికుక్కుటాః । జ్వరితానాంనశస్యన్తేఇతికేచిద్వ్యవస్థితాః।



వృన్తాకంపీలుకర్కోటపటోలకకటిల్లకమ్।ఫలశాకకృతేదేయం సర్వంనిస్నేహమేవచ।వత్సరోషితధాన్యస్యతండులాద్యంజ్వరేహితం।రోటికార్థంప్రదాతవ్యంద్వివర్షోషితమల్పశః। గోధూమాదియథాసాత్మ్యమన్యదప్యల్పమర్పయేత్ ॥

తా॥ చిర్రికూర చకోతపుకూర లేతముల్లంగి పర్పాటకము పొట్లకాయ తిక్తశాకము తిప్పతీగె ఆకుకూరలు కాలశాకము వేపపూలు కొయ్యకూర దార్వికాదళము పాలకూర చుక్కకూర చెంచలికూర మేకపాలతోచేరినపదార్థములు వీటినిఆకుకూరలయందిష్టముగల జ్వరితులకియ్యందగు. మఱియు పెసలు చిరుశనగలు ఉలవలు అడవి పెసలు వీటిచేజేయబడు యూషములు యూషమందిష్టముగల జ్వరితులకియ్యందగు. లావుకపక్షి కపింజలపక్షి జింక దుప్పి శరభము కుందేలు కాలపుచ్ఛము లేడి ఈలాటి మృగమాంసములు మాంసమందిష్టముగల జ్వరితులకియ్యందగు. మఱియు సారసపక్షి క్రౌంచపక్షి నెమలి తిత్తురపక్షి కోడి ఇట్టిపక్షులమాంసమును జ్వరితునకియ్యందగు మఱియు వంకాయ దోసకాయ పొట్లకాయ కాకరకాయ బీరకాయ ఇట్టికూరలయందిష్టముగలవారికి చమురులేకనే యివ్వందగు. సంవత్సరపుపాతబియ్యము అన్నము నివ్వవలయు. రొట్టెయిచ్చునెడల 2 సంవత్సరముల పాతబియ్యపుపిండిచే జేయబడిదానిని నొసంగవలయు. గోధుమపిండి జ్వరితునికిష్టముండినయడల కొంచముగనివవలయు.

## జీర్ణజ్వర పథ్యములు.

శ్లో॥ విరేచనంఛర్దనమంజనంచ నస్యంచధూమోప్యనువాసనంచ। సంశోధనంసంశమనంవ్యవాయో భ్యంగోవగాహాశ్శిశిరోపచారః।ఏణఃకులింగోహరిణోమయూరోలావశ్శశస్తిత్తిరికుక్కుటాచ । క్రౌంచఃకురంగఃపృషతశ్చకోరఃకపింజలోవార్తికకాలపుచ్ఛౌ । గవామజాయాశ్చపయో ఘృతంచహారీతకీపర్వతనిర్ఝరాంభః। యేరండతైలంసితచందనంచద్రవ్యాణిసర్వాణిపురేరితాని। జ్యోత్స్నాప్రియాలింగనమప్యథస్యాద్వర్గఃపురాణజ్వరిణాంసుఖాయ ॥

తా॥ విరేచనము వమనము అంజనము నస్యము ధూపము అనువాసబస్తి చమటపచ్చునట్టులజేయుట శమనము స్త్రీసంభోగము అభ్యంగనము నీళ్ళలోనిలిచి స్నానముజేయుట శైత్యోపచారము జింక క్రౌంచపక్షి లేడి నెమలి లావుకపక్షి కుందేలు

తిత్తిరపక్షి వార్తిక కాలపుచ్ఛము కోడి యీమొదలగువాటి మాంసము ఆవుపాలు లేక మేకపాలు నెయ్యి కరక్కాయ ఊటనీరు ఆనుదము శ్రీగంధము ఈ పైజెప్పబడిన సర్వద్రవ్యములు వెన్నెల స్త్రీఆలింగనము ఇవియన్నియు జీర్ణజ్వరితునికి సుఖకరమగు పథ్యములని యెఱుంగవలయు.

## ఆగంతుక జ్వరపథ్యములు.

శ్లో॥ ఆగంతుజేజ్వరేనైవనరఃకుర్వీతలంఘనం। అభిఘాతసముత్థానే
పానాభ్యంగేచసర్పిషః। రక్తావసేకైర్మద్యైశ్చతథామాంస
రసోదనైః క్షతజేవ్రణజేవాపిక్షతవ్రణచికిత్సితం। ఇత్యాగంతు
జ్వరేపూర్వంభిషగ్భిఃపథ్యమీరితం। క్రోధజేపిత్తజిత్కార్యా
క్రియాసదావాక్యమేవచ। ఔషధీగంధజేకుర్యాత్ కర్మపిత్త
ప్రసాదనమ్। అభిచారాభిశాపోత్థేజపహోమాదిభేషజం।
ఉత్పాతగ్రహపీడోత్థేదానంస్వస్త్యయనాదయః। క్రోధో
త్థితేపిత్తహరంకామజేక్రోధమేవచ। కామశోకభయోద్భూతే
సర్వావాతహరీక్రియా। ఆశ్వాసనంచేష్టలాభోహర్షదాయీ
నియానిచ। హర్షణేచసమాయాన్తికామశోకభయజ్వరాః।
విశేషతఃపునశ్చాత్రకామక్రోధసముత్థితే। భయశోకసము
ద్భూతేకామక్రోధకరౌషధం। భూతాభిషంగజేభూతబాధా
వేశనతాడనం। అధ్వశ్రాంతేషుచాభ్యంగందివానిద్రాంచకార
యేత్। మనఃక్షోభేసముత్పన్నేమనసస్సాంత్వనానిచ। ఇత్యా
గంతుజ్వరేపూర్వైర్భిషగ్భిపథ్యమిష్యతే॥

తా॥ ఆగంతుకజ్వరమునందు లంఘనముగూడదు. అభిఘాత జ్వరమునందు నెయ్యిత్రాగుట అభ్యంగనము రక్తమోక్షము మద్యపానము మాంసయుక్తమగు భోజనము ఇట్టిపథ్యములుజేయందగు. మఱియు క్షతజ్వరము వ్రణజ్వరము వీటియందు క్షతవ్రణములకు జేయందగు చికిత్సనేజేయవలయు. ఇవి ఆగంతుకజ్వరపథ్యములు. మఱియు క్రోధజ్వరమునందు పిత్తశమనక్రియనుంజేసి మంచిమాటలంజెప్పవలయు. ఔషధిజజ్వరము గంధజజ్వరము వీటియందు పిత్తశామకక్రియలను జేయవలయు. మఱియు అభిచారము అభిశాపము వీటివలనబుట్టిన జ్వరములయందు జపము హోమము మొదలగు క్రియలంజేయవలయు. ఉత్పాతము గ్రహపీడ వీటివలనగలిగిన జ్వరమునందు దానపుణ్యాహవచనము మొదలగుక్రియల జేయవలయు. మఱియు క్రోధజ్వరమునందు పిత్తహరచికిత్సనే జేయవలయు. కామజజ్వరమునందు క్రోధమును గలుగంజేయవలయు. కామము శోకము భయము వీటివలనగలిగిన జ్వరమునందు వాతనాశక సర్వక్రియలు జేయవలయు. మఱియు ఊరడించుట ఇష్టలాభము హర్షదాయకపదార్థములు వీటిని జేయవలయు. మఱియు కామము క్రోధము వీట్లచేగలిగిన జ్వరమునందు క్రమముగ క్రోధము కామము వీటినిగలుగజేయవలయు. భూతాభిషంగ జ్వరమునందు వాని దేహమునందు ఆవేశము తాడనము మొదలగుక్రియలజేయవలయు. మార్గాయాసము వలనగలిగిన జ్వరమునందు అభ్యంగనము దివానిద్ర వీటినిజేయవలయు. మనశ్చింతచే కలిగిన జ్వరమునందు మనస్సును శాంతిపరచునట్టి చికిత్సజేయవలయు. ఈరీతిగ ఆగంతుక జ్వరపథ్యములని యెఱుంగవలయు.



## విషమజ్వర పథ్యములు.

శ్లో॥ విషమేప్రతికుర్వీతభిషగ్వమనరేచనైః। విష్ణోర్నామసహస్రస్య
పఠనంశ్రవణంశ్రుతేః। దేవానాంబ్రాహ్మణానాంచగురూణా
మపిపూజనమ్। బ్రహ్మచర్యంతపోహోమఃప్రదానంనియ
మోజపః। సాధూనాందర్శనంనిత్యం రత్నౌషధవిధారణమ్।
మఙ్గళాచరణంచైవవర్గస్సర్వజ్వరాపహః॥

తా॥ విషమజ్వరముగలవాడు వమనము విరేచనము విష్ణుసహస్రనామపఠనము వేదశ్రవణము దేవబ్రాహ్మణగురుపూజనము తపో హోమ దాననియమ జపసత్పురుషుల దర్శనము రత్నములు ఔషధము వీటినిధరించుట మంగళాచరణము ఇట్టిక్రియలం జేయవలయు.

## తరుణజ్వరములకు అపథ్యములు.

శ్లో॥ స్నానంవిరేకంసురతంకషాయంవ్యాయామమభ్యంజనమహ్ని
ద్రాం। దుగ్ధంఘృతంవైదళమామిషంచతక్రంసురాంస్వాదు
గురుద్రవంచ। అన్నంప్రవాతంభ్రమణంచక్రోధంత్యజేత్ప్ర
యత్నాత్తరుణజ్వరార్తః॥

తా॥ స్నానము విరేచనము మైథునము కషాయము సంచరించుట అభ్యంగనము పగటియందు నిద్ర పాలు నెయ్యి పప్పు మాంసము మజ్జిగ మద్యము తియ్యనిపదార్థములు ద్రవపదార్థములు అన్నము విశేషగాలి తిరుగుట క్రోధము ఇవియన్నియు తరుణజ్వరముగలవాడు విడవవలయు.

## సర్వజ్వరములకు అపథ్యములు.

శ్లో॥ వమివేగందన్తకాష్ఠమసాత్మ్యమపిభోజనమ్। విరుద్ధాన్యన్నపానానివిదాహీనిగురూనిచ। దుష్టాంభుక్షారమమ్లానిపత్రశాకంవిరూఢకం। లలదంబుచతాంబూలంకలింగంలకుచంఫలమ్। తోడిమత్స్యంచపిణ్యాకంనవాన్నంపిష్టవైకృతం। అభిష్యందీతిచైతానిజ్వరితఃపరివర్జయేత్। వ్యాయామంచవ్యవాయంచస్నానంచాక్రమణానిచ। జ్వరముక్తోనసేవేత యావన్నోబలవాన్భవేత్॥

తా॥ వమనముజేయుట కాష్ఠముతో దంతశుద్ధిచేయుట విరుద్ధమగుపదార్థము భక్షించుట మిగులదాహమును గలుగజేయు గురుపదార్థములు దుష్టోదకము క్షారములు పులుసు ఆకుకూరలు మొలకలు పాచినీళ్ళు తాంబూలము కరిబూజఫలము పనస చలిది మత్స్యములు గానుగపిండి క్రొత్తధాన్యము పిండివంటలు పుష్టికరమగు పదార్థములు వీటినన్నియు జ్వరితుడు విడువవలయు. మఱియు శ్రమకరమగు పనిజేయుట స్త్రీసంగమము స్నానము క్రీడలు మొదలగునవి జ్వరముక్తుడుగనుండిన శక్తిగలుగునంతవరకు జేయంజనదు.

గద్య॥ ఇతి శ్రీమదాపస్తంబసూత్రకుల సుధార్ణవ పూర్ణసుధాకర శ్రీవత్స
గోత్రతిలక సకలవిద్యాప్రవీణ శ్రీమదమరేశ్వర భట్టారకప్రియతనూజ
భైషజ్య విద్యాపారీణ సకలపాండిత్యప్రవీణ శ్రీమదింద్ర
కంఠవల్లభాచార్యవిరచిత వైద్యచింతామణౌ
జ్వర ప్రకరణ న్నామ
ద్వితీయోవిలాసః.

శ్రీరస్తు.

# వైద్యచింతామణి.

## ఆంధ్రతాత్పర్యము.

## సన్నిపాత ప్రకరణము.

శ్లో॥ అతఃపరంప్రవక్ష్యామిసన్నిపాతజ్వరక్రమం।
కంఠేలలాటేహృదయేస్వేదస్తంద్రామతిభ్రమః।
అంగవ్యథాశ్శిరోరుక్చదాహస్సర్వాంగనేత్రయోః।
నేత్రశోణితపీతేచమూర్ఛాభ్రాంతిఃప్రలాపకః।
హృచ్ఛూలంగుంభనంహిక్కాకాసశ్శ్వాసశ్చహర్షణమ్।
సన్నిపాతజ్వరేఘోరేవైద్యోజానాతినిశ్చయం॥

తా॥ కంఠము లలాటము హృదయము వీటియందు చమటగలిగియుండుట ఆలస్యము చిత్తభ్రమ శరీరమునందునొప్పి తలనొప్పి శరీరము కన్నులు వీటియందు మండుట కన్నులుయెఱ్ఱగగాని పచ్చగగానియుండుట మూర్ఛ భ్రాంతికలుగుట కలవరించుట హృదయశూల డగ్గుత్తికపడుట ఎక్కిళ్ళు దగ్గు ఉబ్బసము నవ్వు యిట్టి లక్షణములుగలిగియుండిన సన్నిపాతజ్వరమని తెలియవలయు.

## అన్యత్సన్నిపాత నిదానము.

శ్లో॥ ఏకోల్బణాస్త్రియస్తేస్యుర్ద్వ్యుల్బణాశ్చతథేతిషట్।
ఉల్బణశ్చభవేదేకోవిజ్ఞేయస్సతుసప్తమః।
ప్రవృద్ధమధ్యహీనాశ్చవాతపిత్తకఫైశ్చషట్।
సన్నిపాతజ్వరస్యైవంస్యుర్విశేషాస్త్రయోదశః॥

తా॥ సన్నిపాతమునందు ఏకోల్బణముగనుండునవి 3. 2. దోషములు ప్రకోపముగనుండునవి 3. వాతపిత్తకఫములు 3 ను ప్రకోపములుగనుండునది 1. వాతపిత్తకఫములకు హీన మధ్య అధికములను గలుగజేయునవి 6 ఇటుల 13 విధంబులుగలదిగనుండు. అవియెవ్వియనిన వాతోల్బణము పిత్తోల్బణము కఫోల్బణము వాతపిత్తోల్బణము వాతశ్లేష్మోల్బణము పిత్తకఫోల్బణము హీనవాతమధ్యపిత్తశ్లేష్మాధికము హీనవాతమధ్య

కఫపిత్తాధికము హీనపిత్తమధ్య కఫవాతాధికము హీనపిత్తమధ్యవాత శ్లేష్మాధికము హీనకఫమధ్యవాతపిత్తాధికము హీనకఫమధ్యపిత్తవాతాధికము వాతపిత్తకఫాధికము (అనగా ప్రసిద్ధసన్నిపాతములు) ఇటుల సన్నిపాతజ్వరము 13 భేదములుగలదిగనుండు.

### వాతోల్బణ సన్నిపాత నిదానము.

శ్లో॥ సంధ్యస్థిశిరసశ్శూలంప్రలాపోగౌరవంభ్రమః ।
వాతోల్బణేస్యాద్ద్వ్యనుగేతృష్ణాకంఠాస్యశుష్కతా॥

తా॥ అస్థిసంధులయందును శిరస్సునందును పోటు కలవరించుట శరీరము బరువుగనుండుట భ్రమ దప్పి కంఠము నోరు ఎండుట ఇట్టిలక్షణములుగలిగి కఫము పిత్తము హీనములుగనుండునది వాతోల్బణసన్నిపాతమని వచించెదరు.

### పిత్తోల్బణ సన్నిపాత నిదానము.

శ్లో॥ రక్తవిణ్మూత్రతాదాహస్స్వేదస్తృడ్బలసంక్షయః ।
మూర్ఛాచేతిత్రిదోషేస్యాల్లింగంపిత్తేగరీయసి ॥

తా॥ పిత్తాధికసన్నిపాతమునందు మలము మూత్రము ఎఱ్ఱగనుండుట దాహము చెమట దప్పి బలక్షయము మూర్ఛ ఇట్టిలక్షణములుగలిగియుండు.

### కఫోల్బణ సన్నిపాత నిదానము.

శ్లో॥ ఆలస్యారుచిహృల్లాసదాహవమ్యరతిభ్రమైః ।
కఫోల్బణంసన్నిపాతంతంద్రాకాసేనచాదిశేత్ ॥

తా॥ కఫోల్బణసన్నిపాతమునందు ఆలస్యము అరుచి హృల్లాసము దాహము వమనము దేనియందిష్టములేకయుండుట భ్రమ తంద్ర దగ్గు ఇట్టిలక్షణములు గలిగియుండునని తెలియవలయు.

### వాతపిత్తోల్బణ సన్నిపాత నిదానము.

శ్లో॥ భ్రమఃపిపాసాదాహశ్చగౌరవంశిరసోతిరుక్ ।
వాతపిత్తోల్బణేవిద్యాల్లింగంమందకఫజ్వరే ॥

తా॥ వాతపిత్తోల్బణసన్నిపాతమందు భ్రమ దప్పి శరీరతాపము శరీరముగురువుగనుండుట విశేషతలనొప్పి ఇట్టిలక్షణములుగలిగియుండునని యెరుంగవలయు.

### వాతశ్లేష్మోల్బణ సన్నిపాత నిదానము.

శ్లో॥ శైత్యంకాసోరుచిస్తంద్రాపిపాసాదాహరుక్తథా ।
వాతశ్లేష్మోల్బణేవ్యాధౌలింగంపిత్తావరేవిదుః ॥



తా॥ వాతశ్లేష్మోల్బణ అల్పపిత్తసన్నిపాతమునందు శైత్యము దగ్గు చిఅరు తంద్ర దప్పి దేహతాపము శరీరమునొప్పి ఇట్టిలక్షణములుగలిగియుండు.

### పిత్తకఫోల్బణ సన్నిపాత నిదానము.

శ్లో॥ ఛర్దిశ్శైత్యంముహుర్దాహస్తృష్ణామోహోస్థివేదనా ।
మందేవాతేవ్యనస్యంతిలింగంపిత్తకఫోల్బణే ॥

తా॥ పిత్తకఫాధిక మందవాత సన్నిపాతమునందు వాంతి శైత్యము మాటిమాటికి తాపము దప్పి మోహము యెముకలయందు నొప్పి ఇట్టిలక్షణములు గలిగియుండు.

### హీనవాత మధ్యపిత్తశ్లేష్మాధిక సన్నిపాత నిదానము.

శ్లో॥ ప్రతిశ్యాచ్ఛర్దిరాలస్యంతంద్రారుచ్యగ్నిమార్దవం ।
హీనవాతేమధ్యపిత్తేచిహ్నంశ్లేష్మాధికేమతం ॥

తా॥ హీనవాత మధ్యపిత్తశ్లేష్మాధిక సన్నిపాతమునందు పడిశము వాంతి ఆలస్యము తంద్ర అరుచి అగ్నిమాంద్యము ఇట్టిలక్షణములు గలిగియుండు.

### హీనవాత మధ్యకఫ పిత్తాధిక సన్నిపాత నిదానము.

శ్లో॥ హారిద్రనేత్రమూత్రత్వక్దాహస్తృష్ణాభ్రమోరుచిః ।
హీనవాతేమధ్యకఫేలింగంపిత్తాధికేమతమ్ ॥

తా॥ హీనవాత మధ్యకఫ పిత్తాధిక సన్నిపాతమునందు కన్నులు మూత్రము చర్మము ఇవిపచ్చగనుండుట తాపము దప్పి భ్రమ అరుచి ఇట్టిలక్షణములు గలిగియుండునని తెలియవలయు.

### హీనపిత్త మధ్యకఫ వాతాధిక సన్నిపాత నిదానము.

శ్లో॥ శిరోరుగ్వేపథుశ్శ్వాసప్రలాపచ్ఛర్ద్యరోచకాః ।
హీనపిత్తేమధ్యకఫేలింగంవాతాధికేమతమ్ ॥

తా॥ హీనపిత్త మధ్యకఫ వాతాధిక సన్నిపాతమునందు తలనొప్పి వణుకు శ్వాస కలవరించుట వాంతి అరుచి ఇట్టిలక్షణములు గలిగియుండు.

### హీనపిత్త మధ్యవాత శ్లేష్మాధిక సన్నిపాత నిదానము.

శ్లో॥ అతిగౌరవతంద్రేచప్రలాపోస్థిశిరోతిరుక్ ।
హీనపిత్తేమధ్యవాతేలింగంశ్లేష్మాధికేమతమ్ ॥

తా॥ హీనపిత్త మధ్యవాత శ్లేష్మాధిక సన్నిపాతమునందు శరీరము మిక్కిలి బరువు తంద్ర కలవరించుట యెముకలు శిరస్సు వీటియందు మిక్కిలి నొప్పి ఇట్టిలక్షణములు గలిగియుండునని యెరుంగవలయు.

### హీనకఫ మధ్యవాత పిత్తాధిక సన్నిపాత నిదానము.

శ్లో॥ పర్వభేదోగ్నిదౌర్బల్యంతృష్ణాదాహోరుచిర్భ్రమః ।
కఫేహీనేమధ్యవాతేలింగంపిత్తాధికేవిధుః ॥

తా॥ కఫహీన మధ్యవాత పిత్తాధికసన్నిపాతమునందు గణుపులయందునొప్పి అగ్నిమాంద్యము దప్పి తాపము అరుచి భ్రమ ఇట్టిలక్షణములు గలిగియుండునని తెలియవలయు.

### హీనకఫ మధ్యపిత్త వాతాధిక సన్నిపాత నిదానము.

శ్లో॥ కాసశ్వాసప్రతిశ్యాయముఖశోషాతిపార్శ్వరుక్ ।
కఫేహీనేమధ్యపిత్తేలింగంవాతాధికేస్మృతమ్ ॥

తా॥ హీనకఫ మధ్యపిత్త వాతాధికసన్నిపాతమునందు దగ్గు ఉబ్బసము పడిశము నోరుయెండుట పార్శ్వశూల ఇట్టిలక్షణములుగలిగియుండునని యెరుంగవలయు.

### సన్నిపాత నామములు.

శ్లో॥ సన్ధికశ్చాంతకశ్చైవహృద్దాహశ్చిత్తవిభ్రమః ।
శీతాఙ్గస్తాంద్రికశ్చైవకంఠకుబ్జశ్చకర్ణకః ।
భుగ్ననేత్రశ్చరక్తోష్ఠఃప్రలాపోజిహ్వకస్తథా ॥
అభిన్యాసఇతిప్రోక్తస్సన్నిపాతాస్త్రయోదశ।
షట్సాధ్యాస్సప్తచాసాధ్యావిజ్ఞేయావైద్యపారగైః ॥

తా॥ సంధికము అంతకము హృద్దాహము చిత్తవిభ్రమము శీతాంగము తాంద్రికము కంఠకుబ్జము కర్ణకము భుగ్ననేత్రము రక్తోష్ఠము ప్రలాపము జిహ్వకము అభిన్యాసము లన సన్నిపాతములు 13; వీటియందు సాధ్యములు 6; అసాధ్యములు 7; అనియెరుంగవలయు.

### సంధిక సన్నిపాత లక్షణము.

శ్లో॥ స్వరూపంపూర్వవచ్ఛూలంశోభోవాతంచవేదనా ।
కఫస్తంద్రాతితాపశ్చసన్ధికేసన్నిపాతకే ॥

తా॥ శరీరము పూర్వమువలెనుండుట శూల శరీరమువాచుట వాతము వేదన దగ్గు తంద్ర అతితాపము ఇట్టిలక్షణములు గలిగియుండిన సన్ధికసన్నిపాతమని యెరుంగవలయు.



శ్లో॥ పూర్వరూపకృతశూలసంభవంశోభవాతబహువేదనాన్వితం।
శ్లేష్మతాపబలహానిజాగరంసన్నిపాతమితిసంధికంవిదుః ॥

తా॥ జ్వరమునకు పూర్వమే కడుపునొప్పి వాపు ఒడలునొప్పి మిగులవేదన కలుగుట దగ్గు తాపము బలహీనత నిద్రలేకపోవుట ఇట్టిలక్షణములు గలిగియుండిన సంధికసన్నిపాతమని యెరుంగవలయు.

### అంతక సన్నిపాత లక్షణము.

శ్లో॥ సదాహమోహస్తాపశ్చశిరఃకంపఃప్రలాపనమ్ ।
వాన్తిహిక్కాజ్వరశ్చైవహ్యన్తకేసన్నిపాతకే ॥

తా॥ దాహము మోహము తాపము తలవణుకు కలవరించుట వాంతి ఎక్కిళ్ళు జ్వరము ఇట్టిలక్షణములుగలది అంతకసన్నిపాతమని యెరుంగవలయు.

శ్లో॥ దాహంకరోతిపరితాపనమాతనోతి మోహందదాతి
శిరఃప్రకంపం। హిక్కాంకరోతికసనంచసమాజుహోతిజానీ
హితంవిబుధవర్జితమంతకాఖ్యమ్॥

తా॥ దాహము సంతాపము మోహము తలవణుకు ఎక్కిళ్ళు దగ్గు ఇట్టిలక్షణములుగలది అంతకసన్నిపాతమని తెలియవలయు.

### రుగ్దాహ సన్నిపాత లక్షణము.

శ్లో॥ ప్రలాపతాపమోహాశ్చకంఠేవై వేదనాభ్రమః ।
విదాహోతితృషాకాసోజాడ్యంకంపఃప్రలాపనమ్।
స్వేదోలలాటేకంఠేచరుగ్దాహేసన్నిపాతకే ॥

తా॥ తలుచుమాటలాడుట తాపము మోహము కంఠమునందునొప్పి భ్రమ విదాహము పెదవులెండుట దగ్గు జడత్వము వణుకు కలవరించుట కంఠము లలాటము వీటియందు చెమటగలిగియుండుట ఇట్టిలక్షణములుగలిగినది రుగ్దాహసన్నిపాతమని తెలియవలయు.

శ్లో॥ ప్రలాపపరితాపనప్రబలమోహమాంద్యశ్రమాః । పరిభ్రమ
ణవేదనావ్యధితకంఠమన్యాహనుః । నిరంతరతృషాకరః శ్వాస
సకాసహిక్కాకులస్సకష్టతరసాధనోభవతిహన్తిరుగ్దాహకః ॥

తా॥ వదురుట సంతాపము ప్రబలమగుమోహము మాంద్యము శ్రమ పొర్లాడుట శరీరమునందునొప్పి కంఠము పెదవితెలవరము దవడలు వీటియందు నొప్పి నిరంతరము దప్పి శ్వాస దగ్గు ఎక్కిళ్ళు ఇట్టిలక్షణములుగల రుగ్దాహసన్నిపాతము కష్టసాధ్యము లేక అసాధ్యమని యెరుంగవలయు.

## చిత్తవిభ్రమ సన్నిపాత లక్షణము.

శ్లో॥ సర్వావయవవైకల్యంవాతపిత్తప్రకోపనమ్ ।
భ్రమమోహాభ్రూకుటిలగీతనృత్యప్రలాపనమ్ ।
మహాఘోరస్సన్నిపాతోజ్ఞాతవ్యశ్చిత్తవిభ్రమః॥

తా॥ సర్వావయవములయందు వైకల్యము వాతపిత్తములు ప్రకోపించుట భ్రమియుట మోహము కనుబొమలుముడిపడుట పాడుట ఆడుట కలవరించుట ఇట్టి లక్షణములుగలది చిత్తవిభ్రమసన్నిపాతమని యెరుంగవలయు.

శ్లో॥ యదికథమపిపుంసాంజాయతేదేహపీడా భ్రమమద పరితాపా
మోహవైకల్యభావః । వికలనయనహాసోనృత్తగీత ప్రలాపో
హ్యభిదధతినసాధ్యంకేపిచిత్తభ్రమాఖ్యమ్ ॥

తా॥ శరీరమునొప్పి భ్రమ మదము సంతాపము మోహము శరీరము కన్నులు వీటియందు వికారము నవ్వుట ఆడుట పాడుట కలవరించుట ఇట్టిలక్షణములుగలది చిత్తవిభ్రమసన్నిపాతమని యెరుంగవలయు. ఇదిఅసాధ్యము.

## శీతాంగ సన్నిపాత లక్షణము.

శ్లో॥ సర్వాంగంచంద్రవచ్ఛీతంకాసశ్వాసప్రకోపనమ్ ।
హిక్కాసర్వాంగశైథిల్యంవాన్తిసన్తాపమూర్ఛనం ।
అతిసారోగాత్రకంపశ్శీతాంగేసన్నిపాతకే ॥

తా॥ శరీరము మక్కిలి చంద్రునివలె చల్లగనుండుట దగ్గు ఉబ్బసము ఎక్కిళ్ళు మిక్కుటముగనుండుట సర్వాంగములయందు పటుత్వము లేకయుండుట వాంతి తాపము మూర్ఛ విరేచనము శరీరమువణుకుట ఇట్టిలక్షణములుగలది శీతాంగసన్నిపాతమని యెరుంగవలయు.

శ్లో॥ హిమసదృశశరీరోవేపథుశ్శ్వాసహిక్కాశిథిలితసకలాంగః ఖిన్ననాదోగ్రతాపః । క్లమథుపవథుకాసశ్ఛర్ద్యతీసార యుక్తస్త్వరితమరణహేతుశ్శీతగాత్రఃప్రభావాత్ । ఔషధంనాస్తి అసాధ్యః ॥



తా॥ శరీరము మిక్కిలిమంచువలె చల్లగనుండుట వణుకు ఉబ్బసము ఎక్కిళ్ళు సర్వావయవములు వదలినటులనుండుట క్షీణనాదముగలుగుట గొప్పతాపముగలుగుట బడలికగలిగియుండుట సంతాపము దగ్గు వాంతి భేది ఇట్టిలక్షణములుగలిగిన శీతాంగ సన్నిపాతమని యెరుంగవలయు. ఇది అసాధ్యముగాన ఔషధము లేదు.

## తాంద్రిక సన్నిపాత లక్షణము.

శ్లో॥ బద్ధప్రలాపస్తంద్రాచజిహ్వాశ్యావాసకంటకా ।
కఠినానిర్ద్రివాశుష్కాసన్తాపశ్చాతిసారకః ।
శ్వాసఃకండూవిరూపాక్షస్తోయంస్రవతిలోచనం ।
జ్వరస్త్వత్యుత్కటశ్చైవతాంద్రికేసన్నిపాతకే ॥

తా॥ నిలిచినిలిచి తరుచుగమాటలాడుట ఆలస్యము నాలుకనల్లనైముల్లుబారి కఠినమై ద్రవములేక యెండియుండుట మిక్కిలితాపము విరేచనము ఉబ్బసము దురద కన్నులుపెద్దచేసి చూచుట కన్నులనీరుకారుట తీవ్రమగుజ్వరము ఇట్టిలక్షణములుగలది తాంద్రికసన్నిపాతమని యెరుంగవలయు.

శ్లో॥ ప్రభూతాతంద్రార్తిజ్వర కఫపిపాసాకులత రోభవేత్శ్యామా
జిహ్వాపృథులకఠినాకంటకవృతా । అతీసారశ్వాసఃక్లమథుపరి
తాపశ్శ్రుతిరుజాభృశంకంఠేజాడ్యంశయనమనిశంతంద్రికగదే॥

తా॥ మిగుల ఆలస్యము బాధ జ్వరము కఫము దప్పి నాలుక నల్లనై మిగుల కఠినమై ముల్లుబారియుండుట అతిసారము ఉబ్బసము బడలిక పరితాపము చెవుపోటు కంఠమునందు జడత్వము ఇట్టిలక్షణములుగలది తాంద్రిక సన్నిపాతమని యెరుంగవలయు.

## కంఠకుబ్జ సన్నిపాత లక్షణము.

శ్లో॥ అతిదాహశ్శిరఃకంపఃకంధరస్యాపికుబ్జతా ।
విలాపస్తాపనంమూర్ఛాచాంగశైథిల్యకంపనం ।
ఛర్దిహిక్కాగుంభనంచహ్యుత్తమాంగవ్యధాతథా ।
సఏవంసన్నిపాతోయంజ్ఞాతవ్యఃకంఠకుబ్జకః ॥

తా॥ మిగులదాహము తలవిసరుట మెడకుదియబడుట తరుచుమాటలాడుట తాపము మూర్ఛ అవయవములు వదిలినటులుండుట వణుకుట వాంతి ఎక్కిళ్ళు దగ్గుత్రికతలనొప్పి ఇట్టిలక్షణములుగలది కంఠకుబ్జసన్నిపాతమని యెరుంగవలయు.

శ్లో॥ శిరోఽర్తికంఠగ్రహదాహమోహకంపజ్వరారక్తసమీరణార్తిః।
హనుగ్రహస్తాపవిలాపమూర్ఛాస్స్యాత్కంఠకుబ్జఃఖలుకష్ట
సాధ్యః ॥

తా॥ నడినెత్తి కంఠము ఇవినొచ్చుట దాహము మోహము వణుకు జ్వరము రక్తవాతసంబంధమగుబాధ చంపలుబిగబట్టుట సంతాపము కలవరించుట మూర్ఛ ఇట్టిలక్షణములుగలది కంఠకుబ్జసన్నిపాతమని యెరుంగవలయు.

కర్ణిక సన్నిపాత లక్షణము.

శ్లో॥ ప్రలాపజిహ్వాస్ఫుటనహిక్కాకాసాంగకంపనం।
కర్ణాంతశోభాతాపశ్చకర్ణికేసన్నిపాతికే ॥

తా॥ తరుచుమాటలాడుట నాలుకపగులుట ఎక్కిళ్ళు దగ్గు వణుకు చెవికొనల వాపు తాపము ఇట్టిలక్షణములుగలది కర్ణికసన్నిపాతమని తెలిసికొనవలయు.

కర్ణిక లక్షణము.

శ్లో॥ సన్నిపాతజ్వరస్యాంతేకర్ణమూలేసుదారుణః। శోథస్సంజాయతే
తేనకశ్చిదేవప్రముచ్యతే ॥ జ్వరస్యపూర్వంజ్వరమధ్యతోవా
జ్వరాంతతోవాశ్రుతిమూలశోథః । క్రమాదసాధ్యఃఖలుకష్ట
సాధ్యస్సుఖేనసాధ్యోమునిభిఃప్రదిష్టః ॥

తా॥ సన్నిపాతజ్వరాంతమునందు కర్ణమూలమున భయంకరముగవాపుకలుగును. దానిచే నొకానొకడుజీవించు. మఱియు జ్వరాదియందైన అసాధ్యమనియు జ్వరమధ్యమందైన కష్టసాధ్యమనియు జ్వరాంతమునందైన సుఖసాధ్యమనియును తెలిసికొనవలయు.

భుగ్ననేత్ర సన్నిపాత లక్షణము.

శ్లో॥ భుగ్నంవిలోచనద్వంద్వంతోయస్రావశ్చసంతతమ్ ।
నిరీక్షణేనరహితంప్రలాపభ్రమకంపనమ్ ।
జ్ఞాతవ్యస్సన్నిపాతోయంభుగ్ననేత్రాఖ్యఉద్ధతః ॥

తా॥ కన్నులు వ్రేలాడినటులనుండుట నీరుకారుట చూపులేకయుండుట తరచుమాటలాడుట భ్రమసుట వణుకు ఇట్టిలక్షణములుగలిగిన భుగ్ననేత్రసన్నిపాతమని తెలియవలయు.



శ్లో॥ జ్వరబలాపచయస్స్మృతిశూన్యతాశ్వసనభుగ్నవిలోచనమో
హితః । ప్రలపనభ్రమకంపనశోభవాన్ త్యజతిజీవితమాశు
సభుగ్నదృక్ ॥

తా॥ జ్వరము బలక్షయము స్మృతినాశము శ్వాస వక్రదృష్టి మూర్ఛ వదరుట భ్రమ కంపము వాపు ఇట్టిలక్షణములుగలది భుగ్న నేత్రసన్నిపాతమని యెరుంగవలయు. ఇది మృత్యువును గలుగంజేయు.

రక్తోష్ఠ సన్నిపాత లక్షణము.

శ్లో॥ జిహ్వాధరద్వయస్ఫోటోరక్తస్రావశ్చవేగతః।
కాసశ్శిరోభ్రమఃకంపోజిహ్వాశ్యామాసకంటకా ।
రక్తోష్ఠసన్నిపాతోయంవిజ్ఞేయశ్చసుభీషణః ॥

తా॥ నాలికె పెదవులుపగిలి నెత్తురుకారుచుండుట దగ్గుతలదిరుగుట వణుకు నాలికె నల్లనై ముల్లుబారియుండుట ఇట్టిలక్షణములుగలది • రక్తోష్ఠసన్నిపాతమని యెరుంగవలయు.

శ్లో॥ రక్తష్ఠీవీజ్వరవమితృషామోహశూలాతిసారా హిక్కాధ్మాన
భ్రమణదవథుశ్వాససంజ్ఞాప్రణాశాః । శ్యామారక్తాధికతర
రసనామండలోద్ధానరూపారక్తష్ఠీవీనిగదితఇహప్రాణహంతా
ప్రసిద్ధః ॥

తా॥ రక్తమువుమియుట జ్వరము వాంతి దప్పి మోహము శూల అతిసారము ఎక్కిళ్ళు కడుపుబ్బుట పొర్లుట తాపము ఉబ్బసము ప్రజ్ఞలేకయుండుట నాలికె నల్లగను ఎఱ్ఱగనుండుట నాలికెయందు మండలములుగలుగుట ఇట్టిలక్షణములుగలది రక్తష్ఠీవి సన్నిపాతమని యెరుంగవలయు.

ప్రలాప సన్నిపాత లక్షణము.

శ్లో॥ కఫఃప్రలాపస్సంతాపోవాతశ్లేష్మప్రకోపనమ్ ।
హిక్కాతాపజ్వరశ్చైవప్రలాపేసన్నిపాతకే ॥

తా॥ కఫము తరుచుమాటలాడుట అతితాపము వాతశ్లేష్మప్రకోపము ఎక్కిళ్లు తాపజ్వరము ఇట్టిలక్షణములుగలది ప్రలాపసన్నిపాతమని తెలియవలయు.

శ్లో॥ కంపప్రలాపపరితాపనశీర్షపీడాప్రౌఢప్రభావపవమానపరోన్య
చింతా । ప్రజ్ఞాప్రణాశవికలప్రచురప్రవాదః క్షిప్రంప్రయాతిపితృ
పాలపదంప్రలాపీ ॥

తా॥ కంపము వదరుట సంతాపము తలనొప్పి వాతము ప్రకోపముగనుండుట అన్యచింత యేమియోచకయుండుట చిత్తవైకల్యము తరచుగ మాటలాడుట ఇట్టిలక్షణములుగలది ప్రలాపసన్నియని యెరుంగవలయు.

## జిహ్వాక సన్నిపాత లక్షణము.

శ్లో॥ నిశ్వాసవేగసంతాపాః కాసః కఠినజిహ్వతా ।
కంటకాశ్యామవర్ణా చ మూకత్వం బాధిర్యోజడః ।
జిహ్వాకస్సన్నిపాతోయమసాధ్య ఇతినిర్దిశేత్ ॥

తా॥ నిట్టూర్పు వేగముగవిడుచుట తాపము దగ్గు నాలుకకఠినమై ముల్లుబారి నల్లనై యుండుట మాటలుడుగుట చెముడు జడత్వము ఇవిగలిగిన జిహ్వాకసన్నిపాతమని యెరుంగవలయు. ఇది అసాధ్యము.

శ్లో॥ శ్వసనకాసపరితాపవిహ్వలః కఠినకంటకవృతా చ జిహ్వికా।
బధిరమూకబలహానిలక్షణోభవతి కష్టతరసాధ్యజిహ్వకః॥

తా॥ నిట్టూర్పు దగ్గు సంతాపము వివశముగనుండుట నాలుకకఠినముగనుండి ముల్లుబారియుండుట చెవుడు మాటలేకయుండుట బలక్షయము ఇట్టిలక్షణములుగలది జిహ్వాకసన్నియని తెలియవలయు.

## అభిన్యాస సన్నిపాత లక్షణము.

శ్లో॥ దోషత్రయంజ్వరశ్శ్వాసస్స్నిగ్ధాస్యమతినిద్రతా ।
అంగవైకల్యతాపంచబలహానిస్త్రృషామదః ।
అత్యుత్కటస్సన్నిపాతోహ్యభిన్యాసస్సుదారుణః ॥

తా॥ వాతపిత్తశ్లేష్మములునేకమైయుండుట జ్వరము శ్వాస ముఖము నునుపుగనుండుట అతినిద్రకలుగుట ఒడలువికలముగనుండుట తాపము బలహీనత దప్పి చమట ఇవిగలిగియుండిన అసాధ్యమగు అభిన్యాససన్నియని తెలియవలయు.

శ్లో॥ దోషత్రయస్నిగ్ధముఖత్వనిద్రావైకల్యనిశ్చేష్టనకష్టవాచః ।
బలప్రణాశశ్వసనాదినిగ్రహోభిన్యాసఉక్తోనను మృత్యుకల్పః ॥

తా॥ వాతపిత్తశ్లేష్మము లేకమైయుండుట ముఖము స్నిగ్ధముగనుండుట నిద్రలేకయుండుట నిశ్చేష్టితముగనుండుట కష్టముగ సంభాషించుట బలహాని శ్వాసాదిబంధము ఇట్టిలక్షణములుగలది అభిన్యాససన్నిపాతమని తెలియవలయు.



## సాధ్య సన్నిపాతములు.

శ్లో॥ సన్ధికస్తాంద్రికశ్చైవప్రలాపశ్చిత్తవిభ్రమః ।
జిహ్వకః కర్ణికశ్చైవషట్ సాధ్యాః పరికీర్తితాః ॥

తా॥ సన్ధికసన్ని తాంద్రికసన్ని ప్రలాపసన్ని చిత్తవిభ్రమసన్ని జిహ్వాకసన్ని కర్ణికసన్నిపాతము లన యీ 6 ను సాధ్యములని వచించెదరు.

## అసాధ్య సన్నిపాతములు.

శ్లో॥ రుగ్ధాహశ్చాంతకోభుగ్ననేత్రస్స్యాత్కంఠకూజనః ।
రక్తోష్ఠశ్శీతగాత్రశ్చహ్యభిన్యాసోతిదారుణః।
సన్నిపాతాస్సప్తచైతేహ్యసాధ్యాః పరికీర్తితాః ॥

తా॥ రుగ్ధాహసన్నిపాతము ఆన్తకసన్నిపాతము భుగ్ననేత్రసన్నిపాతము కంఠకుబ్జసన్నిపాతము రక్తోష్ఠసన్నిపాతము శీతగాత్రసన్నిపాతము అభిన్యాససన్నిపాతము యీ 7 సన్నిపాతములు అసాధ్యమని వచించెదరు.

## సన్నిపాత దివస ప్రమాణము.

శ్లో॥ సన్ధికేసప్తదివసాహ్యంతకేవాసరాదశ । రుగ్ధాహేవింశతిశ్చైచవవిభ్రమేహ్యేకవింశతిః । ఏకః పక్షశ్శీతగాత్రేతాంద్రికేపంచవింశతిః। అథవావాసరాస్సప్తకంఠకుబ్జేత్రయోదశ । మాసత్రయంకర్ణికేచభుగ్ననేత్రేదినాష్టకమ్ । దశవారాశ్చరక్తోష్ఠే చతుర్దశప్రలాపకే । జిహ్వకేషోడశదిన మభిన్యాసేర్ధమాసికః ఏతేషాంసన్నిపాతానాంప్రమాణంపరికీర్తితమ్ ॥

తా॥ సన్ధికమునకు 7 దినములు ఆన్తకసన్నికి 10 దినములు రుగ్ధాహసన్నికి 20 దినములు చిత్తవిభ్రమసన్నికి 21దినములు శీతగాత్రసన్నికి 15 దినములు తాంద్రికసన్నికి 25 దినములు లేదా 7 దినములు కంఠకుబ్జసన్నికి 13 దినములు కర్ణికసన్నికి 90 దినములు భుగ్ననేత్రికి 8 దినములు రక్తోష్ఠసన్నికి 10 దినములు ప్రలాపసన్నికి 14 దినములు జిహ్వాకసన్నికి 16 దినములు అభిన్యాససన్నికి 15 దినములు ఇటుల సన్నిపాతదినప్రమాణములం దెలిసికొనవలయు.

శ్లో॥ సప్తస్త్రిపంచసప్తాహాద్దశాహాద్ద్వాదశాదపి ।
ఏకవింశద్దినైశ్శుద్ధిసన్నిపాతీసుజీవతి ॥

తా॥ తత్కాలము 3, 5, 7, 10, 12, 21, యీదినములతిక్రమించిన సన్నిపాతము సాధ్యమని యెఱుంగవలయు.

శ్లో॥ సప్తమీద్విగుణాయావన్నవమేకాదశీతథా ।
ఏషాత్రిదోషమర్యాదామోక్షాయచవధాయచ।
పిత్తకఫానిలవృద్ధ్యాదశదివసద్వాదశాహసప్తాహాత్ ।
హన్తివిముంచతిపురుషంత్రిదోషజోధాతుమలపాకాత్ ॥

తా॥ సన్నిపాతమునందు 7, 14, 9, 18, 11, 22, యీ సంఖ్యలుగల దివసములు చంపుటకుగాని విడిచిపెట్టుటకుగాని ప్రమాణదినములనియెఱుంగవలయు. మఱియు సన్నిపాతజ్వరమునందు వాతము ప్రకోపించియుండి అందు ధాతుపాకము గలిగియుండిన 10 దివసంబులనియు పిత్తప్రకోపమునందు ధాతుపాకముగలిగియుండిన 12దివసంబులనియు కఫప్రకోపమునందు ధాతుపాకముగలిగియుండిన 7 దివసంబులనియు క్రమముగ మరణప్రమాణదివసంబులని యెఱుంగవలయు. ఇటులనే వాత పిత్త కఫప్రకోపములయందు మలపాకముగలిగి పైసంఖ్యగలదినంబులతిక్రమించిన జీవించునని యెఱుంగవలయు.

### ధాతుపాక లక్షణము.

శ్లో॥ నిద్రానాశోహృదిస్తమ్భోవిష్టమ్భోగౌరవాఽరుచీ ।
అరతిర్బలహానిశ్చధాతూనాంపాకలక్షణమ్ ॥

తా॥ నిదుర లేకయుండుట రొమ్మడుచుకొనుట మలమూత్రనిరోధనము శరీరము జడముగనుండుట అరుచి దేనియందిష్టములేకయుండుట బలహీనత ఇట్టిలక్షణములుగలది ధాతుపాకమని యెఱుంగవలయు.

### మలపాక లక్షణము.

శ్లో॥ దోషప్రకృతివైకృత్యంలఘుతాజ్వరదేహయోః ।
ఇంద్రియాణాంచవైమల్యందోషాణాంపాకలక్షణమ్॥

తా॥ పూర్వదోషమునకు వికృతముగనుండుట అనగా అనుకూలముగవచ్చుట జ్వరము దేహము ఇవి లఘువుగనుండుట ఇంద్రియములు ప్రసన్నములుగనుండుట యిట్టిలక్షణములుగలది దోషపాకమని యెఱుంగవలయు.

### సంధిక సన్నిపాత కషాయము.

శ్లో॥ మహాబలాంక్కోలమూలంగ్రంధికంచవ్యచిత్రకమ్ ।
సునహాకట్ఫలంక్వాథస్సంధికేసన్నిపాతకే ॥



తా॥ పెద్దముత్తవపులగ ఊడుగవేరు పిప్పలిమూలము చవ్యము చిత్రమూలము సన్నరాస్న పెద్దగుమ్ముడు వీటినిసమభాగములుగనైచి కషాయముపెట్టియిచ్చిన సంధికసన్ని మానును.

### అంతక సన్నిపాత కషాయము.

శ్లో॥ వహ్నిశ్వదంష్ట్రానిర్గుండీపటోలఃకోలగ్రంధికం ।
త్రికటుస్స్నుషఃక్వాథశ్చాంతకేసన్నిపాతకే ॥

తా॥ చిత్రమూలము పల్లేరు వావిలి చేదుపొట్ల చవ్యము పిప్పలిమూలము త్రికటుకములు ఆవాలు వీటిని సమాంశములుగ కషాయముకాచి యిచ్చిన అంతకసన్ని మానును.

### రుగ్దాహ సన్నిపాత కషాయము.

శ్లో॥ కటువృక్షఃకుండలీద్వౌవరుణావహ్నిపర్పటీ ।
సర్పాక్షీనాగరంక్వాథోరుగ్దాహేసన్నిపాతకే ॥

తా॥ వరగోరు తెల్లపుప్పి నల్లపుప్పి ఉలమిడి చిత్రమూలము పర్పాటకము కంపుపుప్పి శొంఠి వీటినిసమముగనైచి కషాయముకాచియిచ్చిన రుగ్దాహసన్నిపాతము మానును.

### చిత్తవిభ్రమ సన్నికి కషాయము.

శ్లో॥ నిర్గుండీబృహతీబీజంమరిచంలశునంకణా ।
భృంగనాగరసంయుక్తఃక్వాథఃచిత్తభ్రమాపహః ॥

తా॥ వావిలి ములకపండువిత్తులు మిరియాలు ఉల్లిపాయలు పిప్పళ్ళు గుంటగలగర శొంఠి వీటినిసమభాగములుగ కషాయముకాచి యొసంగిన చిత్తవిభ్రమసన్ని మానును.

### శీతాంగ సన్నికి కషాయము.

శ్లో॥ పంచకోలత్రికటుకంకటువృక్షఃకుమారికా ।
పటోలఃపర్పటక్వాథశ్శీతాంగేసన్నిపాతకే ॥

తా॥ పంచకోలములు త్రికటుకములు వరగోగు కలబంద చేదుపొట్ల పర్పాటకము వీటిని సమాంశములుగ కషాయము పెట్టియిచ్చిన శీతాంగసన్ని మానును.

తాంద్రిక సన్నికి కషాయము.

శ్లో॥ కటువృక్షఃపంచకోలంతిక్తశాకోశ్వగుగ్గులూ ।
గృహధూమేనసంయుక్తఃక్వాథస్తాంద్రికనాశకః ॥

తా॥ వరగోగు పంచకోలములు ఉలిమిడివేళ్లు పెన్నేరుగడ్డ గుగ్గిలము కదుఁవం వీటినిసమభాగములుగ కషాయముకాచి కరధూపము వైచి యిచ్చినతాంద్రికసన్ని మానును.

శ్లో॥ పాటలీచిత్రవరుణసింధువారదురాలభాః।
పటోలానాగరంక్వాథస్తాంద్రికేసన్నిపాతకే ॥

తా॥ కలిగొట్టు చిత్రమూలము ఉలిమిడి వావిలి దూలగొండి చేదుపొట్ల శొంఠి వీటినిసమభాగములుగ కషాయముపెట్టియిచ్చిన తాంద్రికసన్ని మానును.

కంఠకుబ్జ సన్నికి కషాయము.

శ్లో॥ బిల్వకాశ్మర్యతర్కారీపటోలకోలపర్పటం ।
వ్యాఘ్రీచనాగరంచైవక్వాథఃకంఠకకుబ్జజిత్ ॥

తా॥ మారేడువేళ్లు పెద్దగుమ్మడు తక్కలి చేదుపొట్ల చవ్యము పర్పాటకము వాకుడు శొంఠి వీటినిసమముగకషాయముపెట్టి యిచ్చిన కంఠకుబ్జసన్ని మానును.

కర్ణిక సన్నికి కషాయము.

శ్లో॥ త్రిబలాత్రికటువ్యాఘ్రీచిత్రకంగ్రధికంవరా ।
రవిమూలంచతత్క్వథఃకర్ణికేసన్నిపాతకే ॥

తా॥ ముత్తవపులగత్రయము త్రికటుకములు వాకుడు చిత్రమూలము పిప్పలిమూలము మనుబాల జిల్లేడువేరు వీటినన్నియు సమముగవైచి కషాయముపెట్టియిచ్చిన కర్ణికసన్ని మానును.

భగ్ననేత్ర సన్నికి కషాయము.

శ్లో॥ స్వాదుకంటకనిర్గుండిగ్రంధికంఘనపర్పటం ।
శుంఠీరవిశ్చతత్క్వథోభగ్ననేత్రంహరేద్ధ్రువమ్ ।

తా॥ పల్లేరు వావిలి పిప్పలిమూలము తుంగముస్తలు పర్పాటకము శొంఠి జిల్లేడువేరు వీటినిసమముగవైచి కషాయముపెట్టియిచ్చిన భగ్ననేత్రసన్ని మానును.



రక్తోష్ఠ సన్నికి కషాయము.

శ్లో॥ ఫలత్రయంపర్పటకఃపటోలోవహ్నిపాటలీ ।
శుంఠ్యర్కమూలకంక్వాథోరక్తోష్ఠసన్నిపాతకే ॥

తా॥ త్రిఫలములు పర్పాటకము చేదుపొట్ల చిత్రమూలము కలిగొట్టు శొంఠి జిల్లేడు వీటినిసమముగ కషాయముపెట్టియిచ్చిన రక్తోష్ఠసన్నిపాతము మానును.

ప్రలాప సన్నికి కషాయము.

శ్లో॥ అంకోలంచిత్రకందార్వీపటోలోనాగరామృతం ।
గ్రంధికంవరుణఃక్వాథఃప్రలాపేసన్నిపాతకే ॥

తా॥ ఊడుగవేళ్ళు చిత్రమూలము మానిపసపు చేదుపొట్ల శొంఠి తిప్పతీగె పిప్పలిమూలము ఉలిమిడివేరు వీటినిసమముగ కషాయముపెట్టియిచ్చిన ప్రలాపసన్ని మానును.

జిహ్వక సన్నికి కషాయము.

శ్లో॥ కుండలీకటువృక్షశ్చపంచకోలంబలాత్రయం।
క్వాథోయంపిప్పలీయుక్తఃజిహ్వకేసన్నిపాతకే॥

తా॥ తెల్లయుప్పి వరగోగువేరుచక్క పిప్పళ్ళు పిప్పలిమూలము చవ్యము చిత్రమూలము శొంఠి పెద్దముత్తవపులగ చిన్నముత్తవపులగ నాగముత్తవపులగ వీటినిసమభాగములుగజేర్చి కషాయముపెట్టి ఆకషాయమునందు పిప్పలిచూర్ణముఁకలిపి సేవించిన జిహ్వకసన్నిపాతము నివర్తించు.

అభిన్యాస సన్నికి కషాయము.

శ్లో॥ ద్వికుండలీద్విబృహతీత్రిబలాత్రిఫలావచా ।
పంచకోలంచతత్క్వథస్త్వభిన్యాసంహరేద్ధ్రువం ॥

తా॥ తెల్లయుప్పి నల్లయుప్పి వాకుడు ములక పెద్దముత్తవపులగ చిన్నముత్తవపులగ నాగముత్తవపులగ కరక్కాయ తాడికాయ ఉసిరికవలుపు వస పిప్పళ్ళు పిప్పలిమూలము చవ్యము చిత్రమూలము శొంఠి వీటినిసమముగవైచి కషాయముపెట్టి యిచ్చిన అభిన్యాససన్నిపాతము నివర్తించు.

త్రయోదశ సన్నులకు కషాయము.

శ్లో॥ కణాజయస్తిభూనింబావచాదీప్యకనాగరం ।
పటోలంపర్పటఃక్వాథస్సర్వేషాంసన్నిపాతజిత్ ॥

తా॥ పిప్పళ్ళు తక్కలివేళ్ళు నేలవేము వస ఓమము శొంఠి చేదుపొట్లపర్పాటకము వీటినిసమభాగములుగనైచి కషాయముపెట్టియిచ్చిన 13 సన్నిపాతములు మానును.

దశమూల కషాయము.

శ్లో॥ బలాజయాద్విబృహతీశ్రీపర్ణీబిల్వపాటలీ ।
మండుకాద్వస్థిరాశుంఠీకాఖ్యోయందశమూలకః ।
దశమూలకషాయేణసర్వథాసన్నిపాతజిత్ ॥

తా॥ ముత్తవపులగవేళ్ళు తక్కలివేళ్ళు వాకుడువేళ్ళు ములకవేళ్ళు పెద్దగుమ్ముడువేళ్ళు మారేడువేళ్ళు కలిగొట్టువేళ్ళు దుందిలపువేళ్ళు కోలపొన్నవేళ్ళు నేలపొన్న శొంఠి వీటినిసమాంశములుగ కషాయముపెట్టి సేవించిన సర్వసన్నిపాతములు మానును.

సంధికసన్నికి భూతభైరవ రసము.

శ్లో॥ పారదంగంధకంతామ్రంమర్ద్యంవహ్నికషాయకే । వజ్రమూ
షాంతరేపాచ్యంవాలుకాయంత్రకేదినం । మార్జారజంబు
కైకపిత్తైర్భావితంప్రహరద్వయమ్। గుంజామాత్రంచానుపానే
దేయంశీతోదకేనచ।సన్ధికంతత్‌క్షణంహన్తిదధ్యన్నంపథ్యమా
చరేత్।నారికేళోదకందాహేరసోయంభూతభైరవః ॥

తా॥ రసము గంధకము తామ్రభస్మము వీటినిసమాంశములుగ చిత్రమూలకషాయముచేమర్దించి వజ్రమూషయందునిచి వాలుకాయంత్రమున 1 దినమువండి పిల్లినక్క వీటిపిత్తములచే 2 యామములుమర్దించి గుంజామాత్రము అనుపాన విశేషమున శీతోదకముచేసేవించిన సంధికసన్ని మానును. దీనికి పథ్యము పెరుగన్నము భుజించి దాహమునకు నారికేళోదకమును బుచ్చుకొనవలయు.

అంతకసన్నికి విజయభైరవ రసము.

శ్లో॥ హారవీర్యంవత్సనాభంవంగంనాగంమృతాభ్రకమ్। మర్దయే
ద్దినమేకంచకటుత్రితయజేరసే । ద్వియామంవాలుకాయంత్రే
పాచితంవజ్రమూషయా । సాంగశీతలముద్ధృత్యశునిపిత్తేనభా
వయేత్ । చణమాత్రంపిబేచ్చానునారికేళోదకేనచ । తత్‌క్షణే
నవిపశ్యేత్తుహ్యంతకస్సన్నిపాతకః।ఇచ్ఛాపథ్యంప్రదాతవ్యం
రసోవిజయభైరవః॥



తా॥ శుద్ధచేసినరసము శుద్ధిచేసిననాభి వంగభస్మము నాగభస్మము అభ్రకభస్మము వీటినన్నియు సమాంశములుగ ఖల్వమునందునిచి త్రికటుకరసముచే నొకదినముమర్దించి వజ్రమూషయందునిచి వాలుకాయంత్రమున 2 యామములు వండి సాంగశీతలముగదీసి ఆడుకుక్క పిత్తమునభావనజేసి శనగగింజప్రమాణము నారికేళోదకముతోబుచ్చుకొనిన అంతకసన్ని తత్‌క్షణమునందే మానును. ఇందుకుయిచ్ఛాపథ్యం బిడవలయు.

హృద్దాహసన్నికి సంగరభైరవ రసము.

శ్లో॥ మృతతామ్రంమృతంతీక్ష్ణంత్రిక్షారంపారదంసమం । పఞ్చకోల
కషాయేణదినమేకంతుమర్దయేత్ । డోలాయంత్రేపచేద్యా
మంభావ్యంకుక్కుటపిత్తకే । ద్విమాషమాత్రందాతవ్యంమధు
నాకణసంయుతమ్।హృద్దాహంహన్తిశీఘ్రేణరసస్సంగరభైరవః॥

తా॥ తామ్రభస్మము లోహభస్మము సద్యక్షారము యవక్షారము సజ్జక్షారము రసము వీటినన్నియు శుద్ధిచేసి సమాంశములుగ పంచకోలకషాయముచే 1 దినము మర్దనముచేసి ఈకషాయమునందే డోలాయంత్రమున 1 యామమువండి కోడి పిత్తమునభావనచేసి 2 మాషములయెత్తు పిప్పలిచూర్ణము తేనె ఈయనుపానములతో సేవించిన హృద్దాహసన్ని మానును.

చిత్తవిభ్రమ సన్నికి మదనభైరవ రసము.

శ్లో॥ రసంమణిశిలాగంధంసైంధవంమృతతామ్రకం । బృహతీఫలజ
ద్రావేమర్దితంగుళికాకృతమ్ । మూషాయాంభూపుటేయా
మంవాలుకాయన్త్రకేపచేత్ । సాంగశీతలముద్ధృత్యగవ్యపి
త్తేనభావయేత్ ।చణమాత్రంప్రదాతవ్యంనారికేళజలేనచ।అథ
వాత్రికటుద్రావేనాశయేచ్చిత్తవిభ్రమం। దధ్యన్నందాపయే
త్పథ్యంరసోమదనభైరవః॥

తా॥ శుద్ధిచేసినరసము మణిశిల గంధకము సైంధవలవణము తామ్రభస్మము వీటినిసమాంశములుగ ఖల్వమునందునిచి ములకపండ్లరసమున మర్దించి గుళికచేసి వజ్రమూషయందునిచి వాలుకాయంత్రమున 1 యామము భూపుటమిడి సాంగశీతలముగదీసి గోవుపిత్తమునభావనజేసి శనగగింజంతప్రమాణము నారికేళోదకము లేక త్రికటుకషాయము వీటియందు సేవించిన చిత్తభ్రమసన్ని మానును. ఇందుకుపథ్యము పెరుగన్నమివ్వవలయు.

శీతాంగసన్నికి ఆనందభైరవ రసము.

శ్లో॥ టంకణంహింగుళంగంధంహారవీర్యంచ తాళకం । తీక్ష్ణంవంగం తామ్రనాగంమర్దితంత్రిఫలాద్రవైః । పర్పటస్యకషాయేణ డోలాయంత్రేదినంపచేత్ । ఫణిపిత్తేనసంభావ్యంగుంజామాత్రంప్రదాపయేత్ । తత్క్షణంనాశయేచ్చైవశీతాంగంసన్నిపాతకం।తక్రభక్తంభవేత్పథ్యంరసోహ్యానందభైరవః ॥

తా॥ శుద్ధిచేసినవెలిగారము ఇంగలీకము గంధకము రసము తాళకము లోహభస్మము వంగభస్మము తామ్రభస్మము సీసభస్మము వీటినిసమభాగములుగ ఖల్వమునం దునిచి త్రిఫలకషాయమున మర్దించి పర్పాటకకషాయమునందు డోలాయంత్రమున 1 దినమువండి కృష్ణసర్పముయొక్క పిత్తమున భావనజేసి గుంజామాత్రము అనుపాన విశేషముగనిచ్చిన తత్క్షణమునందే శీతాంగసన్ని మానును. ఇందుకు పథ్యము మజ్జిగన్నంబిడవలయు.

తాంద్రికసన్నికి మనోభైరవ రసము.

శ్లో॥ త్రిక్షారంపంచలవణంమృతతామ్రంరసంసమం । అర్కమూలకషాయేణదినాని త్రీణిమర్దయేత్ । సంశోధ్యవాలుకాయంత్రే దినైకంవజ్రమూషయా । శాంగశీతలముద్ధృత్యక్షీరపిత్తేనభావయేత్ । దాతవ్యంమాషమాత్రంచమధుకస్యానుపానతః । తత్క్షణేనవినశ్యేత్తుతాంద్రికస్సన్నిపాతకః । మనోభైరవనామాయంరసస్సర్వత్రపూజ్యతే ॥

తా॥ సద్యక్షారము యవక్షారము సజ్జకారము పంచలవణములు తామ్రభస్మము రసము వీటిని సమాంశములుగ గ్రహించి ఖల్వమునందునిచి జిల్లేడువేళ్ళకషాయమున 3 దినములుమర్దించి వజ్రమూషయందునిచి వాలుకాయంత్రమున 1 దినమువండి సాంగశీతలమునదించి గాడిదెపిత్తముచే భావనజేసి మాషమాత్రము తేనెతో సేవించిన తాంద్రికసన్ని మానును.

కంఠకుబ్జసన్నికి స్వచ్ఛందభైరవ రసము.

శ్లో॥ రసంగంధంటంకణంచవిషవంగంమృతంసమం । త్రిఫలాయాః కషాయేణమర్దితందివసత్రయం । డోలాయంత్రేయామమాత్రంపాచితంమందవహ్నినా । కోలపిత్తేనసంభావ్యం గుంజామాత్రంప్రదాపయేత్ । ఆర్ద్రకస్యానుపానేన హన్యాత్కం



ఠకుబ్జకం।దధ్యన్నందాపయేత్పథ్యంత్వుష్ణాయాంశీతలంజలం । రాజోపచారాన్కుర్వీతరసఃస్వచ్ఛందభైరవః ॥

తా॥ రసము గంధకము వెలిగారము నాభి వంగభస్మము వీటిని సమాంశములుగ త్రిఫలకషాయముచే 3 దినములుమర్దించి యామమాత్రము డోలాయంత్రమున 1 యామము మందాగ్నిచేవండి సాంగశీతలమునదించి పందిపిత్తమున భావనజేసి గుంజామాత్రము అల్లపురసములోనిచ్చిన కంఠకుబ్జసన్ని మానును. ఇందుకుపథ్యము పెరుగన్నమిడి శీతోదకము దాహమునకిచ్చి రాజోపచారములం జేయవలయు.

కర్ణికసన్నికి కళ్యాణ భైరవ రసము.

శ్లో॥ రసంవిషంవిషంగంధంనాగంవంగంకణాసమం । దినైకంచిత్రకద్రావైర్మర్దితంగుళికాకృతం । వజ్రమూషాగతంపాచ్యం వాలుకాయంత్రకేదినం । సాంగశీతలముద్ధృత్యమత్స్యపిత్తేన భావితం । చణమాత్రంప్రదాతవ్యంకర్ణికంహంతితత్క్షణాత్ । క్షీరాన్నంశర్కరాయుక్తంపథ్యందద్యాత్ప్రియత్నతః । భక్షయేదిక్షుఖండానిరసఃకళ్యాణభైరవః ॥

తా॥ రసము నాభి పాషాణము గంధకము సీసభస్మము వంగభస్మము పిప్పళ్ళు వీటినిసమాంశములుగ 1 దినము చిత్రమూలకషాయముచే మర్దించి గుళికచేసి వజ్రమూషయందునిచి వాలుకాయంత్రమున 1 దినమువండి సాంగశీతలమునదించి మత్స్యపిత్తముచే భావనజేసి శనగగింజప్రమాణము అనుపానయుక్తముగ సేవించిన కర్ణికసన్ని మానును. ఇందుకుపథ్యము పాలన్నము శర్కరయుక్తముగ భుజించి పిదప చెరకుబిళ్ళలను భక్షించవలయు.

భుగ్ననేత్రసన్నికి విదారణభైరవ రసము.

శ్లో॥ హారవీర్యంతామ్రవంగమర్కక్షీరేణమర్దితం డోలాయంత్రే పచేద్యామమేణపిత్తేనభావితం । గుంజామాత్రంప్రదాతవ్యం త్రికటుక్యనుపానతః । తత్క్షణేనవినశ్యేత్తు భుగ్ననేత్రంసుదారుణం । రసోవిదారణఃఖ్యాతోభైరవఃప్రాణరక్షకః ॥

తా॥ రసము తామ్రభస్మము వంగభస్మము వీటినిసమభాగములుగ జిల్లేడుపాలచే మర్దించి డోలాయంత్రమున యామపాలచే 1 యామమువండి పిదప జింకపిత్తమునభావనజేసి త్రికటు అనుపానముతో గుంజామాత్రము సేవించిన భుగ్ననేత్రసన్ని మానును.

### రక్తోష్ఠసన్నికి సన్నిపాత భైరవ రసము.

శ్లో॥ శుద్ధసూతంవిషంచాభ్రంగంధకంనాగటంకణం । వటక్షీరేదినే మర్ద్యం డోలాయంత్రేదినంపచేత్ । మత్స్యమాహిషమాయూరపిత్తైర్భావ్యందినత్రయమ్। దేయంద్విమాషమాత్రంచ కణక్వాథానుపానతః । తత్క్షణేనవిహన్త్యాదౌ రక్తోష్ఠంహన్త్యతి భీషణం॥ప్రసిద్ధసన్నిపాతాఖ్యభైరవోరసవుత్తమః ॥

తా॥ రసము నాభి అభ్రకభస్మము గంధకము సీసభస్మము వెలిగారము వీటిని సమాంశములుగ మఱ్ఱిపాలతో 1 దినము మర్దించి డోలాయంత్రమున 1 దినము వండి మీను ఎనుబోతు నెమలి వీటిపిత్తముచే 3 దినములు భావనజేసి 2 మాషముల ప్రమాణము పిప్పలికషాయముతో సేవించిన రక్తోష్ఠసన్నిలక్షణము మానును.

### ప్రలాపసన్నికి కారుణ్యభైరవ రసము.

శ్లో॥ పారదాభ్రసమంఖల్వేభృంగనీరేణమర్దితం। వాలుకాయంత్రికేపాచ్యంమూషాంతేయామమాత్రకం । స్వాంగశీతలముద్ధృత్యవారాహశిఖిపిత్తకే । భావితంమాషమాత్రంచదాతవ్యంచ ప్రలాపజిత్ । తక్రభక్తంభవేత్పథ్యం నారికేళజలంపిబేత్ । సర్వరోగాన్వినశ్యంతి రసఃకారుణ్యభైరవః ॥

తా॥ శుద్ధిచేసినరసము అభ్రకభస్మము వీటిని సమముగ గుంటగలగరాకు రసమునమర్దించి వజ్రమూషయందునిచి వాలుకాయంత్రమున 1 యామమువండి స్వాంగశీతలమునదీసి అడవిపంది నెమలి వీటిచేదుపభావనచేసి అనుపానయుక్తముగ మాషప్రమాణము సేవించిన ప్రలాపసన్ని సర్వరోగములున్నూ మానును. యిందుకు పథ్యము మజ్జిగన్నముభుజించి నారికేళోదకము పానముచేయవలయు.

### జిహ్వకసన్నికి సిద్ధభైరవ రసము.

శ్లో॥ పారదంతాళకంతుల్యంకుమారీరసమర్దితం । డోలాయంత్రేపచేద్యామ మత్స్యపిత్తేనభావయేత్ ॥ చణకద్వయమాత్రంచ దేయంమధుకణాయుతం । జిహ్వకాసన్నిపాతఘ్నోరసోయం సిద్ధభైరవః॥

తా॥ రసము తాళకము వీటినిసమాంశములుగజేర్చి కలబందరసముచేమర్దించి ఆరసముగండే డోలాయంత్రమున 1 యామమువండి చేపపిత్తముచే భావనజేసి



2 శనగగింజలంత పిప్పలిచూర్ణము తేనె ఈయనుపానముతో సేవించిన జిహ్వకసన్ని మానును.

### అభిన్యాససన్నికి కరవాలభైరవ రసము.

శ్లో॥ హారవీర్యంరామఠంచ త్రిక్షారంకటుకత్రయం । గంధకంపంచలవణంపంచాగ్నిత్రిఫలావిషం ॥ ఏతానిసమభాగాని హ్యార్కమూలకషాయకే। మర్దితంద్విదినంచాథవాలుకాయంత్రకేపచేత్ ॥ద్వియామాంతేసముద్ధృత్యశునిపిత్తేనభావయేత్ । గుంజాద్వయంప్రదాతవ్యంనారికేళానుపానతః ॥ అభిన్యాసంహరేచ్ఛీఘ్రందధ్యన్నంపథ్యమాచరేత్ । ప్రసిద్ధఃకరవాలాఖ్యభైరవోరసఉత్తమః ॥

తా॥ రసము ఇంగువ సర్జక్షారము యవక్షారము సజ్జకారము త్రికటుకములు గంధకము పంచలవణములు చిత్రమూలపువేళ్ళు వరగోగు జిల్లేడువేళ్ళు సాగదుంప పుల్లగుమ్మడి కరక్కాయవోలుపు ఉసిరికవోలుపు తాడికాయవోలుపు నాభి వీటి నన్నియు సమభాగములుగజేర్చి జిల్లేడువేళ్ళకషాయముచే 2 దినములు మర్దించి మూషయందునిచి వాలుకాయంత్రమున 2 ఝాములువండి స్వాంగశీతలము నదీసి ఆడకుక్కపిత్తముచే భావనజేసి 2 గురిగింజంత నారికేళోదకముతోనిచ్చిన అభిన్యాససన్ని మానును. ఇందుకుపథ్యము పెరుగన్నంబిడవలయు.

### త్రయోదశసన్నులకు త్రయోదశ భైరవ విశేషనామములు.

శ్లో॥ భూతోవిజయసంజ్ఞశ్చసంగరోమదనస్తతః ।
ఆనందమనస్స్వచ్ఛందాఃకళ్యాణశ్చవిదారణః ।
సన్నిపాతోథకారుణ్యంసిద్ధాఖ్యఃకరవాలకః ।
భైరవాఖ్యావిజానీయాత్త్రయోదశరసాభిషక్ ॥

తా॥ భూతభైరవము విజయభైరవము సంగరభైరవము మదనభైరవము ఆనందభైరవము మనోభైరవము స్వచ్ఛందభైరవము కళ్యాణభైరవము విదారణభైరవము సన్నిపాతభైరవము కారుణ్యభైరవము సిద్ధభైరవము కరవాలభైరవము ఈ 13 న్ను త్రయోదశ సన్నిపాతములకు క్రమముగ త్రయోదశ ఔషధములని యెఱుంగవలయును.

## సన్నిపాతములకు వీరవిక్రమ రసము.

శ్లో॥ పారదంటంకణంగంధంవిషంముష్టికబీజకం ।
సైంధవంగ్రంథికంహింగుసమభాగంవిచూర్ణయేత్ ।
డోలాయంత్రేపచేద్యామంకోలపిత్తేనమర్దయేత్ ।
గుంజామాత్రంప్రదాతవ్యంసర్వేషాం సన్నిపాతికాన్ ।
నిహంతితత్క్షణాత్ఛీఘ్రంరసోయంవీరవిక్రమః॥

తా॥ రసము వెలిగారము గంధకము ముషిణివిత్తులు సైంధవలవణము పిప్పలిమూలము పేర్చి యింగువ వీటినిసమాంశములుగ చూర్ణముగావించి డోలాయంత్రమున 1 యామమువండి పిదప పందిపిత్తముచేభావనచేసి గుంజామాత్రమనుపానయుక్తముగనిచ్చిన సకల సన్నిపాతములను తత్క్షణమునందే నశింపజేయును.

## సన్నిపాతములకు త్రివిక్రమ రసము.

శ్లో॥ శుద్ధసూతంవిషంతాళంభృంగసీరేణమర్దితం।
ప్రహారద్వయమాత్రంచవాలుకాయంత్రకేపచేత్ ।
వజ్రమూషేణతీవ్రాగ్నౌతంనీత్వాలఘుచూర్ణకం।
వల్లద్వయప్రమాణేనదేయంనిర్గుండికాద్రవే।
త్రివిక్రమరసోనామసన్నిపాతకులాంతికః ॥

తా॥ రసము నాభి తాళకము వీటిని సమాంశములుగచేర్చి 2 ఝాములు గుంటగలగరాకురసమున మర్దించి వజ్రమూషయందునిచి వాలుకాయంత్రమున 2 యామములువండి సాంగశీతలమునదీసి చూర్ణముగావించి 3 గురిగింజలంత వావిలాకురసముతో సేవించిన సన్నిపాతములు మానును.

## సన్నిపాతములకు జయవిక్రమ రసము.

శ్లో॥ విషంమణశ్శిలాతాళంగంధకంటంకణంసమం।
సర్వంజంబీరనీరేణదినానిత్రీణిమర్దయేత్ ।
డోలాయంత్రేపచేద్యామంతంనీత్వాచూర్ణయేత్తతః ।
మత్స్యపిత్తేనసంభావ్యందేయంగుంజాప్రమాణతః ।
సన్నిపాతాన్నిహంత్యాశురసోయంజయవిక్రమః ॥

తా॥ నాభి మణిశిల తాళకము గంధకము వెలిగారము వీటినిసమాంశములుగ గ్రహించి నిమ్మపండ్లరసముచే 3 దినములుమర్దించి యారసమునందే డోలాయంత్రమున 1 యామమువండి సాంగశీతలమున గ్రహించిన పిదప మత్స్యపిత్తముచే 1 దినము భావనజేసి గురిగింజప్రమాణము అనుపానవిశేషముతోనిచ్చిన సన్నిపాతములు మానును.



## సన్నిపాతములకు మహేంద్ర రసము.

శ్లో॥ సంశుద్ధంగరళంసూతంతాళకంచమణిశిలా । దొడ్డిపాషాణకం తుల్యంసర్వంఖల్వేతుమర్దయేత్ । దుత్తూరపత్రజరసేదినైకం మందవహ్నినా । డోలాయంత్రేవిపాచ్యాథశ్లక్ష్ణచూర్ణంతు కారయేత్ । గుంజామాత్రంప్రదాతవ్య మనుపానవిశేషతః। సన్నిపాతాన్నిహంత్యాశుమహేంద్రస్సరసోత్తమః ॥

తా॥ శుద్ధిచేసిననాభి శుద్ధిచేసినరసము తాళకము మణిశిలా దొడ్డపాషాణము వీటినిసమభాగములుగ ఖల్వమునందునిచి ఉమ్మెత్తాకురసమున మర్దించి ఆరసమునందే డోలాయంత్రమున 1 దినము మందాగ్నిచేవండి సాంగశీతలమునదీసి మెత్తగచూర్ణించి గుంజామాత్రము అనుపానవిశేషముగనిచ్చిన సన్నిపాతములు నశించు.

## సన్నిపాతములకు లోకేశ్వర రసము.

శ్లో॥ తాళకందరదంసూతంవత్సనాభంసమంసమం।సర్వంభూనింబనీరేణమర్దయేద్గోళకీకృతం।వజ్రమూషాంతరేక్షిప్త్వాలేప్యావస్త్రేణమృత్తికా । వాలుకాయంత్రకేపాచ్యం ద్వియామం మందవహ్నినా। సాంగశీతలముద్ధృత్యఛాగపిత్తేనభావయేత్। గుంజామాత్రంప్రదాతవ్యం సన్నిపాతాన్నిహంతిచ । లోకేశ్వరరసోనామ్నాశమ్భునాపరికీర్తితః ॥

తా॥ తాళకము ఇంగిలీకము రసము నాభి వీటినిసమాంశములుగ నేలవేము రసమునమర్దించి ముద్దచేసి వజ్రమూషయందునిచి చీలమన్నుయిచ్చి వాలుకాయంత్రమున 2 యామములు మందాగ్నిచేవండి సాంగశీతలమునదీసి మేకచేదుచే భావనచేసి గుంజామాత్రము అనుపానయుక్తముగనిచ్చిన సన్నిపాతములు మానును.

## సర్వసన్నిపాతములకు మహాభైరవ రసము.

శ్లో॥ మృతసూతంమృతంతామ్రంమృతలోహంమృతాభ్రకం।మృతకాంతంసమంఖల్వే మర్దయేద్ధంసపదీరసే । విశోష్యవాలుకాయంత్రేకాచకుప్యంతరేదినే । తతోపిచూర్ణయేత్ఖల్వేగోల

పిత్తేనమర్దయేత్ । గుంజామాత్రంపదాతవ్యంసర్వధాసన్నిపాత
జిత్ మహాభైరవనామాయంరసోభైరవనిర్మితః॥

తా॥ రసభస్మము తామ్రభస్మము లోహభస్మము అభ్రకభస్మము కాంత భస్మము వీటినిసమాంశములుగ ఖల్వమునందునిచి హంసపాదియాకు రసముచే మర్దించి గాజుకుప్పెయందునిచి చీలమన్నుయిచ్చి వాలుకాయంత్రమున 1 దినము వండి స్వాంగ శీతలమునదీసి పందిపిత్తమునభావనచేసి గుంజామాత్రము అనుపానయుక్తముగ సేవించిన సర్వసన్నిపాతములు నశించు.

## సన్నిపాతములకు మృత్యుంజయ రసము.

శ్లో॥ మృతతామ్రాభ్రకంతాళంహారవీర్యంచగంధకం । సముద్రఫేనంచసమంఖల్వమధ్యేవినిక్షిపేత్ ॥ లాంగలీద్రావకైర్మర్ద్యం కృత్వాగజపుటేపచేత్ । స్వాంగశీతలముద్ధృత్యశిఖిఛాగాహిమత్స్యజైః ॥ పిత్తైర్భావ్యంచతుర్యామందేయంవల్లద్వయం హితం । అనుపానవిశేషేణ సర్వధాసన్నిపాతనుత్ । రోగ మృత్యుభయంహన్తిమృత్యుంజయరసోత్తమః ॥

తా॥ అభ్రకభస్మము తామ్రభస్మము తాళకము రసము గంధకము సముద్రఫేనము వీటినిసమాంశములుగ ఖల్వమునందునిచి నీటిపిప్పలిరసమున మర్దించి మూషయందునిచి 1 గజపుటంబిడి స్వాంగశీతలమునదీసి నెమలి మేక తాచుపాము చేప వీటి పిత్తములచే 4 ఝాములు మర్దించి 2 వల్లములు ప్రమాణము అనుపానయుక్తముగ సేవించిన 13 సన్నిపాతములు మానును.

## సన్నులకు ప్రళయానల రసము.

శ్లో॥ పారదంవత్సనాభంచహింగుళంటంకణసమం । త్రిక్షారంపంచ లవణందీప్యకంకృష్ణజీరకం । మృతతీక్ష్ణంమృతంతామ్రంసర్వం ఖల్వేవిమర్దయేత్ ॥ కటుత్రయకషాయేణ వాలుకాయంత్ర కేపచేత్ । షడ్యామాంతేసముద్ధృత్య ఫణిపిత్తేనభావయేత్। గుంజామాత్రంప్రదాతవ్యం సర్వేషాంసన్నిపాతనుత్ । అను పానవిశేషేణరసోయంప్రళయానలః ॥

తా॥ రసము నాభి యింగిలీకము వెలిగారము సద్యక్షారము యవక్షారము సజ్జ కారము పంచలవణములు ఓమము నల్లజీలకఱ్ఱ ఉక్కుభస్మము తామ్రభస్మము వీటిని సమాంశములుగచేర్చి త్రికటుకషాయమునమర్దించి మూషయందునిచి వాలుకాయంత్రమునందు 6 ఝాములువండి స్వాంగశీతలమునదీసి తాచుపాముచేదుచే భావనజేసి గుంజామాత్రము అనుపానవిశేషయుక్తముగనిచ్చిన 13 సన్నులు మానును.



## సన్నులకు పాశుపతాస్త్ర రసము.

శ్లో॥ ద్విపాషాణంద్వితుత్థంచనేపాళంతాళకంవిషం । సర్వతుల్యంశుద్ధసూతంఅర్కక్షీరేణమర్దయేత్ ॥ డోలాయంత్రేపచేద్యామంసముద్ధృత్యవిచూర్ణయేత్ । భావితంఫణిపిత్తేనగుంజా మాత్రంభిషగ్వరః । లశునస్యచతైలేన బ్రహ్మద్వారేవిలేప యేత్ । తత్క్షణేననిహన్త్యాశుసన్నిపాతాంస్త్రయోదశ । రసః పాశుపతాస్త్రోయంశఙ్కరేణప్రకల్పితః ॥

తా॥ ఉల్లిపాషాణము గౌరీపాషాణము మైలతుత్థము పాలతుత్థము నేపాళములు తాళకము నాభి యివి సమాంశములు. వీటికన్నిటికి సమాంశము శుద్ధిచేసినరసము వీటినన్నిటిని నేకముగ జిల్లేడుపాలచేమర్దించి డోలాయంత్రమున 1 యామమువండి స్వాంగశీతలమునగ్రహించి చూర్ణించి పాముచేదుచే భావనచేసి గుంజామాత్రము వెల్లుల్లిరసముచే బ్రహ్మరంధ్రమునందు కత్తిచేచివ్వి లేపనముచేసిన త్రయోదశసన్నులు తత్క్షణమునందే మానును.

## త్రయోదశ సన్నులకు రోగవిదారణ రసము.

శ్లో॥ హారవీర్యంవత్సనాభంటంకణంమాక్షికంకణా । తాళకంగంధ కంచాభ్రం త్రిపాషాణంచసైంధవం । సర్వంభృంగస్యనీరేణ మర్దయేత్ప్రహరత్రయం । గుంజామాత్రంప్రదాతవ్యంసర్వే షాంసన్నిపాతనుత్ । దధ్యన్నందాపయేత్పథ్యం తృష్ణార్థం శీతలంజలం। ధన్వన్తరిప్రకథితోరసోరోగవిదారణః ॥

తా॥ రసము నాభి వెలిగారము హేమమాక్షికము పిప్పళ్ళు తాళకము గంధకము అభ్రకము ఉల్లిపాషాణము గౌరీపాషాణము దొడ్డిపాషాణము సైంధవలవణము వీటిని సమాంశములుగ చేర్చి గుంటగలగరాకురసమున 3 ఝాములుమర్దించి గుంజామాత్రము అనుపానవిశేషయుక్తముగనిచ్చిన త్రయోదశసన్నులు మానును. ఇందుకు పథ్యము పెరుగన్నమిడి దాహమునకు శీతోదకము నివ్వవలయును.

## త్రయోదశ సన్నులకు రాజరాజేశ్వర రసము.

శ్లో॥ హరవీర్యంశుద్ధగంధం తాళకంమాక్షికంసమం।త్రిక్షారందీప్య
కంహింగుమర్దితందివసద్వయం। చిత్రమూలకషాయేణవాలు
కాయంత్రకేపచేత్ ।ద్వియామాన్తేసముద్ధృత్యమత్స్యపిత్తేన
భావయేత్ । గుంజామాత్రంప్రదాతవ్యంసర్వేషాంసన్నిపాత
నుత్ ।అనుపానవిశేషేణరాజరాజేశ్వరోరసః ॥

తా॥ రసము గంధకము తాళకము హేమమాక్షికము త్రిక్షారములు ఓమము ఇంగువ వీటిని సమభాగములుగచేర్చి చిత్రమూలకషాయమున 2 దినములు మర్దించి ఆకషాయమునందే వాలుకాయంత్రమున 2 యామములువండి పిదప చేపచేదుచే భావనజేసి గుంజామాత్రము అనుపానవిశేషసహితముగ సేవించిన త్రయోదశసన్నులు మానును.

## సన్నులకు కాలాగ్నిరుద్ర రసము.

శ్లో॥ త్రిక్షారంపంచలవణంశుద్ధసూతంసమంవిషం । సర్వంత్రిఫలసా
రేణదినానిత్రీణిమర్దయేత్ । పాచితంవాలుకాయంత్రేదినైకం
వజ్రమూషయా।సాంగశీతలముద్ధృత్యపంచపిత్తేనభావయేత్।
ఫణిపిత్తేథవాభావ్యం గుంజామాత్రంప్రదాపయేత్ । సన్ని
పాతాన్హరేద్ఘోరాన్ దధ్యన్నంపథ్యమాచరేత్ । నారికేళో
దకందాహేత్విక్షుఖండానిభక్షయేత్ । కాలాగ్నిరుద్రనామా
యమీశ్వరేణప్రకల్పితః ॥

తా॥ త్రిక్షారములు పంచలవణములు శుద్ధిజేసినరసము నాభి వీటినిసమముగ త్రిఫలకషాయములచే మూడుదినములు మర్దించి మూషయందునిచి వాలుకాయంత్రమున 1 దినము వండి సాంగశీతలమున దించి పిదప చేప యెనుము నెమలి మేక పంది వీటి పిత్తములచేనైనను లేక పాముపిత్తముచేనైనను భావనజేసి గురిగింజప్రమాణము అనుపానయుక్తముగ నిచ్చిన సన్నిపాతములు మానును. ఇందుకు పథ్యము పెరుగన్నమిడి దాహమునకు టెంకాయనీరును యివ్వవలయు. పిదప చెరుకుబిళ్ళలనుసగా యివ్వవలయు.



## సన్నులకు మృతసంజీవినీ రసము.

శ్లో॥ శుద్ధసూతంవిషంగంధంహింగులంకటురోహిణీ ।
భృంగరాజస్యనీరేణమర్దయేద్దివసత్రయం ।
మాషమాత్రాంవటీంకుర్యాదార్ద్రికస్యానుపానతః ।
దేయాహ్యమృతసంజీవీరసోయంసన్నిపాతజిత్ ॥

తా॥ రసము నాభి గంధకము ఇంగిలీకము కటుకరోహిణి వీటినిసమభాగములుగజేర్చి గుంటగలగరాకురసముచే 3 దినములుమర్దించి మాషప్రమాణము వటుకములుచేసి 1 వటుకము అల్లపురసముతోనిచ్చిన సన్నులు మానును.

## సన్నిపాతములకు ధన్వన్తరీ రసము.

శ్లో॥ శుద్ధసూతంవిషంచాభ్రంస్వర్ణలోహంచమౌక్తికం । త్రిక్షారం
మాక్షికంవంగంహింగుళంగ్రంధికంసమం । చిత్రమూలకషా
యేణహంసపాదీరసేనచ । అర్కమూలకషాయేణభృంగరా
జరసేనచ।పంచకోలకషాయేణ చైభిర్మర్ద్యందినత్రయం। కాచ
కుప్యాంనివేశ్యాథ వాలుకాయన్త్రకేపచేత్ । త్రియామాన్తే
సముద్ధృత్యపంచపిత్తేనభావయేత్। మాషమాత్రమిదంఘాదే
దనుపానవిశేషతః । సన్నిపాతాన్నిహంత్యాశుధన్వన్తరిరసో
త్తమః॥

తా॥ రసము నాభి అభ్రకము సువర్ణభస్మము లోహభస్మము ముత్యముల భస్మము త్రిక్షారములు హేమమాక్షికము వంగభస్మము ఇంలీకము పిప్పలిమూలము వీటినిసమభాగములుగజేర్చి చిత్రమూలకషాయము హంసపాదిఆకురసము జిల్లేడువేళ్ళ కషాయము గుంటగలగరాకురసము పంచకోలకషాయము వీటిచే 3 దినములుమర్దించి గాజుపాత్రయందునిచి వాలుకాయంత్రమునందు 3 యామములువండి సాంగశీతలమున దీసి చేప ఎనుబోతు నెమలి మేక అడవిపంది వీటిపిత్తములచేభావనచేసి మినుపగింజ ప్రమాణము అనుపానయుక్తముగ సేవించ సన్నిపాతములు మానును.

## త్రయోదశ సన్నులకు ఫణిభూషణ రసము.

శ్లో॥ తాళకందరదంవంగంమృతనాగంమృతాభ్రకం।సర్వైస్సమం
శుద్ధసూతంమర్ద్యంనిర్గుండిజేరసే। పాచితంవాలుకాయంత్రేద్వి
యామంమస్తవహ్నినా।సాంగశీతలముద్ధృత్యమత్స్యమాహి

షకచ్ఛపైః। వారాహాశిఖిజైఃపిత్తైర్భావితంచపృథక్పృథక్।
అనుపానవిశేషేణ తేయంవల్లద్వయంహితం। సన్నిపాతా
న్నిహన్త్యాశు త్విచ్ఛాపత్యంసమాచరేత్। శంభునాకథితః
పూర్వంరసోయంఫణిభూషణః॥

తా॥ తాళకము ఇంగలీకము వంగభస్మము సీసభస్మము అభ్రకభస్మము వీటికి సమము శుద్ధిజేసినరసము వీటినన్నియుజేర్చి వావిలాకురసముచేమర్దించి మూషయందునిచి వాలుకాయంత్రమున మందాగ్నిచే 2 యామములువండి స్వాంగశీతలమునదీసి పిదప చేప ఎనుబోతు తాబేలు అడవిపంది నెమలి వీటిపిత్తములచే వేర్వేరుగ భావనజేసి 2 వల్లములప్రమాణము అనుపానవిశేషముగనిచ్చిన 18 సన్నిపాతములు మానును. ఇందుకిచ్ఛాపథ్యంబిడవలయు.

సన్నిపాతములకు సన్నిపాత దావానల రసము.

శ్లో॥ తాళకంనాగవంగ్గేద్వే హారవీర్యంచటంకణం। త్రిక్షారంపంచ
లవణంగరళంపార్వతీశిలా। ఏతానిసమభాగానినిమ్బనీరేణమ
ర్దయేత్। పాచితంవాలుకాయంత్రే దినైకంతీవ్రవహ్నినా।
స్వాంగశీతలముద్ధృత్యశిఖిఛాగాహిపిత్తకైః॥ భావితంమాష
మాత్రంచదాతవ్యందోషనాశనం। సన్నిపాతాన్నిహన్త్యాశు
దధ్యన్నంపథ్యమాచరేత్। దావానలరసఃఖ్యాతోవీతిహోత్ర
ప్రకల్పితః॥

తా॥ తాళకము సీసభస్మము వంగభస్మము రసము వెలిగారము త్రిక్షారములు పంచలవణములు గౌరీపాషాణము నాభి వీటినిసమాంశములుగ వేపాకురసమునమర్దించి మూషయందునిచి వాలుకాయంత్రమునందు గాఢాగ్నిచే 1 దినమువండి స్వాంగశీతలమునదీసి నెమలి పాము మేక వీటిపిత్తములచేమర్దించి మాషమాత్రమనుపానయుక్తముగ సేవించిన సన్నిపాతములు దోషములుఇవిమానును. పథ్యముపెరుగన్నము ఇవ్వవలయు.

సన్నిపాతములకు రోగభంజన రసము.

శ్లో॥ మృతసూతంమృతాభ్రంచమృతతామ్రంవిషంసమమ్।
జమ్బీరఫలజద్రావైర్మర్దితంప్రహరత్రయం।
డోలాయంత్రేదినేపాచ్యంశిఖిపిత్తేనభావయేత్।
గుంజామాత్రంప్రదాతవ్యంసర్వేషాంసన్నిపాతనుత్।
సర్వరోగాన్వినశ్యంతిరసోయంరోగభంజనః॥



తా॥ రసభస్మము అభ్రకభస్మము తామ్రభస్మము నాభి వీటిని సమాంశములుగజేర్చి నిమ్మపండ్లరసముచే 3 యామములుమర్దించి డోలాయంత్రమున 1 దినము వండి స్వాంగశీతలమునదించి నెమలిచేదుచే భావనజేసి గుంజామాత్రము అనుపానసహితముగనిచ్చిన సన్నిపాతములుమానుటయేగాక సర్వరోగములునగా నివర్తించు.

సన్నిపాతములకు దోషజ్వరములకు కాలభైరవ రసము.

శ్లో॥ తాళకంగంధకంతామ్రం హారవీర్యంచటంకణం। త్రిక్షారం
సైంధవంబోళంమరీచంచసమంసమం।సర్వంఖల్వేదినంమర్ద్యం
డోలాయంత్రేదినంపచేత్। మత్స్యవారాహమహిషకమతా
నాంచపిత్తకైః।దినంసుభావితంచాథ మాషమాత్రంప్రయోజ
యేత్। ఆర్ద్రికస్యానుపానేన సన్నిపాతవినాశకం। దోష
జ్వరంనిహన్త్యాశు హ్యనుపానవిశేషతః। దధ్యన్నందాపయే
త్పథ్యంతక్రభక్తమథాపివా। నారికేళోదకందాహే పిబేచ్ఛ
ర్కరవారిణా। భక్షయేదిక్షుఖణ్డాని హ్యుపచారైఃప్రకల్ప
యేత్।సర్వరోగాన్వినశ్యన్తిరసోయంకాలభైరవః॥

తా॥ తాళకము గంధకము తామ్రభస్మము రసము వెలిగారము త్రిక్షారములు సైంధవలవణము బోళము మిరియాలు వీటినిసమాంశములుగ 1 దినముమర్దించి డోలాయంత్రమున 1 దినమువండి స్వాంగశీతలమునదించి పంది ఎనుబోతు తాబేలు వీటిపిత్తములచే 1 దినము భావనజేసి మాషమాత్రము అల్లపురసముతో సేవించిన సన్నిపాతములు మానుటయేగాక అనుపానవిశేషముగనిచ్చిన దోషజ్వరములు సర్వరోగములు నగా మానును. ఇందుకుపథ్యము పెరుగన్నము లేక మజ్జిగన్నముయిచ్చి దాహమునకు టెంకాయనీరు పానకము చెరకుతుంటలు వీటినినివ్వవలయు.

సకలసన్నిపాతములకు ప్రాణాగ్నికుమార రసము.

శ్లో॥ రసంవిషంచాభ్రంగంధం మర్దితంపర్పటీరసే। మూషా
యాంతునివేశ్యాథభూధరేపాచితంతథా।స్వాంగశీతలముద్ధృత్య
ఖల్వమధ్యేవినిక్షిపేత్। మత్స్యాజశిఖిజైఃపిత్తైర్భావితంచ
పృథక్పృథక్। గుంజామాత్రంప్రదాతవ్యంసర్వేషాంసన్నిపాత
జిత్।విఖ్యాతఇతిప్రాణాగ్నికుమారోయంమహారసః॥

తా॥ శుద్ధిజేసినరసము నాభి అభ్రకభస్మము గంధకము వీటినిసమాంశములుగజేర్చి ఖల్వమునందునిచి పర్పాటకకషాయముచేనూరి వజ్రమూషయందునిచి భూపుట

మిడి సాంగశీతలమునదీసి మరల ఖల్వమునందునిచి చేప మేక నెమలి వీటిపిత్తములచే వేర్వేరుగభావనజేసి గురిగింజప్రమాణము అనుపానయుక్తముగనిచ్చిన సర్వసన్నిపాతములు మానును.

### సర్వసన్నిపాతములకు సుదివ్యాగ్ని కుమార రసము.

శ్లో॥ హారపీర్యంవిషతుల్యం మర్ద్యంవహ్నికషాయకే ।
మూషాయాంభూధరేపాచ్యం వాలుకాయంత్రకేదినే ।
సాంగశీతలముద్ధృత్య కటుతైలేనభావయేత్ ।
పాదాంశమమృతంక్షిప్త్వా మర్దితంనీలికాంద్రవైః ।
గుంజాద్వయంప్రదాతవ్యం సర్వేషాంసన్నిపాతజిత్ ।
సుదివ్యాగ్నికుమారోయం ప్రాణినాంప్రాణదాయకః ॥

తా॥ శుద్ధిచేసినరసము నాభి వీటినిసమముగ ఖల్వమునందునిచి చిత్రమూలకషాయముపైచి మర్దించి వజ్రమూషయందునిచి వాలుకాయంత్రమున 1 దినము భూపుటమిడి సాంగశీతలమునదీసి మరుదినమునందు త్రికటుతైలంబుచే మర్దించి అందు 4 గోభాగముశుద్ధిజేసిన నాభిపైచి నీలిఆకురసముచే మర్దించి 2 గురిగింజలంత అనుపానయుక్తముగనిచ్చిన సర్వసన్నిపాతములు మానును.

### సర్వసన్నిపాతములకు ఉత్తమాగ్ని కుమార రసము.

శ్లో॥ రసంమృతాభ్రికంకాన్తంతీక్ష్ణంతామ్రామృతంసమం। మర్ద్యం
హంసపదీద్రావే కాచకుప్యన్తరేక్షిపేత్ । వస్త్రమృత్స్నం
విలేప్యాథ వాలుకాయంత్రకేపచేత్ । షడ్యామాన్తేసముద్ధృ
త్యసర్వేషాంసన్నిపాతజిత్ ।ఇచ్ఛాపథ్యంప్రదాతవ్యమిక్షుఖం
డానిభక్షయేత్ । నారికేళోదకందాహేపిబేచ్ఛర్కరవారిచ ।
ఉత్తమాగ్నికుమారోయమశ్విభ్యాంచప్రకల్పితః ॥

తా॥ శుద్ధిజేసినరసము అభ్రికభస్మము కాంతభస్మము లోహభస్మము తామ్రభస్మము నాభి వీటినిసమాంశములుగజేర్చి హంసపాదిఆకురసముచే మర్దించి గాజుకుప్పెయందునిచి చీలమన్నుయిచ్చి వాలుకాయంత్రమున 6 యామములువండి సాంగశీతలమునదీసి సూక్ష్మముగ చూర్ణముజేసి మినుపగింజప్రమాణము అనుపానయుక్తముగనిచ్చిన సర్వసన్నిపాతములు మానును. ఇచ్ఛాపథ్యంబిడి చెరుకుబిళ్ళలను భక్షించుటకునిచ్చి దాహమునకు టెంకాయనీళ్ళు పానకమునుసగా నివ్వవలయును.



### సన్నిపాతజ్వరదోషములకు విశ్వంభర రసము.

శ్లో॥ శుద్ధసూతంసమంచాభ్రిం హింగుళంవిషతాళకం । తల్యాంతు
ల్యంఖల్వమధ్యే క్షిపేన్మర్ద్యందినత్రయం । హంసపాదికషా
యేణకుక్కుటీపుటపాచితం। చూర్ణీకృతంతతోదేయంపునః
కుక్కుటసంజ్ఞకే । కూర్మవారాహతిమిజైః పిత్తైర్భావ్యందిన
త్రయం।మాషమాత్రంప్రదాతవ్యమనుపానవిశేషతః । దోషో
త్థంసన్నిపాతోత్థమత్యుగ్రంనాశయేజ్జ్వరం । ఇచ్ఛాపథ్యంత
తోభుక్త్వా చేక్షుఖండానిభక్షయేత్ । నారికేళోదకందాహే
పిబేచ్ఛర్కరవారిచ । విష్ణునాకథితఃపూర్వం విశ్వంభరరసో
త్తమః॥

తా॥ శుద్ధిచేసినరసము అభ్రికభస్మము ఇంగిలీకము నాభి తాళకము వీటిని సమముగచేర్చి ఖల్వమునందునిచి హంసపాదిఆకురసముతో 3 దినములు మర్దనచేసి కుక్కుటపుటమిడి సాంగశీతలమునదీసి చూర్ణించి మరలకుక్కుటపుటంబిడి తాబేలు పంది మీను వీటిపిత్తములచే వేర్వేరుగా 3 దినములుమర్దించి మాషమాత్రము అనుపానవిశేషముచేనిచ్చిన దోషజ్వరములు సన్నిపాతములు తీవ్రజ్వరములు ఇవి మానును. యిందుకిచ్ఛాపథ్యంబిడి చెరుకుబిళ్ళలనివ్వవలయును. దాహమునకు నారికేళోదకము గుడోదకమును నివ్వవలయును.

### అసాధ్యసన్నిపాతములకు మహాకాలాగ్నిరుద్ర రసము.

శ్లో॥ హింగుళంతాళకంసూతం శిలాటంకణగంధకం । సమాంశంచ
సమంనాభంసర్వేభ్యస్త్రిగుణంవిషం। జమ్బీరవారిణాపేష్యం
మర్ద్యంయామచతుష్టయం।సర్షప్రమాణవటికాఃఛాయాశు
ష్కాదినత్రయం । అనుపానవిశేషేణసన్నిపాతాన్నిహన్తిచ ।
ఇక్షుఖండంజలస్నానందధ్యన్నంపథ్యమాచరేత్ । నారికేళో
దకంపేయంద్రాక్షాఖర్జూరదాడిమం। కుంకుమాగరుకర్పూర
చందనేనవిలేపనం । రోగిణాంహితసంయుక్తముపచారంభిష
గ్వరః।మహాకాలాగ్నిరుద్రోయంమహాదేవేనభాషితః ॥

తా॥ ఇంగిలీకము తాళకము రసము మణిశిల వెలిగారము గంధకము వీటిని సమాంశములుగచేర్చి యిన్నిటికిసమము నాభి వీటికన్నిటికి 3 యింతలు గరళము వీటి

వన్నిటిని ఖల్వమునందువైచి నిమ్మపండ్లరసముచే 4 యామములుమర్దించి ఆవాలంత మాత్రలుచేసి నీడయందు 3 దినములుయెండించి అనుపానయుక్తముగనిచ్చిన అసాధ్యములగు 13 సన్నిపాతములు నివర్తించు. దీనికి పథ్యము పెరుగన్నమిడి నారికేళోదకము దాహమునకిప్పించి చెరుకుఖండములు ద్రాక్ష ఖర్జూరము దాడిమ ఫలములు వీటినివొసంగి కుంకుమ అగరు కర్పూరము చందనము వీటిని లేపనముచేసి రోగికెటుల హితమో అటుల వుపచారముల చేయవలయు. ఇదియు మహాదేవునిచే వచింపబడిన కాలాగ్నిరుద్రరసమనంబడు.

## సన్నిపాతములకు యోగనాథ రసము.

శ్లో॥ పారదంగంధకంతుత్థంశిలానాభంచమాక్షికమ్ ।
గరళంహింగుళంచాభ్రింతీక్ష్ణంతామ్రంసమాంశకమ్ ।
సకరంజననిర్గుండీమార్కవద్రవమర్దితమ్ ।
ఘుటికాంమాషమాత్రాంచఛాయాశుష్కాంచకారయేత్
యోగనాథరసోనామహ్యనుపానవిశేషతః ।
సన్నిపాతాన్నిహంత్యాశుసర్వదోషనివారణః ॥

తా॥ రసము గంధకము పాలతుత్తము మణిశిల నాభి హేమమాక్షికము సర్పవిషము యింగిలీకము అభ్రికము లోహభస్మము తామ్రభస్మము వీటినిసమాంశములుగ ఖల్వమునందునిచి కానుగ వావిలి గుంటగలగర వీటిరసముచే 3 దినములు మర్దించి మినపగింజలంత వటుకములుచేసి నీడనుయెండించి అనుపానయుక్తముగ సేవించిన సన్నిపాతములు మానును.

## సన్నిపాతములకు విషమసూచికా రసము.

శ్లో॥ సూతంసర్పవిషంనాభందుత్తూరరసమర్దితం।
సూచికాగ్రేణదాతవ్యంసన్నిపాతకులాంతకమ్ ॥

తా॥ రసము సర్పవిషము నాభి వీటినిసమముగ ఖల్వమునందునిచి ఉమ్మెత్తాకు రసముచేమర్దించి సూదికొనచే వచ్చునంత సేవించిన సన్నిపాతములు మానును.

## సన్నిపాతములకు సన్నిపాత కులాంతక రసము.

శ్లో॥ రసగంధవిషంతుల్యంలేద్భాగంచకటుత్రయమ్ ।
ద్విభాగంశంఖభస్మస్యాజ్జమ్బీరరసమర్దితమ్ ।
మాషప్రమాణవటికాచ్ఛాయాశుష్కాశ్చకారయేత్ ।



తీవ్రానుపానసంయుక్తస్సన్నిపాతకులాంతకః ।
రోహిణాంచప్రయోక్తవ్యస్తక్రభుక్తస్యభోజనమ్ ॥

తా॥ రసము గంధకము నాభి త్రికటుకములు ఇవిసమభాగము శంఖభస్మము 2 భాగములు వీటినన్నిటిని ఖల్వమునందువైచి నిమ్మపండ్లరసముచే మర్దించి మినపగింజలంత ప్రమాణముమాత్రలుజేసి నీడనుయెండించి తీవ్రానుపానయుక్తముగనిచ్చిన 13 సన్నులు మానును.

## సన్నిపాతములకు పంచవక్త్రి రసము.

శ్లో॥ శుద్ధసూతంవిషంగంధంమరీచంటంకణంకణా ।
దుత్తూరపత్రజరసేదినమేకంతుమర్దయేత్ ।
పంచవక్త్రిరసంచైవద్విగుంజంసన్నిపాతకే ।
అర్కమూలకషాయేణసవ్యోషమనుపానయేత్ ॥

తా॥ రసము నాభి గంధకము మిరియాలు వెలిగారము పిప్పళ్ళు వీటినిసమాంశములుగజేర్చి ఉమ్మెత్తఆకురసముచే 1 దినము మర్దించి గుంజాప్రమాణవటుకములు జేసి యెండించి జిల్లేడువేళ్ళకషాయములో శొంఠి పిప్పలి మిరియాలచూర్ణమువైచి 2 గురిగింజలంతమాత్రలుయిచ్చిన సన్నిపాతములు మానును.

## త్రయోదశ సన్నిపాతములకు పరశురామ కుఠారము.

శ్లో॥ నాగగంధరసంచైవనాగతుల్యంతుటంకణం ।
త్రిభాగంవత్సనాభంచకర్పరీతుద్విభాగతః ।
వేదకంచిత్రకంచైవజమ్బీరరసమర్దితం ।
గుంజామాత్రాతువటికాహ్యనుపానేనసేవయేత్ ।
సన్నిపాతకులంహన్తిపరశురామకుఠారకః ॥

తా॥ నాగభస్మము 1 భాగము గంధకము 1 భాగము రసము 1 భాగము వెలిగారము 1 భాగము నాభి 3 భాగములు పాలతుత్తము 2 భాగములు చిత్రమూలము 4 భాగములు వీటినన్నిటిని ఖల్వమునందునిచి నిమ్మపండ్లరసముచే మర్దించి గురిగింజప్రమాణము మాత్రలుచేసి అనుపానయుక్తముగనిచ్చిన త్రయోదశ సన్నిపాతములు మానును.

చిత్తవిభ్రమసన్నికి కణాద్యంజనము.

శ్లో॥ కణోషణోగ్రాలవణోత్తమానికరంజబీజకుణదామలాని।
పథ్యాక్షసిద్ధార్థకహింగుశుంఠీయుతానిబస్తాంబువిమిశ్రితాని।
పిష్ట్వాగుటీయంనయనేవిధేయాప్రచేతనేతిప్రథితాన్వితార్థా।
చిత్తభ్రమాపస్మృతిభూతదోష శిరోక్షిరోగమ భ్రమనాశ
హేతుః॥

తా॥ పిప్పళ్ళుమిరియాలు వస సైంధవలవణము కానుగవిత్తులు పసపు ఉసిరిక వలుపు కరక్కాయ తాండ్రకాయ ఆవాలు శొంఠి యింగువ వీటినిచూర్ణముజేసి గొఱ్ఱెమూత్రమునమర్దించి గుటికలుజేసి చాది నేత్రములకు అంజనమువేసిన చైతన్యముగలిగి చిత్తభ్రమ అపస్మారము భూతబాధ శిరోరోగము నేత్రరోగము భ్రమ వీటిని నశింపజేయు.

తాంద్రికసన్నికి రాస్నాద్యంజనము.

శ్లో॥ రాస్నామనశ్శిలాతైలమంజనంచైవతంద్రికే॥

తా॥ సన్నరాస్న మణిశిల వీటితైలమును నేత్రములయందిడిన తాంద్రికసన్ని మానును.

తురంగలాలాద్యంజనము.

శ్లో॥ తురంగలాలాలవణోత్తమేందుమనశ్శిలామాగధికామధూని।
నియోజితాన్యక్షిణినిశ్చితంద్రాక్తంద్రాంసనిద్రాంవినివారయన్తి॥

తా॥ గుఱ్ఱపుచొంగ సైంధవలవణము కస్తూరి మణిశిల పిప్పళ్ళు వీటిని సమముగ తేనెతోమర్దించి కన్నులకు అంజనమువేసిన నిద్రతోగూడియుండు తాంద్రికసన్ని మానును.

అభిన్యాసమునకు శిరీషబీజాద్యంజనము.

శ్లో॥ శిరీషబీజంమరిచంబస్తమూత్రేణతత్సమం।
అంజనంతేదభిన్యాసేసంజ్ఞాబోధనమిష్యతే॥

తా॥ దిరిశనపువిత్తులు మిరియాలు వీటినిసమముగ గొఱ్ఱెపంచితముచేనూరి అంజనంబిడిన అభిన్యాససన్ని మానును.



సన్నిపాతదోషములకు హారిద్రాంజనము.

శ్లో॥ హారిద్రాహింగుత్రికటుబృహతీఫలజద్రవే।
మర్దితంయామమాత్రంచభావితంమూషపిత్తకే।
అంజనంసర్వదోషఘ్నంహారిద్రాఖ్యంమహాంజనమ్॥

తా॥ పచ్చిపసపు శొంఠి పిప్పలి మిరియాలు ఇంగువ వీటినిసమాంశములుగ ములకపండ్లరసముచే 1 యామముమర్దించి ఎలికచేముచేభావనజేసి మాత్రలుచేసి ఆవుపంచితమునగాని చనుబాలనుగాని నిమ్మపండ్లరసమునగాని చాది కన్నులయందు అంజనంబిడిన సర్వదోషములు నివర్తించు.

జ్యోతిర్మయాంజనము.

శ్లో॥ శంఖంతార్క్ష్యంవచాహింగుసైంధవంమరిచంకణా।
జంబీరఫలజద్రావేదినైకంమర్దయేత్తతః।
గృధ్రమూషకమార్జారపిత్తైర్భావ్యంపృథక్పృథక్।
జ్యోతిర్మయాంజనమిదంసన్నిపాతహరంపరమ్॥

తా॥ శంఖములు తార్క్ష్యంజనము వస ఇంగువ సైంధవలవణము మిరియాలు పిప్పళ్ళు వీటినిసమాంశములుగ నిమ్మపండ్లరసముచే 1 దినముమర్దించి మరల గద్ద యెలుక పిల్లి వీటిపిత్తములచే వేరువేరుగ భావనజేసి మాత్రలుజేసి యెండించి నేతితోగాని నిమ్మపండ్లరసముతోగాని అరగదీసి కన్నులయందునిచిన 13 సన్నిపాతములు మానును.

ప్రబోధాంజనము.

శ్లో॥ శిరీషబీజంత్రికటుకంసైంధవంగవ్యమూత్రకే।
ప్రబోధాంజనమిత్యాహుస్సర్వేషాంసన్నిపాతజిత్॥

తా॥ దిరిశనపువిత్తులు త్రికటుకములు సైంధవలవణము వీటినిగోమూత్రమున మర్దించి మాత్రలుజేసి నీడనుయెండించి గోమూత్రమునగాని నిమ్మపండ్లరసమునగాని చాదికన్నులయందువైచిన సకలసన్నిపాతములు మానును.

బాలసూర్యోదయాంజనము.

శ్లో॥ సైంధవంనిష్కమాత్రంచనిష్కంవకుళబీజకం।
నిష్కమాత్రంతుమరిచంగవ్యమూత్రేణమర్దితం।
బాలసూర్యోదయఖ్యాతమంజనంసన్నిపాతనుత్॥

తా॥ సైంధవలవణము పొగడవిత్తులు మిరియాలు వీటినిసమాంశములుగ గోమూత్రముచేమర్దించి కణికలుజేసి గోమూత్రమునచాది కన్నులయందు అంజనంబిడిన సకలసన్నిపాతములు మానును.

### భైరవాంజనము.

శ్లో॥ రామఠసైంధవంకృష్ణాగవ్యాజ్యేనసుసంయుతం।
అంజనంసన్నిపాతఘ్నంనామ్నేదంభైరవాంజనం ॥

తా॥ ఇంగువ సైంధవలవణము పిప్పళ్ళు వీటినిసమాంశములుగ ఆవునేతితో మర్దించి కన్నులయందిడిన సన్నిపాతములు మానును.

### విజ్ఞానాంజనము.

శ్లో॥ ఏరండబీజంనాదేయంమరిచంగవ్యమూత్రకే।
అంజనంసన్నిపాతఘ్నంవిజ్ఞానాఖ్యంప్రకాశితమ్ ॥

తా॥ ఆముదపువిత్తులు సైంధవలవణము మిరియాలు వీటినిసమాంశములుగ గోమూత్రముచేనూరి మాత్రలుజేసి యెండించి నిమ్మపండ్లపులుసుచేచాది కన్నులయం దిడిన సన్నిపాతములు మానును.

### వీరభద్రాంజనము.

శ్లో॥ ఏరండబీజంహింగుద్వేసమేజంబీరనీరకే।
వీరభద్రాంజనమిదంసర్వేషాంసన్నిపాతజిత్॥

తా॥ ఆముదపుపప్పు ఇంగువ వీటినిసమాంశములుగ నిమ్మపండ్లరసమున మర్దించి అంజనము వేసిన సన్నిపాతములు మానును.

### ప్రకాశాంజనము.

శ్లో॥ హింగుసౌవర్చలవణంకృష్ణాజంబీరజద్రవే।
అంజనంసన్నిపాతఘ్నంప్రకాశాఖ్యంమహాంజనమ్ ॥

తా॥ ఇంగువ సౌవర్చలవణము పిప్పళ్ళు వీటినిసమాంశములుగ నిమ్మపండ్ల పులుసుచేనూరి మాత్రలుజేసి యెండించి నిమ్మపండ్లరసమునచాది అంజనంబిడిన సన్నిపాతము నివర్తించు.



### దివ్యాంజనము.

శ్లో॥ హరీతకీవిభీతక్యాబీజంసైంధవరామఠమ్।
గవ్యమూత్రేణత్రికటుపేషితంగుళికీకృతమ్।
దివ్యాంజనమిదంప్రోక్తంసన్నిపాతహరంవిదుః ॥

తా॥ కరక్కాయవొలుపు తాడికాయలోనిపప్పు సైంధవలవణము ఇంగువ త్రికటుకములు వీటినిసమాంశములుగ గోమూత్రమునమర్దించి మాత్రలుజేసి చనుబాలు లేక నూనె నిమ్మపండ్లపులుసు వీటిచేఅరగదీసి కన్నులపైచిన సన్నిపాతములు మానును.

### సన్ధికసన్నికి నిర్గుండ్యాది ధూపము.

శ్లో॥ నిర్గుండీపురసహితస్సిద్ధార్థకనింబపత్రసంయుక్తః।
సర్జరసేనసమేతో ధూపస్సంధికగ్రహంహరతి॥

తా॥ వావిలి గుగ్గిలము ఆవాలు వేపాకు వీటిని సజ్జరసముతో జేర్చి ధూపమిడిన సన్ధికసన్ని మానును.

### రుగ్దాహసన్నిపాతమునకు అగరు ధూపము.

శ్లో॥ అగరుఘనసారసల్లకకరరుహనతనీరచందనైర్యుక్తః।
సర్జరసేనసమేతో ధూపోరుగ్దాహకంహన్తి ॥

తా॥ కృష్ణాగరు కర్పూరము అందుగబంక గోళ్ళు గ్రంధితగరము కురువేరు చందనము వీటినిసజ్జరసముతో జేర్చి ధూపమిడిన రుగ్దాహసన్ని మానును.

### సర్వసన్నిపాతములకు నాగార్జున ధూపము.

శ్లో॥ సర్పకూర్పాసశాండిల్యకుశాలశునదీప్యకమ్।
మయూరపక్షంతులసీఖరవిష్ఠాచగుగ్గులు।
ధూపోయంసన్నిపాతఘ్నోనామ్నానాగార్జునోదితః ॥

తా॥ పాముకుబుసము మారేడుపత్రి దర్భ ఉల్లిపొట్టు ఓమము నెమలియీకలు అడవితులసి గాడిదెమలము గుగ్గిలము వీటినన్నిటిని సమాంశములుగజేర్చి ధూపమిడిన సర్వసన్నిపాతములు మానును.

### సన్నిపాతములకు క్షేత్రపాలక ధూపము.

శ్లో॥ సారంగవిష్ఠాలశునంకోలవిష్ఠాజమోదకం ।
లాక్షాగుగ్గులునాదేయంశిఖిపక్షశ్చబధ్నకీ ।
ఫణికూర్పాససరటవృశ్చికాభృంగపక్షకః ।
ధూపోయంసన్నిపాతఘ్నఃక్షేత్రపాలప్రకల్పితః ॥

తా॥ జింక పెంటికలు వుల్లిపొట్టు అడవిపంది పెంటికలు గుజ్జుపుఠీమను లక్క గుగ్గిలము సైంధవలవణము నెమలియీకలు వెలుమసంధి పాముకూసము యెండినపూసర వెల్లి తేలుకొండి తుమ్మెదరెక్కలు వీటినిచూర్ణించి ధూపమిడిన 13 సన్నులు నివర్తించు.

### చిత్రవిభ్రమసన్నికి కుంభోద్భవ నస్యము.

శ్లో॥ కుంభోద్భవతరోరంభోగుడవిశ్వాకణాన్వితమ్ ।
నిహితంనిశిమానంస్యాచ్చిత్తభ్రమవినాశనమ్ ॥

తా॥ అగశిఆకురసమునందు బెల్లము శొంఠి పిప్పళ్ళు వీటినిచూర్ణించిజేర్చి నస్యముజేసిన చిత్తవిభ్రమసన్ని మానును.

### తాంద్రికసన్నికి కృష్ణాది నస్యము.

శ్లో॥ కృష్ణామనశ్శిలాతాలమంజనమేవతాంద్రికేత్విష్టమ్ ।
అమృతాపటోలయూషోవ్యోషయుతస్తంద్రికంజయతి ॥

తా॥ పిప్పళ్ళు మణిశిల తాళకము వీటినినూరి అంజనముచేసినను లేక తిప్ప తీగె చేదుపొట్ల వీటియూషమునందు శొంఠి పిప్పలి మిరియాలచూర్ణమునుజేర్చి నస్యముజేసినను తాంద్రికసన్ని మానును.

### కంఠకుబ్జసన్నికి కృష్ణాది నస్యము.

శ్లో॥ అపనయతికంఠకుబ్జంకృష్ణాపామార్గయుఙ్నస్యం ।
అథవాన్తిసలిలసహితంత్రికటుకకటుతుంబినీనస్యమ్ ॥

తా॥ పిప్పళ్ళు ఉత్తరేణియాకురసమునజేర్చి నస్యముజేసినను లేక త్రికటుకములు చేదుసొర వీటినినూరి యూవుదకమును నస్యముజేసినను కంఠకుబ్జసన్నిపాతము వశించు.



### కర్ణికసన్నికి మరీచ్యాది నస్యము.

శ్లో॥ అశిశిరజలపరిమృదితంమరిచకణాలవణంరజస్త్వరితమ్ ।
నస్యవిధౌసేవితంకిలకర్ణరుజోనాశనంగదితమ్ ॥

తా॥ మిరియాలు పిప్పళ్ళు సైంధవలవణము వీటిచూర్ణమును వేడినీళ్ళతో నూరి నస్యముజేసిన కర్ణికసన్నిపాతము మానును.

### భుగ్ననేత్రసన్నికి మరిచాదినస్యము.

శ్లో॥ మరిచతురగగంధామాగధీసింధుజాతం లశునమధుకసారైరుగ్రగంధార్ద్రికాభ్యాం । ఛగలకజలపిష్టం సంయుతంశాస్త్రవిద్భిఃసపదిభవతినస్యంభుగ్ననేత్రప్రమాధి ॥

తా॥ మిరియాలు పెన్నేరుగడ్డ పిప్పళ్ళు సైంధవలవణము వెల్లుల్లి ఇప్పబంక మునగవేరు అల్లము వీటిని నేకముగజేర్చి మేకపంచితమునమర్దించి నస్యముజేసిన భుగ్ననేత్రసన్ని మానును.

### రక్తష్ఠీవిసన్నికి దూర్వాదినస్యము.

శ్లో॥ దేయందూర్వారసైర్నస్యంరసైర్దాడిమపుష్పజైః ।
అథవాత్రిఫలాదూర్వాజలంరక్తహరంపరమ్ ॥

తా॥ గరికెరసమునుగాని లేక దాడిమపుష్పరసమునుగాని లేక దూర్వారసమునందు త్రిఫలములచూర్ణమునుజేర్చిగాని నస్యముజేసిన రక్తష్ఠీవి సన్నిపాతము నివర్తించు.

### భస్మేశ్వర నస్యము.

శ్లో॥ ఏకభాగంవత్సనాభంత్రిభాగంమరిచాన్వితమ్ ।
భస్మషోడశభాగంచకాననోత్పలసంభవం ।
సూక్ష్మచూర్ణంకృతంసర్వంనస్యంవైసర్వరోగజిత్ ।
అయంభస్మేశ్వరోనామశంభునాపరికీర్తితః॥

తా॥ నాభి 1 భాగము మిరియాలు 3 భాగములు ఏరుపిడకలవిభూతి 16 భాగములు వీటినన్నిటినిచూర్ణించి నస్యముజేసిన సన్నిపాతములు నివర్తించు.

### అర్కేశ్వర నస్యము.

శ్లో॥ పలమాత్రంశుద్ధభస్మకాననోత్పలసమ్భవమ్ ।
అర్కక్షీరేణసమ్మర్ద్యపాదాంశంమరిచంక్షిపేత్ ।

సూక్ష్మచూర్ణంకృతంసర్వంనస్యంస్యాత్సన్నిపాతజిత్ ।
అయమర్కేశ్వరోనామసన్నిపాతకులాంతకః ॥

తా॥ ఏరుపిడకలవిభూతి 1 భాగము జిల్లేడుపాలచేమర్దించి యిందుకు 4 భాగములు మిరియాలుచూర్ణముజేర్చి కజ్జలిగానూరి నస్యముజేసిన సన్నిపాతములు నివర్తించు.

శ్లో॥ ఈశ్వరీమూలచూర్ణంచతద్బీజంతత్సమంస్మృతమ్ ।
తదర్ధంమరిచంయుక్తంనస్యంస్యాత్సన్నిపాతనుత్ ॥

తా॥ ఈశ్వరివేరు ఈశ్వరివిత్తులు వీటినిసమాంశములుగజేర్చి చూర్ణించి దీనిలోసగము మిరియాలచూర్ణముజేర్చి నస్యముజేసిన సన్నిపాతములు నివర్తించు.

సన్నిపాతములకు సువర్ణాదిలేపము.

శ్లో॥ సువర్ణముక్తారజతప్రవాళంకస్తూరికాకుంకుమరోచనంచ ।
వరాటరుద్రాక్షమధూకబిల్వంకుష్ఠంచఖర్జూరపునర్నవాచ ।
ద్రాక్షాకణానాగరపుత్రజీవీసారంగశృంగంకతకస్యబీజం ।
ఏరండమూలంశరశిఖకంచమయూరికాశ్వేతపునర్నవాచ ।
స్తన్యేనపిష్ట్వాకురుసన్నిపాతేలేపస్సదాసర్వగదాన్నిహన్తి ॥

తా॥ సువర్ణము ముత్యములు వెండి పగడములు కస్తూరి కుంకుమపువ్వు గోరోచనము గవ్వలు రుద్రాక్ష యష్టిమధుకము బిల్వఫలము చంగల్వకోష్టు కర్జూరము గలిజేరు ద్రాక్ష పిప్పళ్ళు శొంఠి పుత్రజీవి లేడికొమ్ము నెమలిపింఛము చిల్లగింజలు ఆముదపువేరు రెల్లుగడ్డి తెల్లగలిజేరు వీటినన్నిటిని చనుబాలచేనూరి లేపనముజేసిన సన్నిపాతములు సకలరోగములు ఇవి నివర్తించు.

కర్ణమూల చికిత్స.

శ్లో॥ కులిత్థకట్ఫలశుంఠీకారవీభిస్సమాంశకైః ।
సుఖోష్ణైర్లేపనంకార్యంకర్ణమూలేముహుర్ముహుః ॥

తా॥ ఉలవలు కాయఫలము శొంఠి ఓమము వీటినిసమభాగములుగ ఉష్ణోదకముతోనూరి కర్ణమూలమునందు లేపనముజేసిన నివర్తించు.

శ్లో॥ శిగ్రురాజికయోఃపిష్టంకర్ణమూలేప్రలేపయేత్ ।
కర్ణమూలభవశ్శోఫస్తేనలేపేనశామ్యతి ॥



తా॥ మునగవేరుయొక్కపట్ట ఆవాలు వీటినినూరి లేపనముజేసిన కర్ణమూలమునందు జనించిన వాపు నివర్తించు.

నిన్నిపాతానుపానములు.

శ్లో॥ కటుత్రయంసైంధవంచనిర్గుండీశిగ్రుమూలకమ్ ।
వరుణార్కయవక్షారంవహ్నిస్తుకటువృక్షకః ।
ఆర్ద్రికంపిప్పలీమూలంకషాయావివిధాఅపి ।
ఏతేవైసన్నిపాతానామనుపానాఃప్రకీర్తితాః ॥

తా॥ శొంఠి పిప్పలి మిరియాలు సైంధవలవణము వావిలి మునగవేరు ఉలిమిడివేరు జిల్లేడువేరు యవక్షారము వరగోగు చిత్రమూలము అల్లము పిప్పలిమూలము పంచకోలములు దశమూలములు అష్టాదశమూలములు ఇవి మొదలగు వాటికషాయములు ఇవి యన్నియు సన్నిపాతానుపానములని యెరుంగవలయు.

గద్య॥ ఇతి శ్రీమదాపస్తంబసూత్రకుల సుధార్ణవ పూర్ణసుధాకర శ్రీవత్స
గోత్రతిలక సకలవిద్యాప్రవీణ శ్రీమదమరేశ్వర భట్టారకప్రియతనూజ
భైషజ్య విద్యాపారీణ సకలపాండిత్యప్రవీణ శ్రీమదింద్ర
కంఠవల్లభాచార్యవిరచిత వైద్యచింతామణౌ
సన్నిపాతప్రకరణన్నామ
ద్వితీయోవిలాసః.

శ్రీరస్తు.

# వైద్యచింతామణి.

## ఆంధ్రతాత్పర్యము.

### క్షయ ప్రకరణము.

శ్లో॥ శ్రీసర్వమంగళాకాన్తంశాన్తంసచ్చిత్స్వరూపిణమ్ ।
ధ్యాత్వావక్ష్యామియక్ష్మాణంసనిదానచికిత్సకమ్ ॥

శ్లో॥ క్షయరోగేజ్వరోరాజా తస్యపత్నీతుకామిలా । చమూపతిః
పాండురోగఃరక్తపిత్తస్తుపుత్రకః । సౌఖ్యంశోభాతిసారౌచమం
త్రిణౌశ్వాసకాసకౌ । గూఢచారౌవాతిపిత్తౌవాజినౌవాన్తికా
రుచీ । గ్రహణ్యర్శోగుల్మశూలౌగాయకౌతూర్యవాద్యకౌ ।
శిరోమణిశ్శిరోరోగఃపీనసశ్చాతపత్రకం । భక్తద్వేషోభద్రపీఠం
భద్రదన్తీచసాహసః । స్వరక్షయంసుతాంబూలంసత్వహానిశ్చ
చందనం। బలక్షయంభుజబలంనిష్ఠ్యూతిర్హ్రీమవాలుకః। అనేక
రోగానుగతోబహురోగపురోగమః ॥ ఏతేనపరివారేణరోగ
రాజోవిరాజతే। అసాధ్యోయంమహారోగోసహస్రదివసావధిః॥

### క్షయరోగ కర్మవిపాకము.

శ్లో॥ బ్రహ్మహాక్షయరోగీస్యాత్క్షయీస్యాత్క్షేత్రమారణే ॥

తా॥ బ్రహ్మహత్య చేసినవానికి బ్రాహ్మణక్షేత్రమును అపహరించినవానికి హత్య చేసినవానికి క్షయరోగము జనించు,

### కదళీదానం భోధాయనః.

శ్లో॥ కారయేత్కదళీందివ్యాం పత్రైస్సర్వత్రసంయుతామ్ । ఫల
పూగేనసంయుక్తాంసువర్ణస్యపలేనతు। యథావిభవతఃకుర్యా
ద్వస్త్రైర్వేష్ట్యసూత్రకైః । బ్రాహ్మణాన్భోజయేచ్చాపి



భక్ష్యైర్నానావిధైశ్శుభైః। హోమంచకారయేత్తత్రపూర్వ
వద్బ్రాహ్మణేనచ । తస్మైమతాంకదళీందద్యాత్ వస్త్రాలంకార
పూర్వికామ్ । పూజితాయదరిద్రాయవ్రతస్థాయాత్మవేదినే ।
ధర్మజ్ఞాయాతిదాన్తాయమంత్రేణానేనతాంక్షయీ। హిరణ్య
గర్భపురుషపరాత్పరజగన్మయ । రంభాదానేనదేవేశక్షయం
క్షపయమేప్రభో । పుణ్యాహవాచనంకార్యంబ్రాహ్మణైర్వేద
పారగైః। శిష్టైరిష్టైర్బంధుభిశ్చసహాభోజనమాచరేత్ ॥

తా॥ క్షయరోగముగల మనుజుడు ద్రవ్యానుసారముగ పలపరిమితమగు సువర్ణముచే పత్రములు ఫలములతోగూడియుండు 1 అరటిచెట్టునుచేయించి దానిపై వస్త్రమును సూత్రమునుగట్టి పూజించి నానావిధమగు భక్షభోజ్యాదులచే బ్రాహ్మణ భోజనముజేయించి పిదప పూజితుడును దరిద్రుడును నియమముగలవాడును ధర్మజ్ఞుడును శాంతుడునునగు బ్రాహ్మణునిచే హోమముజేయించి పిదప నాబ్రాహ్మణునికి వస్త్రాలంకారపూర్వకముగ పూజించి హిరణ్యగర్భ పురుష ఇత్యాది మంత్రముచే కదళీదానంబొసంగి పుణ్యాహవాచనమునుంజేసి పిదప శిష్టులగు బ్రాహ్మణులు ఇష్టులు బంధువులతోడంభుజించిన క్షయరోగము నివర్తించు.

### క్షయరోగహర ప్రతిమాదానము.

శ్లో॥ ధర్మశాస్త్రాణ్యవిజ్ఞాయ ప్రాయశ్చిత్తందదాతియః । రాజయ
క్ష్మాభవేత్తస్య రోగపీడాతిదారుణా । పూర్వోక్తేనవిధానేన
ప్రదద్యాత్ప్రతిరూపకం । రాజయక్ష్మాకృశతనుశ్శంఖోపాసిత
తర్జనిః। దధత్త్రినేత్రోదంష్ట్రాభ్యాందష్టోష్ఠోహంతుముద్యతః ॥

తా॥ ఏమనుజుడు ధర్మశాస్త్రములనుదెలియక ప్రాయశ్చిత్తములను విధించునో అట్టిమనుజునికి క్షయరోగముజనించి దారుణముగభాధించు గాన శరచాపాద్యాయుధములుగలిగి తర్జనితో బెదరించునదిగను 3 నేత్రములుగలదిగను కోరలచే అధరోష్ఠమునుకొరుకుచు చంపనుద్యుక్తముగనుండునదిగ ప్రతిమనుజేయించి యాప్రతిమను ధర్మశాస్త్రోక్తప్రకారముగ దానముజేసిన క్షయరోగము నివర్తించు.

### జ్యోతిశ్శాస్త్రాభిప్రాయము.

శ్లో॥ కుష్ఠకండూవికారాశ్చక్షయరోగోభగందరః।
గజాదివాహనభయంభవేద్యదినగేబుధే ॥

తా॥ జన్మకాలమునందు సూర్యక్షేత్రమున బుధుండుండినను లేక సూర్యునితో కూడియుండినను కుష్ఠు కండు క్షయ భగందరము గజాదివాహనములవలన భయము ఇవిజనించునని యెఱుంగవలయు.

శ్లో॥ చంద్రక్షేత్రేయదాచాంద్రిర్విద్యతేయస్యజన్మని ।
సజాతఃక్షయరోగీస్యాత్కుష్ఠాదీనిచపాండుతా॥

తా॥ జన్మకాలమునందు చంద్రక్షేత్రమున బుధుండుండగ జన్మించినవాడు క్షయ కుష్ఠువు పాండువు ఇవిగలవాఁడగు.

### క్షయరోగ శాంతి.

శ్లో॥ బ్రహ్మచర్యేణదానేనతపసాదేవతార్చనైః ।
సత్యేనాచారయోగేనరవిమండలసేవయాః ।
వైద్యవిప్రార్చనేనాపిరోగరాజోనివర్తతే॥

తా॥ బ్రహ్మచర్యము దానము తపస్సు దేవతాపూజ సత్యము ఆచారయోగము సూర్యనమస్కారములు ఔషధపూజ బ్రాహ్మణపూజ ఇట్టిక్రియలుజేసిన క్షయ రోగము నివర్తించు.

### రాజయక్ష్మ నిదానము.

శ్లో॥ వేగరోధాత్క్షయాచ్చైవసాహసాద్విషమాశనాత్ ।
త్రిదోషోజాయతేయక్ష్మాగదోహేతుచతుష్టయాత్॥

తా॥ వాతాదికములు మలమూత్రములు వీటివేగమును నిరోధించుట రసాది ధాతుక్షయము సాహసము విషమాశనము ఈ 4 కారణములచే త్రిదోషాత్మకమగు క్షయవ్యాధి జనించు.

### అనులోమ ప్రతిలోమ విలోమ క్షయసంప్రాప్తి.

శ్లో॥ కఫప్రధానైర్దోషైస్తురుద్ధేషురసవర్త్మసు । అతివ్యవాయినో
వాపిక్షీణేరేతస్యనింతరాః । క్షీయంతేదాతవస్సర్వేతతశ్శుష్య
తిమానవః ।రాజ్ఞశ్చంద్రమసోయస్మాదభూద్దోషఃకిలామయః।
తస్మాత్తంరాజయక్ష్మేతికేచిదాహుర్మనీషిణః ॥

తా॥ కఫప్రదాన వాతాదిదోషములచే రసవాహినీమార్గములు నిరోధింపబడియుండగా సర్వరసములు ఆయాస్థలములయందే శోషించుటవలన క్రమముగ రసము రక్తము మాంసము ఇత్యాది సప్తధాతువులు క్షీణించు. ఇది అనులోమక్షయయని యెఱుంగవలయు. మరియు అతిమైథునముచే వీర్యము క్షీణించి వాయువుకుపితమై



మజ్జాదిధాతువులు క్షీణించుచుండు. దానివలన మనుజుఁడు శుష్కించు. ఈరోగము రాజయగు చంద్రునియొక్క దోషమువలనకలిగినది గాన రాజయక్ష్మయనంబడు.

### పూర్వరూపము.

శ్లో॥ శ్వాసాంగసాదకఫసంస్రవతాలుశోషవమ్యగ్నిసాదమదపీనస
కాసనిద్రాః । శోషోభవిష్యతిభవన్తిసచాపిజన్తుశ్శుక్లేక్షణోభ
వతిమాంసపరోరిరంసుః । స్వప్నేషుకాకశుకశల్లకినీలకంఠగృ
ధ్రాస్తథైవకపయఃకృకలాసకాశ్చ । తంవాహయన్తిసనదీర్వి
బలాశ్చపశ్యేచ్ఛుష్కాన్తరూన్పవనధూమదవార్దితాంశ్చ॥

తా॥ శ్వాస శరీరముకృశించుట కఫస్రావము తాలుశోష వాంతి అగ్నిమాంద్యము మదము పడిశము దగ్గు నిద్ర ఇవి క్షయరోగమునకు పూర్వరూపములనియు మరియు కన్నులు తెల్లగనుండుట మాంసభక్షణయందిచ్ఛగలుగుట స్త్రీసంభోగమునందిచ్ఛ స్వప్నమునందు కాకులు చిలుకలు ముండ్లపంది నెమలి గద్ద కోతులు తొండ వీటిపైగూర్చుండినటులనుండుట మరియు నదులు శుష్కించి ఉదకరహితముగను అరణ్యమందు శుష్కవృక్షములు వాయువు ధూమము దావాగ్ని వీటిచే పీడింపబడినటులను భోజనకాలమునందు అన్నమున వెంట్రుకలు తృణముబడియుండునటుల కనుబడినను రాజయక్ష్మకు పూర్వరూపములని యెఱుంగవలయు.

### వాతక్షయరోగ నిదానము.

శ్లో॥ సంకోచస్స్కంధపార్శ్వానాంస్వరభేదోజ్వరోభ్రమః ।
వాతయక్ష్మణివిజ్ఞేయంలక్షణంచాతిశైత్యతా ॥

తా॥ భుజశిరస్సులు ప్రక్కలు యివి చిక్కియుండుట స్వరభేదము జ్వరము భ్రమ దేహము మిక్కిలి శీతలముగనుండుట ఇట్టిలక్షణములుగలది వాతక్షయమని యెఱుంగవలయు.

### పిత్తక్షయరోగ నిదానము.

శ్లో॥ జ్వరదాహాతిసారంచరక్తవాంతిర్భ్రమోమహాన్ ।
వీర్యస్తంభోరతిక్షీణోలక్షణంపిత్తజక్షయే ॥

తా॥ జ్వరము అతితాపము అతిసారము రక్తవాంతి మిక్కిలిభ్రమ ఇంద్రియము స్తంభించుట గతిక్షీణము ఇట్టిలక్షణములుగలది పిత్తజక్షయమని యెఱుంగవలయు.

## శ్లేష్మక్షయరోగ నిదానము.

శ్లో॥ గురుత్వంశిరసశ్ఛర్దిః కాసకంఠశ్చచారుచిః ।
ఊర్ధ్వశ్వాసశ్చవిజ్ఞేయంలక్షణంకఫయక్ష్మణః ॥

తా॥ తలబరువుగానుండుట వాంతి కంఠమునకు కఫమడ్డపడుట అరుచి ఊర్ధ్వశ్వాస ఇట్టిలక్షణములుగలది శ్లేష్మక్షయమని యెరుంగవలయు.

## వాతపిత్తక్షయరోగ నిదానము.

శ్లో॥ సర్వభేదోజ్వరోదాహశ్శూలంఛర్దిర్భ్రమోఽరోచకః ।
వాతపిత్తక్షయేజ్ఞేయంరాజరోగేమహాబలే ॥

తా॥ సర్వభేదము జ్వరము దాహము శూల వాంతి అరోచకము ఇట్టిలక్షణములుగలది వాతపిత్తక్షయయని యెరుంగవలయు.

## వాతశ్లేష్మ క్షయరోగ నిదానము.

శ్లో॥ సర్వభేదఃకఫఃకంఠేశూలంకాసోవమిస్తథా ।
వాతశ్లేష్మోద్భవేలింగంజ్ఞాతవ్యంచచికిత్సకైః ॥

తా॥ సర్వభేదము కంఠమునందు కఫముకట్టుట కడుపునొప్పి దగ్గు వాంతి ఇట్టిలక్షణములుగలది వాతశ్లేష్మక్షయయని యెరుంగవలయు.

## పిత్తశ్లేష్మ క్షయరోగ నిదానము.

శ్లో॥ ఆలస్యంబహునిద్రాచస్వల్పదాహోభ్రమోజ్వరః ।
వాంతిశ్శోణితపూయస్యపిత్తశ్లేష్మోద్భవేక్షయే ॥

తా॥ దేహము మాంద్యముగనుండుట మిగులనిద్రగలుగుట కొంచము తాపము గలుగుట భ్రమ జ్వరము నెత్తురు చీము ఇవి వాంతియగుట ఇట్టిలక్షణములుగలది పిత్తశ్లేష్మక్షయయని యెరుంగవలయు.

## సన్నిపాత క్షయరోగ నిదానము.

శ్లో॥ వాతపిత్తకఫైశ్చైవత్రిభిస్సాన్యల్లక్షణైర్యుతః ।
సన్నిపాతక్షయోజ్ఞేయఃకష్టసాధ్యఇతిస్మృతః ॥

తా॥ వాతపిత్తకఫములు ౩ ను కలిసియుండిన సన్నిపాతక్షయయనియు నది కష్టసాధ్యమనియును యెరుంగవలయు.



## రక్తక్షయరోగ నిదానము.

శ్లో॥ స్వరభేదోనిలాచ్ఛూలంసంకోచశ్చాంగపార్శ్వయోః ।
జ్వరోదాహశ్చాతిసారోరక్తవాంతిరసృక్క్షయే ॥

తా॥ వాతమువలన కడుపుయందు శూల స్వరభేధము శరీరము పక్కలు ఇవి చిక్కియుండుట జ్వరము దాహము అతిసారము రక్తమునుగ్రక్కుట ఇట్టిలక్షణములు గలది రక్తక్షయయని యెరుంగవలయు.

## త్రిరూపక్షయ లక్షణము.

శ్లో॥ అంసపార్శ్వాభితాపశ్చసంతాపఃకరపాదయోః ।
జ్వరస్సర్వాంగగశ్చైవలక్షణంరాజయక్ష్మణః ॥

తా॥ భుజశిరస్సులు పార్శ్వములు వీటియందు తాపము చేతులు కాళ్ళు వీటియందు మంట సర్వాంగజ్వరము ఇట్టిలక్షణములుగలది త్రిరూపక్షయయని యెరుంగవలయు.

## ఏకాదశరూప షడ్రూప త్రిరూపక్షయ లక్షణము.

శ్లో॥ సర్వభేదోనిలాశ్శూలంసంకోచశ్చాంసపార్శ్వయోః । జ్వరోదాహోతిసారశ్చ పిత్తాద్రక్తస్యచాగమః । శిరసఃపరిపూర్ణత్వమభక్తశ్ఛందఏవచ। కాసఃకంఠస్యచధ్వంసోవిజ్ఞేయఃకఫకోపతః ।ఏకాదశభిరేతైర్వాషడ్భిశ్చాపిసమన్వితం । కాసాతీసారపార్శ్వార్తిస్వరభేదారుచిజ్వరైః।త్రిభిర్వాపీడితంలింగైర్జ్వరకాసాసృగామయైః । జహ్యాచ్ఛోషార్దితంజన్తుమిచ్ఛన్సువిపులంయశః ॥

తా॥ త్రిదోషోత్పన్న క్షయరోగము ఏకాదశరూపములు గలదిగాని షడ్రూపములుగలదిగాని త్రిరూపములుగలదిగాని ఇటుల ౩ విధములుగలదిగనుండు. అందు వాతప్రకోపమువలన స్వరభేదము శూల భుజములు ప్రక్కలు ఇవి చిక్కియుండుట పిత్తప్రకోపమువలన జ్వరము దాహము అతిసారము నోటివలన రక్తముపడుట కఫప్రకోపమువలన శిరోభారము అన్నద్వేషము దగ్గు మెడనిలువకయుండుట ఇటుల ఇవియన్నియుంజేరిన ఏకాదశరూప క్షయ యనంబరగు. వాతప్రకోపమువలన ప్రక్కలయందు నొప్పి స్వరభేదము పిత్తప్రకోపమువలన అతిసారము జ్వరము కఫప్రకోపమువలన దగ్గు అరుచి ఇటుల ఇవియన్నియుంజేరిన షడ్రూపక్షయయనంబరగు.

పిత్తప్రకోపమువలన జ్వరము కఫప్రకోపమువలన దగ్గు వాతప్రకోపమువలన రక్తవికారము ఈగుణములచే త్రిరూపక్షయయనంబరగు. ఇటుల ఏకాదశరూప షడ్రూప త్రిరూప క్షయభేదాభేదములం దెలిసికొనవలయును.

### పునరసాధ్య లక్షణము.

శ్లో॥ సర్వైర్వార్ధైస్త్రిభిర్వాపిలింగైర్మాంసబలక్షయే ।
యుక్తోవర్జ్యశ్చికిత్స్యస్తుసర్వరూపస్తతోన్యథా ।
మహాశనేక్షీయమాణమతిసారనిపీడితం ।
శూనముష్కోదరంచైవయక్ష్మిణంపరివర్జయేత్ ॥

తా॥ బలమాంసములు క్షీణించియుండగా ఏకాదశ లక్షణములచేగాని షట్లక్షణములచేగాని త్రిలక్షణములచేగాని గూడుకొనినవానికి చికిత్సజేయందగదు. ఇట్టిలక్షణములులేకయుండిన చికిత్సజేయందగు. మరియు మిక్కిలి భుజించినను క్షయించువాడు అతిసారనిపీడితుడు కడుపు వృషణములు వీటియందు వాపుగల క్షయరోగిని విడువందగు.

### సాధ్య లక్షణము.

శ్లో॥ జ్వరానుబంధరహితంబలవంతంక్రియాపహం ।
ఉపక్రమేదాత్మవంతందీప్తాగ్నిమకృశంనరం ॥

తా॥ జ్వరములేనివాడు బలముక్షీణించినవాడును చికిత్సను నోర్చువాడును ప్రజ్ఞగలవాడును అగ్నిదీప్తిగలవాడును మిగులకృశించనివాడును ఇట్టిలక్షణములుగల క్షయరోగికి చికిత్సంజేయందగు.

### పునరసాధ్య లక్షణము.

శ్లో॥ శుక్లాక్షమన్నద్వేష్టారమూర్ధ్వశ్వాసనిపీడితమ్ ।
కృచ్ఛ్రేణబహుమేహంతంయక్ష్మాహన్తిహమానవమ్ ॥

తా॥ కన్నులు తెల్లగనుండుట అన్నద్వేషము ఊర్ధ్వశ్వాసచే బాధపడుట అతికష్టముగ మూత్రమునువిడుచుట ఇట్టిలక్షణములుగల నరుని క్షయ చంపునని తెలియవలయు.

### వ్యవాయాదిశోష లక్షణములు.

శ్లో॥ వ్యవాయశోకవార్ధక్యవ్యాయామాధ్వప్రశోషిణాః ।
వ్రణోరఃక్షతసంజ్ఞౌచశోషిణోలక్షణైశ్శృణు ॥



తా॥ వ్యవాయశోష శోకశోష వార్ధక్యశోష వ్యాయామశోష అధ్వశోష వ్రణశోష ఉరఃక్షతశోష ఇటుల యీ 7 లక్షణంబులం దెలియంజేసెద.

### వ్యవాయశోష లక్షణము.

శ్లో॥ వ్యవాయశోషీశుక్రస్యక్షయలింగైరుపద్రుతః ।
పాండుదేహోయథాపూర్వంక్షీయంతేచాస్యధాతవః ॥

తా॥ అతిమైధునముచే క్షీణమైన పురుషునియొక్క శిశ్నము వృషణములు వీటియందు వేదనగలిగి మైధునవిషయమందుశక్తిలేకయు అల్పశుక్లము రక్తస్రావము ధాతుక్షయచిహ్నములు మరియు శరీరము తెల్లగనుండుట శుక్రము మొదలు రసపర్యంతము ధాతువులు క్షీణించుట ఇట్టిలక్షణములుగలది వ్యవాయక్షయమని దెలియవలయు.

### శోకశోష లక్షణము.

శ్లో॥ ప్రధ్యానశీలస్స్రస్తాంగశ్శోకశోష్యపితాదృశాః ।
వినాశుక్రక్షయకృతైర్వికారైరుపలక్షితః ॥

తా॥ యెల్లప్పుడుచింత కాళ్ళుచేతులు వదలినటుల బలహీనము శుక్రక్షయవ్యతిరిక్తక్షయలక్షణములు ఇవిగలగియుండిన శోకక్షయయని యెరుంగవలయు.

### జరాశోష లక్షణము.

శ్లో॥ జరాశోషీకృశోమందవీర్యబుద్ధిబలేంద్రియః।
కంపనోరుచిమాన్భిన్నకాంస్యపాత్రహతస్వరః ।
ష్ఠీవతిశ్లేష్మణాహీనోగౌరవారుచిపీడతః ।
సంప్రస్రుతాస్యనాసాక్షిశ్శుష్కరూక్షమలచ్ఛవిః ॥

తా॥ కృశించుట వీర్యము బుద్ధి బలము ఇంద్రియములు ఇవిమందములుగనుండుట వణుకు అరుచి పగిలినకంచుపాత్రధ్వనివంటి స్వరముగలుగుట కఫహీనముగ వుమియుట జడత్వము అన్నద్వేషము ముఖము ముక్కులు నేత్రములు వీటివలన నీరు స్రవించుట గట్టిగను రూక్షముగను మలమువెడలుట శరీరము కాంతిలేకయుండుట ఇట్టిలక్షణములుగలది జరాక్షయయని దెలియవలయు.

### అధ్వశోష లక్షణము.

శ్లో॥ అధ్వప్రశోషీప్రస్తాంగస్సంభృష్టపరుషచ్ఛవిః।
ప్రసుప్తగాత్రావయవశ్శుష్కక్లోమగళాననః ॥

తా॥ అవయవములు వదలినటులుండుట శరీరము వేపుడుగింజలవలె గరగరలాడుట అవయవ పటుత్వములేకయుండుట (క్లోమ) పిపాసాస్థానము గొంతు నోరు ఇవియెండుట ఇట్టిలక్షణములుగలది అధ్వక్షయయని యెరుంగవలయు.

## వ్యాయామ శోషలక్షణము.

శ్లో॥ వ్యాయామశోషీభూయిష్ఠమేభిరేవసమన్వితః ।
లింగైరురఃక్షతసమైస్సంయుక్తశ్చక్షతంవినా ॥

తా॥ వ్యాయామశోషయందు సప్తాంగతాద్యధ్వశోషలక్షణములు అధికముగ గలిగియుండు. మరియు క్షతరహితముగ ఉరక్షతశోషలక్షణములున్ను గలిగియుండు.

## వ్రణశోష లక్షణము.

శ్లో॥ రక్తక్షయాద్వేదనాభిస్తథైవాహారయన్త్రణాత్ ।
వ్రణినశ్చభవేచ్ఛోషస్సచాసాధ్యతమోమతః ॥

తా॥ వ్రణముగలమనుజునికి రక్తక్షయము వేదన ఆహారహీనత వీటిచే క్షయ జనించెనేని రోగిజీవించడు.

## ఉరక్షతక్షయ లక్షణము.

శ్లో॥ ధనురాయమ్యతోత్యర్థంభారముద్వహతోగురుం । యుధ్య
మానస్యబలిభిఃపతతోవిషమోచ్చతః । వృషంహయంవాధా
వంతందమ్యంచాన్యంనిగృహ్ణతః । శిలాకాష్ఠాశ్మనిర్ఘాతాన్క్షి
పతోనిఘ్నతఃపరాన్ । అధీయానస్యవాత్యుచ్చైర్దూరా
ద్వావ్రజతోభృశం । మహానదీంచతరతోహయైర్వాసహధా
వతః । సహసోత్పతతోదూరం తూర్ణంవాపిప్రనృత్యతః ।
తథాన్యైఃకర్మభిఃక్రూరైర్భృశమభ్యాహతస్యచ।వీక్ష్యతేవ
క్షసివ్యాధిర్బలవాన్సముదీర్యతే । స్త్రీషుచాతిప్రసక్తస్యరూ
క్షాల్పప్రమితాశినః।ఉరోవిరుజ్యతేత్యర్థంభిద్యతేథవిదహ్యతే।
ప్రపీడ్యతేతథాపార్శ్వేశుష్యత్యంగంప్రవేపతే । క్రమాద్వీర్యం
బలంవర్ణోరుచిరగ్నిశ్చహీయతే । జ్వరోవ్యథామనోదైన్యం
విడ్భేదాగ్నివధాదపి । దుష్టశ్శ్యావస్సుదుర్గంధిః పీతోవిగ్ర
థితోబహు । కాసమానస్యచాభీక్ష్ణం కఫస్రావఃప్రవర్తతే ।
సక్షతీక్షీయతేత్యర్థంతథాశుక్రౌజసఃక్షయాత్ ॥



తా॥ చిరకాలము అంబులువేయువానికిని మిగులభారమును మోయువానికిని బలశాలితోపోట్లాడువానికిని మిట్టపల్లములయందు పడినవానికిని ఉన్నతస్థలమునుంచి దుమికినవానికిని పరుగిడుచుండెడి గుఱ్ఱములు మొదలగువాటిని నిగ్రహించువానికిని పెద్దరాయి పెద్దకఱ్ఱ వొడిశలరాయి వీటినివిశిరివేయువానికిని పరులను కొట్టెడివానికిని గట్టిగ అధ్యయనము జేయువానికిని మిగులదూరము పరుగులిడువానికిని నదులయందు యీదువానికిని యెగిరి దూరముగ దుముకువానికిని అతివేగముగ నృత్యముచేయువానికిని ఇతరసాహసకృత్యములు చేయువానికిని మిగుల స్త్రీసంభోగముచేయువానికిని మిగులరూక్షముగను అల్పముగను ఆహారముచేయువానికిని రొమ్ముయందు ఉరక్షతయనుక్షయ జనించు. అందురొమ్ముపగిలినటులనుండుట పొడిచినటులనుండుట మంట గలుగుట పీడగలుగుట పక్కలు చిక్కియుండుట శరీరము వణుకు క్రమముగ వీర్యము బలము కాంతి రుచి అగ్నిదీప్తి ఇవిక్షీణించుట జ్వరము నొప్పి మనోధైర్యము భేదులు అగ్నినాశము దగ్గునపుడు దుష్టముగను నల్లగను దుర్గంధముగను పచ్చగను ఘట్టిగను కఫముపడుట ఇట్టిలక్షణములుగలరోగి నాశమునుజెందు.

## క్షతక్షయమునకు అసాధ్యలక్షణము.

శ్లో॥ ఉరోరుక్శోణితచ్ఛర్దిఃకాసోవైశేషికఃక్షతే ।
క్షయేసరక్తమూత్రత్వంపార్శ్వపృష్ఠకటీగ్రహః ॥

తా॥ రొమ్ముయందుపీడ రక్తవాంతి మిగులదగ్గు రక్తక్షయ మూత్రము రక్తవర్ణముగనుండుట పక్కలు వీపు కటిప్రదేశము ఇవి ఈడ్చిపట్టినటులనుండుట ఇట్టిలక్షణములుగలది క్షతక్షయయని యెరుంగవలయు. ఇది యసాధ్యము.

## సాధ్యలక్షణము.

శ్లో॥ అల్పలింగస్యదీప్తాగ్నేస్సాధ్యోబలవతోనవః ।
పరిసంవత్సరోయాప్యస్సర్వలింగంవివర్జయేత్
పరందినసహస్రంతుయదిజీవతిమానవః ।
సుభిషగ్భిరుపక్రాంతస్తరుణశ్శోషపీడితః ॥

తా॥ స్వల్పలక్షణములుగలవానికి అగ్నిదీప్తిగలవానికి బలవంతునికి క్షతక్షయ నూతనముగ జనించిన సాధ్యము. సంవత్సరముగడిచిన కష్టసాధ్యము. పైజెప్పిన లక్షణములు సంపూర్ణముగనుండిన అసాధ్యము. ఇట్టిరోగి వెయ్యిదినములుజీవించిన పిదప వైద్యుడు చికిత్సజేయందగు.

## మహాక్షయలు.

శ్లో॥ పార్వత్యువాచ ॥ గంగాధరమహాదేవ మృగాంకధరశంకర ।
మమేశలోకరక్షిణ్యా ఆదిమధ్యాంతకారణ। వింశతిక్షయభేదాం
శ్చపుంసాం స్త్రీణాంమహామ్బ తాన్ । బ్రూహ్యాద్యలోకరక్షా
ర్థంమహాపాతకసంభవాన్ । శ్రుత్వాతుపార్వతీవాక్యమాదరం
శంకరోబ్రవీత్ ॥ ఈశ్వరః ॥ ఇమంప్రశ్నంమహాదేవీసర్వభూత
హితావహం । భుక్తిముక్తికరంప్రాహు రాయురారోగ్యవ
ర్ధనం । జన్మాన్తరేషుమర్త్యైశ్చపుంభిస్త్రీభిర్దురాత్మభిః। మద
యౌవనకామాంధ రాగద్వేషానువర్తిభిః । రాజకాన్తారాజ
పుత్రీగుర్వాచార్యసుతాస్తథా । తత్పత్నీతుస్వపత్నీవా పితృ
వ్యపత్నీపుత్రికాః । మాతులీవాపిచైతాసాంవధతోవంచనా
త్తథా । నిశాయాంసుప్తికాలేచమార్గేవావనపర్వతే । సంచా
రేపీడనాస్మాద్ధైర్నిర్దయంపాపమార్జితమ్। స్త్రీహత్యాపాప
కరణాత్తతఃకాలాంతరేగతే । కాలపాశవశంగత్వా స్థూలదే
హంపరిత్యజేత్ । యాతనాదేహధారీచమత్కుణంకూపమా
విశేత్। వింశతియోజనంనిమ్నంవిస్తృతంచతథైవతు । తన్మ
ధ్యంమత్కుణైస్సాంద్రంమహాఘోరతరంభవేత్। దుర్దర్శంస
ర్వభూతానాంనరైస్త్రీఘాతిభిర్యుతమ్ । అయంకూపప్రవేశ
శ్చస్తంభయేచ్చదురాత్మనః । రుదితంచాప్యహోరాత్రం
పితృమానాత్తథైవచ। శతసంవత్సరేపూర్ణేపునర్జన్మచభూతలే।
నానాయోనిముఖోత్పన్నంక్వచిత్కాలాంతరేగతే । క్షయో
దారుణరూపశ్చహ్యుత్పన్నఃపీడయేన్నరమ్ । ఆదౌజ్వరఃపాం
డుశోఫంకామిలాగ్రహణీభ్రమః । ఉద్గారోవమనంశూలమ
గ్నిమాంద్యమరోచకం । శీతలంస్వేదమూర్ఛాచజానుజంఘా
తివేదనా।హీనస్వరశ్శిరోభారఃకాసశ్శ్వాసఃకఫస్తథా । పాదే
బాహ్వోశ్చసన్తాపస్త్వంతదాహశ్చశోషణం। అజీర్ణారు
చివిష్టంభంహిధ్మాహిక్కాపిపాసుతా । ఏతేగుణాఃక్షయేరోగే
లక్షణానివిదుర్బుధాః॥



తా॥ ఓంగగాధర ఓమహాదేవ చంద్రశేఖర ఓశంకర ఆదిమధ్యాన్తరహిత స్త్రీలకు పురుషులకు సంభవించు మహాఘోరములగు వింశతిక్షయభేదములను లోకమును రక్షించుటకు యిచ్ఛయించునాకు చెప్పవలయుననియడిగిన పార్వతీవాక్యమును విని ఈశ్వరుడు వచించుచున్నాడు. ఓపార్వతీ నీవుచేయుప్రశ్న సర్వభూతహితకరమయినదియు భుక్తిముక్తికరమయినదియు ఆయుస్సు ఆరోగ్యము వీటినివృద్ధిచేయునదియనియును జెప్పుచున్నారుగాన జన్మాంతరములయందు మర్త్యులగుపురుషులు స్త్రీలు దుర్మార్గులై మదము యౌవనము కామాంధరాగద్వేషములయందు వర్తించినవారలై రాజభార్య రాజపుత్రి గురుపుత్రి ఆచార్యపుత్రి గురుభార్య ఆచార్యులభార్య స్వభార్య పినతండ్రిభార్య పినతండ్రికూతురు మేనమామభార్య వీర్లను రాత్రియందుగాని నిద్రబోవుకాలమందుగాని మార్గమందుగాని వనమందుగాని పర్వతమందుగాని సంచరించుకాలమున వధచేసిగాని వంచనముజేసిగాని పీడించినందువలన పాపము సంపాదింపబడినది. ఆస్త్రీహత్యారూపపాపమువలన కొంతకాలముగడచిన పిదప కాలపాశవశమునుపొంది స్థూలదేహమునువదలి యాతనాదేహమును ధరించి యిరువైయోజనముల లోతును అంతయువెడల్పుగలిగి దానిమధ్యమునందు మత్కుణములచేనిండియుండి మహాభయంకరమైనదియు సర్వభూతములకు చూచుటకశక్యమైనదియు స్త్రీహత్యచేయువారిచే కూడియుండునదియునగు మత్కుణకూపమునుప్రవేశించి ఆకూపప్రవేశము వెలపలరానీయక స్తంభించుటచే అహోరాత్రములు పితృమానముచే నూరుసంవత్సరములు పూర్ణమగునంతవరకు రోదనముజేయుచుండి, మరలభూతమున నానాయోనుల జన్మించినవరుని కొంతకాలము గడచినపిదప దారుణమగు క్షయరోగము జనించి పీడించుగాన నీరోగమందు ఆదియందు జ్వరము పాండువు వాపు కామిల గ్రహణి భ్రమ వోకరింత వమనము శూల అగ్నిమాంద్యము అరుచి జలుబు చమట మూర్ఛ మోకాళ్ళు పిక్కలు వీటియందు విశేషనొప్పి స్వరహీనము తలబరువు దగ్గు ఉబ్బసము కఫము పాదములు బాహువులు వీటియందు సంతాపము అత్యంతదాహము శోష అజీర్ణము అరుచి మలబద్ధము హిధ్మ ఎక్కిళ్ళు దప్పి ఇవి క్షయరోగ లక్షణంబులని యెరుంగవలయు.

### క్షయరోగశాంతి క్రమము.

శ్లో॥ ఏతేవిషంతిరూపాశ్చహ్యక్రమ్యచసదానరం । స్త్రీహత్యాపా
పసంభూతాఃక్షయాస్సంపీడయంతిచ । తత్పాపశమనార్థాయ
విధేయంవిష్ణుపూజనం । తులసీబిల్వపత్రైశ్చకమలైఃకరవీర
కైః। అష్టాక్షరీమహామంత్రంనిర్మలఃప్రజపేత్సుమాన్ । దశ

లక్షంతతఃకుర్యాదభిషేచనకంమమ। తామ్రంశతపలంలింగం పంచసూత్రవిధానతః । పంచామృతేనస్నపనం రుద్రాధ్యాయైశ్చకారయేత్ । పంచద్విజైర్మహాప్రాజ్ఞైర్గ్రంథత్రయవిశారదైః। మమపంచాక్షరీమంత్రంజపేత్ప్రణవపూర్వకం। కలశే పంచలక్షంచహ్యభిషేకంచకారయేత్ । ఆలింగ్యఖట్వాఛాయాంచదానంకుర్యాద్విచక్షణః । శ్రోత్రియాయదరిద్రాయహ్యుపదానానిపంచవై । పారదంతిలతైలంస్యాదాజ్యంకార్పాసమాహిషి । ఆయుర్వేదవిధానేనయుక్తదక్షిణయాసహ। దానకర్మసమాప్తౌతు పూర్వపాపాద్విముచ్యతే । నరకోత్తారణంన్నౄణాం ద్వికాలంచాష్టమాసకం । మహారాజమృగాంకోయంచింతామణిరసస్తథా । చంద్రోదయశ్చవిఖ్యాతఃసుదర్శనరసస్తథా । ధూర్జటీరసవిఖ్యాతఃవసంతకుసుమాకరః । విజయీశుంఠికాఖ్యాతామర్దనంలేపనంసదా । కౌశికాదిమహాతైలైర్వింశతిక్షయనాశకాః ॥

తా॥ ఈ 20 విధములగు స్త్రీహత్యాదిపాపమువలన జనించిన క్షయలు పురుషుని ఆక్రమించి బాధించుచుండుగాన తత్పాపశమనార్థమై తులసీబిల్వపత్రములు కమలములు కరవీరములు వీటిచే విష్ణుపూజంజేసి అష్టాక్షరీమహామంత్రమును పరిశుద్ధుడై పదిలక్షలుజపించి పిదప నాకు అభిషేకముచేయు విధమెట్లనిన 100 పలములరాగితో పంచసూత్రవిధానముగ లింగమునుజేయించి పంచామృతములచేతను రుద్రాధ్యాయములచేతను అభిషేకమునుజేయించి విశేషజ్ఞానులును గ్రంథత్రయశారదులగు 5 గురు బ్రాహ్మణులచే కలశమునందు పంచాక్షరీమంత్రమును ప్రణవసహితముగ జపింపంజేసి ఆకలశోదకముచే క్షయరోగికభిషేకముజేయించి శ్రోత్రియుడును దరిద్రుడునగు బ్రాహ్మణుని ఆలింగనజేసి మంచపునీడను శతపలపరిమితమగు లింగమును దానముజేయవలయు. పిదప రసము నూనె నెయ్యి ప్రత్తి యెనుము యిటుల యీ 5 ఉపదానముల ఆయుర్వేదమునందు జెప్పబడియుండు దక్షిణతోటి దానంబిడవలయు. ఇటులంజేసిన పూర్వపాపమువలన విడువబడి నరకనివృత్తుడగు. పిదప మహారాజమృగాంకము చింతామణి చంద్రోదయము సుదర్శనరసము ధూర్జటీరసము వసంతకుసుమాకరము విజయశొంఠి వీటిని 8 మాసములు 2 కాలములయందు సేవించి కౌశికాది తైలమును మర్దనచేసిన వింశతిక్షయలు నివర్తించు.



## జన్మభేదేన క్షయరోగ వివరణము.

శ్లో॥ ప్రథమఃపంచవర్షేచద్వితీయస్సప్తవత్సరే। తృతీయశ్చాష్టమేబ్దేతుచతుర్థఃదశవత్సరే । పంచమోద్వాదశేవర్షే షష్ఠశ్చాపిత్రయోదశే। సప్తమక్షయసమ్ప్రాప్తిర్వత్సరేచతుర్దశే। అష్టమష్షోడశేవర్షేనవమోదశసప్తకే। దశమక్షయసమ్ప్రాప్తిర్వత్సరేష్టాదశేతథా । ఏకాదశఃక్షయశ్చాపి తథావింశేచవత్సరే । ద్వాదశఃపంచవింశేచ త్రయోదశఉదీరితః । త్రింశేవయసిసంప్రాప్తే మహాదుఃఖకరస్సదా । చతుర్దశక్షయప్రాప్తిః పంచత్రింశేచవత్సరే । క్షయఃపంచదశశ్చాపి సప్తత్రింశేచవత్సరే । షోడశక్షయసంప్రాప్తిరష్టత్రింశేచవత్సరే। క్షయస్సప్తదశశ్చైవచత్వారింశేచవత్సరే। అష్టాదశఃక్షయశ్చైవత్రిచత్వారింశవత్సరే । పంచచత్వారింశకేచ క్షయస్త్వేకోనవింశతిః । అష్టచత్వారింశకేచవింశక్షయసముద్భవః। ఈదృగ్విధోమహాదేవి ప్రతిజన్మచపీడయేత్ । జన్మనిప్రథమేదేవి రక్తక్షయఉదాహృతః । ద్వితీయేరాజయక్ష్మాచ సంతాపస్తుతృతీయకే। చతుర్థేజన్మనిప్రాప్తేమూర్ఛాక్షయఉదాహృతః। పంచమేశోషసంజ్ఞశ్చ షష్ఠేచవమనక్షయః । సప్తమేగ్రహణీశూలమష్టమేశోఫనామకః । నవమేశుష్కనామాచ దశమేచాతిసారకః । రుద్రజన్మనిమందాగ్నిః ద్వాదశేషచవివర్ణకః । త్రయోదశేజన్మనిచహ్యజీర్ణక్షయసంభవః। చతుర్దశేతిక్తనామాహ్యుద్గారోదశపంచకే । షోడశేజన్మనిప్రాప్తేదాహక్షయసముద్భవః । భవేసప్తదశేచైవతంద్రాక్షయఉదాహృతః। జన్మన్యష్టాదశేచైవహిధ్మాక్షయసముద్భవః । జన్మన్యేకోనవింశేచ దారుణక్షయసంభవః । వింశేజన్మనిసంప్రాప్తేహరిద్రాక్షయసమ్భవః । స్త్రీహత్యాపాపసంభూతో వివిధంగుణమాశ్రితః ॥

తా॥ మనుజులచేచేయబడిన స్త్రీహత్యపాపమువలన ప్రథమజన్మమందు 5 సంవత్సరముల యీడున రక్తక్షయజనించుననియు 2 వ జన్మమందు 7 సంవత్సరముల

యీడున రాజయక్ష్మ జనించుననియు 3 వ జన్మమందు తొమ్మిది సంవత్సరముల ప్రాయమున సంతాపక్షయకలుగుననియు 4 వ జన్మమందు 10 సంవత్సరములయీడున మూర్ఛాక్షయ ఉత్పన్నంబగుననియు 5 వ జన్మమందు 12 సంవత్సరముల యీడున శోషక్షయ జనించుననియు 6 వ జన్మమందు 13 సంవత్సరములకు వమనక్షయ బుట్టుననియు 7 వ జన్మమందు 14 సంవత్సరములకు గ్రహణీశూలక్షయ పుట్టుననియు 8 వ జన్మమందు 16 సంవత్సరములకు శోషక్షయజనించుననియు 9 వ జన్మమందు 17 యేడు యేడులకు శుష్కక్షయబుట్టుననియు 10 వ జన్మమందు 18 సంవత్సరంబులకు అతిసారక్షయ జనించుననియు 11 వ జన్మమందు 20 సంవత్సరములకు మందాగ్నిక్షయకలుగుననియు 12 వ జన్మమందు 25 యేండ్లకు వివర్ణక్షయ జనించుననియు 13 వ జన్మమందు 30 సంవత్సరములకు అజీర్ణక్షయబుట్టుననియు 14 వ జన్మమందు 35 సంవత్సరములకు తిక్తక్షయజనించుననియు 15 వ జన్మమందు 37 సంవత్సరములకు ఉద్గారక్షయయనియు 16 వ జన్మమందు 38 వ యేడున దాహక్షయ ఉత్పన్నంబగుననియు 17 వ జన్మమందు 40 యబ్దంబులకు తంద్రాక్షయబుట్టుననియు 18 వ జన్మమందు 43 సంవత్సరంబులకు హిక్కాక్షయబుట్టుననియు 19 వ జన్మమందు 45 సంవత్సరములకు దారుణక్షయజనించుననియు 20 వ జన్మమందు 48 సంవత్సరంబులకు హారిద్రాక్షయజనించుననియును ఇటుల స్త్రీహత్యాపాపముచే వింశతిక్షయలు జనించునని యెరుంగవలయు.

## క్షయరోగ గుణములు.

శ్లో॥ జ్వరశ్శీతంశిరోభ్రింశోగ్రహణీశూలముత్కటమ్ । వేదనాకంఠ
శోషచ్చశుష్కాంగంస్వరహీనతా।అనలోహృదిసన్తాపఉన్మా
దోవమనంసదా । కాసశ్శ్వాసఃకఫోద్రేకఆధ్మానంచాగ్నిమా
న్ద్యకం।అజీర్ణారుచివిష్టంభమన్నద్వేషశ్శిరోభ్రిమః। నిస్సత్వం
శుష్కతాంగానాంహిక్కాహిధ్మాహ్యనిద్రతా। ఏతేగుణాశ్చ
విజ్ఞేయాఃక్షయరోగేషుసూరిభిః॥

తా॥ జ్వరము శీతము తలవదలినటులనుండుట గ్రహణి శూలనొప్పి కంఠము యెండుట శోష శరీరము శుష్కించుట హీనస్వరము హృదయమందుమంట సన్తాపము ఉన్మాదము వాంతి దగ్గుఊబ్బసము విశేషకఫము కడుపుబ్బుట అగ్నిమాంద్యము అజీర్ణము అరుచి విష్టంభము అన్నద్వేషము తలదిరుగుట నిస్సత్తువ అవయవములు శుష్కించుట ఎక్కిళ్ళు హిధ్మ నిద్రలేకయుండుట ఇట్టిలక్షణములుగలిగిన క్షయ రోగమని యెరుంగవలయు.



## వింశతిక్షయలు.

### రక్తక్షయ నిదానము.

శ్లో॥ దినాష్టకందశదినంపక్షంమాసంచతద్వయమ్। షాణ్మాసంవాశ్రి
తేశోషేనాసికావదనాత్తథా । ఆననాత్ కర్ణరంధ్రాచ్చరక్తం
పతతివైభృశం । స్వేదస్సర్వాంగసన్తాపోజ్వరోమూర్ఛాతిశో
షకః।నిస్సత్వంకాన్తిహీనత్వంస్వరస్స్వల్పస్త్వరోచకః। శీతలం
చాపిమందాగ్నిరన్నద్వేషోహ్యరోచకః । అజీర్ణోమలబంధశ్చ
శ్వాసఃకాసఃకఫస్తథా । రక్తక్షయఇతిఖ్యాతఃపంచమాసంచ
పీడయేత్ ॥

తా॥ 8 దినములుగాని 10 దినములుగాని 1 పక్షముగాని మాసముగాని 2 మాసములుగాని 6 మాసములుగాని క్షయ ఆశ్రయించియుండిన ముక్కునోరు ఆసనము కర్ణరంధ్రములు వీనివలన రక్తముస్రవించుట చెమట సర్వాంగసంతాపము జ్వరము మూర్ఛ అత్యంతశోష నిస్సత్తువ కాన్తిహీనత అల్పస్వరము అరుచి జలుబు అగ్నిమాంద్యము అన్నద్వేషము అరోచకము అజీర్ణము మలబంధము శ్వాస దగ్గు కఫము ఇట్టిలక్షణములుగల రక్తక్షయగలిగి 5 మాసములు బాధించుచుండు.

### రాజయక్ష్మ నిదానము.

శ్లో॥ జ్వరోదారుణదాహశ్చహ్యనలోహృదిమండలం। పిపాసాకంఠ
శోషశ్చగ్రహణీహ్యతిసారకః।శుష్కాంగంస్వరహీనత్వంశ్వాస
కాసకఫాస్తథా । నిస్సత్వంకాన్తిహీనత్వంమూర్ఛాశోషోదినే
దినే।వేదనాజానుజంఘేచమహాదుఃఖకరస్సదా।హిధ్మాహిక్కా
చమన్దాగ్నిః స్త్రీహత్యాజన్యపాపతః।రాజయక్ష్మణముత్పన్న
షాణ్మాసాత్తునజీవతి ॥

తా॥ జ్వరము దారుణమగుతాపము హృదయమధ్యమందుమంట మండలములు దప్పి కంఠముయెండుట గ్రహణి అతిసారము శరీరముశుష్కించుట హీనస్వరము శ్వాస దగ్గు కఫము నిస్సత్తువ కాన్తిహీనత మూర్ఛ శోష మోకాళ్ళు పిక్కలు వీటియందు విశేషవేదన హిధ్మ ఎక్కిళ్ళు అగ్నిమాంద్యము ఇట్టిలక్షణములుగల రాజయక్ష్మ స్త్రీవధ పాపమువలన జనించునని యెరుంగవలయు. అది జనించినపిదప 6 మాసంబులు జీవించుననియును యెరుంగవలయు.

## సంతాపక్షయ లక్షణము.

శ్లో॥ జ్వరోమూర్ఛాచసన్తాపః పిపాసాకంఠశోషకః । గ్రహణీశూ
లశోషంచశుష్కాంగంస్వరహీనతా । ఉద్గారోవమనంశూలం
కాసశ్వాసకఫాస్తథా । అసలశ్చాపిహృన్మధ్యేశిరోభ్రమణకం
పనం।పూర్వపాపవశాచ్చైవసంతాపక్షయసమ్భవః । పీడయే
న్నవమాసంచజీవత్యపినజీవతి ॥

తా॥ జ్వరము మూర్ఛ సంతాపము దప్పి కంఠముయెండుట గ్రహణి శూల శోష శరీరముచిక్కుట హీనస్వరము వోకరింత వమనము కాస శ్వాస కఫము హృదయ మధ్యమందుమంట తలదిరుగుట వణుకు ఇట్టిలక్షణములుగల సన్తాపక్షయ పూర్వ పాపవశమువలన జనించునని యెరుంగవలయు. ఇది 9 మాసములుండు. ఆవల జీవించు లేక జీవించడనియును తెలియవలయు.

## మూర్ఛాక్షయ నిదానము.

శ్లో॥ జ్వరోదారుణమూర్ఛాచదాహస్సంతాపశోషకాః।ఉద్గారోవ
మనంతిక్తంశుష్కతాచశిరోభ్రమః।కాసశ్వాసకఫోహిక్కా
హిధ్మారోచకశూలకం । ఆధ్మానంచాగ్నిమాన్ద్యంచహ్యన్న
ద్వేషస్త్వజీర్ణకమ్ । పూర్వపాపానుసారేణ మూర్ఛాక్షయ
సముద్భవః।పీడయేత్సప్తమాసాన్తంజీవత్యపినజీవతి ॥

తా॥ జ్వరము దారుణమగుమూర్ఛ దాహము సంతాపము శోష వోకరింతలు పసరుకక్కుట తలదిరుగుట శరీరముశుష్కించుట దగ్గు ఉబ్బసము కఫము ఎక్కిళ్ళు హిధ్మ అరుచి శూల కడుపుబ్బుట అగ్నిమాంద్యము అన్నద్వేషము అజీర్ణము ఇట్టి లక్షణములుగల మూర్ఛాక్షయ పూర్వపాపానుసారముగ జనించు. అది 7 మాసముల వరకు భాధించు. ఆవల జీవించు లేక జీవించకనుయుండు.

## శోషక్షయ లక్షణము.

శ్లో॥ జ్వరశ్శోషఃపిపాసాచహ్యన్నద్వేషస్త్వరోచకః । ఉద్గారోశూ
లసంతాపోమందాగ్నిర్మలబంధకమ్॥ నిస్సత్వంశుష్కతాంగా
నాంజానుజంఘాతివేదనా । శిరోక్షివేదనాకంపాతంద్రాలస్యం
శిరోభ్రమః ॥ కాసశ్వాసఃకఫోద్రేకఃపూర్వపాపానుసారతః।
శోషక్షయస్సముత్పన్నహ్యష్టమాసాన్నజీవతి ॥



తా॥ జ్వరము శోష దప్పి అన్నద్వేషము అరోచకము వోకరింతలు శూల సంతాపము అగ్నిమాన్ద్యము మలబద్ధకము నిస్సత్తువ అవయవములు శుష్కించుట మోకాళ్ళు పిక్కలు వీటియందు విశేషనొప్పి శిరస్సు కన్నులు వీటియందునొప్పి వణుకు నిద్రలేకయుండుట ఆలస్యము తలదిరుగుట దగ్గు ఉబ్బసము కఫోద్రేకము ఇట్టి లక్షణములు గలిగియుండు శోషక్షయ పూర్వాకృతపాపముచే జనించునని యెరుంగ వలయు. యిది 8 మాసములకు పిదప జీవించనీయదని యెరుంగవలయు.

## వమనక్షయ నిదానము.

శ్లో॥ జ్వరోదారుణఉత్పన్నఉద్గారోవమనంసదా । శుష్కాంగంగ్ర
హణీశూలకాసశ్వాసకఫాస్తథా । అన్నద్వేషోహ్యజీర్ణత్వం
పిపాసాకంఠశోషణమ్ । వైరూప్యంచాంగవైకల్యంశిరోక్షివే
దనాసదా ॥ పూర్వపాపానుసారాచ్చవమనక్షయసమ్భవః ।
పీడయేన్నిత్యదుఃఖంచవత్సరాన్తేనజీవతి॥

తా॥ దారుణమగుజ్వరము ఓకిరింతలు వమనము శరీరముశుష్కించుట గ్రహణి శూల దగ్గు శ్వాస కఫము అన్నద్వేషము అజీర్ణము దప్పి కంఠముయెండుట వైరూప్యము అవయవములు వికలముగనుండుట శిరస్సు కన్నులు వీటియందుసదానొప్పి యిట్టిలక్షణములుగల వమనక్షయ పూర్వపాపవశముచే జనించునని యెరుంగవలయు. అది సంవత్సరము బాధించు. ఆవల మరణమును గలుగఁజేయు.

## గ్రహణిశూలక్షయ నిదానము.

శ్లో॥ జ్వరస్సర్వాంగశోషశ్చగ్రహణీశూలమేవచ । ఉద్గారశ్చాగ్ని
మాంద్యంచహ్యన్నద్వేషస్త్వరోచకః। అజీర్ణంశ్వాసకాసౌ
చకఫోహిక్కాశిరోవ్యథా। పిపాసాకంఠశోషశ్చజానుజంఘాతి
వేదనా । హీనస్వరోమదోమూర్ఛాపూర్వపాపానుసారతః ।
గ్రహణీక్షయఉత్పన్నః పీడయేన్నిత్యదుఃఖకృత్ । వత్సరద్వి
తయంనిత్యంజీవత్యపినజీవతి ॥

తా॥ జ్వరము సర్వావయవములుశుష్కించుట గ్రహణిశూల ఓకరింత అగ్ని మాంద్యము అన్నద్వేషము అరోచకము అజీర్ణము శ్వాస కాస కఫము ఎక్కిళ్ళు తలనొప్పి దప్పి కంఠశోష మోకాళ్ళు పిక్కలు వీటియందు విశేషవేదన హీనస్వరము

పదము మూర్ఛ యిట్టిలక్షణములుగల గ్రహణీశూలక్షయ పూర్వపాపమువలన జనించునని యెఱుంగవలయు. అది 2 సంవత్సరములు బాధించి పిదప మరణమును గలుగఁజేయు.

## శోఫక్షయ నిదానము.

శ్లో॥ జ్వరశ్శోఫఃపిపాసాచహ్యాధ్మానంచాగ్నిమాంద్యకం। అజీర్ణారు
చివిష్టంభం కాసశ్వాసకఫాస్తథా । నిస్సత్వంకాన్తిహీనత్వం
జానుజంఘాతివేదనా । శిరసోభ్రమణంహిక్కావమ్యుద్గారోవ
మనంతథా । శుష్కాంగంభ్రమపిత్తంచపూర్వజన్మకృతాత్త
థా । స్త్రీహత్యాజన్యపాపాచ్ఛశోభక్షయసముద్భవః । పీడ
యేత్పంచవర్షాణిమహాదేవినిరంతరం ॥

తా॥ జ్వరము వాపు దప్పి కడుపుబ్బుట అగ్నిమాంద్యము అజీర్ణము అరుచి మలబద్ధము దగ్గు ఉబ్బసము కఫము నిస్సత్తువ కాంతిహీనత మోకాళ్ళు పిక్కలు వీటియందు అతివేదన తలదిరుగుట ఎక్కిళ్ళు ఓకరింత వమనము శరీరముయెండుట భ్రమ పిత్తము యిట్టిలక్షణములుగల శోఫక్షయ పూర్వకృత స్త్రీవధపాపమువలన జనించునని యెఱుంగవలయు. యిది 5 సంవత్సరములు బాధించుననియును యెఱుంగవలయు.

## శుష్కక్షయ నిదానము.

శ్లో॥ జ్వరస్సర్వాంగశోషశ్చనిస్సత్వంకాన్తిహీనతా ।
పిపాసాకంఠశోషశ్చకాసశ్వాసఃకఫోద్భవః ।
ఆధ్మానంచాగ్నిమాంద్యంచహ్యన్నద్వేషస్త్వరోచకః ।
అజీర్ణంస్వరహీనత్వంపూర్వపాపానుసారతః ।
శుష్కక్షయస్సప్తవర్షంపీడయేచ్చనిరంతరః ॥

తా॥ జ్వరము సర్వావయవములు శుష్కించుట నిస్సత్తువ కాంతిహీనత దప్పి కంఠముయెండుట దగ్గు ఉబ్బసము కఫము కడుపుబ్బుట అగ్నిమాంద్యము అన్నద్వేషము అరోచకము అజీర్ణము స్వరహీనత యిట్టిలక్షణములుగల శుష్కక్షయ పూర్వపాపవశమువలన జనించునని యెఱుంగవలయు. యిది 7 సంవత్సరములు బాధించు.



## అతిసారక్షయ నిదానము.

శ్లో॥ జ్వరోదాహశ్చాతిసారశ్శూలంసంతాపఉత్కటః ।
ఉద్గారశ్శీతలంహిధ్మాహిక్కారోచకమాంద్యకం ।
నిస్సత్వంకాన్తిహీనత్వంశుష్కాంగంసర్వహీనతా ।
కాసశ్శ్వాసఃకఫస్స్వేదఃపూర్వపాపానుసారతః ।
అతసారక్షయోత్పత్తిఃపీడయేద్వత్సరద్వయం ॥

తా॥ జ్వరము దాహము అతిసారము శూల విశేషసంతాపము ఓకిరింత జలుబు హిధ్మ ఎక్కిళ్ళు అరోచకము మాంద్యము నిస్సత్తువ కాంతిహీనత శరీరము శుష్కించుట హీనస్వరము దగ్గు ఉబ్బసము కఫము చెమట యిట్టిలక్షణములుగల అతిసారక్షయ పూర్వకృతపాపమువలన జనించుననియు యిది 2 సంవత్సరములు బాధించుననియును యెఱుంగవలయు.

## మందాగ్నిక్షయ నిదానము.

శ్లో॥ జ్వరశ్శీతంశిరోభారోమందాగ్నిర్మలబద్ధకం । ఉద్గారోవమనం
చైవ శుష్కాంగంసత్వహీనతా । కాసశ్వాసకఫాధ్మాహ్య
న్నద్వేషస్త్వరోచకః । కుక్షిశూలంవిదాహశ్చ పిపాసాకంఠ
శోషకః । అనిద్రాశుష్కజిహ్వాచతిక్తవక్త్రమజీర్ణకం ।
పూర్వపాపానుసారోయంమందాగ్నిక్షయసమ్భవః । పీడయే
చ్చాబ్దదశకం ప్రాణనంబహుదుఃఖకృత్ । క్రవ్యాదిద్రావకం
సేవ్యంఅష్టామాసాన్సదానరః । లక్ష్మీనారాయణంలేహ్యం
రసంవాతగజాంకుశమ్ । సువర్ణభూపతించైవసేవయేద్బుద్ధి
మాన్నరః। లేపఃకౌశికతైలస్యమందాగ్నిక్షయనాశకృత్ ॥

తా॥ జ్వరము శీతలము తలబరువు అగ్నిమాంద్యము మలబద్ధము ఓకిరింత వమనము శరీరముశుష్కించుట సత్వహీనత కాస శ్వాస కఫము హిధ్మ అన్నద్వేషము అరోచకము కడుపుశూల విదాహము దప్పి కంఠముయెండుట నిద్రలేకయుండుట నాలుకయెండుట నోరుచేదు అజీర్ణము యిట్టిలక్షణములుగల మందాగ్నిక్షయ పూర్వకృతపాపముచే జనించు. యిది 10 సంవత్సరములు బాధించు. క్రవ్యాదిద్రావకము లక్ష్మీనారాయణలేహ్యము వాతగజాంకుశము సువర్ణభూపతి వీటిని 8 మాసము సేవించి కౌశికతైలమును లేపనముజేసిన మందాగ్నిక్షయనివర్తించు.

## పాండుక్షయ నిదానము.

శ్లో॥ జ్వరస్సర్వాంగశోషశ్చ పాండువర్ణశ్చసర్వతః । ఉద్గారోవ
మనంహిధ్మాశ్వహ్యధ్మానంచాగ్నిమాంద్యకం। అన్నద్వేషస్తవ
జీర్ణత్వమరుచిశ్శూలముత్కటమ్। పిపాసాకంఠశోషశ్చవైవ
ర్ణ్యంధాతుశోషణం । హీనస్వరోధాతుశూలంగ్రహణీహ్యతి
సారకః । స్త్రీహత్యాపాపవశతః పాండుక్షయంసముద్భవః ।
నవాబ్దంపీడయేద్దేవిపాండుక్షయఇతీరితః ॥

తా॥ జ్వరము సర్వావయవములుశుష్కించుట శరీరము తెల్లగనుండుట ఓకిరింత వమనము హిధ్మ కడుపుబ్బుట అగ్నిమాంద్యము అన్నద్వేషము అజీర్ణము అరుచి విశేషశూల దప్పి కంఠముయెండుట వైవర్ణ్యము ధాతువుశుష్కించుట హీనస్వరము ధాతుశూల గ్రహణి అతిసారము యిట్టిలక్షణములుగల పాండుక్షయ స్త్రీవధపాతకము వలన జనించునని యెరుంగవలయు యిది 9 సంవత్సరములు బాధించు.

## అజీర్ణక్షయ నిదానము యిదే శూలక్షయ.

శ్లో॥ జ్వరశ్శూలంచాతిసారస్తథామూర్ఛాశిరోవ్యథా । ఉద్గారోవ
మనంహిధ్మా కాసశ్వాసకఫాస్తథా । అన్నద్వేషస్త్వజీర్ణ
త్వంనిస్సత్వంకాంతిహీనతా । ప్రతాపబహుపిత్తంచశుష్కాం
గంస్వరహీనతా । హిధ్మాహిక్కాశిరోభారఃపూర్వపాపాను
సారతః । శూలక్షయస్సముత్పన్నోవత్సరాణ్షట్చపీడయేత్ ।
స్త్రీహత్యాపాపసంభూతాఃదారుణావింశతిక్షయాః । తేషాం
మధ్యేవిశేషేణమహాదుఃఖకరాస్సదా । పైత్యదోషంసమా
శ్రిత్యక్షయాస్సప్తభవన్తిహి । పూజాభిషేకహోమాంశ్చ
దానకర్మతథైవచ । స్త్రీహత్యాపాపనాశాయహ్యాచరేద్బుద్ధి
మాన్నరః । ద్వికాలందశమాసాంతంలక్ష్మీనారాయణంరసం।
చంద్రోదయంధూర్జటించవైష్ణవీనామకంరసం। మహారాజ
మృగాంకంచ క్రవ్యాదిరసముత్తమం । ఉమామాహేశ్వరం
నిత్యంసేవయేద్బుద్ధిమాన్నరః । శూలక్షయంహరేచ్ఛీఘ్రం
జీవేద్వర్షశతన్నరః॥



తా॥ జ్వరము శూల అతిసారము మూర్ఛ తలనొప్పి వోకిరింత వమనము ఎక్కిళ్ళు శ్వాస కాస కఫము అన్నద్వేషము అజీర్ణము నిస్సత్తువ కాంతిహీనత ప్రతాపపిత్తము శరీరముశుష్కించుట హీనస్వరము హిధ్మ ఎక్కిళ్ళు తలబరువు యిట్టి లక్షణములుగల అజీర్ణక్షయ పూర్వకృతపాపమువలన జనించుననియు అది 6 సంవత్సరములు పీడించుననియును యెరుంగవలయు. వింశతిక్షయలు స్త్రీవధపాపమువలన జనించు. అందుపిత్తమును ఆశ్రయించి గలిగెడు క్షయలు 7 విధంబులు గాన యీ స్త్రీవధపాపముహరించుటకు ఈశ్వరపూజ అభిషేకము హోమము దానము వీటిని జేసి లక్ష్మీనారాయణరసము చంద్రోదయము ధూర్జటీరసము వైష్ణవీరసము మహారాజ మృగాంకము క్రవ్యాధిరసము ఉమామాహేశ్వరరసము వీటిని 10 మాసములు 2 కాలములయందు సేవించిన శూలక్షయ నివర్తించి 100 సంవత్సరములు జీవించు.

## తిక్తక్షయ నిదానము ఇదే కఫక్షయ.

శ్లో॥ జ్వరస్తిక్తకఫోనిత్యందారుణస్సుప్తశూన్యతా । శుష్కాంగం
సత్వహీనత్వంకాసశ్వాసశ్శిరోవ్యథా ॥ అన్నద్వేషస్తజీర్ణ
త్వమరుచిర్వమనంసదా । హిక్కాహిధ్మాతథోద్గారఃపూర్వ
పాపవశాత్తథా।కఫక్షయస్సముత్పన్నఃపీడయేద్ద్వాదశాబ్దకం॥

తా॥ జ్వరము చేదుగనుండుట కఫము దారుణము నిద్రలేకయుండుట శరీరము శుష్కించుట బలములేకయుండుట దగ్గు ఉబ్బసము తలనొప్పి అన్నద్వేషము అజీర్ణము అరుచి వమనము ఎక్కిళ్ళు హిధ్మ వోకిరింత యిట్టిలక్షణములుగల తిక్తక్షయ పూర్వపాపవశముచేజనించి 12 సంవత్సరములు పీడించునని యెరుంగవలయు.

## ఉద్గారక్షయ నిదానము ఇదే కాసక్షయ.

శ్లో॥ జ్వరస్సర్వాంగశుష్కత్వంకాసోనిస్సత్వమేవచ।హృత్తాపశ్చా
పిశూలంచరుధిరంకఠినంతథా । పతేచ్ఛశీతలంచాంగంస్వేదశ్శీ
తంశిరోవ్యథా। ఉద్గారోవమనంహిధ్మాహ్యన్నద్వేషస్త్వరో
చకం ॥ పూర్వపాపానుసారాచ్చకాసక్షయసముద్భవః । పీడ
యేద్వత్సరానష్టౌ స్త్రీహత్యాజన్యదోషకః॥

తా॥ జ్వరము సర్వావయవములుశుష్కించుట దగ్గు నిస్సత్తువ హృదయతాపము శూల కఠినముగ రక్తముపడుట జలుబు శరీరముచల్లగనుండుట చమట శీతలము తలనొప్పి వోకిరింత వమనము హిధ్మ అన్నద్వేషము అరుచి యిట్టి లక్షణములుగల కాస

క్షయ పూర్వజన్మకృత స్త్రీవధపాపమువలన జనించి 8 సంవత్సరములు పీడించునని యెఱుంగవలయు.

## దాహక్షయ నిదానము ఇదే శ్వాసక్షయ.

శ్లో॥ జ్వరశ్శీతంశిరోభారశ్శ్వాసశ్శుష్కాంగమారుతం। అనిద్రాదాహసంతాపమత్యన్తంసత్వహీనతా॥ఉద్గారోవమనంనిత్యమాధ్మానంచాగ్నిమాంద్యకం।అన్నద్వేషస్త్వజీర్ణత్వమరుచిశ్శూలముత్కటం॥గ్రహణీహ్యతిసారశ్చాప్యసలోహృదిమండలం। శ్వాసోద్ధృతిస్తథాతంద్రాహ్యత్యంతంశిరసోవ్యథా ॥ స్త్రీహత్యాపాపవశతఃశ్వాసక్షయసముద్భవః। పీడయేద్వత్సరానష్టౌ మహాపాతకసమ్భవః॥

తా॥ జ్వరము శీతలము తలబరువు శ్వాస శరీరము శుష్కించుట వాయువు నిద్రలేకయుండుట దాహము సంతాపము విశేషనిస్సత్తువ ఓకిరింత వమనము కడుపు వుబ్బుట అగ్నిమాంద్యము అన్నద్వేషము అజీర్ణము అరుచి విశేషశూల గ్రహణి అతిసారము హృదయమధ్యమందుమంట పొడలుగలుగుట శ్వాస తంద్ర మిక్కిలి తలనొప్పి ఇట్టిలక్షణములుగల శ్వాసక్షయ స్త్రీవధపాపమువలన జనించి 8 సంవత్సరములు బాధించునని యెఱుంగవలయు.

## తంద్రాక్షయ నిదానము ఇదే మందాగ్నిక్షయ.

శ్లో॥ జ్వరశ్శీతంశిరోభారోమందాగ్నిర్మలబద్ధకం । ఉద్గారోవమనం నిత్యం శుష్కాంగంసత్వహీనతా । కాసశ్వాసకఫాహిధ్మాహ్యన్నద్వేషస్త్వజీర్ణకం । కుక్షిశూలంచాతిదాహఃపిపాసా కంఠశోషణం।అనిద్రాశుష్కజిహ్వాచవదనేతిక్తతారుచిః। పూర్వపాపానుసారాచ్చమందాగ్నిక్షయసమ్భవః । పీడయేద్దశవర్షాణిమహాదుఃఖకరస్సదా । క్రవ్యాదిద్రావకంసేవ్యంమాసానష్టౌసదానరః॥ లక్ష్మీనారాయణంలేహ్యంరసంవాతగజాంకుశం। సువర్ణభూపతించైవసేవయేద్బుద్ధిమాన్నరః । లేపఃకౌశికతైలస్యమందాగ్నిక్షయనాశకః ॥

తా॥ జ్వరము శీతలము తలబరువు అగ్నిమాంద్యము మలబద్ధము ఓకిరింత వమనము శరీరముశుష్కించుట బలహీనత దగ్గు ఉబ్బసము, కఫము హిధ్మ అన్నద్వేషము



అజీర్ణము కడుపుశూల విశేషదాహము దప్పి కంఠశుష్కయుండుట నిద్రలేకయుండుట నాలుకయెండుట నోరుచేదు అరుచి ఇట్టిలక్షణములుగల మందాగ్నిక్షయ పూర్వపాపవశమువలన జనించి 10 సంవత్సరములు బాధించునని యెఱుంగవలయు. క్రవ్యాదిద్రావకము లక్ష్మీనారాయణలేహ్యము వాతగజాంకుశరసము సువర్ణభూపతిరసము వీటిని 8 మాసములుసేవించి కౌశికతైలము లేపనముజేసిన మందాగ్నిక్షయ నివర్తించు.

## హిధ్మాక్షయ నిదానము.

శ్లో॥ శుష్కజ్వరస్తథాశీతంశుష్కాంగందాహఉత్కటః । హిక్కాశ్వాసఃకఫశ్శూలంమందాగ్నిర్మలశోషణం । ఉద్గారోవమనం స్వేదఃకాసశ్చైవబలక్షయః । అజీర్ణారుచివిష్టంభోనిద్రాలస్యంమతిభ్రమః । నిస్సత్వంకాంతిహీనత్వంపూర్వపాపానుసారతః।హిధ్మాక్షయస్సముత్పన్నఃపీడయేద్దశవత్సరాన్ ॥

తా॥ శుష్కజ్వరము శీతము శరీరముశుష్కించుట విశేషదాహము ఎక్కిళ్ళు శ్వాస కఫము శూల మందాగ్ని మలముశుష్కించుట ఓకిరింత వమనము చమట కాస మిక్కిలి బలక్షయము అజీర్ణము అరుచి మలబద్ధము నిద్రలేకయుండుట బుద్ధిభ్రమ నిస్సత్తువ కాంతిహీనత ఇట్టిలక్షణములుగల హిధ్మాక్షయ పూర్వపాపవశమువలన జనించి 10 సంవత్సరములు బాధించునని యెఱుంగవలయు.

## హారిద్రాక్షయ నిదానము ఇదే హిక్కాక్షయ.

శ్లో॥ జ్వరశ్శీతంవిదాహశ్చపిపాసాకంఠశోషణం। హిక్కోద్ధృతిశ్చనిస్సత్వముద్గారశ్చాగ్నిమాంద్యకం॥ అన్నద్వేషస్త్వజీర్ణత్వం కాసశ్శ్వాసఃకఫోనిలః । హృత్తాపశ్శూలముత్కృష్టంపాండుశ్శోఫోహలీమకం ॥ సర్వాంగంపీతవర్ణంచ శోషోమూర్ఛాదిసేదనే । స్త్రీహత్యాపాపవశతఃహిక్కాక్షయసముద్భవః । మాసానష్టౌమహాపాజ్జీవితంనాస్త్యతఃపరం ॥

తా॥ జ్వరము శీతము విదాహము దప్పి కంఠముయెండుట ఎక్కిళ్ళు నిస్సత్తువ ఓకిరింత అగ్నిమాంద్యము అన్నద్వేషము అజీర్ణము దగ్గు శ్వాస కఫము వాయువు హృదయతాపము విశేషశూల పాండువు వాపు హలీమకము కామిల సర్వావయవములు పచ్చగనుండుట శోష మూర్ఛ ఇట్టిలక్షణములుగల హారిద్రాక్షయ పూర్వకృత స్త్రీవధపాపమువలన జనించిన 8 మాసములు జీవించు. పిదప మృత్యువును బొందునని తెలుసుకోవలయు.

## క్షయరోగములకు మహాకనక సుందర రసము.

శ్లో॥ రసగంధకనాగాశ్చరసకోమాక్షికాభ్రకే । కాంతవిద్రుమము
క్తానాంవంగభస్మంచతాళకం॥భస్మకృత్వాప్రయత్నేచప్రత్యే
కంకర్షసంమితం।సర్వతుల్యంశుద్ధహేమభస్మకృత్వాప్రయో
జయేత్ ॥మర్దయేత్రిదినంసర్వంహంసపాదీరసైర్భిషక్।తతో
వైగోళకాన్కృత్వాకాచకుప్యాంవినిక్షిపేత్ ॥ రుద్ధ్వాతత్కా
చకుప్యాంచసప్తవస్త్రేణవేష్టితం । తతోవైసికతాయంత్రేత్రి
దినంచోక్తవహ్నినా ॥ పశ్చాత్తంస్వాంగశీతంచమర్ద్యంపూర్వో
దితేరసే।వినిక్షిప్యకరండేథసంపూజ్యరసరాజకం ॥ మహాకనక
సిందూరో రాజయక్ష్మహరఃపరః । పాండురోగంశ్వాసకాస
కామిలాగ్రహణీగదాన్ ॥ కృమిశోఫోదరావర్తగుల్మమేహాగు
దాంకురాన్ । మందాగ్నిచ్ఛర్దిమరుచి మామశూలహలీ
మకాన్ ॥ జ్వరాన్ద్వంద్వాదికాన్సర్వాన్సన్నిపాతాంస్త్ర
యోదశ । పయిత్తరోగమపస్మారంవాతరోగాన్వినిక్షిపేత్ ॥
రక్తపిత్తప్రమేహాంశ్చస్త్రీణాంరక్తస్రుతింతథా । వింశతిశ్లేష్మ
రోగాంశ్చమూత్రరోగంనిహంత్యసౌ ॥ హేమవర్ణశ్చబల్య
శ్చఆయుశ్శుక్రవివర్ధనః । మహాకనకసిందూరః కశ్యపేనవిని
ర్మితః ॥

తా॥ రసభస్మము గంధకము నాగభస్మము ఇంగులీకము మాక్షికభస్మము అభ్రకభస్మము కాంతభస్మము పగడభస్మము ముత్యములభస్మము వంగభస్మము తాళకభస్మము వీటినన్నియు ప్రత్యేకము కర్షమాత్రముజేర్చి వీటికన్నిటికి సమముగ సువర్ణభస్మముజేర్చి ఖల్వమునందునిచి హంసపాదిఆకురసమున 3 దినములు మర్దించి పిదప ఘుటికలుచేసి గాజుకుప్పెయందునిచి నాకుప్పెకు 7 పొరలు వస్త్రమునుజుట్టి ప్రత్యేకముగ చీలమన్నుయిచ్చి పిదప వాలుకాయంత్రమున 3 దినములు సమాగ్నిచే వండి స్వాంగశీతలమునదీసి మరల హంసపాదిరసముచే మర్దించి సరాటమునందునిచి పూజించి పిదపసేవించిన క్షయ పాండురోగము శ్వాస కాస కామిల గ్రహణి కృమిరోగము వాపు ఉదరరోగము ఉదావర్తము గుల్మము మేహము మూలవ్యాధి అగ్నిమాంద్యము వాంతి అరుచి ఆమశూల హలీమకము సర్వజ్వరములు ద్వంద్వజ్వరములు త్రయోదశసన్నులు పైత్యరోగములు అపస్మారము వాతరోగము రక్తపిత్తము



ప్రమేహములు స్త్రీలయొక్క ప్రదరరోగములు వింశతి శ్లేష్మరోగములు మూత్రరోగము వీటినన్నిటిని పోగొట్టుటయేగాక శరీరమునకు స్వర్ణచ్ఛాయ బలము ఆయువు వీర్యము వీటిని సగాగలుగంజేయు. ఇది కశ్యపమహామునిచే నిర్మింపబడిన మహాకనక సుందరరసమని బరంగు.

## నీలకంఠ రసము.

శ్లో॥ విషంతుద్రావహ్న్యశీరంచహరిద్రాగోపయోమధు ।
కుటజస్యత్వచాచూర్ణంసమాంశంమాషమాత్రకం ॥
రాజయక్ష్మహరంఖాదేద్రసోయంనీలకంఠకః ॥

తా॥ నాభి వాకుడు కురువేరు పసపు కొడిశపట్ట వీటినిచూర్ణించి ఆవుపాలతోగాని లేక తేనెతోగాని మాషమెత్తుసేవించిన క్షయలు మానును.

## చింతామణి రసము.

శ్లో॥ రసేంద్రవైక్రాంతకరౌప్యతామ్రసలోహ ముక్తాఫలగంధహే
మ్నాం। త్ర్యర్ధ్యాభితంచార్ద్రకమార్కవహ్నిరసైరజాగోపయ
సాత్ర్యథైవ ॥ అర్శంక్షయంకాసమరోచకంచజీర్ణజ్వరంపాం
డుమపిప్రమేహాన్ । గుంజాప్రమాణంమధుమాగధీభ్యాంలీఢం
నిహన్యాద్విషమంచవాతం । చిన్తామణిరితిఖ్యాతః పార్వ
త్యానిర్మితస్స్వయం ॥

తా॥ రసము వైక్రాంతము రజితము తామ్రము లోహము ముత్యములు గంధకము బంగారము వీటిభస్మములను సమభాగములుగచేర్చి అల్లపురసము గుంటగలగరాకు రసము చిత్రమూలరసము వీటిచే ప్రత్యేకము మూడుమూడుమార్లు భావనజేసి పిదప మేకపాలు ఆవుపాలు వీటిచేప్రత్యేకముగ మూడు మూడు మార్లు భావనజేసి గుంజాప్రమాణము తేనె పిప్పలిచూర్ణము వీటి అనుపానమునసేవించిన అర్శ క్షయ కాస అరుచి జీర్ణజ్వరము పాండువు ప్రమేహము విషమవాతము వీటినినశింపజేయు. ఇది పార్వతీదేవిచే నిర్మింపబడిన చింతామణిరసమని యెరుంగవలయు.

## త్రైలోక్యచింతామణి రసము.

శ్లో॥ సూతాభ్రస్వర్ణతారారుణభిదురశిలాతాప్యగంధప్రవాళా ।
యోముక్తాశంఖతాళంవరమిదమనల క్వాథతస్సప్తభావ్యం ॥
నిర్గుండీసూరణాంభఃపవిరవిపయసాత్రిఃపృథగ్భావయిత్వా। చా
పూరైర్వైత్రైర్వరాటానథమిహిరపయష్టంకణాలిప్తవక్త్రాన్ ॥

కృత్వాభాండేచరుధ్వాగజపుట జఠరేయుక్తితస్తత్సుపక్వో । ద్ధృత్యైతస్మర్దయిత్వాతదఖిలతులితంసూతభస్మప్రదద్యాత్ ॥ వైక్రాంతంసూతతుర్యాంశకమథమిళితంసప్తశశ్శిగ్రుమూలం । త్వగ్బాణస్తేనతుల్యం విషమనలవరంటంకణంచోషణంచ॥ పథ్యాజాతీఫలంచామరకుసుమకణానాగరంవత్సనాభం ॥ తుర్యాంశంమేళయిత్వాపృథగథదివసంమర్దయేల్లుంగతోయైః॥ఏషత్రైలోక్యచింతామణిరఖిలగదధ్వాంతవిధ్వంసహంస । స్తత్తద్రోగానుపానైరుషపికబళితస్సార్ధవల్లప్రమాణః ॥ వాతవ్యాధ్యామవాతజ్వరజఠరకృమిశ్వాసశూలాస్రవాతాసృక్పిత్తక్షైణ్యకాసక్షయఃకఫజగదోరక్షతాజీర్ణమేహే । కుష్ఠాతిసారపాండుగ్రహణీషు తమకేషువ్రణార్శఃప్రకృష్టేఖాంజేఖంజాడ్యవాతేశుత్రిభగజదేసర్వథైషప్రశస్తః ॥

తా॥ రసము అభ్రకము స్వర్ణము రజితము మాణిక్యము వజ్రము మణిశిల సువర్ణమాక్షికము గంధకము పగడము లోహము ముత్యములు శంఖములు తాళకము వీటిభస్మము పాదరసము గంధకము దీనికజ్జలీలను సమభాగములుగ గ్రహించి ఖల్వము నందునిచి చిత్రమూలపుకషాయముచే యేడుమార్లుభావనజేసి పిదప వావిలి కంద నల్లేరు వీటిరసము జముడుపాలు వీటిచేప్రత్యేకముగ మూడుమూడుమార్లు భావనచేసి పెద్దగవ్వలయందునిండించి వాటినిగవ్వలచేమూశి జిల్లేడుపాలతో వెలిగారమునునూరి చీలచేసి భాండమునందునిచి మూకుడుమూశి చీలమన్నుయిచ్చి గజపుటమిడి సాంగశీతలమునదీసి మరలచూర్ణించి చూర్ణమునకు సమభాగముగ రసభస్మము రసభస్మమునకు నాలవపాలు వైక్రాంతభస్మము రసభస్మమునకు యేడవపాలు మునగవేరుపట్ట చూర్ణము దాల్చిన్ని చూర్ణము అయిదవభాగము రక్తబోళము చిత్రమూలము పేల్చిన వెలిగారము మిరియాలు ప్రత్యేకముగ ఐదవభాగము కరక జాతీఫలము లవంగములు పిప్పళ్ళు శొంఠి నాభి ఇవియన్నియు ప్రత్యేకముగ నాలవభాగము వీటినన్నిటినిచేర్చి 1 దినము మాదీఫలరసముచేమర్దించి ప్రాతఃకాలమున అర్ధవల్లప్రమాణము ఆయారోగ మునకు తగుపాటి అనుపానముతోసేవించిన వాతవ్యాధి ఆమవాతము జ్వరము ఉదర రోగము క్రిములు శ్వాస శూల రక్తవాతము రక్తపిత్తము క్షీణ కాస క్షయ కఫరోగము ఉరక్షతక్షయ అజీర్ణము మేహము కుష్ఠువు అతిసారము పాండువు గ్రహణి తమక శ్వాస వ్రణము అర్శస్సు పంగువాతము అర్ధ్యవాతము కర్ణరోగము యోనిరోగము వీటినన్నిటిని నివర్తింపజేయును. (ఇది త్రైలోక్యచింతామణి యనంబరగు.)



## క్షయమృగాంక రసము.

శ్లో॥ రభస్మత్రిభాగంస్యాత్ భాగైకంహేమభస్మకం । మృతతామ్రస్యభాగైకంశిలాగంధకతాళకం। ప్రత్యేకంచద్విభాగంస్యాదేకీకృత్యవిచూర్ణయేత్। వరాటేపూరయేత్తేనహ్యాజాక్షీరేణటంకణం । పిష్ట్వాతేనముఖంరుధ్వామృద్భాండేతాన్నిరోధయేత్ ।శుద్ధేగజపుటేపాచ్యంచూర్ణయేత్స్వాంగశీతలం। రసోరాజమృగాంకోయంచతుర్గుంజఃక్షయాపహః । దశపిప్పలికాఃక్షౌద్రేమరీచైకోనవింశతిః।సఘృతేదాపయేత్పథ్యంరాజయోగ్యంప్రశాంతయే ॥

తా॥ రసభస్మము 3 భాగములు సువర్ణభస్మము 1 భాగము తామ్రభస్మము 1భాగము మణిశిల 2 భాగములు గంధకము 2 భాగములు తాళకభస్మము 2 భాగములు ఇవియన్నియుచేర్చి చూర్ణించి గవ్వలయందునిచి వెలిగారమును మేకపాలతో నూరి చీలజేసి నాగవ్వలను భాండమునందునిచి మూకుడుమూశి చీలమన్నుయిచ్చి యేరుడుపిడకలచే గజపుటంబిడి సాంగశీతలమునదీసి నాగవ్వలయందుండు ఔషధ మును మరలచూర్ణించి కరాటమునందునిచి 4 గుంజములయెత్తు ఔషధమును పది పిప్పళ్ళు పందొమ్మిది మిరియాలు వీటినిచూర్ణించి తేనెచేర్చి యీఅనుపాన మునగాని లేక ఆవునెయ్యిచేర్చిగాని పుచ్చుకొనిన క్షయరోగము నివర్తించు. దీనికి రాజయోగ్యముగ పథమివ్వందగు.

## సువర్ణభూపతి రసము.

శ్లో॥ శుద్ధంసూతంసమంగంధంమృతశుల్బంతయోస్సమం।అభ్రలోహకయోర్భస్మకాంతభస్మసువర్ణజం। రాజతంచవిషంసమ్యక్పృథక్సూతసమంభవేత్ । హంసపాదీరసైర్మర్ద్యందినమేకంవటీకృతం । కాచకుప్యాంవినిక్షిప్యమృదాసంలేపయేద్బహిః। శుష్కాంతాంవాలుకాయంత్రేశనైర్మృద్వగ్నినాపచేత్ । చతుర్గుంజమితందేయంపిప్పల్యార్ద్రద్రవేణతు।క్షయంత్రిదోషజంహన్తిసన్నిపాతాంస్త్రయోదశ । ఆమవాతంధనుర్వాతంశృంఖలంవాతమేవచ। అర్ధ్యవాతంపంగువాతంకఫవాతాగ్నిమాంద్యకం।కటివాతంసర్వశూలంనాశయేన్నాత్రసంశయః । గుల్మ

శూలముదావర్తంగ్రహణీమతిదుస్తరాం। ప్రమేహముదరం
సర్వామశ్మరీంమూత్రవిడ్గ్రహం। భగందరంసర్వకుష్ఠంవిద్రధిం
మహతీంతథా । శ్వాసంకాసమజీర్ణంచజ్వరమష్టవిధంతథా।
కామిలాంపాండురోగంచశిరోరోగంచనాశయేత్ । అనుపాన
విశేషేణసర్వరోగాన్వినాశయేత్ । యథాసూర్యోదయేన
శ్చైత్తమస్సర్వగతంతథా । సర్వరోగవినాశాయసర్వేషాంస్వ
ర్ణభూపతిః ॥

తా॥ రసము 1 భాగము గంధకము 1 భాగము తామ్రభస్మము 2 భాగములు అభ్రకభస్మము 1 భాగము లోహభస్మము 1 భాగము కాంతభస్మము 1 భాగము సువర్ణభస్మము 1 భాగము రజతభస్మము 1 భాగము వత్సనాభి 1 భాగము వీటి నన్నిటిని నేకముగజేర్చి ఖల్వమునందునిచి హంసపాదిరసముచే 1 దినము మర్దించి మాత్రలుజేసి కాచకుప్పెయందునిచి వస్త్రమునుజుట్టి చీలమన్నుయిచ్చి యెండించి వాలుకాయంత్రమున మందాగ్నిచే మెల్లగపక్వముచేసి స్వాంగశీతలమునదీసి 4 గుంజ ములయెత్తువంతున అల్లపురసమునందు పిప్పలిచూర్ణము వైచి యీ అనుపానమునందు సేవించిన త్రిదోషక్షయ త్రయోదశసన్నులు ఆమవాతము ధనుర్వాతము శృంఖల వాతము ఆఢ్యవాతము పంగువాతము కఫవాతము అగ్నిమాంద్యము కటివాతము సర్వ శూలలు గుల్మశూల ఉదావర్తము అతిదుస్తరమగు గ్రహణులు ప్రమేహము ఉదరము సర్వాశ్మరి మూత్రకృఛ్రము మలబద్ధకము భగందరము సర్వకుష్ఠువులు విద్రధి శ్వాస కాస అజీర్ణము అష్టవిధజ్వరములు కామిల పాండురోగములు శిరోరోగము ఇవి యన్నియు నశించు. మరియు అనుపానభేదయుక్తముగ సేవించిన సూర్యోదయ కాలమున సర్వగతమగు తమస్సునశించుభంగి సమస్తరోగములు నశించు. ఇదియ స్వర్ణభూపతి రసమనంబడు.

## హేమాభ్రకరస సింధూరము.

శ్లో॥ అభ్రకంరససిందూరంమిశ్రితంహేమభస్మనా।
సమభాగంప్రకుర్వీతరసేనార్ద్రకయోజితం ।
క్షయంచక్షయపాండుంచక్షయకాసంచకుంభకం ।
జయేన్మండలపర్యంతంపూర్వకర్మవిపాకవిత్ ॥

తా॥ అభ్రకభస్మము రససిందూరము సువర్ణభస్మము వీటినిసమముగచేర్చి గుంజమునెత్తు అల్లపురసముతో 1 మండలముసేవించిన పూర్వకర్మవిపాకమువలన జనించిన క్షయ క్షయపాండు క్షయకాస కుంభకామిల ఇవియన్నియు నశించు.



## రాజమృగాంక రసము.

శ్లో॥ రసేనతుల్యంకనకంపయోస్తుసామ్యేనయుంజ్యాన్నవమౌక్తికాని
రసప్రమాణోబలిరగ్నిభాగఃక్షారశ్చసర్వంతుషవారిణాతు । స
మ్మర్ద్య వస్త్రేతువిధాయగోలందినంపచేత్తంలవణేనపూర్ణే।
భాండేమృగాంకోయమతి ప్రగల్భఃక్షయాగ్నిమాంద్యగ్రహణీ
గదేషు। సాజ్యోషణాభిర్మధుపిప్పలీభిర్వల్లోస్యదేయోనతతోధి
కస్తు । పథ్యంహితంశీతలమేవ యోజ్యంత్యాజ్యంసదాపిత్త
కరంవిదాహి ॥

తా॥ రసము 1 భాగము సువర్ణభస్మము 1 భాగము ముత్యములభస్మము 2 భాగములు గంధకము 1 భాగము వెలిగారము 3 భాగములు వీటినన్నిటినిచేర్చి తాండ్రకాయకషాయమున మర్దించి ఘుటికజేసి వస్త్రముతోజుట్టి లవణముచే పూరింపబడిన భాండమధ్యమునందునిచి పచనజేసిన రాజమృగాంకరసమనంబడు దానిని వల్లప్రమాణము మిరియాలు పిప్పళ్ళు వీటినిచూర్ణించి తేనె నెయ్యి యీ అనుపానమునసేవించిన క్షయ అగ్నిమాంద్యము గ్రహణి వీటిని నశింపంజేయు. శీతలమగు పదార్థములను పథ్యంబివ్వవలయు. పిత్తము విదాహము వీటినిగలుగం జేయుగాన పదార్థములను నివ్వంజనదు.

## పంచామృత రసము.

శ్లో॥ భస్మసూతాభ్రలోహానాంశిలాజితువిషంసమం ।
గుడూచీత్రిఫలాక్వాథసంస్కృతంగుగ్గులంతథా ।
మృతనేపాళతామ్రంవాసూతతుల్యంనియోజయేత్ ।
ఏకీకృత్యద్విగుంజంతుభక్షయేద్రాజయక్ష్మనుత్ ॥
పంచామృతరసోనామహ్యనుపానంమృగాంకవత్ ॥

తా॥ రసభస్మము అభ్రకభస్మము లోహభస్మము శిలాజితుభస్మము నాభి గుగ్గిలభస్మము శుద్ధిచేసిన నేపాళము తామ్రభస్మము వీటినన్నిటిని సమభాగములుగజేర్చి తిప్పతీగ త్రిఫలములు వీటికషాయమున మర్దించి కరాటమునందుంచుకొని 2 గుంజములప్రమాణము రాజమృగాంకమునకుజెప్పిన అనుపానయుక్తముగ సేవించిన రాజయక్ష్మరోగము నివర్తించు. ఇదియ పంచామృతరసమనంబడు.

## వసంతకుసుమాకరం.

శ్లో॥ ప్రవాళరసమౌక్తికాభ్రకమిదం చతుర్భాగభాక్పృథక్పృథ
గథస్మృతేరజితహేమసిద్ధ్వ్యంశకే ॥ అయోభుజగరంగకంత్రి
లవకాంవిమర్ద్యాఖిలం। శుభేహానివిభావయేద్భిషగియంధియా
సప్తశః ॥ ద్రవైర్వృషనిశేక్షుజైః కమలమాలతీపుష్పజైరసైః
కదళికందజైర్మలయచందనాదుద్భవైః। వసంతకుసుమాకరో
రసపతిర్ద్విపల్లోశితస్సమస్తగదహృద్భవేత్కలనిజానుపానైర
యం। క్షిపేచ్చసమఘావక్రైః క్షయగదేషుసర్వేష్వపిప్రమేహరు
జిరాత్రిభిస్సమధుశర్కరాభిస్సహ। సితామలయజద్రవైర్మహాతి
రక్తపిత్తేథవాసితామధుసమన్వితైర్వృషభపల్లవానాంద్రవైః।
త్రిజాతగరుచందనైరపిచతుష్టిపుష్టిప్రదో మనోభవకరఃపరోవ
మిషుశంఖపుష్పీరసైః। అభీరురసశర్కరామధుభిరమ్లపిత్తామ
యేపరేషుచయథోచితంననుగదేషుసంసేవయేత్ ॥

తా॥ ప్రవాళభస్మము 4 భాగములు రసభస్మము 4 భాగములు మౌక్తికభస్మము 4 అభ్రకభస్మము 4 రౌప్యభస్మము 2 సువర్ణభస్మము 2 లోహభస్మము 3 నాగభస్మము 3 వంగభస్మము 3 వీటినన్నియు నేకముగ ఖల్వమునందునిచి అడ్డసరము మానిపసపు చెరుకు తామరపూలు జాజిపూలు అరటిగడ్డ కృష్ణాగరు చందనము వీటిరసములచేత గాని లేక కషాయములచేతగాని ప్రత్యేకముగ వొక్కొకదానిచే 7 భావనలుచేసి కరాటమునందునిచికొని 2 వల్లములప్రమాణము అనుపానవిశేషములచే సేవించిన సమస్తరోగములునశించు. మరియు మిరియాలచూర్ణము తేనె వీటితో సేవించిన సమస్తక్షయలు మానిపసపుచూర్ణము తేనె శర్కర వీటితో సేవించిన మేహరోగము ప్రమేహములు గంధపుచక్కకషాయము శర్కర వీటితో సేవించిన రక్తపిత్తము శర్కర తేనె అడ్డసరపాకు రసమునగాని లేక తమాలపత్రం దాల్చిన్ని ఏలకలు ఆగరు చందనము వీటిచూర్ణమునగాని సేవించిన తుష్టి పుష్టి కామోద్దీపము వీటిని గలుగంజేయు. మరియు శంఖపుష్పరసముతో సేవించిన వాంతులు పిల్లపీచరరసమున శర్కర తేనె చేర్చి సేవించిన అమ్లపిత్తము నివర్తించుటయేగాక అనుపానవిశేషముచే సేవించిన సర్వరోగములు నివర్తించు ఇదియ వసంతకుసుమాకరమనంబడు.



## శంఖేశ్వర రసము.

శ్లో॥ శంఖస్యవలయంనిష్కంచతుర్నిష్కంవరాటికా ।
కర్షార్ధంనీలతుత్థంస్యాత్సర్వతుల్యంతుగంధకం ॥
గంధతుల్యంమృతంనాగంనాగతుల్యంమృతంరసం ।
టంకణంరసతుల్యాంశంమర్ద్యంపాచ్యంమృగాంకవత్ ॥
రాజరోగహరస్సోయంనామ్నాంశంఖేశ్వరోరసః ।
పఙ్చంజంతుకణాక్షౌద్రైః క్షయేవామరిచంఘృతం ॥

తా॥ శంఖము 1 నిష్కము గవ్వలు 4 నిష్కములు నీలతుత్థం $\frac{1}{2}$ కర్షము వీటికన్నిటికిసమం గంధకము గంధకమునకు సమము నాగభస్మము నాగభస్మమునకు సమము రసభస్మము రసభస్మమునకు సమము వెలిగారము వీటినన్నియుచేర్చి మృగాంకరసమునందు జెప్పబడియుండురీతినమర్దించి పుటంబిడవలయు. నిదిరాజరోగహరమగు శంఖేశ్వరరసమని బేర్కొనబడియె. దీనిని 6 గుంజములపరిమాణము పిప్పలిచూర్ణము తేనె అనుపానమునగాని లేక మిరియాలచూర్ణము నెయ్యి అనుపానమునగాని సేవించిన క్షయరోగము నివర్తించు.

## హారరుద్ర రసము.

శ్లో॥ తీక్ష్ణంశుల్బంనాగతారంస్వర్ణంచమారితంపృథక్ ।
ఏకద్విత్రిచతుఃపంచక్రమంషట్ శుద్ధసూతకం ।
చాంగేర్యాశ్చద్రవైర్మర్ద్యందినైకంకృతగోళకం ।
మృగాంకవత్పచేత్థాస్యాల్యాంవాలుకాభిఃప్రపూరితం ।
ఊర్ధ్వత్యచూర్ణయేచ్చ భక్ష్యంహారరుద్రోరసోత్తమః ।
మృగాంకవత్క్షయంహంతితద్వన్మాత్రానుపానకం ॥

తా॥ ఉక్కుభస్మము 1 తామ్రభస్మము 2 నాగభస్మము 3 రజితభస్మము 4 స్వర్ణభస్మము 5 శుద్ధిచేసినరసము 6 వీటినన్నిటినిజేర్చి పులిచింతాకురసమున 1 దినము మర్దించి పుటంవేసి మృగాంకరసమునందు జెప్పియున్నరీతిని వాలుకాయంత్రమునందు పచనజేసి సాంగశీతలమునదీసి మెత్తగచూర్ణించి కరాటమునందుంచుకొని మృగాంకరసమునందు జెప్పంబడియుండు ప్రమాణానుపానయుక్తముగ సేవించిన క్షయరోగము నివర్తించు.

## శంఖగర్భ పోటలీ రసము.

శ్లో॥ శంఖనాభిర్గవాంక్షీరైః పేషయేన్నిష్కషోడశ। తేనమూషాంప్రకర్త్వాతన్మధ్యేభస్మసూతకం । నిష్కార్ధంగంధకంత్రీణిచూర్ణీకృత్యవినిక్షిపేత్। రుద్ధ్వాతద్వేష్టయేద్వస్త్రైర్మృత్తికాం లేపయేద్బహిః । శోష్యంగజపుటేపశ్చాస్మూషయాసహచూర్ణయేత్ । గుంజైకమనుపానైశ్చక్షయంహంతిమృగాంకవత్। పోటలీశంఖగర్భోయంయోజయేద్వాతపిత్తజిత్ ॥

తా॥ శంఖముయొక్క బొడ్డును 16 నిష్కములుగ్రహించి ఆవుపాలతో నూరి మూతసహితముగ మూసచేసి ఆమూసయందు అర్ధనిష్కము రసభస్మము 3 నిష్కములు శుద్ధిచేసిన గంధకచూర్ణమువైచి దానిపైమూతవేసి శుద్ధవస్త్రమునుజుట్టి దానిపై చీలమన్నుయిచ్చి గజపుటంబిడి సాంగశీతలమునదీసి మూససహితముగనూరి గుంజాప్రమాణము అనుపానయుక్తముగ సేవించిన మృగాంకరసమెటుల క్షయను నివర్తింపంజేయునో అటులె నిదియును సగా వాతము పిత్తము క్షయ వీటిని నివర్తింపంజేయు.

## హేమగర్భ రసము.

శ్లో॥ రసభస్మద్వినిష్కంతునిష్కైకంస్వర్ణభస్మకం। శుద్ధగంధంద్వినిష్కంతుమర్దయేచ్చిత్రకద్రవైః।ద్వియామాంతేవిశోష్యాథతేనపూర్యావరాటికాం । గోక్షీరైష్టంకణంపిష్ట్వాతేనరుధ్వావరాటికాం।వరాటీంమృణ్మయేభాండేరుద్ధ్వాగజపుటేపచేత్। స్వాంగశీతేవిచూర్ణ్యాథపోటలీహేమగర్భకః । మృగాంకవచ్చతుర్గుంజోభక్షితేరాజయక్ష్మనుత్ ॥

తా॥ రసభస్మము 2 నిష్కములు స్వర్ణభస్మము 1 నిష్కము శుద్ధిచేసిన గంధకము 2 నిష్కములు వీటినన్నిటిని చిత్రమూలరసమున 2 యామములుమర్దించి పిదప యెండించి గవ్వయందునిచి మూతవేసి వెలిగారమును ఆవుపాలతో నూరి చీలచేసి భాండమునందునిచి మూకుడుమూసి చీలజేసి గజపుటంబిడి సాంగశీతలమునదీసి దానిని హేమగర్భపోటలీరసమనియెదరు. 4 గుంజములప్రమాణము మృగాంకరసమువలె సేవించిన క్షయనివర్తించు.



## నాగేశ్వర రసము.

శ్లో॥ మృతసూతంమృతంనాగంగంధకంతుత్థటంకణం। ప్రత్యేకంకర్షనిష్కంస్యాన్మృతశుల్బంద్వినిష్కకం । శంఖచూర్ణం ద్వినిష్కం స్యాన్నవనిష్కంవరాటికా । పూరయేత్పూర్వచూర్ణంపుటయేల్లోకనాథవత్। తతశ్చార్కదలద్రావైర్మర్దయేంరుధ్వాపుటేపచేత్ । ఆదాయచూర్ణయేత్ చ్ఛ్లక్ష్ణంతుల్యాం శైర్మరిచైర్యుతం।చూర్ణాచ్చతుర్గుణంగంధమేకీకృత్యవిచూర్ణయేత్ । పంచమాషస్మృతైర్లేహ్యామసాధ్యంరాజయక్ష్మజిత్ ।శోఫోదరాగ్నిగ్రహణీజ్వరంగుల్మాంచనాశయేత్ ॥

తా॥ శుద్ధిచేసినరసభస్మము నాగభస్మము గంధకము తుత్థము వెలిగారము ప్రత్యేక ప్రత్యేకముగ 1½ తులమయెత్తుచేర్చి తామ్రభస్మము 2 నిష్కములు శంఖభస్మము 2 నిష్కములు ఈ 9 నిష్కములు వకటే గవ్వయందుపూరించి లోకనాథరసమునందు జెప్పియుండు పద్ధతిని పుటంబిడి పిదప జిల్లేడుఆకులరసమునందు మర్దించి మరలగవ్వయందునిచి పుటంబిడి సాంగశీతలమునదీసి మెత్తగచూర్ణించి చూర్ణమునకు సమము మిరియాలు దానికి నాలుగింతలు గంధకమువైచి వీటినన్నిటిని నేకముగచేర్చి చూర్ణించి 5 మాషములయెత్తు నేతితో సేవించిన అసాధ్యమగు క్షయ శోఫ ఉదరరోగము అగ్నిమాంద్య గ్రహణి జ్వరము గుల్మము ఇవియన్నియు నివర్తించు.

## కుముదేశ్వర రసము.

శ్లో॥ పారదంశోధితంగంధమభ్రకంచసమంసమం । తదర్ధంగరళం దద్యాత్తదర్ధంచమనశ్శిలాం । సర్వార్ధంమృతలోహంచ ఖల్వమధ్యే వినిక్షిపేత్ । ద్వ్యస్తభానవాదేయా శతావర్యారసేనచ।తతస్సిద్ధోభవత్యేషకుముదేశ్వరసంజ్ఞకః । సితయామరిచేనాథగుంజాద్విత్రిప్రమాణతః । భక్షయేత్ప్రాతరుత్థాయ పూజయిత్వేష్టదేవతాః । యస్మాన్నముగ్రంహంత్యేవవాతపిత్తకఫామయాన్ । జ్వరాదీనఖిలాన్రోగాన్ యథాదైత్యాన్జనార్దనః। సతతాభ్యాసయోగేనవలీపలితనాశనః॥

తా॥ శుద్ధిచేసినరసము గంధకము అభ్రకభస్మము ఇవి 3 ను సమభాగములుగ చేర్చి వీటికిసగము శుద్ధిచేసినయింగిలీకము యింగిలీకమునకుసగము శుద్ధిచేసిన మనశిల

అన్నిటికిసగము లోహభస్మము వీటినన్నిటిని ఖల్వమునందునిచి పిల్లపీచరరసమునందు 14 భావనలుజేసిన సిద్ధమగు. దీనిని 2 లేక 3 గుంజములప్రమాణము శర్కరతో గాని లేక మిరియాలచూర్ణముతో గాని యిష్టదేవతాపూజనుజేసి పిదప ఔషధమునుపుచ్చుకొనిన ఉగ్రమగు క్షయ వాతరోగము పిత్తరోగము కఫరోగము సమస్తజ్వరములు వీటినన్నిటిని వశింపజేయు. మరియు సతతాభ్యాసముజేసిన ముదిమిని వశింపంజేయు.

## స్వయమగ్ని కుమార రసము.

శ్లో॥ శుద్ధసూతంద్విధాగంధంకుర్యాత్ఖల్వేనకజ్జలీం । తయోస్సమంతీ
క్ష్ణచూర్ణం మర్ధయేత్కన్యకాద్రవైః । ద్వియామాంతేకృ
తంగోళంతామ్రపాత్రేవినిక్షిపేత్ । ఆచ్ఛాద్యైరండపత్రేణ
యామార్థేఽత్యుష్ణతాభవేత్ । ధాన్యరాశౌన్యసేత్పశ్చాద
హోరాత్రాత్సముద్ధరేత్ । సంచూర్ణ్యగాలయేద్వస్త్రైస
త్యంవారితరంభవేత్ । భావయేత్కన్యకాద్రావైస్తథా
భృంగజైస్తథా । కాకమాచికురంటోత్థద్రవైర్ముండ్యాపున
ర్నవైః । సహదేవ్యమృతానీలీ నిర్గుండీచిత్రజైస్తథా । సప్త
ధాతుపృథక్ద్రావైర్భావ్యంశోష్యంతధాతపే । సిద్ధయోగో
హ్యయంఖ్యాతః సిద్ధానాంచముఖాగతః।అనుభూతోమయా
సత్యంసర్వరోగగణాపహః । స్వర్ణాదీన్మారయేదేవంచూర్ణీ
కృత్యతులోహవత్ । త్రిఫలామధుసంయుక్తస్సర్వరోగేషు
యోజయేత్ ।త్రికటుత్రిఫలైలాభిర్జాతీఫలలవంగకైః । నవ
భాగోన్మితైరేతైస్సమఃపూర్వరసోభవేత్ । సంచూర్ణ్యలోడ
యేత్క్షౌద్రైర్భక్ష్యంనిష్కద్వయంద్వయే । స్వయమగ్నిరసో
నామ్నాక్షయకాసనికృంతనః॥

తా॥ శుద్ధిచేసినరసము 1 భాగము గంధకము 2 భాగములు వీటినిఖల్వమునందునిచి కజ్జలిచేసి వీటికిసమముగ లోహభస్మముచేర్చి కలబందరసమున 2 యామములుమర్దించి గోళముచేసి తామ్రపాత్రయందునిచి దానిపై ఆముదపు ఆకులచేగప్పి అర్ధయామము యెండయందునిచి పిదప ధాన్యరాశియందు 1 రాత్రి పగలు వునిచి పిదప చూర్ణించి వస్త్రగాలితమొనర్చి కలబందరసము గుంటగలగరాకురసము కాచి ఆకురసము ములుగోరింటఆకురసము బోడతరపాకురసము తెల్లగలిజేరురసము సహ



దేవిరసము తిప్పతీగరసము నీలిఆకురసము వావిలిఆకురసము చిత్రమూలపువేళ్ళరసము ఈరసములచే ప్రత్యేకముగ 7 మార్లు భావనజేసి యెండనుయెండించిన ఔషధము సిద్ధమగు. పిదప శొంఠి పిప్పలి మిరియాలు కరక తాండ్ర వుశిరికలు ఏలకులు జాజికాయ లవంగములు వీటినిసమభాగములుగచూర్ణించి చూర్ణమునకు సమముగ పైజెప్పంబడిన రసమునజేర్చి మరలమర్దించి 2 నిష్కములయెత్తు ఔషధమును తేనెచేర్చి సేవించిన క్షయరోగము కాస ఇవి నివర్తించు.

## నవరత్నరాజ మృగాంక రసము.

శ్లో॥ సూతంగంధకహేమతారరసకంవైక్రాంతకాంతాయసం ।
వంగంనాగపవిప్రవాళవిమలామాణిక్యగారుత్మతం ! తాప్యం
మౌక్తికపుష్యరాగజలజంవైడూర్యకంశుల్బకం । శుక్తిస్తాలక
మభ్రహింగుళశిలాగోమేధనీలంసమం । గోక్షూరైఃఫణివల్లి
సింహవదనాముండికణాచిత్రకైః । రిక్షుచ్ఛన్నరుహాహరప్రియ
జయాద్రాక్షావరాజద్రవైః । కంకోలైర్మదనాగకేసరజలై
ర్భావ్యంపృథక్సప్తధా । భాండేసింధుభృతేమృగాంకవదయం
పాచ్యఃప్రమాగ్నౌదినం । భూయప్రాక్సముదాహృతైర్ద్రవ
వరైస్తంభావయేత్పూర్వవత్పశ్చాత్తుల్యవిభాగశీతలరజఃకస్తూరి
గాభావనా । గోప్యాద్గోప్యతరంరసాయనమిదంశ్రీశంకరేణో
దితం । గుంజాసింధుయుతఃకణా మధుయుతఃశోఫేసపాండ్వా
మయే । వాతవ్యాధిముపద్రవైశ్చసహితంమేహాస్తథావిం
శతిం।సంయోజ్యస్తుహరీతకీగుడయుతోవాతాస్రకేదుర్జయే।
గంభీరేచగుడూచీసత్వచపలాక్షౌద్రైస్తుసంయోజిత।శ్చాధ్మా
నారుచిశూలమాంద్యక సనాపస్మారవాతోదరాన్ । శ్వాసా
స్త్రస్రగ్రహణీంహలీమకమథోసర్వజ్వరాన్నాశయే । ద్ధాతూ
న్పుష్టయతిక్షయంక్షపయతిశ్యామాశతంయౌవనం । ప్రౌఢా
టోపయుతంకరోతిసహసాతారుణ్యగర్వోద్ధితం ॥ సిద్ధోరాజ
మృగాంకఏవజయతిస్వస్యానుపానైర్గదాన్ ॥

తా॥ పాదరసము గంధకము సువర్ణభస్మము కాంతభస్మము కల్కప్పరి వైక్రాంతభస్మము కాంతభస్మము లోహభస్మము వంగభస్మము నాగభస్మము వజ్ర

భస్మము వంగభస్మము విమలాభస్మము మాణిక్యభస్మము మరకతభస్మము సోమ మాక్షికభస్మము మౌక్తికభస్మము పుష్యరాగభస్మము శంఖభస్మము వైడూర్యభస్మము తామ్రభస్మము మత్స్యపుచ్ఛభస్మము తాళకభస్మము అభ్రకభస్మము ఇంగిలీక భస్మము మనశ్శిలభస్మము గోమేధికభస్మము నీలమణిభస్మము వీటినన్నిటిని సమభాగ ములుగజేర్చి పల్లేరు తమలపాకులు అడ్డసరం బోడతరం పిప్పలి చిత్రమూలము చెరుకు తిప్పతీగ బియ్యము గంజాయి ద్రాక్ష శతావరి కంకోలము కస్తూరి నాగకేసరములు వీటిరసములు లేక కషాయములచేత గాని ప్రత్యేకముగ వొక్కొక్కదానియందు యేడేసిమార్లు భావనజేసి ఘుటికజేసి యెండించి వస్త్రమునందుజుట్టి వుప్పుచేనిండింప బడిన భాండమధ్యమునందునిచి క్రమముగ మంద మధ్యమ గాఢాగ్నులచే 1 దినము వండి స్వాంగశీతలమునదీసి మరల పూర్వోక్తములగు రసములచే పూర్వమువలె నేభావన జేసి పిదప పచ్చకర్పూరము కస్తూరి వీటినిసమభాగములుగజేర్చి వీటియందుభావనజేసి మాత్రలుజేసి నీడనుయెండించి కరాటమునందునిచి గుంజాప్రమాణము ఔషధములో గుంజాప్రమాణము సైంధవలవణముచేర్చి సేవించిన వాపు గుంజాప్రమాణము పిప్పలి చూర్ణము తేనెచేర్చి సేవించిన పాండురోగము వాతోపద్రవములు వింశతి మేహ ములు కరకచూర్ణము బెల్లము యీయనుపానమున సేవించిన బస్తిమును వాతరక్తము తిప్పసత్తు పిప్పలిచూర్ణము తేనె వీటితో సేవించిన ఆధ్మానము అరుచి శూల అగ్ని మాంద్యము కాస అపస్మారము వాతోదరము శ్వాస సంగ్రహణి హలీమకము జ్వరము క్షయ ఇవియన్నియు అనుపానభేదములచే సేవించిన నివర్తించుటయేగాక ధాతుపుష్టిని గలుగంజేసి 100 గురు స్త్రీల యొక్క మదమును జయింపంజేయునదిగనుండు. మరియు రాజమృగాంకరసమువలె యీ అనుపానవిశేషములచే సేవించిన సర్వరోగముల నివర్తింపజేయు. ఇదిశంకరునిచే జెప్పంబడిన మిక్కిలి గోప్యతరంబగు నవరత్న రాజమృగాంకరసమని యెఱుంగవలయు.

## హేమగర్భ పోటలీ రసము.

శ్లో॥ సూతాత్పాదప్రమాణేన హేమ్నః పిష్టిం ప్రకల్పయేత్ । తయో
స్సమో గుణో గంధో మర్దయేత్కాంచవారిణా ॥ కృత్వా గో
ళం క్షిపేన్మూషా సంపుటే ముద్రయేత్తతః । పచేద్భూధరయం
త్రేణ వాసరత్రితయం బుధః ॥ తత ఉద్ధృత్య తత్సర్వం దద్యాద్గం
ధం చ తత్సమం । మర్దయేచ్చార్ద్రకరసైశ్చిత్రకస్వరసేన చ॥
మూలపిత్తైర్వరాటాంశ్చ పూరయేత్తేన యుక్తితః । పశ్చాద్దాప
ధాతుకార్యాదష్టమాంశేన టంకణం ॥ టంకణార్థం విమందత్వా



పిష్ట్వా సేహుండదుగ్ధకైః । ముద్రయేత్తేన కల్కేన వరాటానాం
ముఖానిచ ॥ భాండే చూర్ణవిలిప్తే చ ధృత్వా ముద్రాం ప్రదాప
యేత్ । గర్తే హస్తోన్మితే ధృత్వా పుటేద్గజపుటేన చ ॥ స్వాంగ
శీతం రసం జ్ఞాత్వా ప్రదద్యాల్లోకనాథవత్ । పథ్యం మృగాంక
వద్దేయం త్రిదినం లవణం త్యజేత్ ॥ యదా చ్ఛర్దిర్భవేత్తస్య
దద్యాచ్ఛిన్నాశృతం తథా । మధుయుక్తం తథా శ్లేష్మకోపే
దద్యాద్గుడార్ద్రకం ॥ విరేకే భగ్జతాథంగాప్రదేయా దధిసం
యుతా । జయేత్కాసం క్షయం శ్వాసం గ్రహణీమరుచిం తథా।
అగ్నిం చ కురుతే దీప్తం కఫవాతాంనియచ్ఛతి । హేమగర్భపటో
జ్ఞేయో రసః పోటలికాభిధః॥

తా॥ శుద్ధరసము 1భాగము సువర్ణభస్మము 1 భాగము గంధకము ½ భాగము వీటినిసేకముగచేర్చి మందారపుష్పరసముచే నూరి గుటికచేసి మూషయందునిచి మూత మూసి చీలచేసి భూధరయంత్రమున 3 దినములువండి స్వాంగశీతలమునదీసి దానికిసమ ముగ శుద్ధిజేసిన గంధకమును జేర్చి ప్రత్యేకముగ అల్లపురసము చిత్రమూలరసము వీటి యందు మర్దించి గవ్వలయందునిచి ఈ ఔషధమునకు 8 భాగములు టంకణము టంకణ మునకు సగము నాభిచేర్చి జెముడుపాలచే నూరి నాగవ్వలకు చీలజేసి నాగవ్వలను భాండమునందునిచి బాగుగ చీలజేసి గజములోతు పల్లమునందు యేరుపిడకలచే గజ పుటంబిడి స్వాంగశీతలమునదీసి లోకనాథరసమువలె అనుపానయుక్తముగ నివ్వ వలయు. పథ్యము మృగాంకరసములో జెప్పియుండు రీతిగనుండుటయేగాక 3 దిన ములు లవణవర్జితముగనుండవలయు. వమనమగువానికి తిప్పతీగ కషాయమున తేనె చేర్చియు శ్లేష్మప్రకోపమునకు బెల్లము అల్లము చేర్చియు విరేచనమగువానికిని గంజా యాకు పెరుగుచేర్చి యివ్వవలయు. మరియు కాస క్షయ శ్వాస గ్రహణి అరుచి కఫము వాంతి వీటిని నశింపంజేయుటయేగాక అగ్నిదీప్తినిసగా గలుగంజేయు.

## సర్వక్షయలకు కాంతవల్లభ రసము.

శ్లో॥ కాంతం షోడశభాగం చ చతుర్దశ మయోరజః । కిట్టం ద్వాదశకం
చైవ దశభాగం తు టంకణం ॥ మనశ్శిలాష్టభాగం చ షడ్భాగం చ
శిలాజితు । సర్వేణ చ సమం సూతం గంధకం చాపి తత్సమమ్ ।
అర్ధ్రముహోదరేస్యస్యవాలుకాయంత్రకే క్షిపేత్ । పాచయే

త్సప్తరాత్రంతు సంగ్రాహ్యం సూక్ష్మచూర్ణితం ॥ సేవితం
మధునాయుక్తం నిష్కార్ధేన సమన్వితం । పాండురోగక్షయం
గుల్మగ్రహణీరోగనాశనం॥ కాసంశ్వాసంజ్వరంచచ్ఛర్దిం ప్లీహో
దరమరోచకమ్॥ మందాగ్నింకుష్ఠరోగంచ మూలరోగంభగం
దరం ॥ వాతశూలహరంవృష్యమత్యంతమతిదీపనమ్ ॥ తుష్టి
పుష్టికరం కాంతివర్ధనం బలవర్ధనం ॥ కాంతవల్లభనామ్నాయం
విష్ణునానిర్మితంపురా। సర్వపాండుక్షయంచైవలోకస్యారోగ్య
కారణమ్॥

తా॥ కాంతభస్మము 16 భాగములు ఉక్కుభస్మము 14 భాగములు మండూ
రము 12 భాగములు పేల్చినవెలిగారము 10 భాగములు మణిశిల 8 భాగములు
శద్ధ్యాగశిలాజితు 6 భాగములు పాదరసము 66 భాగములు గంధకము 66 భాగములు
వీటినన్నిటిని శుద్ధిచేసి ఖల్వమునందునిచి నిమ్మపండ్లరసముతో మర్దించి అద్దమూష
యందుగాని లేక గాజుకుప్పెయందుగాని నైచి వాలుకాయంత్రమునందు సప్తరాత్రములు
వండి స్వాంగశీతలమునదీసి ఖల్వమునందు చూర్ణించి అర్ధనిష్కమువంతున తేనె అను
పానముతో 2 కాలములయందు సేవించిన పాండువు క్షయ గుల్మ గ్రహణి కాస శ్వాస
జ్వరము వాంతులు ప్లీహోదరములు అరుచి అగ్నిమాంద్యము కుష్ఠువు మూలవ్యాధి
భగందరము వాతశూల వీటినిహరించుటయేగాక మిగులవీర్యము అగ్నిదీపనము మనస్సం
తోషము శరీరపుష్టి కాంతి బలము వీటిని గలుగంజేయు. ఈరసము విష్ణుమూర్తిచే
జెప్పంబడిన కాంతవల్లభరసమనంబడు.

## లోకనాథ రసము.

శ్లో॥ శుద్ధోబుభుక్షితసూతో భాగద్వయమితో భవేత్। తథాగంధ
స్యభాగౌద్వౌకుర్యాత్కజ్జలికాంతయోః ॥ సూతాచ్చతుర్గుణే
ష్వేవకపర్దేషువినిక్షిపేత్। భాగైకంటంకణందత్వాగోక్షీరేణ
విమర్దయేత్ ॥ తథాశంఖస్యఖండానాం భాగానష్టౌప్రకల్ప
యేత్ । క్షిపేత్సర్వంపుటస్యాంత శ్చూర్ణలిప్తశరావయోః ॥
గర్తేహస్తోన్మితేధృత్వాపచేద్గజపుటేనచ । స్వాంగశీతంసముద్ధృ
త్యపిష్ట్వాతత్సర్వమేకతః ॥ షడ్గుంజాసమ్మితంచూర్ణ మేకోన
త్రింశదూషణైః । ఘృతేనవాతజేదద్యా న్నవనీతేనపిత్తజే ॥



క్షౌద్రేణశ్లేష్మజేదద్యా దతీసారేక్షయేతథా। అరుచౌగ్రహణీ
రోగేకార్శ్యేమందానలేతథా ॥ కాసేశ్వాసేషుగుల్మేషులోక
నాథోరసోహితః। తస్యోపరిఘృతాన్నంచభుంజీతకబళత్రయం॥
మంచేక్షణైకముత్తానశ్శయీతానుపధానకే । అనమ్లమన్నం
సఘృతం భుంజీతమధురందధి ॥ ప్రాయేణజాంగలంమాంసం
ప్రదేయంఘృతపాచితం । సుముగ్ధభక్తందద్యాచ్చ జాతేగ్ని
సాంధ్యభోజనే ॥ సఘృతాన్ముద్గవటకాన్వ్యంజనేష్వేవచార
యేత్ ।తిలామలకకల్కేనస్నాపయేత్సర్పిషాధవా । అభ్యం
జయేత్సర్పిషాచస్నానంకోష్ణోదకేనచ । క్వచిత్తైలంసగృహ్ణీ
యాన్నబిల్వంకారవేల్లకం ॥ వార్తాకంశఫరీంచించాం త్యజే
ద్వ్యాయామమైథునం । మద్యంసంధానకంహింగుశుంఠీమా
షాన్మసూరకాన్ ॥ కూశ్మాండరాజికాంకాపం కాజికంచైవ
వర్జయేత్ । త్యజేత్సుక్తమనిద్రాంచకాంస్యపాత్రేచభోజనం॥
కకారాదియుతంసర్వం త్యజేచ్చాకఫలాదికం । పథ్యోయం
లోకనాథస్తుశుభనక్షత్రవాసరే । పూర్ణేతిథౌశుక్లపక్షేజాతే
చంద్రబలేతథా । పూజయిత్వాలోకనాథంకుమారీంభోజయే
త్తతః ॥ దానందద్యాత్ ద్విఘటికా మధ్యేగ్రాహ్యోరసో
త్తమః । రసాస్సంజాయతేతాపస్తదా శర్కరయాయుతమ్ ।
సత్వంగుడూచ్యాగృహ్ణీయా ద్వంశరోచనయాయుతమ్ ।
ఖర్జూరందాడిమంద్రాక్షామిక్షుఖండానిచారయేత్॥ అరుచౌ
నిస్తుషంధాన్యంఘృతభృష్టంసశర్కరమ్ ॥ దద్యాత్తథాజ్వరే
ధాన్యంగుడూచీక్వాథమాహరేత్। ఉశీరవాసకక్వాథందద్యా
త్సమధుశర్కరమ్ । రక్తపిత్తేకఫేశ్వాసేకాసేచసర్వసంక్షయే।
అగ్నిభృష్టజయాచూర్ణంమధునానిశిదీయతే । నిద్రానాశేతి
సారేచ గ్రహణ్యాంమందపావకే । సౌవర్చలాభయాకృష్ణా
చూర్ణముష్ణజలైఃపిబేత్ । శూలేజీర్ణేతథాకృష్ణామధుయుక్తా
జ్వరేహితా । ప్లీహోదరేవాతరక్తే ఛర్ద్యాంచైవగుదాం
కురే । నాసికాదిషురక్తేషు రసదాడిమపుష్పజమ్ । దూర్వా

యాన్సర్వసంసన్యేప్రపద్యాచ్ఛర్కరాయుతమ్ । కోలమజ్జాకణాబ్దా పక్షభస్మసశర్కరమ్ । మధునాలేహయేచ్ఛర్దిహిక్కాకోపస్యశాంతయే । విధికేవప్రయోజ్యస్తు సర్వస్మిన్ పోటలీరసే । మృగాంకే హేమగర్భేచ మౌక్తికాఖ్యేరసేషుచ । ఇత్యయంలోకనాథోక్తోరసస్సర్వరుజోజయేత్ ॥

తా॥ మిక్కిలి శుద్ధమగుపాదరసము 2 భాగములు మిక్కిలి శుద్ధమగు గంధకము 2 భాగములు వీటిని కజ్జలిజేసి రసమునకు 4 భాగములుగల గవ్వలయందునించి టంకణము 1 భాగము ఆవుపాలతోనూరి చీలజేసి శరావమునందునించి 8 భాగములు శంఖఖండములను మరియొక శరావమునందునించి చీలజేసి యీ 2 శరావములను హస్తోన్మిత ప్రమాణముగల పల్లమునందు గజపుటంబిడి స్వాంగశీతలమువదీసి యీ 2 శరావములయందుండు ఔషధములను నేకముగజేర్చి చూర్ణించిన లోకనాథరసమని బరగు. ఆరుగుంజలు ప్రమాణ ఔషధమునందు 29 మిరియాలచూర్ణమును కలిపి సేవించిన వాతరోగము నెయ్యితో సేవించిన పిత్తరోగము తేనెతో సేవించిన శ్లేష్మరోగము అతిసారము క్షయ అరుచి గ్రహణి అగ్నిమాంద్యము దగ్గు ఉబ్బసము గుల్మము ఇవియన్నియు నశించును. ఔషధమును సేవించినతోడనే ఘృతసహితముగ 3 కవళముల అన్నముభుజించి మంచమునందు తలకుయెత్తులేక సాధారణముగవెల్లికిల క్షణమాత్రము శయనించి పిదప పులుసునువర్జించి ఘృతసహితమగు అన్నముతియ్యని పెరుగు ఘృతపక్వమగు జాంగలమాంసము అగ్నిదీప్తిగలిగియుండిన రాత్రులయందు పాలన్నము ఘృతసహితముగనుండు పెసలవుంటలు ఘృతపక్వములగు వ్యంజనములు ఇవి యివ్వందగిన పథ్యములు.

తిలలు వుశిరిక వీటినినూరి కల్కముజేసి వీటిచేనైనను లేక ఘృతముచేనైనను అభ్యంజనస్నానము ఉష్ణోదకముచే జేయవలయును. నూనె బిల్వఫలము కాకరకాయలు మత్స్యములు వంకాయలు చింతపులుసు మినుములతినుకట మైథునము మద్యపానము తక్కలయునందు భక్షించుమూలము యింగువ శొంఠి మినుములు చిరుశనగలు గుమ్మిడికాయ ఆవాలు గంజి మిక్కిలినిద్ర కంచుపాత్రయందు భోజనము కంద మొదలగు కకారాది పదవాచ్యశాకఫలములు వీటిని యివ్వరాదు. మరియు తిథివారనక్షత్రతారాబల చంద్రయుక్త శుక్లపక్షతిథియందు యీలోకనాథరసమునుపూజించి కన్యకకు అన్నంబిడి బ్రాహ్మణులకు యథాశక్తిగదానంబొసంగి తోడనే ఔషధమును పుచ్చుకొనవలయును. ఔషధసేవనవలన తాపము జనించెనేని శర్కర తిప్పసత్తు తవక్షీరి ఖర్జూరము దాడిమఫలము ద్రాక్ష చెరుకుబిళ్లలు వీటిని భక్షించవలయును. మరియు



అరుచిరోగమునందు పొట్టుతీసిన ధనియాలను నేతితో వేయించి చూర్ణించి శర్కరచేర్చి యివ్వవలయును. మరియు జ్వరమునందు ధనియాలు తిప్పతీగ వీటికషాయము నివ్వవలయును. రక్తపిత్తము కఫము శ్వాస కాస స్వరక్షయము వీటియందు వట్టివేరు అడ్డసరపాకుకషాయమున తేనె శర్కరచేర్చి యివ్వవలయును. నిద్రనాశము అతిసారము అగ్నిమాంద్యము వీటియందు వేయించిన కరక్కాయచూర్ణమున తేనె శర్కరచేర్చి రాత్రియందివ్వవలయును. శూల అజీర్ణము వీటియందు సౌవర్చలవణము కరక్కాయ పిప్పళ్ళు వీటినివేయించి చూర్ణించి ఉష్ణోదకముతో నివ్వవలయు జ్వరమునందు పిప్పలిచూర్ణము తేనెచేర్చి యివ్వవలయు ప్లీహము వుదరము వాతరక్తము ఛర్ది మూలవ్యాధి ముక్కుయందురక్తము స్రవించడము వీటియందు దాడిమపుష్పరసమున ఔషధమునుజేర్చి యివ్వవలయును. మరియు నాసారక్తమునందు గరికరసమున శర్కర ఔషధము వీటినిజేర్చి నస్యముజేయవలయును. వాంతి హిక్క వీటియందు రేగులవిత్తుయందుండు పప్పుచూర్ణము పిప్పలిచూర్ణము నెమలియీకభస్మము వీటిని తేనె శర్కరజేర్చి యివ్వవలయును. ఇటులనే సమస్తపోటలీ రసములయందును రాజమృగాంకరసమునందును హేమగర్భరసమునందు మౌక్తిక రసమునందును అనుపాన పథ్యాపథ్యములని యెరుంగవలయును. (ఇదియు లోకనాథునిచే జెప్పంబడిన వుత్తమరసంబని యెరుంగవలయును.)

## సర్వరోగములకు పూర్ణచంద్రోదయరసము.

శ్లో॥ పలంమృదుస్స్వర్ణదళంరసేన్ద్రాత్ పలాష్టకంషోడశగంధకస్య । శోణైశ్చకార్పాసభవప్రసూనైః ర్దినంవిమర్ద్యాథకుమారికాద్భిః । తత్కాచకుమ్భేనిహితంసుగాఢే మృత్కర్పటైస్సప్తదినత్రయంచ । పచేత్క్రమాగ్నౌసికతాఖ్యయంత్రే తతోరజఃపల్లవరాగరమ్యః । విగృహ్యచైతస్యపలంపలానిచత్వారి కర్పూరరజస్తథైవ । జాజీఫలంపూషణమింద్రపుష్పం కస్తూరికాయామిహశాణమేకం । చంద్రోదయోయంకథితశ్చమాషో భుక్తోహినవల్లీదళమధ్యవర్తీ । మదోద్ధతానాం ప్రమదాశతానాం గర్వాదికత్వంశ్లథయత్యకాండే । ధృతంఘనీభూతమతీవదుగ్ధంమృదూనిమాంసానిసమండకాని । పిష్టానిఖాద్యాని పయాంసివేగా దానందదాయీన్యపరాణిచాత్ర । వలీపలితనాశనస్తనుభృతాంవయఃస్తంభనస్సమస్తగదఖండనఃప్రచుర

రోగపంచాననః । గృహీసరసరాడయంభవతియస్యచంద్రో
దయస్సపంచశరదర్పితోమృగదృశాంకథంవల్లభః ॥

తా॥ శుద్ధిచేసిన అభ్రకంజిరేకు 1 పలము శుద్ధిచేసినరసము 8 పలాలు శుద్ధిచేసిన గంధకము 16 పలాలు వీటిని ఖల్వమునందునిచి యెఱ్ఱప త్తిపువ్వులరసముచే 1 దినము మర్దించి పిదప కలబందరసముచే మర్దించి మరల రావిచిగుళ్ళరసముచే 1 యామము మర్దించి గాజుకుప్పెయందునిచి మూతవైచి కుప్పెకుబాగుగ వస్త్రమును జుట్టి దానిపై చీలజేసియెండించి సుముహూర్తమునందు సికతాయంత్రమున దీప్తాగ్ని కమలాగ్ని గాఢాగ్ని యిటుల 3 దినములువండి సాంగశీతలముసదీసిన నది చిగురుటాకుల వలె యెఱ్ఱగనుండు. దానిని గ్రహించి పచ్చకర్పూరము 4 పలములుచేర్చి పిదప జాజికాయ శొంఠి పిప్పళ్లు మిరియాలు లవంగములు కస్తూరి వీటిని ప్రత్యేకముగ 1 శాణ ప్రమాణముచేర్చి చూర్ణముచేసి వీటినన్నిటిని సేకముగకలిపి మాషమాత్రము తమలపాకుతో సేవించిన సర్వరోగములు నివర్తించు.

పిప్పల్యాది రసాయనము.

శ్లో॥ పిప్పల్యాదశపట్పలంమరీచకంభార్గీవిడంగాహ్వయం ।
విశ్వాజాజీచతుష్పలంపహానకంభృంగీరజశ్చవ్యకమ్ ।
లోహగ్రంథిపలద్వయంసితపలంచాష్టౌమధుప్రస్థకౌ ।
ద్వాపర్యంపరియోజ్యధాన్యపుటకేపక్షుస్థితంసేవయేత్ ।
కాసశ్వాసౌచమందాగ్నింక్షయంపాండుమరోచకమ్ ।
హన్యాద్దుస్వప్నవిషమంపిప్పల్యాదిరసాయనమ్ ॥

తా॥ పిప్పళ్లు 16 పలములు మిరియాలు 4 పలములు భారంగి 4 పలములు వాయువిళంగాలు 4 పలములు శొంఠి 4 పలములు జాజికాయ 4 పలములు చిత్రమూలము 2 పలములు గుంటగలగరాకుచూర్ణము 2 పలములు పసపు 2 పలములు చవ్యము 2 పలములు మోడి 2 పలములు లోహము 2 పలములు శర్కర 8 పలములు తేనె 2 ప్రస్థములు వీటినన్నిటిని రసాయనపాకముగవండి ధాన్యపుటమిడి సేవించిన కాస శ్వాస అగ్నిమాంద్యము క్షయ పాండువు అరుచి దుస్వప్నములు విషము వీటిని నశింపజేయును.

హస్తికర్ణీ రసాయనము.

శ్లో॥ హస్తికర్ణ్యాస్సమూలాయాః పలానాం ద్విశతంభవేత్ । ఛేద
యిత్వా తతస్సమ్యక్ ద్రోణేపక్త్వార నాళకే । అష్టభాగావ
శేషేతు దధిదుగ్ధం సమంక్షిపేత్ । ద్విప్రస్థం శర్కరాచైవ



తంతునామ విశేషతః । చతుఃప్రస్థం ఘృతంచైవ షడ్భాగం
కల్కమేవచ ॥ త్రికటు త్రిఫలాచైవ చాతుర్జాత ముశీరకమ్ ।
అశ్వగంధా విడంగాని తృటి ముస్తంచవాలుకమ్ ॥ రోహిణీ
మధుకం కుంభీ గోపికా చైవధాన్యకం । సర్వంతు మిశ్రితం
చూర్ణం ప్రాతస్సేవేత మండలమ్ ॥ పురాణ జ్వరరోగఘ్న
మరుచిం దేహపుష్టిదం । శిరోరుజం క్షయంరోగం ముఖం
రోగం గళేతథా ॥ స్ఖాలిత్యం సూతికారోగం నష్టస్వప్నంచ
నాశయేత్ । హస్తికర్ణీ మహాలేహ్య మశ్వినీ దేవనిర్మితమ్ ॥

తా॥ బలరక్కసిగడ్డ 200 పలములు తరిగి యిద్దుముకలితో అష్టభాగావశేషముగ కషాయముకాచి వడియగట్టి ఆవుపాలు 1 ప్రస్థము పెరుగు 1 ప్రస్థము చక్కెర 1 వీస నెయ్యి 4 ప్రస్థములు వీటినన్నిటిని ఆకషాయమునందువైచి కాచి శొంఠి పిప్పలి మిరియాలు కరక తాడి పుశిరికెలు చాతుర్జాతములు కురివేరు పెన్నేరుగడ్డ వాయువిడంగములు సన్నయాలకలు తుంగముస్తలు నూగుదోసవేళ్లు కటుకరోహిణి అతిమధురము తెగడ గూడపాలవేళ్లు ధనియాలు వీటిని సమముగచూర్ణించి నేతికి 6 వభాగము చేర్చి లేహ్యపాకముగవండి సాంగశీతలమునదీసి ధాన్యపుటమిడి వకమండలము ప్రాతఃకాలమునందుసేవించిన పురాణజ్వరము అరుచి తలనొప్పి క్షయ ముఖరోగము గళరోగము స్ఖలనము సూతికారోగము నిద్రలేకయుండుట వీటిని నశింపజేయుటయే గాక దేహపుష్టిని నగాగలుగంజేయు. ఇది అశ్వనీదేవతలచే నిర్మింపబడిన హస్తికర్ణీ రసాయనమని యెఱుంగవలయు.

అశ్వగంధ రసాయనము.

శ్లో॥ పలంవింశ త్యశ్వగంధాం సూక్ష్మచూర్ణంతు కారయేత్ ।
ద్రోణద్వయంగవాంక్షీరం గోఘృతంప్రస్థమాత్రకమ్ ॥ సర్వ
మేకీ కృతంపాత్రే శనైర్మృద్వగ్ని నాపచేత్ । చిక్కణంపక్వ
మాయాతి సితాదశ ఫలంతథా ॥ చాతుర్జాతక ధాన్యాకం
ద్రాక్షాఖర్జూరచందనమ్ । జాతీఫలంశఠిగ్రంథి స్తుగాక్షీరీకటు
త్రయమ్ ॥ హ్రీబేరం దేవకుసుమం గ్రంథికంచ సచిత్రకం ।
ప్రత్యేకం కర్షమాత్రంతు ఘృతార్ధం మాక్షికంక్షిపేత్ ॥ శీతీ
భూతం నిఖాతవ్యం ధాన్యేపక్షం త్రిధైవచ ॥ సాయంప్రాతశ్చ

సేవేత జ్ఞాత్వాచాగ్ని బలంనరః । షడ్విధాంశ్చ క్షయాన్హంతి తథైకాదశ రూపిణః । రక్తపిత్తం చామ్లపిత్తం కామిలాం పాండుతామపి । అస్థిజ్వరం పురాణంచ నాశయే న్నాత్ర సంశయః ॥ అగ్నిదీప్తి కరంచైవ తేజోబల వివర్ధనం । గర్భిణీ వృద్ధబాలానాం సౌకుమార్యం ప్రశస్యతే ॥ కృశానో ర్బృంహణంబల్యం క్షీణవీర్య ప్రవర్ధనమ్ । భాషితం కామ దేవేన హ్యశ్వగంధారసాయనమ్ ॥

తా॥ పెన్నేరుగడ్డలు 20 పలములు మెత్తగచూర్ణించి 2 ద్రోణముల ఆవుపాలు ఆవునెయ్యి 1, ప్రస్థము వీటిని వకపాత్రయందునిచి అందుపైచూర్ణమును వైచి మృద్వగ్నిచే చిక్కనగువరకువండి 10 పలముల చక్కెరవైచి పక్వమగువరకు కాచి అందు లవంగపట్ట లవంగపత్రి నాగకేసరములు యాలకులు ధనియాలు ద్రాక్ష ఖర్జూరము చందనము జాజికాయ కచ్చూరములు గ్రంధితగరము తవక్షీరి త్రికటుకములు కురువేరు లవంగములు మేడి చవ్యము చిత్రమూలము వీటినిసమముగ కర్ష ప్రమాణములుగ గ్రహించిచూర్ణించిచేర్చి పక్వముగవండి ½ ప్రస్థము తేనెచేర్చి కలిపి సాంగశీతలమునదీసి 15 దినములు ధాన్యపుటమిడి ప్రాతస్సాయంకాలములయందు సేవించిన యేకాదశరూపములుగల షడ్విధక్షయలు రక్తపిత్తము ఆమ్లపిత్తము కామిల పాండువు అస్థిగతజ్వరము పురాణజ్వరము వీటిని నశింపజేయుటయేగాక అగ్నిదీప్తి తేజస్సు బలము గర్భిణి వృద్ధబాలురు వీరలకు సుకుమారత్వము అగ్నిపుష్టి క్షీణవీర్యవృద్ధి వీటిని గలుగజేయు. నిది కామదేవునిచే జెప్పంబడిన అశ్వగంధరసాయనమని యెరుంగవలయు.

## క్షయలకు తాళకసిందూరము.

శ్లో॥ శుద్ధతాళకచూర్ణంచ శిలాచూర్ణంసమంసమం । రక్తాకార్పాస సారేణ మర్దయిత్వా దినత్రయమ్ ॥ మూషాయాం నిక్షిపే త్సర్వం సప్తవారం పుటంభవేత్ । సిందూరం హరితాళస్య చేంద్రిగోప ప్రభంభవేత్ ॥ ఏతత్సర్వం సమాలోడ్య నానా రోగేషు యోజయేత్ । పత్రవల్లీ రసైర్యుక్తం శ్లేష్మక్షయ వినాశకమ్ । గోక్షురస్యరసైర్యుక్తం రక్తక్షయవినాశకమ్ । నారికేళ సమాయుక్తం వాతశ్లేష్మ క్షయాపహమ్ ॥ హరీతకీ చూర్ణయోగే శ్వాసక్షయవినాశకమ్ । పిప్పలీచూర్ణయోగేన



కాసక్షయవినాశకమ్ ॥ సితయా మధునాయుక్తం పిత్తక్షయ వినాశకమ్ । నిర్గుండీచూర్ణసంయుక్తం కఫస్వరవినాశకమ్ ॥ నవనీతేన సంయుక్తం హిక్కాఛర్ది నివారణం । మంజరీ సార సంయుక్తం చాతుర్థిక జ్వరాపహమ్ ॥ తథార్జునత్వక్చూర్ణేన శుక్ల మేహవినాశకమ్ । కార్పాసబీజచూర్ణేన బహుమూత్రం వినశ్యతి॥ శంఖచూర్ణేచసంయుక్తం క్రిమికుష్ఠవినాశకమ్ । అపా మార్గస్యసారేణగుదరోగంవినశ్యతి॥ వృశ్చికాళ్యారసైర్యుక్తం మేహకృచ్ఛ్ర వినాశకమ్ । ధూపచూర్ణేనసంయుక్తం గ్రహణీ దోషనాశకం॥ దాడిమీకుసుమసారేణ హిక్కాగ్రహణినాశకం। ఏతత్సమ్యానితంచూర్ణం మయాపూర్వంచభాషితమ్ । తాళ సిందూరకంనామ్నా సర్వరోగ హరంపరమ్ ॥

తా॥ శుద్ధిచేసినతాళకచూర్ణము శిలాజిత్తుచూర్ణము వీటినిసమముగఖల్వము నందునిచి యెర్రపత్తిఆకురసముచే 3 దినములుమర్దించి మూషయందునిచి 7 మార్లు పుటంబిడిన హరితాళకసిందూరము యింద్రగోపసమగు కాంతిగలదగు దానిని కలిపి సర్వరోగములకు ప్రయోగించవలయు. అదెటులనిన పత్రవల్లీరసముచే పుచ్చుకొనిన శ్లేష్మక్షయ పల్లేరువేళ్లరసముచే పుచ్చుకొనిన రక్తక్షయ నారికేళోదకముచే పుచ్చుకొనిన వాతశ్లేష్మక్షయ కరక్కాయచూర్ణముతో పుచ్చుకొనిన శ్వాసక్షయ పిప్పలి చూర్ణముతో పుచ్చుకొనిన కాసక్షయ చక్కెర తేనె వీటితో పుచ్చుకొనిన పిత్తక్షయ వావిలిచూర్ణముతో పుచ్చుకొనిన కఫజస్వరనాశము వెన్నతోపుచ్చుకొనిన యెక్కిళ్లు వాంతి మంజరీసారముతో పుచ్చుకొనిన చాతుర్థికజ్వరము మద్దిపట్టచూర్ణముతోపుచ్చుకొనిన శుక్లమేహము ప్రత్తివిత్తులుచూర్ణముతోసేవించిన బహుమూత్రరోగము శంఖ చూర్ణముతో పుచ్చుకొనిన క్రిమి కుష్ఠువు ఉత్తరేణుఆకురసముచే పుచ్చుకొనిన గుద రోగము తేలుమణిచెట్టుఆకురసముతోపుచ్చుకొనిన మేహకృచ్ఛ్రము ధూపచూర్ణముతో పుచ్చుకొనిన గ్రహణీదోషము దాడింబపువ్వులరసముతో పుచ్చుకొనిన హిక్కా గ్రహణి యివి నివర్తించు. ఇటుల అనుపానయుక్తముగ సేవించిన సర్వరోగములు నివర్తించునని యెరుంగవలయు.

## క్షయలకు వరాళాది లేహ్యము.

శ్లో॥ వరాళంవింశతిపలం త్వంచకోలంచతత్సమమ్ । మరిచంవింశతి పలంజ్యోతిష్మత్యాశ్చతుష్పలమ్ । చతుష్షష్టిపలంతేషాంచతు

ద్రోణేడలేపచేత్ । చతుర్భాగావశేషేస్మిన్కషాయేవస్త్రి
ఘాలితే । గుడస్య వింశతిఃపంచ శనైర్మృద్వగ్నినాపచేత్ ।
సమ్యక్పాకేన సంజాతే శృంగ్యాదీన్ప్రతివాపయేత్ । మధు
ప్రస్థంసమాలోడ్య ధాన్యమధ్యేనిధాపయేత్ । ఏతత్ప్రాశన
మాత్రేన కాసశ్వాసాన్ జయేన్నరః । క్షయంక్షయ కృతా
న్వ్యాధీన్ జ్వరంభూతగ్రహాంతథా । అర్ధమాసప్రయోగేణ
రాజయక్ష్మప్రధావతి । ఉదరాగ్నిరయంతేనబడబాగ్నిసమో
భవేత్ । మాంగల్యంబల్యమాయుష్యంసప్తధాతుబలప్రదం॥

తా॥ లవంగములు 20 పలములు పంచకోలములు 20 పలములు మిరియాలు 20 పలములు జ్యోతిష్మతివిత్తులు 4 పలములు వీటినన్నియు 4 ద్రోణములనీళ్ళయందు నిచి నాలవపాలు మిగులునటులకాచి వడియగట్టి అందు 25 పలములు పాతబెల్లముకలిపి మరల వడియకట్టి మృద్వగ్నిచే మెల్లగ లేహ్యపాకముగవండి శృంగ్యాది చూర్ణమును గలిపి ఆలేహ్యము చల్లారినపిదప తేనె 1 ప్రస్థము గలిపి ధాన్యపుటంబిడి పిదప 2 కాలముల సేవించిన కాస శ్వాస క్షయాక్షయకృతవ్యాధులు జ్వరము భూత గ్రహములు అర్ధమాసము సేవించిన రాజయక్ష్మరోగము వుదరము అగ్నిమాంద్యము వీటిని నశింపం జేయుటయేగాక మంగళము బలము ఆయుష్యము సప్తధాతువులకు బలము వీటిని గలుగంజేయు.

## క్షయలకు క్షుద్రాహరీతకీలేహ్యము.

శ్లో॥ క్షుద్రాపాఠామృతావాసాదశమూలంచచిత్రకమ్ । కాసమర్ద్దా
బల్తైరండో బలాహ్వాతి బలాతథా । నిర్గుండీ నైజయంతీచ
భార్జ్గీనాగర చవ్యకమ్ । ఏతేషాంచ సమాదాయ పంచవింశ
త్పలంపృథక్ । చతుర్ద్రోణే జలేక్షిప్త్వా పచేదష్టావశేషితే ।
హరీతకీ సహస్రంతు గోమూత్రే పాచ్యజర్ఝరమ్ । గుడస్యచ
తులంచైవ శోధయిత్వాక్షిపేత్తథా । నిర్గుండీ భృంగరాజశ్చ
హరిద్రార్ద్రికమేవచ । ధాత్రీవాసా మృతాబ్రాహ్మీ క్షుద్రా
ర్కశ్చపునర్నవా । పృథగ్వాఅష్టకంచైవ తథాతైలంఘృతం
తథా । శనైర్మృద్వగ్నినాసమ్యగ్విపచే స్మతిమాన్భిషక్ ।
ఏలా త్వక్పత్రకంచైవ లవంగం మరిచంఘనా । విడంగమజ



మోదాచ జీరక ద్వయనాగరమ్ । చిత్రకం హింగుహస్తాంచ
త్రిఫలా లవణత్రయం । చవ్యం కర్కటశృంగీచ భార్జ్గీపుష్క
రకంవచా । ఏకైకంద్విపలంచూర్ణంభూపతింతత్సమంతథా ।
సువారేసు దినేచైవ పక్వంసమ్యక్ప్రదాపయేత్ । మధున
శ్చాష్టకందద్యాత్ స్నిగ్ధభాండేనిధాపయేత్ । శంఖదుందుభి
నాదాద్యైర్బ్రాహ్మణైః స్వస్తివాచనమ్ । దేవబ్రాహ్మణ
వైద్యాంశ్చ పూజయిత్వాయథాక్రమమ్ । ధాన్యరాశౌనిధా
తవ్యం మాసంవాప క్షమేవవా । ప్రాయశ్చిత్తం బలింతద్వా
త్ప్రాశితఃప్రాతస్తుసేవనాత్ । ఊర్ధ్వశ్వాసంకాసరోగం హృద్రో
గంచ బలక్షయమ్ । క్షయాన్ద్వాదశ రోగాంశ్చ సర్వవ్యాధీ
న్నిబర్హయేత్ । నాసాది ముఖరోగంచ గుల్మప్లీహా మహో
దరమ్ । పాండుంశోఫం క్రిమించర్దిం హిక్కారోగం స్వర
క్షయమ్ । మందాగ్నింవాతతిమిరం పంక్తిశూలంగళగ్రహం ।
అర్శాంస్యష్టప్రకారాణి భగందర మరోచకమ్ । క్షుద్రాహరీ
తకీలేహ్యం చంద్రవాక్చస్ద్రిభాషితమ్ ॥

తా॥ వాకుడువేళ్ళు పిపబొద్దివేళ్ళు తిప్పతీగ అడ్డసరము దశమూలములు చిత్రమూలము కశివిందవేళ్లు చిటిముటివేళ్లు ఆముదపువేళ్లు జిబిలికవేళ్లు ముత్తవపులగవేళ్లు వావిలివేళ్లు తక్కాలివేళ్లు గంటుభారంగి చవ్యము శొంఠి వీటినన్నియు వొకటొకటి 25 పలములుచేర్చి నలగదంచి అందు 4 ద్రోణములనీళ్ళుపోసి 8వ పాలు మిగులు నటులకాచి పాతబెల్లము 1 తులము కలిపి వడియకట్టి పొయిమీదబెట్టి 100 కరక్కాయలు గోమూత్రములోవుడికించి ఆకాయలలోని గింజలుతీసివైచి ఆవటుపులుకషాయమునందువైచి మరియు వావిలిఆకు గుంటగలగరాకు పచ్చిపసపు అడ్డసరము అల్లము వుశిరికెకాయలు మండూకబ్రహ్మిఆకు తిప్పతీగ జిల్లేడు వాకుడు గల్జేరాకు వీటి రసములు ప్రత్యేకముగ అఢకప్రమాణముచేర్చి వేరేకుండయందునిచి కాచి ఆకషాయమునందుండు పిప్పితీసి వైచి వీటినన్నియుచేర్చి అందు నూనె ఆవునెయ్యి అఢక ప్రమాణముజేర్చి లేహ్యపాకముగవండి అందు యేలకులు ఆకుపత్రి లవంగపుచక్క లవంగములు మిరియాలు తుంగముస్తలు వాయువిళంగములు వోమము జీలకర్ర నల్లజీలకర్ర శొంఠి చిత్రమూలము యింగువ చెంగల్వకోష్టు కరక తాడి వుశిరికెలు సైంధవ లవణము సౌవర్చలవణము బిడాలవణము చవ్యము కర్కాటకశృంగి భారంగి పుష్కర

మూలము వస యివియన్నియు ప్రత్యేకము రెండేసిపలములు చూర్ణమును ఆ లేహ్యపాకమునందుకలిపి చల్లారినపిదప భూపతిరసము 2 పలములు అధికము తేనెచేర్చి నేతికుండయందునిచి ధాన్యపుటంబిడి 1 మాసముగాని లేక 1 పక్షముగాని సేవించిన వూర్ధ్వశ్వాస కాసరోగము హృద్రోగము బలక్షయము క్షయ ద్వాదశరోగములు సర్వవ్యాధులు నాసాదిముఖరోగములు గుల్మము ప్లీహరోగము మహోదరము పాండువు క్రిమిరోగము వాత్రి యెక్కిళ్ళు స్వరభేదము అగ్నిమాంద్యము వాతతిమిరము పంక్తిశూల గళగ్రహము అష్టవిధార్శస్సులు భగందరము అరుచి యివియన్నియు నివర్తించు.

## క్షయలకు బర్బూరాదిలేహ్యము.

శ్లో॥ బర్బూరవాశా బృహతీకురంట నిర్గుండితక్కారి శతాంఘ్రి
మూలమ్। ప్రత్యేకమేషాం పలకానివింశ ద్రోణోదకేచాష్ట
గుణావశిష్టే। పక్త్వేచభృంగశ్చకురంటబ్రహ్మీ పుసర్నవాచాపి
సకాంవల్లి। ఆద్యేనసప్తేన రసేనమిశ్రం. క్వాథేనయోజ్యం
ద్విగుణప్రమాణమ్। ప్రస్థద్వయంచైవ గుడంచయోజ్యం
లేహ్యంచపాకం కురుచాల్పవహ్నా। త్రిక్షారకంచ త్రికటు
త్రిజాతం రాస్నాఫలత్రీణి సుపుష్కరాఖ్యమ్॥ చిత్రంనిశా
భార్గ్యనచాసరాజ భృంగీహరిద్రాతివిషాగజాఖ్యమ్। గ్రంథిశ్చ
దాళింబఫలంపటూనాం సుచూర్ణితంకర్షయుగప్రమాణమ్।
శీతేమధావష్టపలప్రమాణం లేహ్యందినేకర్షమితప్రమాణమ్।
ప్రభాతకాలే విధివద్భిషగ్వరైః మహాక్షయం పంచవిధంచ
కాసమ్। శ్వాసంచదాహంచ కఫంచహిక్కాం లాలాతృషా
ఛర్దిచపాండుమేహం। మహోదరం యామకళంచక్షుద్రం
నాభీరుజంమూర్ఛనకంచకంపమ్। బర్బూరకాఖ్యంప్రబలంచ
లేహ్యం సద్యోనిహంతి ప్రబలాంశ్చరోగాన్॥

తా॥ నల్లతుమ్మచెక్క అడ్డసరపువేళ్లు ములగవేళ్లు ములుగోరింటవేళ్లు వావిలివేళ్లు తక్కాడవేళ్లు పిల్లపీచరవేళ్లు యివియన్నియు ప్రత్యేకము 20 పలములుచేర్చి నలియగొట్టి ద్రోణమునీళ్ళుబోసి 8 వ భాగము మిగులునటులకాచి వడియకట్టి ఆకషాయమునందు 2 వీశెల పాతబెల్లముకలిపి వడియబోసి పోయిమీదబెట్టి అందు తుమ్మయిగుళ్ళరసము అడ్డసరపాకురసము ములకాకురసము ములుగోరింటాకురసము వావిలిఆకురసము తక్కాలాకు రసము పిల్లపీచర రసము గుంటగలగరాకు రసము వల్లారాకురసము గోరింటాకురసము గజ్జేరాకురసము కాకరాకురసము యీరసములు ప్రత్యేకము అడ్డెడుచేర్చి లేహపాకముగవండి అందు సద్యక్షారము యవక్షారము వెలిగారము త్రికటుకములు త్రిజాతకములు నాగకేసరములు దుంపరాస్న త్రిఫలములు (పుష్కరమూలము) యిందుకుబదులు ఆముదపువేళ్ళు చిత్రమూలము పసపు భారంగి వస ఆవాలు గుంటగలగరవేళ్ళు మానిపసపు అతివస పిప్పలి పిప్పలిమూలము దాడిమపండ్లు పంచలవణములు వీటినన్నియు ప్రత్యేకము 2 కర్షములయెత్తుచూర్ణించి కలిపి చల్లారినపిదప మానెడు తేనెచేర్చి ధాన్యపుటంబిడి ప్రాతఃకాలమునందు కర్షప్రమాణము పుచ్చుకొనిన మహాక్షయ పంచవిధకాసలు శ్వాస దాహము కఫము యెక్కిళ్లు చొంగపడుట దప్పి వాంతి పాండువు మేహము మహోదరము యామళకము నాభియందునొప్పి మూర్ఛ కంపము యివియన్నియు నివర్తించు.



## క్షయలకు వాసాదిలేహ్యము.

శ్లో॥ వాసాహ్వాళర్క బృహతీ నిర్గుండీ కంటకారికా। పృథగ్వింశ
త్పలంచైవ ద్విద్రోణే సలిలేపచేత్॥ అష్టభాగావశేషేతు
తులార్ధంగుడసంయుతం। వాసాకురూటకార్కాచ గుడూచీ
కాసమర్దకా। అళర్కభృంగీనిర్గుండీ స్వరసంకుడుపంపృథక్।
ఘృతంచ కుడుపంచైవ తైలస్య కుడుపంక్షిపేత్। దర్వ్యా
చాలోడ్యవిపచే త్సమ్యక్పాకంచకారయేత్। భార్గీకర్కట
శృంగ్యోశ్చ ప్రత్యేకంద్విపలంభవేత్। పిప్పలీపిప్పలీమూలం
చవ్య చిత్రకనాగరం। జటిలా సైంధవంచైవ చాతుర్జాతక
మేవచ। తాళీసపత్రం మరిచం పౌష్కరం త్రిఫలాయుతం।
ప్రత్యేకం పలికాభాగా సూక్ష్మచూర్ణంతు కారయేత్।
ప్రక్షిప్యమాక్షికంప్రస్థం శీతేతస్మిన్వినిక్షిపేత్। స్నిగ్ధంభాండ
స్థితంతత్తు ధాన్యరాశౌనిధాపయేత్। అక్షమాత్రప్రమాణేన
భక్షయే త్ప్రాతరుత్థితః। ప్రబలం క్షయరోగంచ కాసం
శ్వాసంచనాశయేత్। హృద్రోగగుల్మహిక్కార్శః ప్లీహానాహ
మనోరుజః। మాంసమాత్రో ...నంచైవసర్వవ్యాధివినాశనం॥

తా॥ అడ్డసరమునమూలము దుష్టుపునమూలము తీగెముస్తెలునమూలము ములకవేళ్ళు వావిలివేళ్ళు వాకుడువేళ్ళు వీటినన్నిటిని ప్రత్యేకముగ 20 పలములుచేర్చి 2 ద్రోణములనీళ్ళయందువైచి 8వ భాగము మిగులునటులకాచి ఆవేళ్ళను తీసివైచి ఆకషాయము వడియగట్టి అందు 50 పలములు పాతబెల్లముకలిపి వడియగట్టి అందు అడ్డసరపాకురసము తవ్వెడు దుష్టుపాకురసము తవ్వెడు జిల్లేడుసమూలరసము తవ్వెడు తిప్పతీగరసముతవ్వెడు కసివిందఆకురసముతవ్వెడు ములముస్తెరసముతవ్వెడు గుంటగలగరాకురసముతవ్వెడు వావిలిఆకురసముతవ్వెడు నెయ్యితవ్వెడు నూనెతవ్వెడు వీటినన్నిటినిచేర్చి లేహ్యాపాకముగవండి గంటుభారంగి కర్కాటకశృంగి యివి రెండు 2 పలములు పిప్పళ్ళు పిప్పలిమూలము చవ్యము చిత్రమూలము శొంఠి వస సైంధవలవణము యాలకులు లవంగపుచెక్క ఆకుపత్రి నాగకేసరాలు తాళిసపత్రి మిరియాలు పుష్కరమూలము కరక తాడి వుశిరికెలు వీటిని వెవ్వేరుగ వొక్కొకపలమువంతున చూర్ణించి ఆ లేహ్యామునందువైచి తేనె 1 ప్రస్థముచేర్చి కలిపి చమురుకుండయందునిచి ధాన్యపుటమిడి తాండ్రకాయంతప్రమాణము సేవించిన ప్రబలమగు క్షయ కాస శ్వాస హృద్రోగము గుల్మము హిక్క అగ్నిస్స ప్లీహము మాంసము అంత్రవృద్ధి యివియన్నియు మానును.

## క్షయలకు కూడ్మాండఘృతము.

శ్లో॥ కూశ్మాండ కరసంప్రస్థం ధాత్రీవాశా శతావరీ । విదారీక్షుర
సంక్షీరం ప్రస్థంప్రస్థం ఘృతంతథా ॥ మృద్వగ్ని నాపచేత్సర్పి
ర్మధుప్రస్థార్ధ మేవచ । వ్యోషంజాజీతుగాక్షీరి మధుకం కృష్ణ
జీరకమ్ ॥ త్రిజాతకం జటాకుష్ఠం ముస్తా శై లేయచందనం ।
శారిబోశీరరాస్నాశ్చ శతపుష్పాబలాత్రయం ॥ కర్షమాత్రంతు
సంయుక్త తత్సర్వంఘృతభాజనే । క్షయకాసజ్వరాన్మూర్ఛా
రక్తపిత్తజ్వరాపహం॥ మూత్రాఘాతంప్రమేహంచ హృద్రోగం
రక్తగుల్మకం । యోనిదోషంరజోదోషం పుష్టిదంబలవర్ధనం ॥
వంధ్యాచలభతేగర్భం పుమాంశ్చసపుమాన్భవేత్ ॥

తా॥ పండుగుమ్మడికాయలరసము 1 ప్రస్థము పండువుశిరికెకాయలరసము 1 ప్రస్థము అడ్డసరపాకురసము 1 ప్రస్థము చల్లగడ్డరసము 1 ప్రస్థము నేలగుమ్మడిగడ్డరసము 1 ప్రస్థము చెరుకురసము 1 ప్రస్థము పాలు 1 ప్రస్థము వీటిని కలియబోసి అందు నెయ్యి 1 ప్రస్థమువైచి అందు త్రికటుకములు జాజికాయలు తవక్షీరి యష్టిమధుకము నల్లజీలకఱ్ఱ యాలకులు లవంగములు లవంగపత్రి జటామాంసి చెంగల్వకోష్టు



తుంగముస్తలు రక్తచందనము చందనము గూడపాలవేళ్ళు వట్టివేళ్ళు సన్నరాస్న సదాప ముత్తవపులగములు మూడు వీటిని ప్రత్యేకము 4 మాడలయెత్తు చూర్ణించి ఆ ఘృతమునందు కలిపి సన్నపుమంటచే ఘృతపాకముగకాచి చల్లారిన పిదప అర్ధప్రస్థము తేనెచేర్చి కర్షమాత్రము సేవించిన క్షయ కాస జ్వరములు మూర్ఛ రక్తపిత్తము జ్వరము మూత్రాఘాతము బహుమూత్రము హృద్రోగము రక్తగుల్మము యోనిదోషము రజోదోషము వీటిని బోగొట్టుటయేగాక పుష్టి బలము వీటిని గలుగంజేయు. మరియు వంధ్యయును గర్భమును ధరించు.

## క్షయలకు వాసాఘృతము.

శ్లో॥ వాసామృతాభృంగరాజ కాసమర్దనిదిగ్ధికాః ।
సంక్షుధ్యరసమాదాయ ద్విగుణేసర్పిషస్తథా ॥
భార్జ్ఞివిళంగత్రిఫలా రాస్నావ్యోషయవాహ్వకం ।
కర్కాటకాఖ్యంమతిమాన్ చూర్ణీకృత్యపచేద్భిషక్ ॥
శ్వాసంక్షయమసృక్పిత్తం హృద్రోగంవిషమజ్వరం ।
పంచసారమిదంసర్పిః పంచకాసనివారణమ్ ॥

తా॥ అడ్డసరపురసము తిప్పతీగెరసము గుంటగలగరరసము కసివిందాకురసము వాకుడురసము యివియన్నియు సమముగ వొకటొకటికి ప్రస్థప్రస్థము అందు 2 ప్రస్థములు నెయ్యిచేర్చి వీటియందు భారంగి వాయువిళంగములు త్రిఫలములు సన్నరాస్న త్రికటుకములు యవక్షారము కర్కాటకశృంగి వీటినన్నియు సమాంశములుగచూర్ణించి నేతికి యెనిమిదోపాలుచేర్చి సుపక్వానవండి పిదప సేవించిన శ్వాస క్షయ రక్తపిత్తము హృద్రోగము విషమజ్వరము పంచకాసలు వీటిని నివర్తింపంజేయు.

## అశ్వగంధాది ఘృతము.

శ్లో॥ అశ్వగంధాశతపలం బలాగోక్షూరకస్యచ । పునర్నవాయాః
మూలానాం పలానిదశకల్పయేత్ । శతావర్యావిదార్యాశ్చ
గుళూచ్యాయవమాషయోః । షట్పలానిచపంచానాం పృథ
క్తేషాంసమాహరేత్ ॥ షట్త్రింశన్మానికేతోయే షడంశపరి
శేషితే । పచేత్త్రిమానికాసర్పిః పయసాద్విగుణేనచ ॥ పిష్ట్వా
కల్కానిమాన్ దద్యాత్కార్షికాంశ్చ పృథక్పృథక్ । త్రిజా

తకంత్రికటుకం రాస్నాయామధుకస్యచ ॥ సమంగోక్షీరయో
శ్చాపి క్షీరశుక్లా జమోదయోః । ఏష్యకస్యచ మృద్వీకా
మంజిష్టా రామఠస్యచ ॥ వనోత్పలై స్తథాసమ్య క్కనై
ర్మృద్వగ్నినాపచేత్ । ఘృతంగుడేననిర్మథ్య ఘృతార్థేననిధా
పయేత్ ॥ మాసంధాన్యేస్థితంపీత్వా మహావ్యాధిర్విముచ్యతే ।
ఏకాదశ స్వరూపాంశ్చ క్షయాశ్చైత ద్వ్యపోహతి ॥ ఊరు
స్తమ్భే చిరగతే రక్తపిత్తే చిరోద్ధితే । పురాణ జ్వరదాహేచ
సర్పిరేతదనుత్తమం॥ వలీఫలితకాలిత్వస్త్రైమిత్వస్వరనై కృతం॥

తా॥ పెన్నేరుగడ్డ 100 పలములు చిట్టాముట్టి పల్లేరు తెల్లగలిజేరువేళ్ళు యివి ప్రత్యేకము 10 పలములు పిల్లిపీచర తెల్ల నేలగుమ్మడు తిప్పతీగ యవలు మినుములు యివి ప్రత్యేకము 6 పలములు వీటినన్నియు చేర్చి 36 మానికెలనీళ్ళయందునిచి 8 వ భాగము మిగులునటులకాచి వడియగట్టి అందు 3 మానికెల నెయ్యి 6 మానికెల పాలుచేర్చి ఘృతపక్వముగకాచి అందు త్రిజాతములు త్రికటుకములు సన్నరాస్న యష్టిమధుకము చంద్ర వట్టివేరు తెల్ల నేలగుమ్మడువేరు వోమము అజామోదము ద్రాక్ష మంజిష్ఠ పేల్చినయింగువ వీటినన్నిటిని కర్షప్రమాణము చూర్ణించి అందుచేర్చి అడవి పిడకలచే మృద్వగ్నియందు వండి ఆ ఘృతమునకు సగము బెల్లముచేర్చిన సిద్ధమగు పిదప 1 మాసము ధాన్యపుటమిడి సేవించిన మహావ్యాధులు యేకాదశక్షయలు వూరుస్తంభ వాతము రక్తపిత్తము పురాణజ్వరము దాహము మొదలగునవి నివర్తించు.

## క్షయలకు ఆర్ద్రికఘృతము.

శ్లో॥ ఆర్ద్రికస్యరసద్రోణే సమంక్షీరంఘృతాఢకం ।
పిష్టైర్యవానీసిందూత్థ దీప్యకద్వయహింగుభిః ॥
పక్వంహన్తిక్షయంశోభా మర్శాంసిగ్రహణీమపి ॥

తా॥ ద్రోణప్రమాణముగల అల్లపురసమునందు 1 ద్రోణముపాలు 1 ఆఢకము నెయ్యిచేర్చి వోమము సైంధవలవణము క్రోశాణివోమము తెల్లయింగువ యింగువ వీటిని చూర్ణించి అందువైచి ఘృతపక్వముగవండి సేవించిన క్షయ వాపు అర్శస్సు గ్రహణి వీటిని నశింపంజేయు.



## పరాశర ఘృతము.

శ్లో॥ యష్టిబలాగుడూచీచ పంచమూలంసమాంశకం ।
క్వాథేనసద్యశంధాత్రీ రసంచేక్షురసంతథా ॥
విదార్యాయారసంచైవ ఘృతంచ సమభాగకం ।
క్షీరందధిసమంచాత్ర నవనీతంతుతత్సమం ॥
ద్రాక్షాతాలీససంయుక్తం పథ్యాలాభేనయోజయేత్ ।
సిద్ధంఘృతంచపానీయే నస్యేవస్త్రాప్రదాపయేత్ ॥
హరతేరాజయక్ష్మాణం పాండురోగంచదారుణం ।
హలీమకార్శసీనిత్యం రక్తపిత్తనివారణం ।
లేపనందుష్టవీసర్ప పిత్తదగ్ధవ్రణాపహమ్ ॥

తా॥ యష్టిమధుకము ముత్తవపులగ తిప్పతీగ పంచమూలములు వీటినన్నిటిని సమాంశములుగనైచి కషాయముబెట్టి ఆ కషాయమునకు సమము పుశిరికరసము చెరుకురసము నేలగుమ్మడురసము నెయ్యి పాలు వెన్న వీటిని ప్రత్యేకముగ కషాయమునకు సమముగజేర్చి ద్రాక్ష తాళిసపత్రి కరక పరిమితముగచేర్చి ఘృతపక్వముగకాచి నస్యము పానము వస్తికర్మ యివి జేసిన రాజయక్ష్మ పాండురోగము హలీమకము అర్శస్సు రక్తపిత్తము వీటిని నశింపంజేయుటయేగాక లేపనమువలన దుష్టవిసర్పములు దగ్ధవ్రణములు యివి నివర్తించు.

## జలాద్య ఘృతము.

శ్లో॥ జలద్రోణేవిపక్తవ్యం యావత్పాదావశేషితం ।
పిప్పలీచందనంలోధ్రం హ్రీబేరోశీరపర్పటం ।
పాఠాభూసింబయష్ట్యాహ్వ త్రాయంతీనీలముత్పలం ।
ముస్తకేంద్రయవాశుంఠీ కటుకంసుదురాలభా ।
త్వక్పత్రంవృషమూలంచ కల్కైరర్థపలైర్భిషక్ ।
అజాక్షీరేణతూష్ణేన ఘృతప్రస్థంవిపాచయేత్ ।
హంతియక్ష్మాణమత్యుగ్రం రక్తపిత్తంత్రిదోషజం ।
శ్వాసకాసక్షతక్షీణ దాహశోకరుజాపహమ్ ॥

తా॥ 1024 తులముల వుదకమునందు పిప్పలి రక్తచందనము లొద్దుగచక్కకురువేరు వట్టివేరు పర్పాటకము అగలుశొంఠి నేలవేము యష్టిమధుకము కలుకానుగ

నల్లకలువ తుంగముస్తెలు కొడిశపాల శొంఠి కటుకరోహిణి దూలగొండి దాల్చిన్ని అడ్డసరపువేరు యివియన్నియు ప్రత్యేకము 2 తులములు నలియగొట్టివైచి 4 వ పాలు మిగులునటులకాచి ఆ కషాయమునకు సమముగ కాచిన మేకపాలు 1 ప్రస్థము నెయ్యి చేర్చి ఘృతపక్వముగకాచి పుచ్చుకొనిన క్షయ త్రిదోషమువలన పుట్టిన రక్తపిత్తము శ్వాస కాస క్షతక్షీణత దాహము శోకము వీటిని నివర్తింపంజేయు.

## క్షయలకు పిప్పల్యాసవము.

శ్లో॥ పిప్పలీమరిచంచవ్యం హరిద్రాచిత్రకోఘనః । విడంగంక్రముకో
లోధ్రిః పాఠాధాత్రైలవాలుకం । ఉశీరం చందనంకుష్ఠం
లవంగం తగరంతథా । మాంసీత్వగేలా పత్రంచ ప్రియంగు
ర్నాగకేసరం । ఏషామర్థపలాన్భాగా న్సూక్ష్మచూర్ణీకృతా
న్బుభాన్ । జలద్రోణద్వయేక్షిప్త్వా దద్యాద్గుడతులాత్రయం ।
ఏతానిదశధాతక్యా ద్రాక్షాషష్టిపలాభవేత్ । ఏతాన్యేకత్ర
సంయోజ్య మృద్భాండేచ వినిక్షిపేత్ । జ్ఞాత్వాగత రసం
సర్వం పాయయే దగ్న్యపేక్షయా । క్షయం గుల్మోదరం
కార్శ్యం గ్రహణీం పాండుతాంతథా । అర్శాంసి నాశయే
చ్ఛీఘ్రం పిప్పల్యాద్యాసవస్స్వయమ్ ॥

తా॥ పిప్పళ్ళు మిరియాలు చవ్యము పసపు చిత్రమూలము తుంగముస్తలు వాయువిడంగములు పోకలు లొద్దుగ అగళుశొంఠి వుశిరికెవలుపు నూగుదోస వట్టివేరు చందనము కోష్ఠము లవంగములు గ్రంథితగరము జటామాంసి లవంగపట్ట యేలకులు ఆకుపత్రి రేలవేరు నాగకేసరములు వీటిని సమముగ ప్రత్యేకము $\frac{1}{2}$ పలమువంతున చేర్చి మెత్తగచూర్ణించి 2 ద్రోణముల వుదకమునందునిచి అందు 300 పలముల బెల్లము ఆరెపువ్వు 10 పలములు ద్రాక్ష 60 పలములుచేర్చి మట్టికుండయందునిచి ఆ కుండ ముఖమును బంధించి 1 మాసముగాని లేక 1 పక్షముగాని వుంచి పిదప అగ్నిబలానుసారముగసేవించిన క్షయ గుల్మోదరము కార్శ్యము పాండువు అర్శస్సు వీటిని శీఘ్రముగ నశింపంజేయు.

## ద్రాక్షాసవము.

శ్లో॥ మృద్వీకాయాస్తురార్ధంతు ద్వద్రోణేఽపాంవిపాచయేత్ ।
పాదశేషేకషాయేచ పూతేశీతేప్రదాపయేత్ ।



గుడస్యద్వితులాభావి ధాతక్యాఘృతభాజనే ।
విడంగంఫలినీకృష్ణా త్వగేలాపత్రకేసరం ।
మరిచంచభిషక్చూర్ణం సమ్యగ్దత్వావిచక్షణః ।
క్షిపేచ్చపలికైర్భాగైః స్థాపయేచ్చాతపేదినే ।
తతోయథాబలంపీత్వా కాసశ్వాసగళామయాన్ ।
హంతియక్ష్మాణముత్యుగ్ర ముపస్థానకారకం ।
చతుర్థభాగోద్రాక్షాయా ధాతకీమత్రకేనచ ।
ప్రయచ్ఛన్తితతోవీర్య మేతస్యోచ్చైఃప్రజాయతే ॥

తా॥ ద్రాక్ష 50 పలములు 2 ద్రోణముల నీళ్ళయందునిచి 4 వ భాగము మిగులునటుల కషాయముకాచి చల్లార్చి వడియకట్టి అందు 200 పలముల పాతబెల్లము 20 పలముల ఆరెపువ్వుచూర్ణమువైచి నేతితోమాగిన కుండయందునిచి అందు వాయువిడంగములు కానుగ పిప్పళ్ళు లవంగపట్ట యేలకులు ఆకుపత్రి నాగకేసరములు మిరియాలు వీటిని ప్రత్యేకము పలప్రమాణముచేర్చిచూర్ణించి వైచి 1 దినము యెండలో వునిచి పిదప బలానుసారముగసేవించిన కాసశ్వాసలు గళరోగములు రాజయక్ష్మ పురఃక్షతము వీటిని నశింపంజేయు. కొందరు వైద్యులు ద్రాక్షకు 4 వ భాగము ఆరెపువ్వు చేర్చుకొనవలయునని వచించిరి.

## ఖర్జూరాసవము.

శ్లో॥ పంచప్రస్థంసమాదాయ ఖర్జూరస్యవిచక్షణః ।
ద్రోణాంభసిపచేత్సమ్యక్ తతోత్తార్యచగాలయేత్ ।
కుంభంసుధూపితంకృత్వా ప్రక్షిపేత్తంరసంశుభం ।
హాపుషాతామ్రపుష్పీచ కషాయంతత్రనిక్షిపేత్ ।
ద్వారంనిరుధ్యసుదృఢం నిక్షిపేద్వసుధాతలే ।
సప్తకద్వయయోగేన సిద్ధోయమాసవోరసః ।
రోగరాజంతథాశోఫం ప్రమేహంపాండుకామిలాం ।
గ్రహణీంపంచగుల్మార్శో నాశయత్యతివేగతః ॥

తా॥ ఖర్జూరములు 80 పలములు ద్రోణప్రమాణోదకమునందు వైచి వండి వాటిని తీసి వడియగట్టి ధూపితమగు కుంభమునందు వైకషాయమును వైచి బోడతరము

ధాతకీపుష్పము వీటిని కషాయముబెట్టి అందుపైచి కుంభముమూతినిబిగించి 14 దివసములు భూమియందుబెట్టిన సిద్ధమగు. పిదప సేవించిన క్షయ వాపు ప్రమేహము పాండు కామిల గ్రహణి పంచగుల్మములు అర్శస్సు వీటిని నివర్తింపంజేయు.

## క్షయలకు సూర్యప్రభావ ఘుటికలు.

శ్లో॥ దార్వీవ్యోషవిడంగచిత్రకవచా పీతాకరంజామృతా । దేవా
హ్వాతి విషాత్రివృత్సకటుకా కుస్తుంబరుః కారవీ । ద్వౌక్షారా
లవణత్రయంగజకణాచవ్యతథారుష్కరః । తాళీసంకణమూల
పుష్కరజటా భూనిమ్బసంజ్ఞైర్యుతం । భార్ఙ్గీపద్మక జీరకోశ
కుటజో దన్తీత్వచాభద్రకం । సర్వంకర్షసమాంశకంసుభిషజా
సూక్ష్మంచ సంచూర్ణితం । తర్వత్పంచ పలంవరా గిరిజతు
స్యాత్పంచముష్టిఃపురో । ల్లోహస్యాద్విపలంపలద్వయమధో
తాప్యస్య సంమిశ్రితం । క్షిప్త్వాపంచ పలాని శుభ్రసికతా
వంశ్యంపలంయోజితం । త్వక్కైకత్రిసుగంధవస్తుపలికంక్షౌద్రై
ర్ఘృతైర్లేహవత్ । ఏకీకృత్యసమాంశమేవ ఘుటికా కార్యా
సువర్ణోన్మితా । సాచబ్రహ్మ ముఖాంబుజ ప్రకటితా సూర్య
ప్రభానామతః । శోషంకాస మురఃక్షతంస తమకం పాండ్వా
మయం కామిలాం । గుల్మం విద్రధి పార్శ్వశూల ముదరం
స్త్రీషుక్షయంతక్రిమీన్ । కుష్ఠార్శో విషమజ్వర గ్రహణికా
మూత్రగ్రహం నాశయే । ద్భుక్త్వైకాం ఘుటికాం ప్రహృష్ట
మనసాయోజ్యంయదేష్టాశనం । నాస్త్యేతత్సమమౌషధంత్రి
జగతి చక్రేహితం ప్రాణినా । ముద్దామ ప్రమదామ దర్వి
పదరాట్ సింహస్తు సూర్యప్రభా ॥

తా॥ మానిపసపు శొంఠి పిప్పలి మిరియాలు వాయువిడంగములు చిత్రమూలము వస పసుపుగోరింట కానుగ తిప్పతీగ దేవదారు అతివస తెగడ కటుకరోహిణి ధనియాలు ఓమము యవక్షారము వెలిగారము సైంధవలవణము బిడాలవణము కాచలవణము గజపిప్పలి చవ్యము జీడివిత్తులు తాళిసపత్రి పిప్పలిమూలము పుష్కరమూలము జటామాంసి నేలవేము భారంగి తామరకాడలు జీలకఱ్ఱ జాజికాయ కొడిశపట్టె దన్తిపట్ట భద్రముస్తలు యివియన్నియు ప్రత్యేకము 1 తులము త్రిఫలములు 20 తులములు



శిలాజిత్తు 20 తులములు గుగ్గిలము 8 తులములు లోహము 28 తులములు సువర్ణమాక్షికము 8 తులములు చక్కెర 20 తులములు తవక్షీరి లవంగపట్ట ఆకుపత్రి యేలకులు యివి ప్రత్యేకము 4 పలములు వీటినన్నిటిని మెత్తగచూర్ణించి అందు తేనె నెయ్యి చేర్చి లేహ్యమువలెజేసి 1 తులప్రమాణము వటుకములుజేసిన నవి సూర్యప్రభావ గుటికలనంబడు. నిది బ్రహ్మయొక్కముఖమువలన ప్రకాశమయినదని యెరుంగవలయు. నిది సేవించిన క్షయ కాస పురఃక్షతము తమకశ్వాస పాండువు కామిల గుల్మము విద్రధి పార్శ్వశూల వుదరము స్త్రీలయొక్కక్షయ క్రిమిరోగము కుష్ఠువు అర్శస్సు విషమజ్వరము గ్రహణి మూత్రబంధము వీటిని నశింపంజేయు. (1 మాత్రను భక్షించి యధేష్టముగ భుజించవలయు.)

## లఘుశివ ఘుటికలు.

శ్లో॥ కౌటజంత్రిఫలానింబం పటోలఘననాగరైః । భావితానిదశా
హాని రసైర్ద్విత్రిగుణానిచ । శిలాజతుపలాన్యష్టౌ తావతీసిత
శర్కరా । త్వక్ క్షీరీ పిప్పలీధాత్రీ కర్కటాఖ్యా పలోన్మితా ।
నిదగ్ధీ ఫలమూలాభ్యాం పలంయుంజ్యాత్రిజాతకాత్ । మధు
త్రిఫలసంయుక్తా కుర్యాదక్షసమాఘుటీ । దాడిమామ్లు పయః
క్షీర రసయూష సురాసవాన్ । తాన్భక్షయిత్వా నుపిబే
న్నిరన్నోహితభక్ష్యభాక్ । పాండుకుష్ఠజ్వరప్లీహ తమకార్శో
భగంధరం । నాశయే న్మూత్రకృచ్ఛ్రాణి మూత్రస్థాన విబం
ధనుత్ । యద్యత్రమేళితంయేన కాన్తలోహంతథాభ్రకం ।
పలంపలంచ మిళితం తదాస్యాత్కి మతఃపరం । తీవ్రదుఃఖ
ప్రదంపాండు ప్రమేహమపరిగ్రహం । రాజరోగంచవ్యాధించ
జయేదితికిమద్భుతమ్ ॥

తా॥ శుద్ధిజేసిన శిలాజిత్తు 8 పలములు కొడిశపట్ట కరక తాడి వుశిరికెలు వేపపట్ట చేదుపొట్ల తుంగముస్తలు శొంఠి వీటికషాయముచే 10 దినములు భావనజేసి అందు 8 పలములు కలకండ తవక్షీరి పిప్పళ్లు వుశిరికెవలుపు కర్కాటకశృంగి యివి ప్రత్యేకముగ 1 పలము వాకుడుసమూలము 1 పలము లవంగపట్ట లవంగపత్రి యేలకులు యివి ప్రత్యేకముగ 3 పలములు వీటినిచేర్చి చూర్ణించి తేనెచేర్చి అక్షప్రమాణ వటుకములు జేసి భక్షించి పిదప దాడిమపండ్లరసము పాలు రసము యూషము మద్యము ఆసవము వీటిని పానముజేసిన అన్నద్వేషముగలవాడు హితముగ భుజించుటయేగాక పాండువు

కుష్ఠువు ప్లీహము తమకము అర్శస్సు భగందరము మూత్రకృచ్ఛ్రము వీటిని నశింపం జేయు. మరియు యీ మాత్రల మధ్యమునందు కాంతభస్మము లోహభస్మము అభ్రిక భస్మము వీటిని ప్రత్యేకముగ పలప్రమాణము మిళితముజేసి భక్షించిన తీవ్రదుఃఖములు గలుగంజేసెడు క్షయ పాండువు సర్వమేహములు అనేకవ్యాధులు వీటిని నశింపంజేయు.

## ద్రాక్షాది చూర్ణము.

శ్లో॥ ద్రాక్షాలాజసితోత్పలంసమధుకం ఖర్జూరగోక్షీతుగా ।
హ్రీబేరామలకాబ్దచందనకణో శీరంచతుర్జాతకం ।
వేల్లంగోక్షురధాన్యనాగరశఠీ కర్పూరతాళీస్సకై ।
శ్చూర్ణంశర్కరయాసమంక్షయహరం సంసేవయేత్సర్పిషా ॥

తా॥ ద్రాక్షపండ్లు బొరుగులు తెల్లకలువదుంప యష్టిమధుకము ఖర్జూరపండ్లు కాకెనుసుపాలు తవక్షీరి కురువేరు వుశిరికపప్పు తుంగముస్తెలు శ్రీగంధము పిప్పళ్ళు యేలకులు లవంగములు నాగకేసరములు పత్రికలు వాయువిళంగములు ధనియాలు పల్లేరుకాయలు శొంఠి నల్లఅతివస కర్పూరము తాళిసపత్రి వీటిని సమాంశములుగ వైచి చూర్ణించిన వస్త్రఘాలితముజేసి దీనికి సమము చక్కెరకలిపి పేరిన నేతిని సేవించిన క్షయరోగము నశించు.

## క్షయలకు ఏలాదిచూర్ణము.

శ్లో॥ ఏలాపత్రం నాగపుష్పం లవంగం భాగస్త్వేషాంద్వౌచ ఖర్జూర కస్య । ద్రాక్షా యష్టిర శర్కరా పిప్పలీనాంచత్వార్యేతత్ క్షౌద్రయుక్తంక్షయేశ్యాత్ ॥

తా॥ ఏలకలు లవంగపత్రి నాగకేసరాలు లవంగములు యివి ప్రత్యేకముగ 1 భాగము ఖర్జూరము 2 భాగములు ద్రాక్ష యష్టిమధుకము పిప్పలి వీటినన్నియు ప్రత్యేకము 4 భాగములుచేర్చి చూర్ణించి 4 భాగములు చక్కెరచేర్చి తేనెతో సేవించిన క్షయరోగములు మానును.

## అశ్వగంధా చూర్ణము.

శ్లో॥ అశ్వగంధా దశపలం తదర్ధం నాగరాన్వితం । తదర్ధం కణ సంయుక్తం మరిచంచ తదర్ధకమ్ ॥ చాతుర్జాతం వరాంగంచ భార్గి తాళీసపత్రకమ్ ॥ కచోరాజాజికైటర్యం మాంసీకంకోల



ముస్తకమ్ ॥ రాస్నాకటుకరోహిణ్యా జీవంతీకుష్ఠకంతథా । ప్రాయఃకర్ష మితంచూర్ణం చూర్ణేన సమశర్కరా । ప్రాతః కాలేత్విదంచూర్ణం జలేనోష్ణేనసేవయేత్ ॥ వాతపిత్తక్షయే చైవ హ్యాజాగోఘృతసంయుతం । శ్లేష్మక్షయేక్షౌద్రయుక్తం నవనీతేనమేహజిత్ ॥ శిరోభ్రమణ పిత్తార్తే గోక్షురేణ సమన్వితం । క్షతక్షీణ స్వదేహస్య విశేష బలవర్ధనమ్ ॥ మేదో రోగంచ మందాగ్నిం కుక్షిశూలోదరాపహం । అనుపాన విశేషేణ సర్వరోగ హరంపరమ్ ॥

తా॥ పెన్నేరుగడ్డ 10 పలాలు శొంఠి 5 పలాలు పిప్పలి $2\frac{1}{2}$ పలము మిరియాలు $1\frac{1}{4}$ పలము (చాతుర్జాతమనగా యేలకులు లవంగాలు ఆకుపత్రి నాగకేసరాలు) లవంగాలు భారంగి తాళిసపత్రి కచోరములు జాజికాయలు కాయఫలము జటామాంసి కంకోలములు తుంగముస్తెలు సన్నరాస్న కటుకరోహిణి జీవన్తి కోష్ఠు వీటినన్నియు కర్షప్రమాణములుగచేర్చి చూర్ణించి యీ చూర్ణమునకు సమముగ చక్కెరచేర్చి ప్రాతఃకాలమునందు వుష్ణోదకముచే సేవించవలయు. వాతపిత్తక్షయయందు మేక నెయ్యి లేక ఆవునెయ్యి వీటితో సేవించవలయు. శ్లేష్మక్షయయందు తేనెతో సేవించ వలయు. మేహరోగమునందు వెన్నతో సేవించవలయు. మరియు శిరోభ్రమణ పిత్తమునందు గోక్షురచూర్ణముతో సేవించవలయు. మరియు మేదోరోగము అగ్నిమాంద్యము కుక్షిశూల వుదరము వీటిని నశింపంజేయుటయేగాక అనుపానయుక్తముగ సేవించిన క్షతక్షీణదేహమునకు విశేషబలమును గలుగంజేయు.

## కర్పూరాది చూర్ణము.

శ్లో॥ కర్పూరరోచకకంకోల జాతీఫలదళైస్సమైః ।
లవంగమాంసీమరిచైః కృష్ణాశుంఠీవివర్ధితైః ॥
చూర్ణంసితాసమంహృద్యం సదాహక్షయకాసజిత్ ।
వైవర్ణ్యపీనసశ్వాస ఛర్దికంఠామయాపహమ్ ॥
ప్రయుక్తంచానుపానైర్వా భేషజద్వేషిణాంహితమ్ ॥

తా॥ పచ్చకర్పూరము దాల్చిన్ని కంకోలములు జాజికాయ జాపత్రి వీటిని ప్రత్యేకముగ 1 భాగము లవంగము 1 భాగము జటామాంసి 2 భాగములు మిరియాలు 3 భాగములు పిప్పళ్లు 4 భాగములు శొంఠి 5 భాగములు వీటినన్నిటిని నేకముగ చూర్ణించి చూర్ణమునకు సమము చక్కెరచేర్చి సేవించిన దాహము క్షయ కాస

వైవర్ణ్యము పీనస పుబ్బసము వాంతి కంఠరోగము మరియు అనుపానభేదములచే సేవించిన సమస్తరోగములు నివర్తించు.

## త్రికట్వాది చూర్ణము.

శ్లో॥ త్రికటుత్రిఫలైలాభి ర్జాతీఫలలవంగకైః ।
నవభాగోన్మితై రేతై స్సమంతీక్ష్ణంమృతంభవేత్ ॥
సంచూర్ణ్యలోడయేత్క్షౌద్రే నిత్యంయస్సేవతేనరః ।
కాసంశ్వాసక్షయంమేహం పాండురోగంభగంధరమ్ ॥
జ్వరమందానలంశోథం సంమోహంగ్రహణీంజయేత్ ॥

తా॥ శొంఠి పిప్పలి మిరియాలు కరక తాండ్ర పుశిరికలు యేలకులు జాజికాయ లవంగాలు వీటిని సమభాగములుగ చూర్ణించి చూర్ణమునకు సమము పుక్కభస్మము వైచి కలిపి తేనెతో సేవించిన కాస శ్వాస క్షయ మేహము పాండురోగము భగందరము జ్వరము మందాగ్ని వాపు సమ్మోహము గ్రహణి వీటినన్నిటిని నశింపంజేయు.

## రాస్నాది చూర్ణము.

శ్లో॥ రాస్నాకర్పూరతాళీస భేకపర్ణీశిలాజతు ।
త్రికటుత్రిఫలాముస్తా విడంగదహనాస్సమాః ॥
చతుర్దశాయసోభాగా స్తచ్చూర్ణంమధుసర్పిషా ।
లీఢంకాసజ్వరశ్వాస రాజయక్ష్మహరంతథా ॥
బలవర్ణాగ్నిపుష్టీనాం వర్ధనందోషనాశనమ్ ॥

తా॥ సన్నరాస్న పచ్చకర్పూరము తాళిసపత్రి మంజిష్ఠ శిలాజితు శొంఠి పిప్పలి మిరియాలు కరక తాడి పుసిరికలు తుంగముస్తెలు వాయువిళంగములు చిత్రమూలము వీటినన్నిటిని సమభాగములుగ చూర్ణించి వస్త్రఘాలితముచేసి చూర్ణమునకు సమము లోహభస్మమునుజేర్చి తేనె నెయ్యి వీటితో శక్త్యనుసారముగ సేవించిన దగ్గు జ్వరము పుబ్బసము రాజయక్ష్మదోషములు వీటిని నశింపంజేయుటయేగాక బలము కాంతి అగ్నిదీప్తి వీటిని గలుగంజేయు.

## మార్కవాది చూర్ణము.

శ్లో॥ ద్వేపలే మార్కవంధాత్రీ మాక్షికంస పునర్నవా । తుగా
స్పృక్కాశాలిపర్ణీ. వాసకంసదురాలభం । చూర్ణార్ధేనసమం



యోజ్యం త్రిగంధంమరిచానిచ । తాళీసంమగధాచైవ తద
ర్ధేనశిలోద్భవం । శిలాభేదంతదర్ధేన సర్వంచైకత్రమిశ్రయేత్ ।
సమేనతిలచూర్ణేన శర్కరాచసమాహృతా । భక్షయిత్వా
పయఃపానం శస్యతేఘృతసంయుతం । తేనక్షయోరాజయక్ష్మా
కామిలాచవినశ్యతి । అర్శాశ్మరీంజయత్యాశు బలవీర్యాధికో
భవేత్ । శామ్యంతిచమహారోగా శ్మూత్రకాధ్యోజాయతేనరః॥

తా॥ గుంటగలగరసమూలము పుశిరికవలుపు స్వర్ణమాక్షికభస్మము తెల్లగలిజేరు తవక్షీరి పేలాలపిండి శాలిపర్ణి అడ్డసరము దూలగొండి వీటినన్నిటిని సమభాగములుగ వైచి చూర్ణించి వస్త్రఘాలితమొనర్చి దాల్చిన్ని యేలకలు తమాలపత్రి మిరియాలు తాళిసపత్రి పిప్పళ్లు వీటినన్నిటిని ప్రత్యేకము 1 భాగమువంతున చూర్ణించి పై చూర్ణమునకు $\frac{1}{2}$ భాగముచేర్చి శిలాజితుభస్మము $\frac{1}{2}$ భాగము పాషాణభేది $\frac{1}{4}$ భాగము వీటి నన్నిటిని నేకముగజేర్చి పిదప వీటికన్నిటికి సమము తిలచూర్ణము తిలచూర్ణమునకు సమము శర్కరయుజేర్చి నేతితోసేవించి పాలుద్రాగిన రాజయక్ష్మ కామిల మూలవ్యాధి అశ్మరీ మూత్రకృఛ్రము మహారోగములు వీటిని నశింపంజేయుటయేగాక బలము వీర్యము వీటిని వృద్ధిపొందించు.

## జాతీఫలాది చూర్ణము.

శ్లో॥ జాతీఫలంవిడంగాని చిత్రకంతగరంతిలాః ।
తాళీసంచందనంశుంఠీ లవంగముపకుంచికా ॥
కర్పూరశ్చాభయాధాత్రీ మరీచంపిప్పలీతుగా ।
ఏషామక్షసమాభాగా శ్చాతుర్జాతకసంయుతాః ॥
పలానిసప్తభంగాయాః సితాసర్వసమామతా ।
చూర్ణమేతత్క్షయంకాసం శ్వాసంచగ్రహణీగదమ్ ॥
అరోచకంప్రతిశ్యాయం తథాచానలమందతామ్ ।
ఏతాంస్రోగాన్నిహంత్యేవ వృక్షానింద్రాశనిర్యథా ॥

తా॥ జాజికాయలు వాయువిళంగములు చిత్రమూలము గ్రంథితగరము తిలలు తాలిసపత్రి చందనము శొంఠి లవంగాలు యేలకులు కర్పూరము కరక్కాయ పుశిరికవలుపు మిరియాలు పిప్పళ్లు తవక్షీరి వీటినన్నిటిని ప్రత్యేకము అక్షప్రమాణము యేలకలు లవంగాలు ఆకుపత్రి నాగకేసరములు యివి ప్రత్యేకము 1 పలము గంజాయి

7 తులములు వీటినన్నిటినిజేర్చి చూర్ణించి చూర్ణమునకు సమముగ చక్కెరచేర్చి సేవించిన క్షయ దగ్గు పుబ్బసము సంగ్రహణి అరుచి పీనస అగ్నిమాంద్యము వీటినన్నిటిని పిడుగు వృక్షముల నశింపంజేయుచందంబున రోగములను నశింపంజేయు.

## క్షయలకు అశ్వగంధబలాలాక్షాది తైలము.

శ్లో॥ అశ్వగంధా బలాలాక్షా ప్రస్థంప్రస్థం పృథక్పృథక్ । జలద్రోణే
విపక్తవ్యం చతుర్భాగావశేషితమ్ ॥ తైలంత్రిమానకందద్యా
త్తైలాన్మస్తు చతుర్గుణం । అశ్వగంధా పలారాస్నా కాంతి
కుష్ఠాబ్ద చందనమ్ ॥ నిశాతిక్తాశతాహ్వాచ లాక్షామూర్వాస
మూలికా । సురధాతుస్సు మంజిష్ఠా మధుకో శిరశారిబా ॥
భార్గీపుష్కరమూలంచ సరళాగ్రంధికంతథా । సమభాగాని
సర్వాణి కలకీ కృత్యదాపయేత్ ॥ సర్వజ్వర హారంహంతి
శోఫంచ పరిబృంహితమ్ । కాసశ్వాసహరంచైవ సర్వధాతు
వివర్ధనమ్ । పక్షఘాతహరంచైవ గ్రహాపస్మారదాహనుత్ ।
ఏతదభ్యంజనంశ్రేష్ఠం క్షయవ్యాధిహారంపరమ్ ॥ అశ్వగంధా
బలాలాక్షా తైలంవిశ్వహితాయచ ॥

తా॥ పెన్నేరుగడ్డ 1 పలము చిట్టాముట్టివేర్లు 16 పలములు లక్క 16 పలములు యీ ద్రవ్యములయందు 16 మంతల నీళ్ళుబోసి 4 వ భాగము మిగులునటుల కాచి వడియబోసి ఆ కషాయమునందు 3 మానికెల నూనె 12 మానికెలు పెరుగుమీది నీళ్ళుచేర్చి పెన్నేరుగడ్డ చిట్టాముట్టివేళ్ళు రాస్న రేణుకలు చంగల్వకోష్ఠు తుంగముస్తెలు శ్రీగంధము పసపు కటుకరోహిణి సదాప లక్క చాగ ముల్లంగి దేవదారు మంజిష్ఠ అతిమధురము వట్టివేళ్ళు సుగంధపాల గంటుభారంగి పుష్కరమూలము సరళ పిప్పలిమూలము వీటినన్నిటిని రెండేసిపరహాలయెత్తుచూర్ణించి కలిపి తైలపాకముగవండి అభ్యంజనము చేసికొనిన సర్వజ్వరములు మిక్కుటమగు వాపు కాస శ్వాసలు పక్షఘాతము గ్రహాపస్మారము దాహము వీటిని నశింపంజేయుటయేగాక క్షయవ్యాధిని హరించుటయందు మిక్కిలి వుత్తమముగనుండు. మరియు ధాతువృద్ధియు సగాగఁనగు.

## లాక్షాది తైలము.

శ్లో॥ లాక్షాత్రయోదశపలం జలంపాదావశేషితమ్ ।
మండచతుర్గుణందద్యా త్తైలంప్రస్థంవిపాచయేత్ ।



కాన్తికుష్ఠానిశాదారు హ్యశ్వగంధాబ్దిచందనమ్ ।
రాస్నాచరోహిణీమూర్వా మూలకంచశతావరీ ॥
బలాఖ్యాయష్టిభిస్తైలం సిద్ధంలాక్షాధికంస్మృతం ।
సర్వజ్వరహరంపథ్యం విశేషాత్క్షయనాశకం ॥

తా॥ లక్క 17 పలములు నలియగొట్టి 40 శేర్లనీళ్ళయందువైచి 4 వ భాగము మిగులునటులకాచి పెరుగుమీదినీళ్ళు 16 శేర్లు నూనె 4 శేర్లుపోసి రేణుకలు చెంగల్వకోష్ఠు పసపు దేవదారు పెన్నేరుగడ్డలు తుంగముస్తెలు శ్రీగంధము రాస్న కటుకరోహిణి చాగవేళ్ళు ముల్లంగివేళ్ళు చల్లగడ్డలు పేరాముష్టివేళ్ళు అతిమధురము వీటినన్నిటిని చూర్ణించి వస్త్రఘాలితముజేసి 1 శేరు చూర్ణముచేర్చి తైలపక్వముగ వండి అభ్యంజనముచేసికొనిన సర్వజ్వరములు క్షయ వీటిని నశింపంజేయు.

## తిలతైలము.

శ్లో॥ క్షీరేచతుర్గుణేతైలం ద్విప్రస్థంచతిలోద్భవం ।
శతశఃపావితంయష్టి పలకల్కేనయత్నతః ॥
పానసన్యాదిభిర్యక్ష్మ హరమామయపాండుజిత్ ।
వూర్ధ్వజత్రురుజోన్మాద రక్తపిత్తవిసర్పనుత్ ॥

తా॥ 512 తులముల క్షీరము 128 తులముల నువ్వులనూనె 4 తులములు యష్టిమధుకము వీటిని చూర్ణించిచేర్చి తైలపక్వముగ వండిన తిలతైల మనంబడు. మరియు నిది పానము నస్యము యివి మొదలగునవిచేసిన రాజయక్ష్మ పాండురోగము వూర్ధ్వజత్రురోగము వున్మాదము రక్తపిత్తము విసర్పి వీటిని నశింపంజేయు.

## చందనాది తైలము.

శ్లో॥ చందనాంబునఖైర్వ్యామ్యం యష్ట్యాశైలేయపద్మకం ।
మంజిష్టాసరళందారు సైవ్యైలంపూతికేసరం ।
హరిద్రాశారిబాతిక్తా లవంగాగరుకుంకుమం ।
త్వగ్రేణువలికాచేతి తైలమస్తుచతుర్గుణం ।
లాక్షారససమంసిద్ధం గ్రహఘ్నంబలవర్ధనం ।
అపస్మారజ్వరోన్మాద కృత్యాలక్ష్మీవినాశనం ।

ఆయుఃపుష్టికరంచైవ వశీకరణముత్తమం ।
విశేషాత్క్షయరోగఘ్నం రక్తపిత్తహరంపరం ॥

తా॥ రక్తచందనము కురువేరు నఖము నెడుగ్రంథ్యము మంచిగంధపుచూర్ణము యష్టిమధుకము శిలాజిత్తు తామరదుంపలు మంజిష్ట సరళదేవదారు వట్టివేరు జవ్వాజి పసుపు సుగంధపాల కటుకరోహిణి లవంగములు అగరు కుంకుమపువ్వు దాల్చిన్ని రేణుకలు నీలివేళ్లు వీటినన్నిటిని 4 పళ్ళ తిలతైలము తైలమునకు నాలుగింతలు పెరుగు మీది తేట వీటియందు పై జెప్పంబడిన వస్తువులనుజేర్చి తైలపక్వముగ కాచబడిన చందనాదితైల మనంబడు. ఇది గ్రహపీడ అపస్మారము జ్వరము వున్మాదము కృత్యా అలక్ష్మి మిక్కుటమగు క్షయ రక్తపిత్తము వీటిని పోగొట్టుటయేగాక బలము ఆయుపుష్టి వశీకరణము వీటిని గలుగంజేయు.

## రసధాతువృద్ధి చికిత్స.

శ్లో॥ గుడూచీశృంగబేరంచయవానాంక్వథితంజలం ।
మరీచైఃక్వథితందుగ్ధపానేరాత్రౌప్రశస్యతే ।
రసస్యతేనవృద్ధిస్స్యాత్క్షయంశీఘ్రంవిముంచతి ॥

తా॥ తిప్పతీగె శొంఠి యవలు వీటిని కషాయముబెట్టి పుచ్చుకొనినను లేక పాలుకాచి అందు మిరియాలచూర్ణమును వైచి రాత్రియందు పుచ్చుకొనినను శీఘ్రముగ క్షయ నివర్తించుటయేగాక రసధాతువృద్ధియును గలుగు.

## క్షయులకు పథ్యములు.

శ్లో॥ దోషాధికస్యబలినోమృదుశుద్ధిరగ్రే గోధూమముద్గచణకానవ
శాలయశ్చ । ఛాగానిమాంసనవనీతపయోఘృతానిక్రవ్యాద
మాంసమపిజాంగలజారసాశ్చ । మార్తండచంద్రకిరణైః ప్రతి
శోషితాని లేహ్యానిపక్వపలానిసుచూర్ణితాని । రాగాస్సకాం
బలికతర్పణవేసవారా భక్ష్యాశ్శశాంక కిరణైర్మధురోరసశ్చ ।
పక్వానిమోచపనసామ్రఫలానిధాత్రి । ఖర్జూరపౌష్కరపురూ
షకీనాళికేరం । సౌభాంజనంవకుళకంనవతాలసస్య ద్రాక్షాఫలా
నిచభిషక్తుభృశంచదద్యాత్ । సింహాస్యపత్రమపిగోమహిషీ
ఘృతంచఛాగాశ్రయశ్చహితదంత్రకమూత్రలేపః । సతండికా



శిఖరిణీమదిరారసాలాః కర్పూరకంమృగమదఃశితిచందనంచ ।
మభ్యంజనాని సురభీణ్యనులేపనాని స్థానానివేశ్మరచనాన్యవ
కాహనాని । హర్మ్యంస్రజః స్మరకథా మృదుగంధవాహాః
శీతానిలాన్యమపిచెంద్రరుజోవిపంచీ । సందర్శనంమృగదృశా
మపిహేమపూర్ణం ముక్తామణిప్రచుర భూషణధారణంచ ।
హోమప్రదాన మమరద్విజ పూజనాని దివ్యానుపానమపి
పథ్యగణఃక్షయార్తే ॥

తా॥ దోషాధిక క్షయరోగికి బలముగలిగియుండిన ప్రథమతః మృదువుగ రేచకాదులతో శుద్ధిచేయవలయు. పిదప గోధుమలు పెసలు శనగలు పాతబియ్యము మేకమాంసము వెన్న పాలు నెయ్యి క్రవ్యాదిపక్షుల మాంసము అడవిలోనుండు జంతువుల మాంసరసము సూర్యచంద్రకిరణములచే పక్వముచేయబడిన లేహ్యము పక్వముచేసిన మాంసపుతునకలు (వేళ్లు ఫలము వీటికషాయమునందు సమభాగము తిలపుష్పరసము వేసినది) తర్పణవేసవారము వెన్నెల మధురరస అరటి పనస మామిడి పుశిరిక ఖర్జూరము వీటిపండ్లు పుష్కరమూలము సారపప్పు టెంకాయ మునగ పకుళ లేతతాటిసుంగులు పచ్చిద్రాక్ష అడ్డసరము ఆవు లేక యెనుము వీటినెయ్యి మేకపంచితముతో తడిశిన మృత్తిక శరీరమునకు లేపనము ఖండశర్కర మద్యము శిఖరిణి పచ్చకర్పూరము శ్రీగంధము కస్తూరి శరీరమునకు సుగంధతైల అభ్యంగనము వుత్తమసుందరమనోహరమైనట్టి స్థానవాసము సుగంధయుక్తమగు పుష్పధారణ సంగీతగానము కథ పురాణము వీటిశ్రవణము మృదు శీతమగునట్టి గాలి లంజలనాట్యము వెన్నెల వీణావాద్యము స్త్రీల దర్శనము సువర్ణముక్త్యాద్యలంకారములు ; మరియు హోమము దానము దేవబ్రాహ్మణపూజ వుత్తమఅనుపానములు. ఈ క్షయరోగములకు పథ్యములని యెరుంగవలయు.

## క్షయులకు అపథ్యములు.

శ్లో॥ విరేచనంవేగవిధారణంచ శ్రమశ్చసుస్వేదనమంజనంచ ।
ప్రజాగరస్సాహసకర్మసేవా రూక్షంచపానంవిషమాశనంచ ॥
తాంబూలకాలింగకులింగమాంసంరసోనవంశాంకురరామఠాని ।
అమ్లానితిక్తానికషాయకాణి కటూనిసర్వాణిచరేపత్రశాకం ।
క్షారాన్విరుద్ధాధ్యశనానిబింబీకర్కోటకంచాపివిదాహిసర్వం ॥
కుటిల్లకంకృష్ణమపిక్షయేషు వివర్జయేత్సంతతమప్రమత్తః ॥

తా॥ విరేచనము మలమూత్రాదివేగధారణము శ్రమ స్వేదము అంజనము జాగరణ సాహసకర్మ రూక్షాన్నము రూక్షపానము విషమాశనము విషము కరుబూజు పూరపిచ్చికమాంసము వెల్లుల్లి వెదురుమోటికలు యింగువ పులుసు కారము వగరు చేదు యిట్టి రసములు ఆకుకూరలు క్షారము విరుద్ధాన్నము అత్యశనము దొండకాయ దోసకాయ దాహకరపదార్థములు రక్త శ్వేత గలిజేరు వీటినన్నిటిని క్షయరోగి వర్జింపవలయు.

ఇతి శ్రీమదాపస్తంబసూత్రకుల సుధార్ణవ పూర్ణసుధాకర శ్రీవత్సగోత్రతిలక
సకలవిద్యాప్రవీణ శ్రీమదమరేశ్వర భట్టారకప్రియతనూజ భైషజ్య
విద్యాపారీణ సకలపాండిత్యప్రవీణ శ్రీమదింద్రకంఠ
వల్లభాచార్యవిరచిత వైద్యచింతామణౌ
క్షయ ప్రకరణ న్నామ
చతుర్థో విలాసః.

శ్రీరస్తు.

# వైద్యచింతామణి

## ఆంధ్రతాత్పర్యము.

### పాండుప్రకరణము.

శ్లో॥ అచ్ఛస్ఫటికసంకాశ మిచ్ఛతాంమోక్షదాయకమ్ ।
స్వచ్ఛేమనసికృత్వేశ మిచ్ఛాపూర్తికరంసతామ్ ॥
పాండురోగమహాఘ్నోరం సనిదానచికిత్సకమ్ ।
వక్ష్యామిచప్రపంచేన భిషజాంహితకారకమ్ ॥

### పాండురోగ కర్మవిపాకము.

శ్లో॥ దేవద్విజద్రవ్యహారీ పాండురోగీభవేన్నరః ।
కృఛ్రాతికృఛ్రెకుర్యాచ్చ చాంద్రాయణమతంద్రితః ।
కుర్యాత్కూశ్మాండహోమంచ స్వర్ణచంద్రేణవాససీ ।
బ్రాహ్మణేభ్యోయథాశక్తి పాండురోగస్యశాంతయే ॥

తా॥ దేవబ్రాహ్మణద్రవ్యమును అపహరించినవాడు పాండురోగియగు. అట్టివాడు కృఛ్రము అతికృఛ్రము చాంద్రాయణము యీ ప్రాయశ్చిత్తములుచేసి పిదప కూశ్మాండహోమముజేసి బంగారముతో నిర్మింపబడిన చంద్రబింబము వస్త్రము వీటిని యథాశక్తి దక్షిణపూర్వకముగ దానంబొసంగిన పాండురోగము నివర్తించు.

### శిరోరోగసహిత పాండురోగ కర్మవిపాకము.

శ్లో॥ అగ్నిష్టోమాదికర్మాణి ప్రక్రమ్యనసమాపయేత్ ।
సపాండురోగీభవతీ శిరోవేదనవాంస్తథా ।
కృఛ్రాతికృఛ్రెకుర్యాచ్చ చాంద్రాయణమతంద్రితః ।
శీతంచభోజయేద్విప్రా న్మృష్టాన్నేనయథేప్సితమ్ ॥

తా॥ ఎవఁడు అగ్నిష్టోమాదికర్మములను ఆరంభించి సమాప్తిఁజెందించఁడో అట్టి వానికి కపాలశూలయుక్తముగ పాండురోగము జనించు. అట్టివాఁడు కృఛ్రము అతి కృఛ్రము చాంద్రాయణములనెడు ప్రాయశ్చిత్తములంజేసి నూరుగురు బ్రాహ్మణులకు మిష్టాన్నభోజనంబిడిన శిరోవేదనాసహిత పాండురోగము నివర్తించు.

## పాండురోగ నిదానము.

శ్లో॥ పాండురోగస్స్మృతాఃపంచ వాతపిత్తకఫై స్త్రియః ।
చతుర్థస్సన్నిపాతేన పంచమోభక్షణాన్మృదః ॥

తా॥ వాతము పిత్తము కఫము సన్నిపాతము మృద్భక్షణము యీ 5 కారణములవలన 5 విధంబులగు పాండురోగము జనించు

## నిదానపూర్వక సంప్రాప్తి.

శ్లో॥ వ్యవాయమమ్లం లవణానిమద్యం మృదం దివాస్వప్న మతీవ
తీక్ష్ణమ్ । నిషేవమాణస్య విదూష్యరక్తం కుర్వంతిదోషా
స్త్వచిపాండుభావమ్ ॥

తా॥ మైథునము పులుసు ఉప్పు మద్యము మృత్తిక దివానిద్ర అతికారము వీటిని మిగులసేవించిన వాతాదిదోషములు రక్తమునుజెరిచి పాండురోగమును గలుగంజేయు.

## పాండురోగ పూర్వరూపము.

శ్లో॥ త్వక్స్ఫోటనిష్ఠీవనగాత్రసాదో మృద్భక్షణప్రేక్షణకూటశోథాః।
విణ్మూత్రపీతత్వమథావిపాకే భవిష్యత స్తస్యపురస్సరాణి ॥

తా॥ చర్మము పగులుట నోటియందు చొంగకారుట శరీరము కృశించుట మట్టినిదినుట నేత్రగోళమునందు సూక్ష్మముగ వాపు మలమూత్రములు పసుపువర్ణముగ నుండుట అజీర్ణముగలుగుట యిట్టి లక్షణములు పాండురోగమునకు పూర్వస్వరూపము లని యెరుంగవలయు.

## వాతపాండు నిదానము.

శ్లో॥ త్వఙ్మూత్రనయనాదీనాం రూక్షకృష్ణారుణాభతా ।
వాతపాండ్వామయేకంప తోదానాహభ్రమాదయః ॥

తా॥ చర్మము మూత్రము కన్నులు యివి మొదలగువాటియందు రూక్ష కృష్ణవర్ణ మిశ్రితరక్తవర్ణము వణుకు పోట్లు కడుపుబ్బరము భ్రమ యివి మొదలగు లక్షణములుగలది వాతపాండువయని యెరుంగవలయు.



## పిత్తపాండు నిదానము.

శ్లో॥ పీతమూత్రశకృన్నేత్రో దాహతృష్ణాజ్వరాన్వితః ।
భిన్నవిట్కోఽతిపీతాభః పిత్తపాండ్వామయీనరః ॥

తా॥ మూత్రము మలము నేత్రములు యివి పచ్చగనుండుట శరీరసంతాపము దప్పి జ్వరము మలము వలచనగ వెడలుట శరీరము మిగుల పసపుఛాయగలిగియుండుట యిట్టి లక్షణములుగలది పిత్తపాండువయని తెలియావలయు.

## కఫపాండు నిదానము.

శ్లో॥ కఫప్రసేకశ్వయథు తంద్రాలస్యాతిగౌరవైః ।
పాండురోగీకఫాచ్ఛుక్లై స్త్వఙ్మూత్రనయనాననైః ॥

తా॥ నోటివలన కఫస్రావము వాపు తంద్ర ఆలస్యము శరీరమునందు బరువు చర్మము మూత్రము నేత్రములు ముఖము యివి తెలుపుబారియుండుట యిట్టి లక్షణములుగలది కఫపాండువయని యెరుంగవలయు.

## సన్నిపాతపాండు నిదానము.

శ్లో॥ సర్వాన్నసేవనాత్సర్వే దుష్టాదోషాస్త్రిదోషజం ।
లింగైఃకుర్వన్తిదోషాణాం పాండురోగంసుదారుణం ॥

తా॥ నానావిధములగ అపథ్యఅన్నభక్షణముచేయునట్టి మనుజుని శరీరమునందు వాతాదిదోషములు కుపితములై పూర్వోక్తవాతాదికముల సర్వలక్షణములతోగూడియుండెడి అతిభయంకరమగు త్రిదోషజన్యపాండురోగమును జనింపంజేయు.

## అసాధ్యపాండు లక్షణము.

శ్లో॥ శూనాక్షికూటగండభ్రూః శూనపన్నాభిమేహనః ।
కృమికోష్ఠోఽతిసార్యేత మలంచాసృక్కఫాన్వితం ॥
పాండురోగశ్చిరోత్పన్నః ఖరీభూతోనసిధ్యతి !
కాలప్రకర్షాచ్ఛూనాం గోయోవాపీతానిపశ్యతి ॥
బద్ధాల్పవిట్సహరితం సకఫంయోఽతిసార్యతే ।
దీనశ్శ్వేతాతిదిగ్ధాంగ చ్ఛర్దిమూర్ఛాతృడర్దితః ॥

తా॥ నేత్రగోళము దవడలు కనుబొమలు పాదములు బొడ్డు శిశ్నము వీటియందు వాపు మరియు కోష్ఠమునందు క్రిములుపుట్టుట రక్తకఫయుక్తముగ మలము

జారుట యిట్టిలక్షణములు బజ్జటమతమునందు సర్వపాండువులయందు జనించినను మరియు యితర ఆచార్యులమతమునందు మృద్భక్షణ జన్య పాండురోగమునందు జనించినను లేక పాండురోగము బహుదినములనుండి ఆశ్రయించి దృఢముగనుండినను అట్టి రోగి జీవించడు. మరియు మిగులకాలము ఆశ్రయించియుండుటవలన శరీరమునందు వాపు సమస్తపదార్థములు పచ్చగనుండుట బద్ధముగ అల్పముగ పచ్చగ కఫయుక్తముగ మలముపెడలుట ధైర్యము శరీరము మిక్కిలి తెల్లగనుండుట వాంతి మూర్ఛ దప్పి యిట్టిలక్షణములు గలిగియుండినను యీపాండురోగి జీవించడు.

శ్లో॥ సనాస్త్యసృక్క్షయాచ్చైవ పాండుశ్వేతత్వమాప్నుయాత్ ।
పాండుదంతనఖోయస్తు పాండునేత్రశ్చయోభవేత్ ।
పాండుసంఘాతదర్శీచ పాండురోగీవినశ్యతి ॥

తా॥ రక్తక్షయమగుటవలన శరీరము మిక్కిలి తెలుపుబారియుండుట దంతములు గోళ్లు నేత్రములు యివి తెల్లగనుండుట సమస్తవస్తువులు తెలుపుగనగుపడుట యిట్టిలక్షణములుగల పాండురోగి జీవించడు.

శ్లో॥ అంతేషుశూనంపరిహీనమధ్యం మ్లానంతథాంతేషుచమధ్యశూనం । గుదేచశోఫస్యథముష్కయోశ్చశూనంప్రతామ్యన్తసుసంజ్ఞకల్పం । వివర్జయేత్పాండుకినం యశోర్థితథాతిసారజ్వరపీడితంచ ॥

తా॥ రోగికి శరీరమధ్యభాగమునందు వాపుజనించక కాళ్ళుచేతులయం మాత్రము వాపుజనించినను లేక కాళ్ళుచేతులయందు వాపులేకనే మధ్యప్రదేశమునందు వాపు గ్లాని యివిజనించినను లేక గుదము శిశ్నము వృషణములు వీటియందు వాపు గ్లాని అతిసారము జ్వరము వీటివలన అత్యంతక్లేశము యిట్టిలక్షణములుగల పాండురోగి మృతప్రాయుడని తెలిసికొని చికిత్సజేయంజనదు.

## మృద్భక్షణజనిత పాండురోగనిదానము.

శ్లో॥ మృత్తికాదనశీలస్య కుప్యత్యన్యతమోమలః ।
కషాయామారుతంపిత్త మూషరామధురాకఫం ।
కోపయేన్మృద్రసాదీంశ్చ రౌక్ష్యాద్రక్తంచరూక్షయేత్ ।
పూరయత్యవిపక్త్వైవ స్రోతాంసినిరుణద్ధ్యపి ।
ఇంద్రియాణాంబలంహత్వా తేజోవీర్యౌజసీతథా ।
పాండురోగంకరోత్యాశు బలవర్ణాగ్నినాశనం ॥



తా॥ మృత్తికాభక్షణచేయువాని శరీరమునందు వాతాదికములలో యేదోనొకదోషము కుపితమగు. యెటులనగా వగరుగనుండు మృత్తికాభక్షణమువలన వాయువు క్షారమృత్తికాభక్షణమువలన పిత్తము మధురమగు మృత్తికాభక్షణమువలన కఫము కుపితమగు. మరియు నామృత్తికరసాది సప్తధాతువులను దోషయుక్తములుగ జేసి తనరూక్షస్వభావమువలన రక్తమును విశేషముగ దూషితముగజేసి తాను పక్వము కాకనే నాడీమార్గములను అడ్డగించి యింద్రియములకు దౌర్బల్యమునుగలుగంజేసి తేజస్సును వీర్యమును ఓజస్సు బలము కాంతి అగ్నిదీప్తి వీటిని నశింపంజేసి మృద్భక్షణ పాండురోగమును గలుగంజేయు.

శ్లో॥ నాసికాస్రుతరక్తశ్చ మేహాపాండుమయామయీ ।
సద్యోవిముంచతిప్రాణం సత్యమేవనసంశయః ॥

తా॥ మేహము పాండువు యివిగలమనుజునికి ముక్కుయందు రక్తముస్రవించిన యీపాండురోగి సద్యస్కాలముననే ప్రాణమునుత్యజించునని యెరుంగవలయు.

శ్లో॥ నయనధవళకాంతి స్వేదనంజాడ్యరూపం ।
శ్వయథువమనమాంద్యం చాంగశోషాతిపారం ।
అరుచిజఘనజాడ్యం శ్లేష్మనిద్రాతిపిత్తం ।
శ్రమభ్రమణవిదాహం షోడశైతానిపాండౌ ॥

తా॥ నేత్రములు తెల్లగనుండుట చమటపట్టుట శరీరమునందు జాడ్యము వాపు వమనము శరీరము వాతముచే పూరించుట శరీరమునందు శోష అరుచి కటిపురోభాగమునందు జాడ్యము దగ్గు నిదుర మిగులపైత్యము అలసట శరీరముత్రిప్పుట మిగులదాహము యిట్టిలక్షణములచే పాండురోగమని యెరుంగవలయు.

శ్లో॥ నయనధవళకాంతి స్వేదనంజాడ్యరూపం ।
పవనపదకరాగ్ని త్వంగశోఫస్తథైవ ।
అరుచిరనలమాంద్యం శ్లేష్మనిద్రాప్రయుక్తిః ।
భ్రమణమతివిదాహో ద్వాదశైతానిపాండౌ ॥

తా॥ నేత్రములు తెల్లగనుండుట చమటపట్టుట శరీరమునందు జాడ్యము గలుగుట శరీరము వాతముచే పూరించియుండుట కాళ్లుచేతులయందు మంట శరీరము వాచుట అరుచి అగ్నిమాంద్యము దగ్గు నిద్ర భ్రమ యివిగలుగుట శరీరము మిగుల మంటగలిగియుండుట యిట్టిలక్షణములుగలది పాండురోగమని తెలిసికొనవలయు.

## పాండువులకు పునర్నవాదికషాయము.

శ్లో॥ పునర్నవానింబపటోలశుంఠీతిక్తామృతాదార్వ్యభయాకషాయః।
సర్వాంగశోఫోదరకాసశూలశ్వాసాపహః పాండుగదం నిహన్తి॥

తా॥ తెల్లగలిజేరువేళ్ళు వేపయీనెలు చేదుపొట్ల శొంఠి కటుకరోహిణి తిప్పతీగ మానిపసపు కరక్కాయ వీటినిసమముగచేర్చి కషాయము పెట్టి యిచ్చిన సర్వాంగశోఫ వుదరము కాస శూల శ్వాస పాండువు వీటిని నివర్తింపంజేయు.

శ్లో॥ కాశ్మీరలోహకలేనవాశ్రుతం తన్మలేనసహాతింత్రిణీదళైః।
సిద్ధమాంజనరసం వినాశయేచ్ఛోషపాండుగదశోఫకామిలాః॥

తా॥ పాతవుక్కతునకలు చింతాకు వీటిని కషాయము బెట్టిగాని లేక పాత చిట్టెము చింతాకు వీటిని కషాయము బెట్టిగాని సేవించిన శుష్కపాండువు వాపు కామిల యివి నివర్తించు.

శ్లో॥ వర్షాభూః కుండలీర్వహ్నిం శ్శుంఠీహైమవతీస్నుహీ।
గోమూత్రేణపచేత్క్వాథ శ్శోఫపాండువినాశకః॥

తా॥ గలిజేరువేళ్లు తెల్లవుప్పిఆకు చిత్రమూలము శొంఠి కరక్కాయ జెముడువేళ్లు వీటినిసమముగ గోమూత్రమునందువైచి కషాయము బెట్టియిచ్చిన వాపుతోయుక్తమగు పాండువు నివర్తించు.

శ్లో॥ అశ్వత్థవల్కలంశుంఠీ మండూరంచపునర్నవా।
ఛాగమూత్రేపచేత్క్వాథ శ్శోఫపాండుజ్వరాపహః॥

తా॥ రావిచక్క శొంఠి పాతచిట్టెము తెల్లగలిజేరువేరు వీటినిసమముగ మేకపంచితమున కషాయముకాచియిచ్చిన వాపుతో యుక్తమగు పాండువు నివర్తించు.

## కఫపాండువుకు దశమూలాదికషాయము.

శ్లో॥ ద్విపంచమూలీక్వథితం సవిశ్వం కఫాత్మకేపాండుగదేపిబేచ్ఛతత్।
జ్వరేతిసారేశ్వయథౌగ్రహణ్యాం కాసేరుజౌకంఠహృదామయేషు॥

తా॥ చిన్నపంచమూలము పెద్దపంచమూలము శొంఠి వీటిని కషాయము బెట్టి పుచ్చుకొనిన కఫయుక్తపాండురోగము జ్వరము అతిసారము వాపు గ్రహణి దగ్గు అరుచి కంఠరోగము హృద్రోగము వీటిని నశింపంజేయు.



## ఫలత్రికాది కషాయము.

శ్లో॥ ఫలత్రికాఽమృతావాసా తిక్తాభూనింబనింబజః।
క్వాథః క్షౌద్రయుతోహన్యాత్పాండురోగం సకామలం॥

తా॥ కరక తాడి వుశిరికెలు తిప్పతీగ అడ్డసరము కటుకరోహిణి నేలవేము వేపయీనెలు వీటిని సమముగ కషాయము బెట్టి తేనెచేర్చి పుచ్చుకొనిన కామిలాసహిత పాండురోగము నివర్తించు.

## వాసాది కషాయము.

శ్లో॥ వాసామృతానింబకిరాతకట్వీ కషాయకోయం సమధుర్నిపీతః
సకామలం పాండుమథాస్రపిత్తం హన్యాద్ధలీమంచకఫాదికాంశ్చ
గదాన్॥

తా॥ అడ్డసరము తిప్పతీగ వేపయీనెలు నేలవేము కటుకరోహిణి వీటిని కషాయము బెట్టి పుచ్చుకొనిన కామిల పాండురోగము రక్తపిత్తము హలీమకము కఫాదిరోగములు వీటినన్నిటిని నివర్తింపంజేయు.

## కేసరాది కషాయము.

శ్లో॥ తద్వత్కేసరయష్ట్యాహ్వ పిప్పలీసురసాహ్వయైః।
మృద్భక్షణాయత్తల్లోల్యే వితరేద్భావితాంమృదమ్॥

తా॥ నాగకేసరాలు యష్టిమధుకము పిప్పళ్ళు సన్నరాష్ట్రము వీటిని కషాయము బెట్టి ఆకషాయముచే భావనజేసిన మృత్తునుభక్షించిన పాండురోగమునకు కారణంబగు మృద్భక్షణేచ్ఛ నివర్తించు.

## పాండుమదేభ సింహసూతము.

శ్లో॥ రసగంధవరాశ్చతామ్రశంఖం విషవంగాభ్రకకాన్తతీక్ష్ణముండం।
అథహింగుకటంకణం సమాంశం సకలేనత్రిగుణం పురాణకిట్టం।
పశుమూత్రవిశోధితంతుభృష్ట్వాత్రిఫలాభృంగరసార్ద్రకోత్థనీరైః।
సువిశోష్యవరామృతాలివాసాస్వరసైరష్టగుణైః పునర్నవోత్థైః।
పృథగగ్నికృతం ఘనంవిపాచ్య ఘుటికాగుంజనిజానుపానైః।
జ్వరపాండుతృషాస్రపైత్యగుల్మక్షయకాసస్వరమగ్నిసాదమూర్ఛాః।

పవనాదిషుదుస్తరాష్టరోగాన్సకలంపిత్తహరంమదాన్వితంచ।
బహునాకిమసౌయదార్థనామాసకలవ్యాధిహరోమదేభసింహః॥

తా॥ రసము గంధకము కరక తాడి వుశిరికెలు తామ్రభస్మము శంకభస్మము నాభి వంగభస్మము అభ్రికభస్మము కాంతభస్మము పుష్కభస్మము అయోభస్మము యింగిలీకము వెలిగారము వీటిని సమభాగములుగజేర్చి వీటికన్నిటికి మూడింతలు ముండూరమునుజేర్చి గోమూత్రమునందు శుద్ధిచేసి వేయించి పిదప కరక తాడి వుశిరికలు గుంటగలగర అల్లము వీటిరసములచే ప్రత్యేకముగనూరి యెండించి పిదప త్రిఫలములు తిప్పతీగ ముల్లుశామంతె వీట్లయొక్క 8 దింతల రసమునందు భావనజేసి పిదప తెల్లగలిజేరు రసమునందు వైచి ఘుట్టిపడునటుల పచనచేసి గుంజాప్రమాణము మాత్రలు చేసి రోగఘ్నానుపానముచే సేవించిన జ్వరము పాండువు తృష రక్తపిత్తము గుల్మక్షయ కాస స్వరభంగము అగ్నిమాంద్యము మూర్ఛ వాతవ్యాధి 8 అసాధ్యవ్యాధులు పిత్తవ్యాధి వీటిని నశింపంజేయు.

## త్రైలోక్య సుందరరసము.

శ్లో॥ రసగంధకలోహాభ్రం గుడూచీసత్వయూకరా।
త్రిఫలాశిగ్రుమూలాని భృంగసారేణభావయేత్।
త్రైలోక్యంసుందరోనామ్నా రసఃపరమపావనః।
శర్కరాఘృతక్షౌద్రంచ హ్యనుపానంప్రకీర్తితం।
పథ్యంమృగాంకవద్దేయం పాండురోగంనియఛ్ఛతి॥

తా॥ రసము గంధకము లోహభస్మము అభ్రికభస్మము తిప్పసత్తు నేలతాడిగడ్డలు త్రిఫలములు మునగవేరుచక్క వీటినన్నియు సమాంశములుగగ్రహించి గుంటగలగరాకురసముచే భావనజేసి శర్కర నెయ్యి తేనె యీఅనుపానములతో పుచ్చుకొనిన పాండురోగము నివర్తించు. పథ్యము మృగాంకరసమునందు జెప్పినప్రకారమని యెరుంగవలయు.

## త్రిమూర్తి సిద్ధరసము.

శ్లో॥ సూతంచగంధకంతామ్రం నేపాళంమిశ్రితంతథా।
మర్దితంచదినార్ధంస్యా ద్దాతవ్యంగోజలేనచ।
హన్త్యయంసర్వశోఫాంశ్చ పాండురోగంజలోదరం।
త్రిమూర్తిసిద్ధయోగోయం సర్వరోగనిబర్హణః॥



తా॥ రసము గంధకము తామ్రభస్మము నేపాళములు వీటిని సమముగచేర్చి 2 ఝాములుమర్దించి గోమూత్రముతో సేవించిన సకలమైన వాపులు పాండురోగము జలోదరము సర్వరోగములు వీటిని నివర్తింపంజేయు. ఇది త్రిమూర్తిసిద్ధరసమని యెరుంగవలయు.

## వాతపాండువుకు రససిందూరభూషణరసము.

శ్లో॥ శుద్ధసూతంచసింధూరం పలైకైకంవిమర్దయేత్। వాసారసేనయామైకంతేనకుర్యాచ్చచక్రికాం॥సుపక్వాంకారయేన్మూషాముష్టతాంద్వాదశాంగులాం। తన్మధ్యేగంధకంశుద్ధంక్షిపేత్పలచతుష్టయం॥పూర్వోక్తాంచక్రికాంవక్త్రేదత్వారుధ్వాపుటేలఘు। జీర్ణేగంధేసముద్ధృత్య చక్రికాంతాంవిచూర్ణయేత్॥ చూర్ణాద్దశగుణంయోజ్యంమృతలోహంవిమర్దయేత్। లశునేనదశాంశేనచణమాత్రావటీభవేత్॥వాతపాండుహరస్సిద్ధో రససిందూరభూషణః। పిపేచ్చానుహ్యపామార్గమేరండస్యచమూలికాం॥ తక్రేపిష్టాచకర్షైకంహన్తిపాండుంసకామిలం॥

తా॥ శుద్ధిచేసినరసము 1 పలము సిందూరము 1 పలము వీటిని అడ్డసరపాకురసముచే వొకయామమువుదించి బిళ్లచేసి 12 అంగుళముల పొడవుగల మూషనుచేసి ఆమూషయందు శుద్ధిచేసిన గంధకమును 4 పలములువైచి ఆమూషముఖమును పూర్వోక్తచక్రికచేమూసి చీలచేసి లఘుపుటమిడి సాంగశీతలమునదీసి మూతవైచిన చక్రికనుతీసి చూర్ణించి ఆచూర్ణమునకు 10 తలు లోహభస్మమునుచేర్చి దానికి పదోపాలువెల్లుల్లిరసమునువైచి మర్దించి శనగలంతమాత్రలుజేసి వుత్తరేణు ఆముదము వీటివేళ్ళను తక్రమున మర్దించి యీఅనుపానమున సేవించిన కామిలాయుక్తమగు పాండురోగము నివర్తించు.

## త్రైలోక్య రసము.

శ్లో॥ పలానిచత్వారిరసస్యపంచ గంధస్యసత్వస్యగుడూచికాయాః। వ్యోషస్యచూర్ణస్య సతాలమూల్యాస్సశాల్మలస్యైహ పలత్రయంస్యాత్ ॥ పృథక్పృథక్ షడ్గనస్యచాష్టౌలోహస్యసర్వం త్రిఫలాజలేన। ఘృష్టంచతుష్షష్టిమితంతదర్ధాన్సుశ్యర్భావనాశ్చార్ద్రికజద్రవేణ ॥ శిగ్రూత్థనీరేణచ షోడశాష్టౌతథానలో

త్రైగ్రృహకన్యకాయాః । ఆర్ద్రిద్రవస్యైత్రిరసోయముక్తఃపాండు
క్షయశ్వాసగదార్తిహర్తా ॥ క్షౌద్రేణవై శర్కరయా ఘృతేన
కర్షార్ధమేతస్యభజేత్ప్రియత్నాత్ ॥

తా॥ శుద్ధిచేసిన రసము 4 పలములు గంధకము 5 పలములు తిప్పసత్తు శొంఠి పిప్పలి మిరియాలు నేలతాడిగడ్డ బూరగబంక యివి ప్రత్యేకముగ 3 పలములు అభ్రక భస్మము 6 పలములు లోహభస్మము 8 పలములు వీటినన్నిటిని త్రిఫలకషాయముచే మర్దించి 64 భావనలు అల్లపు రసముచే 32 భావనలు మునగపట్ట రసముచే 16 భావనలు చిత్రమూలరసముచే 8 భావనలు కలుబందరసముచే 8 భావనలు మరలఅల్లపు రసముచే 8 భావనలుజేసి కరాటమునందునిచి తేనె చక్కెర నెయ్యి యీఅనుపానములతో $\frac{1}{2}$ కర్షప్రమాణము సేవించిన పాండు క్షయ శ్వాస వీటిని నివర్తింపంజేయు.

ఉభయభాస్కర రసము.

శ్లో॥ భాగైకంరసగంధకంద్విగుణితంశుల్బంచభాగాష్టకం। శైలేయ
స్త్రియతాలకద్వయమిదంశుద్ధంచఖల్వేకృతం॥మర్ద్యంవ్యోష
జవేదభాగసహితంభాగద్వయంచామృతం । నిర్గుండ్యార్ద్రిక
భృంగరాజసహితం భావ్యంజయస్తీరసైః । ప్రత్యేకందినసప్త
కంతుసుదృఢంశోష్యంచసూర్యాతపే। యోజ్యంగుంజమితం
రసార్ద్రిసహితంవ్యోషేణసంమిశ్రితం ॥ పాండుంకామలరోగ
శోఫదహనం సన్నంత్రిదోషజ్వరం । మేహప్లీహజలోదరంగ్ర
హణికాకుష్ఠంధనుర్వాతకం ॥ పథ్యంపష్టికతండులేనవిహితం
తక్రంచశాల్యోదనం। దేయంచోదయభాస్కరఃక్షితితలేసర్వాం
ధకారాన్జయేత్ ॥

తా॥ శుద్ధిచేసిన రసము 1 భాగము గంధకము 2 భాగములు తామ్రభస్మము 8 భాగములు శిలాజితుభస్మము 3 భాగములు తాళకభస్మము 2 భాగములు శొంఠి పిప్పలి మిరియాలు 4 భాగములు నాభి 2 భాగములు వీటినన్నిటిని ఖల్వమునందునిచి వావిలిఆకు అల్లము గుంటగలగర తక్కెడాకు వీటిరసములచే ప్రత్యేకము 7 దినములు మర్దించి యెండయందు యెండించి శొంఠి పిప్పలి మిరియాలు వీటినిచూర్ణించి అల్లపు రసమునందు వైచి యీ అనుపానమునందు గుంజాప్రమాణము ఔషధమును సేవించిన పాండు కామిల వాపు అగ్నిమాంద్యము త్రిదోషజ్వరము మేహము ప్లీహ జలోదరము సంగ్రహణి కుష్టువు ధనుర్వాతము యివి యన్నియు నశించు. ఇందుకు పథ్యము 60 దినములు పంటగల ధాన్యపుఅన్నము మజ్జిగ శాల్యన్నము వీటిని నొసంగందగు.



కామేశ్వర రసము.

శ్లో॥ పలంసూతంపలంగంధం పథ్యాపథ్యాత్రియంత్రయం ।
ముస్తైలాపత్రకానాంచ మిళించార్థపలంపలం ।
త్ర్యూషణంపిప్పలీమూలం విషంచైవపలంపలం ।
నాగకేసరకర్షైకం రేణుకార్థపలంతథా ॥
పురాతనగుడేనైవ తులార్థేనప్రపాచయేత్ ॥
మర్దయేచ్చార్ద్రికద్రావైర్యామైకంతద్ఘృతేనచ ।
ఘుటికాబదరాకారాః కారయేద్భక్షయేత్సదా ।
శోఫపాండుహరస్సోయం రసఃకామేశ్వరోహ్వయం ॥

తా॥ శుద్ధిచేసిన రసము 1 పలము గంధకము 1 పలము చిత్రమూల 3 పలములు కరక్కాయవొలుపు 3 పలములు తుంగముస్తెలు యేలకులు ఆకుపత్రి యివి ప్రత్యేకము $\frac{1}{2}$ పలము శొంఠి పిప్పలి మిరియాలు 1 పలము పిప్పలిమూలము 1 పలము నాభి 1 పలము నాగకేసరములు $\frac{1}{4}$ పలము అడవిమిరియాలు $\frac{1}{2}$ పలము వీటినన్నియు యేకముగజేర్చి చూర్ణించి 50 పలముల పాతబెల్లమునుపాకముబెట్టి పై చూర్ణము వైచి పిదప అల్లపురసముచే నొకయామము మర్దించి పిదప ఆవునేతితో నొకయామము మర్దించి రేగుగింజలంతమాత్రలుజేసి సేవించిన శోఫ పాండు యివి నశించు. ఇది కామేశ్వరరసమనంబడు.

పాండ్వరి రసము.

శ్లో॥ రసగంధకలోహంచ పాండ్వరిఃపుటితంతథా ॥
కుమార్యాస్త్రిశ్చతుర్వల్లః పాండుకామిలపూర్వనుత్ ॥

తా॥ శుద్ధిజేసినరసము శుద్ధిజేసినగంధకము లోహభస్మము వీటిని సమాంశములుగ ఖల్వమునందునిచి కలుబందరసమున 3 మార్లు మర్దించి 3 గజపుటంబులిడిన శుద్ధమగు. నది 4 వల్లములప్రమాణము సేవించిన పాండువు కామిల వీటిని నశింపంజేయు.

పాండుసూదన రసము.

శ్లో॥ రసగంధంమృతంతామ్రం జయపాలంచగుగ్గులుం ।
సమాంశమాజ్యసంయుక్తం ఘుటికాంకారయేన్మితాం ।

వైద్యః ప్రవదద్యాద్దేకైకాం శోధపాండ్వపనుత్తయే ॥
శీతలంచజలంచామ్లం వర్జయేత్పాండుసూదనే ॥

తా॥ శుద్ధిజేసినరసము గంధకము తామ్రభస్మము నేపాళములు గుగ్గిలము వీటిని సమాంశములుగచూర్ణించి నెయ్యిచేర్చి మితములగు ఘుటికలుజేసి వొక్కొకటి సేవించిన వాపు పాండువు యివి నశించు. దీనికి చల్లనీళ్ళు పులుసు వీటిని వర్జించవలయును.

## వంగేశ్వర రసము.

శ్లో॥ వంగసూతకయోఃకృత్వా సారణాంకన్యకాద్రవైః ।
సంమర్ద్య వటికాఃకృత్వా పాచయేత్కాచభాజనే ।
యావచ్చంద్రనిభశ్శుభ్రో వంగేశ్వరసమోగుణైః ।
పాండుప్రమేహదౌర్బల్య కామిలాంతకనాశనః ॥

తా॥ వంగము రసము వీటిని సమముగ కలుబందరసముచే మర్దించి వటుకములుజేసి కాచకుప్పయందునిచి వండి తెల్లగ భస్మమైనపిదప సాంగశీతలమునదీసి అనుపానవిశేషముగ సేవింప పాండువు ప్రమేహము దౌర్బల్యము కామిలు వీటిని నశింపజేయును.

## పాండునిగ్రహ రసము.

శ్లో॥ అభ్రిభస్మరసభస్మగంధకం లోహభస్మముసలీవిమర్దితం ।
శాల్మలీస్వరసతో గుడూచికా క్వాథకైశ్చపరిమర్దితందినమ్ ।
భావయేత్త్రిఫలయార్ద్రికన్యకా వహ్నిశిగ్రుజరసైశ్చసప్తధా ।
జాయతేభువిరుజోవివర్జక శ్శోధపాండువినివృత్తిదాయకః ।
వల్లయుగ్మపరిమాణతస్త్వమంలేహయేచ్ఛమృతమాక్షికాన్వితం
పథ్యమత్రపరిభాషితంపురా హ్యేతదేవపరివర్జితంహితం ।
శోధపాండువినివృత్తిదాయక స్సేవితస్తుయవచించికాద్రవైః ।
నాగరాగ్నిజయపాలకైస్తువా హ్యుష్ణదుగ్ధపరిపక్వసర్పిషా ।
తక్రభక్తమిహాభోజయేదితి స్నిగ్ధమన్నమతినూతనంత్యజేత్ ॥

తా॥ అభ్రికభస్మము రసభస్మము గంధకము లోహభస్మము నేలతాడిగడ్డలచూర్ణము వీటిని సమముగ బూరుగపట్టరసము తిప్పతీగకషాయము వీటిచే ప్రత్యేకము వొక్కొకదినము మర్దించి కరకతాడివుసిరికలు వీటికషాయము అల్లపురసము కలుబందరసము చిత్రమూలరసము మునగపట్టరసము వీటిచే 7 భావనలుచేసిన పాండునిగ్రహరసమనంబడు దీనిని 2 వల్లములయెత్తు నెయ్యి అనుపానమునగాని యవలు చింతబెరడు



వీటిరసములు లేక శొంఠి చిత్రమూలము జయపాలం వీటికషాయము లేకపాలుకాచి నెయ్యిచేర్చిగాని యీఅనుపానములతో సేవించిన వాపు పాండు యివి నివర్తించు. మరియు కొత్తబియ్యపుఅన్నము స్నిగ్ధాన్నము వీటిని వర్జించి మజ్జిగఅన్నం బిడవలయును.

## అనిల రసము.

శ్లో॥ తామ్రభస్మరసభస్మగంధకం వత్సనాభమపితుల్యభాగికం ।
వహ్నితోయపరిమర్దితంపచే ద్యామపాదమథమందవహ్నినా ।
రక్తికాయుగళమానితోనిల శ్శోథపాండుఘనపంకశోషితా ॥

తా॥ తామ్రభస్మము రసభస్మము గంధకము వత్సనాభి వీటిని సమభాగములుగ గ్రహించి ఖల్వమునందునిచి చిత్రమూలపురసముచే మర్దించి మందాగ్నిచే 2 ఘడియలువండి సాంగశీతలమునదీసి 2 గురిగింజలయెత్తు సేవించిన వాపు పాండువు యివి నశించు.

## లోహసుందర రసము.

శ్లో॥ సూతభస్మమృతలోహగంధకం. భాగవర్ధితమిదంవినిక్షిపేత్ ।
దీర్ఘనాళదృఢకూపికోదరే మృత్స్నయాచపరివేష్టితాంక్షిపేత్ ॥
చుల్లికోపరిసుకూపికాముఖే ప్రక్షిపేచ్చవరశాల్మలీద్రవం ।
త్రైఫలంవసుగుడూచికారసం పాచయేచ్చమృదువహ్నినాదినం॥
సాంగశీతలమిదంప్రగృహ్య చత్ర్యూషణార్ద్రికరసేనభావయేత్ ॥
లోహసుందరరసోయమీరిత శుష్కపాండువినివృత్తిదఃపరః ॥

తా॥ రసభస్మము 1 భాగము లోహభస్మము 2 భాగములు గంధకము 3 భాగములు వీటిని నేకముగచేర్చి కాచకుప్పెయందునిచి పైనమట్టిచే లేపనముజేసి వాలుకాయంత్రమునందునిచి అకుప్పెయందు బూరగరసము త్రిఫలకషాయము తెల్లవసతిప్పతీగరసము వీటినిచేర్చి మందాగ్నిచే 1 దినము వండి సాంగశీతలమునదీసి త్రూషణము అల్లము వీటిరసములచే భావనలుచేసి కరాటమున వుంచుకొని సేవించిన శుష్కపాండువు నివర్తించు.

## మృత్పాండువుకు పంచకోలమండూరము.

శ్లో॥ పలంద్వాదశమండూరం గోమూత్రేష్టగుణేపచేత్ ।
పంచకోలందేవదారు ముస్తావ్యోషంఫలత్రయం ॥
విశంగంస్యాత్ప్రితిపలం పాకాన్తేచూర్ణితంక్షిపేత్ ।

పాయయేదక్షమాత్రంతు తక్రేతక్రేణభోజనం ॥
పాండుమందాగ్నిగ్రహణీ శోఫార్శాంసిహలీమకాన్ ।
ఊరుస్తంభంక్రిమిప్లీహ గళరోగాంశ్చనాశయేత్ ॥

తా॥ 12 పలముల మండూరమును 96 పలముల గోమూత్రమునందు పచనజేసి అందు పంచకోలములు దేవదారు తుంగముస్తలు శొంఠి పిప్పలి మిరియాలు కరక తాడి పుశిరికలు వాయువిడంగములు వీటినన్నియు ప్రత్యేకముగ నొక్కొకపలము చూర్ణించిచేర్చి వండి పిదప చూర్ణించి అక్షప్రమాణము ఆవుమజ్జిగతో పుచ్చుకొని మజ్జిగన్నమును భుజించిన పాండువు మందాగ్ని గ్రహణి వాపు అర్శస్సు హలీమకము వూరుస్తంభము క్రిమి ప్లీహ గళరోగము వీటిని నశింపజేయును.

మహామండూరము.

శ్లో॥ చిత్రకంకుండలీమూలమశర్కంచపునర్నవా । త్రిఫలాలోహకిట్టంచ పృథగ్దశ పలంభవేత్ ॥ గోమూత్రే ద్రోణమాత్రేచ పచేత్పాదావశేషితే । భృంగరాజరసంప్రస్థం మోరటస్వరసం తథా । హరిద్రార్ద్రిక యోశ్చైవ గోమయ స్వరసంతథా । త్ర్యూషణంచ విడంగాని త్రిఫలా చిత్రకంతథా ॥ దేవదారు ద్వేహరిద్రే పిప్పలీ మూలమేవచ । హింగుచవ్య వచాపాఠా కాశజీరకమేవచ । ఏషాంద్వికర్షికాన్భాగాన్ చూర్ణంకుర్యాత్పృథక్పృథక్ । మండూరం ద్విగుణంచూర్ణాత్ శుద్ధమంజనసన్నిభం । ఏతద్గోమూత్ర సంయుక్తం శనైర్మృద్వగ్నినాపచేత్ ॥ సమాన్ప్రకుర్యాద్వటుకాన్ప్రభాతేదేవతాపరః । ఉపయుం జీతతక్రేణ పాండురోగం భగందరం । పంచకాసాన్నిహన్త్యాశు ముఖదన్తరుజంహరేత్ ॥ అర్శాంసికామిలాం శోభ ముదరంచ వినాశయేత్ । మహామండూరకం హ్యేతద్త్రాత్రేయాను మతంశుభమ్ ॥

తా॥ చిత్రమూలము తెల్లపుప్పివేళ్ళు తెల్లజిల్లేడువేళ్ళు తెల్లగలిజేరువేళ్ళు కరక తాడి పుసిరికలు లోహకిట్టము వీటిని ప్రత్యేకము 10 పలములుజేర్చి ద్రోణప్రమాణము గల గోమూత్రమునందు 4 వ పాలు మిగులునటుల వండి అందు గుంటగలగరాకు రసము 1 ప్రస్థము చాగరసము పచ్చిపసపురసము అల్లపురసము గోమయోదకము వీటిని



ప్రత్యేకము నొక్కొక్క ప్రస్థముచేర్చి శొంఠి పిప్పలి మిరియాలు వాయువిడంగములు త్రిఫలములు చిత్రమూలము దేవదారు పసపు మానిపసపు పిప్పలిమూలము యింగువ చవ్యము వస విషబొద్ది రెల్లు జీలకఱ్ఱ వీటినన్నియు ప్రత్యేకము 2 కర్షములుజేర్చి చూర్ణించి యీ చూర్ణమునకు రెండింతలు మండూరముచేర్చి వీటినంతయు పైజెప్పిన గోమూత్రమునందు వైచి మృద్వగ్నిచే వండి వటుకములుజేసి దేవతాభక్తి గలవాడై ప్రాతఃకాలమునందు మజ్జిగతో సేవించిన పాండురోగము భగందరము పంచకాసలు ముఖరోగము దంతరోగము అర్శస్సు కామిల వాపు వుదరము వీటిని నశింపజేయు. ఇది ఆత్రేయమునిచే జెప్పంబడిన మహామండూరమని యెరుంగవలయు.

నారాయణ మండూరము.

శ్లో॥ త్రికటుకశిఖిచవ్యం గ్రంధికంహింగు భార్గీగజకణ మజమోదం దీప్యకంచోగ్రగంధా । త్రిఫలరజనిదన్తీరోహిణీవజ్రవల్లీ లశున మరిచపాఠాబాణపుంఖీపునర్వీ ॥ జయఫలపటుమూర్వాచైవ తిక్తావిశాలా । సమమయసరజో వాక్టిట్టజంవాథభృంగైః ॥ రుచకఫలహరిద్రానాద్రికంపూతికానైసురయుగమథచామ్రం ధాత్రిజంభావితంస్యాత్ ॥ పశుసలిలయుతం స్యాత్తక్ర ఉష్ణాంబునా వాపిబతిదినసపూర్వేచించబీజప్రమాణం । ప్రబలసకల పాండూన్ కామిలాంశోఫరోగం హ్యరుచి మనలమాంద్యం గుల్మహృద్రోగశూలం । ఉదరరుజమవశ్యంఘాతయేత్పార్శ్వపీడామ్ ॥ వివిధవిషమరోగంఛర్దిదోషంవిబంధం । క్షయమపి సకలోర్ధం శ్వాసకాసం త్రిదోషం । హరతి సకలదుఃఖంచైవ నారాయణాఖ్యమ్ ॥

తా॥ త్రికటుకములు మయూరశిఖి చవ్యము మోడి యింగువ భార్గీ గజపిప్పలి వోమము ఖురాసానివోమము నల్లవస త్రిఫలములు పసపు దన్తివేళ్ళు కటుకరోహిణి నల్లేరు వెల్లుల్లి మిరియాలు విషబొద్ది ములువెంపలి గలిజేరు నేపాళములు చేదుపొట్ల చాగ నేలవేము పాపర వీటినన్నిటిని సమాంశములుగజేర్చి చూర్ణించి యీ చూర్ణమునకు సమము లోహముగాని లేక మండూరముగాని చేర్చుకొని గుంటగలగర మాదీఫలము పసపు అల్లము నెమలిఅడుగుఆకు తులసి భూతులసి మామిడి పుశిరికెపప్పు వీటి రసములు గోమూత్రము వీటిచే ప్రత్యేకము భావనలుజేసిన సిద్ధమగు. దానిని చింతగింజ ప్రమాణము మజ్జిగచేగాని వుష్ణోదకముచేగాని సేవించిన ప్రబలమగు సకల పాండువులు

కామిల వాపు అరుచి అగ్నిమాంద్యము గుల్మము హృద్రోగము శూల వుదరరోగము పార్శ్వపీడ నానావిధములగు విషమరోగములు వాన్తిరోగము మలబంధము క్షయ శ్వాస కాస త్రిదోషములు వీటినన్నిటిని నివర్తింపంజేయును. (ఇదియ నారాయణ మండూరమని తెలియవలయును.)

## మధుమండూరము.

శ్లో॥ గృహీత్వా భిషక్ప్రస్థ మండూరభాగం శృతేత్రైఫలే మర్ద
యిత్వాచయామం। పుటేపాచయేద్వ్యామయుగ్మంకృశానౌ
పుటానీహదేయాని చంద్రాక్షివారం। తథాధేనుమూత్రే
కుమారీరసేచ విధేయశ్చ పంచామృతే యోగరాజః। భవే
త్సింధునాగైః పుటైస్సిద్ధిదోయం హ్యచింత్య ప్రభావశ్చ
మండూరఏషః। మధుమండూరకఏషకణామధునాచిరపాండు
గదంననుహేమమితః। జనకోరుధిరస్యనిహంతిపరంవివిధార్త్తి
హరస్త్వనుపానబలైః॥

తా॥ లోహకిట్టచూర్ణము 64 తులములు త్రిఫలకషాయమునం దొకయామము మర్దించి 2 యామములు అగ్నిచే పుటంబిడవలయును. ఇటుల 21 పుటములువైచి పిదప గోమూత్రము కలబందరసము పంచామృతకషాయము వీటియందు ప్రత్యేకముగ నూరి ప్రత్యేకముగ 21 పుటము లిడవలయును. ఇటుల 84 పుటములిడిన అచింత్ర ప్రభావముగలదై సర్వసిద్ధులను గలుగంజేయును. పిప్పలిచూర్ణము తేనె యీ అనుపానము నందు 6 గురిగింజలయెత్తు సేవించిన చిరకాలముగనుండు పాండురోగమును నశింపం జేసి శరీరమునందు రక్తవృద్ధిని గలుగంజేయును. మరియును అనుపానభేదములచే నానా రోగములను నివర్తింపంజేయును. పంచామృతమనగా (శొంఠి సఫేద తిప్పతీగ శతావరి పల్లేరు.)

## మండూర లవణము.

శ్లో॥ కృత్వాగ్నివర్ణంమలమాయసన్తు మూత్రేభిషించేద్బహుశోగ
వాంచ। తత్త్రైవసింధూత్థసమంవిపాచ్యం నిరుద్ధధూమంచ
విభీతకాగ్నౌ। తక్రేణపీతం మధునాథవాపి విభీతకాఖ్యం
లవణప్రయుక్తం। పాండ్వామయిభ్యో హితమేతదస్మా
త్పాండ్వామయఘ్నం నహికించిదన్యత్॥



తా॥ ఇనుపచిట్టెమును యెఱ్ఱగకాల్చి గోమూత్రమునందు చల్లార్చి యిటుల అనేకమార్లు కాచి చల్లార్చి పిదప ఆచిట్టెమునకు సమము సైంధవలవణమునుజేర్చి ఆ గోమూత్రమునందే తాండ్రకఱ్ఱలయొక్క పొగలేని అగ్నిచే నండిన బిభీతకలవణ మనంబడు. దానిని మజ్జిగతోగాని లేక తేనెతోగాని సేవించిన పాండురోగము నివర్తించు. దీనికన్నను పాండువును పోగొట్టునది వేరే మరివకటిలేదని యెరుంగవలయును.

## కిరాతాది మండూరము.

శ్లో॥ కిరాతతిక్తస్సురదారుదార్వీ ముస్తాగుడూచీకటుకాఃపటోలం।
దురాలభా పర్పటకస్సనింబా కటుత్రికంవహ్ని ఫలత్రికంచ।
ఫలంవిడంగస్య సమాంశకాని సర్వైస్సమంచూర్ణ మథాయ
సంచ। సర్పిర్మధుభ్యాంవటికావిధేయా తత్రానుపానాద్భిషజా
ప్రయోజ్యా। నిహన్తిపాండుంచహలీమకంచ శోథంప్రమేహం
గ్రహణీరుజంచ। శ్వాసంచకాసంచ సరక్తపిత్త మర్శాంస్య
థోర్వోర్గ్రహమామవాతం। వ్రణాంశ్చ గుల్మాన్కఫవిద్ర
ధీంశ్చ చిత్రంచకుష్ఠం సతతప్రయోగాత్॥

తా॥ నేలవేము దేవదారు మానిపసపు తుంగముస్తలు తిప్పతీగ కటుకరోహిణి చేదుపొట్ల దూలగొండి పర్పాటకము వేప శొంఠి పిప్పలి మిరియాలు చిత్రమూలము కరక తాడి వుశిరికెలు వాయువిడంగాలు వీటిని సమాంశములుగచూర్ణించి యీ చూర్ణ మునకు సమము లోహభస్మమునుజేర్చి నెయ్యి తేనె వీటిచే మాత్రలుజేసి అనుపాన యుక్తముగ సేవించిన పాండువు హలీమకము వాపు ప్రమేహము గ్రహణి శ్వాస కాస రక్తపిత్తము అర్శస్సు వూరుస్తంభము ఆమవాతము వ్రణములు గుల్మములు కఫము విద్రధి చిత్రకుష్ఠువు యివియన్నియును నశించు.

## గోమూత్ర సిద్ధమండూరము.

శ్లో॥ గోమూత్రసిద్ధమండూర చూర్ణంవై గుడమిశ్రితం।
పాండురోగఃక్షయంయాతి పక్తిశూలంచదారుణమ్॥

తా॥ గోమూత్రమునందు పచనజేయబడిన మండూరచూర్ణమునందు బెల్లము జేర్చి సేవించిన పాండురోగము దారుణమగు పక్తిశూల యివి నివర్తించు.

## హంసమండూరము.

శ్లో॥ మండూరంచూర్ణయేచ్ఛ్లక్ష్ణం గోమూత్రేష్టగుణేపచేత్ ।
పంచకోలందేవదారు ముస్తావ్యోషాఫలత్రయం ॥
విడంగంస్యాత్ప్రతిపలం పాకాన్తేచూర్ణితంక్షిపేత్ ।
భక్షయేత్కర్షమాత్రంచ తక్రేతక్రంచభోజనే ॥
పాండుంశోఫంహలీమంచ హ్యూరుస్తంభంచకామిలాం ।
అర్శాంసిహన్తినోచిత్రం హంసమండూరఉచ్యతే ॥

తా॥ మండూరమును మెత్తగచూర్ణించి 8 దింతల గోమూత్రమునందు వండి అందు పిప్పళ్లు పిప్పలిమూలము చవ్యము చిత్రమూలము శొంఠి దేవదారు తుంగముస్తలు శొంఠి పిప్పలి మిరియాలు కరక తాండి వుశిరికెలు వాయువిడంగములు వీటిని ప్రత్యేకప్రత్యేకముగ 1 పలమువంతున చూర్ణించి చేర్చి కర్షమాత్రము వటుకములుజేసి మజ్జిగలో కలిపి సేవించిన పాండువు వాపు హలీమకము వూరుస్తంభము కామిల అర్శస్సు వీటినన్నిటిని నివర్తింపంజేయు. ఇందుకుపథ్యము మజ్జిగన్నమిడవలయు.

## సిద్ధమండూరము.

శ్లో॥ మండూరస్యపలాన్యష్టౌ గోమూత్రేష్టగుణేపచేత్ ।
పునర్నవాత్రివృత్త్ర్యూషం విడంగందేవదారుకః ॥
ద్వినిశాపుష్కరంవహ్ని ర్దన్తీచవ్యంఫలత్రికం ।
కుటజస్యఫలంతిక్తా పిప్పలీమూలముస్తకం ॥
విషంచప్రతికర్షంచ చూర్ణీకృత్యవిమిశ్రయేత్ ॥
మండూరస్యచపాకాన్తే అక్షమాత్రావటీకృతా ॥
పాండుశోఫోదరానాహ శూలసక్రిమిగుల్మనుత్ ।
ఇత్యేవంసిద్ధమండూర స్సర్వరోగవినాశకృత్ ॥

తా॥ మండూరము 8 పలములు 64 పలముల గోమూత్రమునందు పచనజేసి అందు తెల్లగలిజేరు తెగడ శొంఠి పిప్పలి మిరియాలు విడంగములు దేవదారు పసపు మానిపసపు పుష్కరమూలము చిత్రమూలము దన్తిబీజములు చవ్యము కరక తాండి వుశిరికెలు కొండిశపాలవిత్తులు కటుకరోహిణి పిప్పలిమూలము తుంగముస్తలు అతివస వీటి నన్నియుకర్షప్రమాణముచూర్ణించి యీచూర్ణమును ఆమండూరముయొక్క



పాకాన్తమున దానియందుజేర్చి అక్షమాత్రవటుకములుచేసి సేవించిన పాండు వాపు వుదరము ఆనాహము శూల కృమి గుల్మము యివి మొదలగురోగముల నివర్తింపంజేయు.

## మండూరవటుకములు.

శ్లో॥ సురాబ్ధిదార్వీకటుషట్కత్రాప్యం వేల్లంనరాచేతిసమాంశచూర్ణం । మండూరభాగద్వయమష్టమూత్రే పక్త్వాగవాంతక్రసమంచదేయం ॥ కామిలాపాండుమహార్శ శ్శోఫకుష్ఠకఫామయాన్ ।ఊరుస్తంభమజీర్ణంచప్లీహానంనాశయేద్ధ్రువం ॥

తా॥ దేవదారు తుంగముస్తలు మానిపసపు పిప్పలి పిప్పలిమూలము చవ్యము చిత్రమూలము మిరియాలు శొంఠి సువర్ణమాక్షికభస్మము వాయువిడంగములు త్రిఫలములు యివియన్నియు ప్రత్యేకము 1 భాగము మండూరము 2 భాగములుచేర్చి చూర్ణించి గోవు మేక గొర్రె వొంటె యెనుము గాడిదె యేనుగు గుఱ్ఱము వీటి మూత్రములచేవండి మాత్రలజేసి ఆవుమజ్జిగతో సేవించిన కామిల పాండురోగము మేహము అర్శస్సు శోఫ కుష్ఠువు కఫరోగము వూరుస్తంభము అజీర్ణము ప్లీహ వీటి నన్నిటిని నశింపంజేయు.

## దార్వ్యాది వటుకములు.

శ్లో॥ దార్వీత్వక్త్రిఫలామాక్షికోధాతు ర్గ్రంథికోదేవదారుచ । ఏషాంద్విపలికాన్భాగాన్కృత్వాచూర్ణంపృథక్పృథక్ ।మండూరంద్విగుణం చూర్ణంశుద్ధమంజనసన్నిభం । మూత్రేచాష్టగుణేపక్త్వాతస్మింస్తత్ప్రక్షిపేన్నరః ॥ ఉదుంబరసమాన్కృత్వావటుకాంస్తాన్యథాగ్నిచ । ఉపయుంజీతతక్రేణజీర్ణసాత్మ్యంచభోజనం । మండూరవటుకాహ్యేతే ప్రాణదాఃపాండురోగిణః । కుష్ఠానిప్రథరంశోథమూరుస్తంభంకఫామయాన్ ॥ అర్శాంసికామిలాం మేహంప్లీహానంశమయన్తిచ ॥

తా॥ మానిపసపు దాల్చిన్ని మాక్షికభస్మము పిప్పలిమూలము దేవదారు వీటి నన్నియు ప్రత్యేకము 2 పలములుచూర్ణించి మెత్తగచూర్ణించిన మండూరమును 4 పలములుచేర్చి 112 పలముల గోమూత్రమునందు పచనజేసి $\frac{1}{4}$ పలప్రమాణము మాత్రలుజేసి అగ్నిపుష్టినెరిగి మజ్జిగతో సేవించిన పాండువు కుష్ఠువు వాపు వూరుస్తంభము కఫము అర్శస్సు కామిల మేహము ప్లీహ యివియన్నియు నివర్తించు.

### పునర్నవాది వటుకములు.

శ్లో॥ పునర్నవాత్రివృద్వ్యోషవిడంగందారుచిత్రకం। కుష్ఠంహరిద్రే
త్రిఫలాదన్తీచవ్యంకళింగకం । కటుకాపిప్పలీమూలం ముస్తం
శృంగీచకారవీ । యవానీకట్ఫలంచేతి పృథక్పలమితంమతం ।
మండూరంద్విగుణంచూర్ణంగోమూత్రేష్టగుణేపచేత్ । గుడ
వద్వటికాన్కృత్వా తక్రేణాలోడ్యడాన్పిబేత్ । పునర్నవాది
మండూరవటుకాశ్వివినిర్మితా । పాండురోగంపురాణంచకామి
లాంచహలీమకం । శ్వాసంకాసంచయక్ష్మాణం జ్వరంశోథం
తథోదరం। శూలంప్లీహానమాధ్మానమర్శాంసిగ్రహణీక్రిమీన్
వాతరక్తంచకుష్ఠంచనేవనాన్నాశయేద్ధ్రువం ॥

తా॥ తెల్లగలిజేరు తెగడ శొంఠి పిప్పలి మిరియాలు వాయువిళంగములు దేవదారు చిత్రమూలము కోష్ఠువు పసపు మానిపసపు కరక తాడి వుశిరికలు దంతిమూలము చవ్యము కొడిశపాల కటుకరోహిణి మోడి తుంగముస్తలు శృంగి నల్లజీలకఱ్ఱ వోమము కాయఫలము వీటినన్నిటిని ప్రత్యేకము 1 పలమువంతునజేర్చి చూర్ణించి ఆచూర్ణమునందు మండూరము 2 పలములుచేర్చి యీచూర్ణమునకు 8 దింతల గోమూత్రమున గుడపాకముగవండి వటుకములుజేసి మజ్జిగలోకలిపిపుచ్చుకొనిన పాండురోగము కామిల హాలీమకము శ్వాస కాస క్షయ జ్వరము వాపు వుదరము శూల ప్లీహ అధ్మానము అర్శస్సు గ్రహణి క్రిమి వాతరక్తము కుష్ఠువు వీటినన్నిటిని నివర్తింపం జేయు. ఇదియు (అశ్వినీదేవతలచే రచియింపబడిన పునర్నవాది మండూరవటుకయోగమని యెఱుంగవలయు.)

### చందనాది వటుకములు.

శ్లో॥ చందనంపిప్పలీమూలంవిడంగంపద్మకేసరం। మంజిష్ఠామధుకం
లోధ్రించవ్యాంచిత్రకశారిబా ॥ రాస్నాదారునిశాశృంగీశిరీషః
కటురోహిణీ । త్రిఫలామరిచంధాన్యం విషాజాతీఫలంశఠీ ।
సైంధవంశీర్షకంహీంసాస్రీ దీప్యతక్కోలచందనం । తగరో
శీరకాశ్మీరనాగకేసరపర్పటం । వత్సకోనాగరంరామఏవమం
కోలవాలుకం । సరళంమధురామ్లంచప్రియంగుజాజిపుష్పకం ॥
అశ్వగంధాతుగాహ్వైలా గజోషణాపునర్నవీ । ఏతేషాంసమ



భాగాశ్చసితాద్విగుణసంయుతా ॥ వటీంనిష్కన్వితాంఖాదే
ద్వాతపిత్తకఫక్షయాన్ ।పాండుగుల్మోదరానాహభగ్నవాతా
పతానకాన్ ॥ వటుకాచందనాద్యాఖ్యాసర్వవ్యాధివినాశినీ ।
అశ్విభ్యాంనిర్మితాశ్రేష్ఠాహ్యాత్రేయేణసుపూజితా ॥

తా॥ శ్రీగంధము మోడి వాయువిడంగములు పద్మకేసరములు మంజిష్ట యష్టిమధుకము లొద్దుగ చవ్యము చిత్రమూలము సుగంధపాల సన్నరాస్న మానిపసపు కర్కాటకశృంగి దిరిశసపుచక్క కటుకరోహిణి త్రిఫలములు మిరియాలు ధనియాలు అతివస జాజికాయ కచ్చూరములు సైంధవలవణము ఆవాలు నల్లవుప్పి వోమము తక్కోలములు రక్తచందనము గ్రంధితగరము వట్టివేళ్ళు కుంకుమపువ్వు నాగకేసరములు పర్పాటకము కొడిశపాలపట్ట శొంఠి రామములుక వూడుగవేరు కురువేరు సరళదేవదారు దాడినిమ్మపండ్లు ప్రేంఖణపుచక్క జాజిపువ్వు పెన్నేరుగడ్డ తవక్షీరి యేలకులు గజపిప్పలి తెల్లగలిజేరు వీటినన్నిటిని సమముగజేర్చి చూర్ణించి యీచూర్ణమునకు 2 డింతలు చక్కెరచేర్చి వరాయెత్తుమాత్రలుజేసి సేవించిన వాతక్షయ పిత్తక్షయ కఫక్షయ పాండువు గుల్మము వుదరము అనాహము భుగ్నవాతము అపతానకవాతము వీటిని నశింపంజేయు. ఇది అశ్వినీదేవతలచే నిర్మింపబడిన చందనాదివటుకములని తెలియవలయు.

### మండూరవజ్రవటుకములు.

శ్లో॥ పంచకోలంసమరిచందేవదారుఫలత్రికం । విడంగముస్తాచైతే
షాం భాగాస్త్రిఫలసంమితాః । యావన్త్యేతానిచూర్ణాని
మండూరంద్విగుణంతతః।పక్త్వాష్టగుణితేమూత్రేతద్ఘనీభూత
ముద్ధరేత్ । తతోక్షమాత్రాన్వటుకాన్పిబేత్తక్రేణతక్రభుక్ ।
పాండురోగంజయేత్తద్వన్మందాగ్నిత్వమరోచకం । మండూర
వజ్రకటుకోరోగానీకప్రభేదనః । అర్శాంసిగ్రహణీశోథమూరు
స్తంభంహలీమకం । క్రిమింప్లీహానముదరం గళరోగంచనాశ
యేత్ ॥

తా॥ పిప్పలి పిప్పలిమూలము చవ్యము చిత్రమూలము శొంఠి మిరియాలు దేవదారు కరక తాడి వుశిరికలు వాయువిడంగములు తుంగముస్తలు యివియన్నియు ప్రత్యేకము మూడేసిపలములు మండూరము 6 పలములుచేర్చి 8 దింతల గోమూత్రమున ఘట్టిపడువరకు వండి అక్షమాత్రము వటుకములుజేసి మజ్జగలోకలిపి పుచ్చుకొని

మజ్జిగన్నమును భక్షించిన పాండురోగము మందాగ్ని అరుచి అర్శస్సు గ్రహణి వాపు పూరుస్తంభము హలీమకము క్రిమి ప్లీహ వుదరము గళరోగము యివియన్నియు నివర్తించునని యెరుంగవలయు.

పాండురోగమునకు నవాయసాదిచూర్ణము.

శ్లో॥ చిత్రకంత్రిఫలాముస్తావిడంగంతూ్రిషణానిచ । సమభాగాని కార్యాణి నవభాగాహతాయసః । యేతదేకీకృతంచూర్ణం మధుసర్పిర్యుతంలిహేత్ । గోమూత్రమథవాతక్రమనుపానం ప్రశస్యతే । పాండురోగంజయత్యుగ్రంత్రిదోషంచభగందరం। శోథకుష్ఠోదరార్శాంసిమందాగ్నిమరుచింక్రిమీన్ ॥

తా॥ చిత్రమూలము కరక తాడి వుశిరికలు తుంగముస్తలు వాయువిడంగములు శొంఠి పిప్పలి మిరియాలు వీటిని చూర్ణించి యీ చూర్ణమునకు సమముగ లోహభస్మముజేర్చి తేనె నెయ్యి వీటితోకలిపి సేవించినను లేక ముఖ్యముగ గోమూత్రము మజ్జిగ వీటితోసేవించినను పాండురోగము త్రిదోషము భగందరము వాపు కుష్ఠువు అర్శస్సు మందాగ్ని అరుచి క్రిమి వీటిని నశింపజేయు.

నవాయస చూర్ణము.

శ్లో॥ తూ్రిషణంత్రిఫలాముస్తావిడంగంచిత్రకంసమం । నవాయో రజసోభాగాస్తచ్చూర్ణమధుసర్పిషా । భక్షయేత్పాండుహృద్రోగకుష్ఠార్శఃకామిలాపహం। గోమూత్రేణాపిబేత్వాతపాండు రోగంచనాశయేత్। శోథహృద్రోగముదరంక్రిమింకుష్ఠంభగందరం।నాశయేదగ్నిమాంద్యంచతుర్నామకమరోచకం।ఆర్ద్రికస్యరసేనాపిలిహ్యాత్కఫసమృద్ధిమాన్ । గుంజామేకాంసమారభ్యయావత్స్యుర్నవరక్తికాః । తావల్లోహంసమశ్నీయాద్యథాదోషబలంనరః । నవాయసమిదంచూర్ణం నరోష్టాదశరక్తికాః । ప్రలిహ్యన్మధుసర్పిర్భ్యాంపిబేత్తక్రేణవాసహా॥

తా॥ శొంఠి పిప్పలి మిరియాలు కరక తాడి వుశిరికలు తుంగముస్తలు వాయువిడంగములు చిత్రమూలము వీటిని సమముగా చూర్ణించి యీ చూర్ణమునకు లోహచూర్ణము సమముగచేర్చి తేనె నెయ్యితోసేవించిన పాండువు హృద్రోగము కుష్ఠువు అర్శస్సు కామిల వీటిని నివర్తింపజేయు. మరియు గోమూత్రముతోసేవించిన వాత



పాండువు వాపు హృద్రోగము వుదరము క్రిమి కుష్ఠువు భగందరము అగ్నిమాంద్యము దుర్నామము అరుచి వీటిని నివర్తింపజేయు. మరియు అల్లపురసముతో సేవించిన కఫము నివర్తించు. 1 గురిగింజ మొదలు 9 గురిగింజలంతవరకుగాని లేక 18 గురిగింజలంతవరకుగాని దోషబలాబలములనెరింగి పుచ్చుకొనవలయును.

లోహచూర్ణము.

శ్లో॥ లోహకటుత్రికంకోలతిలంవా చూర్ణసమంకిలమాక్షికయుక్తం । క్షౌద్రయుతంహ్యథతక్రయుతంవా జీర్ణతరేఖిలపాండుగదేపి ॥

తా॥ లోహభస్మము శొంఠి మిరియాలు పిప్పళ్ళు కంకోలములు తిలలు మాక్షికభస్మము వీటిని సమముగచూర్ణించి 1 తులము తేనెతోగాని లేక మజ్జిగతోగాని సేవించిన అనేకదినములనుంచియుండు పాండురోగము నివర్తించు.

ఏలాదిచూర్ణము.

శ్లో॥ ఏలామాంసిలవంగనాగరకణాముస్తాహిమంధాన్యకం।ఖర్జూరంచతమాలపత్రమధుకోశీరద్వయంపద్మకమ్ ॥ ద్రాక్షాచందనకుష్ఠకేసర తవక్షీరంచజాతీఫలం । గోక్షూరంచపునర్నవా ముసలికాశ్యామాశ్వ గంధామృతా ॥ ఇత్యేవంసమభాగకం సమసితంసర్పిర్యుతంఖాదితం। పాండుక్షీణబలక్షతక్షయహరం పైత్యాదివిధ్వంసనం । హిక్కాకామిలమూత్రరోగ శమనం తత్సోమరోగాపహం । దాహోన్మాదమదాత్యయాపహరణంశ్రీపూజ్యపాదోదితం ॥

తా॥ ఏలకులు జటామాంసి లవంగములు శొంఠి పిప్పళ్ళు తుంగముస్తలు పచ్చకర్పూరము ధనియాలు ఖర్జూరపుపండ్లు లవంగపత్రి అతిమధురము వట్టివేరు కురివేరు తామరదుంప ద్రాక్ష శ్రీగంధము చంగల్వకోష్ఠు నాగకేసరములు తవక్షీరి జాజికాయ పల్లేరువేళ్ళు తెల్లగలిజేరువేళ్ళు నేలతాడిగడ్డలు నల్లసుగంధపాలవేళ్ళు పెన్నేరుగడ్డ తిప్పతీగ వీటినన్నిటిని సమభాగములుగ చూర్ణించి యీ చూర్ణమునకు సమముగ చక్కెరచేర్చి ఆవునేతితో పుచ్చుకొనిన పాండువు బలక్షీణము క్షతక్షయ పైత్యము యెక్కిళ్ళు కామిల మూత్రరోగము సోమరోగము దాహము వున్మాదము మదాత్యయము వీటినన్నిటిని నివర్తింపజేయు.

## పాండువులకు త్రిఫలాదిలేహ్యము.

శ్లో॥ త్రిఫలాయా స్త్రియోభాగా స్త్రయ స్త్రికటుకస్య చ । భాగశ్చిత్ర
కమూలస్య విడంగానాంతథైవచ ॥ పంచాశ్మజతునోభాగా
స్తథారూప్యమలస్యచ । శుద్ధలోహస్యరజసో భాగాంశ్చాష్టౌ
ప్రకల్పయేత్ ॥అష్టౌభాగాస్తుతాపస్యతత్సర్వంమధుసంయుతం।
శ్లక్ష్ణచూర్ణంసుసంస్థాప్య మాయసోభాజనేశుభే ॥ ఉదుంబ
రసమంమాత్రాం తతఃఖాదేద్యథాగ్నిచ । దినేదినేప్రయో
క్తవ్యంజీర్ణంభోజ్యంయథోచితం ॥ వర్జయిత్వాకులుత్థాంస్తు
కాకమాచీకపోతకాన్ । పాండురోగంవిషంకాసంయక్ష్మాణం
విషమజ్వరం ॥ కుష్ఠానిజఠరంమేహంశ్వాసంశోఫమరోచకం ।
విశేషాచ్ఛహ్యాపస్మారంకామిలాగుదజానిచ॥

తా॥ కరక తాడి వుశిరికెలు శొంఠి పిప్పలి మిరియాలు చిత్రమూలము వాయువిడంగములు యివి ప్రత్యేకము 1 భాగము శిలాజితు రజతభస్మము మండూరము యివి ప్రత్యేకము 5 భాగములు శుద్ధమగు లోహచూర్ణము మాక్షికభస్మము యివి ప్రత్యేకము 8 భాగములు వీటినన్నిటిని చూర్ణించి తేనెచేర్చి లోహభాండమునందునిచి మేడికాయతో సమమగు మాత్రలనుజేసి అగ్నిబలానుసారముగ సేవించిన పాండురోగము విషము కాస క్షయ విషమజ్వరము కుష్ఠువు జఠరము మేహము శ్వాస వాపు అరుచి అపస్మారము కామిల మూలవ్యాధి వీటిని నివర్తింపంజేయును. మరియు పథ్యము జీర్ణకారియగు అన్నమిడవలయును. ఉలవయూషము కాచిఆకు కపోత మాంసము వీటిని వర్జించవలయును.

## పాండువులకు చించాదిలేహ్యము.

శ్లో॥ చించాపత్రస్యతులయాహ్యాయసంచతదర్ధకం । తదర్ధంచిత్ర
మూలంచతదర్ధంచార్ద్రకంతథా । మరుభూదేవదారుశ్చతదన
స్యాత్పృథక్పృథక్ । చవ్యంగ్రంధికమూలంచ కుడసంచపృథ
క్పృథక్ ।దశమూలంపలంచైవపచేత్తోయేచతుర్గుణే । చతు
ర్భాగావశేషేస్మిన్కషాయేచపరిశ్రితే । తతోనిక్షిప్యశు
ద్ధంచ గుడంనైతులయాయుతం । బీజపూరరసప్రస్థం ప్రస్థంచ
సునిష్ణకం। సుపక్వంలేహ్యతాంయాతియవానీత్రుటిదీప్యకం।



వ్యోషంత్రిజాతకంచైవక్రిమిఘ్నంచపలంపృథక్ ।అయోజరశ్చ
త్రిపలంకిట్టస్యతుపలద్వయం।భృంగస్యస్వరసంప్రస్థం సూక్ష్మ
చూర్ణంతుకారయేత్ । శీతేపూతేతులేహ్యేతు క్షౌద్రం
ప్రస్థద్వయంక్షిపేత్ । ఏతచ్చించాదికంలేహ్యంశోఫపాండ్వా
మయాపహం । శ్వాసకాసక్షయంహంతిపీనసాంశ్చవిశేషతః।
పార్శ్వశూలంప్రమేహంచగుల్మహృద్రోగనాశకం ॥

తా॥ చింతాకు 100 పలములు యినపచిట్టెము 50 పలములు చిత్రమూలము 25 పలములు అల్లము $12\frac{1}{2}$ పలము తెల్లగలిజేరువేళ్ళు $6\frac{1}{4}$ పలము దేవదారు $6\frac{1}{4}$ పలములు చవ్యము 4 పలములు పిప్పలిమూలము 4 పలములు దశమూలములు ప్రత్యేకము వరాయెత్తుచేర్చి 2 ద్రోణముల నీళ్ళువైచి 4 వ పాలు మిగులునటులకాచి అందు 100 పలముల పాతబెల్లముకలిపి వడియగట్టి పొయిమీదబెట్టి కాచి మాదీఫలరసము 1 ప్రస్థము గుంటగలగరరసము 1 ప్రస్థము చెంచలాకురసము 1 ప్రస్థము అందుచేర్చి లేహ్యపాకముగ వండి ధనియాలు ఓమద్వయం పెద్దయాలకులు త్రికటుకములు త్రిజాతకములు వాయువిళంగములు వీటినన్నియు ప్రత్యేకము పలప్రమాణము చూర్ణించి లోహము 3 పలములు మండూరము 2 పలములు మెత్తగచూర్ణించి కలిపి చల్లారిన పిదప 2 ప్రస్థములు తేనెచేర్చి పూటకు కర్షప్రమాణము సేవించిన వాపు పాండువు శ్వాస కాస క్షయ పీనస పార్శ్వశూల ప్రమేహము గుల్మము హృద్రోగము వీటిని నశింపంజేయును.

## లఘుచించాదిలేహ్యము.

శ్లో॥ చించాపత్రస్యతులామర్ధతులాంకృష్ణలోహశకలానాం ।
ద్విద్రోణేఽపాంవిపచేద్వసుభాగగతేథగుడపలాన్యత్ర ।
ప్రక్షిప్యపంచవింశతిమార్ద్రికశకలానిషోడశపలాని ।
పునర్ఘ్నవారసప్రస్థంవిపాచ్యసాంద్రంపునస్తత్ర ।
త్రికటుకజీరకచూర్ణం చతుష్పలంతత్సమంచమండూరం ।
దత్వావతార్యధాన్యేని ధాయపక్షంతతోలీఢం ।
వినిహన్తిపాండుశోఫ గ్రహణీమేహప్లీహరోగాంశ్చ ।
ఇదమశ్విభ్యాంప్రదిష్టంహ్రాస్వంచించాదికంలేహ్యం ॥

తా॥ చింతాకు 100 పలములు యినపరేకులు 50 పలములు వీటిని 2 ద్రోణముల నీళ్లయందునిచి 8 వ భాగము మిగులునటులకాచి బెల్లము 25 పలములు

కలిపి పక్వముగవండి గలిజేరువేళ్ళరసము 1 ప్రస్థముకలిపి అందు 16 పలముల ఆల్లపు ఖండములుచేర్చి శొంఠి పిప్పలి మిరియాలు జీలకర్ర వీటిచూర్ణము 4 పలములు లోహభస్మము 4 పలములు కలిపి పక్వముగవండి 15 దినములు ధాన్యపుటమిడి సేవించిన పాండువు వాపు గ్రహణి మేహము ప్లీహ యివియన్నియునశించు. ఇది (అశ్వినీదేవతలచే నిర్మింపబడిన లఘుచించాది లేహ్యమునంబడు.)

## పాండువులకు పంచకోలఘృతము.

శ్లో॥ పంచకోలంయవాగ్రంచక్షీరందధిఘృతంపునః । సమాంశానితు
యోజ్యానిభార్గీకుష్ఠంచపౌష్కరం ॥ శతత్రయంహరీతక్యాజ
లేచైవచతుర్గుణే । క్వాథయిత్వాథయోజ్యాన్తే క్వాథయే
న్మృదువహ్నినా।మృదుపాకఘృతంసిద్ధం పానేనస్యేచవస్తిషు।
గుణాధిక్యంభవేన్నౄణాం పాండురోగేహలీమకే ॥ క్షయేచ
రాజయక్ష్మాఖ్యే శస్తముక్తంభిషగ్వరైః ॥

తా॥ పిప్పలి-పిప్పలిమూలము చవ్యము చిత్రమూలము శొంఠి యవశూకము భూరంగి కోష్ఠము పుష్కరమూలము వీటినన్నిటిని ప్రత్యేకము 1 భాగముచూర్ణించి వుంచుకొని 300 కరక్కాయలను కాయలకు 4 గింతల వుదకములోనైచి 4 వ భాగము మిగులునటులకాచి అందు పైజెప్పంబడిన చూర్ణము పాలు పెరుగు నెయ్యి వీటిని ప్రత్యేకము సమభాగములుగచేర్చి మందాగ్నిచే ఘృతపక్వముగవండి పానము నస్యము వస్తికర్మ వీటినిచేసిన పాండురోగము హలీమకము క్షయ యివియన్నియునశించు.

## సమస్తపాండువులకు వ్యోషాదిఘృతము.

శ్లో॥ వ్యోషబిల్వద్విరజనీ త్రిఫలాద్విపునర్నవాః ।
ముస్తాచాయోరజఃపాఠా విడంగందేవదారుచ ॥
వృశ్చికాళీచభార్గీచసక్షీరైస్తైర్ఘృతంశృతం।
సర్వాన్ప్రశమయత్యాశు వికారాన్మృత్తికాకృతాన్ ॥

తా॥ శొంఠి పిప్పలి మిరియాలు బిల్వవేరు మానిపసపు పసపు కరక తాడి వుశిరికెలు తెల్లగలిజేరు యెర్రగలిజేరు తుంగముస్తలు లోహభస్మము విషబొద్ది వాయువిడంగములు దేవదారు మేషశృంగి భారంగి వీటినన్నిచూర్ణించి పాలు నెయ్యి వీటిని చేర్చి ఘృతపక్వముగకాచి దీనినిసేవించిన సమస్తపాండువులను నివర్తింపజేయును.



## చందనాది తైలము.

శ్లో॥ చందనంసరళందారుయష్ట్యైలావాలుకంసఠీ। నఖంశైలేయకం
పత్రాంపద్మకంఘుంకేసరం ॥ కంకోలకంమురామాంసీ శైలే
యంచహరీతకీ । త్వగ్రేణుకాకిరాతంచ శారిబాతిక్తకాగరు ॥
నలికావాలుకంద్రాక్షా కషాయంసుపరిశ్రితం । తైలంమస్తు
తథాలాక్షారసేనసభాగికం ॥ మృదాగ్నాపాచయేత్తైలంసిద్ధం
పానేషువస్తిషు।నస్యేచాభ్యంజనేచైవయోజయేచ్చభిషగ్వరః।
హంతిపాండుంక్షయంకాసం గ్రహఘ్నంబలవర్ణకృత్ । మంద
జ్వరమపస్మారం కుష్ఠపామాహరంపునః । కరోతిబలపుష్ట్యో
జో మేదాప్రజ్ఞా వివర్ధనం । రూప సౌభాగ్యదంప్రోక్తం సర్వ
భూతవశీకరమ్ ॥

తా॥ చందనము సరళదేవదారు మానిపసపు అతిమధురము యేలకులు వట్టివేరు కచ్చోరములు నఖమనేద్రవ్యము శిలాజితు పద్మకాష్ఠము తుంగముస్తలు నాగకేసరములు కంకోలములు జటామాంసి రాతిపువ్వు కరకపిందెలు లవంగపట్ట రేణుకవిత్తులు సీమనేలవేము సుగంధపాల కటుకరోహిణి కృష్ణాగరు వుత్తరేణి కురువేరు ద్రాక్ష వీటికషాయమునందు నూనెచేర్చి మజ్జిగతేట లక్కకషాయము వీటిని నూనెకు సమభాగములుగ జేర్చి మందాగ్నిచే తైలపక్వముగవండిన చంనాదితైల మనంబడు. దీనిని ప్రాశనము వస్తికర్మ నస్యము శరీరమునకులేపము వీటినిజేసిని పాండు క్షయ దగ్గు గ్రహబాధ మందజ్వరము అపస్మారము కుష్ఠము గజ్జి వీటిని నశింపంజేసి బలము కాంతి పుష్టి తేజస్సు బుద్ధి స్మృతి రూపము సౌభాగ్యము వీటిని గలుగంజేయుటయేగాక సర్వభూతవశీకరంబగు.

## పునర్నవాది తైలము.

శ్లో॥ వర్షాభూర్ద్వహానైరండ త్రిఫలా మధుశిగ్రుచ । కరంజద్వయ
తర్కారీ సింధువార జలాన్వితం । తులామితం శ్చతుర్ద్రోణే
సలిలేవిపచేచ్ఛనైః । పాదావశిష్టేక్వాథేస్మిన్ క్షీరాఢకసమ
న్వితే । తైలపాత్రే కణావహ్ని దీప్యయష్టీ పునర్నవీ । శత
పుష్పావాజిగంధా శారిబౌవక్రకంటకం । వచానాగరసింధూత్థ
లవంగైలాసమన్వితం । వంగభస్మాగ్రగంధాచ కాంతగంధక

పుష్కరమ్ । పక్షమభ్యంగయోగేన వాతపిత్తసముద్భవాః ।
పాండుశోఫోదరానాహ దుష్టకుష్ఠాదికాంజయేత్ ॥

తా॥ తెల్లగలిజేరువేళ్ళు చిత్రమూలము ఆముదపువేళ్లు త్రిఫలములు యెఱ్ఱ మునగవేళ్ళు కానుగవేళ్ళు తపసివేళ్ళు తక్కలివేళ్ళు వావిలివేళ్ళు కురువేరు యివి యన్నియు ప్రత్యేకము 100 పలములుచేర్చి 4 ద్రోణముల నీళ్ళయందునిచి 4 గో భాగము మిగులునటులకాచి అందు పాలు 1 ఆఢకము నూనె 3 మానికెలువైచి పక్వముగ కాచి పిప్పళ్ళు చిత్రమూలము వోమము యష్టిమధుకము గలిజేరువేళ్ళు సదాపవిత్తులు పెన్నేరుగడ్డ గూడపాల చంద్ర వస శొంఠి సైంధవలవణము లవంగములు యేలకులు వంగభస్మము కస్తూరి కాంతభస్మము శుద్ధగంధకము పుష్కరమూలము వీటిని సమాంశములుగ చూర్ణించి నూనెకు 6 వ భాగముచేర్చి తైలపక్వముగవండి 1 పక్షము అభ్యంజనముజేసిన వాతపైత్య పాండువులు శోఫలు యివి మానును.

పాండువులకు అమృతహరీతకీ.

శ్లో॥ శతావరీ భృంగరాజ పునర్నవ కురంటకైః । ప్రతిసప్త పలం చూర్ణం జలేక్వాథ్యచతుర్గుణే॥ పాదశేషంకషాయంతు వస్త్రపూతంసమాహరేత్ । హరీతకీ ఫలంతస్మిన్ షష్ట్యాధిక శతత్రయం । పాచయే ద్విధివచ్చైవ త్రింశద్దుగ్ధ పలంపచేత్ । శీత్వానివార యేదండ తద్ఘర్మే సర్వమౌషధం । షట్పలంరస గంధౌచ శుద్ధేపాత్రే క్షణంపచేత్ । ఉత్తార్యచాలయేత్తావ ద్యావత్కఠినతాంవ్రజేత్ । చూర్ణయిత్వా మృతాసత్వం పలంసప్త విమిశ్రయేత్ । మధునావటికాకార్యా షష్ట్యాధిక శతత్రయం । ఏకైకాహ్యా భయాఘర్మే క్షిప్త్వా సూత్రేణ బంధయేత్ । మధుభాండే క్షిపేత్పశ్చా దేకైకాం భక్షయే ద్దినం । శుష్క పాండు హరంసద్య గమృతాయా హరీతకీ ॥

తా॥ శతావరి గుంటగలగర తెల్లగలిజేరు గోరింట వీటిని ప్రత్యేకముగ 7 పలములవంతున జేర్చి చూర్ణించి 112 పలముల వుదకమునందువైచి చతుర్థాంశముగ కషాయముగాచి వడియగట్టి అందు కరక్కాయలు 360 పలములు వైచి అందు 30 పలములు పాలుచేర్చివండి పిదప కరక్కాయల బీజములను కత్తితో కాయపగలకుండు నటులదీసి గంధకము 6 పలములు పాదరసము 6 పలములు పాత్రయందునిచి క్షణమాత్రము పచనచేసిన నది గట్టియగు. పిదప దానిని చూర్ణించి అందు తిప్పసత్తు 7



పలములుచేర్చి తేనెవైచి 360 మాత్రలుజేసి పైజెప్పిన కరక్కాయలలో వొక్కొక్కటినునిచి నూలుతోచుట్టి తేనె భాండమునందునిచి దినము వొక్కొక్కటివంతున సేవించిన శుష్క పాండువును నశింపంజేయును.

సౌభాగ్యశుంఠీ.

శ్లో॥ నిస్త్వక్శుంఠీం చార్థతులాం ఖండయిత్వా భిషగ్వరః । భృంగరాజశ్చ భూపీలు ర్వర్షా భూర్వజ్రవల్లికా । కురూటకాచ దుస్పర్శావసశిగ్రుర్గ్రిద్ధికా । ఆర్ద్రికంచాటరూషంచ హ్యేతై ర్భావ్యంక్రమాత్పృథక్ । ఛాయాశుష్కే తుతద్రవ్యే శర్కరాంచతులాంక్షిపేత్ । నిక్షిప్యపయసాంద్రోణం గుడపాకేన పాచయేత్ । విడంగరాస్నా చవ్యంచ కణా జీరక రేణుకం । శ్రీపుష్పంనాగకుసుమం సైంధవంచాజమోదకం । ద్విక్షారం త్రిసుగంధంచ శిలాజిద్ధాన్యకంవిషా । కచోరంమరిచందీప్యం మజాజీ కణమూలకం । బిడా తాళీసకంభార్గీ మాలతీ ఫలమేవచ । మిశికంకోలకంవహ్ని ర్జాతిపత్రంచబోళకం । నిష్కషోడశ మానేన పృథగ్ద్రవ్యాణిదాపయేత్ । సర్వం సంచూర్ణితంకృత్వా చూర్ణితం వస్త్రఘాళితమ్ । రసాయన మిదం శ్రేష్ఠం సర్వరోగనిషూదనం । మధునాభక్షయేత్ప్రాత రను పాన యుతంభిషక్ । కాసశ్వాస జ్వరార్శహిక్కా మరుచిం హృదివేదనామ్ । గ్రంధించ యోనిశూలంచ కటివాతంచ కంపనమ్ । సంధివాతం కుక్షిశూలం హృచ్ఛూలం శోఫనామకమ్ । అంగమర్దం శిరోవాతం సూతికాష్టక మేవచ । ఆధ్మానంచాంగదాహంచ రక్తస్రావంచశుక్లకమ్ । విషమం సన్నిపాతంచ హ్యష్టశూలంతథైవచ । గుల్మవిద్రధిశూలంచ సూతికా జ్వరనామకం । అన్నద్వేషం నేత్రదాహం పీనసంచ శిరోభ్రమం । సత్తధాతు గతాంజూర్తిం పురాణంచ జ్వరం హరేత్ । శీతజ్వరంముఖరుజం వ్రణాంశ్చవివిధానపి । అజీర్ణం చాతిసారంచ నష్టవీర్యాచ్చసంభవం । గర్భస్రావంకంఠశోషం

విడ్బంధంచాంత్రకూజనం । కామిలాపాండురోగంచ సూతికాం నాశయేత్త్రయం । ప్రదరంపిటకంస్ఫోటం బహిరంతస్థశూలకం । సౌభాగ్య పుష్టిదాశ్రేష్ఠా ప్రశస్తా సూతికారుజి । సౌభాగ్య శుంఠీవిఖ్యాతా భారద్వాజేననిర్మితా ॥

తా॥ చివ్వినశొంఠి 50 పలములు సన్నపలుకులుగా నొనర్చి వాటిని గుంటగలగరాకు నేలవుశిరికెఆకు తెల్లగలిజేరాకు నల్లేరు కురూటకము దురదగొండి కారుమునగగడ్డ ములక అల్లము అడ్డసరము వీటిరసములచే ప్రత్యేకము నొక్కొకదినము భావనజేసి నీడనుయెండించి అందు 100 పలముల చక్కెర 1 ద్రోణముపాలువైచి గుడపాకముగ వండి పిదప అందు వాయువిళంగములు దుంపరాస్న చవ్యము పిప్పళ్ళు జీలకఱ్ఱ రేణుకలు లవంగములు నాగకేసరములు సైంధవలవణము వోమము సద్యక్షారము వెలిగారము మంచిగంధపుచక్క అగరు కృష్ణాగరు శిలాజిత్తు ధనియాలు వస కచ్చూరములు మిరియాలు కురాసానివోమము నల్లజీలకఱ్ఱ మోడి బిడాలవణము తాళిసపత్రి భారంగి జాజికాయలు సదాపవిత్తులు తక్కోలములు చిత్రమూలము జాపత్రి బాలింతబోళము వీటినన్నియు ప్రత్యేకము 1 పలమువంతున గ్రహించి చూర్ణించి వస్త్రఘాలితమొనర్చి పైఔషధమునందువైచి 20 పలముల ఆవునెయ్యిచేర్చి లేహ్యపాకముగవండి ప్రాతఃకాలమున తేనెతో సేవించిన సర్వరోగములు కాస శ్వాస జ్వరము యెక్కిళ్లు అరుచి హృదయవేదన గ్రంధిరోగము యోనిశూల కటివాతము కంపవాతము సంధివాతము కుక్షిశూల హృదయశూల వాపు అంగమర్దవాతము శిరోవాతము అష్టసూతికారోగములు ఆధ్మానవాయువు శరీరతాపము రక్తస్రావము శుక్లస్రావము విషమసన్నిపాతములు అష్టశూలలు గుల్మము విద్రధి శూల సూతికాజ్వరము అన్నద్వేషము నేత్రదాహము పీనస తలదిరుగుట సప్తధాతుగతజ్వరము పురాణజ్వరము శీతజ్వరము ముఖరోగము నానావిధములగు వ్రణములు అజీర్ణము అతిసారము నష్టవీర్యము గర్భస్రావము కంఠశోష మలబద్ధము పేగులరుచుట కామిల పాండువు సూతికారోగము క్షయ ప్రదరము పిటుకలు స్ఫోటకము శరీరము వెలపల లోపలనుండు శూల వీటినన్నిటిని నివర్తించుటయేగాక సౌభాగ్యము పుష్టి వీటిని గలుగంజేయు. ఇది సూతికారోగమునకు మిక్కిలి ప్రశస్థముగనుండు. ఇది భరద్వాజమహామునిచే నిర్మింపబడిన సౌభాగ్యశొంఠీ యని యెరుంగవలయు.

## మహాసౌభాగ్యశుంఠీ.

శ్లో॥ ప్రస్థమాత్రంతు గోక్షీరం శర్కరా పలవింశతిః । సమాలోడ్య సుసంస్థాప్య లేహ్యపాకేనధారయేత్ ॥ గ్రంధికంమరిచంభార్గి



చాతుర్జాతం విడంగకం । జీరద్వయంకరికణా తగరం దీప్యకద్వయం । వరాళకుష్ఠమధుకం మాంసితాళీసపత్రకమ్ ॥ రాస్నా బోళంపృథక్సర్వం త్రినిష్కంపరికల్పయేత్ । ధాన్యాశ్వగంధావహ్నీనాం పలార్ధంచ పృథక్పృథక్ ॥ పంచనిష్క ప్రమాణంతు లోహంభృంగరజస్తథా । త్రిశన్నిష్కమిదంశుంఠీ మిశిషోడశనిష్కకం ॥ సర్వమేకత్రసంచూర్ణ్య యోజయేన్మతిమాన్భిషక్ । కుడపంగోఘృతందద్యా న్మధుద్వికుడుపంస్మృతం । ఏవం ససాధితాంశుంఠీం ప్రాతరుత్థాయ సేవయేత్ ॥ సేవనాత్సూతికావాయుం గ్రహణీంనైకరూపిణీం । నాశయేదాశుచానాహం వాతపైత్త్యాదికాంస్తథా ॥ జ్వరదాహారుచిఛర్ది పాండుగుల్మాగ్నిమాంద్యకమ్ । కరపాద విదాహంచ సర్వరోగం వినాశయేత్ ॥ మహాసౌభాగ్యకానామ్నా శుంఠీతి ప్రథితాభువి ॥

తా॥ ప్రస్థము ఆవుపాలలో 20 పలముల చక్కెరవైచి కలిపి లేహ్యపాకముగ నొనర్చి అందు మోడి మిరియాలు భారంగి చాతుర్జాతములు వాయువిళంగములు జీలకఱ్ఱ నల్లజీలకఱ్ఱ గజపిప్పళ్లు గ్రంధితగరము వోమము ఖురాసానివోమము లవంగములు చంగల్వకోష్ఠు అతిమధురము జటామాంసి తాళిసపత్రి సన్నరాస్న బాలింతబోళము యివివెవ్వేరుగ 3 నిష్కములు ధనియాలు పెన్నేరుగడ్డ చిత్రమూలము యివిప్రత్యేకము $\frac{1}{2}$ పలము లోహము గుంటగలగరచూర్ణము యివి ప్రత్యేకము 5 నిష్కములు చివ్వినశొంఠి 30 నిష్కములు ఖురాసానివోమము 16 నిష్కములు వీటినన్నిటిని చూర్ణించి నేకముగచేర్చి కుడుపము ఆవునెయ్యి 2 కుడుపములు తేనెజేర్చి లేహ్యపాకముగవండిన సిద్ధమగు దీనిని ప్రాతఃకాలమున సేవించిన సూతికావాయువు అనేకరూపమగు గ్రహణి ఆనాహము వాతపైత్యము మొదలగురోగములు జ్వరదాహము అరుచి వాంతి పాండు గుల్మము అగ్నిమాంద్యము కరపాదదాహము సర్వరోగములు వీటిని నశింపంజేయు. ఇదియు మహాసౌభాగ్య శొంఠియనంబడు.

## పాండువులకు లోహాసవము.

శ్లో॥ లోహచూర్ణంత్రికటుకం త్రిఫలాంచయవానికామ్ । విడంగం ముస్తకంచిత్రం పృథక్పలచతుష్టయమ్ ॥ ధాతకీకుసుమానాంతు ప్రక్షిపేత్పలవింశతిమ్ । చూర్ణీకృత్యతతఃక్షౌద్రం

చతుష్షష్టిపలంక్షిపేత్ । దద్యాద్గుడతులాంతత్ర జలద్రోణ
ద్వయంతథా।ఘృతభాండేవినిక్షిప్య నిదధ్యాన్మాసమాత్రకం।
లోహాసవమముంమర్త్యః పిబేదగ్నికరంపరం । పాండు
శ్వయథుగుల్మాని జఠరాణ్యర్శసాంరుజమ్॥కుష్ఠంప్లీహామయం
కండూం కాసంశ్వాసంభగందరం । అరోచకంచగ్రహణీం
హృద్రోగంచవినాశయేత్ ॥

తా॥ లోహభస్మము శొంఠి మిరియాలు పిప్పళ్లు కరక తాడి వుశిరికెలు వోమము వాయులవంగములు తుంగముస్తలు చిత్రమూలము యివి ప్రత్యేకము 4 పలములు ఆరెపువ్వు 20 పలములు వీటినిచూర్ణించి అందు 64 పలములు తేనె 100 పలములు బెల్లము 2 ద్రోణముల వుదకమునందునిచి దీనినంతయు నేతికుండలోనునిచి 1 మాసము ముఖముబంధించియుంచిన సిద్ధమగు దానిని లోహాసవమనియెదరు. దీనిని సేవించిన అగ్నిపుష్టిగలుగుటయేగాక పాండువు వాపు గుల్మము జఠరము అర్శస్సు కుష్ఠము ప్లీహ కండు కాస శ్వాస భగందరము అరుచి గ్రహణి హృద్రోగము వీటినన్నిటిని నివర్తింపంజేయు.

శ్రీరస్తు.

# వైద్యచింతామణి

## ఆంధ్రతాత్పర్యము.

## కామిలాప్రకరణము.

### కామిలారోగకర్మవిపాకము.

శ్లో॥ కామిలీభక్తచోరస్యాత్తస్యవక్ష్యామినిష్కృతిం । కుర్యాచ్చ
పక్షిరాజంచ విష్ణోర్వాహనముత్తమం। సువర్ణేనయథాశక్త్యా
పక్షయోర్మౌక్తికద్వయం । నాసికాయాంతథావజ్ర ముత్త
రీయంచరాజతమ్ । ఏవంకృత్వాగరుత్మంతం ఘృతద్రోణో
పరిన్యసేత్ । శ్వేతవస్త్రేణసంవేష్ట్య శ్వేతమాల్యైస్సమర్చ
యేత్ । సర్వశాస్త్రార్థతత్వజ్ఞం వైష్ణవంధర్మపాఠకం ।
బ్రాహ్మణంత్వర్చయేద్భక్త్యా యజమానస్వశక్తితః । ఉప
చారైష్షోడశభిర్ద్విజమభ్యర్చయేత్తథా ॥

తా॥ పూర్వజన్మమందు అన్నము దొంగిలించినవాడు కామిలారోగియగు అతనికి నిష్కృతి జెప్పంబడుచున్నది. బంగారముతో యథాశక్తిగ విష్ణుదేవునకు వాహనమగు గరుత్మంతుని ప్రతిమనుజేయించి దాని 2 రెక్కలయందు 2 ముత్యములు ముక్కుయందు వజ్రము రజితవికారమగు వుత్తరీయముగలదిగజేయించి 1024 రూపాయలయెత్తు ఘృతద్రోణమునందునిచి తెల్లనివస్త్రమునుజుట్టి తెల్లని పుష్పమాలికలచే బూజించి సర్వశాస్త్రములయొక్క వాస్తవమును దెలిసినవాడును విష్ణుభక్తుడును ధర్మపాఠకుడగు బ్రాహ్మణుని యథాశక్తిగ షోడశోపచారములచే పూజించి యీప్రతిమను దానంబివ్వవలయు.

### ప్రతిమాదానమునకుదేవత.

శ్లో॥ పీతాంగఃకామిలారోగః కపాలముసలాన్వితః ।
పూజావిధానేత్వేతంహో దేవతాత్వఉదాహృతః ॥

తా॥ కామిలారోగి ఆతంకదేవతా ప్రతిమను బంగారుచే చేతియందు కపాలము ముసలాయుధము వుంచుకొనియుండునటులజేసి పూజించి బ్రాహ్మణునికి ఆతంకవిధి ప్రకారముగా దానమివ్వవలయు.

కామిలానిదానము.

శ్లో॥ పాండురోగీతుయోఽత్యర్థ పిత్తలానినిషేవతే ।
తస్యపిత్తమసృఙ్మాంసం దగ్ధ్వారోగాయకల్పతే ॥

తా॥ పాండురోగముగల మనుష్యుడు మిక్కిలి పిత్తకరమగు పదార్థములను భక్షించిన ఆపిత్తము వానియొక్క రక్తమును మాంసమును దహించి కామిలా రోగమును కలుగజేయును. మరియు పాండువులేకనే పిత్తపదార్థములను భక్షించుటచే కామిల జనించునని యెరుంగవలయు.

కామిలాలక్షణము.

శ్లో॥ హారిద్రనేత్రస్సుభృశం హారిద్రత్వఙ్నఖాననః ।
రక్తపీతశకృన్మూత్రో భేకవర్ణోహతేంద్రియః ।
దాహోఽవిపాకోదౌర్బల్యం సదనారుచికర్శితః ।
కామిలాబహుపిత్తైషా కోష్ఠశాఖాశ్రయామతా ॥

తా॥ కామిలారోగముజనించిన మనుజునికి నేత్రములు చర్మము గోళ్ళు ముఖము యివి మిగుల పసుపువర్ణములుగనుండుట మలమూత్రములు రక్తమిశ్రిత పీతవర్ణములు గనుండుట యింద్రియవిహీనమై వర్షాకాలమందలి కప్పవలె పసుపుఛాయగలిగి యుండుటయేగాక దాహము అజీర్ణము అశక్తి గ్లాని అరుచి యిట్టిలక్షణములుగలది కామిలారోగమని యెరుంగవలయు. మరియు నీరోగము పిత్తాధికమువలన జనించి కోష్ఠస్థానమందలి రక్తాదిధాతువుల నాశ్రయించియుండు.

కుంభకామిలానిదానము.

శ్లో॥ కాలాన్తరాత్ఖరీభూతా కృచ్ఛ్రాస్యాత్కుంభకామిలా ॥

తా॥ కామిలారోగము శరీరమునందు చిరకాలమునుండుటచే ప్రకోపించి కోష్ఠాశ్రయమగుటచే కుంభకామిల యనంబడు, ఇదియు కృచ్ఛ్రసాధ్యము.

కామిలాసాధ్య లక్షణము.

శ్లో॥ కృష్ణపీతశకృన్మూత్రో భృశంశూనశ్చమానవః ।
సంరక్తాక్షిముఖచ్ఛర్ది విణ్మూత్రోయశ్చతామ్యతి ॥



తా॥ మలము కృష్ణవర్ణముగను మూత్రము పీతవర్ణముగను సర్వాంగములయందు వాపు లేక నేత్రములు ముఖము వమనము మలము మూత్రము యివి రక్తవర్ణములుగ నుండుట యిట్టి లక్షణములుగలది కుంభకామిల యనంబడు. ఇది యసాధ్యము.

శ్లో॥ దాహారుచితృడానాహ తంద్రామోహసమన్వితః ।
నష్టాగ్నిసంజ్ఞఃక్షిప్రంహి కామిలావాన్విపద్యతే ॥

తా॥ కామిలారోగికి తాపము అరుచి దప్పి కడుపుబ్బు తంద్ర మోహము అగ్నిమాంద్యము స్మృతినాశము యిట్టి లక్షణములుగలది కుంభకామిలయని యెరుంగ వలయు. ఇది యసాధ్యము.

శ్లో॥ ఛర్ద్యరోచకహృల్లాస జ్వరక్లమనిపీడితః ।
నశ్యతిశ్వాసకాసార్తో విడ్భేదీకుంభకామలీ ॥

తా॥ వాంతి అరుచి శరీరము మినమినలాడుట జ్వరము గ్లాని శ్వాస యిట్టి లక్షణములుగలది యసాధ్యకుంభకామిలయని యెరుంగవలయు,

హాలీమకకామిలా లక్షణము.

శ్లో॥ యదాతుపాండువర్ణస్స్యాద్ధరితశ్యావపీతకః ।
బలోత్సాహక్షయస్తంద్రా మందాగ్నిత్వంమృదుజ్వరః ।
స్త్రీష్వహర్షోంగమర్దశ్చ శ్వాసస్తృష్ణారుచిర్భ్రమః ।
హాలీమకంతదాతస్య విద్యాదనిలపిత్తతః ॥

తా॥ శరీరము తెలుపు పసుపు నీలము ఆకుపచ్చ యిట్టి వర్ణములుగలిగి బలము వుత్సాహము యివి క్షీణించుట తంద్ర అగ్నిమాంద్యము లఘుజ్వరము స్త్రీవిషయమందు అప్రీతి వొడలువిరుపు శ్వాస దప్పి అరుచి భ్రమ యిట్టి లక్షణములుగలది వాతపైత్య జనిత హాలీమకమని యెరుంగవలయు.

పానకీ లక్షణము.

శ్లో॥ సంతాపోభిన్నవర్చస్త్వం బహిరన్తశ్చపీతతా ।
పాండుతానేత్రరోగశ్చ పానకీలక్షణంవదేత్ ॥

తా॥ దాహము విడ్భేదము శరీరములోపల వెలపల పచ్చగను తెల్లగనుండుట అభిష్యందాది నేత్రరోగము యిట్టి లక్షణములుగలది పానకీయని తెలిసికొనవలయు.

## హాలీమక పరిభాష.

శ్లో॥ పాండురోగక్రియాంసర్వాం యోజయేచ్చహాలీమకే ।
కామిలాయాంతుయాదృష్టా, సాపికార్యాభిషగ్వరైః ॥

తా॥ హాలీమకమునందు పాండురోగోపచారములు లేక కామిలారోగోపచారములు చేయించుచు చికిత్సంజేయవలయు.

## కామిలాకషాయములు.

శ్లో॥ మధూళికామృతానింబ వాసాకతకవాలుకైః ।
కషాయఃకామిలాంహన్యా త్సపితామృతమాక్షికః ॥

తా॥ ఇప్పపువ్వు తిప్పతీగ వేపయాకెలు అడ్డసరపుయాకెలు చిల్లగింజలు వట్టివేరు వీటిని కషాయముబెట్టి చక్కెర నెయ్యి తేనె వీటిని కలిపి పుచ్చుకొనిన కామిలారోగము నివర్తించు.

శ్లో॥ పిబేన్నికుంభకల్కంవా ద్విపలంశీతవారిణా ।
కుంభస్యచూర్ణంసక్షౌద్రం త్రైఫలేనరసేనవా ॥

తా॥ తెగడచూర్ణము 2 పలములు చల్లనీళ్ళతోగాని లేక తేనెతోగాని త్రిఫలకషాయముతోగాని పుచ్చుకొనిన కామిల నివర్తించు.

శ్లో॥ త్రివృతానాగరందన్తీ గవాంక్షీరంసశర్కరం ।
త్రిఫలాయాగుడూచ్యావా దార్వ్యానింబస్యవారసం ।
ప్రాతఃప్రాతర్మధుయుతం పిబేచ్చేత్కామిలాపహమ్ ॥

తా॥ తెల్లతెగడ శొంఠి వజ్రదన్తివేరు వీటిచూర్ణమును ఆవుపాలు చక్కెర వీటితోచేర్చి పుచ్చుకొనినను లేక త్రిఫలకషాయము తిప్పతీగరసము మానిపసపు కషాయము వేపచెక్కకషాయము వీటిలో దేనిచేనైనను ప్రతిదినము ప్రాతఃకాలమునందు తేనెచేర్చిసేవించిన కామిలారోగము నివర్తించు.

శ్లో॥ దశనిష్కాఘటాశుంఠీ ద్వినిష్కాచరసస్తయోః ।
ఆమలక్యాభయాక్వాథ స్ససితోహన్తికామిలామ్ ॥

తా॥ నేలవుశిరికెసమూలము 10 వరహాలయెత్తు శొంఠి 2 వరహాలయెత్తు వీటిని నూరి రసముతీసి పుచ్చుకొనినను లేక కషాయముబెట్టి పుచ్చుకొనినను లేక నేలవుశిరికె కరక్కాయ వీటిని కషాయముబెట్టి అందు చక్కెరచేర్చి పుచ్చుకొనినను కామిలారోగము మానును.



శ్లో॥ మూలంగవాక్షీమత్స్యాక్షీ నీలీకర్కటశృంగికా ।
మాహిషేణతుతక్రేణ విదార్యాఃపల్లవానిచ ।
మధుకంవాహిమోదేన సితాకతకచందనమ్ ॥

తా॥ పాపరబుడమవేరు పొన్నగంటివేరు నీలివేరు కరకపువ్వు తెల్లగుమ్మడుచిగుళ్ళు వీటిలో దేనినైన బర్రెమజ్జిగతోనూరి పుచ్చుకొనినను లేక యష్టిమధుకము పంచదార చిల్లగింజలు చందనము వీటిని చల్లనీళ్ళతోనూరి పుచ్చుకొనినను కామిలారోగము మానును.

శ్లో॥ త్రిఫలాయాగుడూచ్యావా దార్వ్యానింబస్యవారసం ।
ప్రాతర్మధుయుతంవైద్యః కామిలార్తాయయోజయేత్ ॥

తా॥ కరక తాడి వుశిరికెలకషాయముగాని తిప్పతీగెకషాయముగాని మానిపసపుకషాయముగాని వేపయాకెలకషాయముగాని ప్రాతఃకాలమునందు తేనెచేర్చిసేవించిన కామిలారోగము నివర్తించు.

శ్లో॥ త్రిఫలానింబకైరాత తిక్తావాసామృతాభవః ।
క్వాథోమధుయుతోహంతి కామిలాంపాండుతామపి ॥

తా॥ కరక తాడి వుశిరికెలు వేప నేలవేము అడ్డసరము తిప్పతీగె వీటిని కషాయముబెట్టి తేనెచేర్చి పుచ్చుకొనిన కామిల పాండువు యివి నశించు.

## గుడూచీ కల్కము.

శ్లో॥ గుడూచీపత్రకల్కంవా పిబేత్తక్రేణకామలీ ॥

తా॥ తిప్పతీగెఆకు కల్కముచేసి మజ్జిగచేర్చి పుచ్చుకొనిన కామిలారోగము నివర్తించు.

## గుడూచీస్వరసము.

శ్లో॥ గుడూచీస్వరసస్సర్పి స్సక్షీరంమాహిషంఘృతం ।
చతుర్గుణేనపయసా పాయయేత్తద్ధలీమకే ॥

తా॥ తిప్పతీగెరసము నెయ్యి పాలుచేర్చిగాని యెనుమునెయ్యి నెయ్యికి 4 గింతలు పాలుచేర్చిగాని పుచ్చుకొనిన హాలీమకము మానును.

### ధాత్ర్యాది చూర్ణము.

శ్లో॥ ధాత్రీలోహరజోవ్యోష నిశాక్షౌద్రాజ్యశర్కరాః ।
లీఢానివారయంత్యాశు కామిలాముద్ధతామపి ॥

తా॥ వుశిరికెవలుపు లోహభస్మము శొంఠి పిప్పలి మిరియాలు పసపు వీటిని సమముగ చూర్ణించి తేనె నెయ్యి చక్కెర వీటినిచేర్చి సేవించిన కామిలారోగము నివర్తించు.

### అయోరజాది చూర్ణము.

శ్లో॥ అయోరజోవ్యోషవిడంగచూర్ణం లీహ్యాద్ధరిద్రాత్రిఫలాన్వితంవా।
సశర్కరాకామిలినాంత్రిభండీ హితాగవాక్షీసగుడాచశుంఠీ ॥

తా॥ లోహభస్మము శొంఠి పిప్పలి మిరియాలు వాయువిళంగములు పసపు కరక తాడి వుశిరికెలు వీటిని చూర్ణించి శర్కరతోచేర్చిగాని లేక తెగడచూర్ణమును చక్కెరతోచేర్చిగాని పేకుచూర్ణము శొంఠిచూర్ణము వీటిని బెల్లముతోచేర్చిగాని సేవించిన కామిలారోగము నివర్తించు.

### లోహాది చూర్ణము.

శ్లో॥ లోహచూర్ణంనిశాయుగ్మం త్రిఫలాకటుకరోహిణీ ।
ప్రలిహ్యామధుసర్పిర్భ్యాం కామిలార్తసుఖీభవేత్ ॥

తా॥ లోహభస్మము పసపు మానిపసపు కరక తాడి వుశిరికెలు కటుకరోహిణి వీటిని చూర్ణించి తేనె నెయ్యికలిపి సేవించిన కామిల నివర్తించు.

### దార్వ్యాది చూర్ణము.

శ్లో॥ దార్వీసత్రిఫలావ్యోష విడంగమయసోరజః ।
మధుసర్పిర్యుతంలిహ్యా త్కామిలాపాండురోగవాన్ ॥

తా॥ మానిపసపు త్రిఫలములు శొంఠి పిప్పలి మిరియాలు వాయువిడంగములు వీటిని చూర్ణించి అయోభస్మముచేర్చి తేనె నెయ్యి వీటితోకలిపి సేవించిన కామిల పాండురోగము యివి నివర్తించు.

### ఏలాది చూర్ణము.

శ్లో॥ ఏలాజీరకభూధాత్రీ సితాగవ్యేనభావయేత్ ।
ప్రాతస్సంసేవనంకుర్యా త్కామిలానాశనంపరమ్ ॥



తా॥ ఏలకులు జీలకఱ్ఱ నేలవుశిరికె వీటిని సమముగచూర్ణించి చక్కెరచేర్చి ఆవుపాలతో భావనజేసి ప్రాతఃకాలమున పుచ్చుకొనిన కామిల నివర్తించు.

### హరిద్రా చూర్ణము.

శ్లో॥ నిశాచూర్ణంకర్షమితం దధ్నఃపలంమితంతథా ।
ప్రాతఃప్రసేవనంకుర్యా త్కామిలానాశనంపరమ్ ॥

తా॥ పసపుచూర్ణము కర్షప్రమాణము 4 కర్షముల పెరుగులో కలిపి పుచ్చుకొనిన కామిల నివర్తించు.

### అయోరజాది చూర్ణము.

శ్లో॥ తుల్యంహ్యయోరజఃపథ్యా హరిద్రాక్షౌద్రసర్పిషా ।
చూర్ణితంకామలీలిహ్యా ద్గుడక్షౌద్రేణవాభయా ॥

తా॥ లోహభస్మము కరకచూర్ణము పసపు వీటిని సమముగచేర్చి తేనె నెయ్యి వీటితోకలిపిసేవించినను లేక బెల్లము తేనె వీటితోకలిపి సేవించినను కామిల నివర్తించు.

### కామిలకు పునర్నవాదిలేహ్యము.

శ్లో॥ పునర్నవాయామూలానాం తులామానంపచేత్తతః । హస్తి
కర్ణీచాశ్వగంధా శైలేయంశిగ్రుమూలకం । దశమూలంబలా
భార్గీ మర్కటీవహ్నిమూలకం । కునింబారగ్వధానీలీ వరా
దారుద్వికుండలీ । నిర్గుండీసలిసీశింపానారంగంహ్యటరూషకం।
అగ్నిమంథాద్వితులసీ సునాదిషుచగోక్షురం । ఏతాని సమ
భాగాని పృథగ్దశ పలానిచ । ద్రోణేంపాదావశేషేస్మిన్ కషా
యేచపరిశ్రితే । త్రింశత్పలం గుడందత్వా పురాణంచ విపా
చయేత్ । త్రికటు త్రిఫలారాస్నా నతచవ్యాగ్ని గ్రంధికం ।
తాళీసంజాతిపత్రంచ వరాశంధనికానిశా । విడంగంచాజమో
దంచ చాతుర్జాతంచరామతం । తక్కోలం మాసికంభార్గీ
కాంతంలోహంచ పుష్కరమ్ । జీరద్వయంచ మండూరం
సైంధవం హస్తిపిప్పలీ । సర్వమేతత్సమం చైవ పృథక్కర్షం
విచూర్ణయేత్ । సాంద్రపాకంభవేత్తస్యాః యుక్త్యాతృపుష్కర

సంక్షిపేత్ । లేహ్యరాజంచావతార్య ద్వికాలసేవయేత్తతః ।
కామిలా పాండురోగఘ్నం కాసంశ్వాసం హలీమకం । ఏకా
హికంద్వ్యాహికంచ పురాణంశ్వయథుంహరేత్ । స్వరసాద
క్షయహరం రక్తపిత్తంచ విద్రధిం । నాశయే న్నాత్రసందేహః
కశ్యపోమునిరబ్రవీత్ ॥

తా॥ తెల్లగలిజేరువేళ్ళు 100 పలములు జిలరక్కసిగడ్డ పెన్నేరుగడ్డ ములు గోరింట కారుమునగగడ్డ దశమూలములు చిట్టాముట్టివేరు భారంగి దూలగొండివేళ్ళు చిత్రమూలము నేలవేము రేలవేళ్ళు నీలివేళ్ళు కరక తాడి వుశిరికెలు దేవదారు తెల్ల వుప్పి నల్లవుప్పి వావిలి నల్లవావిలి తెగడ నారదపువేళ్ళు అడ్డసరము చిరినెల్లివేరు తులసి భూతులసి అటికమామిడి పల్లేరు వీటిని ప్రత్యేకముగ పదేసి పలములుచేర్చి 4 తూముల నీళ్ళయందునిచి 8 వ భాగము మిగులునటుల కషాయముకాచి అందు పాత బెల్లము 30 పలములు కలిపి సాంద్రపాకముగ వండి త్రికటుకములు త్రిఫలములు రాస్న గ్రంధితగరము చవ్యము చిత్రమూలము మోడి తాళిసపత్రి జాపత్రి లవంగ ములు ధనియాలు మానిపసపు వాయులవంగములు వోమము లవంగపుచక్క ఆకుపత్రి యేలకులు నాగకేసరములు యింగువ తక్కోలములు జటామాంసి భారంగి కాంతము లోహము పుష్కరమూలము జీలకఱ్ఱ నల్లజీలకఱ్ఱ మండూరము సైంధవలవణము గజ పిప్పళ్ళు వీటినన్నిటిని ప్రత్యేకము కర్షమెత్తు చూర్ణించి అందుచేర్చి యుక్తిచే తేనె చేర్చి ధాన్యపుటంబిడి సేవించిన కామిల పాండువు కాస శ్వాస హలీమకము యేకా హికము ద్వ్యాహికము పురాణజ్వరము వాపు స్వరక్షయము రక్తపిత్తము విద్రధి వీటిని నశింపంజేయు. (ఇది కశ్యపమునిచే వచింపబడిన పునర్నవాదిలేహ్య మనంబడు.)

## హలీమకమునకు ఆమలక్యాదిలేహ్యము.

శ్లో॥ రసమామలకానాన్తు సంశుద్ధంయంత్రపీడితం । ద్రోణంపచేచ్ఛ
మృద్వగ్నౌ తత్రేమానిప్రదాపయేత్ । చూర్ణితంపిప్పలీప్రస్థం
మధుకంద్విపలంతథా । ప్రస్థంగోస్తనికాయాశ్చ ద్రాక్షాయాః
కల్కపేషితం। శృంగబేరపలేద్వేతుతుగాక్షీర్యాఃపలదద్వయం।
తులార్ధశర్కరాయాశ్చ ఘనీభూతంసముద్ధరేత్ । మధుప్రస్థ
సమాయుక్తం లేహయే త్పలసమ్మితం । హలీమకం కామి
లాంచ పాండుత్వం చాపకర్షతి ॥



తా॥ యంత్రముచే తీయబడిన శుద్ధమగు వుశిరికెకాయలరసము ద్రోణప్రమాణము గ్రహించి మృద్వగ్నియందుకాచి అందు పిప్పలిచూర్ణము 1 ప్రస్థము యష్టిమధుకము 2 పలములు కల్కముగ నొనర్పబడిన ద్రాక్ష 1 ప్రస్థము శొంఠి తవక్షీరి యివి ప్రత్యేకము 2 పలములు చక్కెర 50 పలములుచేర్చి లేహ్యపాకముగ వండి అందు 1 ప్రస్థము తేనెయునిచి ధాన్యపుటమిడి 1 పలమువంతున భక్షించిన హలీమకము కామిల పాండువు వీటిని నశింపంజేయు.

## హలీమకములకు సితాదిలేహ్యము.

శ్లో॥ సితాంతిక్తాబలాయష్టీ త్రిఫలారజనీయుగైః ।
లేహ్యంలిహ్యాత్సమధ్వాజ్యం హలీమకనివృత్తయే ॥

తా॥ కటుకరోహిణి చిట్టాముట్టి యష్టిమధుకము కరక తాడి వుశిరికలు పసపు మానిపసపు వీటిని చూర్ణంచి చక్కెరచేర్చి తేనె నెయ్యి వీటిలో కలిపి పుచ్చుకొనిన హలీమకము నివర్తించు.

## కుంభకామిలకు పంచాస్యరసము.

శ్లో॥ మృతసూతాభ్రకాన్తాని తీక్ష్ణంవై మృతమాక్షికమ్ ।
దేవదారుద్రవైశ్చైవ దినైకంమర్దయేత్సమం ।
విపచేద్వాలుకాయంత్రే దినాన్తేతత్సముద్ధరేత్ ।
అమృతోత్పలకల్హార కందకక్షీరసంయుతమ్ ।
పిష్టంయష్ట్యంభసాయామం మాసంక్షౌద్రసితాయుతమ్ ।
రసంపంచాస్యనామానం సేవయేత్కుంభకామలీ ॥

తా॥ రసభస్మము అభ్రకభస్మము కాన్తభస్మము పుక్కభస్మము మాక్షిక భస్మము వీటిని సమముగజేర్చి దేవదారు రసముచే 1 దినము మర్దించి వాలుకాయంత్ర మున 1 దినము వండి దినాన్తమునందు సాంగశీతలమునదీసి మరల తిప్పతీగ నల్లకలువ కమలము వీటిదుంపలు యష్టిమధుకము వీటిరసముచే ప్రత్యేకము 1 యామము మర్దించి తేనె చక్కెర వీటితో 1 మాసము సేవించిన కుంభకామిల నివర్తించు.

## మండూరము.

శ్లో॥ దగ్ధ్వాక్షకాష్ఠై ర్మలమాయసంతు గోమూత్రనిర్వా పితమష్ట
వారాన్ । విచూర్ణ్యలీఢం మధునాచిరేణ కుంభాహ్వయం
పాండు గదంనిహన్తి ॥

తా॥ ఇనపచిట్టెమును తాండ్రకజ్జుల నిప్పులచే యెఱ్ఱగకాచి గోమూత్రమునందు చల్లార్చవలయు. ఇటుల 8 మార్లుచేసి పిదప చూర్ణించి తేనెతో సేవించిన కుంభకామిల పాండు యివి నివర్తించు.

## ఘృతములు.

శ్లో॥ హరిద్రాత్రిఫలానింబ బలామధుకసాధితమ్ ।
సక్షీరంమాహిషంసర్పిః కామిలాంహన్తితత్క్షణమ్ ॥

తా॥ పసపు కరక తాడి పుశిరికలు వేపవేరు చిట్టాముట్టివేరు అతిమధురము వీటిని చూర్ణించి బఱ్ఱెనెయ్యి నేతికి సమము పాలు నేతికి చతుర్గుణం నీళ్లుపోసి నేతికి 4 వ పాలు పైచూర్ణముచేర్చి ఘృతపక్వముగవండి సేవించిన కామిల నివర్తించు.

## అమృతాది ఘృతము.

శ్లో॥ అమృతలతారసకల్కప్రసాధితంతురగవిద్విషస్సర్పిః ।
క్షీరచతుర్గుణమేతద్వితరేచ్చహలీమకార్తేభ్యః ॥

తా॥ తిప్పతీగరసము లేక కల్కము దానికిసమముగ బఱ్ఱెనెయ్యి ఆనెయ్యికి 4 గింతలపాలు వీటిని నేకముగజేర్చి ఘృతపక్వముగవండి సేవించిన హలీమకము నివర్తించు.

## శిలాజితు యోగము

శ్లో॥ గోమూత్రేణపిబేత్కుంభ కామిలాయాంశిలాజితు ॥

తా॥ శిలాజితు గోమూత్రముననూరి కలిపిపుచ్చుకొనిన కుంభకామిల నివర్తించు.

## కటుకయోగము.

శ్లో॥ పిబేత్కవోష్ణేనజలేనతిక్తాం సశర్కరాంపాణితలప్రమాణాం ।
నిహన్తిదుష్టామపికామిలాంసా హరీతకీవామధునాప్రయుక్తా॥

తా॥ కటుకరోహిణి నూరి చక్కెరచేర్చి కొంచము వుష్ణముగనుండు వుదకముచే పుడిశెడు పుచ్చుకొనినను లేక కరకచూర్ణమునందు తేనెచేర్చి పుచ్చుకొనినను కామిల నివర్తించు.

## నస్యాదియోగములు.

శ్లో॥ అర్కమూలంహరేన్నస్యాత్కామిలాంతండులోదకైః ।
ఏరండమూలికాపీతా మధునాహన్తికామిలామ్ ।



అపామార్గశిఫాపీతా సతక్రాకామిలాపహా ।
విష్ణుక్రాన్తశిఫాతక్ర పీతావాతద్వినాశినీ ।
లాంగలీపత్రచూర్ణం వాపిబేత్తక్రేణకామలీ ।
గుడార్ద్రికయుతాహన్తి కామిలాంత్రిఫలాశితా ॥

తా॥ జిల్లేడువేరును బియ్యపుకడుగుతోనూరి నస్యముచేసినను లేక ఆముదపువేరునునూరి తేనెతో పుచ్చుకొనినను వుత్తరేణువెన్నులునూరి మజ్జిగతో పుచ్చుకొనినను విష్ణుక్రాంతమునునూరి మజ్జిగతోపుచ్చుకొనినను లాంగలీపత్రచూర్ణమును మజ్జిగతోపుచ్చుకొనినను త్రిఫలాచూర్ణమును బెల్లము అల్లపురసము వీటితోచేర్చి పుచ్చుకొనినను కామిలారోగము నివర్తించునని యెఱుంగవలయు.

## హలీమకమునకు అయోభస్మము.

శ్లో॥ మారితస్యాయసశ్చూర్ణం ముస్తాచూర్ణేనసంయుతం ।
ఖదిరస్యకషాయేణ పిబేద్ధర్తుంహలీమకం ॥

తా॥ లోహభస్మము తుంగముస్తలచూర్ణముతోచేర్చి చండ్రకషాయముతో పుచ్చుకొనిన హలీమకము నివర్తించు.

## గోదుగ్ధపానము.

శ్లో॥ అయేమనోజ్ఞకుండలే స్ఫురన్ముఖేందుమండలే ।
గవాంపయస్సనాగరం ప్రియేనిహన్తికామిలామ్ ॥

తా॥ మనోహరములగు కుండములుగలిగి ప్రకాశించు చంద్రమండల సమాన ముఖముగల యోప్రియురాలా! ఆవుపాలయందు శొంఠిచూర్ణముచేర్చి సేవించిన కామిల నివర్తించు.

## కామిలా అంజనము.

శ్లో॥ హింగువాలోచనేవ్యస్తం కామిలోన్మూలనేక్షమం ॥

తా॥ ఇంగువను చాది కన్నులయందు అంజనంబిడిన కామిల నివర్తించు.

## హరీతక్యాద్యంజనము.

శ్లో॥ హరీతకీచధాత్రికా తథామనోజ్ఞగైరికా ।
ఇతిప్రయోజితాం. ౧౦ నిహన్తికామిలాననం ॥

తా॥ కరకాయ వుశిరి ఫ్ర కావిరాయి వీటినినూరి అంజనంబిడిన కామిల నివర్తించు.

శ్లో॥ అంజనంకామిలార్తానాం ద్రోణపుష్పరసంశుభం ।
నిశాగైరికధాత్రీణాం చూర్ణంవాసంప్రకల్పయేత్ ॥

తా॥ తుమ్మిపూవులరసము అంజనంబిడినను లేక పసపు కావిరాయి నేల వుశిరిక వీటినినూరి అంజనంబిడినను కామిల నివర్తించు.

నస్యములు.

శ్లో॥ కింవాతోయేనసర్పిష్టః కుమారీకందనస్యతః ।
జాయతేకామిలాపేతా పిత్తనేత్రాంతకామిలా ॥

తా॥ కుమారీకందము నెయ్యితోగాని వుదకముతోగాని చాది నస్యముచేసిన కన్నులుపచ్చగనుండు కామిల నివర్తించు.

జాలినీఫలాదినస్యము.

శ్లో॥ జాలినీఫలకంపిష్ట్వా నస్యంవాతండులాభసా ।
జాలినీఫలమధ్యస్థం శ్యామసర్షపనస్యతః ॥

తా॥ ఆమడబీరవిత్తును కడుగుతోనూరి నస్యముజేసినను ఆమడబీరవిత్తులలోని పుష్ప నల్లఆవాలు వీటినినూరి నస్యముజేసినను కామిల నివర్తించు.

వేణీఫలాదినస్యము.

శ్లో॥ వేణీఫలరసఃస్వచ్ఛో నస్యతస్తస్యసాదరం ।
కామిలాకామలోపేతా ద్యాతిదూరంచసర్పిషా ॥

తా॥ వేణీఫలరసమును నస్యముజేసిన కామిల నివర్తించు. లేక నెయ్యితో చేర్చి నస్యముజేసినను నివర్తించు.

పాండువు కామిల కుంభకామిల హలీమకము వీటికి పథ్యములు.

శ్లో॥ ఛర్దిర్విరేచనంజీర్ణాయవగోధూమశాలయః । ముద్గాఢకీమసూరాణాంయూషాజాంగలజారసాః । పటోలంవృద్ధకూశ్మాండం తరుణంకదళీఫలం । జీవన్తీక్షురమత్స్యాక్షీ గుడూచీతండులీయకం।పునర్నవాద్రోణపుష్పీవార్తాకలశునద్వయం । పక్వామ్రమభయాబింబీ శృంగీమత్స్యోగవాంజలం । ధాత్రీతక్రం



ఘృతంతైలం సౌవీరకతుషోదకం । నవనీతంగంధసారోహరిద్రానాగకేసరం । యవక్షారోలోహభస్మ కషాయాణిచ కుంకుమం।యథాదోషమిదంపథ్యంపాండురోగవతాంభవేత్ ॥

తా॥ వాంతి చేయించుట విరేచనము పాతవియగుయవలు గోధుమలు 60 దిన ములపంటగల పాతబియ్యము పెసలు కందులు చిరిసెనగలు వీటియూషము అరణ్య జంతువుల మాంసరసము పొట్లకాయ బూడిదెగుమ్మడుకాయ లేత అరటికాయ పాల కూర చెరుకు పొన్నగంటికూర తిప్పతీగ చిరికూర తెల్లగలిజేరు తుమ్మికూర వంకాయ వెల్లుల్లి యెఱ్ఱవుల్లి మామిడిపండు కరక్కాయ దొండఆకు శృంగిమాంస చేపలు గోమూత్రము వుశిరికాయ మజ్జిగ నెయ్యి నూనె పులికడుగు వుష్ణోదకము వెన్న మంచిగంధము పసపు నాగకేసరము యవక్షారము లోహభస్మ వగరుగనుండు పదార్థములు కుంకుమ పువ్వు యివియన్నియు దోషానుసారముగ పాండురోగము కామిల వీటికి పథ్యములని యెరుంగవలయు.

అపథ్యములు.

శ్లో॥ రక్తస్రుతిర్ధూమపానం వమిర్వేగవిధారణం ।
స్వేదనంమైథునంశింబీ పత్రశాకాగ్నిరామఠం ।
మాషోంబుపానంపిణ్యాకం తాంబూలంసర్షపంసురా ।
సర్వాణ్యమ్లానిదుష్టాని విరుద్ధాన్యశనానిచ ।
గుర్వన్నంచవిదాహీని పాండురోగవతాంవిషం ॥

తా॥ (రక్తమోక్షణము ధూమపానము వాంతి మలమూత్ర వేగనిరోధము చమటతీయుట మైథునము) శింబీపత్రశాకము చిత్రమూలము యింగువ మినుములు వుదకపానము గానుగపిండి తాంబూలము ఆవాలు సారాయి సమస్తపులుసులు దుష్టములగు విరుద్ధాన్నములు గుర్వన్నములు విదాహపదార్థములు యివి పాండురోగము గలవారలకు అపథ్యములని యెరుంగవలయు.

శ్రీ రస్తు.

# వైద్యచింతామణి

## ఆంధ్ర తాత్పర్యము.

### శోఫ ప్రకరణము.

శోఫనిదానసంప్రాప్తి.

శ్లో॥ రక్తపిత్తకఫాన్వాయు ర్దుష్టోదుష్టాన్బహిస్సిరాః ।
నీత్వారుద్ధగతి స్తైర్హి కుర్యాత్త్వఙ్మాంససంశ్రయమ్ ।
సోత్సేధంసంహతంశోథం తమాహుర్నిచయాదతః ॥

తా॥ వాతము దుష్టంబై కారణవిశేషములచే దుష్టంబులైన రక్తపిత్తకఫములను బాహ్యనాడులయందు వ్యాపింపంజేసి వాటిచే నడ్డగింపబడినదై త్వఙ్మాంసములను ఆశ్రయించియుండు వాపును గలుగంజేయు. అట్టి వాపు వుబ్బుగను కఠినముగనునుండు. మరియు నిది త్రిదోష సంబంధమువలన సన్నిపాతాత్మకమని చెప్పెదరు.

శ్లో॥ సర్వం హేతువిశేషైస్తు రూపభేదాన్నవాత్మకమ్ ।
దోషైఃపృథక్ ద్వయైస్సర్వై రభిఘాతాద్విషాదపి ॥

తా॥ శరీరమునందుండువాపు కారణభేదజనిత రూపభేదమువలన వాతము పిత్తము శ్లేష్మము వాతపిత్తము పిత్తశ్లేష్మము శ్లేష్మవాతము సన్నిపాతము అభిఘాతము విషసంబంధము యిటుల 9 విధంబులుగనుండు.

శోఫస్య పూర్వరూపము.

శ్లో॥ తత్పూర్వరూపందవథు స్సిరాయామోంగగౌరవమ్ ॥

తా॥ సంతాపముగలుగుట నరములు యీడ్చిపట్టునటులనొచ్చుట శరీరము జడత్వముగనుండుట యిట్టి లక్షణములు శోఫకు పూర్వరూపములని యెరుంగవలయు.

శోఫకారణము.

శ్లో॥ శుద్ధ్యామయాభక్తకృశాబలానాంక్షారామ్లతీక్ష్ణోష్ణగురూపసేవా ।
దధ్యామమృచ్ఛాకవిరోధిదుష్ట గరోపసృష్టాన్ననిషేవణంచ ।



అర్శాంస్యచేష్టాసచదేవశుద్ధిర్మర్మోపఘాతో విషమాప్రసూతిః ।
మిథ్యోపచారఃప్రతికర్మణాంచనిజస్యహేతుఃశ్వయథోఃప్రదిష్టః ॥

తా॥ వమనము విరేచనము వీటిశోధన జ్వరాదిరోగములు విరుద్ధాన్నభక్షణము వుపవాసము వీటిచే కృశించి బలహీనముగనుండువారలకు వుప్పు పులుసు కారము వుష్ణము జడముగల పదార్థములు భుజించుటవలనను పెరుగు అపక్వమగు ద్రవ్యములు మన్ను ఆకుకూరలు వీటిని భక్షించుట క్షీరమత్స్యాదివిరుద్ధమగు పదార్థముల సేవించుట దుష్టాన్నము విషసంబంధములగు అన్నమును భుజించుట మూలవ్యాధి గలిగియుండుట నిశ్చేష్టగనుండుట వమనవిరేచనాదులచే శోధించదగిన దోషములను శోధించకయుండుట హృదయాది మర్మస్థానములయందు దెబ్బలుతగులుట విషమప్రసవముగలుగుట వమనాదికార్యములయందు విరుద్ధోపచారములుచేయుట యివి మొదలగు కారణములచే వాపు జనించు.

సామాన్య లక్షణము.

శ్లో॥ సుగౌరవంస్యాదనవస్థితత్వంసోత్సేధమూష్మాథశిరాతనుత్వం ।
సలోమహర్షశ్చవివర్ణతాచసామాన్యలింగంశ్వయథోఃప్రదిష్టమ్ ॥

తా॥ శరీరమునందు జడత్వము చపలచిత్తము శరీరమునందు వుబ్బు శరీరతాపము సిరలువుబ్బుట గగుర్పాటు శరీరమునందు వైవర్ణ్యము యివి శోఫకు సామాన్య లక్షణంబులని యెరుంగవలయు.

వాతజశోఫ లక్షణము.

శ్లో॥ చలస్తనుత్వక్పరుషోరుణోఽసితః ససుప్తిహర్షార్తియుతోనిమి
త్తతః । ప్రశామ్యతిప్రోన్నమతిప్రపీడితో దివాబలీస్యాచ్ఛ్వ
యథుస్సమీరణాత్ ॥

తా॥ వాపుయొక్క స్థలమునందు స్థిరముగనుండకపోవుట చర్మము పలచనగ కఠినముగనుండుట చర్మము యెర్రగ లేక నల్లగయుండుట శరీరము స్పృశించిన తెలియకయుండుట శరీరము జిలకరించుట లేక గగుర్పాటుగలిగియుండు మరలశమించుట శరీరమువొత్తిన పల్లముబడి మరల తక్షణమునందే వుబ్బుట పటియందు వాపు ప్రబలముగనుండుట యిట్టి లక్షణములుగలది వాతశోఫయని యెరుంగవలయు.

## పిత్తజశోఫ లక్షణము.

శ్లో॥ మృదుస్సగంధోసితపీతరాగవాన్ భ్రమజ్వరస్వేదతృషామదా
న్వితః । యఉష్యతేస్పర్శరుగక్షిరాగకృత్ సపిత్తశోథోభృశ
దాహపాకవాన్ ॥

తా॥ శరీరము మృదుత్వము గలిగియుండుట శరీరము గంధయుక్తముగనుండుట నలుపు పసపు యెరుపు యిట్టి వర్ణములుగలిగియుండుట జ్వరము చమట వున్మాదము యివిగలిగియుండుట శరీరముతాకిన నొచ్చుట నేత్రములు యెఱ్ఱగనుండుట మిక్కిలి మంటగలుగుట పాకముగలిగియుండుట యిట్టి లక్షణములుగలది పిత్తజ శోఫయని యెరుంగవలయు.

## కఫజశోఫ లక్షణము.

శ్లో॥ గురుఃస్థిరః పాండురరోచకాన్వితః ప్రసేకనిద్రావమివహ్ని
మాంద్యకృత్ । సకృచ్ఛ్రజన్మప్రశమోనిపీడితోన-చోన్నమేద్రా
త్రిబలీకఫాత్మకః ॥

తా॥ జడత్వము స్థిరత్వము పాండురవర్ణము యివి గలిగియుండుట అరుచి గలుగుట జొల్లుకారుట నిద్రవచ్చుట వోకిరింత అగ్నిమాంద్యము యివి గలుగుట సావకాశముగ వుత్పత్తి నాశముగలుగుట వొత్తిన పల్లముబడుట రాత్రులయందు మిగుల వృద్ధిజెందుట యిట్టి లక్షణములుగలది కఫజశోఫయని యెరుంగవలయు.

## ద్వంద్వజ సన్నిపాతజ శోఫలక్షణము.

శ్లో॥ నిదానాకృతిసంసర్గా చ్ఛ్వయథుస్స్యాద్ద్విదోషజః ।
సర్వాకృతిస్సన్నిపాతా చ్ఛోథోవ్యామిశ్రలక్షణః ॥

తా॥ 2 సి దోషములయొక్క వికారములు లక్షణములు గలిగియుండునది ద్విదోషజన్యశోఫయనియు సర్వదోషవికార లక్షణములుగలిగి లక్షణసాంకర్యము గలది సన్నిపాతశోఫయనియును తెలిసికొనవలయు.

## అభిఘాతజశోఫ లక్షణము.

శ్లో॥ అభిఘాతేనశస్త్రాది చ్ఛేదభేదక్షతాదిభిః ।
హిమానిలోదధ్యనిలై ర్భల్లాతకపికచ్ఛుజైః



రసైశ్శూకైశ్చసంస్పర్శాచ్ఛ్వయథుస్స్యాద్విసర్పవాన్ ।
భృశోష్మాలోహితాభాసః ప్రాయశఃపిత్తలక్షణః ॥

తా॥ కఱ్ఱలు మొదలగువాటిచే ప్రహరించుట కత్తి మొదలగువాటిచే ప్రహరించుట బద్దలుగ పగులునటులకొట్టుట గాయములుచేయుట వీటిచేతను మంచుగాలి సముద్రపుగాలి జీడిరసము దురదగొండిరసము ముల్లు వీట్లసంబంధముచేతనున్న వాపుబుట్టి శరీరమంతయు వ్యాపించునది అభిఘాతశోఫయనంబడు. ఈ అభిఘాతశోఫయందు మిగులదాహము రక్తవర్ణము గలిగియుండుటయేగాక మిగుల పిత్తశోఫలక్షణములు సగా గలిగియుండు.

## విషజశోఫ లక్షణము.

శ్లో॥ విషజస్సవిషప్రాణి పరిసర్పణమూత్రణాత్ । దంష్ట్రాదన్త
నఖాఘాతా దవిషప్రాణినామపి । విణ్మూత్రశుక్రోపహత మల
వద్వస్త్రసంకరాత్ । విషవృక్షానిలస్పర్శా ద్గరయోగావ
చూర్ణనాత్ । మృదుశ్చలోవలంబీచ శీఘ్రోదాహరుజాకరః ॥

తా॥ విషజంతువులు శరీరమునందు ప్రాకుటచేతను లేక వాటిమూత్రము శరీరమునందుబడుటచేతను లేక విషరహితజంతువుల కోరలు దంతములు నఖములు వీటి అభిఘాతముచేతను లేక విషజంతువులయొక్క మలము మూత్రము శుక్రము వీట్లచే మిళితమై మలినమగు వస్త్రమును ధరించుటచేతను లేక విషవృక్షములయొక్క గాలిసోకుటవల్లను లేక విషసంబంధములగు వస్తువుల సంబంధముచేతనున్న శరీరమునందు లేపనము చేయుటవల్లనున్న విషజశోఫగలిగి మృదుత్వము చంపలత్వము వ్రేలాడుట శీఘ్రవ్యాప్తి తాపము పీడ యిట్టిలక్షణములతోగూడియుండు.

## శోఫోత్పత్తి క్రమము.

శ్లో॥ దోషాఃశ్వయథుమూర్ధ్వంహి కుర్వంత్యామాశయస్థితాః ।
పక్వాశయస్థామధ్యేతు వర్చస్థానగతాస్త్వధః ।
కృత్స్నం దేహమనుప్రాప్తాః కుర్యుస్సర్వసరంతథా ॥

తా॥ వాతపిత్తశ్లేష్మములు ఆమాశయమునందుండిన రొమ్మునకు పైభాగమున వాపును జనింపంజేయు. మరియు పక్వాశయమునందుండిన మధ్యభాగమున వాపును గలుగంజేయు. మరియు మలాశయంబునందుండిన పక్వాశయము మొదలు పాదపర్యం

తము వాపును జనింపంజేయు. శరీరమంతయు వ్యాపించిన సర్వావయవములయందును వాపును గలుగంజేయు.

### శోఫసాధ్యాసాధ్య లక్షణము.

శ్లో॥ యోమధ్యదేశేశ్వయథు స్సకష్టఃసర్వగశ్చయః ।
అధోంగేరిష్టభూతస్స్యాద్యశ్చోర్ధ్వంపరిసర్పతి ।

తా॥ శరీరమధ్యమునందు జనించి సర్వావయవములయందు వ్యాపించిన వాపు కష్టసాధ్యము అధఃప్రదేశమునందు జనించి పూర్ధ్వముగ వ్యాపించిన వాపు అసాధ్యమని యెరుంగవలయు.

### అసాధ్య లక్షణము.

శ్లో॥ శ్వాసఃపిపాసాఛర్దిశ్చ దౌర్బల్యంజ్వరఏవచ ।
యస్యచాన్నేరుచిర్నాస్తి శోధినంపరివర్జయేత్ ॥

తా॥ శ్వాస దప్పి వాంతి దౌర్బల్యము జ్వరము అన్నద్వేషము యిట్టి లక్షణములుగల శోఫ యసాధ్యమని యెరుంగవలయు.

శ్లో॥ ఆననేహస్తపాదేచ కుక్షిగుహ్యోఉభయోరపి ।
స్త్రీణాంశోఫఃప్రవర్తేత హ్యసాధ్యఃపరికీర్తితః ॥

తా॥ స్త్రీలకు ముఖము హస్తములు పాదములు కడుపు యోని గుదము వీటియందు శోఫగలిగియుండిన అసాధ్యమని వచించెదరు.

శ్లో॥ ఆననేహస్తపాదేచ పుంసాంశోఫప్రవర్తతే ।
పునఃపునఃప్రకారేణ హ్యసాధ్యఃపరికీర్తితః ॥

తా॥ పురుషులకు ముఖము హస్తములు పాదములు వీటియందు మాటిమాటికి వాపుగలిగిన అసాధ్యమని తెలియవలయు.

## అష్టవిధశోఫలు.

### కృత్రిమశోఫ నిదానము.

శ్లో॥ కృత్రిమంవిషమాశ్రిత్య పూర్ణంశోఫసముద్భవః । దారుణ
శ్చర్మగాత్రేషు జ్వరోరోమ్ణాంచజృంభణమ్ ॥ భారశ్చసర్వ
గాత్రాణాం వైవర్ణ్యంనేత్రయుగ్మకే । మలబంధశ్చాతిసార



ఆధ్మానంచాగ్నిమాంద్యకమ్॥ అన్నద్వేషోహ్యజీర్ణత్వ శ్వాస
పూర్వాచవేదనా। హిక్కాహిధ్మాచహృత్తాప శ్శిరోభ్రమణ
కంపనమ్ ॥ వైరూప్యంచాంగవైకల్యంజితత్వంక్రోధసంభవః।
రాజపత్నీరాజపుత్రీ స్వపుత్రీణాంవధేనచ ॥ పాపేనకృత్రిమ
శ్శోథ ఉద్భవేత్పీడయేత్సదా । ద్వికాలంచతురోమాసాః
సంపూర్ణంసేవయేన్నరః । వర్షాభూలేహ్యకంచైవ హ్యుమా
మాహేశ్వరంరసం । గంధర్వరసవిఖ్యాతం మండూరాదిరసా
యనమ్ ॥ కౌశుకస్యచతైలస్య లేపఃకృత్రిమశోఫనుత్ ।

తా॥ కృత్రిమవిషమును ఆశ్రయించి చర్మమునందును అవయవములయందును సంపూర్ణముగ దారుణమగు వాపు జ్వరము గగుర్పాటు సర్వావయవములు బరువుగనుండుట నేత్రములయందు వైవర్ణ్యము మలబద్ధము అతిసారము కడుపుపుబ్బుట అగ్నిమాంద్యము అన్నద్వేషము అజీర్ణము పూర్ధ్వశ్వాస సహితముగవేదన యెక్కిళ్ళు హిధ్మ హృదయతాపము తలదిరుగుట వణుకు వైరూప్యము అవయవములు వికలముగనుండుట పరవశమగుట క్రోధము యిట్టి లక్షణములు గలిగియుండు కృత్రిమశోఫ రాజభార్య రాజపుత్రి స్వపుత్రి వీర్లను వధించడమువలన గలిగిన పాపముచే జనించి పీడించునని యెరుంగవలయు. వర్షాభూలేహ్యము వుమామాహేశ్వరరసము గంధర్వరసము మండూరాదిరసాయనము వీటిని 4 మాసములు సంపూర్ణముగ 2 కాలములయందు సేవించినను కౌశికతైలమును లేపనముచేసినను కృత్రిమశోఫ నివర్తించునని తెలియవలయు.

### పాషాణఘాతశోఫ లక్షణము.

శ్లో॥ ఆఖుపాషాణగౌర్యాచకర్పరీబహిర్ణశిలా । మూలికామిళితం
వాథసేవయేదేకమేవవా ॥ పాషాణఘాతోమాసాద్వాహ్యాన్మ
ధ్యంచసమాశ్రితః । ఆమ్లంతక్రంచలవణం దధిభక్తందినేదినే ॥
దాడిమీబీజపూరశ్చచించామ్లంచూతగోముఖం॥జంబుజంబీర
జామ్లంచ భుక్తంనిత్యంమనీషిణాం । ఏషాంనిమిత్తమాత్రాశ్చ
పురాకృతమహైనసః । దారుణశ్శోథఉత్పన్న శ్శిరోభ్రమణ
కంపనం ॥ హిక్కాహిధ్మాతథోద్గారోజ్వరశ్శీతంశిరోవ్యథా ।
కాసశ్శ్వాసఃకఫశ్శోష స్తంద్రాలస్యంమతిభ్రమః । శైథిల్యం
సర్వసంధీనాం పిపాసాఽద్రవకంఠతా । హీనస్వరశ్చాతిసారో

మందాగ్నిశ్శూలముత్కటం॥ వైవర్ణ్యంనేత్రయుగ్మేచ పూర్వ
పాపవశాత్తథా । పాషాణశోఫఉత్పన్నఃపీడయేచ్చిరకాలతః ॥
పూజాభిషేకదానంచ ద్వికాలంచాష్టమాసకం । అళర్కాది
మహాలేహ్యం ముమామాహేశ్వరంరసం ॥ క్రవ్యాదిద్రావకం
సేవేత్ శోఫంపాషాణకంహరేత్ ॥

తా॥ శుద్ధిచేయని మూషపాషాణము గౌరీపాషాణము కర్పూరి శిలాజిత్తు మైలతుత్థము ఇవి మూలికామిళితముచేసిగాని లేక మిళితముచేయకగాని యిచ్చిన నది 2 మాసములు హృదయమందుండిన అందుమీద పులుసు తక్రము లవణము పెరుగన్నము వీటిని ప్రతిదినము భక్షించుట దాడింబఫలములు మాదీఫలములు చింతపులుసు మామిడి గోముఖము నిమపండ్లు నేరేడుపండ్లు వీటిని నిత్యముభక్షించుటచే దారుణమగు వాపు తలదిరుగుట శరీరమువణుకుట యెక్కిళ్ళు హిధ్మ వోకిరింతలు జ్వరము శీతము తలనొప్పి దగ్గు శ్వాస కఫము శోషము తంద్రా ఆలస్యము మతిభ్రమ సర్వసంధులు వదిలినటులనుండుట దప్పి కంఠమునందు ద్రవములేకయుండుట హీనస్వరము అతిసారము మాంద్యాగ్ని విశేషశూల నేత్రములు వివర్ణముగనుండుట యిట్టిలక్షణములుగల పాషాణఘాత శోఫ పూర్వపాపమువలన జనించు. పూజ అభిషేకము దానము వీటినిచేసి అళర్కాదిమహాలేహ్యము వుమామాహేశ్వరరసము క్రవ్యాదిద్రావకము వీటిని 8 మాసములు 2 కాలములయందు సేవించిన పాషాణఘాత శోఫ నివర్తించు.

## వ్రణశోఫ నిదానము.

శ్లో॥ వ్రణందారుణశూలంచ వేదనాశీతలంజ్వరః । హిధ్మాహిక్కా
శిరోభారశ్శోథస్సర్వాంగశీతలమ్ । తంద్రాహ్యున్మీలనంచాపి
జడత్వంశ్వాసఉత్కటః । అనలోహృదిసన్తాపో హ్యన్నద్వేష
స్త్వరోచకః।నిద్రావశ్చాంగవైకల్యం పూర్వపాపానుసారతః।
వ్రణశోఫస్సముత్పన్నఃపీడయేన్నిత్యదుఃఖకృత్ ।పూజాభిషేక
దానానిద్వికాలంచాష్టమాసకం । వార్షాభూలేహ్యవిఖ్యాతం
కాశుకాదిరసాయనం । క్రవ్యాదిద్రావకంసేవ్యంలింపేత్తైలంచ
కౌశికం । వ్రణశోఫంహరేచ్ఛీఘ్రం జీవేద్వర్షశతంనరః ॥

తా॥ వ్రణము దారుణమగుశూల శీతలము జ్వరము హిధ్మ యెక్కిళ్ళు తలబరువు వాపు సర్వాంగశీతలము తంద్ర కన్నులు తెరుచుకొనియుండుట జడత్వము మిక్కిలి శ్వాస హృదయమందుమంట శరీరసన్తాపము అన్నద్వేషము అరుచి నోటియందు ద్రవములేకయుండుట శరీరము వికలముగనుండుట యిట్టిలక్షణములుగల వ్రణశోఫ పూర్వపాపవశమువలన జనించునని యెరుంగవలయు. ఇందుకు వర్షాభూలేహ్యము కాశుకాది రసాయనము క్రవ్యాదిద్రావకము వీటిని 8 మాసములు సేవించి కౌశికతైలమును లేపనముచేసి పూజ అభిషేకము దానము వీట్లనుజేసిన వ్రణశోఫ నివర్తించు.



## జ్వరశోఫ లక్షణము.

శ్లో॥ జ్వరఃపురాణశుష్కాంగం సర్వాంగంశిథిలంతథా । శోఫో
త్థఃశ్రుతిస్తథావాతం కుక్షిభారోజడత్వకం । ఆధ్మానంచాగ్ని
మాద్యంచ నిస్సత్వంమలబద్ధకం । శోషస్తంద్రాచహృత్తాపః
శోషఃకర్ణకపాలకే । దాహోమోహశ్శిరోభార స్స్వరో
హీనోవిరూపతా । పూర్వపాపానుసారాచ్చ జ్వరశోఫసము
ద్భవః।పూజాభిషేకదానంచ ద్వికాలంమాసపంచకం । లక్ష్మీ
నారాయణంలేహ్యంలక్ష్మీనారాయణంరజః । ఉమామాహే
శ్వరంచైవ మండూరాదిరసాయనమ్ । లేపఃకౌశుకతైలస్య
జ్వరశోఫంహరేత్తథా ॥

తా॥ పురాణజ్వరము అవయవములు శుష్కించుట సర్వాంగ శైథిల్యము శోఫ వీటిని గలుగంజేసి నొప్పులుగలుగుట కడుపు బరువుగనుండుట జడత్వము కడుపు వుబ్బుట అగ్నిమాంద్యము సత్తువలేకయుండుట మలబద్ధము శోష తంద్ర హృదయతాపము కపాలము కర్ణములు యివి శోషించుట దాహము మోహము తలభారము హీనస్వరము వైరూప్యము యిట్టిలక్షణములుగల జ్వరశోఫ పూర్వపాపానుసారముగ జనించునని యెరుంగవలయు. లక్ష్మీనారాయణలేహ్యము లక్ష్మీనారాయణచూర్ణము వుమామాహేశ్వరరసము మండూరాది రసాయనము యివి 5 మాసములు 2 కాలములయందు సేవించుచు కౌశుకతైలలేపనముచేసి పూజ అభిషేకము దానము వీటినిచేసిన జ్వరశోఫ నివర్తించు.

## ఖడ్గఘాతశోఫ నిదానము.

శ్లో॥ ఖడ్గఘాతేజ్జ్వరశ్శీతంసర్వాంగంశిథిలంతథా । దారుణంచతథా
శూల మాధ్మానంచాగ్నిమాంద్యకమ్ । అన్నద్వేషోహ్యజీర్ణ
త్వంశ్వాసఉత్కటవేదనా । హిక్కాహిధ్మాశథోద్గారః నిస్స
త్వంకంపితంశిరః । పూర్వపాపానుసారోయం ఖడ్గఘాతఖ్య

శోఫకః । పూజాభిషేకదానాని ద్వికాలంసప్తమాసకమ్ ।
ధూర్జటీలేహ్యవిఖ్యాతంవైష్ణవీరసపవచ।గంధర్వరససంయుక్తః
మండూరాదిరసాయనం । లేపఃకౌశుకతైలస్యఖడ్గఘాతసము
ద్భవం । నాశయేద్దారుణంశోఫం జీవేద్వర్షశతంనరః ॥

తా॥ ఖడ్గఘాతశోఫయందు జ్వరము శీతము సర్వాంగశైథిల్యము మిక్కిలి కడుపుబ్బుట అగ్నిమాంద్యము అన్నద్వేషము అజీర్ణము శ్వాస మిక్కిలివేదన యెక్కిళ్ళు హిధ్మ వోకిరింత నిస్సత్తువ తలవణుకు యిట్టిలక్షణములుగల ఖడ్గఘాతశోఫ పూర్వ కృతపాపమువలన జనించునని యెరుంగవలయు. ధూర్జటీలేహ్యము వైష్ణవీరసము గంధర్వరసము మండూరాదిరసాయనము యివి 8 మాసములు 2 కాలములయందు సేవించుచు కౌశికతైలమును లేపనముచేసి అభిషేకము పూజ దానము వీటినిజేసిన ఖడ్గఘాత శోఫ నివర్తించు.

## కామిలాశోఫ నిదానము.

శ్లో॥ కామిలాశోఫకేతాప ఆధ్మానంచాగ్నిమాంద్యకం । లోచనే
పీతవర్ణేచరక్తమూత్రంశిరోభ్రమః। దారుణశోఫఉత్పన్నేజడ
త్వంకుక్షిభారకః।వైరూప్యశీతలంశీతంమందాగ్నిర్మలబద్ధకం।
శూలసన్తాపనిస్సత్వమన్నద్వేషోహ్యరోచకః । పూర్వపాపాను
సారాచ్చ కామిలాశోభసంభవః । పూజాభిషేకదానాని
ద్వికాలంమాసపంచకం । వర్షాభూలేహ్యవిఖ్యాతంవీరవిక్రమ
సూతకం । వైష్ణవీరసవిఖ్యాతః క్రవ్యాదిద్రావకంతథా ।
దారుణంకామిలాశోఫం నాశయేన్నాత్రసంశయః ॥

తా॥ సన్తాపము కడుపుబ్బుట అగ్నిమాంద్యము కన్నులు పచ్చగనుండుట మూత్రము యెర్రగనుండుట తలదిరుగుట దారుణమగు శోఫ జడత్వము కడుపు బరువుగనుండుట శీతము జలుబు వైరూప్యము మందాగ్ని మలబద్ధము శూల సన్తాపము నిస్సత్తువ అన్నద్వేషము అరుచి యిట్టిలక్షణములుగల కామిలాశోఫ పూర్వకృతపాపము వలన జనించునని యెరుంగవలయు. వర్షాభూలేహ్యము వీరవిక్రమరసము వైష్ణవీరసము క్రవ్యాదిద్రావకము వీటిని 5 నెలలు 2 కాలములయందు సేవించి పూజాభిషేక దానములనుజేసిన కామిలాశోఫ నివర్తించు.



## సర్పదష్టశోఫ నిదానము.

శ్లో॥ సర్పదష్టాత్క్వచిత్కాలో గచ్ఛేత్యదిచమానవైః।తిలతైలం
రాజికాశ్చతిలపిష్టంతిలానిచ । కపిత్థచూతజంబీరం మత్స్య
వారాహమాషకం।భుక్తంనిత్యంమనుష్యాణాం దారుణశ్శోఫ
సంభవః । మందాగ్నిర్మలశోషశ్చ సశ్వాసోధృతివేదనా ।
జడత్వంసర్వసంధీనాం హిధ్మాశీతంచశీతలం । పూర్వపాపాను
సారాచ్చసర్పదష్టశ్చశోఫకః । పూజాభిషేకదానానిద్వికాలం
మాసపంచకం । వర్షాభూలేహ్యకంనామ లక్ష్మీనారాయణం
రజః । ధూర్జటీరసవిఖ్యాతః వైష్ణవీరసఉత్తమః । కౌశికీతైల
లేపాచ్చసర్పదష్టజశోఫజిత్ ॥

తా॥ సర్పదష్టమై కొంతకాలముగడచిన పిదప నూనె ఆవాలు నువ్వుపిండి నువ్వులు వెలగపండ్లు మామిడిపండ్లు నిమ్మపండ్లు మత్స్యములు పందిమాంసము మినుములు వీటిని భక్షించుటవలన దారుణమగువాపు అగ్నిమాంద్యము మలముశుష్కించుట శ్వాసతోయుక్తమగువేదన సర్వసంధులు జడముగనుండుట హిధ్మ శీతము జలుబు యిట్టి లక్షణములుగల సర్పదష్ట శోష పూర్వపాపవశమువలన జనించునని యెరుంగవలయు. వర్షాభూలేహ్యము లక్ష్మీనారాయణచూర్ణము ధూర్జటీరసము వైష్ణవీరసము వీటిని 5 మాసములు సేవించి కౌశుకతైలమును లేపనముజేసి పూజ అభిషేకము దానములు వీటినిజేసిన సర్పదష్టశోఫ నివర్తించు.

## గంధకశోఫ నిదానము.

శ్లో॥ శుద్ధిశూన్యంచాపిభస్మగంధకందోషసమ్భవం । హిధ్మాహిక్కా
శిరోభ్రంశ ఉద్గారోపమనంసదా । దారుణశ్శోఫఉత్పన్నే
గ్రహణీహ్యతిసారకః । జ్వరఃపిపాసాహృత్కృష్టా గళకంఠేచ
నిర్ద్రవః । శ్వాసోధృతిశ్చానలశ్చకరపాదంచశీతలమ్ । ప్రలాప
స్మృతిశూన్యత్వమసలోనేత్రయుగ్మతః। సర్వాంగంపీతవర్ణంచ
పూర్వపాపానుసారతః । పూజాభిషేకదానానిద్వికాలంచాష్ట
మాసకమ్ । ధూర్జటీలేహ్యనామాచరసంమండూరనామకం ।
క్రవ్యాదిద్రావకంనిత్యం సేవయేద్బుద్ధిమాన్నరః । గంధకస్య
చదోషోత్థశోఫంవైదారుణంహరేత్ ॥

తా॥ శుద్ధిచేయని గంధకదోషమువలన హిధ్మా ఎక్కిళ్ళు తలదిరుగుట వోక్కిరింత వమనము దారుణమగువాపు గ్రహణి అతిసారము జ్వరము విశేషదప్పి గళము కంఠము వీటియందు ద్రవములేకయుండుట విశేషశ్వాస శరీరముమంట కరపాదశీతలము కలవరించుట నిద్రలేకయుండుట కన్నులుమండుట సర్వావయవములు పచ్చగనుండుట యిట్టిలక్షణములుగల గంధకశోఫ పూర్వపాపవశమువలన జనించునని యెరుంగవలయు. ధూర్జటీలేహ్యము మండూరరసము క్రవ్యాదిద్రావకము వీటిని 8 మాసములు 2 కాలములయందు సేవించి పూజ అభిషేకము దానములు వీటినిజేసిన గంధకశోఫ మానును.

## శోఫలకు కిట్టాదికషాయము.

శ్లో॥ కిట్టామలకషాయేణ పాండుంశోఫంచకామిలాం ।
చించాకిట్టకషాయేణ శోఫపాండుగదంహరేత్ ॥

తా॥ పురాతనకిట్టము పుశిరికెవోలుపు వీటిని కషాయముబెట్టి అందు సింధూరమువైచి పుచ్చుకొనినను లేక చింతాకు కిట్టము వీటిని కషాయముకాచి పుచ్చుకొనినను పాండువ శోఫ కామిల యువినశించు.

## శోఫాంకుశ రసము.

శ్లో॥ తామ్రపత్రంత్రిభాగేన రసగంధేనలేపయేత్ । నింబద్రవేణ
సంయోజ్యసూర్యతాపేవినిక్షిపేత్। ఊర్ధ్వాధోగంధకందత్వా
పాచయేదతియత్నతః।మత్వాస్త్రిక్షీమర్దితంకృత్వా మృద్భాం
డేవాలుకేక్షిపేత్ । యామమాత్రంచపక్త్వైవం సాంగశీతల
ముద్ధరేత్ । గుంజామాత్రాంవటీంకృత్వా వ్యభయాగుడ
సంయుతాం। ఆర్ద్రికస్వరసేనాపిశోఫపాండువిభేదనం । శోఫాం
కుశరసోనామ్నాలోకానాంహితకారకః ॥

తా॥ శుద్ధిచేసిన తామ్రరేకులకు శుద్ధిజేసినరసము 3 భాగములు గంధకము 3 భాగములు వేపాకురసముతో బాగుగనూరి రేకులకు బాగుగ లేపనముజేసి యెండించి మూకుటియందు గంధకమునైచి నారేకులను దానిపైనునిచి దానిపై గంధకమునువైచి మూకుడుమూసి చీలజేసి యెండించి పచనజేసి మరల పొన్నగంటిరసమున మర్దించి పుంటలుజేసి గాజుకుప్పెయందునిచి వాలుకాయంత్రమున 1 ఝాము గాఢాగ్నిచే పచనజేసి సాంగశీతలమునదీసి మరల పొన్నగంటిరసముచే మర్దించి గుంజాప్రమాణము



మాత్రలుజేసి పూటకొకమాత్రచొప్పున కరక్కాయలచూర్ణము బెల్లమువీటితోగాని లేక అల్లపురసముతోగాని సేవించిన శోఫ పాండువులు యువిహరించు.

## శోఫముద్గర రసము.

శ్లో॥ రసంగంధంమృతంతామ్రం పథ్యావాలుకగుగ్గులు । సమమా
జ్యేనసంయుక్తం గుళికాఃకారయేత్తతః।ఏకైకాంసేవయేద్వై
ద్యశ్శోఫపాండ్వపనుత్తయే।శీతలేచజలందేయం తక్రంచామ్లం
వివర్జయేత్ ।శోఫముద్గరనామ్నాయం పూజ్యపాదేననిర్మితః ॥

తా॥ రసము గంధకము తామ్రభస్మము కరక్కాయలు కూతురుబుడమ గుగ్గిలము వీటినన్నియు సమభాగములుగ ఖల్వమునందువైచి నెయ్యిచేర్చి మర్దించి గుళికలుజేసి పూటకొకమాత్రచొప్పున చల్లనీళ్ళతో పుచ్చుకొనిన శోఫ పాండువులు నివర్తించు. ఇందుకు పులుసు మజ్జిగ వీటిని వర్జింపవలయు. (ఇది పూజ్యపాదునిచే జెప్పంబడిన శోఫ ముద్గర రసమనంబడు.)

## శోఫారిరసము.

శ్లో॥ స్వచ్ఛసూతంచగంధేన కృత్వాకజ్జలికాంశుభాం।తతశ్శుల్బంస
కాంతంచ రాజావర్తశ్చరౌప్యకం । అభ్రికంచశిలాతాళం
విషవ్యోషవరాజితాః । విషతిందుకబీజాగ్ని ప్రత్యేకంరస
సమ్మితం । సర్వమేకత్రసంయోజ్యచూర్ణయిత్వాతతఃపరం।
భృంగరాజరసందత్వా మర్దయేద్దివసద్వయం । శోషణంకార
యిత్వాచ దాతవ్యాచణకోపమా । రసశ్శోఫారినామాయం
ప్రోక్తంమందారభైరవే। స్థౌల్యంరోగమరోచకాగ్నిసదనం
శోఫంచపాండ్వామయం। ప్లీహంచగ్రహణీంచమూలకరుజాం
వాతంతథానాహకం । హిక్కాశ్వాసకఫానిలం క్రిమియకృ
చ్ఛూలంచజీర్ణజ్వరం । సర్వాన్వాతకఫామయాం శ్చహరతి
క్షిప్రంత్రిదోషామయాన్ ॥

తా॥ రసము గంధకము వీటిని శుద్ధిజేసి సమభాగములుగ ఖల్వమునందువైచి కజ్జలుజేసి నాకజ్జలియందు తామ్రభస్మము కాంతభస్మము రాజావర్తము యొక్క భస్మము రజితభస్మము అభ్రకభస్మము శుద్ధమగు మనశిల శుద్ధతాళకము శుద్ధవసనాభి శొంఠి పిప్పలి మిరియాలు గంటెనవేరు శుద్ధిజేసిన ముషిణివిత్తులు చిత్రమూలము వీటిని

చూర్ణించి ప్రత్యేకము రసమునకు సమముగజేర్చి గుంటగలగరరసముచే 2 దినములు మర్దించి శనగగింజలంత మాత్రలుజేసి యెండించి తేనె అనుపానముతో సేవించిన స్థూల జాడ్యములు అరుచి అగ్నిమాంద్యము శోఫ పాండువులు ప్లీహ గ్రహణి మూలము వాత రోగము కడుపుబ్బరము యెక్కిళ్లు శ్వాస కఫవాతము క్రిమిరోగము యకృత్ శూల జీర్ణజ్వరము సమస్తవాత కఫములచేబుట్టిన రోగములు త్రిదోషమువలన బుట్టిన రోగములు యివియన్నియు మిగుల శీఘ్రముగ నశించు.

### శోఫలకు రసభూపతి.

శ్లో॥ రసంగంధామృతంతుల్యం తీక్ష్ణమాదుంబరంసమం ।
హంసపాదిద్రవైః ఖల్వే మర్దితందివసత్రయం ।
కాచకుప్యాంనివేశ్యాథ లేపయేద్వస్త్రమృత్తికాం ।
వాలుకాయంత్రకేక్షిప్త్వా శనైర్మృద్వగ్నినాపచేత్ ।
ద్విషడ్యామంసముద్ధృత్య చూర్ణయేన్మాషమాత్రకం ।
ఆర్ద్రకస్యానుపానేన సర్వశోఫంనిహంతిచ ।
రసోహ్యగ్నికుమారాఖ్యో యోగోయంరసభూపతిః ॥

తా॥ రసముగంధకము వసనాభి పుక్కభస్మము తామ్రభస్మము యివి యన్నియు సమభాగములుగ గ్రహించి ఖల్వమునందువైచి హంసపాదిరసముచే 3 దినములు మర్దించి గాజుకుప్పెయందునిచి చీలజేసి వాలుకాయంత్రమున సూక్ష్మాగ్నిచే 12 ఝాములువండి సాంగశీతలమునదీసి చూర్ణించి మినపగింజ ప్రమాణము అల్లపు స్వరసమునసేవించిన సర్వశోఫలు నివర్తించు. (ఈరసము అగ్నికుమారమనియును రసభూపతియనియుని వచించెదరు.)

### శోఫలకు వజ్రమండూరము.

శ్లో॥ సూక్ష్మచూర్ణంతుమండూరం గోమూత్రేపాచయేద్దినం ।
వజ్రవల్లింసమాంశాంచ చించాత్వక్క్షారసంయుతాం ।
భక్షితంచాక్షమాత్రంతు హ్యసాధ్యశ్వయథుంజయేత్ ॥

తా॥ మండూరమును సూక్ష్మముగచూర్ణించి గోమూత్రమునందువైచి 1 దినము పచనజేసి సాంగశీతలమునదీసి మండూరమునకు సమము నల్లేరుబూడిదె చింత బెరడు బూడిదె వీటినన్నిటిని నేకముగకలిపి అక్షమాత్రము వటికలుజేసి సేవించిన మిక్కుటమగు శోఫలు నశించు.



### శోఫలకు త్రింత్రిణీమండూరము.

శ్లో॥ త్రింత్రిణీకణసంయుక్తం మండూరంయోజయేత్తతః
పీత్వాచహరతేశీఘ్రం శోఫపాండుక్షయాదికమ్ ॥

తా॥ చింతాకురసము $\frac{1}{2}$ శేరు పిప్పళ్ళు 2 వరహాలయెత్తు మండూరము 2 వరహాలయెత్తు వీటిని నేకముగకలిపి 1 మండలము సేవించిన శోఫ పాండు క్షయ పురాణ జ్వరము యివి యన్నియు నశించు.

### శోఫలకు పథ్యములు.

శ్లో॥ పురాణశాలీగోధూమ పటోలీతండులీయకం ।
ధాత్రీపృధ్వీకరఘురసీ ద్రాక్షాచందనదాడిమం ।
తక్రంమధుమధూకేచ శోఫానాంహితమావిదుః ॥

తా॥ పాతసంబాబియ్యము గోధుమలు పొట్లకాయలు చిర్రికూర పుశిరికాయలు గలిజేరు చేతరాశిఆకు ద్రాక్ష దాళింబపండ్లు శ్రీగంధము ఆవుమజ్జిగ యిప్పపువ్వులు తేనె యివి యన్నియు శోఫలకు పథ్యంబులని యెరుంగవలయు.

### శోఫలయందు అపథ్యములు.

శ్లో॥ దధినిష్పావకట్వమ్ల మత్స్యమద్యవిదాహినః ।
తిలాస్సూపశ్చమాషశ్చ శోఫానామహితంవిదుః ॥

తా॥ పెరుగు చిక్కుడుకాయలు అనుములు కారము పులుసు మత్స్యములు మద్యము విదాహకరమగు వస్తువులు నువ్వులు పప్పు వుద్దులు యివి యన్నియు శోఫలకు ఆపథ్యంబులని యెరుంగవలయు.

శ్రీరస్తు.

# వైద్యచింతామణి

## ఆంధ్రతాత్పర్యము.

## అతిసారప్రకరణము.

### అతిసార కర్మవిపాకము.

శ్లో॥ స్మార్తాగ్నింశమయేద్యస్తు సోతిసారయుతో భవేత్ ।
అగ్నిరస్మీత్యృచంజప్త్వా దశాంశంజుహుయాత్తిలాన్ ॥
సర్పిషాచాప్లుతాన్దద్యా ద్ధిరణ్యంబ్రాహ్మణాయవై ।
అగ్నిస్మీత్యృచనంచేమాం తారతమ్యేనవాజపేత్ ॥

తా॥ ఏ బ్రాహ్మణుడు స్మార్తాగ్నిని త్యాగముజేయునో అట్టివాడు అతిసారముగలవాడగును. అది నివృత్తించుటకై (అగ్నిరస్మి) యను ఋక్కును జపముచేసి యా ఋక్కుచేత దానికి దశాంశము ఆజ్యసహితతిలలను హోమముజేసి హిరణ్యదానము సద్బ్రాహ్మణునికి యివ్వవలయు. లేక యీ ఋక్కును రోగ తారతమ్యానుసారముగ జపముమాత్రమునైనను జేయవలయు.

శ్లో॥ అతిసారీసభవతి యస్త్రేతాగ్నివినాశకః । సువర్ణేనాథతామ్రేణ కుర్యాత్ప్రతికృతింబుధః । వహ్నేశ్శక్త్యనుసారేణ పలేనార్ధేనవాపునః । తథాజ్వాలాకులాంరక్తచందనేనవిలేపితాం । రక్తవస్త్రేణసంవీతాం మేషస్యోపరిసంస్థితాం । రక్తమాల్యైశ్చ సంఛన్నాం ముక్తాదామపరిష్కృతాం । కనకాచలవర్ణాభ్యాం ద్వాదశార్కనిభాంశుభామ్ । బ్రహ్మచర్యాన్వితేవిప్రే కనిష్టే చాగ్నిహోత్రిణి । అంగుళీయకవస్త్రాద్యైః భూషితేతాంనివేదయేత్ ॥ మంత్రేణానేన విధివ దగ్ని ప్రీత్యర్థమాదృతః ॥

తా॥ ఏ మనుజుడు శ్రౌతాగ్నిపరిత్యాగముజేయునో అట్టి మనుజుడు అతిసారరోగము గలవాడగు. అది నివర్తించుటకై శక్త్యనుసారము 1 పలము లేక ½ పల



ప్రమాణముగల బంగారుతోగాని లేక తామ్రముతోగాని జ్వాలాకులమైనదిగను రక్తచందనముచే లేపితముగను రక్తవస్త్రముచే గూడుకొనినదిగను మేషవాహనారూఢమైనదిగను రక్తమాల్యములు ముత్యాలహారములుగలదిగను మేరువుతో సమానకాంతిగలిగి ద్వాదశార్కసమానముగనుండు అగ్నిప్రతిమను చేయించి బ్రహ్మచర్యవ్రతములు గలిగి పూర్వవయస్సుగల అగ్నిహోత్రికి వస్త్రాలంకారపూర్వముగ దానం బొసంగవలయు.

### దాన మంత్రము.

శ్లో॥ త్రేతారూపోగ్నిరీడ్యస్త్వ మంతతశ్చాసివై నృణామ్ ।
త్వంవేత్థప్రాక్తనంపాప మతిసారంవినాశయ ।
ఏవంకృత్వానరస్సమ్య గతిసారంవ్యపోహతి ।
నీరుజస్సుఖీనిత్యం దీర్ఘమాయుశ్చవిందతి ॥

తా॥ ఓ అగ్ని! గార్హపత్యాహవనీయదక్షిణాగ్నిరూపముగను అంతమునందు మనుజులను భక్షించువాడవుగనుండు నీవు మనుష్యులయొక్క పూర్వజన్మమందు జేయబడిన పాపములను తెలిసినవాడవుగాన యీ అతిసారమును నివర్తించి రోగరహితుడై నిత్యసుఖియై 100 సంవత్సరములు జీవించు.

### మూడవ కర్మవిపాకము.

శ్లో॥ స్త్రీహంతాచాతిసారీస్యా దశ్వత్థాన్రోపయేద్దశ ।
దద్యాశ్చశర్కరాధేనుం భోజయేచ్ఛశతంద్విజాన్ ॥

తా॥ స్త్రీహత్యజేసినవాడు అతిసారరోగముగలవాడగు గాన నిది నివర్తించుటకై 10 రావిచెట్లులను తోపువేయించి శర్కరాధేను దానమునుజేసి 100 మంది బ్రాహ్మణులకు భోజనంబిడవలయు.

### అతిసార నిదానము.

శ్లో॥ అథజ్వరాతి సారశ్చ నిదానంచ ప్రవక్ష్యతే । గుర్వతి స్నిగ్ధ తీక్ష్ణోష్ణ ద్రవస్థూలాతిశీతలైః । విరుద్ధాద్యశనాజీర్ణై ర్విషమై శ్చాతిభోజనైః । స్నేహాద్యైరతియుక్తైశ్చ మిథ్యాయుక్తై ర్విషైర్భయైః । శోకదుష్టాంబు మద్యాతి పానైస్సాత్మ్యర్తు పర్యయైః । జలాభి రమణై ర్వేగ విఘాతైః కృమిదోషతః । నృణాంభవత్యతీసారో లక్షణంతస్యవక్ష్యతే ॥

తా॥ అతిజడము అతిస్నిగ్ధము అతితీక్ష్ణము అత్యుష్ణము ద్రవము అతిస్థూలము అతిశీతలము యిట్టి పదార్థములచేతను దేశకాలసంయోగవిరుద్ధములగు అన్నపానాదులు అజీర్ణపదార్థములు వీటి సేవనచేతను కాలాతిక్రమనభోజనము అతిభోజనము స్నేహాది పదార్థసేవ మిథ్యాప్రయుక్తవిషమభయశోకములు దుష్టోదకపానము మద్యపానము అతిపానము శరీరమునకు యిమడనిపదార్థసేవ ఋతువిరుద్ధపదార్థసేవ జలవిహారము లేక నిరోధము కృమిదోషము వీటిచే మనుజులకు అతిసారంబులు జనించునని యెరుంగవలయు.

అతిసార సంప్రాప్తి.

శ్లో॥ సంశామ్యాపాం ధాతురగ్నిం ప్రవృద్ధో వర్చోమిశ్రో వాయు
నాఽధఃప్రణున్నః । సరత్యతీవాతి సారంతమాహు ర్వ్యాధింధం
ఘోరం షడ్విధంతంవదన్తి । ఏకైకశ స్సర్వ శశ్చాపిదోషై
శ్శోకేనాన్యఃషష్ట ఆమేనచోక్తః । కేచిచ్చాహుర్నైకరూప
ప్రకార ఇత్యేవంతంకాశిరాజోహ్యవాదీత్ ॥

తా॥ శరీరమందలి ద్రవరూపధాతువు మిగుల వృద్ధిపొంది అగ్నిమాంద్యమును గలుగజేసి మలముతో మిశ్రమమై అపానవాయువుచే ప్రేరితమైన అపానమార్గము వలన మాటిమాటికి స్రవించుగాన దానిని అతిసారమనియెదరు. ఇట్టి ఘోరమగు అతిసారవ్యాధిని వాతాతిసారమనియు పిత్తాతిసారమనియు కఫాతిసారమనియు సన్నిపాతాతిసారమనియు శోకాతిసారమనియు ఆమాతిసారమనియు యిటుల 6 విధంబులుగనుండునని వచించెదరు. మరియు కొందరు యీ అతిసారము ద్వంద్వాతిసారముతో చేరి అనేకరూపములుగ చెప్పిరని కాశిరాజు వచించె.

అతిసార పూర్వరూపము.

శ్లో॥ హృన్నాభిపాయూదరకుక్షితోదగాత్రావసాదానిలసన్నిరోధాః।
విట్సంగఆధ్మానమథాపిపాకో భవిష్యత స్తస్యపురస్సరాణి ॥

తా॥ హృదయము బొడ్డు గుదము పొత్తికడుపు కడుపు పక్కలు వీటియందు శూల శరీరముకృశించుట వాతముయొక్క నిరోధము మలబద్ధము కడుపుపుబ్బుట అజీర్ణము ఇవి అతిసారమునకు పూర్వరూపములని యెరుంగవలయు.

వాతాతిసార లక్షణము.

శ్లో॥ అరుణంఫేనిలంరూక్ష మల్పమల్పంముహుర్ముహుః ।
శకృదామంసరుక్శబ్దం మారుతేనాతిసార్యతే ॥



తా॥ యెఱ్ఱగను నురుగుతోగూడియు వేడిగను మాటిమాటికి కొంచకొంచముగను నొప్పి శబ్దము వీటితోగూడి ఆమయుక్తముగ మలమువెడలిన వాతాతిసారమని యెరుంగవలయు.

పిత్తాతిసార లక్షణము.

శ్లో॥ పిత్తాత్పీతంనీలమాలోహితంవా తృష్ణామూర్ఛాదాహపాకో
పపన్నమ్ ॥

తా॥ పసుపువర్ణముగను నల్లగను కొంచెము యెరుపుగను మలము వెడలుట దప్పి మూర్ఛ సర్వాంగతాపము గుదస్థానమందుపాకము ఇట్టి లక్షణములుగలది పిత్తాతిసారమని తెలియవలయు.

శ్లో॥ సారుణోష్ణంద్రవంఫేనం పీతవర్ణమలంసకృత్ ।
సకృదామంచసన్తాపం హృచ్ఛూలందాహఉత్కటః ।
స్వేదోమూర్ఛాభ్రమ స్తృష్ణా పిత్తాతీసారలక్షణమ్ ॥

తా॥ మలము యెఱ్ఱనై వుష్ణముగను నురుగుగట్టియు ద్రవముగను వకసమయమున పచ్చగను మలముపడుట మరివకసమయమున ఆమముపడుట సన్తాపము హృదయశూల విశేషదాహము చమట మూర్ఛ భ్రమ దప్పి యిట్టిలక్షణములుగలది పిత్తాతిసారమని యెరుంగవలయు.

కఫాతిసార లక్షణము.

శ్లో॥ శుక్లంసాంద్రంస కఫంశ్లేష్మయుక్తం విస్రంశీతం హృష్టరోమా
మనుష్యః ॥

తా॥ తెల్లగను ఘట్టిగను కఫమిశ్రముగను ఆమగంధముగను చల్లగను మలము స్రవించుట గగుర్పొడుచుట యిట్టిలక్షణములుగలది శ్లేష్మాతిసారమని తెలియవలయు.

శ్లో॥ ఆమంఫేనంమలం శ్వేతం కాసశ్శ్వాస స్స్వరోచకం
కించిన్మాత్రంకుక్షిశూలం శ్లేష్మాతీసారలక్షణమ్ ॥

తా॥ బంకగను నురుగుగను తెల్లగను మలముపడుట దగ్గు ఉబ్బసము అరుచి కొంచము కుక్షిశూల ఇట్టి లక్షణములుగలది శ్లేష్మాతిసారమని యెరుంగవలయు.

జ్వరాతీసార లక్షణము.

శ్లో॥ జ్వరసన్తాపహృచ్ఛూల మరోచకవిరేచనం ।
ఆమంవాశోణితంవాపి జ్వరాతీసారలక్షణమ్ ॥

తా॥ జ్వరము సన్తాపము హృదయశూల అరుచి విరేచనము ఆమముగాని రక్తముగాని స్రవించుట యిట్టిలక్షణములుగలది జ్వరాతిసారమని యెఱుంగవలయు.

## సన్నిపాతాతిసారము.

శ్లో॥ వారాహస్నేహమాంసాంబు సదృశంసర్వరూపిణమ్ ।
కృచ్ఛ్రసాధ్యమతీసారం విద్యాద్దోషత్రయోద్భవమ్ ॥

తా॥ పందిచమురు మాంసముకడిగిననీరు వీటివలెను నానారూపములుగ మలము వెడలుట యిట్టి లక్షణములుగలది సన్నిపాతాతిసారమని యెఱుంగవలయు. ఇదియు (కష్టసాధ్యము.)

## దోషాతీసార లక్షణము.

శ్లో॥ అంతర్దాహోబహిశ్శీతం కరపాదంచశీతలం ।
ప్రలాపచ్ఛర్దిహిక్కాశ్చ కాసశ్వాసోవిరేచనం ।
కంపవిభ్రమహృల్లాసా బృహణంజాగరోమదః ।
ఆమంరక్తంచహృచ్ఛూలం దోషాతీసారలక్షణం ॥

తా॥ అంతర్దాహము బహిశ్శీతము కరపాదశీతలము కలవరించుట వమనము యెక్కిళ్ళు దగ్గు శ్వాస విరేచనము వణుకు విభ్రమము శరీరము మినమినలాడుట వాపు గలుగుట నిద్రలేకయుండుట చమటబట్టుట ఆమము రక్తము యివి వెడలుట హృదయశూల యిట్టి లక్షణములుగలది దోషాతిసారమని యెఱుంగవలయు.

## శోకాతీసార లక్షణము.

శ్లో॥ తైస్తైర్భావైశ్శోచతోల్పాశనస్య బాష్పోష్మావై వహ్నిమావిశ్యజన్తోః । కోష్ఠంగత్వాక్షోభయేత్తస్యరక్తం తచ్చాధస్తాత్కాకణంతీప్రకాశం । నిర్గచ్ఛేద్వైవిడ్విమిశ్రంహ్యవిడ్వా నిర్గంధవాగంధవద్వాతిసారః ॥ శోకోత్పన్నోదుశ్చికిత్స్యోతిమాత్రం రోగోవైద్యైఃకష్టఏషప్రదిష్టః ॥

తా॥ ధన బంధు పుత్ర నాశాదులవలన గలిగిన శోకముచే అన్నముతగ్గుట యేడ్చుట వీటిచే వుష్ణముగలిగి కోష్ఠమును ప్రవేశించి అగ్నిమాంద్యమును గలుగజేసి రక్తమును క్షోభింపజేయు. అట్టిరక్తము గురిగింజకాంతితో సమానమై గుదమార్గమున మలమిశ్రితముగగాని మలరహితముగగాని దుర్గంధముగగాని దుర్గంధరహితముగగాని వెడలునది శోకాతిసారమనంబడు.



## ఆమాతిసార లక్షణము.

శ్లో॥ అన్నాజీర్ణాత్ప్రద్రుతాఃక్షోభయంతః కోష్ఠం దోషాధాతుసంఘాన్మలాంశ్చ । నానావర్ణంనైకశస్సారయంత శూలోపేతం షష్ఠమేనంవదన్తి ॥

తా॥ అన్నము జీర్ణించనందువలన వాతాదిదోషములు ప్రకోపించి కోష్ఠమును ప్రవేశించి రసాది సప్తధాతువులను పురీషాదిమలములను క్షోభింపజేసి మలమును నానావర్ణములుగను శూలయుక్తముగను పలుమారు వెడలింపంజేయునది ఆమాతిసారమని యెఱుంగవలయు.

## ఆమపక్వాతిసార లక్షణము.

శ్లో॥ సంసృష్టమేభిర్దోషైస్తు న్యస్తమప్స్వవసీదతి ।
పురీషంభృశదుర్గంధి పిచ్ఛిలంచామసంజ్ఞికం ।
ఏతాన్యేవంతులింగాని విపరీతానియస్యవై ।
లాఘవంచవిశేషేణ తస్యపక్వంవినిర్దిశేత్ ॥

తా॥ పూర్వోక్తదోషములచే మిశ్రమమగు మలము వుదకమందువైచిన మునిగినను మిక్కిలి దుర్గంధముగనుండినను మినమినలాడుచుండినను అతిసారమనియెదరు. ఇట్టి లక్షణములులేక వుదకమునందు తేలిన ఆమపక్వాతిసారమనంబడు.

## అసాధ్య లక్షణము.

శ్లో॥ పక్వజాంబవసంకాశం యకృత్పిండనిభంతను ।
ఘృతతైలవసామజ్జా వేసవారపయోదధీ ।
మాంసధావనతోయాభం కృష్ణంనీలారుణప్రభమ్ ।
మేచకంకర్బురంస్నిగ్ధం చంద్రికోపగతంఘనం ।
కుణపంమస్తులింగాభం దుర్గంధంకుధితంబహు ।
తృష్ణాదాహారుచిశ్వాస హిక్కాపార్శ్వాస్థిశూలినం ।
సంమూర్ఛారతిసంమోహ యుక్తంపక్వవలీగుదం ।
ప్రలాపయుక్తంచభిషగ్వర్జయేదతిసారిణమ్ ॥

తా॥ పండిన నేరేడుపండువలెను కుడిప్రక్కనుండు నల్లమాంసమువలెను సూక్ష్మముగను నెయ్యి నూనె మాంసమునందుండు మెదడు మజ్జా సంబారు పాలు

పెరుగు మాంసముకడిగిననీరు పీటివలెను నల్లగను నలుపు యెరుపు కలిసియు మిక్కిలి నల్లగను చిత్రవర్ణముగను నునుపుగను నెమలిరెక్కవలెను దట్టముగను పీనుగవలె దుర్గంధముగను పెరుగుమీదితేటవలెను కుడితివలెను మలము వెడలుట దప్పి తాపము అరుచి వుబ్బసము యెక్కిళ్ళు పక్కయెముకలయందునొప్పి మోహము మూర్ఛ గుదము పక్వమై మడతలుబడుట వదరుట యిట్టి లక్షణములుగల అతిసారము అసాధ్యమని యెరుంగవలయు.

అన్యచ్చ.

శ్లో॥ అసంవృతగుదంక్షీణం దురాధ్మానముపద్రుతం ।
గుదేపక్వేగతోష్మాణమతిసారిణముత్సృజేత్ ॥

తా॥ గుదము మూతబడకయుండుట మిక్కిలి క్షీణించుట మిక్కిలి కడుపు వుబ్బుట వాపుమొదలగు వుపద్రవములుగలుగుట గుదము పక్వమై మాంసతుల్యముగ నుండుట వుష్ణమునశించుట అగ్నిమాంద్యముగలుగుట యిట్టి లక్షణములుగల అతిసార రోగిని వైద్యుడుత్యజించవలయు.

అతిసారోపద్రవములు.

శ్లో॥ శోథంశూలంజ్వరంతృష్ణాం శ్వాసంకాసమరోచకం ।
ఛర్దింమూర్ఛాంచహిక్కాంచ దృష్ట్వాతీసారిణంత్యజేత్ ॥

తా॥ వాపు శూల జ్వరము దప్పి శ్వాస దగ్గు అన్నద్వేషము వాంతి మూర్ఛ యెక్కిళ్లు యిట్టిలక్షణములుగల అతిసారరోగికి వైద్యుడు చికిత్సంజేయంజనదు.

శ్లో॥ శ్వాసశూలపిపాసార్తంక్షీణంజ్వరనిపీడితం ।
విశేషేణనరంవృద్ధమతిసారోవినాశయేత్ ॥

తా॥ శ్వాస శూల దప్పి యివిగలవాడు మిక్కిలి కృశించినవాడు మిక్కిలి జ్వరముచే పీడితుడు మిక్కిలి వృద్ధుడు వీర్లను అతిసారము జంపునని యెరుంగవలయు.

రక్తాతిసార నిదానము.

శ్లో॥ పిత్తకృంతియదాత్యర్థంద్రవ్యాణ్యశ్నాతిపైత్తికే।
తదోపజాయతేభీక్ష్ణంరక్తాతీసారఉల్బణః ॥

తా॥ మనుజుడు పైత్యోల్బణకాలమునందు పిత్తకరములగు పదార్థములను మిగుల భక్షించిన అప్పుడు అతిభయంకరమగు రక్తాతిసారము జనించు.



ద్వంద్వాతిసార నిదానము.

శ్లో॥ ద్విదోషలక్షణైర్విద్యాదతిసారంద్విదోషజం ।
తేషాంచికిత్సాప్రోక్తైవవిశిష్టాచనిగద్యతే ॥

తా॥ దోషద్వయలక్షణములతో యుక్తమగు అతిసారము ద్వంద్వాతిసారమనంబడు వాతాదిదోషజన్య అతిసారంబులకు చికిత్సపూర్వము జెప్పంబడియున్నది. ద్వంద్వాతిసారములకు చికిత్స జెప్పుచున్నారము.

వాతకఫాతిసార నిదానము.

శ్లో॥ రసైస్స్వాదుకటుప్రాయై రుభౌవాతకఫౌనృణాం । కురుతస్తా వతీసారం క్రౌద్రావహ్నింనిహత్యచ । ద్రవంసఫేనంచమలం తత్వతోహ్యామగంధికం । సశబ్దంవేదనావచ్ఛ తత్రసంపరిపచ్యతే । నిత్యంగుడగుడావచ్ఛ తంద్రామూర్ఛాభ్రమ క్లమైః । ప్రసక్తంసక్తికట్యూరు జాన్వస్థిశూలినః ॥

తా॥ తీపు కారముగల ద్రవ్యముల అధికముగ భుజించుటచే వాత కఫములు ప్రకోపించి అగ్నిమాంద్యమును గలుగంజేసి వాతకఫాతిసారమును గలుగంజేయు. ఈ యతిసారమునందు ద్రవముగను నురుగుతోగూడియు దుర్గంధముగను శబ్దము నొప్పి యివిగలదిగను గుదమునందు గుడగుడయనెడి ధ్వనితో గూడినదిగను మలము వెడలుట తందగలుగుట మూర్ఛ భ్రమ శ్రమ యివిగలుగుట గజ్జలు కటిప్రదేశము తొడలు మోకాళ్ళు వెన్నుయెముక వీటియందు శూల యిట్టిలక్షణములుగలది వాతకఫాతిసారమని యెరుంగవలయు.

భస్త్రాతిసార నిదానము.

శ్లో॥ కోష్ఠాగ్నిశ్శీతపవనేపచ్యతే వారితృషార్తః సమయేనపిబతి జన్తుః । శైథిల్యస్నిగ్ధసదృశంద్రవమామయుక్తంభస్త్రాతి సారకగదఃఖలుపదిష్టః ॥

తా॥ దప్పిగొనిన పురుషుడు సమయమునందుదకపానము జేయనియెడల కోష్ఠాగ్నిశీతవాయువుతోగూడి ఆహారాదులను జీర్ణింపజేయక శైథిల్యముగను జిడ్డుగను ద్రవముముగను బంకగను మలమును వెడలింపంజేయునదియు భస్త్రాతిసారమనంబడు.

## ప్రవాహికాసంప్రాప్తి,

శ్లో॥ వాయుఃప్రవృద్ధోనిచితంబలాసం నుదత్యధస్తాదహితాశనస్య।
ప్రవాహతోల్పంబహుశోమలాక్తం ప్రవాహికాంతాం ప్రవ
దంతితద్జ్ఞాః ॥

తా॥ అపథ్య పదార్థములను భక్షించు పురుషుని శరీరమునందు వాయువు కుపితమై సంచితమగు కఫమును అల్పముగగాని లేక అధికముగగాని మలమిశ్రితముగ అపానద్వారా ప్రవాహరూపముగ బైటికివెడలింపంజేయు. దానిని వైద్యులు ప్రవాహికయని జెప్పుదురు.

## ప్రవాహికాయాం వాతాదిభేదములు.

శ్లో॥ ప్రవాహికావాతకృతాసశూలాపిత్తాత్సదాహాసకఫోకఫాచ్చ।
సశోణితాశోణితసంభవాచతాస్స్నేహరూక్షప్రభవామతాస్తు ॥

తా॥ వాతజన్య ప్రవాహికశూలయుక్తముగను పిత్తజన్య ప్రవాహిక దాహయుక్తముగను కఫజన్యప్రవాహిక కఫయుక్తముగను రక్తసంభవ ప్రావహిక రక్తయుక్తముగనునుండు యీ సర్వప్రవాహికలు తరుచుగ స్నేహము రూక్షము యీ పదార్థసేవనవలన కలుగుచున్నవి.

## ప్రవాహిక లక్షణము.

శ్లో॥ తాసామతీసారవదాదిశేచ్చలింగంక్రమంచామవిపక్వతాంచ ॥

తా॥ ఆప్రవాహికముల సర్వలక్షణములు చికిత్సాక్రమము ఆమవిపాకము మొదలగునవి అతిసారమువలెనని యెరుంగవలయు.

## అతిసారనివృత్తి లక్షణము.

శ్లో॥ యస్యోచ్చారంవినామూత్రంసమ్యగ్వాయుశ్చగచ్ఛతి।
దీప్తాగ్నిర్లఘుకోష్ఠస్యాత్ ద్గతస్తస్యోదరామయః ॥

తా॥ ఎవనికి మలరహితముగ మూత్రమువెడలునో అపానవాయువు చక్కగ వెడలునో జఠరాగ్నిదీప్తిగలుగునో కోష్ఠము చులకనగనుండునో అట్టిపురుషునికి ఆమాతిసారము నివర్తించినదని యెరుంగవలయు.



## అతిసారమునకు కుటజాష్టక కషాయము.

శ్లో॥ కుటజబాలవిషాఘనధాతకీ కుసుమదాడిమలోధ్రిమధోవృకీ।
క్వథనమేభిరిదంమధువాయుతంవిమలమోచరసేనసమాహితం
పీయమానంమహాతీవ్రమతిసారంసదాహకం । రక్తశూలామ
రోగంచనిహన్తికుటజాష్టకం ॥

తా॥ కొడిశపాల అతివస తుంగముస్తలు ఆరెపువ్వు దాడిమబెరడు లొద్దుగ అగలుశొంఠి వీటిని సమముగ కషాయముబెట్టి యీకషాయమునందు తేనె బూరుగ పట్టరసముచేర్చి యిచ్చిన దాహము రక్తశూల ఆమరోగము వీటితో యుక్తమగు అతితీవ్రమగు అతిసారము యివి నివర్తించు,

## వాతాతిసారమునకు పూతకాది కషాయము.

శ్లో॥ పూతికంమాగధీశుంఠీ బలాధాన్యంహరీతకీ।
పక్త్వాంబునాపిబేత్సాయం వాతాతీసారశాంతయే ॥

తా॥ కానుగవేరు పిప్పలి శొంఠి చిట్టాముట్టి ధనియాలు కరక్కాయవలుపు వీటిని కషాయముబెట్టి సాయంకాలమునందు పుచ్చుకొనిన వాతాతిసారము నివర్తించు.

## పథ్యాది కషాయము.

శ్లో॥ పథ్యాదారువచాశుంఠీ ముస్తాచాతివిషామృతా।
క్వాథపషాంహరేత్పీతో వాతాతీసారముల్బణం ॥

తా॥ కరక్కాయవలుపు దేవదారు వస శొంఠి తుంగముస్తలు అతివస తిప్పతీగె వీటిని కషాయముబెట్టి పుచ్చుకొనిన వాతాతిసారము నివర్తించు.

## సువర్చలాది కషాయము.

శ్లో॥ సువర్చలంవచాహింగు హైమజ్యోతిర్విషాసమం।
వాతాతీసారహృత్ప్రోక్తం సకటుత్రయమంభసా ॥

తా॥ సౌవర్చలవణము వస యింగువ నేలవేము చిత్రమూలము అతివస శొంఠి పిప్పలి మిరియాలు వీటినన్నిటిని కషాయముబెట్టియిచ్చిన వాతాతిసారము మానును.

## పిత్తాతీసారమునకు శుంఠ్యాదికషాయము.

శ్లో॥ శుంఠీసువర్చలాహింగు రభయేంద్రయవామతాః ।
పిత్తాతీసారహృత్క్వాథో నిపీతో మధునాసహ ॥

తా॥ శొంఠి సౌవర్చలవణము యింగువ కరక్కాయ వలుపు కొడిశపాల యివి సమముగ కషాయము కాచి తేనెచేర్చి పుచ్చుకొనిన పిత్తాతిసారము మానును.

## మధుయష్ట్యాది కషాయము.

శ్లో॥ మధుయష్టీప్సితాలోధ్రి ముత్పలంసమభాగతః ।
మధుక్షీరయుతంపీతం రక్తపిత్తాతిసారజిత్ ॥

తా॥ యష్టిమధుకము లొద్దుగ నల్లకలువదుంప వీటిని సమభాగములుగ కషాయముబెట్టి తేనె పాలు వీటినిచేర్చి పుచ్చుకొనిన రక్తపిత్తాతిసారము నివర్తించును.

## కట్ఫలాది కషాయము.

శ్లో॥ కట్ఫలాతివిషాంభోద వత్సకంనాగరాన్వితం ।
శృతంపిత్తాతిసారఘ్నం దాతవ్యంమధుసంయుతం ॥

తా॥ కాయఫలము అతివస తుంగముస్తలు కొడిశపాల శొంఠి వీటిని సమముగ కషాయముబెట్టి పుచ్చుకొనిన పిత్తాతిసారము నివర్తించు.

## బిల్వాది కషాయము.

శ్లో॥ బిల్వశక్రయవాంభోవ వాలుకాతివిషాకృతః ।
కషాయోహంత్యతీసారం సామంపిత్తసముద్భవం ॥

తా॥ బిల్వఫలము కొడిశపాల తుంగముస్తలు కురువేరు అతివస వీటిని సమముగ కషాయముబెట్టి పుచ్చుకొనిన పిత్తాతిసారము నివర్తించు.

## శ్లేష్మాతిసారమునకు పథ్యాదికషాయము.

శ్లో॥ పథ్యాగ్నికటుకాపాఠా వచాముస్తకవత్సకైః ।
సనాగరైర్జయోత్క్వాథః కల్కోవా శ్లేష్మికాంస్రుతిం ॥

తా॥ కరక్కాయ చిత్రమూలము కటుకరోహిని విషబొద్దివేరు వస తుంగముస్తలు కొడిశపాల శొంఠి వీటిని సమభాగములుగ కషాయముబెట్టిగాని లేక కల్కముచేగాని యిచ్చిన శ్లేష్మాతిసారము మానును.



## కృమిశత్ర్వాది కషాయము.

శ్లో॥ కృమిశత్రువచాబిల్వ పేశీధాన్యకకట్ఫలం ।
ఏషాంక్వాథంభిషగ్దద్యా దతీసారేబలాసజే ॥

తా॥ వాయువిడంగములు వస బిల్వపండుబెరడు ధనియాలు కాయఫలము వీటిని సమముగ కషాయముకాచి పుచ్చుకొనిన శ్లేష్మాతిసారము నివర్తించు.

## గోకంటకాది కషాయము.

శ్లో॥ గోకంటకంగుహావ్యాఘ్రీ కషాయంసుశ్రితంపిబేత్ ।
ఆమశ్లేష్మాతిసారఘ్నం దీపనంపాచనంపరం ॥

తా॥ పల్లేరువేళ్ళు కోలపొన్న వాకుడువేళ్ళు వీటిని కషాయముబెట్టి పుచ్చుకొనిన ఆమయుక్తశ్లేష్మాతిసారము మానును.

## చవ్యాది కషాయము.

శ్లో॥ చవ్యంచాతివిషాకుష్ఠం బాలబిల్వంసనాగరం ।
వత్సకత్వక్ఫలంపథ్యా ఛర్దిశ్లేష్మాతిసారనుత్ ॥

తా॥ చవ్యము అతివస చంగల్వకోష్టు బిల్వకాయ శొంఠి కొడిశపట్ట కొడిశవిత్తులు కరక్కాయ వీటిని సమముగ కషాయముబెట్టియిచ్చిన వాంతితోగూడిన శ్లేష్మాతిసారము మానును.

## సమంగాది కషాయము.

శ్లో॥ సమంగాతివిషాముస్తా విశ్వహ్రీబేరధాతకీ ।
కుటజత్వక్ఫలంబిల్వం క్వాథస్సర్వాతిసారనుత్ ॥

తా॥ చిన్నముత్తవపులగ అతివస తుంగముస్తలు శొంఠి కురువేరు ఆరెపువ్వు కొడిశపట్ట వీటివిత్తులు బిల్వఫలము వీటిని కషాయముబెట్టియిచ్చిన సర్వాతిసారములు మానును.

## పంచమూలాది కషాయము.

శ్లో॥ పంచమూలీబలాబిల్వ గుడూచీముస్తనాగరైః ।
పాఠాభూనింబబహిర్ష్ఠకుటజత్వక్ఫలైశ్శృతం ।
సర్వజంహంత్యతీసారం జ్వరంచాపితథావమిమ్ ।
సశూలోపద్రవంశ్వాసం కాసంవాపిసుదుస్తరం ॥

తా॥ పంచమూలములు ముత్తవపులగ బిల్వఫలము తిప్పతీగ తుంగముస్తలు శొంఠి విషబొద్ది నేలవేము కురువేరు కొడిశపాలపట్ట కొడిశపాలవిత్తులు వీటిని కషాయముబెట్టి పుచ్చుకొనిన జ్వరము వాంతి శూల శ్వాస కాస వీటితోయుక్తమగు అతిసారము మానును.

## ఆమాద్యతిసారములకు చిత్రకాదికషాయము.

శ్లో॥ చిత్రకంపిప్పలీమూలం వచాకటుకరోహిణీ।
పాఠావత్సకబీజాని హరీతక్యోమహౌషధం।
ఏతదామసముత్థాన మతిసారంసవేదనం।
కఫాత్మకంసపిత్తంచ సవాతంహన్తివైధృవం॥

తా॥ చిత్రమూలము పిప్పలిమూలము వస కటుకరోహిణి అగళుశొంఠి కొడిశపాలవిత్తులు కరక్కాయ శొంఠి వీటిని సమభాగములుగ కషాయముబెట్టి పుచ్చుకొనిన ఆమమువలనజనించి మిగులవేదనతోగూడుకొనిన అతిసారము కఫాతిసారము పిత్తాతిసారము వాతాతిసారము వీటినన్నిటిని నివర్తింపంజేయు.

## శ్లేష్మాతిసారమునకు పూతికాదికల్కము.

శ్లో॥ పూతికవ్యోషబిల్వాగ్ని పాఠాదాడిమహింగుభిః।
యోజయేత్సుకృతైఃపేషైః శ్లేష్మాతీసారపీడితం॥

తా॥ కానుగ శొంఠి పిప్పలి మిరియాలు బిల్వవేరు చిత్రమూలము విషబొద్ది దాడిమబెరడు యింగువ వీటిని సమముగజేర్చి కల్కముచేసి పుచ్చుకొనిన శ్లేష్మాతిసారము మానును.

## అంకోల కల్కము.

శ్లో॥ అంకోలమూలకల్కస్తం డులపయసాసమాక్షికఃపీతః।
సేతురివవారివేగం ఝడితినిరుంధ్యాదతీసారం॥

తా॥ అంకోలవేళ్ళకల్కమునందు బియ్యపుకడుగు తేనెచేర్చి పుచ్చుకొనిన "జలప్రవాహమును కట్ట అడ్డగించునటుల" నీయతిసారమును నిరోధించు.

## శతావరీ కల్కము.

శ్లో॥ పీత్వాశతావరీకల్కం పయసాక్షీరభుగ్జయేత్।
రక్తాతిసారంపీత్వావా తథాసిద్ధంఘృతంనరః॥



తా॥ పిల్లపీచరవేళ్ళకల్కమునందు పాలుచేర్చి పుచ్చుకొనిన క్షీరాన్నమును భుజించిన రక్తాతిసారము మానును. లేక నెయ్యిచేర్చి సేవించినను నివర్తించు.

## రక్తాతిసారమునకు తిలాదికల్కము.

శ్లో॥ కల్కస్తిలానాంకృష్ణానాం శర్కరాభ్యశ్చభాగితః।
అజాయాఃపయసాపీతః సద్యోరక్తంనియచ్ఛతి॥

తా॥ నల్లనువ్వులు 1 భాగమువైచి కల్కముజేసి చక్కెర 2 భాగములు మేక పాలు 4 భాగములుచేర్చి సేవించిన రక్తాతిసారము మానును.

## ఆమాతిసారమునకు పాఠాదికషాయము.

శ్లో॥ పాఠేంద్రయవభూనింబ ముస్తాపర్పటకైశ్శృతః।
జయత్యామమతీసారం జ్వరంచసమహౌషధమ్॥

తా॥ విషబొద్దివేరు కొడిశపాల నేలవేము తుంగముస్తలు పర్పాటకము శొంఠి వీటిని సమముగ కషాయముబెట్టియిచ్చిన ఆమాతిసారము మానును.

## కళింగాద కషాయము.

శ్లో॥ కలింగాతివిషాశుంఠీ కిరాతాంబుయవాస్సమం।
జ్వరాతిసారసంతాపం నాశయేదవికల్పతః॥

తా॥ కొడిశపాల అతివస శొంఠి నేలవేము కురువేరు దూలగొండి వీటిని కషాయముబెట్టియిచ్చిన జ్వరాతిసారము మానును.

## గుడూచ్యాది కషాయము.

శ్లో॥ గుడూచ్యతివిషాధాన్య శుంఠీబిల్వాబ్దవాలుకైః।
పాఠాకుటజభూనింబ చందనోశీరపర్పటైః।
పిబేత్కషాయంసక్షౌద్రం జ్వరాతీసారశాంతయే॥
హృల్లాసారోచకచ్ఛర్ది పిపాసాదాహనాశకం॥

తా॥ తిప్పతీగ అతివస ధనియాలు శొంఠి బిల్వవేరు తుంగముస్తలు కురువేరు విషబొద్ది కొడిశపాల నేలవేము చందనము వట్టివేరు పర్పాటకము వీటిని సమముగ కషాయముబెట్టి తేనెచేర్చియిచ్చిన జ్వరాతిసారము హృల్లాసము అరుచి వాన్తి దప్పి తాపము వీటిని నివర్తింపంజేయు.

## ఉశీరాది కషాయము.

శ్లో॥ ఉశీరంవాలుకంముస్తం ధాన్యకంబిల్వమేవచ ।
సమంగాధాతకీలోధ్రం విశ్వందీపనపాచనం ।
హంత్యరోచకపిచ్ఛామం విబంధమతివేదనం ।
సశోణితమతీసారం సజ్వరంవాథవిజ్వరమ్ ॥

తా॥ వట్టివేరు కురువేరు తుంగముస్తలు ధనియాలు బిల్వవేరు మంజిష్ఠ ఆరెపువ్వు లొద్దుగవేరు శొంఠి వీటిని సమముగ కషాయముబెట్టియిచ్చిన ఆమము అతివేదనతోగూడిన మలబద్ధము జ్వరముతోగూడియు లేక గూడకయు యున్నరక్తాతిసారము యివి మానును.

## పిత్తశ్లేష్మాతిసారమునకు ముస్తాదికషాయము.

శ్లో॥ ముస్తాసాతివిషామూర్వా వచాచకుటజస్సమాః ।
ఏషాంకషాయస్సక్షౌద్రః పిత్తశ్లేష్మాతిసారహృత్ ॥

తా॥ తుంగముస్తలు అతివస చాగ వస కొడిశపాల వీటిని సమముగ కషాయముబెట్టి తేనెచేర్చి పుచ్చుకొనిన పిత్తశ్లేష్మాతిసారము మానును.

## శ్లేష్మపిత్తరక్తాతిసారమునకు సమంగాదికషాయము.

శ్లో॥ సమంగాధాతుకీబిల్వ మామ్రాస్థ్యంభోజకేసరం ।
బిల్వంమోచరసంలోధ్రం కుటజస్యఫలత్వచా ।
పిబేత్తండులతోయేన కషాయంకల్కమేవచ ।
శ్లేష్మపిత్తాతిసారఘ్నం రక్తంవాథనియచ్ఛతి ॥

తా॥ చిట్టాముట్టివేరు ఆరెపువ్వు బిల్వఫలము మామిడివిత్తులోని పప్పు తామరకింజల్కములు బిల్వఫలము బూరుగబంక లొద్దుగ కొడిశపాలపట్ట కొడిశపాలవిత్తులు వీటిని కషాయముబెట్టిగాని లేక కల్కముచేసిగాని బియ్యపుకడుగుచేర్చిగాని పుచ్చుకొనిన శ్లేష్మపిత్తాతిసారము రక్తపిత్తాతిసారము యివి మానును.

## వాతశ్లేష్మాతిసారమునకు చిత్రకాదికషాయము.

శ్లో॥ చిత్రకాతివిషాముస్తం బలాబిల్వంసనాగరం ।
వత్సకత్వక్ఫలంపథ్యా వాతశ్లేష్మాతిసారనుత్ ॥



తా॥ చిత్రమూలము అతివస తుంగముస్తలు చిట్టాముట్టివేరు బిల్వఫలము శొంఠి కొడిశపాలపట్ట కొడిశపాలవిత్తులు వీటిని సమముగ కషాయముబెట్టి పుచ్చుకొనిన వాతశ్లేష్మాతిసారము మానును.

## ముద్గ కషాయము.

శ్లో॥ కషాయోభ్రిష్టముద్గానాం సలాజమధుశర్కరః ।
నిహన్యాచ్ఛర్ద్యతీసారం తృష్ణాందాహంజ్వరంభ్రమం ॥

తా॥ వేయించినపెసలు కషాయముబెట్టి పేలపిండి తేనె చక్కెరచేర్చి పుచ్చుకొనిన ఛర్ది అతిసారము దప్పి తాపము జ్వరము భ్రమ వీటిని నివర్తింపంజేయు.

## శోఫాతిసారమునకు దేవదారుకషాయము.

శ్లో॥ సదేవదారుస్సవిషస్సపాఠ స్సజన్తుశత్రుస్సఘనస్సతీక్ష్ణః।సవత్సకః
క్వాథఉదాహృతోసౌ శోఫాతిసారాంబుధికుంభజన్మా ॥

తా॥ దేవదారు అతివస విషబొద్ది వాయువిడంగములు తుంగముస్తలు మిరియాలు కొడిశపాల వీటిని సమముగ కషాయముబెట్టియిచ్చిన శోఫాతిసారము నివారించు.

## బాలబిల్వాది కల్కము.

శ్లో॥ కల్కస్స్యాద్బాలబిల్వానాం తిలకల్కశ్చతత్సమః ।
దధ్నస్సరోమ్లస్స్నేహాఢ్యో హన్త్యాద్వైవతత్ప్రవాహికాం ॥

తా॥ లేత బిల్వకాయలను కల్కముజేసి తిలకల్కము సమముగచేర్చి పెరుగుమీదితేట పులుసువస్తువులు స్నేహద్రవ్యములు వీటినిచేర్చి పుచ్చుకొనిన ప్రవాహికాతిసారము మానును.

## వాతాతిసారమునకు కారుణ్యసాగరరసము.

శ్లో॥ రసభస్మద్విధాగంధంతస్మాద్విఘ్నంమృతాభ్రికం।దినంహయ్యా
రుబుత్తైలేనపిష్ట్వాయామంవిపాచయేత్ । రసంమార్కవమూ
లోత్థేనిర్యాసేసంవిమర్ద్యచ । త్రిక్షారంపంచలవణం విషం
వ్యోషాగ్నిజీరకం । సచిత్రకైసమానాంశై ర్యుక్తఃకారుణ్య
సాగరః।మాషద్వయంప్రయుంజీతరససాన్యదతిసారకే।సజ్వరే
విజ్వరేవాథసశూలేశోణితోద్భవే । నిలామేశోథయుక్తేవాగ్ర

హణ్యాంసానుపానకః । అనుపానంవినాంహ్యేవ కార్యసిద్ధిం
కరిష్యతి ॥

తా॥ రసభస్మము 1 భాగము గంధకము 2 భాగములు అభ్రకభస్మము 4 భాగములు వీటిని ఖల్వమునందునిచి ఆముదముచే వొకదినము మర్దించి వొకయామము వండి మరల గుంటగలగరవేళ్ళరసముచే మర్దించి యవక్షారము సజ్జక్షారము వెలిగారము సైంధవలవణము సౌవర్చలవణము బిడాలవణము కాచలవణము సముద్రలవణము వస నాభి శొంఠి పిప్పలి మిరియాలు నాగకేసరాలు జీలకఱ్ఱ చిత్రమూలము వీటినన్నిటిని సమభాగములుగచేర్చి చూర్ణించి కలిపి 2 మాషములప్రమాణము అనుపానయుక్తముగ సేవించిన జ్వరముతో కూడుకొనినదిగాని లేక జ్వరము లేనిదిగాని నుండు అతిసారము శూల రక్తస్రావము ఆమరహితముగనుండు అతిసారము వాపుతో గూడియుండు అతిసారము గ్రహణి వీటినన్నిటిని నివర్తింపంజేయు. మరియు దీనిని అనుపానము లేక సేవించినను కార్యమును సాధించునదిగనుండు.

### లోకనాథ రసము.

శ్లో॥ రసభస్మహ్యేకభాగం చత్వారశుద్ధగంధకం । పిష్ట్వావరాటికా
మూలం టంకణేననిరుధ్యచ । భాండేరుధ్వా పుటేపాచ్యం
స్వాంగశీతం విచూర్ణయేత్ । లోకనాథో రసోనామ్నా
క్షౌద్రేగుంజాచతుష్టయం । నాగరాతివిషాముస్తా దేవదారు
వచాన్వితం।కషాయమనుపానంస్యాద్వాతాతీసారనాశకం ।
క్షీరిణ్యావాకషాయేణ యోదవాహంనియోజయేత్ ॥

తా॥ రసభస్మము 1 భాగము శుద్ధిజేసిన గంధకము 4 భాగములు వీటిని ఖజ్జలిజేసి గవ్వలయందునిచి వెలిగారమును నూరి వాటిముఖములను బంధించి భాండమునందునిచి చీలజేసి గజపుటమిడి సాంగశీతలమునదీసి చూర్ణించి 4 గుంజములప్రమాణము తేనెతో సేవించినను లేక శొంఠి అతివస తుంగముస్తలు దేవదారు వస వీటిని కషాయముబెట్టి యీ అనుపానముచేగాని సేవించినను వాతాతిసారము మానును. మరియు పిన్నపాల లేక దుష్టపాకు వీటి కషాయమునందు పుచ్చుకొనినను వాతాతిసారము నివర్తించు.

### మహారసము.

శ్లో॥ భస్మసూతస్యతీక్ష్ణస్య మరిచాజ్యంసమంమతం
స్నుక్ క్షీరకాకమాచీభ్యాం మర్దయేద్యామమాత్రకం ।



నిరుధ్యభూధరేపాచ్యం దినైకేనమహారసం ।
నిష్కార్ధంభావయేచ్చాను పాయయేద్దధిసంయుతం ।
సర్పాక్షీకర్షమాత్రంచ పీత్వావాతాతిసారనుత్ ॥

తా॥ పాదరసభస్మము ఉక్కుభస్మము మిరియాలు నెయ్యి వీటిని సమముగ ఖల్వమునందువైచి బొంతజెముడుపాలు కాచాకురసము వీటిచే 1, యామము మర్దించి మూకుళ్లయందునిచి చీలమన్నుయిచ్చి 1 దినము భూపుటమిడి సాంగశీతలమునదీసి $\frac{1}{2}$ నిష్కము అనుపానయుక్తముగ సేవించినను లేక సర్పాక్షిరసము కర్షమాత్రముతో కలిపి సేవించినను వాతాతిసారము మానును.

శ్లో॥ శుద్ధసూతంసమంగంధం మరిచంటంకణంకణా।స్వర్ణబీజంసమం
మర్ద్యంభృంగిద్రావైర్దినార్ధకం। సూతతుల్యోరసోయోజ్యో
రసఃకనకసుందరః । యోజ్యోగుంజాద్వయంహన్తి వాతాతీ
సారమద్భుతం।దధ్యన్నంధాపయేత్పథ్యమాజ్యవాథగవాదధి॥

తా॥ శుద్ధిజేసినరసము గంధకము మిరియాలు పేల్చినవెలిగారము పిప్పళ్ళు ఉమ్మెత్తవిత్తులు వీటిని సమముగగ్రహించి రసమునకుసమము గుంటగలగరాకురసమును చేర్చి 2 యామములు మర్దించిన నది కనకసుందర మనంబడు. దీనిని 2 గురిగింజల యెత్తు సేవించిన వాతాతిసారము నివర్తించు. దీనికిపథ్యము ఆవు యెనుము మేక వీటియొక్క పెరుగన్నమిడవలయు.

### పిత్తాతిసారమునకు లోకేశ్వరరసము.

రసస్యభస్మనాహేమ పాదాంశంమారితంక్షిపేత్ । ఉభయో
ర్ద్విగుణంగంధంమర్దయేచ్చిత్రకాంబునా।పూర్వవరాటికాతేన
టంకణేననిరోధయేత్।మృత్తికాచూర్ణలిప్తేతు భాండేక్షిప్త్వా
నిరుధ్యచ । శుష్కంగజపుటేపక్వంరాత్రౌగ్రాహ్యంసుశీతలం।
రసోలోకేశ్వరోనామ చూర్ణంగుంజాచతుష్టయం । మధునా
సహదాతవ్యం సర్వాతీసారనాశనం। బాలబిల్వంగుడంతైలం
పిప్పలీనాగరంసమం । లేహయేన్మధునాసార్ధ మనుపానంసుఖా
వహం ॥

తా॥ రసభస్మము 1 తులము సువర్ణభస్మము $\frac{1}{4}$ తులము గంధకము $2\frac{1}{2}$ తులము వీటిని ఖల్వమునందునిచి చిత్రమూలపు రసముచే మర్దించి గవ్వలయందునిచి వెలి

గారమునునూరి ఆగవ్వలయొక్క ముఖమునుబంధించి మృత్తికచే పైనలేపనముజేసి భాండమునందునిచి మూకుడుమూశి చీలమన్నుయిచ్చి యెండించి గజపుటమిడి స్వాంగశీతలమునదీసి చూర్ణించి 4 గుంజములప్రమాణమున అనుపానముతో నిచ్చిన సర్వాతిసారము నివర్తించు. మరియు లేత బిల్వఫలము నూనె పిప్పలి శొంఠి వీటిని సమముగ చూర్ణించి తేనెచేర్చి యీ అనుపానముచే సేవించిన అతిసారమునివర్తించు.

### సన్నిపాతాతిసారమునకు తృప్తిసాగరరసము.

శ్లో॥ రసభస్మచభాగైకంరసాద్ద్విగుణగంధకం । గంధకాద్ద్విగుణం
చాభ్రం నిశ్చంద్రంమర్దయేత్తతః। దినైకంకటుతైలేనరుద్ధ్వా
చుల్ల్యాంవిపాచయేత్ ।యామైకంవాలుకాయంత్రేసముద్ధృత్య
విమర్దయేత్ ।హయమారకమూలోత్థరసైర్యామంనిరుధ్యచ।
పూర్వవత్పాచయేచ్చుల్ల్యాంసమాదాయవిమిశ్రయేత్ ।త్రిక్షా
రంపంచలవణంనిష్కాగ్నిద్వయజీరకైః । తత్తుల్యేనవిడంగేన
యుక్తోయంతృప్తిసాగరః। భక్షయేన్మాషమాత్రంచసన్నిపాతా
తిసారజిత్ । సజ్వరాంగ్రహణీంహన్తిహ్యనుపానంవినారసః ॥

తా॥ రసభస్మము 1 భాగము గంధకము 2 భాగములు అభ్రకము 4 భాగములు వీటిని ఖల్వమునందునిచి కటుకరోహిణి తైలముచే తడుసుపోవువరకు మర్దించి గాజుకుప్పెయందునిచి చీలమన్ను యిచ్చి పొయిమీదనునిచి వాలుకాయంత్రమున 1 యామమువండి స్వాంగశీతలమునదీసి మగల వాడగన్నేరువేళ్ళరసముచే 1 యామము మర్దించి కుప్పెయందునిచి పూర్వమువలెనే వాలుకాయంత్రమునవండి స్వాంగశీతలమున దీసి చూర్ణించి దానియందు యవక్షారము సద్యక్షారము వెలిగారము సైంధవలవణము సౌవర్చలవణము బిడాలవణము కాచలవణము సముద్రలవణము చిత్రమూలము నల్లజీలకఱ్ఱ వాయువిడంగములు వీటినన్నిటిని ప్రత్యేకము 1 నిష్కమువంతునచేర్చి చూర్ణించి మాషమాత్రము అనుపానసహితముగ 1 మాసము పుచ్చుకొనిన సన్నిపాతాతిసారముతోగూడుకొనిన గ్రహణి వీటిని నశింపజేయు.

### ఆనందభైరవి రసము.

శ్లో॥ మూలంకటుకరోహిణ్యా బిల్వమజ్జాగుడూచికా ।
దధ్యాసిక్త్వాపిబేచ్చాను వటీచానందభైరవీ ।
సన్నిపాతాతిసారఘ్నీ పథ్యందద్యాచ్చపూర్వవత్ ॥



తా॥ చిత్రమూలము కటుకరోహిణి బిల్వఫలముయొక్క గిజరు తిప్పతీగె వీటిని పెరుగుతో మర్దించి వటికలుజేసి అనుపానసహితముగ సేవించిన సన్నిపాతాతిసారము మానును. పథ్యాదులు పూర్వమువలెనని యెరుంగవలయు.

### సన్నిపాతాతిసారమునకు సన్నిపాతభైరవము.

శ్లో॥ తాళకం గంధకం సూతం వత్సనాభంత్రిభిస్సమం । శిలాచ
టంకణంచైవ సర్వత్రసమహింగుళం। మర్దయేచ్చిత్రజంబీరై
రార్ద్రకేణదినత్రయం। గుళికామాషమాత్రాచ సన్నిపాతంచ
భైరవం।త్రిదోషమతిసారఘ్నం కఫపాండుమరోచకం। కుక్షి
రోగముదావర్తం సన్నిపాతంనికృంతయేత్ ॥

తా॥ తాళకము గంధకము రసము నాభి మణిశిల వెలిగారము యింగిలీకము వీటిని సమభాగములుగజేర్చి ఖల్వమునందునిచి చిత్రమూలము నిమ్మపండ్లు అల్లము వీటిరసములచే 3 దినములు మర్దించి మాషమాత్రము గుళికలుజేసి అనుపానయుక్తముగ సేవించిన సన్నిపాతాతిసారము కఫపాండువు అరుచి కుక్షిరోగము ఉదావర్తము సన్నిపాతము వీటిని నివర్తింపజేయు.

### జ్వరాతిసారమునకు పంచామృతపర్పటీరసము.

శ్లో॥ సూతాయసీచతామ్రాభ్రం సమంద్విగుణగంధకం । లోహ
పాత్రేబాదరాగ్నౌ మృదుపాకోభవేద్రసః । లేపయేత్కదళీ
పత్రే కర్తవ్యారసపర్పటీ । పంచామృతాపర్పటీచ రసోవహ్ని
ప్రదీపనః । జ్వరాతిసారకాసఘ్నీ కామిలాపాండుమేహజిత్ ।
అనుపానంమలేబద్ధే జ్వరేజీర్ణేచమాత్రకం। పలంపథ్యంతుతై
లామ్లం వర్జ్యమన్యచ్చయుక్తితః ॥

తా॥ శుద్ధిచేసినరసము లోహభస్మము తామ్రభస్మము అభ్రకభస్మము యివి సమభాగములు గంధకము 2 భాగములుజేర్చి యినపపాత్రయందునిచి రేగుకఱ్ఱలతో మృద్వగ్నిచే పచనజేసిన రసమగు. పిదప దానిని అరటిఆకుపైబోసి అప్పడమువలె సన్నగనెరిపిన పంచామృత పర్పటియనంబడు. దీనిని సేవించిన జ్వరాతిసారము దగ్గు కామిల పాండువు మేహము వీటిని నశింపజేసి అగ్నిదీప్తిని గలుగంజేయు. మరియు దీనిని 4 తులముల మేకపంచితమునందు సేవించిన మలబద్ధము అజీర్ణజ్వరము యివి నివర్తించు. ఇందుకు తైలము పులుసు వీటినివర్జించి యుక్తముగ పథ్యం బిడవలయు.

### త్రిదోషాతిసారమునకు ఆనందభైరవరసము.

శ్లో॥ దరదంవత్సనాభంచ మరిచంటంకణంకణా। చూర్ణయేత్సమ
భాగేన రసోహ్యానందభైరవః । గుంజైకంవా ద్విగుంజంవా
బలంజ్ఞాత్వాప్రయోజయేత్ । మధునాలేహయచ్చాను కుట
జస్యఫలంత్వచం । చూర్ణితం కర్షమాత్రంతు త్రిదోషో
త్థాతిసారనుత్ । దధ్యన్నందాపయేత్పథ్యం గవాజ్యంత
క్రమేవచ । పిపాసాయాంజలంశీతం విజయాచహితానిశి ॥

తా॥ ఇంగిలీకము నాభి మిరియాలు వెలిగారము పిప్పళ్ళు వీటిని సమభాగములుగ చూర్ణించి 1 గుంజముగాని 2 గుంజములుగాని బలాబలముల నెరింగి కొడిశపాలపట్ట కొడిశపాలవిత్తులు వీటిని చూర్ణించి కర్షమాత్రము చూర్ణమున తేనె చేర్చి పుచ్చుకొనిన త్రిదోషాతిసారము మానును. పథ్యము పెరుగన్నము ఆవునెయ్యి ఆవుమజ్జిగ దాహమునకు శీతోదకము వీటిని నివ్వవలయు.

### ఆమాతిసారమునకు ఆనందరసము.

శ్లో॥ జాతీఫలంసైంధవహింగుళంచ వరాటశుంఠీవిష హేమబీజం ।
సపిప్పలీకంవటీకాంచకుర్యా ద్గుంజాప్రమాణాజఠరామయఘ్ని ।
నిహంతివాతంకఫశూలమాత్ర. మామాతిసారంగ్రహణీవికారం ।
నిహంతిశుష్కంసితయాపమేతం రసోయమానందఇతిప్రదిష్టః ॥

తా॥ జాజికాయ సైంధవలవణము యింగిలీకము గవ్వనున్నము శొంఠి నాభి ఉమ్మెత్తవిత్తులు పిప్పలి వీటిని చూర్ణించి గుంజాప్రమాణవటుకములుజేసి యెండించి చక్కెరచేర్చి సేవించిన వాతము కఫము శూల వుదరరోగము ఆమాతిసారము గ్రహణీ వికారము వీటిని నివర్తింపంజేయు. ఇదియు (ఆనందరసమనంబడు.)

### కపిత్థాష్టక చూర్ణము.

శ్లో॥ అష్టౌభాగాఃకపిత్థస్య షడ్భాగాశ్శర్కరామతా ।
దాడిమంతింతిడీకంచ శ్రీఫలంధాతకీతథా ।
అజమోదాచపిప్పల్యః ప్రత్యేకంస్యుస్త్రిభాగికాః ।
మరీచంజీరకంధాన్యం గ్రంధికంవాలుకంతథా ।
సౌవర్చలంయవానీచ చాతుర్జాతంసచిత్రకం ।



నాగరంచైకభాగాస్స్యుః ప్రత్యేకంసూక్ష్మచూర్ణితాః ।
కపిత్థాష్టకసంజ్ఞంస్యా చ్చూర్ణమేతజ్జలామయాన్ ।
నిహంతిగ్రహణీరోగా నతిసారంవ్యపోహతి ॥

తా॥ వెలగపండు 8 భాగములు శర్కర 6 భాగములు దాడిమఫలము చింతబెరడు మారేడుఫలము ఆరెపువ్వు అజామోదము పిప్పళ్ళు యివి ప్రత్యేకము 3 భాగములు మిరియాలు జీలకఱ్ఱ ధనియాలు మోడి కురువేరు సౌవర్చలవణము వోమము లవంగపట్ట ఆకుపత్రి యేలకులు నాగకేసరములు చిత్రమూలము శొంఠి వీటిని ప్రత్యేకము 1 భాగముచేర్చి చూర్ణించి సేవించిన జలరోగము గ్రహణి అతిసారము వీటిని నశింపంజేయు.

### బృహల్లవంగాది చూర్ణము.

శ్లో॥ లవంగమేలా వ్యధపత్రముత్పలం హ్యుశీరమాంసీ తగరంస
వాలుకం । కంకోలకృష్ణాగరునాగకేసరం జాతీఫలం చందన
జాతిపత్రికా । అజాజిసతూర్యూషణపుష్కరంసటీ ఫలత్రికంకుష్ఠ
విడంగచిత్రకం । తాళీసపత్రం సురదారుధాన్యకం యవాని
యష్టీ ఖదిరామ్లవేతసం । తుంగాజమోదాఘనసారమభ్రకం
శృంగీవిషాగ్రంధికమగ్నిమంధకం । ప్రియంగుముస్తాతి విషా
శతావరీ సత్వంగుడూచ్యా స్త్రివృతాదురాలభా । సమాని
సర్వైశ్చసమాసితాభవేద్బృహల్లవంగాద్యమిదంనిగద్యతే ।
సాయంప్రగేఖాదతికర్షసమ్మితంభవన్తిదేహేబలవీర్యపుష్టయః।
ప్రమేహకాసా రుచియక్ష్మణిస్తథా క్షయాస్రదాహం గ్రహణీ
త్రిదోషాన్ । హిక్కాతిరసాప్రదరంగళగ్రహం నిహంతిపాండు
స్వరభంగమశ్మరీమ్ ॥

తా॥ లవంగములు యేలకులు లవంగపత్రి కలువదుంప వట్టివేరు జటామాంసి గ్రంధితగరము కురువేరు కంకోలములు పిప్పళ్ళు కృష్ణాగరు నాగకేసరములు జాజికాయలు చందనము జాపత్రి నల్లజీలకఱ్ఱ మంచిజీలకఱ్ఱ శొంఠి పిప్పలి మిరియాలు పుష్కరమూలము కచ్చూరములు కరక తాడి వుశిరికెలు చంగల్వకోష్ఠు వాయువిడంగములు చిత్రమూలము తాళిసపత్రి దేవదారు ధనియాలు వోమము యష్టిమధుకము చంద్ర. అమ్లవేతసము తవక్షీరి అజామోదము పచ్చకర్పూరము అభ్రకభస్మము కర్కా-

టకశృంగి నల్లవస మోడి కూరనెల్లి ప్రేంఖణము తుంగముస్తలు అతివస చల్లగడ్డలు తిప్పసత్తు తెగడ దూలగొండి వీటినన్నిటిని సమముగచూర్ణించి యీ చూర్ణమునకు సమముగ చక్కెరచేర్చి ప్రాతస్సాయంకాలములయందు పుచ్చుకొనిన ప్రమేహము కాస అరుచి రాజయక్ష్మ క్షయ రక్తతాపము గ్రహణి త్రిదోషములు యెక్కిళ్ళు అతిసారము ప్రదరము గళగ్రహము పాండువు స్వరభంగము అశ్మరి వీటిని నశింపం జేయుటయేగాక బలము వీర్యము పుష్టి వీటిని గలుగంజేయు.

## జంబ్వాది చూర్ణము.

శ్లో॥ జంబూచూతఫలస్యాస్థి ద్రాక్షాపథ్యాచపిప్పలీ ।
ఖర్జూరంశాల్మలీఛిల్లీ తథాదుంబరవల్కలం ।
ఏతచ్చూర్ణంసమంశ్లక్ష్ణం మధునాసహభక్షితం ।
రక్తపిత్తోద్భవంశీఘ్రం హంత్యతీసారముల్బణమ్ ॥

తా॥ నేరేడువిత్తులు మామిడివిత్తులోని పప్పు ద్రాక్ష కరక్కాయ పిప్పళ్ళు ఖర్జూరపుపండ్లు బూరుగపట్ట అత్తిపట్ట వీటిని సమముగచూర్ణించి తేనెచేర్చి భక్షించిన రక్తపిత్తమువలన బుట్టిన అతిసారము నివర్తించు.

## కణాది చూర్ణము.

శ్లో॥ పాఠావచాత్రికటుకం కుష్ఠంకటుకరోహిణీ ।
ఉష్ణాంబునాపిబేచ్ఛీఘ్రం శ్లేష్మాతీసారనాశనమ్ ॥

తా॥ విషబొద్ది వస శొంఠి పిప్పలి మిరియాలు చంగల్వకోష్టు కటుకరోహిణి వీటిని సమముగచూర్ణించి ఉష్ణోదకముతో పుచ్చుకొనిన శ్లేష్మాతిసారము మానును.

శ్లో॥ అభయాతివిషాహింగు సౌవర్చలకటుత్రయం ।
ఏతచ్చూర్ణంసుతప్తాంభః పీతంశ్లేష్మాతిసారజిత్ ॥

తా॥ కరక్కాయ అతివస యింగువ సౌవర్చలవణము శొంఠి పిప్పలి మిరియాలు వీటిని చూర్ణించి వేడినీళ్ళతో పుచ్చుకొనిన శ్లేష్మాతిసారము మానును.

## ఆమాతిసారమునకు హారీతక్యాదిచూర్ణము.

శ్లో॥ హారీతకీప్రతివిషా సింధుసౌవర్చలంవచా ।
హింగుచేతికృతంచూర్ణం పిబేదుష్ణేనవారిణా ।
ఆమాతిసారశమనం గ్రాహిచాగ్నిప్రబోధనమ్ ॥



తా॥ కరకపిందెలు అతివస సైంధవలవణము సౌవర్చలవణము వస యింగువ వీటిని సమముగచూర్ణించి ఉష్ణోదకముతో పుచ్చుకొనిన ఆమాతిసారము మానుటయేగాక గ్రాహకము అగ్నిదీప్తి వీటిని గలుగంజేయు.

## శొంఠ్యాది చూర్ణము.

శ్లో॥ శొంఠీజీరం సైంధవం హింగుజాతీ బీజం తద్వత్సాహకారం
ప్రశస్తం । జ్ఞేయంసిద్ధంచావలీఢంసబిల్వ మార్గండ్యావాశో
ధితంసూక్ష్మచూర్ణం । దధ్నాచవటికాంకుర్యాత్ తేనైనసహా
లేహయేత్ । ఆమాతిసారం మాద్యంచ హ్యరుచిం హంతి
తత్క్షణాత్ ॥

తా॥ శొంఠి జీలకఱ్ఱ సైంధవలవణము యింగువ జాజికాయ మామిడివిత్తులోని పప్పు బిల్వఫలము వీటిని సమముగ చూర్ణించి వస్త్రఘాలిత మొనర్చి పెరుగువైచి వటుకములుజేసి పెరుగుతో సేవించిన ఆమాతిసారము అగ్నిమాంద్యము అరుచి యివి తత్క్షణమే నివర్తించు.

## పక్వాతిసారమునకు లోధ్రాదిచూర్ణము.

శ్లో॥ సలోధ్రంధాతకీబిల్వం ముస్తామ్రాస్థికలింగకం ।
పిబేన్మాహిషతక్రేణ పక్వాతీసారనాశనమ్ ॥

తా॥ లొద్దుగ ఆరెపువ్వు బిల్వఫలము తుంగముస్తలు మామిడివిత్తులలోనిపప్పు కొడిశపట్ట వీటిని సమముగ చూర్ణించి బఱ్ఱెమజ్జిగతో పుచ్చుకొనిన పక్వాతిసారము నివర్తించు.

## కుటజాది చూర్ణము.

శ్లో॥ కుటజాదివిషాచూర్ణం మధునాసహలేహితం ।
చిరోత్థితమతీసారం పక్వంపిత్తాస్రజంజయేత్ ॥

తా॥ కొడిశపాలపట్ట అతివస వీటిని సమముగచూర్ణించి తేనెకలిపి పుచ్చుకొనిన చిరకాలమునుంచియుండు రక్తపిత్తజన్యమగు పక్వాతిసారము మానును.

## రక్తాతిసారమునకు రసాంజనాదిచూర్ణము.

శ్లో॥ రసాంజనంసాతివిషం కుటజస్యఫలత్వచం ।
ధాతకీశృంగబేరంచ పిబేత్తండులవారిణా ।
క్షౌద్రేణయుక్తంనుదతి రక్తాతీసారముల్బణమ్ ॥

తా॥ రసాంజనము అతివస కొడిశపట్టవిత్తులు ఆరెపువ్వు శొంఠి వీటిని సమముగచూర్ణించి బియ్యపు కడుగులో తేనెజేర్చి పుచ్చుకొనిన రక్తాతిసారము మానును.

## జ్వరాతిసారమునకు వ్యోషాదిచూర్ణము.

శ్లో॥ వ్యోషంవత్సకబీజాని నింబభూనింబమార్కవం ।
చిత్రకంరోహిణీపాఠా దార్వీహ్యతివిషాసమం ।
శ్లక్ష్ణచూర్ణీకృతానేతా॒ తత్తుల్యాంవత్సకత్వచం ।
సర్వమేకత్రసంయోజ్య పిబేత్తండులవారిణా ।
సక్షౌద్రంవాలిహేదేవం పాచనంగ్రాహిభేషజం ।
తృష్ణారుచిప్రశమనం జ్వరాతీసారనాశనం ।
కామిలాగ్రహణీరోగా౯ గుల్మంప్లీహానమేవచ ।
శ్వయథుంపాండురోగంచ ప్రమేహంచవినాశయేత్ ॥

తా॥ శొంఠి పిప్పలి మిరియాలు కొడిశపాలవిత్తులు వేపపట్ట నేలవేము గుంటగలగర చిత్రమూలము కటుకరోహిణి విషబొద్ది మానిపసపు అతివస వీటిని సమముగ చూర్ణించి యీ చూర్ణమునకు సమము కొడిశపట్టనుజేర్చి బియ్యపుకడుగు తేనె వీటిని కలిపి పుచ్చుకొనిన దప్పి అరుచి జ్వరాతిసారము కామిల గ్రహణి గుల్మము ప్లీహావాపు పాండురోగము ప్రమేహము వీటిని నశింపంజేయుటయేగాక అగ్నిదీప్తి గ్రాహకము వీటిని సగా గలుగంజేయు.

## వాతపిత్తాతిసారమునకు ఖట్ఫలాదిచూర్ణము.

శ్లో॥ ఖట్ఫలంమధుకంలోధ్రం త్వగ్దాడిమఫలస్యచ ।
సతండులజలంచూర్ణం వాతపిత్తాతిసారనుత్ ॥

తా॥ కాయఫలము యష్టిమధుకము లొద్దుగచక్క దాడిమపండుబెరడు వీటిని సమముగచూర్ణించి బియ్యపుకడుగులోకలిపిపుచ్చుకొనిన వాతపిత్తాతిసారముమానును.

## భస్త్రాతిసారమునకు శాల్మలీచూర్ణము.

శ్లో॥ శాల్మలీశుష్కనిర్యాస యవానీధాతకీశిఫాః ।
తిలాస్సర్జరసస్సర్పిః లోధ్రంసమవిచిత్రకం ।
తద్భక్షణమతీసారం హన్తిభస్త్రాతిసారకమ్ ॥



తా॥ బూరగబంక వోమము ఆరెపువ్వు జటామాంసి తిలలు సర్జరసము లొద్దుగపట్ట చిత్రమూలము వీటినన్నిటిని సమముగచూర్ణించి నేతిలోకలిపి సేవించిన భస్త్రాతిసారము మానును.

## ప్రవాహికకు లఘుగంగాధరచూర్ణము.

శ్లో॥ ముస్తమింద్రయవంబిల్వం లోధ్రంమోచారసంతథా
ధాతకించూర్ణయేత్తక్ర గుడాభ్యాంపాయయేత్సుధీః
సర్వాతిసారశమనం నిరుణద్ధిప్రవాహికాం ।
లఘుగంగాధరంనామ్నా చూర్ణంసంగ్రాహకంపరమ్ ॥

తా॥ తుంగముస్తలు కొడిశపాల బిల్వఫలము లొద్దుగ బూరకబంక ఆరెపువ్వు వీటిని సమముగచూర్ణించి మజ్జిగ బెల్లము వీటిచే పుచ్చుకొనిన సర్వాతిసారములు ప్రవాహిక వీటిని నశింపంజేసి గ్రాహికముగనుండు.

## వృద్ధగంగాధర చూర్ణము.

శ్లో॥ ముస్తారలుకశుంఠీభి ర్ధాతకీలోధ్రవాలుకైః ।
బిల్వమోచారసాభ్యాంచ పాఠేంద్రయవవత్సకైః ।
ఆమ్రబీజంప్రతివిషా లజ్జాళురితిచూర్ణితం ।
క్షౌద్రతండులపానీయైః పీతైర్యాతిప్రవాహికా ।
సర్వాతిసారోగ్రహణీ ప్రశమంయాతివేగతః ।
వృద్ధగంగాధరంచూర్ణం సరిద్వేగవిబంధకమ్ ॥

తా॥ తుంగముస్తలు పెద్దమానిచక్క శొంఠి ఆరెపువ్వు లొద్దుగ కురువేరు మారేడుపండు మోదుగబంక విషబొద్ది కొడిశపాల అడ్డసరము మామిడివిత్తులలోనిపప్పు అతివస లజ్జాళు వీటిని సమముగచూర్ణించి తేనె తండులోదకము వీటిచే పుచ్చుకొనిన నది వేగమువంటి వేగముగల ప్రవాహిక సర్వాతిసారములు గ్రహణి వీటిని నశింపం జేయు. ఇదియు వృద్ధగంగాధరచూర్ణ మనంబడు.

## బృహద్దాడిమాష్టక చూర్ణము.

శ్లో॥ దాడిమస్యపలాన్యష్టౌ శర్కరాయాఃపలాష్టకం ।
పిప్పలీపిప్పలీమూలం యవానీమరిచంతథా ।
ధాన్యకంజీరకంశుంఠీ ప్రత్యేకంపలసమ్మితం ।

కర్షమాత్రాతుగోక్షీరీ త్వక్పత్రైలాశ్చ కేసరం ।
ప్రత్యేకంకోలమాత్రాస్యు స్తచ్చూర్ణందాడిమాష్టకం ।
అతిసారంక్షయంగుల్మం గ్రహణీంచగళగ్రహం ।
మందాగ్నింపీనసంకాసం చూర్ణమేతద్వ్యపోహతి ॥

తా॥ దాడింబపండుబెరడు 8 పలములు శర్కర 8 పలములు పిప్పళ్ళు పిప్పలి మూలము వోమము మిరియాలు ధనియాలు జీలకఱ్ఱ శొంఠి యివి ప్రత్యేకము 1 పలము తవక్షీరి 1 కర్షము లవంగపట్ట ఆకుపత్రి యేలకులు నాగకేసరములు వీటిని ప్రత్యేకము కోలప్రమాణముచేర్చి చూర్ణించి సేవించిన అతిసారము క్షయ గుల్మము గ్రహణి గళగ్రహము అగ్నిమాంద్యము పీనస కాస వీటిని నశింపంజేయు.

సర్వాతిసారములకు భల్లాతాదిచూర్ణము.

శ్లో॥ భల్లాతానాంద్విఖండానాం ద్వేపలేభర్జ్జ తేక్షిపేత్ । శుంఠ్యాః
పలంతు చేతక్యాః కలార్థం సుమనాపలం । కర్షంమేధీ వేల్ల
జీరాః సర్షపాఃకోలమాత్రతః । తతోయవాన్యర్థపలం పిప్పలీ
రామఠోషణం । బిడంసైంధవజీరంచ కుర్మాణీసంజ్ఞికంతథా ।
కర్షప్రమాణంవిజ్ఞేయం వైద్యవిద్యావిశారదైః । సర్వమేకత్ర
సంచూర్ణ్య యథాసాత్మ్యంతు భక్షయేత్ । దధ్నాసహ
తథాఖాదే త్సర్వాతీసారనాశనమ్ ॥

తా॥ రెండుపలుములుగ పగలగొట్టి వేయించిన జీడిగింజలు 2 పలములు శొంఠి 1 పలము కరకపిందెలు ½ పలము జాజికాయ 1 పలము మెంతులు జీలకఱ్ఱ యివి ప్రత్యేకము 1 కర్షము ఆవాలు 1 కోలప్రమాణము వోమము ½ పలము పిప్పలి యింగువ మిరియాలు బిడాలవణము సైంధవలవణము నల్లజీలకఱ్ఱ కురాసానివోమము యివియన్నియు ప్రత్యేకము 1 కర్షము యిటులచేర్చి చూర్ణించి బలాబలములనెరింగి భక్షించినను లేక పెరుగుతోగూడ సేవించినను సర్వాతి సారములు మానును.

లఘులాయీ చూర్ణము.

శ్లో॥ సూతంగంధంత్రికటుకం దీప్యకంజీరకద్వయం ।
సౌవర్చలంసైంధవంచ రామఠంబిడమేవచ ।
శక్రాహ్వయస్యచూర్ణంతు చూర్ణతుల్యంప్రదాపయేత్ ।
సంగ్రహంశూలమానాహం హన్యాన్నానాతిసారకమ్ ॥



తా॥ పాదరసము గంధకము శొంఠి పిప్పలి మిరియాలు వోమము జీలకఱ్ఱ నల్లజీలకఱ్ఱ సౌవర్చలవణము సైంధవలవణము యింగువ బిడాలవణము వీటిననిటిని సమముగవైచి చూర్ణించి యీ చూర్ణమునకు సమముగ కొడిశపట్టచూర్ణముచేర్చి పుచ్చుకొనిన సంగ్రహణి శూల కడుపుబ్బుట అతిసారము వీటిని నశింపంజేయు.

అతిసారమునకు కుంకుమవటికలు.

శ్లో॥ కీటనిష్ఠీవనేఘృష్టం నాగఫేనంసకుంకుమం ।
తండులప్రమితందత్త మతిసారనిషూదనం ।
ఇదంమయాగురోర్లబ్ధం నతుశాస్త్రైర్భిషగ్వరాః ।
భవతాముపకారాయ గురో స్తత్వంప్రకాశితమ్ ॥

తా॥ కుంకుమపువ్వు అహిఫేనము వీటిని తేనెతోనూరి తండులప్రమాణము సేవించిన అతిసారము నివర్తించు. ఇదియ గురూపదేశలబ్ధముగాన ప్రాణులకుప కారార్థము ప్రకటింపబడియె.

సూతాది వటుకములు.

శ్లో॥ మృతంసూతంమృతంస్వర్ణం మృతంతామ్రంసమంసమం ।
తుల్యంచఖాదిరంసారం తథామోచరసంక్షిపేత్ ।
ద్రవైశ్చశ్యాలిమూలోత్థై ర్మర్దయేత్ప్రహరద్వయం ।
చణమాత్రాంవటింకృత్వా ఖాదేజ్జీరకసంయుతాం ।
త్రిదోషాఢ్యమతీసారం సజ్వరంనాశయేద్ధ్రువమ్ ॥

తా॥ రసభస్మము స్వర్ణభస్మము తామ్రభస్మము వీటిని సమముగచేర్చి యీ మాటికి సమముగ ఖదిరసారము బూరగబంక ప్రత్యేకముగచేర్చి బూరగవేళ్ళ కషాయముచే 2 యామములు మర్దించి శనగలంతమాత్రలుజేసి జీలకఱ్ఱ అనుపానముతో సేవించిన జ్వరముతో యుక్తమగు సన్నిపాతాతిసారము మానును.

అభయాది వటుకములు.

శ్లో॥ అభయానాగరంముస్తా గుడేనసహయోజితం ।
చతుస్సమేయంగుటికా త్రిదోషఘ్నీప్రకీర్తితా ।
ఆమాతిసారమానాహం సవిబంధంవిషూచికాం ।
కృమీనరోచకంహన్యా ద్దీపయత్యాశుచాలనమ్ ॥

తా॥ కరకాయలు శొంఠి తుంగముస్తలు వీటిని బెల్లముతో సమముగచేర్చి మర్దించి ఘుటికలుజేసి సేవించిన సన్నిపాతాతిసారము ఆమాతిసారము ఆనాహము మలబద్ధము విషూచి కృములు అరుచి వీటిని నశింపంజేసి అగ్నిదీప్తిని గలుగంజేయు.

## విశ్వాది వటుకములు.

శ్లో॥ విశ్వాజీరకసింధూత్థ హింగుజాతీఫలానిచ ।
సామ్రాస్థిశంఖఖండంచ దధ్నామ్లేనప్రపేషయేత్ ।
ఈషదంగారకై ర్భృష్టా వటికాకర్షసమ్మితా ।
పక్వాపక్వమతీసారం సశూలంగ్రహణీగదం ।
చిరోత్థమచిరోత్థంచ నాశయేన్నాత్రసంశయః ॥

తా॥ శొంఠి జీలకఱ్ఱ సైంధవలవణము యింగువ జాజికాయలు మామిడివిత్తులలోని పప్పు శంఖఖండము వీటిని సమముగ పుల్లనిపెరుగుతో మర్దించి కొంచము నిప్పులయందునిచి వెచ్చజేసి కర్షప్రమాణము మాత్రలుజేసి సేవించిన పక్వాతిసారము అపక్వాతిసారము శూల గ్రహణి చిరోత్థమగునదిగాని స్వల్పకాలమున జనించినదిగాని నివర్తించు.

## పక్వాతిసారమునకు దాడిమీవటుకములు.

శ్లో॥ శుంఠీజాతీ ఫలంచాహి ఫేనకం ద్విగుణంభవేత్ । అపక్వం దాడిమీబీజం సర్వతుల్యం ప్రదాపయేత్ । అపక్వదాడిమీ బీజ కోశేక్షిప్త్వామృదంలిపేత్ । పుటపాకవిధానేన పక్వా కోశసమన్వితం । పిష్ట్వాకల్కంవిధాయాథ ఘుటికాస్సంప్రకల్పయేత్ । బాదరాస్థిప్రమాణేన తక్రేణసహపాయయేత్ । పక్వాతిసారశమనీ దాడిమీవటికామతా ॥

తా॥ శొంఠి జాజికాయ యివి సమముగను అహిఫేనము వీటికి రెండింతలు లేతదాడిమవిత్తులు అన్నిటికి సమముగచేర్చి వాటినంతయు లేకదాడిమకాయ బుఱ్ఱయందునిచి గుడ్డజుట్టి దానిపై మన్నుబూసి పుటపాకవిధిచే వండి ఆ బుఱ్ఱతోటినూరి రేగుగింజలంత మాత్రలుజేసి మజ్జిగలోకలిపి పుచ్చుకొనిన పక్వాతిసారము మానును.

## జాతీఫలాది వటుకములు.

శ్లో॥ జాతీఫలంచఖర్జూర మహిఫేనంతథైవచ ।
సమభాగానిసర్వాణి నాగవల్లీరసేనచ ।



వల్లమాత్రావటీకార్యా దేయాతక్రానుపానతః ।
అతిసారంజయేద్ఘోరం వైశ్వానరఇవాహుతిమ్ ॥

తా॥ జాజికాయలు ఖర్జూరము అహిఫేనము వీటిని సమహితములుగ తమలపాకురసముచే మర్దించి వల్లమాత్రము వటుకములుజేసి మజ్జిగ అనుపానముతో నిచ్చిన ఘోరమగు అతిసారము మానును.

## మరీచాది గుటికలు.

శ్లో॥ మరీచంఖర్పరనాగ ఫేనంతండులజైర్జలైః ।
మర్దయేంతండులతోయేన గుటీసర్వాతిసారనుత్ ।
జీరకంవిజయాబిల్వం నాగఫేనంసమాంశకం ।
దధినీరేణసాకార్యా గుటీసర్వాతిసారజిత్ ॥

తా॥ మిరియాలు గవలు అహిఫేనము వీటిని సమముగ తండులోదకముచే మర్దించి తండులోదకముచే పుచ్చుకొనినను లేక జీలకఱ్ఱ బంగియాకు బిల్వఫలము నాగఫేనము వీటిని సమాంశములుగచేర్చి పెరుగుమీదితేటచే నూరి మాత్రలుజేసి పుచ్చుకొనినను సర్వాతిసారములు మానును.

## ముస్తాది మాత్రలు.

శ్లో॥ ముస్తంమోచరసంలోధ్రం ధాతుకీబిల్వకౌటజం ।
అహిఫేనంరసంగంధం సూక్ష్మచూర్ణానికారయేత్ ।
వల్లమాత్రంమిదంఖాదే ద్గుడతక్రసమన్వితం ।
అతిసారేప్రవాహేచ గ్రహణ్యాంచవిశేషతః ॥

తా॥ తుంగముస్తలు మోచరసము లొద్దుగ ఆరెపువ్వ బిల్వఫలము కొడిశపాల అహిఫేనము రసము గంధకము వీటిని సమములుగచేర్చి మెత్తగచూర్ణించి వల్లమాత్రలు బెల్లము మజ్జిగ యీ అనుపానముతో పుచ్చుకొనిన అతిసారము ప్రవాహిక గ్రహణి వీటిని నివర్తింపంజేయు.

## కుటజ లేహ్యము.

శ్లో॥ క్షుణ్ణంకుటజమూలస్య చూర్ణంతోయార్మణేపచేత్ । క్వాథే పాదావశేషేస్మిన్ లేహేపూతేపునఃపచేత్ । సౌవర్చలయవక్షార బిడసైంధవపైప్పలం । పాఠాచేంద్రయవాజాజీ చూర్ణదత్వాపలద్వయం । లిహ్యాద్బదరమాత్రంతు తచ్ఛీతంమధు

సంయుతం । పక్వాపక్వ మతీసారం నానావర్ణం సవేదనం ।
దుర్వారంగ్రహణీరోగం జయేచ్చైతత్ప్రవాహికామ్ ॥

తా॥ కొడిశపాలపట్టచూర్ణము 64 పలములు 256 పలముల నీళ్ళయందునిచి 4 వ పాలు మిగులునటుల కషాయముకాచి వడియబోసి దానియందు సౌవర్చలవణము యవక్షారము బిడాలవణము సైంధవలవణము పిప్పళ్ళు వసబొడ్డి కొడిశపాల జాజికాయలు వీటిని ప్రత్యేకముగ 2 పలములవంతున చూర్ణించి చేర్చి లేహ్యపాకముగ వండి చల్లారిన పిదప తేనెచేర్చి రేగుపండంత పుచ్చుకొనిన పక్వాతిసారము అపక్వాతిసారము నానావర్ణములుగలిగి వేదనాసహితమగు అతిసారము మిక్కుటమగు సంగ్రహణి ప్రవాహిక వీటిని నివర్తింపంజేయు

అన్యచ్చ.

శ్లో॥ కుటజత్వక్తులామార్ద్రాం ద్రోణాద్భిశ్చపచేద్భిషక్ । పాద
శేషంశృతంనీత్వా వస్త్రపూతంపునఃపచేత్ । లజాళుర్ధాతుకీ
బిల్వం పాఠామోచరసస్తథా । ముస్తంప్రతివిషాచైవ చూర్ణ
మేషాంపలంపలం । నిక్షిప్యప్రపచేత్తావ ద్యావద్దర్వీప్రలే
పనం । జలేనఛాగదుగ్ధేన పీతోమండేనవాజయేత్ । ఘోరా
న్సర్వానతీసారా న్నానావర్ణాన్సవేదనా । అసృగ్దరం సమ
స్తంచ తథార్శాంసి ప్రవాహికామ్ ॥

తా॥ పచ్చికొడిశపాలపట్ట 100 పలములు 4 తులముల వుదకమందునిచి 4 వ పాలు మిగులునటుల కషాయముకాచి వడియగట్టి అంతర్దామర ఆరెపువ్వు బిల్వఫలము వసబొడ్డి బూరుగబంక తుంగముస్తలు అతివస వీటినన్నిటిని ప్రత్యేకము 1 పలమువైచి చూర్ణించి ఆకషాయమునందునిచి యెంతవరకు గట్టిపడునో అంతపర్యంతము దర్వితో కలియబెట్టి వుదకము మేకపాలు పెరుగుమీదినీళ్ళు వీటినిచేర్చి లేహ్యపాకముగ వండి సేవించిన భయంకరమగు అతిసారములు నానావర్ణములుగలిగి అతివేదనతోగూడియుండు అతిసారములు రక్తప్రదరము అర్శస్సు ప్రవాహిక వీటిని నశింపంజేయు.

జ్వరాతిసారమునకు దాడిమాదిలేహ్యము.

శ్లో॥ దాడింబాదిరసప్రస్థం చతుఃప్రస్థేజలేపచేత్ । చతుర్భాగకషా
యేస్మి శ్శర్కరాప్రస్థమేవచ । నాగరం పిప్పలీమూలం కణా
ధాన్యకదీప్యకం । జాతీపత్రంజాతిఫలం మరిచంజీరకద్వయం ।
విజయా నింబపత్రంచ సమంగా వత్సశాల్మలీ । అరళాతివిషా
పాఠా లవంగంచపృథక్పలం । ఘృతస్యమధునఃప్రస్థం సర్వం
లేహ్యం విపాచయేత్ । దాడింబ లేహ్యకంనామ జ్వరాతీ
సారనాశనమ్ ॥

తా॥ దాడింబపండ్లరసము 1 ప్రస్థము 4 ప్రస్థములనీళ్ళయందునిచి 4 వ భాగము మిగులునటుల కాషాయముకాచి అందు 1 ప్రస్థము శర్కర శొంఠి పిప్పలిమూలము పిప్పళ్ళు ధనియాలు వోమము జాజిపత్రి జాజికాయ మిరియాలు జీలకఱ్ఱ నల్లజీలకఱ్ఱ బంగిఆకు వేపాకు మంజిష్టతీగ కొడిశపాల బూరుగపట్ట పెద్దమానిచక్క అతివస వసబొడ్డి లవంగములు వీటిని ప్రత్యేకము 1 పలము చూర్ణించిచేర్చి 1 ప్రస్థము నెయ్యి తేనె 1 ప్రస్థముచేర్చి లేహ్యపాకముగ వండిన సిద్ధమగు. దీనిని సేవించిన జ్వరాతిసారములు మానును.

నవనీతాది లేహ్యము.

శ్లో॥ గోదుగ్ధంనవనీతంతు మధునాసితయాసహ ।
లీఢంరక్తాతిసారేషు గ్రహిణ్యాంపరమంమతమ్ ॥

తా॥ ఆవుపాలు వెన్న తేనె చక్కెర నీటినిచేర్చి పుచ్చుకొనిన రక్తాతిసారము గ్రహణి యివి మానును.

మసూరాద్య ఘృతము.

శ్లో॥ మసూరాణాంపలశతం జలద్రోణేవిపాచయేత్ ।
పాదశేషంశృతంనీత్వా దత్వాబిల్వపలాష్టకం ।
ఘృతప్రస్థంపచేత్తేన సర్వాతీసారనాశనం ।
గ్రహణీంభిన్నవిట్కంచ నాశయేచ్చప్రవాహికామ్ ॥

తా॥ చిరుశనగలు 100 పలములు ద్రోణప్రమాణము వుదకమందునిచి 4 వ పాలు మిగులునటుల కషాయముకాచి వడియగట్టి అందు బిల్వఫలచూర్ణము 8 పలములు నెయ్యి 1 ప్రస్థముచేర్చి ఘృతపక్వముగ వండి పుచ్చుకొనిన సర్వాతిసారము గ్రహణి భిన్నవిట్కత ప్రవాహిక వీటిని నశింపంజేయు.

వత్సకాద్య ఘృతము.

శ్లో॥ ఫలంవత్సకసంసిద్ధం చతుర్గుణజలేఘృతం ।
పిత్తాతిసారేభిషజా దేయందీపనపాచనమ్ ॥

తా॥ కొడిశపట్టె 1 పలము 4 పలములనీళ్ళయందునిచి కషాయముకాచి అందు 1 పలము నెయ్యిచేర్చి ఘృతపక్వముగ వండి పుచ్చుకొనిన పిత్తాతిసారము మానుటయేగాక అగ్నిదీప్తి పాచనము వీటిని గలుగంజేయు.

## త్ర్యూషణ ఘృతము.

శ్లో॥ త్ర్యూషణాత్రిఫలాచైవ చిత్రకోగజపిప్పలీ ।
బిల్వకర్కటికాహింస్రా విడంగంసనిదిగ్ధికం ।
ఘృతప్రస్థంపచేదేభిర్గవాంమూత్రేచతుర్గుణే ।
తత్ప్రయోగంపిబేత్కాలం హన్యాత్తేనప్రవాహికామ్ ॥

తా॥ శొంఠి పిప్పలి మిరియాలు కరక తాడి వుశిరికెలు చిత్రమూలము గజపిప్పలి మారేడుపండు కర్కాటకశృంగి జటామాంసి వాయువిళంగాలు ములక వీటిని సమముగ కషాయముబెట్టి ఆ కషాయము 1 భాగము గోమూత్రము 4 ప్రస్థములు నెయ్యి 1 ప్రస్థముజేర్చి ఘృతపక్వముగ వండి సేవించిన ప్రవాహికరోగము మానును.

## బిల్వతైలము.

శ్లో॥ తులాంసంక్షిప్య బిల్వస్య పచేత్పాదావశేషితం । సక్షీరం
సాధయేత్తైలం శ్లక్ష్ణపిష్టైరిమైస్సమైః । బిల్వంచ ధాతకీకుష్ఠం
శుంఠీరాస్నాపునర్నవా । దేవదారువచాముస్తా లోధ్రమోచ
రసాన్వితం । ఏతన్మృద్వగ్నినాపక్వంగ్రహణ్యర్శోతిసారనుత్ ।
బిల్వతైలమితిఖ్యాత మత్రిపుత్రేణభాషితం । గ్రహణ్యర్శోతి
సారేచ స్నేహాత్స ముపదర్శితాః । ప్రయోజ్యాస్తేతి సారేపి
త్రయాణాంతుల్యహేతునా ॥

తా॥ 100 పలముల బిల్వఫలము 400 పలముల నీళ్ళయందునిచి 4 వ భాగము మిగులునటుల కషాయముకాచి అందు పాలు నూనెచేర్చి పిదప బిల్వఫలము ఆరెపువ్వ కోష్ఠము శొంఠి రాస్న తెల్లగలిజేరు దేవదారు వస తుంగముస్తలు లొద్దుగ బూరుగబంక వీటిని సమముగ చూర్ణించిచేర్చి తైలపక్వముగ మృద్వగ్నిచే కాచి అభ్యంజన మొనర్చిన గ్రహణి అర్శస్సు అతిసారము వీటిని నశింపంజేయును. ఇది అత్రికుమారునిచే జెప్పంబడిన బిల్వతైలమని తెలియవలయు.



## శుంఠీపుటపాకము.

శ్లో॥ చూర్ణంకించిద్ఘృతాభ్యక్తం శుంఠ్యాఏరండపత్రకైః ।
వేష్టితంపుటపాకేన విపచేన్మందవహ్నినా ।
తతఉద్ధృత్యతచ్చూర్ణం గ్రాహ్యంప్రాతస్సితాసమం ।
తేనయాన్తిశమంపీడా హ్యామాతీసారసంభవాః ।
కుక్షిశూలామశూలఘ్నం విబంధాధ్మానసారజిత్ ॥

తా॥ శొంఠిని చూర్ణించి ఆ చూర్ణమును నేతితోకలిపి ముద్దజేసి ఆముదపుఆకులతో చుట్టి మందాగ్నిచే పుటంబిడి పిదప చూర్ణించి చక్కెరచేర్చి ప్రాతఃకాలమునందు పుచ్చుకొనిన ఆమాతిసారము అందువలనబుట్టిన కడుపునొప్పి ఆమశూల మలబద్ధము కడుపుపుబ్బు వీటిని నివర్తింపంజేయును.

## దరదాది పుటపాకము.

శ్లో॥ దరదశ్చైకభాగోహి సార్ధభాగోహిఫేనకః । అర్ధభాగోభవే
ట్టంకః పిష్టికాంచప్రలేపయేత్ । జాతీఫలంచవిన్యస్య సర్వంచ
పుటపాచితం । ముద్గమాత్రం పిబేన్నిత్యం పయసాచ గవాం
హితం । జ్వరాతిసారే మాంద్యేచ నిద్రానాశే రుచౌతథా ।
యోజయేద్భిషజానిత్యం లఘుపుష్టికరంపరమ్ ॥

తా॥ ఇంగిలీకము 1 భాగము అహిఫేనము $\frac{1}{2}$ భాగము వెలిగారము $\frac{1}{2}$ భాగము జాజికాయ వీటినన్నిటినినూరి ముద్దజేసి బియ్యపుపిండిచే పూతబూసి పుటంబిడి పిదప ముద్గమాత్రము ఆవుపాలతో పుచ్చుకొనిన జ్వరాతిసారము మాంద్యము నిద్రానాశము అరుచి వీటిని నివర్తింపంజేయుటయేగాక బలము పుష్టి వీటిని గలుగంజేయు.

## జాతీఫలాది పుటపాకము.

శ్లో॥ జాతీఫలం సర్పఫేనం టంకం గంధకజీరకే । ఏతానిసమభాగాని
బాలదాడిమబీజకైః । పేషయేత్తేనకల్కేన పూరయేద్దాడిమీ
ఫలం । అంగారే తచ్చగోధూమ చూర్ణేనా లేపితంపచేత్ ।
అతిసారస్తంభనంస్యాత్పరందీపనపాచనమ్ ॥

తా॥ జాజికాయ అహిఫేనము వెలిగారము గంధకము జీలకఱ్ఱ వీటిని సమముగ చేర్చి వీటికన్నిటికి లేతదాడింబవిత్తులు సమముగచేర్చి నూరి కల్కముచేసి దానిని

దాడింబపండుయందునిచి పైన గోధుమపిండి లేపనముచేసి అగ్నిచే వుడికించి పుచ్చుకొనిన అతిసారము స్తంభించుటయేగాక అగ్నిదీప్తి జీర్ణము యివి గలుగు.

## అతిసార పథ్యములు.

శ్లో॥ వమనం లంఘనంనిద్రా పురాణా శ్శాలిషష్టికాః । విలేపీలాజ
మండశ్చ మసూరస్తువరీరసః । శశోవై లావ హరిణ కపింజల
భవారసాః । సర్వక్షుద్రఝషాశ్శృంగి డిండిశౌమధురాలికా ।
తైలచ్ఛాగ ఘృతంక్షీరం దధితక్రం గవామపి । దధిజంవాప
యోజంవా నవనీతంగవాంజయేత్ । నవరంభాఫలంపుష్పం
క్షౌద్రందంబుఫలానిచ । భవ్యంసహార్ద్రికంవిశ్వం శాలూకంచ
వికంకతం । కపిత్థం బదరంబిల్వం తిందుకం దాడిమద్వయం ।
తాలంవట ఫలంవాపి చాంగేరీ విజయాకణా । జాతీఫలమఫే
నంచ జీరకం గిరిమల్లికా । కుస్తుంబర మహానింబ కషాయ
స్సకలోరసః । అన్నపానాని సర్వాణి దీపనాని లఘూనిచ ।
నాభేర్ద్వ్యంగుళతోధస్తా చ్ఛస్త్రేణార్ధేందువద్ధహేత్ । తథా
వంశాస్థిమూలేపి పథ్యవర్గోతిసారిణామ్ ॥

తా॥ వాంతి లంఘనము నిద్ర 60 దినములపంటగల పాతబియ్యము గంజి పేలాలు పెరుగుమీదితేట మసూరుధాన్యము కందులు వీటిరసములు మరియు కుందేలు లావుకపక్షి జింక కంపిజలపక్షి వీటిరసములు చిన్నజాతిమత్స్యములు శృంగిమాంసము డిండిశము గుగ్గిలము నూనె మేక ఆవు వీటినెయ్యి పాలు పెరుగు మజ్జిగ ఆవువెన్న అరటిపిందెలు అరటిపూలు తేనె నేరేడుపండ్లు అల్లము శొంఠి తామరగడ్డ అడవిరేగు వెలగపండు రేగుపండు మారేడుపండు పుల్లనిదాడిమ తియ్యదాడింబపండు తాటిపండు మఱ్ఱిపండు చుక్కకూర బంగి పిప్పళ్ళు జాజికాయ అభిని జీలకఱ్ఱ కొడిశపాల వేప సంపూర్ణవగరు పదార్థములు లఘువుగను దీపనకరములుగనుండు అన్నపానములు యివి పథ్యంబులు. మరియు బొడ్డుక్రింద లేక పైన 2 అంగుళములకుపైగా అర్ధచంద్రాకారముగను వెన్నుయెముకమూలమునందు అర్ధచంద్రాకారముగ వాతవేయుట హితకరంబని యెరుంగవలయు.

## అతిసారమునకు అపథ్యములు.

శ్లో॥ స్నానావగాహమభ్యంగ గురుస్నిగ్ధాన్నభోజనం । వ్యాయామ
మగ్నిసంతాప మతిసారీ వివర్జయేత్ । నవాన్నోష్ణం గురు



స్నిగ్ధం భోజనంనహితంనవం । వ్యాయామంమైథునంచింతా
మతిసారీవివర్జయేత్ । స్వేదోంజనం రుధిరమోక్షణ మంబు
పానంస్నానంవ్యవాయమపిజాగరధూమనస్యం । అభ్యంజనం
పలలవేగవిధారణంచరుక్షాణ్యసాత్మ్యశయనంచవిరుద్ధమన్నం ।
గోధూమమాషభవవాస్తుకకాకమాచీ నిష్పావకంచమధుశిగ్రు
రసాలపూర్ణం । కూష్మాండతుంబీ బదరం గురుచాన్నపానం
జాంబూలమిక్షుగుడమద్యముపోతికాంచ । ద్రాక్షామ్లవేతస
ఫలంలశునంచధాత్రీ దుష్టాంబుమస్తుగహవారిచనారికేలం ।
సంస్నేహనం మృగమదాలసపత్రశాకా క్షారంరసాని సకలాని
పునర్నవాచ।ఉర్వారుకంలవణమమ్లమపిప్రకోపంవర్జ్యోతిసార
గదపీడితమానవేషు ॥

తా॥ స్నానము అవగాహనస్నానము అభ్యంగనము గురుపదార్థములు స్నేహయుక్తమగు అన్నము సంచరించుట అగ్నిసంతాపము క్రొత్తబియ్యపు అన్నము వుష్ణాన్నము గురుత్వముగల పదార్థములు స్నిగ్ధపదార్థములు వీటిని భుజించుట శరీరమును శ్రమపరచుట మైథునము చింత వీటిని అతిసారరోగముగల మనుజుడు వర్జించవలయు. మరియు చమటదీయుట నేత్రములకు అంజనము వేయుట రక్తముదీయుట స్త్రీసంభోగముజేయుట జాగరణ పొగతాగడము నస్యము మాంసము మూత్రపురీషనిరోధము కారము శరీరమునకు యిమడనిపదార్థములు భుజించుట విరుద్ధాన్నము గోధుమలు మినుములు వీటిచే జేయంబడు పదార్థములు చక్రవర్తికూర కాచికూర అనుములు మునగ మామిడిపండ్లరసముతో చేయబడినపోళి పూర్ణములోజేయబడినపోళి గుమ్మడికాయ ఆనుగ రేగు గురుత్వముగు చిత్రాన్నములు మొదలగువాటిని భుజించుట నేరేడిపండు చెరుకు బెల్లము మద్యము బచ్చలికూర ద్రాక్ష అమ్లవేతసఫలము తెల్లపాయలు వుల్లి ఉశిరికకాయలు దుష్టములగు వుదకములు పెరుగుమీదితేట కుండలోవునిచిన పాతనీరు టెంకాయ శరీరమునకు చమురుపూసుకొనుట కస్తూరి సమస్తములగు ఆకుకూరలు క్షారములు సమస్తసూపరసములు గలిజేరు దోసకాయ మిక్కుటముగ పులుసు వుప్పు యివియన్నియు అతిసారమునకు అపథ్యములని యెరుంగవలయు.

శ్రీరస్తు.

# వైద్యచింతామణి

## ఆంధ్రతాత్పర్యము.

## సంగ్రహణీప్రకరణము.

### సంగ్రహణీకర్మ విపాకము.

శ్లో॥ అనన్యగతికాంభార్యా మదుష్టాంకారణంవినా।
పరిత్యజతియస్సోపి గ్రహణీరోగవాన్భవేత్ ॥

తా॥ పతినే మిగుల ఆశ్రయించి దుష్టురాలునుగాని భార్యను కారణములేకనే యెవడు పరిత్యజించునో అట్టిమనుజునికి గ్రహణీరోగము సంభవించును.

### కర్మవిపాక శాన్తి.

శ్లో॥ శివసంకల్పసూక్తస్య జపస్యాత్తత్రశాన్తయే । అష్టోత్తరసహస్రంహి హిరణ్యంచతథామధు। దద్యాద్విత్తానుసారేణ శౌర మంత్ర జపస్తథా । ధేనుంసలక్షణాందద్యా ద్వస్త్రాభరణ సంయుతాం । పయస్వినీంగుణోపేతాం బ్రాహ్మణాయకుటుం బినే।వత్సాభరణసంయుక్తాంవ స్త్రాణాభరణేనచ ॥

తా॥ శివసంకల్పసూక్తమును 1008 మార్లుజపించి సువర్ణము తేనె వీటిని ద్రవ్యానుసారముగ దానంబొసంగి అటులనే సౌరమంత్రజపమునుజేసి శుభలక్షణములుగలదియు వస్త్రాభరణములచే నలంకరింపబడినదియు మిక్కుటముగ పాలుగలదియు మంచిగుణములుగలగోవును కుటుంబియగు బ్రాహ్మణునకు వస్త్రాభరణాదులచేనలంకరించి దూడతోకూడ దానంబొసంగిన గ్రహణీరోగము నివర్తించు.

### గుదరోగ కర్మవిపాకము.

శ్లో॥ సురాలయేజలేవాపి సకృద్వేషంకరోతియః।
గుదరోగోభవేత్తస్య పాపరూపస్సుదారుణః।



మాసంసురార్చనేనైవ గోదానద్వితయేనచ ।
ప్రాజాపత్యేనచైకేన శ్యామంతీగుదజారుజః ॥

తా॥ దేవాలయము వుదకము వీటిని దూషించుమనుజునికి మిక్కిలి దారుణమగు గుదరోగముజనించు దానినివృత్తికై 1 మాసము దేవపూజనుజేసి 2 గోదానములనిచ్చి 1 ప్రాజాపత్యక్రిఛ్రమును జేయవలయు.

### సంగ్రహణీ నిదానము.

శ్లో॥ అతిసారేనివృత్తేపి మందాగ్నేరహితాశినః ।
భూయస్సందూషితోవహ్ని ర్గ్రహణీమపిదూషయేత్ ॥

తా॥ అతిసారము జనించి నివృత్తించిన పిదప అగ్నిపుష్టిలేని కాలమందు అపథ్యసేవనజేసిన జఠరాగ్ని మరల మిక్కిలి దూషింపంబడి గ్రహణిని సగా ప్రకోపింపంజేయు.

### గ్రహణీ స్థానము.

శ్లో॥ షష్ఠీపిత్తధరానామ యాకళాపరికీర్తితా ।
పక్వామాశయమధ్యస్థ గ్రహణీసాప్రకీర్తితా ॥

తా॥ పక్వాశయము ఆమాశయము వీటిమధ్యమునందుండు పిత్తము ధారణచేయు ఆరవకల సంగ్రహణియను జెప్పంబడు.

### గ్రహణీసంప్రాప్తి మరియు లక్షణము.

శ్లో॥ ఏకైకశస్సర్వశశ్చ దోషైరత్యర్థమూర్ఛితైః ।
సాదుష్టాబహుశోభుక్త మామమేవవిముంచతి ।
పక్వంవాసహజంపూతిం ముహుర్బద్ధంముహుర్ద్రవం ।
గ్రహణీరోగమాహుస్త మాయుర్వేదవిదోజనాః ॥

తా॥ వాతపిత్తశ్లేష్మములు ప్రత్యేకముగగాని లేక అన్నియుగాని దుష్టంబులగుటచే గ్రహణిదూషితమై యేయే వస్తువులను భుజించునో ఆయావస్తువులను పక్వముగా లేక అపక్వముగా దుర్గంధయుక్తముగ నులితోగూడి అప్పుడప్పుడు పలచనగను మాటిమాటికి మలముగ వెడలింపంజేయు. ఈరోగమును ఆయుర్వేదవేత్తలు గ్రహణియని జెప్పెదరు.

## గ్రహణికి పూర్వరూపము.

శ్లో॥ పూర్వరూపంతుతస్యేదం తృష్ణాలస్యంబలక్షయః ।
విదాహోన్నస్యపాకశ్చ చిరాత్కాయస్యగౌరవం ॥

తా॥ దప్పి నిస్సత్తువ బలక్షయము భుజించినతోడనే కడుపుయందుమంట భుజించినఅన్నము త్వరలోపాకముగాకయుండుట శరీరమునందు జడత్వము యిట్టి లక్షణములు గ్రహణికి పూర్వరూపములని యెరుంగవలయు.

## వాతిక గ్రహణీ కారణము.

శ్లో॥ కటుతిక్తకషాయాతి రూక్షసందుష్టభోజనైః ।
ప్రమితానశనాత్యధ్వ వేగనిగ్రహమైథునైః ।
మారుతఃకుపితోవహ్నిం సంఛాద్యకురుతేగదాన్ ॥

తా॥ కారము చేదు వగరు అతిరూక్షపదార్థములు విరుద్ధములగు పదార్థములు వీటినిభుజించుట అల్పభోజనము వుపవాసము మిగుల మార్గము నడచుట మలమూత్రవేగనిరోధము అతిమైథునము వీటిచే వాయువు ప్రకోపించి అగ్నిమాంద్యమును గలుగంజేసి వాతికగ్రహణిని గలుగంజేయు.

## వాతికగ్రహణీ లక్షణము.

శ్లో॥ తస్యాన్నంపచ్యతేదుఃఖం శుక్తపాకంఖరాంగతా । కంఠాస్య
శోషఃక్షుత్తృష్ణా తిమిరంకర్ణయోస్స్వనః । పార్శ్వోరు
వఙ్క్షణగ్రీవా రుగభీక్ష్ణంవిషూచికా । హృత్పీడాకార్శ్యదౌ
ర్బల్యం వైరస్యంపరికర్తికా । గృద్ధిస్సర్వరసానాంచ మనసస్స
దనంతథా । జీర్ణేజీర్యతిచాధ్మానం భుక్తేస్వాస్థ్యముపైతిచ।
సవాతగుల్మహృద్రోగ ప్లీహాశంకీచమానవః । చిరాద్దుఃఖం
ద్రవంశుష్కం తన్వామంశబ్దఫేనవత్ ।పునఃపునస్సృజేద్వర్చః
కాసశ్వాసార్దితోనిలాత్ ॥

తా॥ మిగులకష్టముచే అన్నము పచనమగుట పులితేపులు వచ్చుట శరీరము గరగరలాడుట గొంతు నోరు యివియెండుట ఆకలి దప్పి యివిగలుగుట కన్నులు మబ్బుగయుండుట చెవులయందు ధ్వనిగలుగుట పక్కలు తొడలు సంధులు మెడ వీటియందు మిక్కుటముగ పీడగలుగుట మాటిమాటికి కడుపుయందు సూదులతో పొడిచినటులుండుట రొమ్ముయందునొప్పి శరీరకృశత్వము దుర్బలత్వము నోటియందు జిగట గుదమునందు రంపముతో కోయునటుల పీడగలుగుట సర్వరసభక్షణయందిచ్ఛ గలుగుట చపలచిత్తము మరియు అన్నము జీర్ణమగునపుడు లేక జీర్ణమైన పిదప కడుపువుబ్బుట యేవస్తువనైనను భుజించునపుడు స్వస్థముగనుండుట మరియు వాతము గుల్మము హృద్రోగము ప్లీహము యివిగలిగినటులతోచుట మిగుల సావకాశముగను మిగుల కష్టముగను ద్రవముగను లేక శుష్కముగను సూక్ష్మముగను ఆమయుక్తముగను నురుగుగను శబ్దయుక్తముగను మాటిమాటికి మలము వెడలుట దగ్గు ఉబ్బసము యివిగలిగియుండుట యిట్టిలక్షణములుగలది వాతసంగ్రహణియని యెరుంగవలయు.



## పిత్తసంగ్రహణీ నిదానము.

శ్లో॥ కట్వజీర్ణవిదాహ్యమ్ల క్షారాద్యైఃపిత్తముల్బణం ।
ఆప్లావయద్ధంత్యనలం జలంతప్తమివానలం ।
సోజీర్ణంనీలపీతాభం పీతాభంసార్యతేద్రవం ।
సధూమోద్గారహృత్కంఠ దాహారుచితృడర్దితః ॥

తా॥ కారము అజీర్ణత్వము వెదురుమొలకలు మొదలగు విదాహకారక పదార్థములు పులుసు వుప్పు యివి మొదలగుపదార్థములసేవనచే పిత్తముకుపితమై జఠరమునందు పూరితమై వుష్ణోదకము అగ్నిని చల్లార్చునటుల జఠరాగ్నిని నశింపంజేసి నీలవర్ణముగలదిగను పసుపువర్ణముగలదిగను ఆకుపసపువర్ణముగలదిగను అపక్వముగను మలమును వెడలింపంజేయుటయేగాక పొగతోగూడిన తేనుపులు హృదయము కంఠము వీటియందు మంట అరుచి దప్పి వీటిని గలుగంజేయు.

## కఫసంగ్రహణీ నిదానము.

శ్లో॥ గుర్వతిస్నిగ్ధశీతాది భోజనాదతిభోజనాత్ ॥ భుక్తమాత్రస్యచ
స్వప్నా ద్ధంత్యగ్నింకుపితఃకఫః । తస్యాన్నం పచ్యతేదుఃఖం
హృల్లాసచ్ఛర్ద్యరోచకాః । ఆస్యోపదేహమాధుర్య కాసష్ఠీ
వనపీనసాః । హృదయంమన్యతేస్తబ్ధ ముదరంస్తిమితందురు।
దుష్టోమధురముద్గారః సదనంస్త్రీష్వహర్షణం । భిన్నామ
శ్లేష్మసంసృష్ట గురువర్చఃప్రవర్తనం । అకృశస్యాపిదౌర్బల్య
మాలస్యంచకఫాత్మకే ॥

తా॥ గురుత్వకరములగు పదార్థములు చమురుగలపదార్థములు శీతలపదార్థములు మధురపదార్థములు వీటిని భుజించుటవలనను మిక్కుటముగ భుజించుటవలనను భుజిం

చినతోడనే నిద్రించుటవలనను కఫము కుపితమై జఠరాగ్నిని నశింపంజేయు. దీనివలన మిగులకష్టముచే భుజించిన అన్నము జీర్ణించుట శరీరము మినమినలాడుట వాంతి అరుచి నోటియందు జిగట తీపు దగ్గు కఫముపడుట పడిశము హృదయము కడుపు వీటియందు స్తబ్ధత్వము గురుత్వము వికారముగను మధురముగను తేనుపులువచ్చుట అగ్నిమాంద్యము స్త్రీసంభోగమునందిచ్ఛలేకయుండుట పలచనగను ఆమకఫయుక్తముగను జడముగను మలము వెడలుట శరీరము చిక్కకనే బలహీనత పొలుమాలిక యిట్టి లక్షణములుగల శ్లేష్మసంగ్రహణి జనించునని యెరుంగవలయు.

## సన్నిపాత సంగ్రహణీనిదానము.

శ్లో॥ పృథగ్వాతాదినిర్దిష్ట హేతులింగసమన్వితే।
త్రిదోషంనిర్దిశేదేనం తస్యవక్ష్యామిలక్షణం॥

తా॥ వాతాదిసంగ్రహణులకు ప్రత్యేకముగ జెప్పంబడిన నిదానములు లక్షణములన్నియుగలది సన్నిపాతసంగ్రహణి యనంబడు. దీనిలక్షణములు విశేషముగ జెప్పుచున్నారము.

శ్లో॥ ఆమంబహుసపైచ్ఛిల్యం సశబ్దంమందవేదనం।
పక్షాన్మాసాద్దశాహాద్వా నిత్యంచాపివిముంచతి॥

తా॥ అపక్వము మిగులబంక మందవేదన శబ్దము వీటితోయుక్తమై 15 దినములు లేక 30 దినములు లేక 10 దినములు లేక నిత్యముగగాని అపానద్వారమువలన మలము వెడలుట సన్నిపాతసంగ్రహణీ లక్షణమని యెరుంగవలయు.

## అసాధ్య లక్షణము.

శ్లో॥ దివాప్రకోపోభవతి రాత్రౌశాన్తింప్రజత్యపి।
దుర్విజ్ఞేయాదునిర్వారా చిరకాలానుబంధినీ॥

తా॥ పగటియందు ప్రకోపించుచు రాత్రులయందు కొంచము శమించుచు దీర్ఘకాలము అనుసరించి దుర్విజ్ఞేయముగనుండు సంగ్రహణి యసాధ్యమని యెరుంగవలయు.

## ఘటీయంత్ర గ్రహణీలక్షణము.

శ్లో॥ ప్రసుప్తిఃపార్శ్వయోశ్శూలం తథాజలఘటీధ్వనిః।
తంవదన్తిఘటీయంత్ర మసాధ్యంగ్రహణీగదం॥



తా॥ శరీరమునందు గిల్లినను నొప్పి తెలియకయుండుట యిరుప్రక్కల శూల కలుగుట కడుపుయందు గళగళధ్వనిగలుగుట యిట్టిలక్షణములుగలది ఘటీయంత్రగ్రహణియని యెరుంగవలయు. ఇది యసాధ్యము.

శ్లో॥ లింగైరసాధ్యోగ్రహణీవికారో యైస్తైరతీసారగదోనిషిద్ధః।
వృద్ధస్యనూనంగ్రహణీవికారో హత్వాతనుంనోవినివర్తతేచ।

తా॥ అతిసారమునందు జెప్పంబడిన అసాధ్యలక్షణములుగల గ్రహణిరోగము వృద్ధునికి జనించిన అట్టి వృద్ధుడు మరణముజెందినను గ్రహణి నివర్తించదని యెరుంగవలయు.

శ్లో॥ అతీసారేహ్యరిష్టాని గ్రహణ్యామపిలక్షయేత్॥

తా॥ అతిసారమునందుగల వుపద్రవములు గ్రహణీరోగమునందు సగా జనించునని యెరుంగవలయు.

## వాతజగ్రహణికి శాలిపర్ణ్యాదికషాయము.

శ్లో॥ శాలిపర్ణీబలాబిల్వ ధాన్యశుంఠీకృతశ్శృతః।
ఆధ్మానశూలసహితాం వాతజాంగ్రహణీంజయేత్॥

తా॥ ముయ్యాకుపొన్నవేరు చిట్టాముట్టివేరు లేతమారేడుకాయ ధనియాలు శొంఠి వీటిని సమముగ కషాయముబెట్టి పుచ్చుకొనిన కడుపుబ్బు శూల వీటితోయుక్తమగు వాతజగ్రహణి మానును.

## పిత్తజగ్రహణికి తిక్తాదికషాయము.

శ్లో॥ తిక్తామహౌషధరసాంజనధాతకీభిఃపథ్యేంద్ర బీజఘనకౌటజ
భంగురాభిః। క్వాథోహరేద్బహువిధంగ్రహణీవికారం।పిత్తో
ద్భవంసగుదశూలమతిప్రవృద్ధమ్॥

తా॥ కటుకరోహిణి శొంఠి రసాంజనము ఆరెపువ్వు కరకపిందెలు కొడిశపాలవిత్తులు తుంగముస్తలు కొడిశపట్ట తెల్లఅతివస వీటిని సమముగ కషాయముబెట్టి యిచ్చిననానావిధవికారముగలదియు గుదశూలతోయుక్తమగుపిత్తజగ్రహణి మానును.

## చాతుర్భద్రాది కషాయము.

శ్లో॥ గుడూచ్యతీవిషాశుంఠీ ముస్తైక్వాథఃకృతోజయేత్।
ఆమానుషక్తాంగ్రహణీం గ్రాహీదీపనపాచనః॥

తా॥ తిప్పతీగ అతివస శొంఠి తుంగముస్తలు వీటిని కషాయముబెట్టి పుచ్చుకొనిన ఆమయుక్తమగు సంగ్రహణి మానుటయేగాక గ్రాహకము అగ్నిదీప్తి జీర్ణము వీటిని గలుగంజేయు.

## శుంఠ్యాది కషాయము.

శ్లో॥ శుంఠీంసముస్తాతివిషాంగుడూచీం పిబేజ్జలేనక్వథితాంసమాంశాం।
మందానలత్వేసతతామవాతే సామానుబంధేగ్రహణీగదేచ॥

తా॥ శొంఠి తుంగముస్తలు అతివస తిప్పతీగ వీటిని సమభాగములుగ కషాయముబెట్టి పుచ్చుకొనిన అగ్నిమాంద్యము ఆమవాతము ఆమయుక్తమగు గ్రహణి వీటిని నశింపంజేయు.

## పునర్నవాది కషాయము.

శ్లో॥ పునర్నవావల్లిజబాణపుంఖ విశ్వాగ్నిపథ్యాచిరిబిల్వబిల్వైః।
కృతఃకషాయశ్శమయేదశేషాన్దుర్నామగుల్మగ్రహణీవికారాన్

తా॥ తెల్లగలిజేరువేరు మిరియాలు వెంపలివేరు శొంఠి చిత్రమూలము కరకపిందెలు కానుగపట్ట బిల్వకాయ వీటిని సమముగ కషాయముబెట్టి పుచ్చుకొనిన నానావిధములగు దుర్నామగుల్మము గ్రహణీవికారములు వీటిని నివర్తింపంజేయు.

## నాగరాది కషాయము.

శ్లో॥ నాగరోశీరధనికా యవాన్యతివిషాఘనా।
శ్రీపర్ణాచశృతంచైషాం దీపనంపాచనంస్మృతం॥

తా॥ శొంఠి కురువేరు ధనియాలు వోమము అతివస తుంగగడ్డలు కొలపొన్న నేలపొన్న వీటిని కషాయముబెట్టి పుచ్చుకొని అగ్నిదీప్తి జీర్ణము వీటిని గలుగింజేయు.

## అతివిషాది కషాయము.

శ్లో॥ అతీవిషాఘనవాలుకధాతకీ కుటజదాడిమలోధ్రమధోదకి।
విహితమేభిరిదంసలిలంపిబేద్గ్రహణీవికారజితఃప్రసభంనరః।
సర్వజ్వరహరంజ్ఞేయం గ్రహణీవేగనాశనం।
ఆరోచమాంద్యదళనం ధాతువర్ధనకారకం॥

తా॥ అతివస తుంగముస్తలు కురువేరు ఆరెపువ్వు కొడిశపట్ట దాడిమబెరడు లొద్దుగచెక్క విషబొద్ది వీటిని సమముగచేర్చి కషాయముబెట్టి పుచ్చుకొనిన గ్రహణి



సర్వజ్వరములు గ్రహిణివేగము అరుచి మాంద్యము వీటిని పోగొట్టుటయేగాక ధాతువృద్ధిని గలుగంజేయు.

## దశమూలాది కషాయము.

శ్లో॥ విశ్వౌషధస్యగర్భేణ దశమూలజలంశృతం।
నిహన్యాత్తేనశ్వయధుం గ్రహణీంసామమామయం॥

తా॥ చివ్వినశొంఠి దశమూలములు వీటిని కషాయముబెట్టి పుచ్చుకొనిన వాపు ఆమగ్రహణి వీటిని నశింపజేయు.

## శ్రీఫలాది కల్కము.

శ్లో॥ శ్రీఫలశలాటుకల్కో నాగరచూర్ణేనమిశ్రితస్సగుడః।
గ్రహణీగదమత్యుగ్రంతక్రభుజాతుశీలితోజయతి॥

తా॥ లేతమారేడుకాయను కల్కముజేసి అందు శొంఠిచూర్ణము బెల్లము వీటినిచేర్చి పుచ్చుకొనిన వుగ్రమగు గ్రహణిరోగము మానును. పథ్యము మజ్జిగన్నమిడవలయు.

## సంగ్రహణీ కవాటరసము.

శ్లో॥ తారమౌక్తికహేమానిసారాశ్చైకైకభాగికాః। ద్విభాగో
గంధకస్సూతస్త్రిభాగోమర్దయేద్భిషక్। కపిత్థస్వరసైర్గాఢం
మృగశృంగేతుతత్క్షిపేత్।పుటేన్మధ్యపుటేనైవతతఉద్ధృత్య
మర్దయేత్। బలారసైస్సప్తవార మపామార్గరసైస్త్రిధా।
మాషమాత్రోరసోదేయో మధునామరిచైస్తథా। హన్యా
త్సర్వానతీసారాన్ గ్రహణీంసర్వజామపి। కవాటోగ్రహణీ
రోగే రసోయంవహ్నిదీపనః॥

తా॥ రజితభస్మము మౌక్తికభస్మము సువర్ణభస్మము కాంతభస్మము యివి ప్రత్యేకము 1 భాగము గంధకము 2 భాగములు రసము 3 భాగములు వీటిని ఖల్వమునందునిచి వెలగపట్టరసముచే మర్దించి లేడికొమ్ముయందునిచి మధ్యమపుటంబిడి సాంగశీతలమునదీసి మరల చిట్టాముట్టివేళ్ళరసముచే 7 భావనలు వుత్తరేణు ఆకురసముచే 3 భావనలుజేసి మాషమాత్రము మాత్రలుజేసి మిరియాలచూర్ణము తేనె యీ అనుపానమున 1 మాసము పుచ్చుకొనిన సర్వాతిసారములు సర్వగ్రహణులు వీటిని నశింపంజేయుటయేగాక అగ్నిదీప్తిని సగా గలుగంజేయు.